జనరల్ నాలెడ్జ్ (GK) కరెంట్ అఫైర్స్ (CA)

కంప్యూటర్ నాలెడ్జ్ (CK) (టెక్ స్టోరీస్)

TET & DSC - స్టడీ మెటీరియల్ (ఆన్‌లైన్‌లో)

డిస్ట్రిక్టివ్ అప్రోచ్ ప్రాక్టీస్ బిట్స్



English is a window to see the world.

Without english & Computer Knowledge,

No Job No Career. Billgates



రచన, సేకరణ : చేయూత ఫౌండేషన్

Free Download

Visit : cheyutha-foundation.org

తక్కువ సమయంలో ఎక్కువ మార్కులకు జీకే

ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో నిర్వహించనున్న డీఎస్సీలో అత్యంత కీలకమైన విభాగాల్లో జనరల్‌నాలెడ్జ్ - కరెంట్ అఫైర్స్ ఒకటి. మిగతా విభాగాలు సబ్జెక్టివ్ కావడంతో ఇందులో సాధించిన మార్కులే ఉద్యోగ సాధనలో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పొచ్చు.

డీఎస్సీ ప్రత్యేకం
జనరల్ నాలెడ్జ్



వి. కరుణ
సీనియర్ ఫ్యాకల్టీ

స్కూల్ అసిస్టెంట్, సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్‌జీటీ) మిగతా కేటగిరీల కోసం నిర్వహించే పరీక్షల్లో జనరల్ నాలెడ్జ్-కరెంట్ అఫైర్స్ ఉంది. తక్కువ సమయంలో ఎక్కువ మార్కులు స్కోర్ చేసేందుకు ఈ విభాగం దోహదపడుతుంది. ప్రస్తుతం జనరల్ నాలెడ్జ్ విభాగం నుంచి జాతీయ చిహ్నాలు, జాతీయ పతాకం, జాతీయ గీతం తదితరాల గురించి తెలుసుకుందాం.

జాతీయ చిహ్నాలు

భారతదేశ గొప్పతనాన్ని తెలియజేసే ఉద్దేశంతో విధాన నిర్ణేతలు జాతీయ చిహ్నాలను చాలా జాగ్రత్తగా ఎంపిక చేశారు.

- **జాతీయ జంతువు-బెంగాల్ టైగర్:** శక్తిని సూచిస్తుంది
- **జాతీయ పుష్పం-లోటస్ (తామర పువ్వు):** స్వచ్ఛత (Purity)ను సూచిస్తుంది.
- **జాతీయ పక్షి-నెమలి:** చక్కదనాన్ని (Elegance)కి చిహ్నంగా ఉంటుంది.
- **జాతీయ వృక్షం - మర్రి చెట్టు:** అమరత్వాన్ని (Immortality) సూచిస్తుంది.
- **జాతీయ ఫలం-మామిడి:** భారతదేశ ఉష్ణమండల వాతావరణాన్ని సూచిస్తుంది.
- జాతీయ గీతం జనగణమన, జాతీయ గేయం వందేమాతరం స్వాతంత్ర్య పోరాట సమయం నాటి స్ఫూర్తి దాయక వనరుగా ఉన్నాయి.

జాతీయ చిహ్నం: భారత జాతీయ చిహ్నంగా వలయాకార పీఠంపై గల నాలుగు సింహాలను తీసుకోవడం జరిగింది. దీన్నే లయన్ కాపిటల్ అంటారు. ఈ చిహ్నంలో భాగంగా ఒకదాని వెనుక ఒకటిగా నిలబడినట్లు ఉన్న నాలుగు సింహాలు శక్తి, ధైర్యం, ఆత్మ గౌరవం (Pride), విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తున్నాయి. అయితే మనకు మూడు సింహాలు మాత్రమే కనిపిస్తాయి. ఈ ముద్రను ఉత్తరప్రదేశ్ సారానాథ్‌లోని అశోకుని ధర్మస్థూపం నుంచి



గ్రహించారు. వలయాకారంలో ఉన్న పీఠంపై నాలుగు వైపుల నాలుగు జంతువులు ఏనుగు, పరిగెడుతున్న గుర్రం, ఎద్దు, సింహాలు ఉంటాయి. ప్రతి రెండు జంతువులను విభజిస్తూ ఒక చక్రం ఉంటుంది. దీన్నే ధర్మచక్రం అంటారు. అయితే మనకు కనిపించే పీఠం మధ్యలో ధర్మచక్రం ఉంటుంది. దీని కుడి వైపున కనిపించే ఎద్దు స్థిరత్వానికి ప్రతీక. ఎడమ వైపున ఉండే పరిగెడుతున్న గుర్రం వేగానికి చిహ్నం. పీఠం కింది భాగంలో సత్యమేవ జయతే అని దేవనాగరి లిపిలో రాసి ఉంటుంది. దీన్ని ముండక ఉపనిషత్ నుంచి స్వీకరించారు. రాజ్యాంగ పరిషత్ 1950 జనవరి 26న దీన్ని జాతీయ చిహ్నంగా ఆమోదించింది. భారతదేశ జాతీయ చిహ్నాన్ని దేశ అధికార ముద్రగా వినియోగిస్తున్నారు.

జాతీయ పతాకం: భారత జాతీయ పతాకంలో కాషాయం, తెలుపు, ఆకుపచ్చ మూడు రంగాలు ఉంటాయి. అందుకే దీన్ని త్రివర్ణ పతాకం అంటారు.

- జాతీయ పతాకం పొడవు, వెడల్పుల నిష్పత్తి 3:2
- జాతీయ పతాకంలోని కాషాయం ధైర్యం, త్యాగం, దేశభక్తికి ప్రతీక. తెలుపు శాంతి, సత్యం, స్వచ్ఛతకు చిహ్నం. ఆకుపచ్చ విశ్వాసం (నమ్మకం), పరాక్రమానికి ప్రతీక.
- జాతీయ పతాకంలో మధ్యలో తెలుపు పట్టిపై ముదురు నీలం రంగు (నేవీ బ్లూ)లో సారానాథ్ స్థూపంలోని అశోకుని ధర్మచక్రం ఉంటుంది. ఇందులో 24 ఫోక్స్ ఉంటాయి. మొదట్లో ధర్మచక్రం స్థానంలో చరకా ఉండేది.
- జాతీయ పతాకాన్ని మన రాష్ట్రానికి చెందిన పింగళి వెంకయ్య (కృష్ణా జిల్లా, బిట్టపెనుమర్రుకు చెందిన వారు) రూపొందించారు.

జాతీయ గీతం (National Anthem): విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ రాసిన జనగణమనను జాతీయ గీతంగా గుర్తించారు. ఈ గీతాన్ని ఠాగూర్ 1911 డిసెంబర్ 26న రాశారు. జనగణమన గీతాన్ని తొలిసారిగా 1911 డిసెంబర్ 27న కలకత్తాలో జరిగిన జాతీయ కాంగ్రెస్ వార్షిక సమావేశంలో సరళాదేవి చౌదు రాణి ఆలపించారు.

- 1918 చివర్లో ఐరిష్ కవి జెమ్స్ హెచ్ కజిన్స్ ఆహ్వానం మేరకు చిత్తూరు జిల్లాలోని మదనపల్లెను రవీంద్రనాథ్ ఠాగూర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఠాగూర్ 1919 జనవరిలో జనగణమన గీతాన్ని ది మార్నింగ్ సాంగ్ ఆఫ్ ఇండియా పేరుతో ఆంగ్లంలోకి అనువదించారు. కజిన్స్ భార్య మార్గరెట్ దీనికి సంగీతం అందించారు.
- జనగణమనను 1912 ఫిబ్రవరిలో భారత విధాత పేరుతో తత్వబోధిని పత్రికలో తొలిసారిగా ప్రచురించారు.
- జనగణమన హిందీ వెర్షన్‌ను రాజ్యాంగ పరిషత్ 1950 జనవరి 24న అధికారిక జాతీయ గీతంగా ఆమోదించింది.
- జనగణమనలో మొత్తం ఐదు చరణాలు ఉంటాయి. దీన్ని పూర్తిగా ఆలపించడానికి 52 సెకన్ల సమయం పడుతుంది. అయితే కొన్ని సందర్భాల్లో తొలి చరణం, చివరి చరణంను మాత్రమే ఆలపిస్తారు. అలాంటి సందర్భంలో 20 సెకన్లు పడుతుంది.
- 2011 డిసెంబర్ 27 నాటికి జనగణమనను తొలిసారిగా ఆలపించిన సందర్భానికి 100 సంవత్సరాలు పూర్తయ్యాయి.
- జనగణమనకు సంబంధించి శ్యామ్ నారాయణ్ చౌక్సే వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో



భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు 2016 నవంబరు 30న తీర్పునిస్తూ భారతదేశంలోని అన్ని సినిమా థియేటర్లలో చలనచిత్ర ప్రదర్శనకు ముందు జనగణమనను తప్పనిసరిగా ప్రదర్శించాలి, ఈ సమయంలో థియేటర్‌లోని వారందరూ నిల్చొని జాతీయ గీతాన్ని గౌరవించాలి. ఆ సమయంలో ఎవరూ ఎలాంటి అవాంతరాలు కలిగించకుండా ఉండేందుకు థియేటర్లలోని అన్ని ప్రవేశ, బయటకు వెళ్లే ద్వారాలను మూసి వేయాలి అని ఆదేశించింది. అయితే 2018 జనవరి 9న సుప్రీం కోర్టు గతంలో 2016లో ఇచ్చిన తీర్పును సమీక్షించి సినిమా థియేటర్లలో జనగణమన ప్రదర్శితమౌవుతున్నపుడు సినిమా హాల్‌లోని వారు నిల్చోటం అనేది తప్పనిసరి కాదని వెల్లడించింది.

- జాతీయ పతాకాన్ని తొలిసారిగా 1921 మార్చి 31న విజయవాడలో జరిగిన అఖిల భారత జాతీయ కాంగ్రెస్ కమిటీ సమావేశంలో ప్రదర్శించారు.
- 1947 జూలై 22న రాజ్యాంగ పరిషత్ జాతీయ పతాకాన్ని అధికారికంగా ఆమోదించింది.
- మన దేశంలో ఎత్తయిన జాతీయ పతాకాన్ని 2018 మార్చి 12న కర్నాటక బెల్గామ్‌లో ఏర్పాటు చేశారు. 365 అడుగుల ఎత్తయిన స్తంభంపై 120 x 80 అడుగుల కొలతలతో ఉన్న త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు.
- 2002 జనవరి 26 నుంచి ది ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా - 2002 అమల్లోకి వచ్చింది.

జాతీయ గేయం (National Song): బంకించంద్ర చటోపాధ్యాయ రాసిన వందేమాతరంను జాతీయ గేయంగా గుర్తించారు. దీన్ని బంకించంద్ర చటోపాధ్యాయ 1882లో రాసిన ఆనంద్ మఠ్ నవల నుంచి స్వీకరించారు. ఆయన వందేమాతర గేయాన్ని సంస్కృతం, బెంగాలీ భాషల్లో రచించారు.

- వందేమాతర గేయంను అరబిందో ఘోష్ మదర్ ఐ బౌ టు థీ అనే పేరుతో పద్య రూపంలోకి అనువదించారు. అదేవిధంగా వందేమాతరం పూర్తి పద్యాన్ని వచనంలోకి కూడా అనువదించారు. ఇది 1909 నవంబరు 20న కర్మ యోగిన్ అనే వారపత్రికలో ప్రచురితమైంది.
- వందేమాతం గేయాన్ని తొలిసారిగా 1896లో కలకత్తాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ వార్షిక సమావేశంలో ఆలపించారు.
- వందేమాతర గేయంను 1950 జనవరి 24న అధికారికంగా రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది.
- వందేమాతరం గేయానికి జాదూనాథ్ భట్టాచార్య సంగీతాన్ని సమకూర్చారు.

జాతీయ జంతువు (National Animal): జాతీయ జంతువుగా రాయల్ బెంగాల్ టైగర్ (పెద్దపులి)ని 1972లో భారత ప్రభుత్వం గుర్తించింది. దీని శాస్త్రీయ నామం పంథేరా టైగ్రిస్ టైగ్రిస్. శక్తి, వేగం, ధైర్యానికి పులి ప్రతీక.

- 1972లో ఇండియన్ బోర్డ్ ఫర్ వైల్డ్ లైఫ్ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు అప్పటి వరకు జాతీయ జంతువుగా సింహం స్థానంలో పులిని ఎంపిక చేశారు. ఇందుకు కారణాలు.. 1) ప్రపంచవ్యాప్తంగా పులికి ఉన్న ప్రాముఖ్యత, దేశవ్యాప్తంగా వాటి ఉనికి. 2) దేశవ్యాప్తంగా పులులను సంరక్షించాల్సిన అవసరం 3) దేశంలో 16 రాష్ట్రాల్లో పులుల సంచారం ఉండగా, ఇదే సమయంలో సింహం ఉనికి కొన్ని రాష్ట్రాలకే పరిమితం కావడం.
- దేశంలో పులుల సంరక్షణ కోసం భారత ప్రభుత్వం 1973 ఏప్రిల్ 1న ప్రాజెక్ట్ టైగర్ పేరిట ఒక కార్యక్రమాన్ని ప్రారంభించింది. 2006 నాటికి దేశంలో పులుల జనాభా 1411 ఉండగా, ఇది 2010 నాటికి 1706కి పెరిగింది. 2014లో ఈ సంఖ్య 2226గా ఉంది. ప్రస్తుతం దేశంలో 50 టైగర్ రిజర్వ్‌లు ఉన్నాయి.

జాతీయ పక్షి (National Bird): జాతీయ పక్షిగా నెమలిని భారత ప్రభుత్వం 1963లో గుర్తించింది. దీని శాస్త్రీయ నామం పాలో క్రిస్టేటస్. నెమలి భారతదేశ సాంప్రదాయ, సంస్కృతిలో భాగం. దయ, అందానికి చిహ్నంగా నెమలిని భావిస్తారు. అందుకే దీన్ని జాతీయ పక్షిగా ఎంపిక చేశారు. దేశవ్యాప్తంగా నెమలి ఉనికి ఉండటం కూడా జాతీయ పక్షిగా గుర్తించడానికి మరో కారణం. అంతేకాకుండా మరే ఇతర దేశంలోనూ నెమలి జాతీయ పక్షిగా లేదు.

జాతీయ వృక్షం (National Tree): జాతీయ వృక్షంగా మర్రిచెట్టును గుర్తించారు. దీన్నే వటవృక్షం అని కూడా పిలుస్తారు. మర్రిచెట్టు ఎప్పుడు విస్తరిస్తున్న శాఖల కారణంగా శాశ్వత జీవితాన్ని సూచిస్తుంది. ఈ చెట్టు అనేక రకాల జంతువులకు, పక్షులకు ఆశ్రయం ఇస్తుంది. మర్రిచెట్టు శాస్త్రీయం నామం సైకస్ బెంగాలెన్సిస్.

జాతీయ పుష్ప (National Flower): భారత ప్రభుత్వం లోటస్ (తామరపువ్వు)ను జాతీయ పువ్వుగా గుర్తించింది. దీని శాస్త్రీయ నామం నెలుంబో న్యూషిఫెరా గెర్టిన్. భారతీయ పురాణాల్లో ఈ పుష్పానికి ప్రత్యేక స్థానం ఉంది. లక్ష్మీ దేవికి ప్రతీకగా ఈ పుష్పాన్ని భావిస్తారు. స్వచ్ఛత, సాధన, దీర్ఘకాల జీవితం, మంచి శకునంకు చిహ్నంగా తామరను తీసుకుంటారు.

జాతీయ ఫలం (National Fruit): భారత ప్రభుత్వం మామిడిని జాతీయ ఫలంగా గుర్తించింది. దీని శాస్త్రీయ నామం మ్యాంజిఫెరా ఇండికా. ఈ ఫలం జన్మస్థలం భారతదేశం. పూర్వ కాలం నుంచి దేశంలో మామిడిని సాగు చేస్తున్నారు. మొఘల్ చక్రవర్తి అక్బర్ దర్భాంగాలో లక్షా మామిడి చెట్లను నాటించాడు.

జాతీయ జలచరం (National Aquatic Animal): జాతీయ చలరంగా డాల్ఫిన్‌ను భారత ప్రభుత్వం 2009లో గుర్తించింది. దీని శాస్త్రీయ నామం ప్లాటనిస్టాగంగేటికా. గంగా, బ్రహ్మపుత్ర నదుల్లో డాల్ఫిన్లను సంరక్షించడానికి వీలుగా కేంద్ర ప్రభుత్వం గంగేటిక్ డాల్ఫిన్లను భారత వన్యప్రాణి సంరక్షణ చట్టం - 1972లోని షెడ్యూల్ - 1లో చేర్చారు.

జాతీయ వారసత్వ జంతువు (National Heritage Animal): భారత ప్రభుత్వం ఏనుగును 2010 అక్టోబరు 22న జాతీయ వారసత్వ జంతువుగా గుర్తించింది. దీని శాస్త్రీయ నామం ఎలిఫెస్ మాగ్జిమస్. దేశంలో ఏనుగు సంరక్షణ, సంతతిని పెంచడం కోసం భారత ప్రభుత్వం 1992లో ప్రాజెక్ట్ ఎలిఫెంట్‌ను ప్రారంభించింది.

జాతీయ నది (National River): గంగా నదిని జాతీయ నదిగా భారత ప్రభుత్వం 2008 నవంబరు 4న గుర్తించింది. కాలుష్యం నుంచి ప్రక్షాళన చేయడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడంలో భాగంగా గంగా నదిని జాతీయ నదిగా ప్రకటించారు. ఈ నదిలో కాలుష్యాన్ని తగ్గించేందుకు 1986 జనవరి 14న అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ గంగా యాక్షన్ ప్లాన్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశంలో అతిపెద్ద నది గంగా. దీని మొత్తం పొడవు 2525 కిలోమీటర్లు. ప్రధాన నగరాలైన వారణాసి, అలహాబాద్, హరిద్వార్ ఈ నది ఒడ్డున ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చిహ్నాలు

చిహ్నం	సాధారణ నామం	శాస్త్రీయ నామం
రాష్ట్ర వృక్షం	వేప	అజాడిరక్టా ఇండికా
రాష్ట్ర జంతువు	కృష్ణ జింక	యాంటిలోప్ సెర్వికాప్రా
రాష్ట్ర పిట్ట	రామ చిలుక	ప్సిట్టాక్యులా క్రమేరీ
రాష్ట్ర పువ్వు	మల్లె పువ్వు	జాస్మినమ్ అఫిషినలే



ఎన్. విజయేందర్ రెడ్డి
జనరల్ అవేరెనెస్ ఫ్యాకల్టీ,
హైదరాబాద్.

జీకే, వర్తమాన వ్యవహారాలు

డీఎస్సీలో జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్‌కు ప్రాధాన్యం ఉంటుంది. తీవ్ర పోటీ ఉన్న ఈ పరీక్షలో విజయం సాధించాలంటే స్టాక్ జీకేతో పాటు వర్తమాన వ్యవహారాలపై దృష్టి సారించాలి.

జీకేకు సంబంధించి చదవాల్సిన అంశాలు:
భారతదేశ జాతీయ చిహ్నాలు, కేలండర్, జనాభా, భాషలు, రాష్ట్రాలు, రాజధానులు, కేంద్రపాలిత ప్రాంతాలు, రవాణా వ్యవస్థ, విమానాశ్రయాలు, సమాచార వ్యవస్థ, దేశ రక్షణ రంగం, క్షిపణి వ్యవస్థ, అంతరిక్ష పరిశోధనా సంస్థ, భారత అంతరిక్ష విజయాలు, అణుశక్తి రంగం, అణు విద్యుత్ కేంద్రాలు, పరిశోధనా కేంద్రాలు, అవి నెలకొని ఉన్న ప్రదేశాలు, భారత భౌగోళిక అంశాలు, నదీ వ్యవస్థ, ప్రాజెక్టులు, భారత రాజ్యాంగంలోని ముఖ్యాంశాలు.

- రాష్ట్రపతులు, ఉపరాష్ట్రపతులు, ప్రధానమంత్రులు, న్యాయ వ్యవస్థ, భారత ఆర్థిక వ్యవస్థ, ప్రణాళికలు, బ్యాంకింగ్ వ్యవస్థ, ఉపాధి కల్పనా పథకాలు, వ్యవసాయ రంగం తదితర అంశాలపై దృష్టిసారించాలి.
- అంతర్జాతీయ అంశాలలో దేశాలు, రాజధానులు, కరెన్సీలు, పార్లమెంటు పేర్లు, వివిధ దేశాల జాతీయ చిహ్నాలు, పుష్పాలు, జంతువులు, భౌగోళిక మారు పేర్లు, నదీ తీరాన వెలసిన నగరాలు, అత్యున్నత అంశాలు, ప్రసిద్ధ కట్టడాలు, ప్రదేశాలు, సరస్సులు, జలపాతాలు, ఐక్యరాజ్య సమితి, అంతర్జాతీయ సంస్థలు, కూటములు వంటి వాటిని చదవాలి.
- గ్రంథాలు-రచయితలు; ప్రముఖ ఆవిష్కరణలు-ఆవిష్కర్తలు; ప్రముఖ వ్యక్తుల బిరుదులు, నినాదాలు, వివిధ అధ్యయన శాస్త్రాలు, కల్చర్స్, జాతీయ, అంతర్జాతీయ దినాలు, ప్రపంచ సంస్థల ప్రధాన కార్యాలయాలు, వాటి ప్రస్తుత అధిపతులు, రాష్ట్రానికి సంబంధించిన రాజకీయ, ఆర్థిక, భౌగోళిక విషయాలను చదవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది.
- కరెంట్ అఫైర్స్‌లో ప్రపంచంలో ఏ మూల జరిగిన సంఘటన నుంచైనా ప్రశ్నలు రావొచ్చు. దీనికి నిర్దేశిత సిలబస్ అంటూ ఉండదు. పరీక్షకు ముందు ఏడాది కాలంలో జరిగిన సంఘటనలను అధ్యయనం చేయాలి. రోజూ ఒకట్రెండు ప్రామాణిక వార్తా పత్రికలను చదివి, సొంతంగా నోట్స్ తయారు చేసుకోవాలి. మార్కెట్లో పేరున్న ఒక కరెంట్ అఫైర్స్ మ్యాగజైన్‌ను కూడా చదవాలి.

కరెంట్ అఫైర్స్- ప్రధాన అంశాలు:
- రాష్ట్రీయ, జాతీయ, అంతర్జాతీయ ముఖ్య సంఘటనలు
- రాజకీయ సంఘటనలు, ఎన్నికలు, ముఖ్యమంత్రులు, గవర్నర్లు
- వార్తల్లోని వ్యక్తులు, ప్రదేశాలు
- వాణిజ్య వ్యవహారాలు
- శాస్త్ర, సాంకేతిక అంశాలు
- పర్యావరణం
- రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ అవార్డులు
- క్రీడలకు సంబంధించిన పోటీలు, విజేతలు, ఇతర ముఖ్యమైన సమాచారం
- అంతర్జాతీయ సదస్సులు
- దేశాల మధ్య కుదిరిన ఒప్పందాలు
- ఆర్థిక సర్వేలు, రైల్వే బడ్జెట్, కేంద్ర బడ్జెట్, రాష్ట్ర బడ్జెట్



సన్నద్ధత ఎలా?

గత పోటీ పరీక్షల ప్రశ్నపత్రాలను సేకరించి ప్రశ్నల సరళిని, క్లిష్టతను పరిశీలించాలి. వాటికి అనుగుణంగా సిద్ధంకావాలి. పరీక్ష ఆబ్జెక్టివ్ విధానంలో ఉన్నప్పటికీ ప్రిపరేషన్‌ను బిట్లను చదవడానికే పరిమితం చేయకూడదు. ఒక ముఖ్య ఘటన జరిగినప్పుడు దాన్ని వివిధ కోణాల్లో అధ్యయనం చేయాలి. అప్పుడే సంబంధిత అంశం నుంచి ఎలాంటి ప్రశ్న వచ్చినా సమాధానం గుర్తించగలరు. ఇటీవల కామన్వెల్త్ క్రీడలు ముగిశాయి. ఈ అంశం నుంచి వేటిని చదవాలో పరిశీలిస్తే..



- కామన్వెల్త్ క్రీడలు తొలిసారి 1930లో కెనడాలోని హామిల్టన్ నగరంలో జరిగాయి. అప్పటి నుంచి నాలుగేళ్లకోసారి నిర్వహిస్తున్నారు. భారతదేశం తొలిసారిగా 1934లో లండన్‌లో జరిగిన క్రీడల్లో పాల్గొంది. మనదేశం 2010లో క్రీడలకు ఆతిథ్యం కూడా ఇచ్చింది. 20వ కామన్వెల్త్ క్రీడలు జూలై 23 నుంచి ఆగస్టు 3 వరకు స్కాట్లాండ్‌లోని గ్లాస్గో నగరంలో జరిగాయి. దాదాపు 4,950 మంది క్రీడాకారులు 18 క్రీడలలో 261 అంశాల్లో పాల్గొన్నారు. మొత్తం 71 జట్లు పాల్గొన్నాయి. భారత్ నుంచి 215 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో షూటర్ విజయ్ కుమార్ పతాకధారిగా నిలిచాడు.
- ఇంగ్లండ్ జట్టు 58 బంగారు, 59 రజత, 57 కాంస్య పతకాలతో మొత్తం 174 పతకాలు సాధించి పతకాల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. ఆస్ట్రేలియా, కెనడా, స్కాట్లాండ్ 2, 3, 4 స్థానాల్లో నిలిచాయి. మన దేశం 64 పతకాలు సాధించి ఐదో స్థానాన్ని దక్కించుకుంది. వీటిలో 15 స్వర్ణ పతకాలు, 30 వెండి, 19 కంచు పతకాలు ఉన్నాయి.
- భారత్‌కు మొదటి బంగారు పతకాన్ని మహిళల 48 కిలోల వెయిట్ లిఫ్టింగ్‌లో సంజితా చాను సాధించిపెట్టింది. మన దేశానికి బంగారు పతకాలు లభించిన విభాగాలు.. రెజ్లింగ్ (5), షూటింగ్ (4), వెయిట్ లిఫ్టింగ్ (3), స్క్వాష్ (1), బ్యాడ్మింటన్ (1), అథ్లెటిక్స్ (1).
- అభినవ్ బింద్రా, అపూర్వి చందేలా జీతురాయ్, రాహి సర్నోబత్ షూటింగ్‌లో స్వర్ణాలు సాధించగా, సుశీల్ కుమార్, యోగేశ్వర్‌దత్ రెజ్లింగ్‌లో, వికాస్ గౌడ్ డిస్కస్ త్రోలో పారుపల్లి కశ్యప్ బ్యాడ్మింటన్‌లో బంగారు పతకాలు సాధించారు.

డీఎస్సీ లేదా టెట్‌లో మెథడాలజీలో అధిక మార్కులు సాధించేందుకు ప్రిపరేషన్ ఎలా ఉండాలి?

- [illegible]



- డీఎస్సీ/టెట్‌లో విజయాన్ని నిర్ణయించే కీలక విభాగం మెథడాలజీ.
- మెథడాలజీలో ప్రతి ప్రశ్నకు ఇచ్చే నాలుగు ఆప్షన్స్ దాదాపు ఒకేలా ఉంటాయి. దాంతో అభ్యర్థులు ఈ విభాగంలో చాలా తప్పులు చేస్తుంటారు.
- ఇందులో ప్రశ్నలు విశ్లేషణాత్మకంగా, అనువర్తనాలతో కూడి ఉంటాయి.
- మెథడాలజీలోని కీలకాంశాలు.. బోధనా లక్ష్యాలు, అభ్యసనానుభవాలు, మూల్యాంకనం, బోధనా పద్ధతులు, బోధనోపకరణాలు.
- అంశాలను కంటెంట్‌లోని పాఠ్యాంశాలకు అన్వయించుకుని ప్రిపరేషన్ సాగించాలి.
- భావనలను తరగతి, ఉపాధ్యాయుడు, విద్యార్థికి అనుప్రయుక్తం చేసుకుని అధ్యయనం చేయాలి.
- బోధన పద్ధతుల విషయంలో కొంత అయోమయం ఉంటుంది. ఏయే సబ్జెక్టుకు ఏ పద్ధతి సరిపోతుందనే అంశంపై అవగాహన పెంచుకోవాలి.
- మెథడాలజీ కోసం రోజూ కనీసం 2 గంటల సమయం కేటాయించాలి.
- గత ప్రశ్నపత్రాలను, మోడల్ టెస్ట్‌లను ఎక్కువగా ప్రాక్టీస్ చేయాలి.
- వివిధ మెటీరియల్స్‌పై ఆధారపడకుండా తెలుగు అకాడమీ పుస్తకాలకే పరిమితం కావాలి.

స్కూల్ అసిస్టెంట్ లాంగ్వేజ్ (ఇంగ్లిష్)కు ఎలా సిద్ధమవాలి?

- [illegible]

జీకే, కరెంట్ అఫైర్స్: ఈ విభాగంలో స్టాక్ జీకే, కరెంట్ అఫైర్స్ నుంచి ప్రశ్నలు వస్తాయి. భౌగోళిక నామాలు; నదీ తీర నగరాలు; ప్రపంచ దేశాలు-రాజధానులు; ప్రపంచంలో మొట్టమొదట చోటుచేసుకున్న సంఘటనలు; సర్వోత్తమమైనవి; సైన్స్ అండ్ టెక్నాలజీ; అవార్డులు; సదస్సులు; వార్తల్లో వ్యక్తులు; క్రీడారంగ విశేషాలు; కేంద్ర, రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లు; అంతర్జాతీయ రాజకీయ అంశాలు; భారతదేశంలో రాష్ట్రాల విభజన తదితర అంశాలపై దృష్టి సారించాలి. పరీక్షకు ముందు 8 నెలల కాలంలో చోటుచేసుకున్న పరిణామాలపై అవగాహన పెంపొందించుకోవాలి. వర్తమాన వ్యవహారాలకు దినపత్రికలు చదవాలి.



విద్యా దృక్పథాలు: ఈ విభాగంలో ప్రధానంగా భారతదేశంలో విద్యా చరిత్ర- కమిటీలు; వర్తమాన భారత్‌లో విద్యా సంబంధిత అంశాలు; ఉపాధ్యాయ సాధికారత; చట్టాలు-హక్కులు; 2005- భారత పాఠ్య ప్రణాళిక చట్టం తదితర అంశాల నుంచి 20 ప్రశ్నలు వస్తాయి. గత డీఎస్సీలో ప్రతి పాఠ్యాంశానికి సమాన ప్రాతినిధ్యం ఇచ్చారు.

కంటెంట్: ఈ విభాగంలో ప్రధానంగా A Nations Strength, The Swing, Mothers day, Animal farm, Robots and people, Articles, Tenses, Voice, Speech తదితర అంశాల నుంచి 44 మార్కులకు గాను 88 ప్రశ్నలు వస్తాయి. 2012 డీఎస్సీలో అత్యధికంగా Grammar, Animal Farm, A nations Strength నుంచి ప్రశ్నలు వచ్చాయి.

మెథడాలజీ: ఈ విభాగంలో Phonetics, Lesson Planning, Evaluation, Teaching of structurer and Vocabulary వంటి పాఠ్యాంశాల నుంచి 16 మార్కులకుగాను 32 ప్రశ్నలు ఇస్తారు.

ఇన్‌పుట్స్:
జంపాన సుధాకర్,
సీనియర్ ఫ్యాకల్టీ, విజయవాడ.

గత పోటీ పరీక్షల ప్రశ్నపత్రాలను సేకరించి ప్రశ్నల సరళిని, క్లిష్టతను పరిశీలించాలి. వాటికి అనుగుణంగా సిద్ధంకావాలి.

పరీక్ష ఆబ్జెక్టివ్ విధానంలో ఉన్నప్పటికీ ప్రిపరేషన్‌ను బిట్లకే పరిమితం చేయకూడదు. ముఖ్యాంశాలను వివిధ కోణాల్లో అధ్యయనం చేయాలి.

రోజులూ గుర్తుండాలి!

జనరల్ నాలెడ్జ్‌లో ముఖ్యమైన దినోత్సవాలపై తరచూ ప్రశ్నలు అడుగుతున్నారు. పలు రంగాలకు సంబంధించిన ప్రధానమైన రోజులు, వాటి ప్రత్యేకతలను అభ్యర్థులు అధ్యయనం చేయాలి. గుర్తుంచుకోవాలి.



ముఖ్యమైన దినోత్సవాలు

సెప్టెంబరు 15: అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం
సెప్టెంబరు 21: అంతర్జాతీయ శాంతి దినోత్సవం
అక్టోబరు 2: అంతర్జాతీయ అహింసా దినోత్సవం
★ భారత జాతిపిత గాంధీజీ జయంతిని ఐక్యరాజ్య సమితి ఈ విధంగా జరుపుతోంది.
నవంబరు 16: అంతర్జాతీయ సహనశీల (టాలరెన్స్) దినోత్సవం
నవంబరు 16: జాతీయ పత్రికా దినోత్సవం
మే 3: ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం
★ ప్రజాస్వామ్యానికి 3 మూలస్తంభాలు - కార్యనిర్వాహక శాఖ, శాసన నిర్మాణ శాఖ, న్యాయ శాఖ.
★ ప్రజాస్వామ్యానికి 4వ మూల స్తంభంగా లేదా 'ఫోర్త్ ఎస్టేట్'గా పత్రికారంగాన్ని పేర్కొంటారు
★ **జూన్ 30:** సామాజిక మాధ్యమాల (సోషల్ మీడియా) దినోత్సవం
★ ప్రజాస్వామ్యానికి 5వ మూల స్తంభంగా లేదా 'ఫిఫ్త్ ఎస్టేట్'గా సోషల్ మీడియాను (ఉదా: ఫేస్‌బుక్, వాట్సప్) పేర్కొంటున్నారు.
డిసెంబరు 09: అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం
డిసెంబరు 10: అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం



రచయిత
చల్లా నరసింహారెడ్డి
విషయ నిపుణులు

★ ఐక్యరాజ్య సమితి సాధారణ సభ 1948 డిసెంబరు 10న 'విశ్వ మానవ హక్కుల' తీర్మానాన్ని ఆమోదించింది.
మార్చి 15: ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం
డిసెంబరు 24: జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం
★ వినియోగదారుల పరిరక్షణ చట్టం-1986 ఈ రోజు నుంచి అమల్లోకి వచ్చింది.
జూన్ 23: ఐక్యరాజ్యసమితి పబ్లిక్ సర్వీస్ దినోత్సవం
ఏప్రిల్ 21: సివిల్ సర్వీసెస్ దినోత్సవం
★ సివిల్ సర్వీసుల పితామహుడు - కారన్ వాలీస్
★ అఖిల భారత సర్వీసుల పితామహుడు - సర్దార్ వల్లభాయ్ పటేల్
★ ప్రస్తుతం భారతదేశంలోని మొత్తం అఖిల భారత సర్వీసుల సంఖ్య - 3 (IAS, IPS, IFS)
డిసెంబరు 25: జాతీయ సుపరిపాలన (గుడ్ గవర్నెన్స్) దినోత్సవం
★ భారత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజపేయి జయంతి
నవంబరు 26: రాజ్యాంగ దినోత్సవం (సంవిధాన్ దివస్)
★ భారత రాజ్యాంగ ముసాయిదాను 1949 నవంబరు 26న రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది.

సైన్స్ అండ్ టెక్నాలజీ

ఫిబ్రవరి 28: జాతీయ సైన్స్ (విజ్ఞానిక) దినోత్సవం
★ ప్రముఖ భారత భౌతిక శాస్త్రవేత్త సర్ సి.వి.రామన్ 1928 ఫిబ్రవరి - 28న 'రామన్ ఎఫెక్ట్'ని కనుక్కోగా, 1930లో నోబెల్ బహుమతి దక్కింది.
మే 11: జాతీయ టెక్నాలజీ (సాంకేతిక) దినోత్సవం
★ ఆపరేషన్ - శక్తి పేరుతో 1998 మే - 11న భారతదేశం పోఖ్రాన్-2 అణుపరీక్షలను విజయవంతంగా నిర్వహించింది.
ఏప్రిల్ 12: కాస్మోనాటిక్స్ దినోత్సవం
★ ప్రపంచ తొలి వ్యోమగామి రష్యాకి చెందిన యూరీ గగారిన్ 1961 ఏప్రిల్ 12న అంతరిక్షయానం చేశారు.
సెప్టెంబరు 26: అంతర్జాతీయ అణ్వాయుధాల సంపూర్ణ నిర్మూలన దినోత్సవం.

జనవరి 3: ప్రాథమిక విధుల దినోత్సవం
★ జస్టిస్ స్వరణ్ సింగ్ కమిటీ సిఫారసుల మేరకు 1976లో 42వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా రాజ్యాంగంలో కొత్తగా చేర్చిన ప్రాథమిక విధులు 1977 జనవరి 3 నుంచి అమల్లోకి వచ్చాయి.
★ భారత రాజ్యాంగంలోని 4-A వ భాగంలో ఉన్న 51-A ఆర్టికల్‌లో మొత్తం 11 ప్రాథమిక విధులను పొందుపరిచారు. ఇందులో పదింటిని 1976లో, 11వ ప్రాథమిక విధిని 2002లో 86వ రాజ్యాంగ చట్టం ద్వారా చేర్చారు.
జనవరి 25: జాతీయ ఓటర్ల దినోత్సవం
★ భారత ఎన్నికల సంఘాన్ని 1950 జనవరి 25న ఏర్పాటు చేశారు.
ఏప్రిల్ 24: జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం
★ పంచాయతీరాజ్ సంస్థలకు అంటే స్థానిక రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించడానికి 1992లో చేసిన 73వ రాజ్యాంగ సవరణ చట్టం 1993 ఏప్రిల్ 24 నుంచి అమల్లోకి వచ్చింది.
★ స్థానిక స్వపరిపాలన సంస్థల పితామహుడు - లార్డ్ రిప్పన్
నవంబరు 9: జాతీయ న్యాయ సేవల దినోత్సవం
ఏప్రిల్ 14: జాతీయ సామాజిక న్యాయ దినోత్సవం
★ భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న జన్మించారు.
ఫిబ్రవరి 20: ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం.

అమర వీరులు

అక్టోబరు 21: పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం
★ జమ్మూ కశ్మీర్‌లోని లడఖ్ సరిహద్దు ప్రాంతంలో కాపలా కాస్తున్న సి.ఆర్.పి.ఎఫ్ జవాన్లు చైనా దేశ సైనికులతో వీరోచితంగా పోరాడి, 1959 అక్టోబరు 21న ప్రాణాలర్పించారు.
★ భారత ప్రధాని నరేంద్ర మోదీ 2018 అక్టోబరు 21న దేశ మొట్టమొదటి 'జాతీయ పోలీస్ మెమోరియల్, మ్యూజియాన్ని దేశ రాజధాని దిల్లీలో ఆవిష్కరించారు.
★ విపత్తులు సంభవించిన సందర్భాల్లో సహాయ, పునరావాస కార్యక్రమాల్లో పాల్గొనడంతోపాటు ప్రాణాలకు తెగించి అత్యంత ధైర్యసాహసాలతో ప్రజలను రక్షించిన వారికి ఏటా నేతాజీ జయంతి రోజున (అంటే జనవరి 23) నేతాజీ సుభాస్ చంద్రబోస్ అవార్డు ప్రదానం చేయనున్నట్లు 2018 అక్టోబరు 21న ప్రధాని మోదీ అధికారికంగా ప్రకటించారు.
జనవరి 30: అమరవీరుల దినోత్సవం
★ భారత జాతిపిత గాంధీజీ వర్ధంతి

టెట్ కమ్ టీఆర్‌టీ ప్రత్యేకం

జనరల్ నాలెడ్జ్

మార్చి 23: షహీద్ (అమరవీరుడు) దివస్
★ భగత్‌సింగ్ వర్ధంతి.
★ బ్రిటిష్ అధికారి జాన్.పి.శాండర్స్ హత్య, పార్లమెంట్ సెంట్రల్ హాల్‌పై బాంబు దాడి (1929 ఏప్రిల్ 8) కేసులో భగత్‌సింగ్‌తోపాటు సుఖ్‌దేవ్, రాజ్‌గురులను 1931 మార్చి 23న ప్రస్తుత పాకిస్తాన్‌లోని లాహోర్ కేంద్ర కారాగారంలో ఉరి తీశారు.
★ పంజాబ్ కేసరి లాలా లజపతిరాయ్‌పై లాఠీఛార్జ్ చేసింది శాండర్స్ అని అనుమానించిన భగత్‌సింగ్ అతడిని హత్యచేశాడు. వాస్తవానికి సైమన్ కమిషన్ పర్యటనకు వ్యతిరేకంగా లాహోర్‌లో జరిగిన సైమన్ గో బ్యాక్ నిరసనలో పాల్గొన్న లాలా లజపతిరాయ్‌పై 1928 అక్టోబరు 30న లాఠీఛార్జ్ చేసి తీవ్రంగా గాయపర్చిన పోలీస్ అధికారి జేమ్స్.ఎ. స్కాట్.
★ 1907 సెప్టెంబరు 28న జన్మించిన భగత్‌సింగ్ ఆత్మకథ - Why I am Atheist

రక్షణ రంగం

మార్చి 3: జాతీయ రక్షణ (డిఫెన్స్) దినోత్సవం
మార్చి 4: జాతీయ భద్రత (సెక్యూరిటీ) దినోత్సవం
జనవరి 15: సైనిక దినోత్సవం (ఆర్మీ డే)
★ స్వతంత్ర భారతదేశ తొలి భారతీయ 'కమాండర్-ఇన్-చీఫ్'గా ఫీల్డ్ మార్షల్ కె.ఎం.కరియప్ప ఈ రోజు బాధ్యతలు స్వీకరించారు.
అక్టోబరు 8: వైమానిక దళ దినోత్సవం (ఎయిర్ ఫోర్స్ డే)
★ భారత వైమానిక దళాన్ని 1932 అక్టోబరు 8న నెలకొల్పారు
డిసెంబరు 4: నౌకాదళ దినోత్సవం (నేవీ డే)
★ ఇండో - పాక్ యుద్ధంలో భాగంగా భారత క్షిపణి విధ్వంసక నౌకలు కరాచీ నౌకాశ్రయం వద్ద ఉన్న పాకిస్తాన్ నౌకాదళ స్థావరంపై 1971 డిసెంబరు 4న మెరుపుదాడి చేశాయి.
ఫిబ్రవరి 1: తీర రక్షక దళ దినోత్సవం (కోస్ట్ గార్డ్స్ డే)
డిసెంబరు 7: సాయుధ దళాల పతాక దినోత్సవం
డిసెంబరు 1: బి.ఎస్.ఎఫ్. డే
★ 1965 ఇండో - పాక్ యుద్ధం తర్వాత ఇండియా-పాకిస్తాన్ సరిహద్దుల్లో పహారా కోసం 1965 డిసెంబరు 1న భారత ప్రభుత్వం సరిహద్దు భద్రతా దళాన్ని (బి.ఎస్.ఎఫ్.) ఏర్పాటు చేసింది.
అక్టోబరు 24: ఐ.టి.బి.పి. డే
★ 1962 సినో - ఇండియన్ వార్‌గా ప్రసిద్ధిగాంచిన ఇండియా - చైనా యుద్ధం తర్వాత ఇండియా - టిబెట్ సరిహద్దు కాపలా కోసం 1962 అక్టోబరు - 24న భారత ప్రభుత్వం 'ఇండో - టిబెటన్ బోర్డర్ పోలీస్'ను (ఐ.టి.బి.పి.) ఏర్పాటు చేసింది.
డిసెంబరు 20: ఎస్.ఎస్.బి. డే
★ ఇండియా - భూటాన్, ఇండియా - నేపాల్ సరిహద్దు పహారా కోసం ప్రభుత్వం 1963 డిసెంబరు - 20న 'సశస్త్ర సీమాబల్'ను (ఎస్.ఎస్.బి.) ఏర్పాటు చేసింది.
జులై 27: సి.ఆర్.పి.ఎఫ్ (రైజింగ్) డే
★ భారతదేశంలోనే అతిపెద్ద పారా మిలటరీ దళం - సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్
మే 29: ఐక్య రాజ్యసమితి శాంతి పరిరక్షకుల దినోత్సవం
★ ఐక్యరాజ్య సమితి సైన్యాన్ని శాంతి పరిరక్షక దళం లేదా బ్లూ ఆర్మీ, బ్లూ హెల్మెట్స్‌గా పిలుస్తారు.
జులై 26: కార్గిల్ దివస్
★ 1999 - కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్‌పై భారతదేశం జులై 26న విజయం సాధించింది.
డిసెంబరు 16: విజయ్ దివస్. (ప్రస్తుతం బంగ్లాదేశ్‌గా పిలుస్తున్న ఒకప్పటి తూర్పు పాకిస్తాన్‌కి స్వాతంత్ర్యం కల్పించడం కోసం పాకిస్తాన్‌తో చేసిన యుద్ధంలో భారత దేశం 1971 డిసెంబరు - 16న విజయం సాధించింది.)



పశ్చాత్తాపం కన్నా ప్రయత్నించి ఓడటం మేలు

చాలా మంది తమకు ఆసక్తి ఉన్న పనిని మొదలుపెట్టాలన్న కోరిక ఉన్నప్పటికీ, ఓటమి భయంతో సవాళ్లను స్వీకరించడానికి ఇష్టపడరు. దీంతో తమకు సౌకర్యవంతమైన చోటే అనాసక్తిగా పనిచేస్తూ ఉండిపోతారు. దీనివల్ల తమ కలలను సాకారం చేసుకోలేకపోవడమే కాదు, పని చేసిన రంగంలోనూ ఉన్నత స్థాయికి వెళ్లలేరు. దీంతో జీవిత చరమాంకంలో పశ్చాత్తాపానికి గురవుతుంటారు. చేయిదాటిపోయిన తర్వాత పశ్చాత్తాపం చెందేకన్నా ఓటమి ఎదురైనా సరే ప్రయత్నించడంలోనే సంతృప్తి ఉంటుందని గుర్తుంచుకోండి.

– డేవిడ్ లవ్‌జాయ్,
పాడ్‌కాస్టర్

కార్గిల్ 'విజయ్ దివస్' ఏరోజు నిర్వహిస్తారు?

ఏప్రిల్

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం (ఏప్రిల్ 7)



- ప్రపంచ ఆరోగ్య సంస్థని 1948 ఏప్రిల్ 7న ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా 1948లో మొదటి వరల్డ్ హెల్త్ అసెంబ్లీ జరిగింది. ఈ సమావేశంలోనే ఏటా ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరపాలని నిర్ణయించారు.
- 1950 నుంచి ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.
- డబ్ల్యూహెచ్ఓ ప్రధాన కార్యాలయం జెనీవా (స్విట్జర్లాండ్)లో ఉంది. ఈ సంస్థకు డైరెక్టర్ జనరల్‌గా టెడ్రోస్ అధానోమ్ గేబ్రియేసస్ (ఇథియోపియా) 2017 జూలై 1 నుంచి బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

జలియన్ వాలాబాగ్ ఉదంతం (ఏప్రిల్ 13)

- పంజాబ్‌లోని జలియన్ వాలాబాగ్‌లో 1919 ఏప్రిల్ 13న ప్రజలు బైశాఖీ ఉత్సవాలు జరుపుకుంటుండగా జనరల్ డయ్యర్ నేతృత్వంలోని సైన్యం వారిపై కాల్పులు జరిపింది. ఈ సంఘటనలో వేలాది మంది మరణించారు.
- ఈ సంఘటన కారణంగానే విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ 'నైట్ హుడ్' బిరుదును తిరస్కరించారు.

జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవం (ఏప్రిల్ 24)

- పంచాయితీ రాజ్ విధానాన్ని భారతదేశంలో మొదటగా 1959 అక్టోబరు 2న రాజస్థాన్‌లోని నాగౌర్ జిల్లాలో ప్రారంభించారు.
- గ్రామ పంచాయితీలకు రాజ్యాంగ బద్ధత కల్పిస్తూ 1992లో 73వ రాజ్యాంగ సవరణ చట్టాన్ని తీసుకొచ్చారు. ఇది 1993 ఏప్రిల్ 24 నుంచి అమల్లోకి వచ్చింది. దీనికి గుర్తుగా ఏటా ఏప్రిల్ 24న పంచాయితీ రాజ్ దినోత్సవాన్ని జరుపుతున్నారు.
- బ్రిటిష్ గవర్నర్ జనరల్ రిప్పన్ స్థానిక సంస్థల పితామహుడిగా పేరు పొందారు.
- పంచాయితీ రాజ్ వ్యవస్థ అమల్లోకి వచ్చి 50 ఏళ్ల పూర్తయిన సందర్భంగా 2009 - 10 సంవత్సరాన్ని గ్రామసభ సంవత్సరంగా ప్రకటించారు.
- గ్రామసభలను ఏడాదికి నాలుగు సార్లు అంటే ఏప్రిల్ 14, జూలై 1, అక్టోబరు 3, జనవరి 2 తేదీల్లో తప్పని సరిగా నిర్వహించాల్సి ఉంటుంది.
- పంచాయితీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ (1957), వీటీ. కృష్ణ మాచారి కమిటీ (1960), టకత్ మాల్ జైన్ స్టడీ గ్రూప్(1966), అశోక్ మెహతా కమిటీ (1978), జీవీకే రావు కమిటీ (1985), డా.ఎల్ఎం సింగ్వీ (1986), పీకే.తుంగన్ కమిటీ (1988)లను నియమించారు.

అంతర్జాతీయ నృత్య దినోత్సవం (ఏప్రిల్ 29)

- ప్రముఖ ఫ్రెంచ్ నాట్యకారుడు, బ్యాలెట్ మాస్టర్ అయిన 'జీన్ జార్జెస్ నొవెరె' జ్ఞాపకార్థం అంతర్జాతీయ నృత్య దినోత్సవాన్ని జరుపుతున్నారు. ఈయన 1727 ఏప్రిల్ 29న జన్మించారు. ఈయన బ్యాలెట్ డి యాక్షన్ కళకు సృష్టికర్తగా పేరుపొందారు.
- యునెస్కోకు కళారంగ భాగస్వామి అయిన ఇంటర్నేషనల్ థియేటర్ ఇనిస్టిట్యూట్ (ఐటీఐ) 1982 ఏప్రిల్ 29 నుంచి అంతర్జాతీయ నృత్య దినోత్సవాన్ని నిర్వహిస్తోంది.

జూన్

అంతర్జాతీయ బాలల దినోత్సవం (జూన్ 1)

- కొన్ని దేశాలు జూన్ 1ని అంతర్జాతీయ బాలల దినోత్సవంగా గుర్తించలేదు. ఉదాహరణకు అమెరికాలో జూన్ రెండో ఆదివారం రోజున బాలల దినోత్సవాన్ని జరుపుతారు.
- విశ్వ బాలల దినోత్సవాన్ని ఏటా నవంబరు 20న నిర్వహిస్తారు.

ప్రపంచ పర్యావరణ దినోత్సవం (జూన్ 5)

- ఐక్యరాజ్య సమితి సాధారణ సభ మొదటగా 1972 జూన్ 5 నుంచి 16 వరకు 'విశ్వ మానవ పర్యావరణ సదస్సు'ను నిర్వహించింది. ఈ సందర్భంగా స్వీడన్ రాజధాని 'స్టాక్ హోమ్'లో పర్యావరణ పరిరక్షణ అంశంపై సమావేశాలు జరిగాయి. అప్పటి నుంచి జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. 1973 నుంచి ఈ పరంపర ప్రారంభమైంది.
- నైరోబీ (కెన్యా)లో ఐక్యరాజ్య సమితి పర్యావరణ కార్యక్రమ సంస్థ (1972)ని ఏర్పాటు చేశారు. ఈ సంస్థ పర్యావరణానికి సంబంధించి ప్రజల్లో అవగాహన కల్పిస్తుంది. పలు వైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తుంది.
- 2018లో 'ప్లాస్టిక్ కాలుష్యాన్ని పారద్రోలుదాం' ఇతివృత్తంతో జరిగిన ప్రపంచ పర్యావరణ దినోత్సవానికి భారతదేశం ఆతిథ్యమిచ్చింది.

అంతర్జాతీయ యోగా దినోత్సవం (జూన్ 21)



- యోగా దినోత్సవం కోసం భారతదేశం 2014 డిసెంబరు 11న ఐక్యరాజ్యసమితిలో తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. దీనికి 177 దేశాలు మద్దతు తెలిపాయి. దీంతో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించింది.
- ఈ దినోత్సవాన్ని 2015 నుంచి ప్రపంచవ్యాప్తంగా జరుపుతున్నారు.

అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవం (జూన్ 23)

- పారిస్‌లోని సార్బోన్‌లో 1894 జూన్ 23న ఆధునిక ఒలింపిక్స్‌ను నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సందర్భానికి గుర్తుగా 1948 నుంచి జూన్ 23న అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవాన్ని జరుపుతున్నారు.
- మొదటి ఒలింపిక్ గేమ్స్ 1896లో ఏథెన్స్‌లో జరిగాయి.
- 31వ సమ్మర్ ఒలింపిక్ గేమ్స్ 2016 ఆగస్టు 5 నుంచి 21 వరకు బ్రెజిల్‌లోని రియోడీజెనిరోలో జరిగాయి. వీటిని 'రియో 2016'గా పిలిచారు.
- 32వ సమ్మర్ ఒలింపిక్స్ 2020లో జపాన్ రాజధాని టోక్యోలో జరుగనున్నాయి. అలాగే 2024లో పారిస్‌లోను 2028లో లాస్ ఏంజిల్స్‌లోను జరుగుతాయి.

జాతీయ గణాంక దినోత్సవం (జూన్ 29)

- భారతదేశంలో సామాజిక, ఆర్థిక ప్రణాళికా రచన, విధాన రూపకల్పనలపై అవగాహన కలిగించేందుకు గాను జూన్ 29న జాతీయ గణాంక దినోత్సవాన్ని జరుపుతున్నారు.
- ప్రముఖ భారత ఆర్థిక శాస్త్రవేత్త ప్రశాంత చంద్ర మహలనోబిస్ జయంతి జ్ఞాపకార్థం 2007 నుంచి ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈయన 1893 జూన్ 29న జన్మించారు.
- మహలనోబిస్ దేశంలోనే మొదటి గణాంక పత్రిక 'సంఖ్య'ను స్థాపించారు. ఈయన ఇండియన్ స్టాటిస్టికల్ ఇనిస్టిట్యూట్‌ను ఏర్పాటు చేశారు.
- 2018లో 'క్వాలిటీ అస్యూరెన్స్ ఇన్ ఆఫీషియల్ స్టాటిస్టిక్స్' ఇతివృత్తంగా గణాంక దినోత్సవాన్ని నిర్వహించారు.

పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ నాలెడ్జ్



వి. కరుణ
సీనియర్ ఫ్యాకల్టీ

జూలై

జాతీయ వైద్యుల దినోత్సవం (జూలై 1)

- ప్రముఖ వైద్యులు డా. బిధాన్ చంద్ర రాయ్ జ్ఞాపకార్థం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈయన జయంతి, వర్ధంతి ఒకే రోజు కావడం గమనార్హం.

ప్రపంచ జనాభా దినోత్సవం (జూలై 11)

- 1987 జూలై 11న ప్రపంచ జనాభా 500 కోట్లు దాటిన సందర్భంగా ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.
- ప్రపంచ జనాభా 1999 అక్టోబరు 12న 600 కోట్లు ఉండగా 2011 అక్టోబరు 31నాటికి 700 కోట్లు దాటింది.
- 700 కోట్ల సంఖ్యా శిశువులుగా 'నర్గిస్' (ఇండియా - ఉత్తరప్రదేశ్ - దానేర్ గ్రామం), 'డానికామే కాయ్‌చో' (ఫిలిప్పీన్స్) గుర్తింపు పొందారు.
- 2011 జనగణన ప్రకారం భారతదేశం మొత్తం జనాభా 1,21,08,54,977. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం జనాభా 4,95,77,103.

కార్గిల్ విజయ్ దివస్ (జూలై 26)

- భారతదేశం 1999 జూలై 26న కార్గిల్ యుద్ధంలో విజయం సాధించింది. ఈ సందర్భంగా కార్గిల్ విజయ్ దివస్‌ను పాటిస్తున్నారు.

మరికొన్ని ముఖ్యమైన దినోత్సవాల సమాచారం, వాటి నేపథ్యం... రేపటి సంచికలో....

మే

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే 1)

- దీనినే మే డే అని కూడా పిలుస్తారు.
- ప్రపంచ శ్రామికుల శ్రేయస్సు కోసం 'ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్'ను స్థాపించారు. ఇది మొదటి ప్రపంచ యుద్ధానంతరం వెర్సైల్స్ సంధి తరవాత 1919లో ఏర్పాటైంది.
- విశ్వవ్యాప్తంగా సామాజిక న్యాయం అనే అంశం ఇతివృత్తంగా ఐఎల్ఓను రూపొందించారు. ఇందులో 187 దేశాలు ఉన్నాయి.
- ఐఎల్ఓ ప్రధాన కార్యాలయం జెనీవా (స్విట్జర్లాండ్)లో ఉంది
- మొదటి ఇంటర్నేషనల్ లేబర్ కాన్ఫరెన్స్ 1919 అక్టోబరులో జరిగింది. ఇప్పటి వరకు మొత్తం 107 ఇంటర్నేషనల్ లేబర్ సమావేశాలు జరిగాయి.
- ఈ ఏడాది (2018) అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని 'యునైటింగ్ వర్కర్స్ ఫర్ సోషల్ అండ్ ఎకనామిక్ అడ్వాన్స్‌మెంట్' ఇతివృత్తంతో నిర్వహించారు.
- ఐఎల్ఓ ఏర్పాటై 2019 నాటికి వందేళ్ల పూర్తవుతాయి.

రెడ్ క్రాస్ డే (మే 8)

- ఇంటర్నేషనల్ కమిటీ ఆఫ్ ది రెడ్ క్రాస్ (ఐసీఆర్‌సీ) వ్యవస్థాపకులు, మొదటి నోబెల్ శాంతి బహుమతి గ్రహీత 'హెన్రీ డ్యూనాంట్' జన్మదినం సందర్భంగా రెడ్ క్రాస్ డేను నిర్వహిస్తున్నారు. ఈయన 1828 మే 8న జన్మించారు.
- ఇంటర్నేషనల్ రెడ్ క్రాస్ & రెడ్ క్రీసెంట్ మూమెంట్‌ను అంతర్జాతీయ మానవతా ధృక్పథంతో 1863లో ఏర్పాటు చేశారు. ఇందులో ప్రపంచవ్యాప్తంగా 17 మిలియన్ల వాలంటీర్లు ఉన్నారు.
  దీని ప్రధాన కార్యాలయం జెనీవాలో ఉంది.
- 1919లో 'ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ రెడ్ క్రాస్ అండ్ రెడ్ క్రీసెంట్ సొసైటీస్' (ఐఎఫ్ఆర్‌సీ)ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఇందులో 190 సొసైటీలు సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి.
- రెడ్ క్రాస్ సంస్థకు 1917, 1944, 1963లో మూడు నోబెల్ బహుమతులు లభించాయి.

జాతీయ సైన్స్ దినోత్సవం (మే 11)

- భారతదేశంలో రాజస్థాన్ - పోఖ్రాన్ వద్ద రెండోసారి (1998 మే 11, 13 న)అణు పరీక్షలు నిర్వహించారు. ఈ సంఘటనకు గుర్తుగా ఏటా మే 11న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.
- భారతదేశంలో అణు పరీక్షలు మొదటగా పోఖ్రాన్‌లో 1974 మే 18న జరిగాయి.

ప్రపంచ టెలీ కమ్యూనికేషన్ & ఇన్ఫర్మేషన్ సొసైటీ దినోత్సవం (మే 17)



- ఇంటర్నెట్, కమ్యూనికేషన్ టెక్నాలజీ వినియోగం, సమాజం & ఆర్థిక వ్యవస్థ, డిజిటల్ డివైడ్ కోసం ఉన్న అవకాశాలపై అవగాహన కల్పించేందుకుగాను ఏటా మే 17న ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.
- వరల్డ్ వైడ్ వెబ్(www)ను 1991 ఆగస్టు 6న 'టీమ్ బెర్నర్స్ లీ' (అమెరికా) రూపొందించారు.
- ఇ-మెయిల్‌ను 'రౌటామ్ లిసన్' (అమెరికా) రూపొందించారు.
- ఫేస్‌బుక్‌ను 2004 ఫిబ్రవరి 4న 'మార్క్ జుకర్ బర్గ్' (అమెరికా) ప్రారంభించారు.
- ట్విట్టర్‌ను ఆస్ట్రేలియాకు చెందిన 'జాక్ డోర్సే' 2006 జూలై 15న ప్రారంభించారు.
- యూ ట్యూబ్‌ను 'చాడ్ హర్లే' 2005 ఫిబ్రవరి 14న ప్రారంభించారు.
- 'నీ' లాంగ్వేజ్ సృష్టి కర్త 'డెన్నిస్ రిట్చీ'
- వికీ పీడియాను 2001 జనవరి 15న జిమ్మీవేల్స్, లారీ సాంగర్‌లు ఉమ్మడిగా ప్రారంభించారు.
- 'గూగుల్'ను 1998 సెప్టెంబరు 4న సెర్జెబ్రిన్, లానీపేజ్‌లు స్థాపించారు.
- 'యాపిల్ కంప్యూటర్ సంస్థను 'స్టీవ్ జాబ్స్', 'స్టీన్ ఓజ్నియోగి'లు స్థాపించారు.
- 'ఇన్‌స్టాగ్రామ్'ను 2010 అక్టోబరులో 'కెవిన్ సిస్ట్రోమ్', 'మైక్ క్రెజర్'లు ఉమ్మడిగా ప్రారంభించారు.

ఉగ్రవాద వ్యతిరేక దినం (మే 21)

- భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్యకు గురైన సంఘటనకు గుర్తుగా ఏటా మే 21న ఉగ్రవాద వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుతున్నారు.
- 1991 మే 21న రాజీవ్‌గాంధీని ఉగ్రవాదులు హత్య చేశారు.

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?


వి. కరుణ

పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ నాలెడ్జ్

మనదేశంలో ఏడాది పొడవునా ప్రతి రోజుకు ఒక ప్రాముఖ్యం ఉంది. స్వాతంత్ర్య దినోత్సవం, చిల్డ్రన్స్ డే వంటివి అందరికీ తెలిసే ఉంటాయి. కానీ కాలక్రమేణా కొన్ని ప్రముఖ సంఘటనలు మరుగున పడుతున్నాయి. వీటి గురించి యువతకు తెలియ జెప్పాలన్న ఆశయంతో ప్రభుత్వం కొన్ని దినోత్సవాలను నిర్ణయించి విధిగా నిర్వహిస్తోంది. అలాగే ప్రపంచ వ్యాప్తంగా కూడా కొన్ని ప్రముఖ దినోత్సవాలు జరుగుతున్నాయి. దీనితో ఉద్యోగ పరీక్షల్లో వీటికి సంబంధించిన ప్రశ్నలు రావడం పరిపాటైంది. అందుకే పోటీ పరీక్షల కోణంలో ముఖ్యమైన తేదీలను, వాటి ప్రాముఖ్యాన్ని తెలుసుకుందాం....

జనవరి

ప్రవాస భారతీయ దినోత్సవం (జనవరి 9)

- జాతిపిత మహాత్మాగాంధీ 1915 జనవరి 9న దక్షిణాఫ్రికా నుంచి భారతదేశానికి తిరిగి వచ్చారు. ఈ సందర్భానికి గుర్తుగా 2003 నుంచి ఏటా జనవరి 9న ప్రవాస భారతీయ దినోత్సవాన్ని జరుపుతున్నారు.
- 2015 నుంచి రెండేళ్లకోసారి ఈ దినోత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా జరిగే ప్రత్యేక కార్యక్రమాలకు ప్రవాసులను ఆహ్వానిస్తున్నారు.
- 14వ ప్రవాస భారతీయ దివస్‌ను 2017 జనవరి 7 నుంచి 9 వరకు బెంగళూరులో నిర్వహించారు. 'రీడిఫైనింగ్ ఎంగేజ్‌మెంట్ విత్ ది ఇండియన్ డయాస్పోరా' ఇతివృత్తంతో కార్యక్రమాలు జరిగాయి.
- 15వ ప్రవాస భారతీయ దివస్‌ను 2019 జనవరి 21 నుంచి 23 మధ్య ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో నిర్వహించనున్నారు.

జాతీయ యువజన దినోత్సవం (జనవరి 12)

- యూత్ ఐకాన్‌గా పేరుపొందిన స్వామి వివేకానంద జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జనవరి 12న జాతీయ యువజన దినోత్సవాన్ని జరుపుతున్నారు.
- వివేకానందుని అసలు పేరు నరేంద్రనాథ్ దత్తా. ఇతడు 1863 జనవరి 12న జన్మించాడు.
- 2013లో వివేకానందుని 150వ జయంత్యుత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా 'వివేక్ ఎక్స్‌ప్రెస్' పేరుతో నాలుగు రైలు సర్వీసులను ప్రారంభించారు.
- దిబ్రూఘర్ (అసోం) - కన్యాకుమారి (తమిళనాడు) మధ్య తొలి వివేక్ ఎక్స్‌ప్రెస్ సర్వీసు ప్రారంభమైంది. ఇది దేశంలోనే అత్యధిక దూరం ప్రయాణించే రైలు సర్వీసుగా పేరు పొందింది. ఈ రైలు ప్రయాణించే మొత్తం దూరం 4279 కిలోమీటర్లు.
- దీనికి ముందు జమ్ముతావి - కన్యాకుమారి మధ్య ప్రయాణించే రైలు సర్వీసే అతి పెద్దది. ఈ రైలు ప్రయాణించే దూరం 3715 కిమీ.

జాతీయ బాలికా దినోత్సవం (జనవరి 24)



- బాలికలకు అవసరమైన పౌష్టికాహారాన్ని, విద్య & వైద్య సదుపాయాలను కల్పిస్తూ వారి స్వావలంబనకు కృషి చేసేందుకుగాను జాతీయ బాలికా దినోత్సవాన్ని జరుపుతున్నారు.
- 2009 నుంచి ఏటా జనవరి 24న బాలికా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. బాలికలపై వివిధ రకాల సామాజిక వివక్షలను నిర్మూలించడమే ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశం.
- 2011 జనగణన ప్రకారం దేశంలో ప్రతి వెయ్యి మంది బాలురకు 918 మంది బాలికలు మాత్రమే ఉన్నారు. బాలల లింగ నిష్పత్తి అరుణాచల్‌ప్రదేశ్‌లో అత్యధికంగా 972 కాగా హరియాణాలో అత్యల్పంగా 834. ఆంధ్రప్రదేశ్‌లో ఈ నిష్పత్తి 944గా నమోదైంది.
- బాలల లింగ నిష్పత్తిని పెంచడం, బాలికలకు విద్యతో పాటు పౌష్టికాహారాన్ని అందించడం వంటి లక్ష్యాలతో కేంద్రం 'బేటీ బచావో - బేటీ పఢావో' పథకాన్ని ప్రారంభించింది. 2015 జనవరి 22న హరియాణాలోని పానిపట్‌లో ఈ పథకం ప్రారంభమైంది. దీంతోపాటే 'సుకన్యా సమృద్ధి యోజన' పథకం కూడా అమల్లోకి వచ్చింది.
- బేటీ బచావో - బేటీ పఢావో కార్యక్రమాన్ని మొదట వంద జిల్లాల్లో ప్రారంభించారు. దీనిని మిగిలిన జిల్లాలకూ విస్తరించేందుకు కృషి చేస్తున్నారు.
- కేంద్ర మాతా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ, కేంద్ర వైద్య కుటుంబ సంక్షేమ శాఖ, కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ ఉమ్మడిగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నాయి.
- 2016 ఒలింపిక్స్‌లో కాంస్య పతక విజేత సాక్షి మాలిక్‌ను ఆదే ఏడాది ఆగస్టు 26 నుంచి ఈ పథకానికి బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించారు.

జాతీయ ఓటర్ల దినోత్సవం (జనవరి 25)

- భారత ఎన్నికల సంఘాన్ని ఏర్పాటు చేసి అరవయ్యేళ్లు (డైమండ్ జూబ్లీ) పూర్తయిన సందర్భంగా 2011 నుంచి జనవరి 25ని జాతీయ ఓటర్ల దినోత్సవంగా గుర్తించారు. దీనికోసం కేంద్రమంత్రి మండలి 2011 జనవరి 20న ఆమోదముద్ర వేసింది.
- కేంద్ర ఎన్నికల సంఘాన్ని 1950 జనవరి 25న ఏర్పాటు చేశారు.
- ఈ సంఘానికి మొదటి ఎన్నికల కమిషనర్ సుకుమార్ సేన్. ప్రస్తుత ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా 'ఓమ్ ప్రకాష్ రావత్' (2018 జనవరి 23 నుంచి) కొనసాగుతున్నారు. ఈయన ఎన్నికల సంఘానికి 22వ కమిషనర్. ఇతనితోపాటు సునీల్ అరోరా, అశోక్ లావాసాలు ఇతర కమిషనర్లుగా పనిచేస్తున్నారు.
- భారత ఎన్నికల సంఘం మొదట్లో ఏకసభ్య కమిషన్‌గా ఉండేది. ప్రస్తుతం త్రిసభ్య కమిషన్‌గా ఉంది.

భారత గణతంత్ర్య దినోత్సవం (జనవరి 26)

- భారతదేశం 1950 జనవరి 26న గణతంత్ర్య దేశంగా ఆవిర్భవించింది. ఈ సందర్భంగా ఏటా జరిగే గణతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఒక దేశాధినేతను ముఖ్య అతిథిగా ఆహ్వానించడం ఆనవాయితీగా వస్తోంది.
- 1950లో మొదటి గణతంత్ర వేడుకలకు అప్పటి ఇండోనేషియా అధ్యక్షుడు సుకర్నో ముఖ్య అతిథిగా విచ్చేశారు.
- 2018 జనవరి 26న జరిగిన 69వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు దేశచరిత్రలోనే తొలిసారిగా పది దేశాల అధినేతలను ఆహ్వానించారు. మయన్మార్ స్టేట్ కౌన్సిలర్ అంగ్‌సాన్ సూకీ, వియత్నాం ప్రధాని న్గ్యేన్ షువాన్ ఫుక్, ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు రొడ్రిగో డటెర్ట్, థాయ్‌లాండ్ ప్రధాని ప్రయుత్ చాన్-ఓచా, సింగపూర్ ప్రధాని లీహ్సీన్ లూంగ్, బ్రూనై సుల్తాన్ హాజి హస్సానల్ బొల్కియా, ఇండోనేషియా అధ్యక్షుడు జోకో విడొడొ, మలేషియా ప్రధాని నజీబ్ రజాక్, లావోస్ ప్రధాని తాంగ్లోన్ సిసొలిత్, కంబోడియా ప్రధాని హన్ సెన్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.
- ఇద్దరు ఉగ్రవాదులను హతమార్చి ప్రాణాలు కోల్పోయిన ఎయిర్‌ఫోర్స్ గార్డ్ కమాండో 'కార్పోరల్ జ్యోతి ప్రకాశ్ నిరాలా'కు ఈ ఏడాది గణతంత్ర్య వేడుకల్లో 'అశోక చక్రను ప్రకటించారు.

అమర వీరుల దినోత్సవం (జనవరి 30)

- 1948 జనవరి 30న జాతిపిత మహాత్మాగాంధీ మరణించిన సందర్భంగా అమరవీరుల దినోత్సవాన్ని జరుపుతున్నారు. ప్రపంచ కుష్ఠు వ్యాధి నివారణ దినోత్సవాన్ని కూడా ఇదే రోజు నిర్వహిస్తున్నారు.

ఫిబ్రవరి

తీర రక్షక దళ దినోత్సవం (ఫిబ్రవరి 1)

- భారతదేశ తీరాన్ని కాపాడే రక్షక దళం సేవలకు గుర్తింపుగా ఫిబ్రవరి 1న కోస్ట్ గార్డ్ డేను జరుపు తున్నారు.
- దేశంలోని దీవులతో కలిపి మొత్తం తీరరేఖ పొడవు 7516 కి.మీ. దీవులు మినహా ప్రధాన భూభాగంలో తీరరేఖ పొడవు 6,100 కిమీ.
- భారతదేశంలో తొమ్మిది రాష్ట్రాలకు తీరరేఖ ఉంది. అత్యధికంగా గుజరాత్‌లో 1,054 కిమీ ఉండగా అత్యల్పంగా గోవాలో 34 కిమీ తీరరేఖ ఉంది.

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం (ఫిబ్రవరి 21)

- అంతరించి పోతున్న అరుదైన భాషలను కాపాడేందుకు యునెస్కో 1999లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవానికి రూపకల్పన చేసింది. 2000 సంవత్సరం నుంచి ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.
- 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో మొత్తం 19,569 భాషలు లేదా మాండలికాలు ఉన్నట్లు తెలుస్తోంది. వీటిలో 1969 భాషలను హేతుబద్ధీకరించిన మాతృభాషలుగా గుర్తించారు. 1474 భాషలు వర్గీకరణలో లేవు. దేశ జనాభాలో వెయ్యి కన్నా ఎక్కువ మంది మాట్లాడే భాషలు 121 ఉన్నాయి. వీటిలో 22 భాషలను భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో గుర్తించారు. మిగిలిన 99 నాన్ షెడ్యూల్ భాషలుగా ఉన్నాయి.
- తాజా గణాంకాల ప్రకారం దేశ జనాభాలో 96.71 శాతం మందికి అధికార భాషలే మాతృ భాషలుగా ఉన్నాయి.
- 2001లో షెడ్యూల్‌లో లేని భాషలు 100. 2011లో అవి 99గా నమోదయ్యాయి. తాజాగా సింధీ, పర్షియన్ భాషలు మాట్లాడేవారు గణనీయమైన స్థాయిలో లేకపోవడంతో వాటిని షెడ్యూల్ నుంచి తొలగించారు. ఇదే సమయంలో 'మావో' భాషను షెడ్యూల్‌లో చేర్చారు.

జాతీయ సైన్స్ దినోత్సవం (ఫిబ్రవరి 28)

- ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త సీవీ.రామన్ 1928 ఫిబ్రవరి 28న 'రామన్ ఎఫెక్ట్'ను ప్రకటించారు. ఈ సందర్భంగా ఏటా ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుతున్నారు.
- సీవీ.రామన్‌కు 1930లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది. 1954లో భారత రత్న అందుకున్నారు. భారత రత్న అందుకొన్న తొలి ముగ్గురిలో ఈయన ఒకరు.
- దేశవ్యాప్తంగా ప్రజలకు సైన్స్‌మీద అవగాహన కలిగించడమే కాకుండా విజ్ఞానశాస్త్రంలో అభివృద్ధి సాధించేందుకు 1914 నుంచి ఏటా జనవరిలో ఇండియన్ సైన్స్ కాంగ్రెస్‌ను నిర్వహిస్తున్నారు.
- 1914 జనవరి 15 నుంచి 17 వరకు కలకత్తా యూనివర్సిటీలో మొదటి ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ జరిగింది. ఇదే యూనివర్సిటీలో 2018 జనవరి 3 నుంచి 7 వరకు 100వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ జరిగింది.
- ఇటీవల మార్చి 16 నుంచి 20 వరకు మణిపూర్ సెంట్రల్ యూనివర్సిటీలో 105వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ జరిగింది.
- 106వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ 2019 జనవరి 3 నుంచి 7 వరకు పంజాబ్ జలంధర్‌లోని లవ్‌లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీలో జరుగనుంది.



మార్చి

అంతర్జాతీయ మహిళా దినోత్సవం (మార్చి 8)



- ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో మహిళలు సాధికారత సాధించాలనే సదుద్దేశంతో 1911 నుంచి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. మహిళలకు ప్రోత్సాహం, గౌరవం అందించడమే దీని ప్రధాన ఉద్దేశం. 2011 నాటికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రారంభమై వందేళ్లు పూర్తయ్యాయి.
- 2018లో మహిళా దినోత్సవానికి ఐక్యరాజ్యసమితి 'బ్రైట్ ఈజ్ నౌ: రూరల్ అండ్ అర్బన్ యాక్టివిస్ట్స్ ట్రాన్స్‌ఫార్మింగ్ వొమెన్స్ లైవ్స్' అనే ఇతివృత్తాన్ని నిర్దేశించింది.
- 2017 నవంబరు 18న జరిగిన 'మిస్ వరల్డ్' పోటీల్లో మనదేశానికి చెందిన 'మానుషి చిల్లార్ (హర్యానా) ప్రపంచ సుందరిగా నిలిచారు. ఈమె ప్రపంచ సుందరి కిరీటాన్ని సాధించిన ఆరవ భారతీయురాలు.
- 2017 నవంబరు 26న జరిగిన మిస్ యూనివర్స్ పోటీల్లో దక్షిణాఫ్రికాకు చెందిన డెమిలై నెల్ పీటర్ కిరీటాన్ని గెలుచుకున్నారు.
- 2017 నవంబరు 4న జరిగిన మిస్ ఎర్త్ పోటీల్లో ఫిలిప్పీన్స్‌కు చెందిన కరెన్ ఇబాస్కో ఎంపికయ్యారు.
- 2018 జూన్ 19న ముంబైలో జరిగిన ఫెమీనా మిస్ ఇండియా పోటీల్లో తమిళనాడుకు చెందిన అనుకీర్తి వాస్ టైటిల్ క్రౌన్ గెలుచుకున్నారు.

జాతీయ గణితశాస్త్ర దినోత్సవం ఎప్పుడు?

వి. కరుణ
సీనియర్ ఫ్యాకల్టీ



పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ నాలెడ్జ్

ఆగస్టు

హిరోషిమా దినం (ఆగస్టు 6)

- రెండో ప్రపంచయుద్ధంలో పెరల్ హార్బర్‌పై జపాన్ దాడి చేసింది. దీనికి ప్రతిగా అమెరికా 1945 ఆగస్టు 6న జపాన్‌లోని హిరోషిమా నగరంపై 'లిటిల్ బోయ్' పేరుతో అణుబాంబును ప్రయోగించింది. దీని స్మార కార్థం ఆగస్టు 6ని హిరోషిమా దినంగా గుర్తించారు.

నాగసాకి దినం (ఆగస్టు 9)

- అమెరికా రెండోసారి 1945 ఆగస్టు 9న జపాన్‌లోని నాగసాకి నగరంపై 'ఫ్యాట్ మ్యాన్' పేరుతో రెండో అణుబాంబును వేసింది. ఈ సంఘటన స్మారకంగా ఆగస్టు 9ని నాగసాకి దినంగా గుర్తించారు.

జాతీయ సద్భావనా దినోత్సవం (ఆగస్టు 20)

- రాజీవ్‌గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆగస్టు 20న జాతీయ సద్భావనా దినోత్సవంగా పాటిస్తారు.

జాతీయ క్రీడల దినోత్సవం (ఆగస్టు 29)

- హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా ఆగస్టు 29న జాతీయ క్రీడల దినోత్సవాన్ని పాటిస్తారు.
- ఇదే రోజున తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని కూడా నిర్వహిస్తున్నారు.

సెప్టెంబరు

ఉపాధ్యాయుల దినోత్సవం (సెప్టెంబరు 5)



- మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా సెప్టెంబరు 5న ఉపాధ్యాయుల దినోత్సవాన్ని నిర్వహిస్తు న్నారు. భారత ప్రభుత్వం 1962లో ఉపాధ్యాయుల దినాన్ని గుర్తించింది.

అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం (సెప్టెంబరు 8)

- యునెస్కో 1966 నుంచి సెప్టెంబరు 8న అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవాన్ని నిర్వహిస్తోంది.

ప్రపంచ పర్యాటక దినోత్సవం (సెప్టెంబరు 27)

- 1970 సెప్టెంబరు 27న డబ్ల్యూటీఓ ఏర్పడిన సందర్భంగా 1980 నుంచి ఏటా ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.
- ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ ఆఫీషియల్ టూరిస్ట్ ప్రాపజెండా ఆర్గనైజేషన్‌ను 1934లో ఏర్పాటు చేశారు. అయితే 1946లో దీని స్థానంలో 'ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ ఆఫీషియల్ ట్రావెల్ ఆర్గనైజేషన్'ను ప్రారంభించారు. దీన్నే 1970 సెప్టెంబరు 27న ప్రపంచ పర్యాటక సంస్థగా మార్చారు.
- 2017లో ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని 'సస్టయిన బుల్ టూరిజం - ఏ టూల్ ఫర్ డెవలప్‌మెంట్' ఇతి వృత్తంతో జరిపారు. ఐక్యరాజ్యసమితి 2017ని 'అభివృద్ధి కోసం సుస్థిర పర్యాటకం - అంతర్జాతీయ సంవత్సరం'గా ప్రకటించింది.

అక్టోబరు

అంతర్జాతీయ అహింసా దినోత్సవం (అక్టోబరు 2)

- మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ఈ రోజుని నిర్వహిస్తున్నారు.

ప్రపంచ తపాలా దినోత్సవం (అక్టోబరు 9)

- స్విట్జర్లాండ్‌లోని బెర్న్‌లో 1874 అక్టోబరు 9న యూనివర్సల్ పోస్టల్ యూనియన్ ఏర్పాటైంది. ఈ సందర్భానికి గుర్తుగా జాతీయ తపాలా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.
- ప్రపంచంలో మొదటి తపాలా బిళ్ల పెన్నీబ్లాక్ (ఇంగ్లాండ్).
- భారతదేశంలో తొలి తపాలా బిళ్ల 'సింధుడాక్'
- తపాలా బిళ్లల సేకరణను 'ఫిలాటెలీ' అంటారు
- భారత్‌లో అతిపెద్ద తపాలా కార్యాలయం ముంబై.
- పిన్‌కోడ్ వ్యవస్థను 1972 ఆగస్టు 15న ప్రవేశపెట్టారు.
- దేశంలో 9 పిన్‌కోడ్ జోన్లు ఉన్నాయి.
- పిన్ కోడ్‌లో మొత్తం ఆరు అంకెలు ఉంటాయి. మొదటి అంకె పోస్టల్ రీజియన్‌ను, రెండో అంకె పోస్టల్ సబ్ రీజియన్‌ను, మూడో అంకె సంబంధిత పోస్టల్ జిల్లాను సూచిస్తాయి. చివరి మూడు అంకెలు వ్యక్తిగత తపాలా కార్యాలయాల కోసం కేటాయించారు.

ప్రపంచ ఆహార దినోత్సవం (అక్టోబరు 16)

- 1946 అక్టోబరు 16న ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్‌ను ఏర్పాటు చేశారు. దీని గుర్తుగా ఏటా ప్రపంచ ఆహార దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఇది ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ. దీని ప్రధాన కార్యాలయం రోమ్‌లో ఉంది.
- బ్రెజిల్‌కు చెందిన జోస్ గ్రాజియానో డా సిల్వా ఈ సంస్థకు డైరెక్టర్ జనరల్‌గా ఉన్నారు.
- 'ప్రపంచ ప్రసిద్ధ సాంప్రదాయ వ్యవసాయ ప్రదేశాల కార్యక్రమం'లో భాగంగా 2012లో మనదేశంలోని కోరాపుట్ (ఒడిశా) జిల్లా గిరిజన సాంప్రదాయ వ్యవసాయానికి గుర్తింపు లభించింది.

పోలీసు అమరవీరుల సంస్మరణ దినం (అక్టోబరు 21)

- సైనో - ఇండియా సరిహద్దు వివాదంలో భాగంగా లడక్‌లోని ఇండో - టిబెటన్ సరిహద్దు వద్ద సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ పెట్రోల్‌పై చైనా దళాలు దాడి చేశాయి. దీనికి గుర్తుగా అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పాటిస్తున్నారు.

ఐక్యరాజ్యసమితి దినోత్సవం (అక్టోబరు 24)



- ఐక్యరాజ్యసమితి 1945 అక్టోబరు 24 నుంచి కార్యకలాపాలను ప్రారంభించింది. ఈ సందర్భంగా ఏటా యూఎన్ఓ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.

- ఐక్యరాజ్యసమితిలో మొత్తం 193 దేశాలు ఉన్నాయి. దీని ప్రధాన కార్యాలయం న్యూయార్క్‌లో ఉంది.
- 'దక్షిణ సూడాన్' 193వ దేశంగా చేరింది.
- యూఎన్ఓ సెక్రటరీ జనరల్‌గా 'ఆంటోనియో గ్యుటెరైస్'(పోర్చుగీసు) వ్యవహరిస్తున్నారు.

జాతీయ ఐక్యతా దినం (అక్టోబరు 31)

- సర్దార్ వల్లభాయ్ పటేల్ 139వ జయంతి సందర్భంగా 2014 అక్టోబరు 31 నుంచి ఏటా భారత ప్రభుత్వం జాతీయ ఐక్యతా దినాన్ని నిర్వహిస్తోంది.
- యూనిట్ ఆఫ్ స్టాట్యూ పేరుతో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని వడోదర(గుజరాత్)లోని సాధూబెట్ వద్ద ఏర్పాటు చేయనున్నారు. ఈ విగ్రహం ఎత్తు 597 అడుగులు. ఈ విగ్రహ నిర్మాణం పూర్తయితే ఇది ప్రపంచంలోనే ఎత్తైన విగ్రహంగా పేరు పొందుతుంది.

నవంబరు

జాతీయ విద్యా దినోత్సవం (నవంబరు 11)

- తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ (మౌలానా అబుల్ కలాం ముహియుద్దీన్ అహ్మద్ ఆజాద్) జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుతున్నారు. ఆజాద్‌కు 1992లో భారత రత్న లభించింది.

బాలల దినోత్సవం (నవంబరు 14)

- భారతదేశ మొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా నవంబరు 14న బాలల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.

జాతీయ న్యాయ దినోత్సవం (నవంబరు 26)

- భారత రాజ్యాంగం 1949 నవంబరు 26న అమల్లోకి వచ్చింది. దీనికి గుర్తుగా జాతీయ న్యాయ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. 2015 నవంబరు 9న భారత ప్రభుత్వం నవంబరు 26ని రాజ్యాంగ దినోత్సవంగా గుర్తిస్తూ గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.

ముఖ్య సమాచారం

ఎర్త్ అవర్

ఏటా మార్చి నెల చివరి శనివారం రోజున ఎర్త్ అవర్‌ను పాటిస్తున్నారు. వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ సంస్థ ఈ ఎర్త్ అవర్‌ను నిర్వహిస్తోంది.

పర్యావరణ సంబంధ దినోత్సవాలు

ప్రపంచ పిచ్చుకల దినోత్సవం	మార్చి 20
ప్రపంచ అటవీ దినోత్సవం	మార్చి 21
ప్రపంచ జల దినోత్సవం	మార్చి 22
ప్రపంచ వాతావరణ దినోత్సవం	మార్చి 23
ప్రపంచ భూమాత దినోత్సవం	ఏప్రిల్ 22
ప్రపంచ జీవ వైవిధ్య దినోత్సవం	మే 22
ప్రపంచ ఓజోన్ దినోత్సవం	సెప్టెంబరు 16
ప్రపంచ ఆవాస దినోత్సవం	అక్టోబరు 3
ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం	అక్టోబరు 4
కాలుష్య నివారణ దినోత్సవం	డిసెంబరు 2

ఆరోగ్య సంబంధ దినోత్సవాలు

ప్రపంచ నవ్వుల దినోత్సవం	జనవరి 10
ప్రపంచ కేన్సర్ దినం	ఫిబ్రవరి 4
ప్రపంచ క్షయ దినం	మార్చి 24
ప్రపంచ ఆరోగ్య దినోత్సవం	ఏప్రిల్ 7
ప్రపంచ మలేరియా దినం	ఏప్రిల్ 25
ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవం	మే 8
అంతర్జాతీయ నర్సుల దినోత్సవం	మే 12
పొగాకు వ్యతిరేక దినం	మే 31
ప్రపంచ రక్తదాన దినోత్సవం	జూన్ 14
అంతర్జాతీయ యోగా దినోత్సవం	జూన్ 21
ప్రపంచ డ్రగ్ వ్యతిరేక దినం	జూన్ 26
వైద్యుల దినోత్సవం	జూలై 1
తల్లిపాల దినోత్సవం	ఆగస్టు 1
అల్జీమర్స్ దినం	సెప్టెంబరు 21
ప్రపంచ డయాబెటిస్ దినం	నవంబరు 14

డిసెంబరు

ప్రపంచ ఎయిడ్స్ దినం (డిసెంబరు 1)

- ఎయిడ్స్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కలిగించడం కోసం 1988 నుంచి ఏటా డిసెంబరు 1న ఎయిడ్స్ డేను నిర్వహిస్తున్నారు.
- ఈ వ్యాధిని గుర్తించిన నాటి నుంచి ప్రపంచవ్యాప్తంగా 35 మిలియన్ల మంది మరణించారు. 36.7 మిలియన్ల మంది హెచ్ఐవీ వైరస్‌తో బాధపడుతున్నారు.
- ప్రపంచంలో మొదటి ఎయిడ్స్ కేసును 1982లో లాస్‌ఏంజిల్స్‌లో గుర్తించారు. మనదేశంలో తొలి ఎయిడ్స్ కేసును 1986లో చెన్నైలో గుర్తించారు.
- ఎయిడ్స్ కారక హెచ్ఐవీ వైరస్‌ను 1984లో ట్యాక్ మార్టిగ్నర్, రాబర్ట్ గాలో‌లు కనుగొన్నారు.

ప్రపంచ కంప్యూటర్ అక్షరాస్యతా దినోత్సవం (డిసెంబరు 2)

- 2001 నుంచి ఏటా డిసెంబరు 2న ప్రపంచ కంప్యూటర్ అక్షరాస్యతా దినోత్సవాన్ని జరుపుతున్నారు.
- కంప్యూటర్ సృష్టికర్త చార్లెస్ బబేజ్.
- 2018 జూన్ 8 నాటికి ప్రపంచంలోనే వేగవంతమైన కంప్యూటర్‌గా 'సమ్మిట్ / ఓఎల్‌సీఎఫ్ - 4' పేరు పొందింది. దీనిని అమెరికాకు చెందిన ఐబీఎం అభివృద్ధి చేసింది. దీని సామర్థ్యం 200 పెటా ఫ్లాపులు.

అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం (డిసెంబరు 10)

- ఐక్యరాజ్యసమితి 1948 డిసెంబరు 10న విశ్వమానవ హక్కుల ప్రకటన చేసింది. దీనికి గుర్తుగా డిసెంబరు 10 ఏటా అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.
- భారతదేశంలో 1993లో మానవహక్కుల చట్టాన్ని చేశారు. ఈ సందర్భంగానే జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ హెచ్ఎల్ దత్తు.

అంతర్జాతీయ అల్ప సంఖ్యాక హక్కుల రక్షణ దినం (డిసెంబరు 18)

- మైనారిటీల హక్కులను బలోపేతం చేసేందుకు గాను ఐక్యరాజ్యసమితి 1992 డిసెంబరు 18న జాతీయ, జాతి, మత, భాషాపరమైన మైనారిటీల హక్కులపై ప్రకటన చేసింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని డిసెంబరు 18ని అంతర్జాతీయ మైనారిటీ హక్కుల రక్షణ దినంగా నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం జాతీయ మైనారిటీ కమిషన్ చైర్మన్‌గా సయ్యద్ ఘయోరుల్ హసన్ రిజ్వి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం (డిసెంబరు 22)

- ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాసన్ రామానుజన్ 125వ జయంతి సందర్భంగా డిసెంబరు 22న జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2011 నుంచి ఈ రోజుని పాటిస్తున్నారు.
- 2012వ సంవత్సరాన్ని భారత ప్రభుత్వం గణిత శాస్త్ర సంవత్సరంగా గుర్తించింది.
- నేషనల్ ఫ్లాగ్ డేను కూడా డిసెంబరు 22నే నిర్వహిస్తున్నారు.

కిసాన్ దివస్ (డిసెంబరు 23)

- దేశంలో ప్రముఖ రైతు ఉద్యమ నాయకుడు, రైతు బాంధవుడిగా పేరు పొందిన మాజీ ప్రధాని చరణ్‌సింగ్ జయంతి సందర్భంగా డిసెంబరు 23న కిసాన్ దివస్‌ను నిర్వహిస్తున్నారు.

సుపరిపాలనా దినోత్సవం (డిసెంబరు 25)

- మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి 90వ జయంతి ఉత్సవాల సందర్భంగా భారత ప్రభుత్వం డిసెంబరు 25ని సుపరిపాలనా దినోత్సవంగా జరపాలని నిర్ణయించింది.

ప్రపంచ విద్యార్థుల దినోత్సవం..?

పోటీ పరీక్షల్లో ముఖ్యమైన దినోత్సవాలకు సంబంధించి మూడు రకాల ప్రశ్నలు అడిగే వీలుంది. అవి: ముఖ్యమైన దినోత్సవాన్ని నిర్వహించే 'రోజు', నిర్వహించడానికి 'కారణం', వర్ధమాన సంవత్సరంలో దానికి సంబంధించిన 'ఇతివృత్తం' (థీమ్). తాజాగా నిర్వహించిన దినోత్సవాలు, వాటికి సంబంధించిన వర్తమాన అంశాలపై అవగాహన కలిగి ఉండటం తప్పనిసరి.



ముఖ్యమైన దినోత్సవాలు

క్రీడా రంగం

ఆగస్టు 29: జాతీయ క్రీడా దినోత్సవం

★ హాకీ మాంత్రికుడిగా (విజార్డ్) పేరుగాంచిన ప్రముఖ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి. ఈయన నేతృత్వంలో భారత హాకీ జట్టు 1928, 1932, 1936 ఒలింపిక్స్‌లో వరుసగా 3 స్వర్ణ పతకాలను గెలుచుకుంది. భారతదేశ చరిత్రలో 'పద్మభూషణ్' పురస్కారాన్ని అందుకున్న తొలి, ఏకైక హాకీ క్రీడాకారుడిగా గుర్తింపు పొందిన ధ్యాన్‌చంద్ ఆత్మకథ 'గోల్'.

ఆర్థిక రంగం

జూన్ 29: జాతీయ గణాంక దినోత్సవం

★ ప్రముఖ ఆర్థికవేత్త, గణాంక శాస్త్రవేత్త పి.సి.మహలనోబిస్ జయంతి. 1949లో భారత ప్రభుత్వం మహలనోబిస్ నేతృత్వంలో డి.ఆర్.గాడ్గిల్, వి.కె.ఆర్.వి.రావు సభ్యులుగా 'జాతీయ ఆదాయ అంచనాల కమిటీ'ని ఏర్పాటు చేసింది. మహలనోబిస్ సారథ్యంలో రూపొందించిన రెండో పంచవర్ష ప్రణాళిక (1956-61)లో భారత ప్రభుత్వం 'భారీ పరిశ్రమల వ్యూహాన్ని' అనుసరించింది. 2018 జూన్ 29న మహలనోబిస్ 125 వ జయంతి ఉత్సవాలను కోల్‌కతాలోని భారత గణాంక సంస్థలో (ISI) నిర్వహించారు.



రచయిత

చల్లా నరసింహారెడ్డి
విషయ నిపుణులు

పర్యావరణం - విపత్తుల నిర్వహణ

మార్చి 23: ప్రపంచ వాతావరణ (మెటియోరాలాజికల్) దినోత్సవం

★ స్విట్జర్లాండ్‌లోని జెనీవా ప్రధాన కార్యాలయంగా 1950 మార్చి 23న ప్రపంచ వాతావరణ సంస్థను నెలకొల్పారు.

జూన్ 5: ప్రపంచ పర్యావరణ దినోత్సవం

★ 'మానవ పర్యావరణంపై ఐక్యరాజ్యసమితి సదస్సు' పేరుతో 1972 జూన్ 5న స్వీడన్ రాజధాని స్టాక్‌హోమ్‌లో ప్రారంభమైన ప్రపంచ మొట్టమొదటి పర్యావరణ సదస్సు 'స్టాక్‌హోమ్ సదస్సు'గా ప్రసిద్ధిగాంచింది. ఈ సదస్సులో కుదిరిన ఒప్పందం మేరకు పర్యావరణ పరిరక్షణ కోసం 'ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం' (UNEP - యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రామ్) పేరుతో కెన్యా దేశ రాజధాని 'నైరోబి' ప్రధాన కార్యాలయంగా ప్రత్యేక సంస్థను నెలకొల్పారు.

★ ఐక్యరాజ్యసమితి అత్యున్నత పర్యావరణ పురస్కారం అయిన 'ఛాంపియన్స్ ఆఫ్ ది ఎర్త్'ను ప్రతి సంవత్సరం యునెప్ సంస్థ ప్రదానం చేస్తుంది. 2018 సంవత్సరానికి భారత ప్రధాని నరేంద్ర మోదీకి, కొచ్చి అంతర్జాతీయ విమానాశ్రయానికి చాంపియన్స్ ఆఫ్ ది ఎర్త్ అవార్డు దక్కింది. ప్రపంచ మొట్టమొదటి పూర్తి స్థాయి సౌరశక్తి ఆధారిత అంతర్జాతీయ విమానాశ్రయంగా ఈ విమానాశ్రయం గుర్తింపు పొందింది.

ఏప్రిల్ 14: జాతీయ నీటి/ జల దినోత్సవం

★ భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేడ్కర్ జయంతిని కేంద్ర జల సంఘం 2017 నుంచి ఈవిధంగా నిర్వహిస్తోంది.

మార్చి 22: ప్రపంచ నీటి/ జల దినోత్సవం

మే 22: అంతర్జాతీయ జీవ వైవిధ్య (బయో డైవర్సిటీ) దినోత్సవం

ఏప్రిల్ 22: ప్రపంచ ధరిత్రీ/ అవని/ ఎర్త్ దినోత్సవం

డిసెంబరు 5: ప్రపంచ నేలల/ మృత్తికా/ సాయిల్ దినోత్సవం

★ నేలల గురించి అధ్యయనం చేసే శాస్త్రం - పెడాలజీ/ ఎడపాలజీ

ఫిబ్రవరి 2: ప్రపంచ చిత్తడి నేలల (వెట్‌ల్యాండ్స్) దినోత్సవం

విద్యారంగం

జనవరి 10: ప్రపంచ హిందీ దినోత్సవం

ఫిబ్రవరి 21: అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం

ఏప్రిల్ 23: ప్రపంచ పుస్తక, కాపీరైట్ దినోత్సవం

ఆగస్టు 29: తెలుగు భాషా దినోత్సవం

★ శ్రీకాకుళం జిల్లాలో జన్మించిన ప్రముఖ రచయిత, సంఘ సంస్కర్త, వ్యవహారిక భాషా ఉద్యమ పితామహుడిగా కీర్తించబడే గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతి

★ శ్రీకాకుళంలో నివసించే 'సవర' జాతి గిరిజన ప్రజల భాషకి ఈయన లిపిని కనుక్కున్నారు.

సెప్టెంబరు 5: జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

★ భారత తొలి ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి

సెప్టెంబరు 8: అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం

సెప్టెంబరు 9: తెలంగాణ భాషా దినోత్సవం

సెప్టెంబరు 9: తెలుగు మాండలిక దినోత్సవం

★ ప్రజాకవి, పద్మ విభూషణ్ గ్రహీత కాళోజీ నారాయణరావు జయంతి

సెప్టెంబరు 14: హిందీ భాషా/ రాజ్ భాషా/ అధికార భాషా దివస్

★ భారత రాజ్యాంగ పరిషత్ 1949 సెప్టెంబరు 14న హిందీని అధికార భాషగా ఆమోదించింది.

అక్టోబరు 5: ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం

అక్టోబరు 15: ప్రపంచ విద్యార్థుల దినోత్సవం

★ (భారత మాజీ రాష్ట్రపతి ఎ.పి.జె. అబ్దుల్ కలాం జయంతి)

నవంబరు 11: జాతీయ విద్యా దినోత్సవం

★ స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారత రత్న గ్రహీత మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి.

డిసెంబరు 2: ప్రపంచ కంప్యూటర్ అక్షరాస్యత దినోత్సవం

డిసెంబరు 22: జాతీయ గణితశాస్త్ర దినోత్సవం (గణిత్ దివస్)

★ భారత ప్రముఖ గణితశాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి

టెట్ కమ్ టీఆర్‌టీ ప్రత్యేకం

జనరల్ నాలెడ్జ్

★ చిత్తడి నేలల పరిరక్షణ కోసం ఇరాన్‌లోని 'రాంసర్' అనే నగరంలో కుదిరిన అంతర్జాతీయ ఒప్పందం 'రాంసర్ కన్వెన్షన్‌పై' 1971 ఫిబ్రవరి 2న ప్రపంచ దేశాలు సంతకాలు చేశాయి.

మార్చి 21: అంతర్జాతీయ అటవీ దినోత్సవం

మార్చి 3: ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం

మార్చి 20: ప్రపంచ పిచ్చుక దినోత్సవం

జులై 29: అంతర్జాతీయ పులుల దినోత్సవం

ఆగస్టు 12: ప్రపంచ ఏనుగుల దినోత్సవం

సెప్టెంబరు 22: 'ఒంటి కొమ్ము ఖడ్గమృగాల' దినోత్సవం

సెప్టెంబరు 16: అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం

★ ఓజోన్ పొర పరిరక్షణ కోసం కెనడాలోని మాంట్రియల్ నగరంలో కుదిరిన అంతర్జాతీయ ఒప్పందం 'మాంట్రియల్ ప్రోటోకాల్'పై ప్రపంచ దేశాలు 1987 సెప్టెంబరు - 16న సంతకాలు చేశాయి.

★ విశ్వాంతరాళం నుంచి వెలువడే కాస్మిక్ కిరణాలు, సూర్యుడి నుంచి వెలువడే అత్యంత ప్రమాదకరమైన అతి నీలలోహిత కిరణాలు (UV-rays) భూమి ఉపరితలాన్ని చేరకుండా అడ్డగించి జీవ/ప్రాణికోటిని రక్షిస్తూ, ఈ భూగోళానికి సహజ రక్షణ కవచంగా నిలుస్తున్న ఓజోన్ పొర వాతావరణంలోని "స్ట్రాటోవరణం" లో ఉంటుంది.

★ ఓజోన్ పొర క్షీణతకు (రంధ్రాలు పడటం) ప్రధాన కారణాలు: క్లోరో ఫ్లోరో కార్బన్స్ (CFC), హైడ్రోఫ్లోరో కార్బన్స్ (HFC), ఫ్రియాన్స్. ఓజోన్ పొర రంధ్రాలు దక్షిణ ధ్రువం వద్ద అంటే అంటార్కిటికా ప్రాంతంలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఓజోన్ పొర క్షీణతకు కారణమైన CFC, HFCల నియంత్రణ కోసం ప్రపంచ దేశాల మధ్య రెండు అంతర్జాతీయ ఒప్పందాలు కుదిరాయి. CFC నియంత్రణ కోసం 1987 సెప్టెంబరులో కెనడాలోని మాంట్రియల్‌లో కుదిరిన 'మాంట్రియల్ ఒప్పందం' 1989 జనవరి 1 నుంచి అమల్లోకి వచ్చింది. HFC నియంత్రణ కోసం 2016 అక్టోబరులో రువాండా దేశ రాజధాని కిగాలిలో కుదిరిన 'కిగాలి ఒప్పందం' 2019 జనవరి 1 నుంచి అమల్లోకి రానుంది.

అక్టోబరు 16: ప్రపంచ ఆహార దినోత్సవం

★ ఇటలీ దేశ రాజధాని రోమ్ ప్రధాన కార్యాలయంగా ఆహార, వ్యవసాయ సంస్థను 1945 అక్టోబరు 16న నెలకొల్పారు.

ఆగస్టు 10: ప్రపంచ జీవ ఇంధన దినోత్సవం

★ సర్ రుడాల్ఫ్ డీజిల్ అనే శాస్త్రవేత్త 1893 ఆగస్టు 10న బయో డీజిల్ ఇంజిన్‌ను కనుక్కున్నారు. ప్రస్తుతం 'బయో డీజిల్' అనే జీవ ఇంధనాన్ని అత్యధికంగా ఉపయోగిస్తున్నారు. జట్రోఫాగా ప్రసిద్ధిగాంచిన అడవి ఆముదం, 'పొంగామియా పిన్నేటా'గా పేరుగాంచిన కానుగ లేదా కరంజా మొక్కల నుంచి బయో డీజిల్‌ను ఉత్పత్తి చేస్తున్నారు.

నవంబరు 19: ప్రపంచ మరుగుదొడ్ల (శౌచాలయాల) దినోత్సవం

★ సింగపూర్ ప్రధాన కార్యాలయంగా ప్రపంచ మరుగుదొడ్ల సంస్థను 2001 నవంబరు 19న ఏర్పాటుచేశారు

అక్టోబరు 13: అంతర్జాతీయ విపత్తు కుదింపు దినోత్సవం

అక్టోబరు 29: జాతీయ విపత్తు కుదింపు దినోత్సవం

★ 1999 అక్టోబరు 29న 'సూపర్ సైక్లోన్' అనే తుపాన్ వల్ల ఒడిశా రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది.

నవంబరు 5: ప్రపంచ సునామి అవగాహన దినోత్సవం

✪ అక్టోబరు తొలి సోమవారం: ప్రపంచ 'ఆవాస' (హ్యాబిటాట్) దినోత్సవం

జూన్ 17: ప్రపంచ కరవు, ఎడారీకరణ పోరాట దినోత్సవం



మనవల్ల... అవుతుంది!

పాతికేళ్ల డాక్టొరల్ విద్యార్థి ఓ రోజు స్టాటిస్టిక్స్ తరగతికి ఆలస్యంగా వచ్చాడు. బ్లాక్ బోర్డు మీద రెండు సమస్యలుంటే వాటిని కాపీ చేసుకున్నాడు. 'ఈ హోమ్‌వర్క్ అసైన్‌మెంట్లు మామూలు కన్నా కొంచెం క్లిష్టంగా ఉన్నాయే' అనుకున్నాడు. కొద్దిరోజులకు సొల్యూషన్లు సాధించాడు. వాటిని పూర్తి చేయటంలో జాప్యానికి క్షమాపణ చెబుతూ ప్రొఫెసర్ జెర్జీ నేమన్‌కు పేపర్లు అందించాడు. అప్పటికే కాగితాల దొంతరలున్న ప్రొఫెసర్ టేబుల్ మీదకు అవి చేరాయి.

ఆరు వారాలు గడిచాయి. ఓ ఆదివారం ప్రొఫెసర్ నేమన్ నేరుగా విద్యార్థి ఇంటికి వచ్చేశారు. 'నువ్వు చేసినవి హోమ్‌వర్క్ అసైన్‌మెంట్లు అనుకుంటున్నావా? కాదు. ఇవి స్టాటిస్టిక్స్‌లో ఇప్పటివరకూ ఎవరూ సాల్వ్ చేయని ఓపెన్ ప్రాబ్లమ్స్. వీటిని నువ్వు సాధించావు' అంటూ ఉద్వేగంతో కదిలిపోతూ అభినందించారు తన విద్యార్థిని!

ఇప్పటికి 85 ఏళ్ల క్రితం- 1939లో జరిగిందీ సంఘటన. ఆ విద్యార్థే- స్టాటిస్టిక్స్, కంప్యూటర్ సైన్స్, ఆర్థిక శాస్త్రాల పురోగతికి తోడ్పడిన అమెరికన్ గణిత శాస్త్రవేత్త జార్జ్ బెర్నార్డ్ డ్యాన్జిగ్. తరవాత కాలంలో ఆయన ఇలా చెప్పారు- 'ఆ ప్రాబ్లమ్స్ అప్పటివరకూ పరిష్కరించలేని సమస్యలుగా ఉన్నాయని నాకు ముందుగానే తెలిసుంటే సానుకూలంగా ఆలోచించేవాణ్ని కాదు. ప్రయత్నానికే సిద్ధపడక వాటిని ఎప్పటికీ సాల్వ్ చేయలేకపోయేవాణ్ని'.

జీవితంలో మనకెదురయ్యే కొన్ని చిక్కులు, చిక్కుముడులూ కూడా ఇంతే! అవి క్లిష్టమైనవనీ, భరించలేనివనీ బెదిరిపోతూవుంటే సానుకూల పరిష్కారం ఎన్నటికీ సాధ్యం కాదు. స్కూల్లో మనకి అనుభవమే కదా... 'ఆల్జీబ్రా గుండె గాభరా' లాంటి మాటలు విని లెక్కలంటేనే వణికిపోవడం! కానీ కొందరు టీచర్లుంటారు. అవే సబ్జెక్టులను అరటిపండు ఒలిచిపెట్టినంత సులువుగా, ఆసక్తిగా బోధిస్తారు. భయ సందేహాలను వదిలి ప్రాథమికాంశాల నుంచీ తార్కిక పద్ధతిలో ఆసక్తిగా నేర్చుకుంటే అసలు ఏ సబ్జెక్టూ ఎవరికీ కఠినం కానే కాదు. పూర్తి స్థాయిలో ప్రయత్నానికి ఉద్యుక్తులం కాకుండా మనల్ని ఆపేసే మాటలే... క్లిష్టం, అసాధ్యం, అసంభవం అనేవి. వాటిని విని మనవల్ల కాదులే అనుకుంటే సామర్థ్యం మేరకు కృషి చేయలేం.

మైలు దూరాన్ని నాలుగు నిమిషాల్లోపు పరుగెత్తటం మనిషికి అసాధ్యమనేది అప్పటికి శతాబ్దాలుగా బలపడిన నమ్మకం. దీన్ని 1954లో బద్దలుకొట్టాడు- ఇంగ్లాండ్‌కు చెందిన రోజర్ బ్యానిస్టర్. చరిత్రలో తొలిసారి 3 నిమిషాల 59.4 సెకండ్ల వ్యవధిలో ఈ ఫీట్ సాధించాడతడు. 'ఫోర్ మినిట్ మైల్' అసంభవమనేది కేవలం అపోహ అని రోజర్ నిరూపించాక.. వందలమంది అథ్లెట్లు ఈ ఫీట్ చేయగలిగారు.

చేసే పని ఎంతో కష్టమని భావించామా... కనపడని పరిమితులు మనల్ని కట్టడి చేసేస్తాయి. 'ప్రయత్నిస్తేనే కదా, తెలిసేది.. కష్టమో, కాదో' అనుకుని ఎంచుకున్న పనిలో కృషి చేయడం తెలివైనవారి లక్షణం!

జాతీయ.. అంతర్జాతీయ ఆపరేషన్లు

జనరల్ నాలెడ్జ్ స్పెషల్



అంతర్జాతీయ ముఖ్యమైన ఆపరేషన్లు

- రెయిన్‌బో ఈస్ట్ - 2004 డిసెంబర్ 26న వచ్చిన సునామీ సాయం కోసం భారత నౌకాదళం, శ్రీలంక చేపట్టినవి
- ఆపరేషన్ పవన్ - శ్రీలంకలోని భారత శాంతి స్థాపక దళ కార్యక్రమాలు
- ఆపరేషన్ రెడ్ డాన్-ఇరాక్ మాజీ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్‌ను పట్టుకోవడానికి అమెరికా సైన్యం చేపట్టిన కార్యక్రమం.
- ఆపరేషన్ ఓవర్‌లోడ్- ఫ్రాన్స్‌ను నాజీల నుంచి విముక్తం చేయడానికి అమెరికా చేపట్టిన సైనిక చర్య.
- ఆపరేషన్ ఈగల్ - శ్రీలంకలోని తమిళులకు ఆహార పదార్థాలు, వైద్య సదుపాయాలు, ఇతర సౌకర్యాలు కల్పించడానికి భారత శాంతి స్థాపక దళం చేపట్టిన కార్యక్రమం.
- ఆపరేషన్ లీప్ ఫార్వర్డ్ - ఎల్‌టిటీఇ(లిబరేషన్ ఆఫ్ తమిళ ఈలం) స్థావరాలను ధ్వంసం చేయడానికి శ్రీలంక సైన్యం, వైమానిక, నౌకాదళాలు సంయుక్తంగా చేపట్టిన కార్యక్రమం.
- ఆపరేషన్ ఆల్ క్లియర్ - భూటాన్‌లోని భారత వ్యతిరేక శక్తులైన ఉల్ఫా, కమటాపూర్ లిబరేషన్ ఆర్గనైజేషన్, నేషనల్ డెమోక్రటిక్ ఫ్రంట్ ఆఫ్ బోడోలాండ్‌ల కోసం చేపట్టిన చర్య.
- ఆపరేషన్ ఎండ్యూరింగ్ ఫ్రీడమ్- అల్‌ఖైదా ఉగ్రవాద సంస్థను అరికట్టడానికి అమెరికా చేపట్టిన సైనిక చర్య.
- ఆపరేషన్ సన్‌షైన్ - 1995లో ఎల్‌టీటీఈ స్థావరమైన జాఫ్నాపై శ్రీలంక సైన్యం చేపట్టిన చర్య.
- ఆపరేషన్ చెక్‌మేట్- ఎల్‌టిటిఈకి వ్యతిరేకంగా భారత శాంతి దళాలు తీసుకున్న చర్యలు.
- ఆపరేషన్ డిజర్డ్ ఫాక్స్ - ఇరాక్‌పై దాడికి అమెరికా వైమానిక దళం చేపట్టిన చర్య.
- ఆపరేషన్ స్కార్పియర్- ఇరాక్‌లోని ఉగ్రవాదులను నాశనం చేయడానికి అమెరికా వైమానిక దళం 2006లో చేసిన దాడులు.
- ఆపరేషన్ రెస్టోర్ హోప్ - సోమాలియాలో కరవు నివారణ కోసం యూఎన్‌ఓ చేపట్టిన చర్యలు.
- ఆపరేషన్స్ సైలెన్స్ - లాల్ మసీదులోని తీవ్ర వాదులను, మత ఛాందసులను నిరోధించడానికి పాకిస్తాన్ సైన్యం చేసిన కార్యక్రమం
- ఆపరేషన్ ఫుట్‌బాల్ - బంగ్లాదేశ్ నుంచి భారత దేశంలోకి వలస వచ్చిన వారిని వెనక్కి పంపే కార్యక్రమం
- ఆపరేషన్ ఖఖరి - రివల్యూషనరీ యునైటెడ్ ఫ్రంట్‌కు వ్యతిరేకంగా ఐక్య రాజ్యసమితి చేపట్టిన చర్య.
- ఆపరేషన్ డెవలప్‌మెంట్ ఎఫర్ట్ బంగ్లాదేశ్‌లోని తుఫాను బాధితుల కోసం చేపట్టిన ఆపరేషన్, అమెరికా నావికా దళాలు నిర్వహించాయి.
- ఆపరేషన్ ఎర్త్‌స్వేక్ - ఎల్‌టీటీఈ తీవ్రవాదులను నాశనం చేయడానికి శ్రీలంక సైన్యం ఈ చర్యను చేపట్టింది.
- ఆపరేషన్ జాయింట్ ఎండీవర్ - నాటో ఆధ్వర్యంలో శాంతి స్థాపన కోసం బోస్నియాలో జరిగిన కార్యక్రమం.
- ఆపరేషన్ అనకొండ- తోరాబోరా గుహల్లో దాక్కొని ఉన్న అల్‌ఖైదా తీవ్రవాదులను చంపడానికి అమెరికా చిర్వహించింది.
- ఆపరేషన్ ఒడిస్సీ డాన్ - అమెరికా, బ్రిటన్,ఫ్రాన్స్, కెనడా తదితర దేశాల సైన్యంతో కూడిన అంతర్జాతీయ దళాలు లిబియాపై చేపట్టిన చర్య.
- ఆపరేషన్ జోరోనిమా- అల్ ఖైదా నాయకుడు ఒసామా బిన్ లాడెన్‌ను చంపడానికి అమెరికా సైన్యాలు చేపట్టిన కార్యక్రమం.
- ఆపరేషన్ ఖంజర్ - తాలిబన్‌ల ఏరివేతకు అమెరికా సైన్యం, ఆఫ్ఘానిస్థాన్ సైన్యం సంయుక్తంగా చేపట్టిన చర్య.

ఇతర ముఖ్యమైన ఆపరేషన్లు



- ఆపరేషన్ గ్రీన్ గోల్డ్ - వెదురు ఉత్పత్తులను పెంచడానికి చేపట్టిన చర్య.
- ఆపరేషన్ బ్లూ రెవ్యూషన్-చేపల ఉత్పత్తిని పెంచడానికి నిర్వహించిన కార్యక్రమం.
- ఆపరేషన్ ఫ్లడ్ - 1970లో భారతదేశంలో పాల ఉత్పత్తిని పెంచడానికి నిర్వహించిన కార్యక్రమం.
- ఆపరేషన్ టీ 14-అవినీతికి వ్యతిరేకంగా 1984లో నిర్వహించిన చర్య
- ఆపరేషన్ బ్లాక్ బోర్డ్ - ప్రాథమిక విద్యను పరిపుష్టం చేయడానికి చేపట్టిన కార్యక్రమం.
- ఆపరేషన్ 100- కార్లకు నల్లటి అద్దాలు ఉపయోగించ కూడదనే నిబంధనలతో హైదరాబాద్ పోలీసులు చేపట్టిన కార్యక్రమం ఇది.
- ఆపరేషన్ సేవా-తీవ్రవాదం భయంతో జమ్మూ కశ్మీర్‌ను విడిచివెళ్లిన ప్రజలకు సహాయం చేయడానికి ఉద్దేశించిన కార్యక్రమం.

జాతీయ స్థాయి ఆపరేషన్లు

- ఆపరేషన్ విజయ్- 1999 మే 14న కార్గిల్‌లో అక్రమంగా చొరబడిన వారిని నిరోధించడానికి భారత సైన్యం చేపట్టిన చర్య
- ఆపరేషన్ టోర్నడో- ముంబయిలో తీవ్ర వాదుల దాడి జరిగినప్పుడు నారీమన్ హోటల్లో చిక్కుకున్న బందీలను విడిపించడానికి సైన్యం నిర్వహించిన చర్య.
- ఆపరేషన్ సైక్లోన్ - ముంబయి నగరంపై 2009 సంవత్సరం నవంబర్ 26న జరిగిన దాడిలో తాజ్‌హోటల్‌లో దాక్కున్న ఉగ్రవాదుల పై నిర్వహించిన కార్యక్రమం.



- ఆపరేషన్ కోబ్రా- జమ్మూకాశ్మీర్‌లో తీవ్ర వాదుల ప్రాభల్య నిరోధానికి చేపట్టిన చర్య
- ఆపరేషన్ పరాక్రమ్- భారత పార్లమెంట్‌పై 2001లో దాడి జరిగినప్పుడు తలెత్తిన ఆవాంఛనీయ పరిస్థితులు, ఉద్రిక్తతల నేపథ్యంలో పాకిస్తాన్ సరిహద్దుల్లోకి సైన్యాన్ని తరలించే చర్య
- ఆపరేషన్ గుడ్‌విల్ - జమ్మూ కాశ్మీర్‌లోని ప్రజల విశ్వాసాన్ని సంపాదించడానికి భారత సైన్యం చేపట్టిన కార్యక్రమం.
- ఆపరేషన్ సెర్చ్ - ప్రత్యేక ఖలిస్థాన్ దేశం కోసం స్వర్ణదేవాలయం కేంద్రంగా పోరాడుతున్న ఖలిస్థాన్ తీవ్రవాదులను నిరోధించడానికి భారత సైన్యం చేసిన చర్య.
- ఆపరేషన్ కూంబింగ్ 1- పంజాబ్‌లో తీవ్ర వాదుల ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో వారిని నిరోధించడానికి చేపట్టిన చర్య.
- ఆపరేషన్ ఉడ్‌రోజ్- 1984లో పంజాబ్‌లో తీవ్రవాదుల ఏరివేత చర్య
- ఆపరేషన్ షాప్- 1984లో స్వర్ణ దేవాలయం మినహా మిగతా గురుద్వారాలలో చేపట్టిన చర్య.
- ఆపరేషన్ బ్లాక్ థండర్-1988లో స్వర్ణ దేవాలయం నుంచి తీవ్రవాదుల ఏరివేత.
- ఆపరేషన్ రక్షక్ 1,2- పంజాబ్‌లో తీవ్రవాదుల అరాచకాలకు అడ్డుకట్ట వేసి, అక్కడ ప్రశాంత ఎన్నికల నిర్వహణ కోసం చేపట్టిన చర్య.
- ఆపరేషన్ నైట్ డామినేన్స్ - పంజాబ్‌లో గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉగ్రవాద కార్యకలాపాలను నిరోధించడం.
- ఆపరేషన్ ఫైనల్ ఎసాల్ట్-పంజాబ్‌లో ఉగ్రవాద అణచివేత చర్యలు.
- ఆపరేషన్ విన్ ఓవర్ - పంజాబ్‌లో ప్రజల అభిమానాన్ని పొందడానికి సైన్యం చేపట్టిన కార్యక్రమం.
- ఆపరేషన్ హంట్ డౌన్- సరిహద్దు భద్రతా దళం, కశ్మీర్‌లోని పోలీసులతో కలిసి కశ్మీర్ లోని ఉగ్రవాదులను ఏరివేయడానికి చేపట్టిన ఆపరేషన్.
- ఆపరేషన్ టైగర్- జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాద నిరోధానికి చేపట్టిన చర్య.
- ఆపరేషన్ ఫాక్స్ - జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని అణచి వేయడానికి నిర్వహించిన కార్యక్రమం.
- ఆపరేషన్ విక్రమ్- ఉగ్రవాదుల నిర్మూలనకు, శాంతి స్థాపనకు జమ్మూ కశ్మీర్‌లో నిర్వహించిన సైనిక చర్య.
- ఆపరేషన్ క్రాంతి- అసోమ్‌లో చెలరేగిన తీవ్రవాదులను నిర్మూలించి ప్రజలకు రక్షణ కల్పించడానికి భారతసైన్యం చేపట్టిన చర్య.
- ఆపరేషన్ భజరంగ్- 1980లో అసోమ్‌లో ఉల్ఫా తీవ్రవాదుల ఏరివేతకు సైన్యం చేపట్టిన చర్య.
- ఆపరేషన్ రైనో- ఆపరేషన్ భజరంగ్ విఫలం అవడంతో అసోమ్ తీవ్రవాదులను అణచివేయడానికి చేపట్టిన చర్య.
- ఆపరేషన్ క్లౌడ్ బరస్ట్ - అసోమ్‌లోని తీవ్రవాదుల నిర్మూలన కోసం చేపట్టిన చర్య.
- ఆపరేషన్ బ్లూ ప్రింట్ - ఉల్ఫా తీవ్రవాదులు అసోమ్‌లో చేస్తున్న కార్యకలాపాలను వెలుగులోకి తీసుకురావడానికి చేపట్టిన చర్య.
- ఆపరేషన్ సహయోగ్- అసోంలో ప్రజల అభిమానాన్ని సంపాదించడం కోసం భారత సైన్యం నిర్వహించిన కార్యక్రమం.
- ఆపరేషన్ అగ్ని - ఉత్తర ప్రదేశ్‌లోని తెరాయ్ ప్రాంతంలోని తీవ్రవాదుల ఏరివేతకు చేపట్టిన చర్య.
- ఆపరేషన్ సైకో- హజ్రత్ మహల్ మసీదులో దాక్కున్నతీవ్రవాదులకు ఆహారపదార్థాలు అందకుండా అడ్డుకుంటూ వారిపై ఒత్తిడి పెంచడానికి చేపట్టిన సైనిక చర్య.
- ఆపరేషన్ పోలో - 1948లో హైదరాబాద్ సంస్థానం స్వాధీనానికి భారత ప్రభుత్వం చేపట్టిన పోలీసు చర్య.



సీహెచ్. కళ్యాణ్ చక్రవర్తి
డైరెక్టర్ ర్యాంక్ ఫస్ట్ అకాడమీ,
బిల్‌సుఖ్‌నగర్,
సెల్-8121111303

జాతీయ చిహ్నాలు

జి.కె స్పెషల్



జాతీయ గేయం

- 1882లో బంకించంద్ర చటర్జీ జాతీయ గేయం వందేమాతరంను రచించారు.
- మొదటిసారిగి సంస్కృతంలో రచించారు.
- 1896లో జరిగిన కలకత్తా సమావేశంలో మొదటి సారిగా జాతీయ గేయాన్ని ఆలపించారు.
- మొదటిసారిగా పాడినది- రవీంద్రనాథ్‌ఠాగూర్.
- జాతీయ గేయాన్ని ఆమోదించిన తేది- 1950 జనవరి 24.



బంకించంద్రచటర్జీ రచనలు

ఆనంద్‌మఠ్
దుర్గేశ్ నందిని
రాధారాణి
కపాల కుండల
విష్‌వృక్ష

జాతీయ గీతం

జాతీయ గీతం (జనగణమన..)లో మొత్తం 5 చరణాలుంటాయి.

- మొదటి చరణంలోని 8 లైన్లను మాత్రమే జాతీయ గీతంగా పాడుతున్నారు.
- 1911 డిసెంబర్ 27న కలకత్తాలో జరిగిన సమావేశంలో మొదటి సారిగా జాతీయ గీతాన్ని ఆలపించారు. మొదటి సారిగా పాడిన వ్యక్తి- హూర్ణిమాబెనర్జీ
- 1912లో భారత విదాత అనే పేరుతో తత్వబోధిని పత్రికలో మొదటి సారిగా ఠాగూర్ జాతీయ గీతాన్ని బెంగాలీ భాషలో ప్రచురించారు.
- 1919 సంవత్సరంలో ఠాగూర్ జాతీయ గీతాన్ని మార్నింగ్ సాంగ్ ఆఫ్ ఇండియా..గా ఇంగ్లిష్‌లోకి అనువదించారు.
- 1950 జనవరి 24న జాతీయ గీతాన్ని ఆమోదించారు.
- బంగ్లాదేశ్ జాతీయ గీతమైన అమర్ సోనా బంగ్లాను ఠాగూర్ రచించాడు.
- 1919 ఏప్రిల్ 13న జరిగిన జలియన్ వాలాబాగ్‌కు నిరసనగా ఠాగూర్ తిరస్కరించిన బిరుదు- సర్ లేదా నైట్‌హుడ్.
- 2011 ఏడాదిలో ఠాగూర్ 150వ జయంతి సందర్భంగా అంతర్జాతీయ రవీంద్ర నాథ్ ఠాగూర్ శాంతి బహుమతిని ప్రారంభించారు నగదు బహుమతి 1 కోటి రూపాయలు.

ఠాగూర్ రచనలు

మై రెమినిసెన్సెస్ (ఆత్మకథ)
గీతాంజలి, చిత్ర, చండాళిక, బిసర్జన్ , కాబూలీవాలా
డాగ్‌ఘర్, ఘోరా , క్రిసెంట్‌మన్,
ది కింగ్ ఆఫ్ డార్క్ చాంబర్

భారత జాతీయ చిహ్నం

దీనిని సారనాథ్‌లోని అశోకుని స్థూపం నుంచి స్వీకరించారు. పీఠం ముందు భాగంలో గుఱ్ఱం, వృషభం కనిపిస్తుంది. నాలుగు సింహాలు, దాని కింది భాగంలో అశోక చక్రం ఉంటుంది. అశోక చక్రం కింద సత్యమేవ జయతే అని దేవనాగరి లిపిలో రాయబడి ఉంటుంది. కింది భాగంలో వరుసగా ఏనుగు, గుర్రం, ఎద్దు, సింహం బొమ్మలు చెక్కబడి ఉంటాయి. 1950, జనవరి 26న గణతంత్ర దినోత్సవం రోజు జాతీయ చిహ్నంగా స్వీకరించారు. ఈ చిహ్నం, భారత ప్రభుత్వం లెటర్ హెడ్‌పైన, భారత కరెన్సీపైన, భారత ప్రభుత్వం జారీచేసే పాస్ పోర్టుపైన ముద్రిస్తారు.

జాతీయ జంతువు



- జాతీయ జంతువుగా పులిని 1972లో గుర్తించారు.
- పులి శాస్త్రీయనామం - పాంథారాటైగ్రిస్
- పులికంటే ముందు జాతీయ జంతువు -సింహం (పాంథార లియో)
- పులులు లేని దేశం - ఆస్ట్రేలియా.
- పులికంటే ముందు జాతీయ జంతువుగా సింహం పేర్కొనబడింది.
- అమెరికా జాతీయ జంతువు - ఎద్దు
- రష్యా జాతీయ జంతువు- ఎలుగుబంటి
- సింహాలు లేని దేశం- రష్యా
- చైనా జాతీయ జంతువు - పాండా
- 1979వ సంవత్సరంలో టైగర్ ప్రాజెక్టును ప్రారంభించారు.
- మొట్టమొదటి టైగర్ ప్రాజెక్టు- జిమ్ కార్బెట్ నేషనల్ పార్కు (ఉత్తరాఖండ్)
- అతిపెద్ద టైగర్ ప్రాజెక్టు - రాజీవ్ గాంధీ నేషనల్ పార్క్ (శ్రీశైలం)
- భారతదేశంలో టైగర్ ప్రాజెక్టులు ఎక్కువగా ఉన్న రాష్ట్రం ఏది- మధ్య ప్రదేశ్, కర్ణాటక
- మధ్య ప్రదేశ్‌ను టైగర్ స్టేట్ అని పిలుస్తారు.

జాతీయ పక్షి

- జాతీయ పక్షిగా నెమలిని 1964లో గుర్తించారు.
- నెమలి శాస్త్రీయనామం - పావోక్రిస్టేటస్.
- పక్షుల గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని - ఆర్నిథాలజి అంటారు.
- భారత పక్షి శాస్త్ర పితామహుడు - సలీంఅలీ
- ప్రపంచంలో అతిపెద్ద పక్షి - ఆస్ట్రిచ్
- అత్యంత వేగంగా పరుగెత్తే పక్షి- ఆస్ట్రిచ్.
- అత్యంత వేగంగా ఎగిరే పక్షి-స్విఫ్ట్
- అతిచిన్న పక్షి-హమ్మింగ్‌బర్డ్ ముందుకు, వెనుకకు ఎగరగలిగే పక్షి- హమ్మింగ్‌బర్డ్



- అతితెలివైన పక్షి- కాకి
- ద్రువపు ప్రాంతాలలో పెరిగే పక్షి- పెంగ్విన్
- వర్షపు నీరు మాత్రమే తాగే పక్షి - చేతక్
- అతి ఎక్కువ దూరం వలస పోయే పక్షి- ఆర్కిటిక్ టెర్న్.

జాతీయ చిహ్నాలు

జాతీయ గీతం- జనగణమన
జాతీయ గేయం- వందేమాతరం
జాతీయ జంతువు- పులి
జాతీయ పక్షి- నెమలి
జాతీయ ఫలం - మామిడి
జాతీయ పుష్పం- తామరపువ్వు
జాతీయ వృక్షం - మర్రిచెట్టు
జాతీయ భాష - హిందీ
జాతీయ క్రీడ- హాకీ
చిహ్నం - 3 సింహాలు
వారసత్వ జంతువు- ఏనుగు
జలచరం-డాల్ఫిన్

జాతీయ క్యాలెండర్

- మన క్యాలెండర్ పేరు - శక క్యాలెండర్
- శక సంవత్సరం ఆధారంగా
- మొదటి మాసం- చైత్రం
- చివరి మాసం- ఫాల్గుణం,
- అంతర్జాతీయ క్యాలెండర్ పేరు - గ్రెగేరియన్



- 1957 మార్చ్ 22న జాతీయ క్యాలెండర్‌ను ఆమోదించారు. క్రీ.శ 78 సంవత్సరంలో శక యుగాన్ని కనిష్కుడు ప్రారంభించాడు.

జాతీయ పతాకం

- జాతీయ పతాకం రూపొందించిన వ్యక్తి - పింగళి వెంకయ్య.
- 1921లో విజయవాడలో జరిగిన సమావేశంలో మొదటి సారిగా జాతీయ పతాక నమూనాను ప్రదర్శించారు.
- జాతీయ పతాకం పొడవు, వెడల్పుల నిష్పత్తి - 3:2
- జాతీయ పతాకాన్ని 1947 జులై 22న ఆమోదించారు.

త్రివర్ణపతాకం

కాషాయం- ధైర్యానికి, త్యాగానికి ప్రతీక.



- తెలుపు- శాంతికి, సత్యానికి ప్రతీక
- ఆకుపచ్చ- విశ్వాసానికి, పరాక్రమానికి ప్రతీక
- అశోక చక్రం- ప్రాచీన సంస్కృతికి చిహ్నం.
- జాతీయ జండాపై అశోక చక్రం ముదురు నీలిరంగులో ఉంటుంది.
- ఈ చక్రాన్ని అశోకుడు నిర్మించిన సారనాథ్ స్థూపం నుంచి గ్రహించారు.
- ఈ చక్రంలో ఉండే లైన్ల సంఖ్య- 24
- అశోకుడు మొత్తం 84,000 స్థూపాలను నిర్మించాడు.
- అతిపెద్ద స్థూపం - సాంచీ (మధ్య ప్రదేశ్)



సీహెచ్. కళ్యాణ్ చక్రవర్తి
డైరెక్టర్ ర్యాంక్ ఫస్ట్ అకాడమీ,
దిల్‌సుఖ్‌నగర్,
సెల్-8121111303

కేంద్ర ప్రభుత్వ పథకాలు

స్వచ్ఛభారత్



- ఈ కార్యక్రమాన్ని ఢిల్లీలోని రాజ్‌పథ్ రోడ్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ 2014 అక్టోబరు 2న ప్రారంభించారు.
- 'స్వచ్ఛభారత్ దిశగా ముందడుగు' అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.
- గతంలో ఉన్న 'నిర్మల్ భారత్ అభియాన్'ను ఈ పథకంలో విలీనం చేశారు.
- 2019 అక్టోబరు 2 నాటికి గాంధీజీ 150వ జయంతి వరకు పరిశుభ్ర భారతదేశాన్ని సాధించడం దీని ప్రధాన లక్ష్యం.
- స్వచ్ఛభారత్‌కు 2016-17 బడ్జెట్‌లో 11,300 కోట్ల నిధులను కేటాయించారు.
- స్వచ్ఛభారత్ లోగోగా మహాత్మాగాంధీ కళ్లద్దాలను రూపొందించారు. ఈ లోగోను మహారాష్ట్రకు చెందిన అనంత్ ఖనెబర్డర్ రూపొందించారు.
- స్వచ్ఛభారత్ అభియాన్‌కు నిధులు సమకూర్చడానికి సేవాపన్నుపై అదనంగా 0.5% సెస్‌ను 2015 నవంబరు 15 నుంచి విధించారు.
- స్వచ్ఛభారత్ అభియాన్ కింద మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.12,000లను అందిస్తున్నారు.

దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామజ్యోతి యోజన

- 2014 నవంబరు 20న కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది.
- దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా చేసేందుకు ఈ పథకాన్ని ప్రారంభించారు.
- గతంలో దీనిని గ్రామీణ విద్యుదీకరణ పథకంగా పిలిచేవారు.
- ఈ పథకాన్ని ప్రధాని నరేంద్రమోడీ 2015 జూలై 15న పాట్నాలో ప్రారంభించారు.
- వ్యవసాయ రంగానికి, గ్రామీణ ప్రాంతాలకు నిరంతర విద్యుత్ సరఫరా చేయడం దీని ముఖ్య ఉద్దేశం.

ప్రధానమంత్రి కృషి సంచాయ్ యోజన

- 2015లో ఈ పథకాన్ని ప్రారంభించారు.
- వ్యవసాయరంగం, గ్రామాలకు నీటిపారుదల సౌకర్యం కల్పించే ఉద్దేశంతో దీనిని ప్రారంభించారు.
- ఈ పథకం కింద కేంద్ర- రాష్ట్రాలు భరించే



రాయల రాధాకృష్ణ

గ్రూప్స్ ప్రత్యేకం
ఇండియన్ ఎకానమీ

- ఈ పథకం కింద రెండు లక్షల రూపాయల బీమాను అందిస్తారు.
- వైకల్యం ఏర్పడిన వారికి లక్ష రూపాయల బీమాను ఇస్తారు.

ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన

- ఈ పథకం 2015 మే9న ప్రారంభించారు.
- ఇది జీవితబీమా పథకం.
- ఈ పథకం 18-50 సంవత్సరాల వయస్సు వారికి వర్తిస్తుంది.
- ఈ పథకం కింద రెండు లక్షల రూపాయల బీమా సదుపాయాన్ని కల్పిస్తారు.
- దీని ప్రీమియం సంవత్సరానికి రూ.330.

అటల్ పెన్షన్ యోజన

- ఈ పథకాన్ని 2015 మే 9న ప్రారంభించారు.
- ఈ పథకం కింద 60 సంవత్సరాల తరవాత రూ.1000 నుంచి రూ.5000 వరకు పెన్షన్‌ను అందిస్తారు.
- పథకంలో వయసును బట్టి ప్రీమియం ఉంటుంది.
- దీనికి 18 నుంచి 40 సంవత్సరాల వయస్సు వారు అర్హులు.

బేటీ బచావో బేటీ పడావో

- ఈ కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్రమోదీ 2015 జనవరి 22న హర్యానాలోని పానిపట్టులో ప్రారంభించారు.
- స్త్రీ, పురుష నిష్పత్తి తక్కువగా ఉన్న 100 జిల్లాల్లో ఈ పథకాన్ని అమలుచేస్తారు.
- మహిళలకు ఉద్దేశించిన సంక్షేమ పథకాలపై వారికి అవగాహన కల్పించి వారి సామర్థ్యాన్ని పెంచడం ఈ పథక ఉద్దేశం.

హృదయ్
HRIDAY (Heritage City Development and Augmentation Yojana)

- వారసత్వ నగరాలను సంరక్షించేందుకు ఈ పథకాన్ని 2015 జనవరి 21న ప్రారంభించారు.
- ఈ పథకం కింద తొలిదశలో 12 నగరాలను ఎంపిక చేశారు. అవి-
  1) వారణాసి (ఉత్తరప్రదేశ్) 2) పూరి (ఒడిశా) 3) వరంగల్ (తెలంగాణ) 4) అమరావతి (ఆంధ్రప్రదేశ్) 5) అమృత్‌సర్ (పంజాబ్) 6) అజ్మీర్ (రాజస్థాన్) 7) గయ (బీహార్) 8) మధుర (ఉత్తరప్రదేశ్) 9) కాంచీపురం (తమిళనాడు) 10) వేలంగిణి (తమిళనాడు) 11) బాదామీ (కర్ణాటక) 12) ద్వారక (గుజరాత్)

మిషన్ ఇంద్రధనుష్

- ఈ పథకాన్ని 2014 డిసెంబరు 25న ప్రారంభించారు.
- ఏడు రకాల వ్యాధులకు సంబంధించిన టీకాలను పిల్లలకు వేయాలనే లక్ష్యంతో ఈ మిషన్‌ను ప్రారంభించారు. ఈ ఏడురకాల వ్యాధులు: 1) డిప్తీరియా 2) కోరింతదగ్గు 3) ధనుర్వాతం 4) పోలియో 5) క్షయ 6) తట్టు 7) హైపటైటిస్-బి

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన

- ఒక దేశం - ఒక పథకం అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.
- రైతులకు సామాజిక భద్రత కల్పించడానికి ఈ నూతన పంటల బీమా పథకాన్ని రూపొందించారు.
- 2016 జనవరి 13 నుంచి ఈ పథకం అమల్లోకి వచ్చింది.
- ఈ పథకం కింద ఖరీఫ్ పంటలు అయితే బీమా మొత్తంలో 2%, రబీ పంటలైతే బీమా మొత్తంలో 1.5% సొమ్మును రైతుల నుంచి ప్రీమియంగా వసూలు చేస్తారు. ఉద్యానవన పంటలైతే బీమా మొత్తంలో 5% ప్రీమియంగా చెల్లించాల్సి ఉంటుంది.

ప్రధానమంత్రి ఆవాస్ యోజన

- పేదలకు ఇళ్ల నిర్మించేందుకు 2015 జూన్ 25న ప్రధాని ఆవాస్ యోజనను ప్రారంభించారు.
- 2022 సం.లోగా బలహీన వర్గాల వారికి పూర్తిస్థాయిలో గృహాలను నిర్మిస్తారు.
- ఈ పథకం కింద పేదవారికి రెండు కోట్ల ఇళ్లను నిర్మిస్తారు.

స్మార్ట్ సిటీ కార్యక్రమం

- 2015 జూన్ 25న ప్రారంభించారు.
- దేశవ్యాప్తంగా వంద నగరాలను అభివృద్ధి చేయాలన్నది దీని లక్ష్యం.
- 98 స్మార్ట్ సిటీల జాబితాను 2015 ఆగస్టు 27న కేంద్రమంత్రి వెంకయ్యనాయుడు ప్రారంభించారు.
- అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌లో 13 నగరాలను ఎంపిక చేశారు.
- స్మార్ట్ సిటీలుగా తెలంగాణలో వరంగల్, కరీంనగర్‌ను ఎంపిక చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కాకినాడ, తిరుపతి, విశాఖపట్టణాన్ని ఎంపిక చేశారు.
- తొలి విడతలో స్మార్ట్ సిటీలుగా 20 నగరాలను ఎంపిక చేశారు. వీటిలో ఆంధ్రప్రదేశ్ నుంచి విశాఖ, కాకినాడ ఎంపికయ్యాయి.
- ఈ పథకం కింద ఎంపిక చేసిన నగరాల్లో అయిదు సంవత్సరాలపాటు ఏటా 200 కోట్లను కేటాయిస్తారు.
- ఈ కార్యక్రమంలో భాగంగా నీటిసరఫరా, విద్యుత్, పారిశుద్ధ్యం, గృహనిర్మాణం, ఐటి, ఈ-గవర్నెన్స్, సుస్థిర పర్యావరణం, ఆరోగ్యం, విద్య వసతులు కల్పిస్తారు.

ప్రధానమంత్రి ముద్రా యోజన

- ఈ పథకాన్ని 2015 ఏప్రిల్ 8న ప్రారంభించారు.
- చిన్న వ్యాపారులు, స్వయం సహాయక బృందాలకు, స్వయంఉపాధి పొందేవారికి చేయూతనివ్వడానికి ఈ పథకాన్ని ప్రారంభించారు.
- ఈ పథకం కింద రూ.10లక్షల వరకు రుణాన్ని అందిస్తారు.
- ఈ పథకం కింద మూడు రకాలుగా రుణాన్ని మంజూరుచేస్తారు.
  1) శిశు(రూ.50,000ల వరకు రుణాన్ని అందిస్తారు.
  2) కిశోర్(రూ.50,00ల నుంచి అయిదు లక్షల వరకు రుణం)
  3) తరుణ్(అయిదు లక్షల నుంచి పది లక్షల వరకు రుణం)
- ఈ పథకం కింద కేటాయించే నిధుల్లో సుమారు 60% శిశు రుణాల కింద ఇవ్వడం జరుగుతుంది.

సుకన్య సమృద్ధి యోజన



- ఈ పథకాన్ని 2015 జనవరి 22న హర్యానాలోని పానిపట్‌లో ప్రారంభించారు.
- ఈ పథకం ఆడ పిల్లల భవిష్యత్తు కోసం ఉద్దేశించి ప్రారంభించారు.
- ఈ పథకం కింద బాలిక పేర పది సంవత్సరాల లోపు వారికి ఖాతాను ప్రారంభించాలి. ఈ ఖాతా పోస్టాఫీసు లేదా బ్యాంకులో గాని నిర్వహించవచ్చు.
- ఖాతా రూ.1000లతో తెరిచి తరవాత నెలకు ఎంత మొత్తమైనా జమ చేయవచ్చు. కానీ, సంవత్సరానికి కనీసం రూ.1000లు ఖాతాలో జమ చేయాలి.
- ఖాతా తెరిచిన నాటి నుంచి బాలిక వయస్సు 21 సంవత్సరాలు చేరినప్పటికి ఈ పథకం ముగుస్తుంది. పథకం కింద 14 సంవత్సరాల వరకు డబ్బును జమ చేయాలి.
- 18 సంవత్సరాల తరవాత విద్య కోసం నగం నగదు తీసుకోవచ్చు.
- 2016-17లో దీని వడ్డీరేటు 8.6%గా నిర్ణయించారు.

అమృత్
(AMRUT- Atal Mission for Rejuvenation and Urban Transformation)

- ఈ పథకాన్ని ప్రధాని నరేంద్రమోదీ 2015 జూన్ 25న ప్రారంభించారు.
- దేశవ్యాప్తంగా 500 పట్టణాల్లో అవస్థాపన సౌకర్యాలు కల్పించడం దీని ముఖ్య ఉద్దేశం.
- 2015-16లలో ఈ మిషన్ కింద 89 నగరాలను ఎంపిక చేశారు.

ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన

- 2015 మార్చి 20న ప్రారంభించారు.
- ఈ పథకం కింద 24 లక్షల మందికి శిక్షణ ఇప్పించి పరిశ్రమల్లో ప్రమాణాలు ప్రాతిపదికగా స్కిల్ ట్రైనింగ్ ఇస్తారు.
- ఈ పథకం కింద శిక్షకునికి రూ.8000 నగదు ఇస్తారు.
- యువతలో నైపుణ్యాలను పెంపొందించడం ఈ పథక ప్రధాన ఉద్దేశం.
- ఈశాన్య ప్రాంత యువతకు శిక్షణ ఇచ్చేందుకు రూ.150 కోట్లను కేటాయించారు.
- మొత్తానికి ఈ పథకానికి రూ.1,500 కోట్లు కేటాయించారు.

ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన పథకం

- ఈ పథకం నినాదం 'సబ్ కా సాథ్ - సబ్ కా వికాస్'.
- 2014 ఆగస్టు 28న దీనిని ప్రారంభించారు.
- దేశవ్యాప్తంగా ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబానికి బ్యాంకింగ్ అకౌంట్ ఉండేవిధంగా చర్యలు తీసుకునేందుకు ఈ పథకాన్ని ప్రారంభించారు.
- ప్రస్తుతం నగదు బదిలీ పథకాన్ని ఈ పథకానికి విస్తరింపచేశారు.
- ఈ పథకం కింద అకౌంట్ కలిగిన వారికి రూ.30000 బీమా సౌకర్యం, రూ.ఒక లక్ష, ప్రమాదబీమా సౌకర్యం లభిస్తుంది.

డిజిటల్ ఇండియా

- 2015 జూలై 1న ప్రధాని ప్రారంభించారు.
- గ్రామీణ ప్రాంతాలను హైస్పీడ్ ఇంటర్నెట్ నెట్‌వర్క్‌తో అనుసంధానం చేస్తూ డిజిటల్ లిటరసీని మెరుగుపర్చేందుకు ప్రారంభించారు.
- సేవలను డిజిటల్ రూపంలో అందించడం ఈ పథక ముఖ్య ఉద్దేశం.

శ్యాంప్రసాద్ ముఖర్జీ జాతీయ రూర్బన్ మిషన్

- ఈ పథకాన్ని 2016 ఫిబ్రవరి 21న చత్తీస్‌గఢ్‌లోని కురుభాత్ అనే గ్రామంలో ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించారు.
- పట్టణ ప్రాంత సౌకర్యాలను గ్రామాల్లో కల్పిస్తూ మూడు సంవత్సరాల కాలంలో 300 స్మార్ట్ విలేజీలను అభివృద్ధి చేస్తారు.
- దేశంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాలను అభివృద్ధి పరుస్తూ దేశాభివృద్ధికి తోడ్పడుతూ సమతౌల్య అభివృద్ధి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.
- గ్రామీణ ప్రాంతాలను బలోపేతం చేస్తూ, పట్టణ ప్రాంతాలపై ఉన్న భారాన్ని తగ్గిస్తారు.

స్టాండప్ ఇండియా

- ఈ పథకాన్ని 2016 ఏప్రిల్ 5న ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో ప్రారంభించారు.
- ఎస్సీ, ఎస్టీ మహిళలకు ఈ పథకం కింద రూ.10 లక్షల నుంచి ఒక కోటి వరకు రుణం మంజూరు చేస్తారు.

స్టార్టప్ ఇండియా

- 2016 జనవరి 16న ప్రారంభించారు.
- కొత్త కంపెనీలను, వెంచర్లను ఉద్యోగాల కల్పన దిశగా ప్రోత్సహించడం ఈ పథక ఉద్దేశం.
- రూ.25 కోట్ల లోపు వార్షిక టర్నోవర్ కలిగిన భారత సంస్థలకు ఈ పథకం కింద ప్రోత్సాహకాలు అందిస్తారు.

ప్రధానమంత్రి ఉజ్జల్ యోజన

- 2016 మే 1న ఉత్తరప్రదేశ్‌లోని బలియాలో ప్రారంభించారు.
- బిపిఎల్ కుటుంబాల్లోని మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లను అందిస్తారు.
- అయిదు కోట్ల కనెక్షన్లను మూడు సంవత్సరాల్లో అందిస్తారు.

ప్రధానమంత్రి సురక్షబీమా యోజన

- ఈ పథకాన్ని 2015లో ప్రారంభించారు.
- ఇది ప్రమాద బీమా పథకం.
- దీనికోసం సంవత్సరానికి రూ.12 ప్రీమియం చెల్లించాలి.
- ఇది 18 - 70 సంవత్సరాల వయస్సు వారికి వర్తిస్తుంది.

మేక్ ఇన్ ఇండియా



- 2014 సెప్టెంబరు 25న న్యూఢిల్లీలో ప్రధాని ప్రారంభించారు.
- ఈ కార్యక్రమం లక్ష్యాలు
  1) విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం.
  2) తయారీ రంగాన్ని అభివృద్ధి చేయడం.
  3) సంపూర్ణ ఉద్యోగిత కల్పించడం.
  4) 25 రంగాల్లో ఉపాధి కల్పన, నైపుణ్య పెంపుదల.
  5) సాంకేతికతను పెంపొందించడం.
  6) ఎగుమతులకు వీలు కల్పించడం.
  7) ప్రభుత్వ ఆదాయ స్థాయిని పెంచడం.
  8) పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడటం.
  9) సరళీకరణ విధానాల ద్వారా పెట్టుబడులకు ప్రోత్సాహం.
  10) భారతదేశాన్ని తయారీ కేంద్రంగా మార్చడం.

కేంద్ర ప్రభుత్వ పథకాలు

కరెంట్ అఫైర్స్ ప్రత్యేకం

2016లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన కొన్ని ముఖ్య పథకాలు

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన

రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై) అనే పంటల బీమా పథకాన్ని ప్రవేశపెట్టింది. 2016, జనవరి 13న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ పథకానికి ఆమోదముద్ర వేశారు. ఈ పథకం కింద రైతులు అతి తక్కువ ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. ఈ పథకాన్ని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ అమలుచేస్తుంది. ఈ పథకం కింద ఖరీఫ్ పంటలకు రెండు శాతం ప్రీమియం, రబీ పంటలకు 1.5 శాతం ప్రీమియం చెల్లిస్తే సరిపోతుంది. వాణిజ్య పంటలు, ఉద్యానవన పంటలకు 5 శాతం ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. ప్రీమియంలో మిగతా భాగాన్ని ప్రభుత్వమే భరిస్తుంది. ప్రభుత్వ రాయితీపై ఎలాంటి గరిష్ఠ పరిమితి లేదు. బీమా చేసిన పూర్తి మొత్తాన్ని ఎలాంటి మినహాయింపులు లేకుండా రైతులు పొందుతారు. బీమా క్లెయిమ్ చెల్లింపులో ఆలస్యాన్ని తగ్గించడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తారు. స్మార్ట్ ఫోన్ల ద్వారా పంటకోత సమాచారాన్ని సేకరించి అప్‌లోడ్ చేస్తారు. ఈ పథకానికి 2016-17 బడ్జెట్‌లో రూ.5,550 కోట్లు కేటాయించారు. ఫసల్ యోజనను 2016 ఖరీఫ్ నుంచి అమలు చేస్తున్నారు. ప్రకృతి విపత్తులు, చీడపీడల వల్ల కలిగే నష్టాలకు కూడా ఈ బీమా వర్తిస్తుంది. పొలంలో ఉన్న పంటకు జరిగే నష్టంతోపాటు పంట కోత తర్వాత జరిగే నష్టాలకూ బీమా వర్తిస్తుండటం విశేషం. రైతులకు స్థిరమైన ఆదాయం కల్పించడం ఈ పథకం మరో ఉద్దేశం. ప్రస్తుతమున్న నేషనల్ అగ్రికల్చరల్ ఇన్సూరెన్స్ స్కీం(ఎన్‌ఐఏఎస్), మాడిఫైడ్ నేషనల్ అగ్రికల్చరల్ ఇన్సూరెన్స్ స్కీం (ఎంఎన్‌ఐఏఎస్)ల స్థానంలో ఫసల్ బీమా యోజన అమల్లోకి వచ్చింది.

స్టార్టప్ ఇండియా

ఈ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2016, జనవరి 16న ప్రారంభించారు. ఈ సందర్భంగా 19 అంశాల కార్యాచరణను ఆవిష్కరించారు. స్టార్టప్ (అంకుర) పరిశ్రమలకు మూడేళ్లపాటు ఎలాంటి పన్నులు విధించరు. నూతన ఆవిష్కరణల కోసం కృషి చేస్తున్న, వార్షిక టర్నోవర్ రూ.25 కోట్లు మించని కంపెనీలను స్టార్టప్‌లుగా గుర్తిస్తారు. అంకుర పరిశ్రమలను ప్రోత్సహించడానికి రూ.10 వేల కోట్లతో మూల నిధిని ఏర్పాటు చేస్తారు. ఈ పరిశ్రమలు సాధించే లాభాలపై మొదటి మూడేళ్ల ఆదాయ పన్ను, ఎలాంటి తనిఖీలుండవు.

స్టాండప్ ఇండియా

ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన 2016, జనవరి 8న జరిగిన మంత్రివర్గ సమావేశం స్టాండప్ ఇండియా పథకానికి ఆమోదం తెలిపింది. మహిళలు, షెడ్యూల్డ్ కులాలు, తెగలకు చెందినవారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశం. ప్రతి బ్యాంకు శాఖ కనీసం ఒక మహిళ, ఒక ఎస్సీ/ ఎస్టీ పారిశ్రామికవేత్తకు రుణాన్ని ఇవ్వాల్సి ఉంటుంది. ఈ పథకం కనీసం 2.5 లక్షల మంది మహిళలను, ఎస్సీ/ఎస్టీలను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా ప్రోత్సహిస్తుంది. ఈ పథకం కింద వ్యవసాయేతర రంగంలో నూతన పరిశ్రమలను నెలకొల్పడానికి రూ.10 లక్షల నుంచి రూ.కోటి వరకు రుణం ఇస్తారు. ఈ రుణాన్ని ఏడేళ్లలో తిరిగి చెల్లించాలి. స్టాండప్ ఇండియా పథకాన్ని నరేంద్రమోదీ 2016, ఏప్రిల్ 5న(మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి) ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో ప్రారంభించారు. ఈ పథకం కింద ఏర్పాటు చేసే పరిశ్రమలకు స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సిడ్బి) రూ.10 వేల కోట్లతో రీఫైనాన్స్ చేస్తుంది.

సేతు భారతం

ఈ ప్రాజెక్టును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2016 మార్చి 4న న్యూఢిల్లీలో ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు కోసం రూ.50,800 కోట్లు వెచ్చించనున్నారు. 2019 నాటికి జాతీయ రహదారుల్లో రైల్వే క్రాసింగ్‌లు లేకుండా చేయడం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం. దేశవ్యాప్తంగా 208 రోడ్ ఓవర్ బ్రిడ్జిలు/రోడ్ అండర్ బ్రిడ్జిలు నిర్మిస్తారు. 1,500 వంతెనలకు మరమ్మతు చేస్తారు. సేతు భారతం ప్రారంభోత్సవంలో మోదీ మాట్లాడుతూ దేశాభివృద్ధిలో రహదారుల ప్రాధాన్యతను వివరించారు. గ్రామీణ రహదారులను అభివృద్ధి చేయడం తమ ప్రభుత్వ ప్రాధాన్యాల్లో ఒకటని చెప్పారు. ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన (పీఎంజీఎస్‌వై) పథకం కింద దేశంలోని అన్ని గ్రామాలను రోడ్లతో అనుసంధానించడానికి కేంద్ర ప్రభుత్వం 2016-17 బడ్జెట్‌లో రూ.19,000 కోట్లను కేటాయించిందని పేర్కొన్నారు.

శ్యామ ప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్

ఈ మిషన్‌ను ప్రధాని మోదీ 2016, ఫిబ్రవరి 21న ఛత్తీస్‌గఢ్‌లోని రాజ్‌నంద్‌గావ్ జిల్లా కురుభట్ గ్రామంలో ప్రారంభించారు. దీని కింద మూడేళ్లలో రూ. 5,100 కోట్లతో 300 గ్రామ సమూహాలను అభివృద్ధి చేస్తారు. గ్రామీణ ప్రాంత ప్రజలు పట్టణాలకు వలసపోకుండా నిరోధించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. రూర్బన్ మిషన్ కింద స్మార్ట్ సిటీస్ తరహాలో స్మార్ట్ గ్రామాలను అభివృద్ధి చేస్తారు. నాటి యూపీఏ ప్రభుత్వం చేపట్టిన ప్రొవిజన్ ఆఫ్ అర్బన్ ఎమినిటీస్ ఇన్ రూరల్ ఏరియాస్ పథకం స్థానంలో రూర్బన్ మిషన్‌ను ప్రవేశపెట్టారు. 2016లో వంద క్లస్టర్లను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. పట్టణాల్లో ఉండే అన్ని సదుపాయాలను ఈ సమూహాల్లోనూ కల్పిస్తారు.

గ్రామ్ ఉదయ్‌సే భారత్ ఉదయ్ అభియాన్

గ్రామాల్లో పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు రూపొందించిన ఈ కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్రమోదీ 2016, ఏప్రిల్ 14న బి.ఆర్.అంబేద్కర్ జన్మస్థలం (మౌ పట్టణం)లో ప్రారంభించారు. అంబేద్కర్ 125వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మోదీ.. గ్రామీణ ప్రాంతాల కోసం కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామీణాభివృద్ధి, పేదలకు జీవనోపాధిని కల్పించాలనే లక్ష్యంతో ప్రారంభమైన ఈ పథకం 2016, ఏప్రిల్ 14 నుంచి 24 వరకు 11 రోజుల పాటు కొనసాగింది. ఏప్రిల్ 24 జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం కావడం విశేషం.

ప్రధానమంత్రి ఉజ్వల యోజన

దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ఐదు కోట్ల పేద కుటుంబాలకు రానున్న మూడేళ్లలో ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇచ్చేందుకు రూపొందించిన ఈ పథకాన్ని ప్రధాని నరేంద్రమోదీ 2016, మే 1న ఉత్తర్‌ప్రదేశ్‌లోని బలియా పట్టణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటి మందికి పైగా వినియోగదారులు 'గివ్ ఇట్ అప్' కార్యక్రమం కింద ఎల్పీజీ సబ్సిడీని వదులుకున్నారని, దాంతో ప్రభుత్వానికి ఏటా రూ.2,000 కోట్లు మిగులుతున్నాయని చెప్పారు. ఈ డబ్బును పేదవారికి గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడానికి వినియోగిస్తామని తెలిపారు. ఈ పథకానికి రూ.8 వేల కోట్లు కేటాయించారు.

ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్

గ్రామీణ, పేద గర్భిణుల ఆరోగ్య సంరక్షణ కోసం రూపొందించిన ఈ పథకాన్ని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ 2016, జూన్ 9న ప్రారంభించింది. దీని కింద 3-6 నెలల గర్భిణులకు ప్రతి నెలా తొమ్మిదో తేదీన ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య పరీక్షలు, చికిత్సలు నిర్వహిస్తారు. బాలింతల మరణాల శాతాన్ని తగ్గించడం, గర్భిణులకు ఆరోగ్య సమస్యల గురించి తెలియజేయడం, సురక్షితంగా కాన్పు జరిగేలా చూడటం, బిడ్డ ఆరోగ్యాన్ని కాపాడటం ఈ పథకం ముఖ్య ఉద్దేశం.

మదర్స్ అబ్జల్యూట్ అఫెక్షన్ (ఎంఏఏ-మా)

ఈ కార్యక్రమాన్ని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జె.పి.నడ్డా 2016 ఆగస్టు 5న ప్రారంభించారు. పిల్లలకు తల్లిపాలు పట్టేలా చూడటం ఈ పథకం ఉద్దేశం. ప్రముఖ బాలీవుడ్ నటి మాధురీ దీక్షిత్ ప్రచారకర్తగా వ్యవహరిస్తున్న ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం, యునిసెఫ్- ఇండియా సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి.

ఎన్. విజయేందర్ రెడ్డి

జనరల్ అవేర్‌నెస్ ఫ్యాకల్టీ,

హైదరాబాద్



కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు



వి. చైతన్య దేవ్

ఎస్సీలకు సంబంధించిన వివిధ పథకాలు

షెడ్యూల్డ్ కులాల ఉపప్రణాళిక: 1979 నుంచి పంచవర్ష ప్రణాళికలో ప్రత్యేకంగా షెడ్యూల్డ్ కులాలకు కొంత శాతం వనరులను కేటాయిస్తున్నారు. దీని ప్రధాన ఉద్దేశం ఎస్సీలకు విస్తృతంగా నిధులు అందుబాటులోకి తేవడం.

నేషనల్ ఎస్సీ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (1989): దీని ప్రధాన ఉద్దేశం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న షెడ్యూల్డ్ కులాల వారికి స్వయం ఉపాధి కార్యక్రమాలు చేపట్టడం.

బాబూ జగ్జీవన్‌రామ్ ఛత్రావాస్ యోజన (2008): దీని ప్రధాన ఉద్దేశం ఎస్సీ బాలబాలికలకు వసతి గృహాల స్థాపన.

రాజీవ్‌గాంధీ నేషనల్ ఫెలోషిప్: 2005 నుంచి ఎం.ఫిల్, పి.హెచ్.డి. చేసే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఈ ఫెలోషిప్ ఇస్తున్నారు. 2 వేల మంది ఎస్సీలకు, 667 మంది ఎస్టీ విద్యార్థులకు కేటాయిస్తారు.

ఎస్సీ బాలిక అక్షరాస్యత అభివృద్ధి పథకం (2008): దీని ప్రధాన ఉద్దేశం తక్కువ అక్షరాస్యత ఉన్న ప్రాంతాల్లో ఎస్సీ బాలికలకు రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్యను అందిస్తున్నారు.

ఎస్సీల విద్యాభివృద్ధి పథకం(2007): దీని ప్రధాన ఉద్దేశం చదువులో వెనుకబడిన ఎస్సీ విద్యార్థులకు Remedial తరగతుల ద్వారా ప్రత్యేక శిక్షణ ఇస్తారు.

పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత విద్యా పథకం (2003): మూడో తరగతి నుంచి పదో తరగతి వరకు ఎస్సీ విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు ఉపకార వేతనాలను అందిస్తున్నారు.

ఎస్సీ విద్యార్థులకు నేషనల్ ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్ సెంట్రల్ సెక్టార్ పథకం:

అర్హత: ఎ) ఆదాయ పరిమితి: అభ్యర్థికి లేదా అతని/ ఆమె తల్లిదండ్రులకు అన్ని వనరుల నుంచి మొత్తం ఆదాయం నెలకు రూ.25,000 మించరాదు.

బి) **ఆర్థిక సహాయం:** 1) యుఎస్ఎ & యుకె మినహా ఇతర దేశాలకు వార్షిక నిర్వహణ అలవెన్స్ యుఎస్ డాలర్ 14000.

2) యుకె కోసం వార్షిక నిర్వహణ అలవెన్స్ 9000 (బ్రిటిష్ పౌండ్లు)

వ్యవసాయాభివృద్ధి పథకం(2002): 50% సబ్సిడీతో సబ్‌మెర్జిబుల్ పంప్‌సెట్స్, విత్తనాలు, ఎరువులను ఎస్సీలకు అందజేస్తారు.

డా. బి.ఆర్.అంబేద్కర్ ఫౌండేషన్ కార్యక్రమాలు: ఈ ఫౌండేషన్ ద్వారా కిడ్నీ, లివర్, క్యాన్సర్ వ్యాధుల చిక్సిత కోసం రూ. లక్ష ఆర్థికసాయం అందజేస్తారు. అంతేకాకుండా ఈ ఫౌండేషన్ హరిజన వాడల్లో 'అంబేద్కర్ జలధార' అనే పథకం కింద రక్షిత మంచినీటిని అందిస్తుంది.



షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) సంక్షేమ పథకాలు

ఎస్టీ ఉపప్రణాళిక: ఈ ప్రణాళిక 5వ పంచవర్ష ప్రణాళిక కాలంలో ప్రారంభమైంది. 1974 నుంచి 21 రాష్ట్రాల్లో, 2 కేంద్రపాలిత ప్రాంతాల్లో షెడ్యూల్డ్ తెగల ఉపప్రణాళిక అమలులో ఉంది. గిరిజన ఉపప్రణాళిక ప్రధానంగా 3 అంశాలను కలిగి ఉంటుంది. అవి..

i) 50 లేదా అంతకంటే ఎక్కువ శాతం గిరిజన జనాభా కలిగిన ప్రాంతాల్లో సమగ్ర గిరిజనాభివృద్ధి ఏజెన్సీలు (ITDA), సాధారణ పాలన యూనిట్లు అయిన ఉపమండలాలు లేదా తాలూకాలు ఉంటాయి.

ii) కనీసం 1000 అంతకంటే ఎక్కువ మంది జనాభా కలిగిన ప్రాంతాల్లో 50% కంటే ఎక్కువ గిరిజనులు ఉన్న 259 మాడా (MADA- మోడిఫైడ్ ఏరియా డెవలప్‌మెంట్ ఏజెన్సీ) ప్రాంతాలు.

iii) 75 ప్రాచీన, గిరిజన సముదాయాల ప్రాజెక్టులు.

జాతీయ గిరిజన ఆర్థికాభివృద్ధి సంస్థ (2001): దీని ప్రధాన ఉద్దేశం ఉపాధి లేని ఎస్టీలకు రుణ సౌకర్యం ద్వారా స్వయం ఉపాధి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం.

Tribal Co-operative Marketing Development Federation of India (2005):

దీని ప్రధాన ఉద్దేశం గిరిజనుల ఉత్పత్తులను పెంచడం, వారిని దళారుల నుంచి కాపాడటం. ఇది దేశంలో అతిపెద్ద సహకార సంస్థ.

గిరిజనుల సంప్రదాయ హక్కుల చట్టం (2006): మూడు తరాల నుంచి అడవుల్లో నివసిస్తున్న వ్యక్తులకు సంప్రదాయ అటవీవాసుల బిల్లును తెచ్చి అడవుల్లో దొరికే అన్ని రకాల ఉత్పత్తులు వారికే చెందుతాయని చట్టంలో పేర్కొన్నారు. 2007లో అమల్లోకి వచ్చిన ఈ చట్టం ఫలితంగా ఆదివాసీ, గైతులకు భూమి పట్టాలు లభించాయి. దీనితో వారికి రుణ పరపతి లభిస్తుంది.

ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ (2006): గిరిజన విద్యార్థులకు సిబిఎస్ఇ సిలబస్‌తో దేశవ్యాప్తంగా 100 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ సూల్స్ ఏర్పాటు.

ఆదివాసీ మహిళా స్వశక్తి కరణ యోజన(2006): దీని ప్రధాన ఉద్దేశం దారిద్ర్యరేఖకు దిగువనున్న ఎస్టీ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు ఉన్న రంగాల్లో శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి అవకాశాలను పెంచడం.

కస్తూరిబా పాఠశాలలు (2004 జూలై): ప్రాథమికోన్నత స్థాయిలో గురుకుల పాఠశాలను బాలికల కోసం ఏర్పాటు చేశారు. వీటిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 75% రిజర్వేషన్లు, దారిద్ర్యరేఖకు దిగువనున్న బాలికలకు 25% రిజర్వేషన్లు కల్పిస్తారు.

కస్తూరిబా గాంధీ విద్యాలయాలు(2007): దేశవ్యాప్తంగా 136 జూనియర్ కళాశాలలు, 70 పాఠశాలలను ఏర్పాటుచేసి అందులో సాధారణ విద్యతో పాటు వ్యవసాయం, పశు సంవర్ధక, చేతివృత్తులు మొదలైనవాటిలో శిక్షణ ఇస్తారు.

రాజీవ్‌గాంధీ నేషనల్ ఫెలోషిప్: ఈ ఫెలోషిప్ కింద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు సైన్స్, ఇంజనీరింగ్, టెక్నాలజీ, హ్యూమానిటీస్, సోషల్ సైన్సెస్‌లో ఎం.ఫిల్, పి.హెచ్.డి. చదవడానికి ఈ స్కాలర్‌షిప్‌లను అందిస్తారు. ప్రతి ఏడాది యు.జి.సి. 2 వేల మంది ఎస్సీ విద్యార్థులకు, 667 మంది ఎస్టీ విద్యార్థులకు ఫెలోషిప్‌లు అందజేస్తారు.

రోష్ని పథకం: మన దేశంలో 9 రాష్ట్రాల్లోని 24 నక్సల్స్ ప్రభావిత జిల్లాల్లో 50 వేల మంది యువతీయువకుల కోసం 2013 జూన్ 7న ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం లబ్ధిదారుల్లో ఎక్కువమంది గిరిజనులే.

జాతీయ గిరిజన సహకార మార్కెటింగ్ అభివృద్ధి సమాఖ్య: దీనిని 1987లో ఏర్పాటు చేశారు. ఇది షెడ్యూల్డ్ తెగలవారి అటవీ ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలను కల్పించి, వారి జీవనోపాధి నిమిత్తం అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరను కల్పిస్తుంది. ఈ సమాఖ్య ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉంది.

వనబంధు కల్యాణ యోజన(2014 అక్టోబర్ 28) గిరిజనుల సంక్షేమాభివృద్ధి కోసం ఉద్దేశించిన పథకం గిరిజనులను ఇతర ప్రజలతో హెచ్‌డివ సూచీలో ఉన్న అంతరాన్ని తగ్గించేందుకు ఈ పథకాన్ని ప్రారంభించారు. ఏపీ, తెలంగాణతో సహా 10 రాష్ట్రాల్లో ఒక్కో గిరిజన జిల్లా చొప్పు ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు.

మహిళా సంక్షేమ పథకాలు

మహిళా ఉపాధి శిక్షణ మద్దతు పథకం (STEP)- 1986: ఈ పథకాన్ని 1986లో ప్రారంభించారు. మహిళా ఉపాధి కల్పన, వ్యవసాయం, చేపల పెంపకం, పశుసంవర్ధక, చేనేత, హస్తకళలు, వంట మొదలైన రంగాల్లో మహిళలకు శిక్షణ ఇచ్చి వారి అభివృద్ధికి తోడ్పడుతుంది.

కుటుంబ కౌన్సెల్ కేంద్రాలు(1984): ఈ కేంద్రాలను 1984 నుంచి జాతీయ సామాజిక సంక్షేమ బోర్డు నిర్వహిస్తోంది. ఇవి కష్టాల్లో ఉన్న మహిళలు, అత్యాచార బాధితులు మొదలైనవారిలో ఆత్మస్థైర్యాన్ని నింపుతుంది.

మహిళా సమృద్ధి యోజన(1993): గ్రామీణ మహిళల సామాజిక, ఆర్థిక హోదాను పెంచే ఉద్దేశంతో ఈ పథకాన్ని 1993 అక్టోబర్ 2న ప్రారంభించారు.

ఇందిరా మహిళా యోజన(1995): మహిళల అవసరాలను తీర్చడానికి ఉద్దేశించిన వివిధ పథకాలను సమన్వయపరచి సమగ్ర యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో 1995 ఆగస్టు 20న దీన్ని ప్రారంభించారు.

డ్వాక్రా పథకం(1982): మహిళల్లో ఆత్మవిశ్వాసం నింపి, మహిళా సాధికారతను పెంపొందించడానికి ఉద్దేశించిన పథకం.

ఇందిరాగాంధీ మాతృత్వ సహయోగ్ యోజన (IGMSY)- 2010 అక్టోబర్: ఈ పథకాన్ని 2010 అక్టోబర్‌లో 53 జిల్లాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభించారు. గర్భిణులు, పాలిచ్చే తల్లులకు ఆరోగ్య పోషకాహార వృద్ధికి ప్రోత్సహకాలను షరతులతో నగదు బదిలీ ద్వారా అందజేయడం. బిడ్డ పుట్టడానికి ముందు, తరవాత వేతన నష్టాన్ని పాక్షికంగా భర్తీ చేయడం ద్వారా లబ్ధిదారులకు ఆరోగ్యం, పౌష్టికాహారాన్ని వృద్ధిచేసే ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రారంభించారు.

మహిళా సాధికారత జాతీయ విధానం(2001): మహిళాభివృద్ధి, సాధికారత సాధన ముఖ్య లక్ష్యంగా 2001లో ఈ విధానాన్ని ప్రారంభించారు. దీనిని రూపొందించింది కేంద్ర మహిళా, బాలల అభివృద్ధి మంత్రిత్వ శాఖ.

మహిళా సాధికారత జాతీయ మిషన్ (NMEW) 2010: మహిళా సంక్షేమ పథకాల కోసం ఏకగవాక్ష సేవా విధానాన్ని ఏర్పాటు చేసేందుకు 2010 మార్చి 8న ఈ పథకాన్ని ప్రారంభించారు. దీనిని మహిళా శిశుసంక్షేమ శాఖ చేపట్టిన పథకాల్లో అగ్రగామిగా చెప్పవచ్చు. ఈ మిషన్ కింద 'నేషనల్ రీసోర్స్ సెంటర్ ఫర్ ఉమెన్' ఏర్పాటైంది.

మహిళా సంక్షేమ చట్టాలు

1. ప్రత్యేక వివాహ చట్టం - 1954
2. హిందూ వివాహ చట్టం - 1955
3. హిందూ వారసత్వ చట్టం - 1956
4. హిందూ మైనర్ల, సంరక్షకుల చట్టం - 1956
5. హిందూ దత్తత, పోషణ చట్టం - 1956
6. స్త్రీలు, బాలికల్లో నీతి బాహ్య వ్యాపార నిరోధక చట్టం - 1956 (ఈ చట్టాన్ని 1987లో సవరించారు)
7. ప్రసూతి సౌకర్యాల చట్టం - 1961
8. వరకట్న నిషేధ చట్టం - 1961
9. గర్భవిచ్ఛిత్తి చట్టం - 1971
10. కుటుంబ కోర్టు చట్టం - 1984
11. మహిళల అమర్యాదక వర్ణన నిరోధ చట్టం - 1986
12. సతీసహగమన నిరోధ చట్టం - 1987
13. 73వ, 74వ రాజ్యాంగ సవరణ చట్టం - 1993
14. గృహ హింస నిరోధక చట్టం - 2005
15. బాల్యవివాహాల నిషేధ చట్టం - 2006
16. లైంగిక నేరాల నిరోధక చట్టం - 2010
17. బాలలపై లైంగిక దాడుల నియంత్రణ చట్టం - 2012

చిన్నవాటికే కుంగిపోతున్నారా?



రమ్య సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని. ప్రాజెక్టు ఏదైనా తన దైన ముద్ర వేసేది. రెండు నెలల్లో మేనేజర్ అయ్యే అవకాశమూ ఉంది. కానీ ఈ మధ్య ఒక ప్రాజెక్టు టెస్టింగ్‌లో ఫెయిలైంది. దాని ప్రభావం తన పదోన్నతిపై పడింది. అప్పటి నుంచి ఏం చేయాలన్నా తడబడుతోంది. ఒకే విషయాన్ని పదేపదే చెక్ చేస్తోంది. చిన్న విషయాలకే తోటి ఉద్యోగుల్ని కసురుకుంటోంది.

మనలో చాలామందికి వృత్తి, వ్యక్తిగత జీవితాల్లో ఇలాంటి పరిస్థితులు ఎదురయ్యే ఉంటాయి. ఎందుకు ఇలా అవుతుందో ఎప్పుడైనా ఆలోచించారా? దీన్నే 'లో సెల్ఫ్ ఎస్టీమ్' అంటున్నారు నిపుణులు. 85శాతం మంది మహిళలు దీంతో బాధపడుతున్నారట. ఇదే ఎక్కువై డిప్రెషన్‌కూ దారితీస్తుందట. ప్రారంభదశలోనే దీన్ని గుర్తించి జాగ్రత్తలు తీసుకోవచ్చంటున్నారు. ఎలాగంటే...

- లో సెల్ఫ్ ఎస్టీమ్ ఉన్నవారు తమని తాము నమ్మరు. ఏ పని చేసినా వారి వల్ల తప్పు జరుగుతుంది.. అనే ఆపరాధ భావంతో ఉంటారు. దీన్ని అధిగమించడానికి మనం ఉన్న పరిస్థితిని పక్కవారితో పంచుకోవాలి. వాళ్లిచ్చే సలహాలు, సూచనలు పాటించాలి.
- ఇతరులతో పోల్చుకుంటూ చులకన చేసుకోవడం దీనికి ఉండే మరో లక్షణం. దానివల్ల చిన్న వాటికే కుంగిపోయి, ఆత్మన్యూనతతో సతమతమవుతుంటారు. అలాంటప్పుడు మనం సాధించిన చిన్నా, పెద్ద విజయాలన్నింటినీ ఒకచోట రాసుకుని చదువుకుంటే విశ్వాసం పెరుగుతుంది.
- అప్పటి వరకూ ధైర్యంగా, స్వతంత్రంగా వ్యవహరించిన వారు కూడా.. మనవల్లేం కాదు, ఎవరికైనా చెప్పి చేయించుకోవాలన్న నిస్సహాయ స్థితిలోకి చేరుకుంటారు. అప్పుడు... చేయాల్సిన పని కష్టమైనా, రాకపోయినా ఎవరి పైనా ఆధారపడకుండా మనమే పూర్తిచేసి, ఎలా అయిందో తెలుసుకోవడానికి మాత్రం సలహాలు తీసుకోవాలి.

ఇలాచేస్తే ఉన్న పరిస్థితి నుంచి బయటపడటమే కాదు... రాబోయే సమస్యల్ని ఎదుర్కొనే ఆత్మవిశ్వాసమూ వస్తుందని చెబుతున్నారు నిపుణులు. అయితే ఇవేవీ సాధ్యం కావడం లేదు అనుకున్నప్పుడు మాత్రం సంబంధిత వైద్యుల్ని తప్పక కలవాలి.

మాధ్యమిక శిక్షా అభియాన్ పథకం ఉద్దేశం..?

కేంద్ర ప్రభుత్వ పథకాలు

సర్వ శిక్షా అభియాన్

- భారతదేశంలో అందరికీ ప్రాథమిక విద్యను అందించాలనే లక్ష్యంతో 2001లో 'సర్వశిక్షా అభియాన్' పథకాన్ని కేంద్రం ప్రారంభించింది.
- వెనకబడిన తరగతులకు చెందిన వారికి, వికలాంగులకు, ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు, మైనార్టీలకు ఈ పథకం వల్ల లబ్ది చేకూరుతుంది.
- మహిళల స్థితిగతులను మెరుగు పరిచే రీతిలో పాఠ్యాంశాలను రూపొందించారు.
- తల్లిదండ్రులు / సంరక్షకులు పిల్లలను తప్పనిసరిగా బడికి పంపాలి.
- విద్యాహక్కును ప్రాథమిక హక్కుల్లో చేర్చారు
- దేశవ్యాప్తంగా 3600 కస్తూర్బా విద్యాలయాలు పని చేస్తున్నాయి. వీటిలో ఎస్సీ / ఎస్టీ / మైనారిటీ వర్గాలకు చెందిన ఆడపిల్లలు చదువుకుంటున్నారు. ప్రతి మండలానికి ఒక కస్తూర్బా స్కూలును ఏర్పాటు చేశారు.
- అప్పర్ ప్రైమరీ, హైస్కూల్ స్థాయి వరకు ఇక్కడ ఉండి చదువుకోవచ్చు.
- మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు.

మధ్యాహ్న భోజన పథకం

- దేశంలో పేదవారికి, వెనకబడిన వర్గాలవారికి పౌష్టికాహారాన్ని అందించే ఉద్దేశంతో 1995 ఆగస్టు 15న ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు.
- 2008 - 2009 లో దీనిని రాష్ట్రీయ స్కూల్ మధ్యాహ్న భోజన కార్యక్రమంగా పిలిచేవారు.
- ఈ పథకంలో భాగంగా ప్రాథమిక పాఠశాల, మాధ్యమిక పాఠశాలల్లో 700 కేలరీల శక్తినిచ్చే పదార్థాలు, 20 గ్రాముల ప్రోటీన్లను ఆహారంగా అందిస్తారు.
- స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం సహా చేతులు శుభ్రం చేసుకొనే ఏర్పాటు కల్పిస్తారు.
- ఈ పథకం కోసం భోజనాన్ని వండే ప్రదేశాన్ని పరిశుభ్రంగా ఉంచుతారు.
- పాఠశాలలకు వచ్చిన పిల్లలు ఆకలితో ఉండకూడదు. పిల్లలు ఆకలితో ఉంటే వారికి చదువు అర్థం కాదు. పిల్లలంతా ఆరోగ్యంగా ఉండాలి. ఈ లక్ష్య సాధనకోసమే మధ్యాహ్న భోజన పథకాన్ని కేంద్రం రూపొందించింది.
- ఈ పథకం వల్ల పాఠశాలలో చేరే పిల్లల సంఖ్య, వారి హాజరు శాతం క్రమంగా పెరుగుతుంది.
- మధ్యాహ్న భోజనం వండి వడ్డించే పనిని మహిళా సంఘాలకు అప్పగించారు.
- బడి పిల్లలకు అందించే మధ్యాహ్న భోజనంలో 100 గ్రా. అన్నం, 50 గ్రా కూరగాయలు, 450 గ్రా ప్రొటీన్ పదార్థాలు, 12 గ్రా ప్రొటీన్ అందిస్తారు.
- ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ స్కూళ్లలో చదివే పిల్లలకు 700 కెలోరీల ఆహార పదార్థాలు, 20 గ్రా. ప్రొటీన్లు అవసరమవుతాయి.
- ఈ పథకానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సహాయం అందిస్తున్నాయి.
- నెహ్రూ యువ కేంద్రాలు, స్వయం సేవా సంఘాలు, మహిళా సమాఖ్యల ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.
- కొన్ని చోట్ల పరిశుభ్రంగా ఉన్న ఒక ప్రాంతంలో వంట చేసి దానిని అన్ని పాఠశాలలకు పంపే ఏర్పాట్లు చేశారు.
- ప్రతిరోజూ ఇద్దరు లేదా ముగ్గురు వ్యక్తులు (ఒక టీచర్ తప్పనిసరి) పిల్లలు తినడానికి ముందే భోజనం రుచి, శుభ్రతను పరిశీలిస్తారు.
- కలెక్టరు నియమించిన అధికారి పాఠశాలలకు పంపిణీ చేసే బియ్యం, ఇతర సామాగ్రిని వాటి నాణ్యతను తనిఖీ చేస్తారు.
- సమాజంలోని బాధ్యతాయుతమైన సంఘాలు మధ్యాహ్న భోజనాన్ని పరీక్షించి నాణ్యత లేకుంటే ఫిర్యాదు చేయవచ్చు.
- టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసిగానీ, పోస్ట్ ద్వారా లేఖ పంపిగానీ ఫిర్యాదు చేయవచ్చు.

రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్

- దేశంలో అక్షరాస్యతా శాతాన్ని పెంపొందించేందుకు ప్రాథమిక విద్య అనంతరం మాధ్యమిక విద్యా వ్యవస్థను ఏర్పాటు చేయడం అత్యవసరం. అందుకే 2009 మార్చిలో 'రాష్ట్రీయ మాధ్యమిక శిక్ష అభియాన్' పథకాన్ని ప్రారంభించి 2009-10లో చట్టంగా మార్చారు.
- మాధ్యమిక స్థాయిని పెంచి పాఠశాల విద్యార్థుల హాజరు 75% ఉండేలా చూడడం ఈ పథకం ప్రధాన లక్ష్యం
- ఒకే తరగతిలో ఉన్నవారి మధ్య ఆర్థిక, సామాజిక భేదాలు, వికలాంగుల బాధలు దూరం చేయడం ఈ పథక ప్రధాన కర్తవ్యాలు.
- 2017లో 12వ పంచవర్ష ప్రణాళిక పూర్తయ్యే నాటికి దేశంలో అందరికీ మాధ్యమిక విద్య అందించడాన్ని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు.
- ఆశ్రమ పాఠశాలలను ప్రాథమిక స్కూల్ నుంచి మాధ్యమిక స్కూల్‌కు విస్తరించాలని నిర్ణయించారు.



- ఏ సంస్థ ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారో ఆ సంస్థకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి వాటా ప్రకారం నిధులు కేటాయిస్తారు.
- ప్రతి తరగతికి వేర్వేరు గదులు, ప్రయోగశాల, లైబ్రరీ, కళలు నేర్పించే గది, బాత్ రూమ్‌లు, త్రాగునీటి వ్యవస్థ, టీచర్లు ఉండేందుకు వసతి వంటివాటిని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది.
- ఈ పథకం ప్రకారం విద్యార్థి - టీచర్ల సంఖ్య 18 : 1 నిష్పత్తిలో ఉండాలి. అంటే 18 మంది విద్యార్థులకు ఒక టీచర్ ఉండాలి.
- గణితం, విజ్ఞాన శాస్త్రం, ఇంగ్లీషు సబ్జెక్టులకు ప్రాధాన్యం ఇవ్వాలి.
- బాలికలకు ప్రత్యేక బాత్‌రూంలు నిర్మించాలి
- కంప్యూటర్ ప్రయోగశాలను ఏర్పాటు చేయాలి.
- ఈ పథకం ద్వారా రెసిడెన్షియల్ స్కూళ్లలో ప్రాథమిక విద్య స్థాయిని మాధ్యమిక విద్య స్థాయికి (అప్పర్ ప్రైమరీ వరకు) పెంచారు.
- 8 నుంచి 12వ తరగతి చదువుతూ 14 నుంచి 18 ఏళ్ల వయసు ఉన్న వెనకబడిన తరగతికి చెందిన విద్యార్థులకు ప్రధానంగా ప్రవేశం కల్పిస్తారు.

మహిళా సమాఖ్య

- మహిళల స్థితిగతుల్లో మార్పు తెచ్చేందుకు 1988-89లో మహిళా సమాఖ్య పథకాన్ని ప్రారంభించారు.
- గ్రామీణ మహిళలకు విద్యతోపాటు స్వశక్తితో ఆర్థికంగా వెసులుబాటు పొందే అవకాశం కల్పిస్తారు.
- ఈ పథకం నిరంతరం కొనసాగుతుంది. చదువుకోవడంలో బాలికల ప్రాతినిధ్యాన్ని పెంచడం ఈ పథక ప్రధాన ఉద్దేశం.
- మహిళా సమాఖ్య సమావేశాల్లో చర్చించి మహిళలకు స్వయం ఉపాధి కల్పించడం సహా చదువు, ఉద్యోగం, ఆరోగ్యం తదితర అంశాలపై వారికి అవగాహన కల్పించి ఎవరి సమస్యలకు వారే పరిష్కారాలు వెతుక్కొనేలా తీర్చిదిద్దాలని కేంద్రం నిర్ణయించింది.
- కుటుంబం, సమూహం, గ్రామ పంచాయతీ, మండల స్థాయి వరకు ఈ కార్యక్రమం పై అవగాహన కల్పించాలని లక్ష్యంగా నిర్దేశించారు.
- ఆడపిల్లలు చదువు మధ్యలో ఆపకుండా ప్రాథమిక విద్య పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటారు.
- ప్రస్తుతం మనదేశంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహార్, జార్ఖండ్, చత్తీస్‌గఢ్, కర్ణాటక, కేరళ, గుజరాత్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో ఈ కార్యక్రమం అమల్లో ఉంది.
- దేశం మొత్తమ్మీద 126 జిల్లాల్లో 42398 గ్రామాల్లో ఈ కార్యక్రమం అమల్లో ఉంది. ఈ పథకం కోసం పనిచేసే మహిళలను బుక్ కీపర్ అంటారు. వీరి సంఖ్య 50,000 కన్నా అధికంగా ఉంది.
- ప్రస్తుతం ఈ పథకం సేవలు 140 లక్షలమంది మహిళలకు అందుతున్నాయి.
- చట్టాలపై (లీగల్ లిటరసీ) మహిళలకు అవగాహన కల్పించడం, ప్రతి రంగంలో పురుషులతోపాటు మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ఈ పథక ముఖ్య ఉద్దేశాలు.
- ఈ పథకం మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధీనంలో పనిచేస్తుంది

సబల

- స్త్రీ శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ, 2000 సంవత్సరంలో దేశవ్యాప్తంగా కౌమార దశలో ఉన్న పిల్లల కోసం వివిధ పథకాలను ప్రవేశపెట్టింది.
- ఇందులో భాగంగా 11 నుంచి 18 ఏళ్లలోపు ఉన్నవారికోసం 'సబల' పథకాన్ని రూపొందించారు.
- అర్హులందరికీ సమతుల్య పోషకాహారం అందించడం సహా వారికి వృత్తి నైపుణ్యాలు నేర్పించడం, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పెంచడం, కుటుంబ సంక్షేమంపై జాగరూకులను చేయడం ఈ పథకం లక్ష్యాలు.

పోటీపరీక్షల ప్రత్యేకం
జనరల్ నాలెడ్జ్
వర్తమాన అంశాలు

- దేశవ్యాప్తంగా 200 జిల్లాల్లో ఈ 'సబల' పథకాన్ని అమలు చేస్తున్నారు.
- ఈ పథకం ద్వారా 11 నుంచి 18 ఏళ్లలోపున్న స్కూలు పిల్లలు, స్కూలు వదిలేసిన పిల్లలకు పోషకాహారం అందిస్తారు.
- కౌమార దశలోని ఆడ పిల్లలకు జీవన నైపుణ్య విద్య, గృహ సంబంధ విషయాలు, ఇంటిని నడుపుకొనే పద్ధతులను వివరిస్తారు.
- కౌమార దశలోని ఆడపిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత, పిల్లల పెంపకం, పోషణ, లైంగిక విద్య, ఇంటి బడ్జెట్, సమయపాలన తదితర అంశాల్లో అవగాహన కల్పిస్తారు.
- వీరికి జీవన నైపుణ్య విద్యలు సహా సార్వత్రిక సేవలైన పోస్టాఫీస్, బ్యాంక్, పోలీస్ స్టేషన్, ఆర్థిక స్వాలంబన సంబంధిత అంశాలను పరిచయం చేస్తారు.
- బడి మానేసిన పిల్లలను మరల పాఠశాలలకు వెళ్లేలా వారికి విద్య ఆవశ్యకతను వివరిస్తారు.
- ఈ పథకాన్ని ఎంపిక చేసిన జిల్లాల్లో మాత్రమే అమలు చేస్తారు.
- ఈ పథకం ద్వారా బాలికలందరికీ పోషకాహారం అందుతుంది
- బాలికలందరికీ మూడు నెలలకోసారి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారు.
- ప్రతివారం ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు పంపిణీ చేస్తారు.
- ఐసీడీస్ ఆధ్వర్యంలోని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాల, పంచాయతీ భవన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ఈ పథకాన్ని అమలు చేస్తారు.
- అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి మంగళ, శనివారాలు 2 నుంచి 3 గంటల వరకు మహిళలు, కిశోర బాలికలతో సమావేశం ఏర్పాటు చేసి విధి విధానాలు నిర్ణయిస్తారు.

రాష్ట్రీయ గ్రామీణ అజీవిక మిషన్

- గ్రామీణ స్థితిగతులను మెరుగుపరచే ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు.
- గ్రామీణులకు వృత్తి నైపుణ్య విద్యలు నేర్పి వారు స్వయం ఉపాధి పొందేలా చేయడం పథక లక్ష్యం.
- ఈ పథకం ద్వారా గ్రామాల్లోని పేద ప్రజలను సంఘటితం చేస్తారు. వృత్తి విద్యలు నేర్పిస్తారు.
- పేదలు స్వయం ఉపాధి పొందేందుకు అవసరమైన రుణ సదుపాయం కల్పిస్తారు.
- వ్యక్తిగతంగా స్వయం ఉపాధి పొందాలనుకొనే వారికి, మహిళా సంఘాల్లోని మహిళలకు(గ్రూపులకు), పురుషులకు ఈ పథకం వర్తిస్తుంది
- వీరు దారిద్ర్య రేఖకు దిగువన బిపిఎల్ పరిధిలో ఉండాలి.
- సహాయం పొందే గ్రూపులో 50 శాతం మహిళలు, 15% వెనకబడిన కులాలకు చెందినవారు, 3% వికలాంగులు ఉండాలి.
- ప్రతి గ్రూపుకు (70% మంది బిపిఎల్ పరిధిలోనివారు) కార్పస్ ఫండ్ కింద రూ.10,000 నుంచి రూ.15,000 అందిస్తారు.
- సామాన్యులకు, వ్యక్తిగతంగా స్వయం ఉపాధి పొందేవారికి రూ.15,000 షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలవారికి రూ.20,000 సబ్సిడీ ఇస్తారు.
- వృత్తి నైపుణ్య విద్యలు నేర్చుకొనేందుకు గ్రూపులోని ప్రతి వ్యక్తికి ప్రభుత్వం రూ.7,500 ఇస్తుంది.

జననీ సురక్ష యోజన పథకం ఉద్దేశం..?

కేంద్ర ప్రభుత్వ పథకాలు

జననీ సురక్ష యోజన

- తల్లీ బిడ్డలు సురక్షితంగా ఉంటేనే కుటుంబం తద్వారా సమాజం సంతోషంగా ఉంటాయి.. బాలల భవిష్యత్తుకు బంగారు బాట ఏర్పడుతుంది.
- అందుకే మాతా శిశు ఆరోగ్యానికి సంబంధించి ప్రపంచ వ్యాప్తంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ఎన్నో కార్యక్రమాలు రూపుదిద్దుకుంటున్నాయి.
- అంతేకాదు జాతీయ, అంతర్జాతీయ విధానకర్తలు మాతా శిశు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యతాంశాల్లో ఒకటిగా చేర్చారు.
- ఇలా ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ మాతా శిశు సంబంధిత సమస్యలు పెను సవాలుగానే నిలుస్తున్నాయి.
- అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ప్రసవ మరణాలు ఎక్కువగా సంభవిస్తున్నాయి. ఈ మరణాల రేటు అత్యంత ప్రమాదకర స్థాయిలో ఉందని నిపుణులు చెబుతున్నారు.
- వక్కర్రాజ్యసమితి నివేదికలను అనుసరించి 99 శాతం ప్రసవ మరణాలు వెనకబడిన దేశాల్లోనే సంభవిస్తున్నాయి.
- భారత్, నైజీరియా దేశాల్లో నాలుగింట మూడు వంతుల మరణాలు నమోదవుతున్నాయి.
- భారతదేశంలో గర్భ సంబంధిత మరణాలు, ప్రపంచ మరణాల్లో 22 శాతంగా ఉన్నాయి.
- పేదరిక నిర్మూలన, శిశు మరణాల తగ్గింపు, హెచ్ఐవి, ఎయిడ్స్ వంటి జబ్బుల నివారణను ఈ శతాబ్ది లక్ష్య సాధనగా ప్రభుత్వాలు నిర్దేశించుకున్నాయి
- ఈ లక్ష్యానికి తల్లి ఆరోగ్యానికి స్పష్టమైన ప్రత్యక్ష సంబంధం ఉంది.
- పునరుత్పత్తి, శిశు ఆరోగ్యం (ఆర్సిహెచ్) అనే కార్యక్రమం ద్వారా నిర్వహించిన సర్వేలో మాతా శిశు మరణాలు పెరగడానికి ప్రధాన కారణం ఆసుపత్రి ప్రసవాల సంఖ్య తక్కువగా ఉండటమేనని తెలిసింది.
- దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న మహిళలు మారుమూల గ్రామాల్లో గర్భం దాల్చిన మహిళలు వైద్య సేవలు పొందడం లేదని ఆ ప్రాంతాల్లో ఆసుపత్రి ప్రసవాలు అసలు లేవని గుర్తించారు.
- ఈ సమస్యను పరిష్కరించడానికి నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ కింద 'జనని సురక్ష యోజన' కార్యక్రమాన్ని ప్రారంభించారు.
- ఈ కార్యక్రమం ద్వారా పేద కుటుంబాల్లోని గర్భిణులు వైద్య సేవలను వినియోగించుకొని ఆసుపత్రిలో ప్రసవానికి వచ్చేలా ప్రోత్సహిస్తారు. ఇందులో భాగంగానే కొంత నగదు కూడా ఇస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో అమలు పరచారు.
- ఈ పథకం 19 ఏళ్ల నిండిన గర్భిణులందరికీ వర్తిస్తుంది
- జెఎస్వై పథకం 2005 ఏప్రిల్ నుంచి అమల్లోకి వచ్చింది. అయినప్పటికీ చాలామంది గ్రామీణ మహిళలకు ముఖ్యంగా ఎస్సీ/ ఎస్టీ వర్గాల వారికి ఈ పథకం గురించి తెలియదు.
- ఈ పథకానికి తగిన ప్రచారం లభించలేదు.
- ఆసుపత్రి ప్రసవాలు 25 శాతం కంటే తక్కువగా ఉన్న రాష్ట్రాలపై (లో పర్ఫామింగ్ స్టేట్స్) జెఎస్వై దృష్టి పెడుతుంది.
- ఈ ఎల్పీఎస్ రాష్ట్రాల్లో బీహార్, చత్తీస్గఢ్, ఝార్ఖండ్, మధ్యప్రదేశ్, ఒడిశా, ఉత్తరప్రదేశ్లు ఉన్నాయి.
- రెండు తెలుగు రాష్ట్రాలు హై పర్ఫామింగ్ స్టేట్స్ జాబితాలో ఉన్నాయి.
  లో పర్ఫామింగ్ రాష్ట్రాల్లో ఈ పథకం గురించి పేద మహిళలకు వివరించి వారు లబ్ధి పొందేలా చేసే బాధ్యతను ఆషా (అక్రెడిటెడ్ సోషల్ హెల్త్ యాక్టివిస్ట్) వర్కర్లకు అప్పగించారు.
- ఆషా వర్కర్లు తాము పనిచేస్తున్న గ్రామాల్లో ఈ బాధ్యతను నిర్వర్తించాలి. పేద గర్భిణులు ఈ పథకం ద్వారా వైద్య సేవలు పొంది ప్రసవానికి ఆసుపత్రికి వెళ్లాల్సిన ఆవశ్యకతను వివరించాలి.



ఆషా వర్కర్ల పాత్ర

- గ్రామంలో ఈ పథకం ద్వారా లబ్ధి పొందే గర్భిణులను గుర్తించడం.
- గర్భిణులకు ఆసుపత్రి ప్రసవాల వల్ల కలిగే ప్రయోజనాలను వివరించడం.
- గర్భిణుల పేర్లను నమోదు చేసుకోవడం మొదలు ప్రసవానికి ముందు కనీసం మూడు సార్లు వైద్య పరీక్షలు చేయించడం.
- టెటనస్ ఇంజక్షన్ల నుంచి ఐరన్, ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్లను వాడడం వరకు తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలను వారికి వివరించడం అందుకు సహకరించడం.
- గర్భిణులు జేఎస్వై లబ్ధి పొందడానికి కావాల్సిన నమోదు కార్యక్రమం నుంచి జేఎస్వై కార్డు, బ్యాంకు ఖాతాను ప్రారంభించే అంశాల్లో కూడా ఆషా వర్కర్లు సహకరించాలి.
- గర్భిణుల ప్రసవానికి ముందుగా ఏర్పాట్లు, సమీపంలో ఉండే వైద్య వ్యవస్థ లేదా ఆసుపత్రి సౌకర్యాల గురించి కాబోయే తల్లులకు వివరించాలి.
- ప్రసవ సమయంలో గర్భిణులను ఆసుపత్రికి తీసుకు పోవడం సహా ఆసుపత్రి నుంచి ఇంటికి వెళ్లే వరకు తోడుగా ఉండాలి.
- నవజాత శిశువులకు బీసీజీతోపాటు అన్ని రోగ నిరోధక టీకాలు వేయించాలి
- ప్రసవానంతర పరిశీలనకుగాను ప్రసవించిన ఏడు రోజుల్లోపు బాలింతను చూసి రావాలి.
- బిడ్డకు తల్లిపాల ఆవశ్యకతను తెలియజేయాలి. అందుకు తగిన సలహాలను తల్లులకు వివరించాలి.
- కుటుంబ నియంత్రణ విధానాలను తెలిపి వారు పాటించేలా మాడాలి
- జెఎస్వై ఉద్దేశాలు అమల్లోకి రావడంలో ఆషా వర్కర్ల పాత్ర కీలకమైంది.
- ఆషా వర్కర్లతోపాటు నిరంతర అధ్యయన కేంద్రంగా ఉపయోగపడాల్సిన వయోజన విద్యా కేంద్రాన్ని నడిపే ప్రేరకులు/ గ్రామ సమన్వయకర్తలు/ విలేజ్ కోఆర్డినేటర్లు/ విసిఓలు కూడా సదరు సమాచారాన్ని గర్భిణులకు తెలియజేస్తూ ఉండాలి.

బేటి బచావో - బేటి పడావో

- భారతదేశంలో చాల ఏళ్ల నుంచి స్త్రీ, పురుషుల సంఖ్యలో సమతుల్యం తగ్గుతూ వస్తోంది
- భారతదేశంలో ప్రస్తుతం 1000 మంది పురుషులకు 943 మంది మహిళలు మాత్రమే ఉన్నారు.

పోటీపరీక్షల ప్రత్యేకం జనరల్ నాలెడ్జ్ వర్తమాన అంశాలు

- అందుకే ఆడపిల్లలను రక్షించే ఉద్దేశంతో భారత ప్రధాని 'బేటీ బచావో - బేటీ పడావో' పథకాన్ని 2014 ఆగస్టు 15న ప్రవేశపెట్టారు.
- మహిళ, బాల వికాస మంత్రిత్వ శాఖ ఈ చట్టాన్ని తయారు చేసి దీన్ని పర్యవేక్షిస్తుంది
- కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ, ప్రాథమిక విద్య, అక్షరాస్యత విభాగం దీనికి సహకరిస్తుంది.

ముఖ్య లక్ష్యాలు

- ఆడపిల్లల సంఖ్య తక్కువగా ఉన్న 100 జిల్లాల్లో బాలికల సంఖ్య పెరిగేలా చూడడం
- అయిదేళ్లలోపు సంభవించే శిశు మరణాల రేటును 8 నుంచి 5 శాతానికి తగ్గించడం
- బాలికలకు పౌష్టికాహారం అందించడం
- ప్రతి తరగతిలోను బాలికల సంఖ్య పెరిగేలా చూడడం
- 2017 వరకు అన్ని పాఠశాలల్లో ఆడపిల్లల కోసం బాత్ రూమ్లు కట్టించాలి
- ఆడపిల్లల్ని లైంగిక వేధింపుల నుంచి రక్షించే విధానాలను రూపొందించడం
- సమాజంలోని ప్రజల ఆలోచనా ధోరణి మార్చే ఉద్దేశంతో ఈ చట్టాన్ని తయారు చేశారు.
- ప్రచార సాధనాల ద్వారా బాలికల సంఖ్య తక్కువగా ఉన్న జిల్లాలు, పట్టణాల్లో ఈ చట్టం గురించి విస్తృతంగా ప్రచారం చేయాలి.
- పంచాయతీ, సమూహాలు, సేవా సంఘాల్లోని వ్యక్తులు, అన్ని వర్గాల ప్రజల సహాయంతో దేశంలో ఆడపిల్లలకు సురక్షితమైన, అనుకూలమైన వాతావరణం కల్పించాలి
- విద్యా హక్కు చట్టం, సర్వశిక్షా అభియాన్, మధ్యాహ్న భోజన పథకం, స్కాలర్షిప్లను సరైన విధంగా ఉపయోగించుకొని ఆడపిల్లలు పై చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదిగేలా ప్రోత్సహించాలి

విద్యార్థులకు స్కాలర్షిప్ల పథకం

- వెనకబడిన వర్గాల పిల్లలు చదువు మధ్యలో ఆపకుండా కొనసాగించేందుకు వారికి అవసరమైన ధన సహాయాన్ని అందించే లక్ష్యంతో ఈ పథకాన్ని 2008 మేలో ప్రారంభించారు.
- 8వ తరగతి పూర్తికాగానే చదువు మధ్యలో వదిలేసే పిల్లలను గుర్తించి వారికి చదువు ప్రాముఖ్యాన్ని వివరించడం తోపాటు ప్రతిభావంతులైన విద్యార్థులు చదువు కొనసాగించేందుకు వీలుగా ప్రభుత్వం నగదు రూపంలో స్కాలర్షిప్లు అందిస్తుంది.
- 12వ తరగతి, అంతకంటే ఎక్కువ స్థాయి వరకు పిల్లలు చదువుకొనేలా ప్రోత్సహించేందుకు ఈ స్కాలర్షిప్లు దోహదం చేస్తాయి.
- భారతదేశంలో అన్ని రాష్ట్రాల్లో ఈ పథకం అమల్లో ఉంది
- తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.1,50,000 కంటే తక్కువ ఉన్న కుటుంబాల్లోని పిల్లలకు ఈ పథకం వర్తిస్తుంది
- రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే పరీక్షలో బాగా మార్కులు వచ్చిన పిల్లలకు ఈ స్కాలర్షిప్ ఇస్తారు.
- స్కాలర్షిప్ ద్వారా లభించే నగదుని విద్యార్థుల ఖాతాలో జమ చేస్తారు.
- అన్ని రాష్ట్రాల్లో 2013 జనవరి 1 నుంచి 2014 మార్చి 31 వరకు 1,59,127 మంది విద్యార్థులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందారు.
- ఈ స్కాలర్షిప్నకు కావాల్సిన నగదును రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తాయి.

సాక్షర భారత్ కార్యక్రమం

- 2009 సెప్టెంబరు 8న అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం రోజున సాక్షర భారత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.
- భారతదేశంలో 15 ఏళ్ల నిండిన స్త్రీ, పురుషులకు తక్కువలో తక్కువ 80 శాతం అక్షరాస్యత అందించడం దీని లక్ష్యం. స్త్రీ, పురుషుల మధ్య అక్షరాస్యత బేధం 10 శాతానికి తగ్గించడం కూడా ఇందులో భాగంగా ఉంది.
- గ్రామీణ మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాలు, ఇతర వెనకబడిన వర్గాలు, యువతీ, యువకులపైన ప్రత్యేక శ్రద్ధ మాపడమునేది ఈ కార్యక్రమంలోని అంతర్గత లక్ష్యం.
- యక్షవయస్కుల్లో తక్కువ అక్షరాస్యత ఉన్న జిల్లాల్లో, ఆదివాసీలు ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ఈ కార్యక్రమానికి అధిక ప్రాధాన్యమిస్తారు.
- నూతన అక్షరాస్యులకు సమానాంతర విద్యను అందిస్తారు.
- నూతన అక్షరాస్యులకు వారి జీవన విధానం మెరుగు పరచేలా జీవన నైపుణ్యాలు నేర్పిస్తారు
- వీరు చదివింది మరచిపోకుండా నిరంతర విద్యా కార్యక్రమాలు నిర్వహిస్తారు
- ఈ పథకం ద్వారా ప్రాథమిక అక్షరాస్యత, ప్రాథమిక విద్య, వృత్తి నైపుణ్య విద్యలు, నిరంతర విద్యా కార్యక్రమాలు నాలుగూ ఒకేసారి నిర్వహిస్తారు.
- వాలంటీర్ల ద్వారా చదువు నేర్పించడం సహా అవగాహన శిబిరాలు నిర్వహిస్తారు
- గ్రామపంచాయతీ స్థాయిలో లోక్ శిక్ష కేంద్రాలు ఏర్పాటు చేసి వాటి ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తారు.
- అభ్యాసకులకు నేషనల్ ఓపెన్ స్కూల్ ద్వారా పరీక్ష నిర్వహించి ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్ అందిస్తారు.

ప్రాథమిక అక్షరాస్యత

- 15 ఏళ్ల నిండిన నిరక్షరాస్యులకు ప్రాథమిక అక్షరాస్యత నేర్పించడం. 200 గంటల వ్యవధిలో వాచకం, మరో 100 గంటల్లో బ్రిడ్జి వాచకం నేర్పించడం

ప్రాథమిక విద్య

- 300 గంటల ప్రయోజనాత్మక అక్షరాస్యత నేర్పిన నూతన అక్షరాస్యులు తరవాత కూడా చదువు కొనసాగించవచ్చు. నూతన అక్షరాస్యులు, బడి మానేసినవారు కూడా చదువు కొనసాగించవచ్చు ఓపెన్ స్కూల్ ద్వారా 3, 5 తరగతులు ఆపై కూడా చదువుకోవచ్చు.

వ్యాక్సిన్ ఇవ్వడాన్ని వ్యాక్సినేషన్ అంటారు. వ్యాక్సిన్‌లు వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించి వ్యాధులను అడ్డుకుంటాయి. వ్యాక్సిన్‌లు శరీరంలో యాంటీజన్‌లుగా పనిచేస్తాయి. వీటికి ప్రతిస్పందనగా శరీరం యాంటీ బాడీలను ఉత్పత్తి చేస్తుంది. సూక్ష్మజీవుల చర్యను యాంటీబాడీలు నిరోధిస్తాయి. ఎడ్వర్ట్ జెన్నర్‌ను వ్యాక్సిన్‌ల పితామహుడుగా పేర్కొంటారు. మశూచి వ్యాధిని అరికట్టేందుకు వ్యాక్సిన్‌ను ఎడ్వర్ట్ జన్నర్ అభివృద్ధి చేశాడు.



వ్యాక్సిన్‌లు

సైన్స్ అండ్ టెక్నాలజీ - స్పెషల్ - 6

బిసిజి వ్యాక్సిన్



పూర్తిపేరు బాసిల్లస్ కాల్ మెట్టి గురిన్, క్షయవ్యాధి నివారణకు దీన్ని ఇస్తారు. ఈ వ్యాక్సిన్‌నూ ఇంజక్షన్ రూపంలో చర్మంకింద ఎడమ చేతి పైభాగంలో ఇవ్వాలి.

ఓపివి: పూర్తిపేరు ఓరల్ పోలియో వ్యాక్సిన్. పోలియో వ్యాధి రాకుండా ఇస్తారు. 6, 10, 14 వారాల్లో వేయిస్తారు. చివరగా 16 నుంచి 24 నెలల వ్యవధిలో నోటి ద్వారా 2 చుక్కలు రూపంలో వేస్తారు.

హెపటైటిస్ బి వ్యాక్సిన్



హెపటైటిస్ బి వైరస్ వల్ల కలిగే హెపటైటిస్-బి వ్యాధి నివారణకు ఈ వ్యాక్సిన్ ఇస్తారు. పుట్టిన 24గంట ల్లోపు దీన్ని వేస్తారు. తర్వాత ఈ 6, 10, 14 వారాల్లో 3 డోసులు వేస్తారు.

పెంటావాలెంట్ వ్యాక్సిన్



కంబైన్డ్ వ్యాక్సిన్‌గా పేర్కొంటారు. దీనిలో డిప్తీరియా (అంగుడు వాపు), కోరింత దగ్గు (పెర్టుసిస్), టెటనస్ (ధనుర్వాతం), హీమోఫిలస్ ఇన్‌ఫ్లుయంజా టైప్-బి బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్, హెపటైటిస్-బి వ్యాధినివారణకు ఇస్తారు. మొత్తం 5వ్యాధుల నుంచి రక్షణ ఇస్తుంది కనుక పెంటావాలెంట్ వ్యాక్సిన్ అని పేరు. ఇంజక్షన్‌రూపంలో ఇస్తారు.

రోటావైరస్ వ్యాక్సిన్



ఇది రోటావైరస్ వల్ల కలిగే డయేరియా వ్యాధి నుంచి రక్షణ కల్పిస్తుంది. 3 డోసులుగా 6, 10, 14వారాల్లో నోటి ద్వారా ప్రతిసారి 5 చుక్కలు వేస్తారు.

న్యూమోకోకల్ కాంజుగేట్ వ్యాక్సిన్ (పిసివి):



పిల్లలకు స్ట్రెప్టోకోకస్ న్యూమోనియా వల్ల కలిగే న్యూమోనియా వ్యాధి రాకుండా దీన్ని వేస్తారు. దీనిని ఎంపిక చేసిన జిల్లాల్లోనే ఇస్తున్నారు. 6,14 వారాల్లో మొదట ఇచ్చిన ఇచ్చిన తర్వాత 9వ నెలలో డోస్ ఇస్తారు. ఇంజక్షన్ రూపంలో తొడ భాగంలో ఇస్తారు.

ఫ్రాక్షనల్ ఇన్ యాక్టివేటెడ్ పోలియోమైలిటిస్ వ్యాక్సిన్



(ఎఫ్‌ఐపివి) పోలియో వ్యాధిని నిరోధించేందుకు ఈ వ్యాక్సిన్‌ను ఇస్తారు. పుట్టిన తర్వాత 6,14 వారాల వయసులో సూది మందు రూపంలో చేతికి ఇస్తారు.

మీజిల్స్ / మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్



మీజిల్స్ వ్యాధి రాకుండా ఉండేందుకు ఈ వ్యాక్సిన్‌ను ఇస్తారు. కొన్నిరాష్ట్రాల్లో మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్‌లు కలిపి మీజిల్స్, రూబెల్లా వ్యాధులు సోకకుండా ఇస్తారు. దీన్ని మొదటిసారి 9 నుంచి 12 నెలల మధ్య, 2వసారి 16నుంచి 24 నెలల మధ్య ఇంజెక్షన్ రూపంలో ఇస్తారు.

జెపనీస్ ఎన్‌సెఫలైటిస్ వ్యాక్సిన్ (జేఈ వ్యాక్సిన్)



జపనీస్ ఎన్‌సెఫలైటిస్ వైరస్ వల్ల కలిగే జపనీస్ ఎన్‌సెఫలైటిస్ వ్యాధి నివారణకు ఇస్తారు.

డిపిటీ వ్యాక్సిన్



శిశువులకు బ్యాక్టీరియా వల్ల కలిగే డిప్తీరియ, పెర్టుసిస్, టెటనస్ వ్యాధుల నుంచి రక్షణ కల్పించటం కోసం వేస్తారు. 16 నుంచి 24 నెలల మధ్య ఒకసారి 5-6 ఏళ్ల మధ్య రెండోసారి ఇంజెక్షన్ రూపంలో వేస్తారు.

టెటనస్ టాక్సాయిడ్ వ్యాక్సిన్ (టి.టి)



దీనిని బ్యాక్టీరియా వల్ల కలిగే టెటనస్ (ధనుర్వాతం) నుంచి రక్షణకు ఇస్తారు. ఈ వ్యాక్సిన్‌ను 10 నుంచి 15 ఏళ్ల వయసులో 2సార్లు ఇంజెక్షన్ రూపంలో ఇస్తారు. 16నుంచి 18నెలల వయసులో ఒక సారి, 5 ఏళ్లు వచ్చే వరకుప్రతి 6 నెలలకోసారి విటమిన్ ఎ ను నోటి ద్వారా చుక్కల మందు రూపంలో అందిస్తారు.

భారత్‌లో వ్యాక్సిన్‌లు

- 1978లో తొలిసారిగా భారత దేశంలో వ్యాక్సిన్‌లను ప్రారంభించారు. ఎక్స్ పాండెడ్ ప్రోగ్రామ్ ఆఫ్ ఇమ్యునైజేషన్ (ఇపిఐ)లో భాగంగా వ్యాక్సిన్లు ఇచ్చారు.
- 1985లో యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ (యుఐపి)గా మార్పు చెందింది. దశల వారీగా అన్ని జిల్లాల్లో దీన్ని అమలు చేశారు.
- 1989-90లో ఈ కార్యక్రమం ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య సంబంధ కార్యక్రమంగా పేరుగాంచింది.

హెల్త్ టెక్నాలజీ



భారత్‌లోని వ్యాధులకు సంబంధించిన పరిశోధన, చికిత్స, వైద్య విధానాలకు మూలం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్ (ఐసిఎంఆర్). దీని ప్రధాన కార్యాలయం ఢిల్లీలో ఉంది. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధీనంలో ఉండే డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్ నిధులు సమకూరుస్తోంది. 1911లో ఇండియన్ రిసెర్చ్ ఫండ్ అసోసియేషన్ (ఐఆర్ఎఫ్ఏ) పేరుతో ప్రారంభించారు. 1949లో దీనికి ఐసిఎంఆర్‌గా నామకరణం చేశారు. ఐసిఎంఆర్ పరిధిలో కొన్ని సంస్థలు వివిధ వ్యాధులకు సంబంధించి పరిశోధనలు చేస్తున్నాయి.

ICMR రిసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లు :

NIN-	నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్, హైదరాబాద్
NARFBR-	నేషనల్ యానిమల్ రిసోర్స్ ఫెసిలిటీ ఫర్ బయోమెడికల్ రిసెర్చ్, హైదరాబాద్
NICED-	నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కలరా అండ్ ఎంటరిక్ డిసీజెస్,కోల్‌కతా
NIRRH-	నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ రిసెర్చ్ ఇన్ రీప్రొడక్టివ్ హెల్త్, ముంబయి
NIIH-	నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇమ్యునో హెమటాలజీ, ముంబయి
NICPR-	నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ ప్రివెన్షన్ అండ్ రిసెర్చ్, నోయిడా
RMRIMS-	రాజేంద్ర మెమోరియల్ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, పాట్నా
NCDIR-	నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ ఇన్‌ఫర్మాటిక్స్ అండ్ రిసెర్చ్, బెంగళూరు.
NIE-	నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎపిడెమియాలజీ, చెన్నై
NIRT-	నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ రిసెర్చ్ ఇన్ ట్యూబర్ క్యులోసిస్, చెన్నై
NIMR-	నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మలేరియా రిసెర్చ్, న్యూఢిల్లీ
NIP-	నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పాథాలజీ, న్యూఢిల్లీ
NIMR-	నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మలేరియా రిసెర్చ్, న్యూఢిల్లీ
NIMS-	నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ స్టాటిస్టిక్స్, న్యూఢిల్లీ
NIRTH-	నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ రిసెర్చ్ ఇన్ రీప్రొడక్టివ్ హెల్త్, ముంబయి
VCRC-	వెక్టర్ కంట్రోల్ రిసెర్చ్ సెంటర్
NIV-	నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ, పుదుచ్చేరి
NARI-	నేషనల్ ఎయిడ్స్ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్, పుణె
DMRC-	డిజర్డ్ మెడిసిన్ రిసెర్చ్ సెంటర్, జోధ్‌పూర్
NJILOMD-	నేషనల్ జలమ ఇనిస్టిట్యూట్ ఫర్ లెప్రసీ అండ్ అదర్ మైకోబ్యాక్టీరియల్ డిసీజెస్, ఆగ్రా
NIOH -	నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆక్యుపేషనల్ హెల్త్, అహ్మదాబాద్
NITM-	నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ట్రెడిషనల్ మెడిసిన్, బెల్గాం (కర్ణాటక)

మిషన్ ఇంద్రధనుష్

దేశంలో ఉన్న పిల్లలకూ, గర్భిణీలకు పూర్తి ఇమ్యునైజర్ వేగంగా జరగడానికి 2014 డిసెంబరులో భారత ప్రభుత్వం మిషన్ ఇంద్రధనుష్‌ను ప్రారంభించింది.

లక్ష్యం: మిషన్ ఇంద్రధనుష్‌లో భాగంగా 5ఏళ్లలోపు పిల్లలకు, గర్భిణులకు అందుబాటులో ఉన్న వ్యాక్సిన్‌ల ద్వారా ఇమ్యునైజేషన్ జరగాలని భారత ప్రభుత్వం నిర్దేశించింది. దేశంలోని 201 జిల్లాల్లో ఎక్కువ సంఖ్యలో చిన్నపిల్లలు పూర్తి స్థాయిలో వ్యాక్సినేషన్ పొందలేదని గుర్తించింది. వీరికి వ్యాక్సిన్‌లు వేయడం ప్రధాన లక్ష్యం

ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనుష్ (ఐఎంఐ)



- భారత ప్రధాని 2017, అక్టోబరు 8న దీనిని ప్రారంభించారు. యూని వర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ (యూఐపి)లో భాగంగా వ్యాక్సినేషన్ జరగని 5 ఏళ్ల లోపు పిల్లలకు, గర్భిణులం దరికీ పూర్తిగా ఇమ్యునైజేషన్ జరపడమే ఈ మిషన్ ముఖ్య ఉద్దేశం.
- దీనిలో భాగంగా అక్టోబరు - 2017 నుంచి జనవరి- 2018 వరకు 173 జిల్లాల్లో ప్రతినెలా 7 రోజులు ప్రత్యేక ఇమ్యునైజేషన్ ప్రక్రియ చేపట్టారు.
- ఈ కార్యక్రమంలో భాగంగా చిన్న పట్టణాలు, పట్టణాల్లోని మురికివాడలు, వలసపోయే వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.
- మిషన్ ఇంద్రధనుష్ కార్యక్రమం ద్వారా 2020 నాటికి 90 శాతం ఇమ్యునైజేషన్ సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్ర ధనుష్‌లో ఈలక్ష్యాన్ని ముందుకు జరిపి 2019 చివరికే 90 శాతం ఇమ్యునైజేషన్ సాధించాలని నిర్దేశించారు.



నీహెచ్. కళ్యాణ్ చక్రవర్తి
డైరెక్టర్ ర్యాంక్ ఫస్ట్ అకాడమీ,
బిల్‌సుఖ్‌నగర్,
సెల్-8121111303

'నయా మంజిల్' పథకం ముఖ్య ఉద్దేశం?

కేంద్ర ప్రభుత్వ పథకాలు



• వరిష్ఠ పింఛన్ బీమా యోజన

60 ఏళ్ల అంతకన్నా ఎక్కువ వయసు ఉన్న వృద్ధులకు ఆర్థిక భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం పింఛన్‌తో కూడిన బీమా పథకాన్ని అమలుచేస్తోంది. దీన్ని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ 2017 జనవరి 24న ప్రారంభించారు.

• UDAN(Ude Desh ka Aam Nagarik)

సాధారణ వ్యక్తికి కూడా విమానయానం అందించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం విమాన యాన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ పథకాన్ని 2017 జనవరి 19న ప్రారంభించింది. ఈ పథకంలో భాగంగా ఒక వ్యక్తి గంట విమాన ప్రయాణానికి గరిష్ఠంగా రూ.2,500 చెల్లించి దేశంలో ఎక్కడికైనా ప్రయాణించవచ్చు.

• రూర్బన్ మిషన్(Rurban Mission)

పట్టణ ప్రాంత సౌకర్యాలను గ్రామాల్లో అందించాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని 2015 సెప్టెంబరు 16న ప్రారంభించారు. దీన్ని మన దేశంలో మొదటగా చత్తీస్‌గఢ్ రాష్ట్రంలో అమల్లోకి తెచ్చారు.

• PRASAD(Pilgrimage Rejuvenation And Spiritual Augmentation Drive)

అవస్థాపన సౌకర్యాల కల్పనతో తీర్థయాత్ర స్థలాల ప్రాధాన్యం పెంచుతారు. తద్వారా ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రాలుగా వాటిని అభివృద్ధి చేయడం ఈ పథకం ఉద్దేశం.

• సేతు భారతం ప్రాజెక్టు

సేతు భారతం ప్రాజెక్టును ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2016 మార్చి 4న ఢిల్లీలో ప్రారంభించారు. 2019 నాటికి రైల్వే క్రాసింగ్‌లు లేని రహదారులను సృష్టించడమే ఈ ప్రాజెక్ట్ లక్ష్యం.

• కిసాన్ వికాస పత్ర

చిన్న పెట్టుబడిదారులకి భద్రత కల్పించడానికి ఉద్దేశించింది. దీన్ని 2015 మార్చి 8న ప్రారంభించారు. ఇందులో 8 సంవత్సరాల 4 నెలలకి పెట్టుబడి రెట్టింపు అవుతుంది. అయితే దీనికి పన్ను మినహాయింపు ఇవ్వలేదు.

• UDAAN

ఉన్నత సాంకేతిక విద్యలో బాలికలను ప్రోత్సహించడానికి ఉద్దేశించింది. ఈ పథకంలో భాగంగా తెలివైన బాలికలకు స్కాలర్‌షిప్ అందిస్తారు.

• గ్రామ్ ఉదయ్ సే భారత్ ఉదయ్ అభియాన్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2016 ఏప్రిల్ 14న దీన్ని ప్రారంభించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామ్ ఉదయ్‌సే భారత్ ఉదయ్ అనే పంచాయతీల స్వపరిపాలన ప్రచార కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం, సామాజిక సామరస్యాన్ని పెంపొందించడం ఈ అభియాన్ ముఖ్య ఉద్దేశం.

• మన్ కీ బాత్

భారత ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలను ఉద్దేశించి వర్తమాన అంశాలు, సమస్యల గురించి ప్రజలతో రేడియోలో మాట్లాడే కార్యక్రమం 'మన్ కీ బాత్'. 2014 అక్టోబరు 3న

డిఎస్‌సి ప్రత్యేకం

తొలిసారిగా మోదీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

• ఉజాల పథకం

ఎల్‌ఈడి బల్బుల వాడకాన్ని విస్తృతం చేసే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని 2016 ఏప్రిల్ 30న ప్రారంభించింది.

• విద్యాంజలి పథకం

ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల మానసిక వికాసానికి దోహదపడే నరికొత్త పథకానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. విద్యార్థులకు వక్తృత్వం నటన వంటి విద్యేతర అంశాల్లో శిక్షణ ఇచ్చేందుకు వీలుగా 'విద్యాంజలి' పథకాన్ని 2016 జనవరి 16న హెచ్‌ఆర్‌డి ప్రారంభించింది.

• మదర్ అబ్సల్యూట్ అఫెక్షన్(MAA)

ఈ పథకాన్ని 2016 ఆగస్టు 5న ప్రారంభించారు. పిల్లలకు తల్లిపాలు పట్టడాన్ని ప్రోత్సహించడం దీని ఉద్దేశం. దేశవ్యాప్తంగా మదర్ అబ్స



ట్యూట్ అఫెక్షన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రముఖ సినీ నటి మాధురీ దీక్షిత్ దీనికి బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు.



సందీప్ కంభంపాటి
డైరెక్టర్,
డైమెన్షన్స్ కోచింగ్ సెంటర్, గుంటూరు.

• నీరాంచల్

రైతులకు నీటిపారుదల సౌకర్యాన్ని పెంచే ఉద్దేశంతో జాతీయ వాటర్‌షెడ్ నిర్వహణ పథకం 'నీరాంచల్'ను ప్రారంభించారు. ప్రధానమంత్రి మోదీ నేతృత్వంలో సమావేశమైన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ 2015 అక్టోబరు 7న దీని అమలుకు ఆమోదం తెలిపింది.

• జాతీయ చేనేత దినోత్సవం

భారత తొలి జాతీయ చేనేత దినోత్సవాన్ని 2015 ఆగస్టు 7న చెన్నైలో నిర్వహించారు. ఈ ఉత్సవాన్ని మద్రాసు విశ్వవిద్యాలయంలో ప్రధాని మోదీ ప్రారంభించారు.

• వనబంధు కల్యాణ్ యోజన

గుజరాత్‌లో తొలుత ప్రారంభించిన పథకం ఇది. గిరిజనుల సంక్షేమ పథకం తరహాలో దేశవ్యాప్తంగా గిరిజనుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం 2014 అక్టోబరు 28న దీన్ని ప్రవేశపెట్టింది.

• ప్రభుత్వ ఆస్పత్రిలో కాన్పునకు రూ. ఆరు వేలు

గర్భిణులు ప్రభుత్వ ఆస్పత్రుల్లో పురుడు పోసుకొని, శిశువుకు టీకాలు వేయిస్తే రూ.ఆరు వేలు సాయంగా ఈ పథకం ద్వారా అందజేస్తారు. శిశు మరణాలు ఆరికట్టి, మాతాశిశు ఆరోగ్య సంరక్షణ దీని ముఖ్య ఉద్దేశం.

• ఆపరేషన్ స్మైల్

దేశ వ్యాప్తంగా వీధిబాలలను సంరక్షించడం, తప్పిపోయిన వారిని వారి కుటుంబాలకు అప్పగించడం ఆపరేషన్ స్మైల్ ముఖ్య ఉద్దేశం. దీనిని 2015 జనవరిలో ప్రారంభించారు.

• నయా మంజిల్

మైనార్టీల విద్య, జీవన అవసరాల కోసం ఈ పథకాన్ని ప్రారంభించారు. నైపుణ్యాల అభివృద్ధి ఈ పథకం ముఖ్య ఉద్దేశం.

• Soil Health Cards Scheme

వ్యవసాయంలో ఉత్పాదకతను పెంచేందుకు భూసారాన్ని పెంచాలి. ఇందు కోసం 2015 ఫిబ్రవరి 19న దీన్ని ప్రారంభించారు. పథకంలో భాగంగా భూసార పరీక్షలు నిర్వహిస్తారు. దీన్ని రాజస్థాన్‌లోని సూరత్‌గఢ్‌లో ప్రారంభించారు.

• ప్రధానమంత్రి జన ఔషధ యోజన

దీన్ని 2016 మార్చిలో ప్రారంభించారు. ప్రజలకు అందుబాటు ధరలో మందులు అందించడానికి ఉద్దేశించింది. దేశవ్యాప్తంగా 300 జన ఔషధి స్టోర్‌లను అందుబాటులోకి తెచ్చారు.

• స్మార్ట్ సిటీ(Smart City)

పట్టణాభివృద్ధి మంత్రిత్వశాఖ లక్ష జనాభా దాటిన 100 నగరాలను అభివృద్ధి చేయడానికి దీన్ని ప్రకటించారు. 2015 జూన్ 25న ప్రారంభించారు. తరవాత నగరాల సంఖ్యను 109కి పెంచారు. దీనికి రూ.50 వేల కోట్లు కేటాయించారు. ఈ పథకం కింద అత్యధికంగా ఉత్తరప్రదేశ్ నుంచి 13 నగరాలు ఎంపికయ్యాయి. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖ, తిరుపతి, కాకినాడ పట్టణాలను ఎంపిక చేశారు.

Smart City
MISSION TRANSFORM-NATION

నమూనా ప్రశ్నలు

1. **ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద రబీ సీజన్‌లో ఆహార ధాన్య పంటలకు బీమా కంపెనీలు నిర్ణయించిన ప్రీమియంలో రైతులు ఎంత శాతం చెల్లించాలి?**
   ఎ) 5% బి) 2% సి) 3% డి) 1.5%
2. **'అమృత్'ని కేంద్ర ప్రభుత్వం ఏ పథకం స్థానంలో ప్రవేశపెట్టింది?**
   ఎ) రాజీవ్ ఆవాస్ యోజన
   బి) జెఎన్ఎన్‌యుఆర్ఎం సి) స్మార్ట్ సిటీ
   డి) ప్రధానమంత్రి ఆవాస్ యోజన
3. **మదర్ అబ్సల్యూట్ అఫెక్షన్(MAA) పథకానికి బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించిన ప్రముఖ సినీ నటి?**
   ఎ) దీపికా పదుకొనె బి) మాధురి దీక్షిత్
   సి) కరీనా కపూర్ డి) కత్రినా కైఫ్
4. **పట్టణ ప్రాంత సౌకర్యాలను గ్రామాల్లో కల్పించడానికి ఉద్దేశించిన 'శ్యాంప్రసాద్ ముఖర్జీ జాతీయ రూర్బన్ మిషన్'ని ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?**
   ఎ) గుజరాత్ బి) చత్తీస్‌గఢ్
   సి) మహారాష్ట్ర డి) ఆంధ్రప్రదేశ్
5. **'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని ప్రధాని మోదీ ఎప్పుడు ప్రారంభించారు?**
   ఎ) 2015 జనవరి 1 బి) 2014 జూలై 28
   సి) 2014 అక్టోబరు 3 డి) 2015 జూన్ 5
6. **ప్రధానమంత్రి ఆవాస్ యోజన(గ్రామీణ) పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా?**
   ఎ) 90:10 బి) 60:40 సి) 80:20 డి) 70:30
7. **'సేతుభారతం' ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం?**
   ఎ) 2019 నాటికి రైల్వే క్రాసింగ్‌లు లేని రహదారులు సృష్టించడం
   బి) 2019 నాటికి గ్రామ రహదారులను జాతీయ రహదారులతో అనుసంధానం చేయడం
   సి) 2020 నాటికి కొత్త రైల్వే లైన్లు వేయడం
   డి) 2020 నాటికి కొత్త రహదారులను నిర్మించడం
8. **దేశంలో ఉపాధి అవసరాలను కల్పించడం కోసం ప్రారంభించిన పథకం?**
   ఎ) Made in India బి) Digital India
   సి) Skill India డి) Make in India
9. **యువతలో నైపుణ్యాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పథకం?**
   ఎ) Skill India బి) PMKVY
   సి) PMAY డి) DDUGKY
10. **రైతులకు నీటి పారుదల సౌకర్యాన్ని పెంచే ఉద్దేశంతో జాతీయ వాటర్ షెడ్ నిర్వహణ పథకం కింద కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పథకం?**
    ఎ) AIBP(Accelerated Irrigation Benefit Programme)
    బి) ప్రధానమంత్రి కృషి సించాయి యోజన
    సి) Command Area Development Programme డి) నీరాంచల్
11. **'స్వచ్ఛ భారత్ అభియాన్'ని కింది ఏ పథకం స్థానంలో ప్రారంభించారు?**
    ఎ) భారత్ నిర్మాణ్ బి) నిర్మల్ భారత్ అభియాన్
    సి) BRGF డి) ఏదీకాదు
12. **'దీన్‌దయాళ్ ఉపాధ్యాయ అంత్యోదయ యోజన' ముఖ్య ఉద్దేశం?**
    ఎ) గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన
    బి) గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణం
    సి) గ్రామీణ పేద యువతకు నైపుణ్యాలు మెరుగుపరచడం
    డి) పట్టణ పేదలందరికీ ఇళ్ల నిర్మాణం
13. **'ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన' కింద సంవత్సరానికి చెల్లించాల్సిన ప్రీమియం?**
    ఎ) రూ.330 బి) రూ.12 సి) రూ.1 డి) రూ.1000
14. **'నయా మంజిల్' పథకం ముఖ్య ఉద్దేశం?**
    ఎ) మైనార్టీల విద్య, జీవన అవసరాల కోసం
    బి) మైనార్టీ స్త్రీల్లో సాధికారత, ఆత్మవిశ్వాసం వంటి నాయకత్వ లక్షణాల అభివృద్ధి కోసం
    సి) మైనార్టీల ఆర్థిక అవసరాల కోసం
    డి) మైనార్టీల గృహ అవసరాలు తీర్చడం కోసం
15. **జాతీయ చేనేత దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?**
    ఎ) ఆగస్టు 14 బి) ఆగస్టు 7
    సి) జనవరి 14 డి) జూలై 1
16. **గర్భిణులు ప్రభుత్వాస్పత్రిలో పురుడు పోసుకొని, శిశువుకు టీకాలు వేయిస్తే కేంద్ర ప్రభుత్వం ఎంత సాయం అందజేస్తుంది?**
    ఎ) రూ.10,000 బి) రూ.5,000
    సి) రూ.2,000 డి) రూ.6,000
17. **అందరికీ విద్యుత్ సదుపాయం కల్పించాలనే ఉద్దేశంతో ప్రారంభించిన పథకం?**
    ఎ) UJALA బి) UDAY
    సి) HRIDAY డి) PRASAD
18. **'స్మార్ట్ సిటీ' పథకం కింద ఆంధ్రప్రదేశ్ నుంచి మూడో దఫాలో ఎంపికైన నగరం?**
    ఎ) విశాఖపట్నం బి) కాకినాడ
    సి) విజయవాడ డి) తిరుపతి

సమాధానాలు			
1) డి	4) బి	7) ఎ	11) బి	15) బి
2) బి	5) సి	8) సి	12) ఎ	16) డి
3) బి	6) బి	9) బి	13) బి	17) బి
		10) డి	14) ఎ	18) డి

'బేటీ బచావో బేటీ పడావో'ని ఎప్పుడు ప్రారంభించారు?

కేంద్రప్రభుత్వ పథకాలు



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం దేశ సర్వతోముఖాభివృద్ధికి, పేదల అభ్యున్నతికి పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రారంభించింది.

- **మేకిన్ ఇండియా**

2014 సెప్టెంబరు 25న ప్రారంభించారు. భారత ఆర్థిక వ్యవస్థలోని 25 రంగాల్లో ఉద్యోగాల కల్పన కోసం, భారత్‌ను తయారీ రంగ హబ్‌గా తీర్చిదిద్దడం ఉద్దేశం.

- **డిజిటల్ ఇండియా**

2014 ఆగస్టులో ప్రారంభించారు. ప్రభుత్వ విభాగాలు, కార్యాలయాలను నెట్‌వర్కింగ్ చేయడం ద్వారా పేపర్ వర్క్ తగ్గించి సుపరిపాలన అందించడం.

- **స్కిల్ ఇండియా**

2015 జూలై 15న ప్రారంభించారు. యువతలో నైపుణ్యాలను పెంపొందించి ఉద్యోగ అవకాశాలు కల్పించడం ఉద్దేశం.

- **స్వచ్ఛ భారత్**

2014 అక్టోబరు 2న ప్రారంభించారు. 2019 అక్టోబరు 2 నాటికి బహిరంగ మలవిసర్జనను అరికట్టడం, వ్యర్థాలను సక్రమ పద్ధతిలో రీసైకిల్ చేయడం.

- **సుకన్య సంవృద్ధి యోజన**

2015 జనవరి 22న బేటీ బచావో బేటీ పడావో ప్రచారంలో భాగంగా దీన్ని ప్రారంభించారు. 10 సంవత్సరాలలోపు ఆడపిల్ల పేరు మీద సేవింగ్స్ బ్యాంక్ ఖాతా తెరవచ్చు. ఇందులో జమ చేసిన మొత్తంపై 9.2% వడ్డీ చెల్లిస్తారు. ఈ ఖాతా ఆ ఆడపిల్లకు 21 సంవత్సరాలు వచ్చే వరకు అమల్లో ఉంటుంది.

- **ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన**



2014 ఆగస్టు 28న ప్రారంభించారు. ఇందులో భాగంగా అణగారిన వర్గాల వారికి జీరో బ్యాలెన్స్‌తో బ్యాంక్ ఖాతా తెరిపించి ఆర్థిక రంగంలో భాగస్వాములను చేయడం దీని ఉద్దేశం. ఈ స్కీమ్ ప్రారంభమైన సంవత్సరంలోనే 21 కోట్ల బ్యాంక్ ఖాతాలతో రికార్డు సృష్టించింది.

- **సంసద్ ఆదర్శ్ గ్రామ యోజన**

2014 అక్టోబరు 11న ప్రారంభించారు. ఇందులో భాగంగా 2019 నాటికి ప్రతి ఎంపీ కనీసం మూడు గ్రామాలను దత్తత తీసుకొని సమగ్రంగా అభివృద్ధి చేయాలి.

- **అటల్ పెన్షన్ యోజన**



2015 మే 9న ప్రారంభించారు. ఎలాంటి పెన్షన్ పథకంలో లేనివారు, 18 నుంచి 39 సంవత్సరాలలోపు వయసు వారు అర్హులు. ఇది ప్రధానంగా అవ్యవస్థీకృత రంగాల్లో ఉన్నవారికి ఉద్దేశించింది.

- **ప్రధానమంత్రి ఆవాస్ యోజన**

2015 జూన్ 25న ప్రారంభించారు. 2022 నాటికి ప్రతి ఒక్కరి సొంతింటి కలను సాకారం చేయడం దీని ఉద్దేశం. ఇందుకోసం పట్టణ ప్రాంతాల్లో కొత్తగా రెండు కోట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు కోట్ల ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం.

- **ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన**

2015 మే 9న ప్రారంభించారు. అందరికి జీవిత బీమాను అందించడం లక్ష్యం. ఈ స్కీమ్‌లో చేరిన 18 నుంచి 50 సంవత్సరాల లోపు వారికి రూ.రెండు లక్షల వరకు జీవిత బీమా సదుపాయం ఉంటుంది. ఇందుకోసం సంవత్సరానికి రూ.330 ప్రీమియం చెల్లించాలి.

- **ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన**

2015 మే 9న ప్రారంభించారు. 18 నుంచి 70 సంవత్సరాలలోపువారు కేవలం రూ.12 ప్రీమియంతో రూ.రెండు లక్షల వరకు ప్రమాద బీమా పొందవచ్చు.

- **క్రిషి సించాయ్ యోజన/ప్రధానమంత్రి గ్రామ్ సించాయ్ యోజన**

2015 జూలై 1న ప్రారంభించారు. More crop per drop లక్ష్యంగా నీటిపారుదల రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరించి నీటి వృథాను అరికట్టడం దీని ఉద్దేశం. ఇందుకోసం 2020 నాటికి రూ.50 వేల కోట్లు కేటాయించారు.

- **దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ్ కౌశల్య యోజన**

2015 జూలై 15న ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత పేద యువతకు నైపుణ్య శిక్షణ ద్వారా ఉద్యోగ కల్పన దీని ఉద్దేశం. ఇది జాతీయ గ్రామీణ జీవనోపాధి పథకం.

- **ప్రధానమంత్రి ముద్ర యోజన**

2015 ఏప్రిల్ 8న ప్రారంభించారు. ముద్ర అంటే Micro Units Development and Refinance Agency(MUDRA). ఇందులో భాగంగా 'శిశు' కేటగిరిలో రూ.50 వేల వరకు, 'కిశోర' కేటగిరిలో రూ.50 వేల నుంచి 5 లక్షల వరకు, 'తరుణ్' కేటగిరిలో రూ.5 లక్షల నుంచి 10 లక్షల వరకు సూక్ష్మ వ్యాపార పెట్టుబడికి రుణాన్ని పొందవచ్చు.

- **ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన**

2015 ఏప్రిల్‌లో ప్రారంభించారు. ఇది పేదరిక నిర్మూలన పథకం. ఇందులో భాగంగా పేదరిక నిర్మూలన పథకాల పనితీరుపై వర్క్‌షాప్‌లు నిర్వహిస్తారు.

- **డిజి లాకర్ స్కీమ్**

2015 జూలై 1న ప్రారంభించారు. డిజిటల్ ఇండియా పథకంలో భాగంగా దీన్ని ప్రవేశపెట్టారు. పౌరులు తమకు సంబంధించిన వివిధ రకాల డాక్యుమెంట్‌లను ఎలక్ట్రానిక్ పద్ధతిలో భద్రపరుచుకోవచ్చు.

- **ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన**

2014 అక్టోబరు 11న ప్రారంభించారు. రైతులు ఖరీఫ్, రబీ పంటలకు బీమా రక్షణ పొందవచ్చు.

- **ఇనామ్ (National Agriculture Market portal)**

2016 ఏప్రిల్ 14న ప్రారంభించారు. ఇది భారతదేశాన్ని కలుపుకుపోయే Unified e-Trading Platform for Agriculture Commodity. ప్రస్తుతం ఉల్లి, గోధుమ, పప్పు ధాన్యాలు వంటి 25 ఉత్పత్తులను రైతులే ఆన్‌లైన్ ద్వారా గుత్తేదారులకు అమ్ముకొనే అవకాశం కల్పించారు.

- **అమృత్ Atal Mission for Rejuvenation and Urban Transformation (AMRUT)**

2015 జూన్ 24న ప్రారంభించారు. పట్టణాల్లో జీవన ప్రమాణాల పెంపు, రక్షిత మంచి నీటి సరఫరా, వ్యర్థాల నిర్వహణ, కాలుష్యాన్ని తగ్గించడం దీని లక్ష్యాలు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో 33 నగరాలను ఎంచుకొన్నారు.

- **హృదయ్ (National Heritage City Development and Augmentation Yojana-HRIDAY)**

2015 జనవరి 21న ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం గుర్తించిన 12 వారసత్వ పట్టణాలను సమ్మిళితంగా అభివృద్ధి చేయడం. ఆ 12 నగరాల్లో అజ్మీర్, అమరావతి, అమృత్‌సర్ తదితర నగరాలు ఉన్నాయి.

- **దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామ జ్యోతి యోజన**

2015 జూలై 25న ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరంతర విద్యుత్ సరఫరా లక్ష్యం. గతంలో ఉన్న రాజీవ్ గాంధీ గ్రామీణ విద్యుద్దీకరణ యోజనను ఇందులో విలీనం చేశారు.

- **స్టార్టప్ ఇండియా (Start up India)**

2016 జనవరి 16న ప్రారంభించారు. భారత్‌లో కొత్త వ్యాపార వ్యవస్థాపకులను ప్రోత్సహించడం లక్ష్యం. గ్రామీణ ప్రాంతాల్లో ఈ పథకాన్ని దీన్‌దయాళ్ ఉపాధ్యాయ స్వనీయోజనగా పిలుస్తారు. ఇందులో భాగంగా Co-founder మ్యాగజైన్ ప్రచురిస్తారు.

#startupindia

- **Stand up India**

2016 ఏప్రిల్ 5న ప్రారంభించారు. ప్రత్యేకించి ఎస్సీ, ఎస్టీ & మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తారు. ఇందులో భాగంగా బ్యాంక్ ద్వారా రూ.10 లక్షల నుంచి కోటి వరకు రుణ సదుపాయం పొందవచ్చు.

- **బేటీ బచావో బేటీ పడావో**

2015 జనవరి 22న ప్రారంభించారు. చైల్డ్ సెక్స్ రేషియో తక్కువగా ఉన్న 100 జిల్లాల్లో ఆడపిల్లలకు సంబంధించిన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తారు.

- **మిషన్ ఇంద్రధనస్సు**

2014 డిసెంబరు 25న ప్రారంభించారు. చిన్నారులకు, గర్భిణులకు వచ్చే 7 రకాల వ్యాధులకు నిర్మూలన టీకాలు వేయడం.

- **ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన**

2016 మే 1న ప్రారంభించారు. ఇందులో భాగంగా రూ.ఎనిమిది వేల కోట్లతో దారిద్ర్యరేఖకు దిగువనున్న ఐదు కోట్ల కుటుంబాల్లోని మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్స్ పంపిణీ చేస్తారు.



సందీప్ కంభంపాటి
డైరెక్టర్,
డైమెన్షన్స్ కోచింగ్ సెంటర్, గుంటూరు.

గ్రూప్స్ ప్రత్యేకం - ఇండియన్ ఎకానమి

నమూనా ప్రశ్నలు

1. **జీరో బ్యాలెన్స్ బ్యాంక్ అకౌంట్ ద్వారా 'Financial Inclusion' సాధించాలని ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?**
ఎ) 2015 జనవరి 1 బి) 2014 డిసెంబరు 1
సి) 2014 ఆగస్టు 28 డి) 2014 జూలై 15

2. **సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని ప్రధాని మోదీ ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?**
ఎ) పంజాబ్ బి) హర్యానా
సి) రాజస్థాన్ డి) తెలంగాణ

3. **ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకానికి ఏ వయసు వారిని కేంద్రప్రభుత్వం అర్హులుగా ప్రకటించింది?**
ఎ) 18-40 ఏళ్లు బి) 18-50 ఏళ్లు
సి) 18-70 ఏళ్లు డి) ఏ వయసు వారైనా

4. **అమృత్ పథకం కింద ఆంధ్రప్రదేశ్ నుంచి ఎన్ని పట్టణాలను ఎంపిక చేశారు?**
ఎ) 25 బి) 11 సి) 30 డి) 33

5. **ప్రధానమంత్రి ముద్ర యోజన పథకంలో 'కిశోర' ప్రాజెక్ట్ కింద ప్రభుత్వం ఎంత విత్త సహాయం అందిస్తుంది?**
ఎ) రూ.50 వేల వరకు
బి) రూ.50 వేల నుంచి 5 లక్షల వరకు
సి) రూ.5 లక్షల నుంచి 10 లక్షల వరకు
డి) రూ.10 లక్షలపైన

6. **'HRIDAY' పథకం కింద ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంపికైన నగరం?**
ఎ) తిరుపతి బి) విజయవాడ
సి) విశాఖపట్నం డి) అమరావతి

7. **గ్రామాల్లో 24 గంటలు విద్యుత్‌ను అందించాలనే ఉద్దేశంతో ప్రారంభించిన పథకం?**
ఎ) పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ శ్రమయేవ జయతే యోజన బి) దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామజ్యోతి యోజన సి) దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన డి) ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన

8. **'Stand up India' పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?**
ఎ) 2015 మే 14 బి) 2016 ఏప్రిల్ 5
సి) 2015 నవంబరు 5 డి) 2016 మార్చి 9

9. **'స్వచ్ఛ భారత్ అభియాన్' పథకం కింద ఏ సంవత్సరానికి సంపూర్ణ పారిశుద్ధ్యం అందించాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు?**
ఎ) 2018 బి) 2022 సి) 2020 డి) 2019

10. **'సంసద్ ఆదర్శ్ గ్రామ యోజన' పథకం కింద సచిన్ టెండూల్కర్ ఇటీవల ఏ గ్రామాన్ని దత్తత తీసుకొన్నారు?**
ఎ) గంగదేవిపల్లి బి) కండ్రిగ సి) ఉద్వా డి) డోంజా

11. **'అటల్ పెన్షన్ యోజన' పథకాన్ని దేని స్థానంలో ప్రవేశపెట్టారు?**
ఎ) ఆమ్ ఆద్మీ బీమా యోజన బి) గరీబి హటావో
సి) స్వావలంబన్ డి) గరీబ్ కల్యాణ్ యోజన

12. **భారతదేశాన్ని Manufacturing Hub గా రూపొందించాలనే ఉద్దేశంతో ప్రారంభించిన పథకం?**
ఎ) Skill India బి) Digital India
సి) Manufacturing India డి) Make in India

13. **స్వచ్ఛ భారత్(గ్రామీణ్)లో భాగంగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రభుత్వం అందించే సహాయం?**
ఎ) రూ.10,000 బి) రూ.15,000
సి) 12,000 డి) రూ.20,000

14. **'బేటీ బచావో బేటీ పడావో' పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?**
ఎ) 2015 జూలై 1 బి) 2014 నవంబరు 14
సి) 2015 జనవరి 22 డి) 2015 జనవరి 1

15. **ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన కింద ఎన్ని కోట్ల మందికి గ్యాస్ కనెక్షన్‌లు ఇవ్వడానికి ఉద్దేశించారు?**
ఎ) పది కోట్ల మంది బి) ఐదు కోట్ల మంది
సి) ఎనిమిది కోట్ల మంది డి) కోటి మంది

16. **'Mission Indradhanush' కింద ఎన్ని రకాల వ్యాధులకు టీకాలు వేస్తారు?**
ఎ) ఆరు బి) ఏడు సి) ఎనిమిది డి) తొమ్మిది

17. **'ప్రధానమంత్రి అటల్ పెన్షన్ యోజన' ఎప్పుడు ప్రారంభించారు?**
ఎ) 2016 నవంబరు 1 బి) 2015 మే 9
సి) 2015 జూన్ 25 డి) 2015 సెప్టెంబరు 26

సమాధానాలు

1) సి	4) డి	7) బి	11) సి	15) బి	
2) బి	5) బి	8) బి	12) డి	16) బి	
3) సి	6) డి	9) డి	13) సి	17) బి	
		10) డి	14) సి		

జనరల్ స్టడీస్

భారత ఆర్థిక వ్యవస్థ

వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలు

బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ ఆధారిత పథకాలు

ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన (PMJDY)

దేశంలో అన్ని కుటుంబాలకు ఆర్థిక సేవలు అందిస్తూ, వారిని సమ్మిళిత ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములను చేయడం ఈ పథకం ప్రధాన ఉద్దేశం. దీన్ని 2014, ఆగస్టు 28 న ప్రారంభించారు. ఈ పథకం కింద పది సంవత్సరాలు పైబడిన ఎవరైనా నగదు డిపాజిట్ చేయకుండానే పొదుపు ఖాతా ప్రారంభించవచ్చు ఈ పథకంలో 2017 జనవరి 11 నాటికి 26.68 కోట్ల పొదుపు ఖాతాలు నమోదయ్యాయి. ఇందులో 16.22 కోట్ల గ్రామీణ ప్రాంత ఖాతాలు, 10.46 కోట్ల పట్టణ ఖాతాలు ఉన్నాయి. మొత్తం 21 కోట్ల రూపే డెబిట్ కార్డులు జారీ చేశారు. దీనిలో 24.6 శాతం ఖాతాలు జీరో బ్యాలెన్స్‌తో ఉండగా, మొత్తం నిల్వ నగదు రూ. 69,027.17 కోట్లుగా ఉంది. దారిద్ర్య రేఖ దిగువన ఉన్న వారు ఖాతా ప్రారంభించేలా చేయడమే దీని ప్రధాన ఉద్దేశం.

ప్రధాన మంత్రి సుకన్య సమృద్ధి యోజన (PMSSY)

బాలికల భవిష్యత్ భద్రత దీని ప్రధాన ఉద్దేశం. 'బేటీ బచావో బేటీ పడావో' నినాదంలో భాగంగా 2015 జనవరి 22 న దీన్ని ప్రారంభించారు. ఈ పథకం కింద ఖాతాలు ప్రారంభించిన బాలికలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాత వివాహం, ఉన్నత విద్య కోసం 50 శాతం నిధులను ఉపసంహరించుకునే అవకాశం కల్పించారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వం నిర్దేశించిన వడ్డీరేటుతో మిగిలిన మెచ్యూరిటీ మొత్తాన్ని 21 సంవత్సరాలు నిండిన బాలికలు పొందవచ్చు సంవత్సరానికి రూ. 1,000 కనీస డిపాజిట్‌తో గరిష్ఠంగా రూ. 1.5 లక్షల వరకు డిపాజిట్ చేసుకునే అవకాశం ఉంటుంది. ఒక కుటుంబంలో ఇద్దరు బాలికలకు దీన్ని అనుమతిస్తారు. ఒకవేళ తల్లిదండ్రులకు ఒకే కాన్పులో కవలలు పుడితే అదనంగా మరో బాలికకు అవకాశం కల్పిస్తారు. ఈ డిపాజిట్‌లకు ఆదాయపన్ను సెక్షన్ 80c కింద మినహాయింపు లభిస్తుంది.

దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామజ్యోతి యోజన (DDUGJY)

రాజీవ్‌గాంధీ గ్రామీణ విద్యుద్దీకరణ యోజనను (RGGVY) ఈ పథకంలో విలీనం చేశారు (2015 జులై 25). గ్రామీణ ప్రాంతాలకు 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేయడం దీని ప్రధాన ఉద్దేశం. వ్యవసాయానికి కూడా నిరంతర విద్యుత్ సరఫరా దీని ప్రధాన లక్ష్యం. గ్రామీణ కుటుంబాలు, వ్యవసాయానికి ప్రత్యేక ఫీడర్ ఏర్పాటు ద్వారా తగిన విద్యుత్ సరఫరాను అందిస్తారు.

బాలికల భద్రతకు ఉద్దేశించిన పథకం..?

ప్రధానమంత్రి ముద్ర యోజన (PMMY)

సూక్ష్మ పరిశ్రమల వృద్ధికి తగిన ఆర్థిక మద్దతు కల్పించడం దీని ప్రధాన ఉద్దేశం. దేశంలోని అన్ని ప్రధాన బ్యాంకు బ్రాంచీల ద్వారా అమలు చేసేందుకు 2015, ఏప్రిల్ 8 న దీన్ని ప్రారంభించారు. మైక్రో యూనిట్స్ డెవలప్‌మెంట్ రీఫైనాన్స్ ఏజెన్సీ (MUDRA) అనే ఈ పథకంలో నాన్-కార్పొరేట్ చిన్న వ్యాపార వర్గాల వారికి ఆర్థిక మద్దతు ప్రధాన ఉద్దేశం. ముఖ్యంగా ఇటీవల ఆసక్తి కలిగిస్తున్న స్టార్టప్‌లు/ అంకుర సంస్థలను ప్రోత్సహించడానికి 3 విభాగాల కింద ఆర్థిక సహాయం అందజేస్తారు.

(i) శిశు (Shishu): రూ. 50 వేల వరకు పెట్టుబడి అవసరమైన సంస్థలు

(ii) కిషోర్ (Kishor): రూ. 50 వేల నుంచి రూ. 5 లక్షల పెట్టుబడి అవసరమైన సంస్థలు

(iii) తరుణ్ (Tarun): రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షల పెట్టబడి అవసరమైన సంస్థలు

ఈ విభాగాల కింద 2016 ఫిబ్రవరి 26 వరకు రూ. లక్ష కోట్ల నిధులను అందించారు.

ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (PMJJBY)

ఈ పథకాన్ని 2015, మేలో ప్రారంభించారు. 18 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాలలోపు భారతీయులను ఇన్సూరెన్స్ పరిధిలోకి తీసుకురావడం దీని ప్రధాన లక్ష్యం. వార్షిక ప్రీమియం రూ. 330 తో రూ. 2 లక్షల వరకు బీమా సదుపాయం కల్పిస్తారు.



రచయిత
దాది నారాయణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్

ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (PMSBY)

ఈ పథకాన్ని 2015 మే 9 న ప్రారంభించారు. 18 సంవత్సరాల నుంచి 70 సంవత్సరాలలోపు భారతీయులకు వ్యక్తిగత ప్రమాద బీమా సదుపాయం కల్పించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశం. వార్షిక ప్రీమియం రూ. 12. ఒక వేళ ప్రమాదంలో చనిపోతే రూ. 2 లక్షల వరకు బీమా పరిహారం చెల్లిస్తారు. శాశ్వత పూర్తి అంగవైకల్యం సంభవించిన పరిస్థితుల్లో కూడా అంతే మొత్తం చెల్లిస్తారు. పాక్షిక అంగవైకల్యం కలిగినప్పుడు రూ. 1 లక్ష వరకు పరిహారం చెల్లిస్తారు. పై రెండు పథకాలను బ్యాంకు పొదుపు ఖాతాతో అనుసంధానం చేసి, ప్రతి సంవత్సరం వార్షిక ప్రీమియం చెల్లించేలా నిబంధనలు రూపొందించారు.

అటల్ పెన్షన్ యోజన (APY)

ఈ పథకాన్ని 2015 మే 9 న ప్రారంభించారు. ప్రైవేటు అసంఘటిత రంగంలో పని చేస్తున్న 18 నుంచి 40 సంవత్సరాలలోపు వారికి, ఇతరులకు వారి వయసు 60 సంవత్సరాలు దాటిన తర్వాత ప్రతి నెల రూ. వెయ్యి నుంచి 5 వేల వరకు పెన్షన్ ఇవ్వడం దీని ప్రధాన ఉద్దేశం. లబ్ధిదారులు కనీసం 20 సంవత్సరాలపాటు వారు ఎంచుకున్న నెలవారీ పెన్షన్ మొత్తానికి తగిన విధంగా ప్రతినెలా చెల్లించాలి. దీన్ని బ్యాంకు పొదుపు ఖాతాకు అనుసంధానిస్తారు. కనీస పెట్టుబడి, గరిష్ఠ ప్రయోజనం పొందడమనేది ఈ పథకం ప్రధాన లక్ష్యం.

కిసాన్ వికాస్ పత్ర

ఈ పథకాన్ని 2015 మార్చి 3 న పునఃప్రారంభించారు. వీటిని KVPs అంటారు. చిన్న మొత్తాల మదుపర్లకు తగిన పొదుపు భద్రత కల్పించడం దీని ప్రధాన ఉద్దేశం. రూ. 1,000, 5,000, 10,000, 50,000 ముఖ విలువ ఉన్న పొదుపు పత్రాల ద్వారా వీటిలో మదుపు చేయవచ్చు. దీనిలో పొదుపు చేసేందుకు ఎలాంటి పరిమితి లేదు. దీనిలో దాచుకున్న సొమ్ము 8 సంవత్సరాల 4 నెలలకు రెట్టింపు అవుతుంది. ఈ పెట్టుబడులకు ఎలాంటి పన్ను మినహాయింపు లభించదు.

గోల్డ్ మానిటైజేషన్ పథకం (GMS)

భారతీయుల వద్ద ఉన్న అపార బంగారు నిల్వలను బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకురావడం దీని ప్రధాన ఉద్దేశం. దీనిలో ప్రజలు తమ వద్ద ఉన్న బంగారాన్ని బ్యాంకుల్లో డిపాజిట్ చేసి, వాటి విలువ కనుగుణంగా తగిన వడ్డీని పొందవచ్చు

2015 నవంబరులో ప్రారంభించిన ఈ పథకంలో కనీసం 30 గ్రాముల బంగారాన్ని కడ్డీలు, నాణేలు, ఆభరణాల రూపంలో డిపాజిట్ చేయవచ్చు దీనికి గరిష్ఠ పరిమితి లేదు. వీటిపై సంవత్సరానికి 2.5% చొప్పున వడ్డీరేటు చెల్లిస్తారు.

వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి సంబంధిత పథకాలు

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (PMFBY)

జాతీయ వ్యవసాయ బీమా పథకం, నవీకరించిన జాతీయ వ్యవసాయ బీమా పథకాల స్థానంలో 2016 ఫిబ్రవరి 18న దీన్ని ప్రకటించారు. ప్రకృతి వైపరీత్యాలు ఇతర కరవు కాటకాలు, చీడ పీడలతో పంట నష్టపోయిన రైతులకు తగిన బీమా సదుపాయం కల్పించడం, తదనుగుణంగా తగిన పరిహారం చెల్లించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశం. ఇది ఖరీఫ్, రబీ (యాసంగి) పంటలకు వర్తిస్తుంది.

ఖరీఫ్ పంటలకు బీమా చేసిన మొత్తంలో 2%, రబీ (యాసంగి) పంటలకు 1.5%, వాణిజ్య, ఉద్యాన పంటలకు 5% రైతులు ప్రీమియంగా చెల్లించాలి. పంట నష్టం అంచనాకు జీపీఎస్, స్మార్ట్‌ఫోన్స్, డ్రోన్ కెమెరాలు, రిమోట్ సెన్సింగ్ లాంటి ఆధునిక పరిజ్ఞానం ఉపయోగిస్తారు. 25% వరకు క్లెయిమ్‌ల పరిష్కారం ద్వారా వ్యవసాయదారుల అకౌంట్‌లోకి నగదు బదిలీ అవుతుంది. పంట తదుపరి (Post harvest) నష్టాలకు బీమా వర్తిస్తుంది.

సమగ్ర పంటల బీమా పథకం - 1985, జాతీయ వ్యవసాయ బీమా పథకం - 1999, వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం - 2007, నవీకరించిన జాతీయ వ్యవసాయ బీమా పథకం - 2010 దీనికంటే ముందు అమలైన పథకాలు.

సంపద ఆదర్శ్‌గ్రామ్ యోజన (SAGY)

2014 అక్టోబరు 11

సాంఘిక, ఆర్థిక వ్యవస్థాపూర్వక అభివృద్ధితో కూడిన నమూనా గ్రామాలను తయారు చేయడం ఈ పథకం ప్రధాన ఉద్దేశం. దేశంలోని ఎంపీలందరూ తమకు నచ్చిన నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలను ఎంచుకుని, దత్తత తీసుకుని, వాటిని అన్నివిధాలా అభివృద్ధి పరచాలనేది దీని ప్రధాన లక్ష్యం. ఇందులో భాగంగా మొదట 2016 నాటికి ఏదైనా ఒక గ్రామాన్ని అభివృద్ధి చేయాలి. తదుపరి మూడు సంవత్సరాల్లో అంటే 2019 నాటికి రెండు లేదా అంతకంటే ఎక్కువ గ్రామాలను అభివృద్ధి చేయాలి. ఆ తర్వాత 2024 వరకు ఏడాదికి ఒక గ్రామం చొప్పున అభివృద్ధి చేసుకుని, వాటిని ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలి. పేద కుటుంబాలు తగిన ఆర్థిక స్వావలంబన సాధించేందుకు కృషి చేయాలి. ఇళ్లు లేనివారికి పక్కా ఇళ్లు, తగిన పారిశుద్ధ్య సదుపాయాలు కల్పించాలి. గ్రామాల్లో పదో తరగతి వరకు తగిన సౌకర్యాలతో కూడిన పాఠశాల నిర్మాణం జరగాలి. ప్రజలకు తగిన వైద్య, ఆరోగ్య సదుపాయాలు కల్పించాలి. తాగునీరు, రక్షిత మంచినీటి సదుపాయాలు, రోడ్లు, విద్యుత్ సదుపాయాలు, గ్రంథాలయం, టెలికాం, ఇంటర్నెట్ సౌకర్యం లాంటివి కల్పించాలి. ఆధార్ కార్డులు, e-గవర్నెన్స్ సదుపాయాలు అందుబాటులో ఉంచాలి. ఆమ్ ఆద్మీ బీమా యోజన లాంటి సదుపాయాలు, ప్రజా పంపిణీ, సాంఘిక భద్రతా పథకాలు, వివిధ రకాల పెన్షన్లను అర్హులైన అందరికీ అందేలా చూడాలి. గ్రామీణ ప్రజలు దురలవాట్లకు దూరంగా ఉండేట్లు కృషి చేస్తూ స్వచ్ఛ ఆరోగ్య గ్రామాలుగా చేయాలి.

ప్రధానమంత్రి గ్రామ్ సించాయ్ యోజన (PMGSY)

2015 జులై 1

'Per Drop More Crop' నినాదంతో ప్రతి నీటి బిందువును సద్వినియోగపరిచే లక్ష్యంతో దీన్ని ప్రారంభించారు. ప్రతి రైతు భూమికి నీటి సదుపాయం కల్పించడం దీని ప్రధాన ఉద్దేశం. 2020 నాటికి రూ. 50 వేల కోట్లతో ఈ పథకాన్ని అమలు చేయాలని సంకల్పించారు. సాగునీటి పారుదల రంగంలోకి తగిన పెట్టుబడులను ఆకర్షించడం, వ్యవసాయ యోగ్యమైన సాగుభూమిని విస్తరించడం, వాటికి తగిన నీటి వనరులను అందుబాటులోకి తీసుకురావడం ఈ పథకం లక్ష్యాలు.

మట్టి (Soil) హెల్త్‌కార్డ్ స్కీం

2015 ఫిబ్రవరి 17

వ్యవసాయదారులు తమ సాగుభూమి ఉత్పాదకత పెంచుకునేందుకు ఆయా పంట భూములకు తగిన పోషకాలు, ఎరువులు ఏ విధంగా ఉపయోగించాలో చెప్పడం దీని ఉద్దేశం. ఈ హెల్త్‌కార్డ్‌లో పంటకు సంబంధించిన సమగ్ర సమాచారంలో భాగంగా ఆ పంట భూమికి తగిన ఉత్పాదకానుల సూచిస్తారు. తగిన ఉత్పాదకత సాధించడానికి ఆయా నేలల స్వభావం, భూసారాన్ని బట్టి తగిన సూచనలను ఈ కార్డ్‌లో పొందుపరుస్తారు.

శ్యామాప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్ (SPMRM)

2016 ఫిబ్రవరి 21

వచ్చే మూడు సంవత్సరాల్లో, గుర్తించిన 300 గ్రామీణ క్లస్టర్లలో పట్టణ ప్రాంతాల్లో లభించే సదుపాయాలను అందజేయడం దీని ప్రధాన ఉద్దేశం. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక, ఉపాధి, మెరుగైన జీవన సౌకర్యాల కల్పన ప్రధాన లక్ష్యం. 25 వేల నుంచి 50 వేల జనాభా ఉన్న మైదాన ప్రాంత, కొస్తా తీరం వెంబడి ఉన్న గ్రామ పంచాయతీలను, 5 వేల నుంచి 15 వేల జనాభా ఉన్న ఎడారి, కొండ ప్రాంతాల్లోని ఆవాసాలను క్లస్టర్లుగా ఎంపిక చేస్తారు. నైపుణ్యాభివృద్ధితో కూడిన ఆర్థిక కార్యకలాపాల ద్వారా 14 అంశాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించి యువతకు తగిన శిక్షణ కల్పిస్తారు.

ఉదా: డిజిటల్ అక్షరాస్యత, అంతర్ గ్రామీణ రోడ్ల అనుసంధానం, సిటిజన్ సర్వీస్ సెంటర్లు, ఎలక్ట్రానిక్ గ్రామ అనుసంధానం లాంటి అంశాల్లో మెరుగైన సదుపాయాలు కల్పిస్తారు.

రాష్ట్రీయ గోకుల్ మిషన్ (RGM)

2014 డిసెంబరు 16

12 వ ప్రణాళికలో భాగంగా నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ బోవైన్ బ్రీడింగ్ అండ్ డెయిరీ డెవలప్‌మెంట్ కోసం రూ. 500 కోట్లు కేటాయించారు. పాలు, పాల ఉత్పత్తులను దేశీయంగా పెంచే ఉద్దేశంతో ఈ మిషన్‌ను ప్రారంభించారు. ఆవులు, గేదెల లాంటి పశుగణాభివృద్ధిని పెంచడం దీని ప్రధాన లక్ష్యం. దేశీయ పశుగణాభివృద్ధిని ప్రోత్సహించి పాల ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచడానికి గిర్, సహివాల్, రాటి, ఎర్రసింధి, ధర్‌పార్కర్, డియోని లాంటి మేలుజాతి పాలిచ్చే జీవులను, బ్రీడ్‌లను అభివృద్ధి చేస్తారు. వీటి కోసం జన్యుపరంగా ఎటువంటి వ్యాధులు సంక్రమింపజేయని మేలుజాతి ఎద్దులను సరఫరా చేయడం ఈ మిషన్ ప్రధాన ధ్యేయం. ఇందుకోసం 'గోకుల్ గ్రామ్' లాంటి పశుగణాభివృద్ధి సెంటర్లను బలోపేతం చేయాలని నిర్ణయించారు. అలాగే 'గోపాల్‌సంఘ్' అనే బ్రీడర్ సొసైటీలను ఏర్పాటు చేస్తారు. వీటి కోసం రైతులకు తగిన ప్రోత్సాహకాలను అందిస్తారు. రైతులు, బ్రీడర్స్ సొసైటీలకు 'గోపాల్ రత్న', 'కామధేను' లాంటి అవార్డులు కూడా అందిస్తారు. దేశీయ పశుగ్రామీణాభివృద్ధికి తగిన సాంకేతిక శిక్షణ అందించడం ఈ మిషన్ ప్రధాన ధ్యేయం. ముఖ్యంగా 'గోకుల్ గ్రామ్'ల ఏర్పాటు ద్వారా పాలు, ఆర్గానిక్ పంటలకు వర్మీ కంపోస్ట్ తయారీ చేపట్టాలని నిర్ణయించారు.

రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ (RGSA)

2007 లో ప్రారంభమైన రాజీవ్ గాంధీ పంచాయతీ స్వశక్తికరణ్ అభియాన్ పథకంలో భాగంగా ఇది కొనసాగుతోంది. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడానికి దీన్ని ఉద్దేశించారు. దేశంలో 2.85 లక్షల గ్రామపంచాయతీల్లో వాటి పాలనను ప్రజాస్వామ్యబద్ధంగా దిగువ స్థాయి వరకు బలోపేతం చేయడం దీని ప్రధాన ఉద్దేశం. పంచాయతీ వ్యవస్థలో గ్రామసభలను బలోపేతం చేయడానికి సామర్థ్యానికనుగుణంగా వాటి పారదర్శకత, ఆకౌంటబిలిటీ పెంపొందేట్లు చేస్తారు. ముఖ్యంగా గ్రామపంచాయతీలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వడం ఈ పథకం ప్రధాన ధ్యేయం. రూ. 655 కోట్ల కార్పస్‌ఫండ్‌తో కేంద్రం, రాష్ట్రాలు 75 : 25 నిష్పత్తిలో పంచాయతీల అభివృద్ధి కోసం ఖర్చు చేస్తాయి.

గ్రామ్ ఉదయ్‌సే భారత్ ఉదయ్ అభియాన్

2016 ఏప్రిల్ 14

డా. బి.ఆర్.అంబేద్కర్ 125 వ జయంతి సందర్భంగా గ్రామీణ స్వపరిపాలనా ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ఈ పథకాన్ని ప్రారంభించారు. గ్రామాల్లో 'సోషల్ హార్మోనీ పథకంలో' భాగంగా అంబేద్కర్ జన్మస్థలమైన మధ్యప్రదేశ్‌లోని మో (Mhow) గ్రామంలో దీన్ని ప్రారంభించారు. దీని ద్వారా వివిధ ప్రభుత్వ పథకాలపై గ్రామాల్లో అవగాహనా కార్యక్రమాలు ప్రారంభించడం, సాంఘిక న్యాయంపై అవగాహన కల్పించడంపై దృష్టి సారించారు. తదుపరి 2016, ఏప్రిల్ 17 నుంచి 20 వరకు 'గ్రామీణ వ్యవసాయదారుల అసెంబ్లీ' ఏర్పాటు చేసి వ్యవసాయాన్ని ప్రమోట్ చేసేందుకు అవగాహన కల్పించారు. గ్రామసభల సమావేశాలు 2016 ఏప్రిల్ 21-24 మధ్య ఏర్పాటు చేసి గ్రామాల్లో ప్రభాత సమయంలో పాదయాత్రల ద్వారా వివిధ పథకాలపై అవగాహన కల్పించారు. జంషెడ్‌పూర్ గ్రామీణులను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోదీ 2016 ఏప్రిల్ 24 ను 'పంచాయతీరాజ్ దినోత్సవం'గా ప్రకటించారు.

ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన లక్ష్యం..?

కేంద్ర ప్రభుత్వ పథకాలు

అటల్ పెన్షన్ యోజన

- వృద్ధాప్యంలో ప్రతి ఒక్కరూ తమ కనీస అవసరాల కోసం ఇతరులపై ఆధారపడకుండా గౌరవప్రదంగా జీవించడం కోసం కొంత మొత్తాన్ని పింఛను రూపంలో పొందేందుకు గాను భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పథకమే 'అటల్ పెన్షన్ యోజన'
- ఈ పథకం 2015 జూన్ 1న ప్రారంభమైంది
- ఈ పథకం కింద పాలసీ తీసుకున్నట్లయితే 60 ఏళ్ల వచ్చిన నాటి నుంచి ప్రతి నెలా రూ.1,000 నుంచి రూ.5,000 వరకూ పింఛను పొందవచ్చు.
- బ్యాంకు పొదుపు ఖాతా ఉన్న ప్రతి ఒక్కరూ ఈ పథకంలో చేరవచ్చు
- 18 నుంచి 40 ఏళ్ల వయసు ఉన్నవారు ఈ పథకంలో చేరవచ్చు
- గత ఎన్.పి.ఎస్. లైట్ పథకంలోని పాలసీదారులు కూడా ఈ కొత్త పథకంలో చేరవచ్చు.
- ఇందుకు సంబంధిత రిజిస్ట్రేషన్ ఫారాన్ని పూర్తి వివరాలతో అంటే మొబైల్ నెంబరు, ఆధార్ నెంబరు సహా నింపి బ్యాంకు అధికారులకు అందజేయాలి.
- దరఖాస్తుదారు వయసును అనుసరించి ఎంత 'కిస్తీ' (కంట్రిబ్యూషన్) కట్టాలో బ్యాంకు నిర్ధారిస్తుంది.
- ఇంతకు ముందు బ్యాంకు ఖాతా లేనట్లయితే ఇప్పుడు బ్యాంకు ఖాతా తెరచి అటల్ పెన్షన్ యోజన పథకాన్ని ప్రారంభించవచ్చు
- బ్యాంకు ఖాతా తెరిచే సమయంలో 'నీ వినియోగదారుని గురించి తెలుసుకో' (కెవైసీ) నిబంధనలను అనుసరించాలి
- డిపాజిట్ చేసిన మొత్తం లేదా పొదుపు ఖాతా నుంచి 'కిస్తీ' తీసుకొనే అధికారాన్ని బ్యాంకుకు కల్పించాలి.
- ఈ ఖాతాలో కంట్రిబ్యూషన్‌కు కావాల్సిన మొత్తం లేనట్లయితే ఆ తరవాత అపరాధ రుసుంతో కలిపి బ్యాంకు వసూలు చేస్తుంది.
- ఖాతాలో కంట్రిబ్యూషన్ వసూలు చేసేందుకు బ్యాంకులు 24 నెలల సమయాన్ని ఇస్తాయి.
- గడువు ముగిసేలోపు కంట్రిబ్యూషన్‌కు కావాల్సిన మొత్తాన్ని డిపాజిట్ చేయని పక్షంలో బ్యాంకు ఖాతాను మూసివేస్తుంది
- ఖాతాదారుడు పాలసీ తీసుకొనేటపుడు దరఖాస్తు ఫారంలో తప్పనిసరిగా నామినీ పేరును ప్రతిపాదించాలి. పాలసీదారుడు మరణిస్తే పింఛను జీవిత భాగస్వామికి ఇస్తారు. ఇద్దరూ లేని పక్షంలో పింఛను నిధిని నామినీకి ఇస్తారు.

60 ఏళ్ల వయసు వచ్చిన నాటినుంచి దరఖాస్తుదారుడు, దరఖాస్తుదారుని మరణం తరవాత జీవిత భాగస్వామి ప్రతినెలా నిర్దిష్టమైన పెన్షన్ పొందుతారు. ఆ తరవాత నామినీకి రూ.1,70,000 నుంచి రూ.8,50,000 వరకు అందిస్తారు.

ప్రయోజనాలు

- కనీస పెన్షన్ ప్రయోజనానికి ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుంది.
- నెలవారి చెల్లించాల్సిన సొమ్ము లబ్దిదారుని వయసు, ఎంచుకున్న పెన్షన్ సొమ్ముపై ఆధారపడి ఉంటుంది.
- కంట్రిబ్యూషన్ సొమ్మును ఖాతాదారుల పొదుపు ఖాతా నుంచి బ్యాంక్ 'ఆటో డెబిట్' సదుపాయం ద్వారా తీసుకుంటారు.
- 2015 డిసెంబరు 31లోపు ఈ పథకంలో చేరినవారికి మొత్తం సహాయంలో 50% లేదా ఏటా రూ.1,000 రెంటిలో ఏది తక్కువైతే ఆ మొత్తాన్ని అర్హులైన ఖాతాదారులందరికీ అయిదేళ్లపాటు కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తుంది
- ఏ వ్యక్తి అయినా కేవలం పొదుపు ఖాతా ద్వారా మాత్రమే ఈ పథకాన్ని పొందుతారు.

ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన

- కేవలం రూ.12కే రూ.2 లక్షల ప్రమాద బీమా అందించడం ఈ పథక ముఖ్య ఉద్దేశం.
- ఈ పథకం సంవత్సరకాలానికి వర్తిస్తుంది. ఏటా దీనిని పునరుద్ధరించుకోవచ్చు
- ఏదైనా ప్రమాదం జరిగి పాలసీ ఉన్న వ్యక్తి మరణిస్తే లేదా అంగవైకల్యం సంభవిస్తే ఈ బీమా వర్తిస్తుంది.
- 18 నుంచి 70 ఏళ్ల వయసు ఉన్నవారందరూ ఈ పథకానికి అర్హులే. బ్యాంకులో పొదుపు ఖాతా ఉండాలి.
- ఒకే బ్యాంకులో 2, 3 ఖాతాలు లేదా వేరే బ్యాంకులో ఖాతాలు ఉన్న ఒక వ్యక్తి ఏదో ఒక ఖాతా ద్వారా మాత్రమే ఈ బీమా సౌకర్యాన్ని పొందగల్గుతారు.
- ఆధార్ కార్డు ఉన్నట్లయితే ఇక ఏ ఇతర గుర్తింపు పత్రాలు అవసరం ఉండదు. ఆధార్ కార్డు లేకపోతే బ్యాంకు నియమావళిని అనుసరించి గుర్తింపు పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది.
- బీమా రక్షణ ఏడాది కాలానికి వర్తిస్తుంది (జూన్ 1 నుంచి మే 31 వరకు)
- ఏటా మే 31న నిర్దేశిత దరఖాస్తును సమర్పించి పథకంలో చేరవచ్చు లేదా పునరుద్ధరించుకోవచ్చు.
- పథకం కొనసాగుతున్నపుడు ఏటా అర్హులైన కొత్తవారు చేరవచ్చు. అర్హత ఉండి ఇంతవరకూ పథకంలో చేరనివారు కూడా భవిష్యత్తులో చేరవచ్చు.
- పొదుపు ఖాతా నుంచి ఆటో డెబిట్ ద్వారా బ్యాంకు ప్రీమియం వసూలు చేస్తుంది
- పథకం మధ్యలో వైదొలగిన వ్యక్తులు మరల ఈ పథకంలో చేరవచ్చు.

గ్రూప్స్, సివిల్స్ ఇతర పోటీపరీక్షల ప్రత్యేకం
జనరల్ నాలెడ్జ్
వర్తమాన అంశాలు

ప్రయోజనాలు

- పాలసీదారుడు ప్రమాదం వల్ల మరణిస్తే రూ.2 లక్షల బీమా సౌకర్యాన్ని నామినీకి అందిస్తారు.
- రెండు కళ్లు కానీ, రెండు చేతులు కానీ, రెండు పాదాలు కానీ పూర్తిగా నష్టపోయినా ఒక కన్ను పూర్తిగా చూపు కోల్పోయినా, చేయి/ పాదం పనిచేయకపోయినా రూ.2 లక్షల బీమా సౌకర్యం పాలసీదారునికి అందుతుంది
- ఒక కన్ను / ఒక చేయి/ ఒక పాదం పాక్షికంగా పనిచేయనపుడు పాలసీదారునికి రూ.లక్ష బీమా సౌకర్యం అందుతుంది.
- పాలసీ తీసుకొనేటపుడు నామినీ పేరును దరఖాస్తు ఫారంలో ప్రతిపాదించాలి.
- ప్రతిపాదిత నామినీకి 18 ఏళ్ల వయసు లేకపోతే నామినీకి 18 ఏళ్లు వచ్చే వరకు సంరక్షకుని పేరు కూడా తెలపాలి. ఒక వ్యక్తి ఏడాదికి రూ.12 మాత్రమే చెల్లించాలి.
- ఒకేసారి జూన్ 1న కానీ అంతకు ముందుకానీ ఖాతాదారుల ఖాతానుంచి ఆటో డెబిట్ పద్ధతిలో బ్యాంకు వసూలు చేస్తుంది.
- ఆటో డెబిట్ జూన్ 1 తరవాత జరిగితే ఆ తరవాతి నెల 1 నుంచి బీమా రక్షణ వర్తిస్తుంది.

బీమా రక్షణ లభ్యం కాని పరిస్థితులు

- 70 ఏళ్ల నిండిన వ్యక్తులకు బీమా రక్షణ లభ్యం కాదు
- పాలసీదారుడు బ్యాంకు ఖాతా మూసివేసినపుడు లేదా బీమా కొనసాగించేందుకు కావాల్సిన సొమ్ము బ్యాంకు ఖాతాలో లేనపుడు కూడా బీమా రక్షణ లభ్యం కాదు
- సభ్యునికి ఒక ఖాతా కన్నా ఎక్కువ ఖాతాలు ఉండి అన్ని ఖాతాల నుంచి బీమాకు ప్రీమియం చెల్లించినా, బీమా ఒక ఖాతాకు మాత్రమే వర్తిస్తుంది. అదనంగా కట్టిన ప్రీమియం తిరిగి ఇవ్వరు
- ప్రీమియం చెల్లించాల్సిన గడువు రోజు తగినంత మొత్తం ఖాతాలో లేకపోవడం లేదా సాంకేతిక / పరిపాలనా



కారణాల వల్ల పథకం వర్తింపు ఆగిపోతే వార్షిక ప్రీమియం మొత్తాన్ని చెల్లించి షరతులకు లోబడి బీమా రక్షణను పునరుద్ధరించుకోవచ్చు. బీమా రక్షణ పున రుద్ధరించడం అనేది బీమా కంపెనీ నిర్ణయానికి లోబడి ఉంటుంది.

- ఆటో డెబిట్ దారా వసూలు చేసే అవకాశాన్ని మనం కల్పించిన నెలలోనే అంటే ఏటా మే నెలలో ప్రీమియం మొత్తాన్ని ఖాతా నుంచి తీసి అదే నెలలో బీమా కంపెనీకి భాగస్వామ్య బ్యాంకు చెల్లిస్తుంది. ఇది పూర్తిగా సంబంధిత బ్యాంకు బాధ్యత.
- పథకం అమలు తీరు, అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఏటా పథకంలో అవసరమైన మార్పులు చేయవచ్చు.

ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన

- 18 నుంచి 50 ఏళ్ల మధ్య వయసున్న వారందరికీ ఈ పథకం వర్తిస్తుంది. అయితే బ్యాంకు పొదుపు ఖాతా తప్పనిసరిగా ఉండాలి. ఒక వ్యక్తికి ఒక పాలసీ మాత్రమే వర్తిస్తుంది
- ఏడాదికి రూ.330 ను ఆటో డెబిట్ విధానంలో ఒకేసారి చెల్లించాలి. అదనంగా సేవా పన్ను విధించే అవకాశం ఉంది.
- ప్రతి సభ్యుడు లేదా సభ్యురాలు భార్య లేదా భర్తను లేదా తమ పిల్లలను తమపై ఆధారపడినవారిని లబ్దిదారులుగా నియమించుకోవాలి. లబ్దిదారు మైనరు అయితే ఆ మైనరు పక్షాన బీమా ప్రయోజనాలు అందుకొనే వ్యక్తి పేరును సభ్యుడు తప్పక పేర్కొనాలి. ఇలా పేర్కొనడాన్నే నామినేషన్ అంటారు. సభ్యుడు మరణిస్తే రికార్డు ప్రకారం నామినేట్ చేసిన వ్యక్తికే బీమా ప్రయోజనాన్ని అందిస్తారు.
- ఏటా జూన్ 1 నుంచి మే 31 వరకు ఈ పాలసీని తీసుకోవచ్చు.
- 50 ఏళ్ల నిండే సమయానికి ఈ పథకంలోకి ప్రవేశిస్తే 55 ఏళ్ల వరకు అవకాశం ఉంటుంది.
- ఖాతాదారుడు పాలసీ తీసుకొనేటపుడు 'పూర్తి ఆరోగ్య వంతులం, ప్రీమియం కట్టగలం' అనే సొంత ధృవీకరణ పత్రాన్ని సమర్పించాలి.

ప్రయోజనాలు

- పాలసీదారునికి సాధారణ మరణం సంభవిస్తే వారు నామినేట్ చేసిన వ్యక్తికి బీమా రూ.2లక్షలు లభిస్తాయి. అంగవైకల్యం, ప్రమాదం జరిగితే ఈ బీమా వర్తించదు.
- ముగింపు తేదీ కంటే ముందుగానే ప్రతిపాదిత సభ్యులు మరణిస్తే, ప్రీమియం సకాలంలో సక్రమంగా చెల్లించి ఉన్నట్లయితే బీమా చేసిన సొమ్ము మొత్తాన్ని సభ్యుడు ప్రతిపాదించిన లబ్దిదారులకు చెల్లిస్తారు.

బీమా రద్దు

- సభ్యుని వయసు వార్షిక పునరుద్ధరణ తేదీనాటికి 55 ఏళ్ల నిండినట్లయితే బీమా రద్దవుతుంది
- బ్యాంకు ఖాతా మూసివేయడం లేదా బీమా పథక ప్రీమియం చెల్లించేందుకు కావాల్సిన సొమ్ము ఖాతాలో లేని పక్షంలో బీమా రద్దవుతుంది
- సాంకేతిక కారణాల వల్ల లేదా ప్రీమియం చెల్లించేందుకు అవసరమైన సొమ్ములేక రద్దయిన పాలసీ విషయంలో పెండింగ్ గడువులోగా ప్రీమియం చెల్లించి ఆరోగ్య ధృవీకరణ పత్రం అందజేస్తే బీమా సదుపాయాన్ని పునరుద్ధరిస్తారు.
- పథకం పరిధిలోని బీమా ప్రయోజనాలు పూర్తిగా వ్యక్తిగతమైనవి. వీటిని అసైన్‌మెంట్ చేయడం, తనఖా పెట్టడం వంటి చేయరాదు.
- నెల రోజుల ముందు నోటీసులు ఇచ్చి పథకాన్ని రద్దు చేయడానికి, సవరించడానికి బ్యాంకుకు పూర్తి హక్కు ఉంది.

ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన

- ప్రపంచ వస్తు ఉత్పత్తి కర్మాగారంగా చైనా అవతరించినట్లే నైపుణ్య భారత్‌గా మనదేశం గుర్తింపు పొందాలనే ఆలోచనతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ పథకాన్ని రూపొందించారు.
- ఈ పథకాన్ని 2015 జూలై 15న ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవం సందర్భంగా ప్రవేశపెట్టారు
- 35 ఏళ్లలోపు యువతను వివిధ రంగాల్లో నిపుణులుగా తీర్చిదిద్దడమే ఈ పథక ఉద్దేశం.
- 2016 ముగింపునాటికి 24 లక్షలమంది యువకులకు సాంకేతిక పరిజ్ఞానం, వృత్తి విద్యల్లో నైపుణ్య శిక్షణ ఇవ్వడమే లక్ష్యంగా ఈ పథకం ప్రారంభమైంది.
- 2022 నాటికి 40 కోట్ల మందిని గుణాత్మక నిపుణులుగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా నిర్దేశించారు.
- నైపుణ్య శిక్షణ పొందిన యువతకు స్కిల్ లోన్ పేరుతో రూ.5000 నుంచి రూ.15 లక్షల వరకు రుణ సదుపాయాన్ని కల్పిస్తారు.
- రానున్న అయిదేళ్లలో దేశవ్యాప్తంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల్లో శిక్షణ పొందిన యువకుల్లో 34 లక్షల మందికి రుణ సదుపాయం కల్పిస్తారు.
- యువతలో ఆత్మాభిమానాన్ని పెంపొందించి వారు ఆర్థికంగా నిలదొక్కుకొనేందుకు సహకరించేలా భారత ప్రభుత్వం ఈ నైపుణ్య భారత్ మిషన్‌ను ప్రారంభించింది.
- రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో కేంద్రం ఈ కార్యక్రమాన్ని అమలుచేస్తోంది.

ప్రధానమంత్రి జన్ ధన్ యోజన ఉద్దేశం..?

కేంద్ర ప్రభుత్వ పథకాలు

ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన ఉద్దేశం

- యువత ఎవరి దయాదాక్షిణ్యాలపైన ఆధారపడకుండా తలెత్తుకుని బతికేలా చేయడం
- యువతలో ఆత్మస్థైర్యాన్ని నింపడం, నూతన శక్తిని కల్పించడం
- విస్తృతంగా ఉపాధి అవకాశాలు కల్పించడం
- అనువైన నిర్మాణాత్మకమైన వ్యవస్థలను సృష్టించడం
- ఆధునిక భారత నిర్మాణంలో యువతను భాగస్వాములను చేయడం
- ప్రపంచ సవాళ్లను ఎదుర్కొనే దిశగా మన దేశ మానవ వనరులను తీర్చి దిద్దడం
- యువకుల నైపుణ్యాలను ప్రభుత్వం ధృవీకరించడం
- దేశంలోని ప్రతి రాష్ట్రంలో వృత్తి విద్యా నైపుణ్య విశ్వ విద్యాలయాను నెలకొల్పడం

ప్రధానమంత్రి జన్ ధన్ యోజన

- ప్రధానమంత్రి జన్-ధన్ యోజన (పిఎంజెడివై) ఒక జాతీయ ఉద్యమం. సంచలనం సృష్టించిన ప్రధాన కార్యక్రమం.
  భారతదేశ ప్రజలందరూ జాతీయ ఆర్థిక భాగస్వామ్యాన్ని పొందేందుకు ఈ పథకాన్ని ఉద్దేశించారు.
- బ్యాంకింగ్ సేవలు, పొదుపు ఖాతాలు, అప్పులు, చెల్లింపులు, బీమా, పింఛన్ తదితర సౌకర్యాలన్నింటినీ సులభతరం చేసేందుకు వీలుగా ఈ పథకాన్ని రూపొందించారు.
- బ్యాంకింగ్ సదుపాయాలన్నింటినీ గ్రామాల్లోని నిరుపేదలకు కూడా అందుబాటులోకి తెచ్చేందుకు చేసిన ప్రధాన ప్రయత్నమిది.
- పదేళ్లు దాటినవారెవరైనా ఈ ఖాతాను ప్రారంభించవచ్చు
- నిరక్షరాస్యులు కూడా ఈ ఖాతాను ప్రారంభించవచ్చు. అయితే నిరక్షరాస్యుల విషయంలో రూపే డెబిట్ కార్డు ఇచ్చేటపుడు బ్యాంక్ మేనేజర్ ఆవసరమైన జాగ్రత్తలను వివరించాలి
- ఉమ్మడి (జాయింట్) ఖాతాను కూడా ప్రారంభించవచ్చు
- బ్యాంకు ఖాతా ఉన్న వ్యక్తి బీమా, రుణ సౌకర్యం పొందేందుకు వీలుగా రూపే డెబిట్ కార్డును అతని ప్రస్తుత ఖాతాలోనే ఇస్తారు.
- ఈ ఖాతాను ప్రారంభించేందుకు ఆధార్ కార్డు ఉంటే ఏ ఇతర పత్రాల అవసరం ఉండదు.
- ఆధార్ కార్డు లేకపోతే ఓటరు గుర్తింపు కార్డు/ డ్రైవింగ్ లైసెన్స్/ పాన్ కార్డు/ పాస్‌పోర్ట్/ మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డ్ ఆనేవి వ్యక్తిగత గుర్తింపుకు, చిరునామా ఆధారానికి సరిపోతాయి.
- ఇవి కూడా లేని పక్షంలో కేంద్ర / రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు, స్థిర / నియంత్రణ అధికార యంత్రాంగం, ప్రభుత్వ సంస్థలు, షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులు, ప్రభుత్వ ఆర్థిక సంస్థలు జారీ చేసిన దరఖాస్తుదారు ఫోటో ఉన్న గుర్తింపు కార్డులు లేదా దరఖాస్తుదారు ఫోటో ఉన్న గెజిటెడ్ ఆఫీసర్ లేఖ సమర్పించి ఖాతాను ప్రారంభించవచ్చు.
- చిరునామా మారిన పక్షంలో కొత్త చిరునామాను రాసి ఇస్తే సరిపోతుంది.
- ఏ బ్యాంక్ శాఖలోనైనా లేదా బిజినెస్ కరస్పాండెంట్ (బ్యాంక్ మిత్ర) ద్వారానైనా ఈ ఖాతాను ప్రారంభించవచ్చు.
- దరఖాస్తుదారు కోరితే పిఎంజెడివై ఖాతాను ఏ ప్రాంతంలో ఉన్న బ్యాంకు శాఖకైనా తేలికగా బదలాయించవచ్చు
- శనివారాల్లో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 8 గంటలవరకు క్యాంపులను నిర్వహించాల్సిందిగా కేంద్రం, బ్యాంకులకు ఆదేశాలు పంపింది. అయితే బ్యాంకులు ఇతర రోజుల్లో కూడా క్యాంపులను నిర్వహించుకోవచ్చు.

ప్రయోజనాలు

- పైసా లేకుండా బ్యాంక్ ఖాతాను ప్రారంభించవచ్చు.
- రూపే డెబిట్ కార్డ్ సౌకర్యం ఉంది
- లక్ష రూపాయల వరకు ప్రమాద బీమా సౌకర్యం ఉంది
- ఖాతాలో కనీస మొత్తం నిల్వ చేయాల్సిన అవసరం లేదు
- భారతదేశంలో ఎక్కడికైనా తేలికగా డబ్బు బదలాయింపు సౌకర్యం ఉంది
- ప్రభుత్వ పథకాల లబ్దిదారులకు నేరుగా లబ్ధి బదలాయించవచ్చు
- ఆరు నెలలపాటు బ్యాంకు లావాదేవీలను సక్రమంగా నిర్వహించినవారు రూ.5,000 ఓవర్ డ్రాఫ్ట్ పొందవచ్చు.
- ఈ ఖాతా నుంచి పెన్షన్, బీమా సొమ్ములను పొందే వెసులుబాటు ఉంది.

ప్రధానమంత్రి సంసద్ ఆదర్శ గ్రామ యోజన

- భారత ప్రధాని నరేంద్ర మోది 2014లో స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఢిల్లీ ఎర్రకోట నుంచి సంసద్ ఆదర్శ గ్రామ యోజన (ఎస్.ఏ.జి.వై - సాగీ) ప్రకటన చేశారు. ఈ ప్రకటన ప్రకారం 2014 అక్టోబరు 11న సాగీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.
- ఈ కార్యక్రమం కింద పార్లమెంటు సభ్యులు ఏడాదికి ఒక గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి. ఆపై 2024 వరకు ఏటా ఒకటి చొప్పున మొత్తం ఐదు గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి. మొదటి గ్రామం అభివృద్ధి 2016 మార్చి నాటికి పూర్తికావాలి.
- సాగీ కార్యక్రమం ప్రకారం గ్రామీణ భారతావనికి నాణ్యతాయుతమైన జీవితాన్ని అందించేందుకు కావాల్సిన మౌలిక సదుపాయాలను, అవకాశాలను పెపొందించాల్సి ఉంటుంది.

గ్రూప్స్, సివిల్స్ ఇతర పోటీపరీక్షల ప్రత్యేకం
జనరల్ నాలెడ్జ్
వర్తమాన అంశాలు

లక్ష్యాలు

- ప్రస్తుతం అమలు జరుగుతున్న అభివృద్ధి పథకాలు, స్థానిక అవసరాలను అనుసరించి చేపట్టే ప్రత్యేక స్థానిక ప్రణాళిక ప్రకారం నిర్ణయించిన కార్యక్రమాలతో ఆదర్శ గ్రామాలను అభివృద్ధి పరచాలి.
- ఇతర గ్రామాలు అనుసరించే రీతిలో ఈ గ్రామాలను నమూనా గ్రామాలుగా తీర్చి దిద్దాలి.
- ఈ కార్యక్రమం కింద పార్లమెంటు సభ్యులు, వారు ఎన్నికైన నియోజక వర్గంలోని వారి లేదా వారి జీవిత భాగస్వామికి చెందిన ఏదో ఒక గ్రామాన్ని అభివృద్ధి పరచడానికి ఎంచుకోవాలి
- సాగీ గ్రామంలో 3 వేల నుంచి 5 వేల వరకు జనాభా ఉండి తీరాలి. అదే కొండ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో ఉన్న గ్రామలైతే 1 వేయి నుంచి 3 వేల జనాభా ఉన్నా సరిపోతుంది.
- రాజ్యసభ సభ్యులు వారు ఎన్నికైన రాష్ట్రంలోని ఏ గ్రామాన్నైనా అభివృద్ధి పరచేందుకు ఎంచుకోవచ్చు.
- అదే నామినేటెడ్ సభ్యులైతే మొత్తం దేశంలోని ఏ గ్రామాన్నైనా ఎంచుకోవచ్చు.
- ఈ పథకంలో సమగ్రాభివృద్ధిపై దృష్టి ఉంటుంది. ఎంచుకొన్న గ్రామంలో వ్యవసాయం, ఆరోగ్యం, విద్య, పారిశుద్ధ్యం, పరిసరాలు, వృత్తులు వంటి విభిన్నమైన రంగాల్లో సమగ్రాభివృద్ధిని సాధించేందుకు కృషి చేయాలి.
- మౌలిక సదుపాయాలకే పరిమితం కాకుండా సాగీ గ్రామాల్లో జాతి గౌరవం, దేశభక్తి, సంస్కృతిపై అభిమానం, సామాజిక స్పృహ, ఆత్మ విశ్వాసం, ప్రజా భాగస్వామ్యం, మహిళా గౌరవం వంటి జాతీయ భావాలను పెంపొందించడం కూడా లక్ష్యాలే.
- ఎంచుకొన్న గ్రామంలో ప్రతి పేద కుటుంబం దారిద్ర్యం నుంచి బయటపడేందుకు తోడ్పడే విధానాలపై దృష్టి పెడుతూ, గ్రామాభివృద్ధి ప్రణాళికను రూపొందించాలి.
- 100% ఇమ్యునైజేషన్, 100% అసుపత్రి ప్రసవాలు, ప్రసవ& శిశు మరణాల సంఖ్య తగ్గింపు, గర్భిణీలు & పిల్లల్లో పోషకాహార లోపాలను తగ్గించడం, ప్రభుత్వ పథకాల సక్రమ వినియోగం వంటి అంశాల్లో ఫలితాలు నమోదు కావాలి.
- పార్లమెంటు సభ్యులు సహా కార్యక్రమంలో పనిచేస్తున్న ఇతర అధికారుల ఉపయోగార్థం ఒక వెబ్ ఆధారిత నియంత్రణ విధానాన్ని రూపొందించారు. ఫలితాలను ప్రతి మూడు నెలలకు అంచనా వేస్తారు.
- కార్యక్రమం మధ్యలో ఒకసారి, పూర్తయిన తరవాత మరోసారి స్వతంత్ర సంస్థ ద్వారా మూల్యాంకనం జరపాలి.

సాగీకి నిధుల సమీకరణ

- ప్రస్తుతం అమల్లో ఉన్న ఇందిరా ఆవాస్, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన, ఉపాధి హామీ, వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధులు, ఇతర పథకాల కార్యక్రమాల నిధులను సక్రమంగా పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి.
- పార్లమెంటు సభ్యుల లోకల్ ఏరియా డెవలప్‌మెంట్ స్కీమ్ (ఎంపిలాడ్స్)ను ఉపయోగించుకోవచ్చు
- గ్రామ పంచాయతీ ఆదాయం, కేంద్ర, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ నిధులు వినియోగించుకోవచ్చు
- కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ద్వారా లభించే నిధులను సమీకరించుకొని పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలి

స్వచ్ఛ భారత్

- జాతిపిత బాపూజీ కన్న కలలను సాకారం చేసే లక్ష్యంతో ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది.
- నిరక్షరాస్యత, పేదరికం, అపరిశుభ్రత వంటి చీకట్లను దేశం నుంచి తరిమికొట్టే ప్రయత్నం చేస్తోంది
- గాంధీజీ పరిశుభ్రతను దైవస్వరూపంగా భావించారని ఆయన కోరుకున్న పరిశుభ్ర భారతావని కోసం 'స్వచ్ఛ భారత్ అభియాన్'ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని భారత ప్రధాని మోదీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు.
- 2019వ సంవత్సరంలో మహాత్మాగాంధీ 150వ జయంతి ఉత్సవాల నాటికి పూర్తి పరిశుభ్ర భారతావనిని సాధించాలని పరిశుభ్రత అలవాటుగా మారాలని ప్రధాని కోరుకున్నారు.
- పరిశుభ్రతపై సామాజిక అవగాహన పెంచడానికి 2019 సెప్టెంబరు 25 నుంచి ఉద్యమ స్ఫూర్తితో దేశవ్యాప్తంగా కార్యక్రమాలను ప్రధాని ప్రారంభించారు.
- పరిసరాల పరిశుభ్రత అనేది మన ఆరోగ్యానికి, ఆపై అభివృద్ధికి అత్యవసరం. రోగాలకు ప్రధాన కారణం శుభ్రత లేకపోవడం.
- రోగాలు, ఖర్చులు, అప్పులు తీరక అనేక రైతు కుటుంబాలు నలిగిపోతున్నాయి.
- ప్రభుత్వ, ప్రైవేటు రంగాలను సమాజంలోని వివిధ వర్గాలను కలుపుకొని స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా నిర్వహించాలని ప్రధానమంత్రి యావత్ దేశానికి పిలుపు నిచ్చారు.
- 2014 సెప్టెంబరు 25 నుంచి యుద్ధ ప్రాతిపదికన ఇళ్ళు, కార్యాలయాలు, బడులు, వైద్య శాలలు, నదులు, చెరువులు, కుంటలు, రైళ్లు, బస్ స్టేషన్లు, రోడ్లు, పార్కులు ఇలా అన్నింటినీ పరిశుభ్రంగా ఉంచేందుకు కేంద్ర ప్రభుత్వం కార్యక్రమాలు ప్రారంభించింది.
- సంస్థాగతంగా అన్ని ప్రభుత్వ/ ప్రైవేటు సంస్థలు 2014 అక్టోబరు 2న స్వచ్ఛ చారత్ ప్రతిజ్ఞలు చేశాయి.
- ఈ అంశాలకు సంబంధించి ర్యాలీలు, చర్చా మండళ్లు, ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు.
- వారానికి రెండు గంటల చొప్పున ఏడాదికి కనీసం 100 గంటలపాటు ఇళ్లు, పరిసరాల శుభ్రతకు పాటుపడాలని ప్రధాని వివరించారు.
- స్వచ్ఛ భారతాన్ని సాధించకుండా! అభివృద్ధి బాట పడదాం! బాపూజీ కలను నిజం చేద్దాం! అంటూ ప్రధాని జాతికి పిలుపునిచ్చారు.

ప్రజలు అనుసరించాల్సిన విధులు

- ఇల్లు, గల్లీ, బడి, గుడి, పనిచోటు, మార్కెట్లు, బస్సులను ప్రతిరోజు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.
- దోమలు, ఈగలు, రోగకారక క్రిములను తరిమికొట్టాలి. వ్యక్తిగత పరిశుభ్రత, ఇంటి శుభ్రత, పరిసరాల శుభ్రత, గ్రామ శుభ్రత కోసం అందరూ కలసి పనిచేయాలి.
- ప్రతి రోజూ స్నానమాచరించాలి. చేతులు ఎప్పటికప్పుడు బాగా కడుక్కోవాలి.
- చెత్తను చెత్త బుట్టల్లోనే వేయాలి. అనవసరమనుకున్న వాటిని వీధుల్లోకి విసిరివేయకూడదు.
- చుట్టూ ఉన్న రోడ్లు, జలాశయాలను శుభ్రపరచుకోవాలి. మురికి కుంటలను పూడ్చాలి.
- పెంపుడు జంతువులను రోడ్లపై మలవిసర్జనకు తీసుకెళ్ల కూడదు.
- బహిరంగ మూత్ర విసర్జన చేయరాదు.
- వాతావరణ సంరక్షణకు ఉపయోగించే చెట్లను అడుగడుగునా నాటాలి.



జనరల్ స్టడీస్
ఇండియన్ ఎకానమీ

మిషన్ ఇంద్రధనుష్

ఈ పథకాన్ని 2014 డిసెంబరు 25 న ప్రారంభించారు. 2020 నాటికి పిల్లలు, గర్భవతులకు ఏడు రకాలైన వ్యాధుల నుంచి రక్షణ కల్పించడానికి ఉద్దేశించింది. డిప్తీరియా, కోరింత దగ్గు (పెర్టుసిస్), టెటానస్, పోలియో, ట్యూబర్ క్యులోసిస్ (టీబీ), పొంగు, హెపటైటిస్-బి లాంటి ఏడు వ్యాధులను నిరోధించే టీకాలను ఎంపికచేసిన 352 జిల్లాల్లో ఇస్తూ పూర్తి స్థాయిలో అక్కడ ఆ వ్యాధులను నిరోధించడాన్ని ముఖ్య లక్ష్యంగా పెట్టుకున్నారు.

'సేతు భారతం' ప్రాజెక్టు ఉద్దేశం ఏమిటి...?



రచయిత

దాడి నారాయణరావు

అసిస్టెంట్ ప్రొఫెసర్

కేంద్ర ప్రభుత్వ వివిధ పథకాలు

జాతీయ బాల స్వచ్ఛతా మిషన్

దీన్ని 2014, నవంబరు 14 న ప్రారంభించారు. స్వచ్ఛ భారత్ మిషన్'లో భాగంగా పిల్లలకు ముఖ్యంగా స్కూళ్లలో చదువుతున్న బాల బాలికలకు తగిన ఆరోగ్యకరమైన మెరుగైన వాతావరణం, ఆహారం, తాగునీరు, మరుగుదొడ్లు లాంటి వసతులను కల్పించడం ద్వారా వారిని స్వచ్ఛ భారత్ మిషన్'లో భాగస్వాములను చేయడం ప్రధాన ఉద్దేశం.

ప్రధానమంత్రి జన ఔషధి యోజన

ఈ పథకాన్ని 2015 సెప్టెంబరులో ప్రారంభించారు. దేశవ్యాప్తంగా ప్రజలకు తక్కువ ధరల్లో తగిన ఔషధాలు/మందులు అందించడం ప్రధాన ధ్యేయం. దీనిలో భాగంగా 3000 జన ఔషధి కేంద్రాలు ఏర్పాటు చేస్తారు. ఈ కేంద్రాల్లో 500 కు పైగా వివిధ బ్రాండ్ల ఔషధాలు/మందులను మార్కెట్ ధర కంటే తక్కువకే విక్రయిస్తారు. వీటిని ఏర్పాటుచేసే ప్రైవేట్ హాస్పిటళ్లు, ఎన్జీవోలు, ఇతర సామాజిక గ్రూపులకు కేంద్రం రూ. 2.5 లక్షలను ఏక మొత్త సాయంగా అందిస్తుంది. వివిధ ఔషధాలు/మందులకు ప్రత్యామ్నాయంగా ఉన్న వివిధ జనరిక్ మందులను ఈ కేంద్రాల్లో విక్రయిస్తారు. అనంతరం ఇది 'ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి పరియోజన' గా మారింది.

ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్

దీన్ని 2016 నవంబరు 4 న ప్రారంభించారు. మాతృత్వ మరణాలు (MMR), శిశు మరణాలు తగ్గించే ఉద్దేశంతో గర్భిణులకు, ప్రతినెలా తొమ్మిదో తారీఖున ప్రత్యేక యాంటీనాటల్ (Antenatal) చెకప్ ద్వారా సురక్షిత వైద్య సేవలు అందించడం దీని ప్రధాన లక్ష్యం. హైరిస్క్ ఉన్న మహిళలకు మరింత శ్రద్ధతో సేవలందించడం మరో ముఖ్య ఉద్దేశం. మాతృత్వ మరణాలను 70.2% వరకు తగ్గించడం ఈ పథక ప్రధాన లక్ష్యం. దాదాపు 3 కోట్ల మంది గర్భిణులు దీని ద్వారా లబ్ధి పొందుతారు. ప్రస్తుతం మన దేశంలో ప్రతి లక్ష జననాలకు 167 మాతృ మరణాలు సంభవిస్తున్నాయి.

విద్యుత్ ఆధారిత పథకాలు

సమీకృత శక్తి (విద్యుత్) అభివృద్ధి పథకం (IPDS)

దీన్ని 2015 సెప్టెంబరు 18 న ప్రారంభించారు. అందరికీ 24 గంటలు (24/7) విద్యుత్ సౌకర్యం కల్పించడం ప్రధాన ఉద్దేశం. ఈ పథకం ద్వారా రూ. 45,800 కోట్లు ఖర్చు చేయాలని సంకల్పించారు. విద్యుత్ ప్రసార నష్టాలను తగ్గించడం, నెట్ మీటరింగ్, వినియోగదారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, సౌర విద్యుత్ ప్యానెళ్ల ఏర్పాటు, ఐటీ (IT) సాంకేతికతను ఉపయోగించడం లాంటివి ఈ పథకంలో ప్రధాన లక్ష్యాలు.

ఉజ్వల్ డిస్కమ్ అస్యూరెన్స్ యోజన (UDAY)

దీన్ని 2015 నవంబరు 5 న ప్రారంభించారు. డిస్కమ్'లు అనే (DISCOMS) రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలను నష్టాల నుంచి బయట పడేయడానికి వాటికి తగిన ఆర్థిక తోడ్పాటు అందించడం, వాటిని పునరుద్ధరించడం కోసం ఈ పథకాన్ని ప్రారంభించారు. కేంద్ర సాయంతో విద్యుత్ ఉత్పత్తి వ్యయాలను తగ్గించుకోవడం డిస్కమ్'ల ధ్యేయంగా నిర్దేశించారు. పుదుచ్చేరితో కలిపి 27 రాష్ట్రాలు ఈ పథకంలో చేరాయి.

ప్రధానమంత్రి ఉజ్వల యోజన

ఈ పథకాన్ని 2016 మే 1 న ప్రారంభించారు. దేశంలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న 5 కోట్లకు పైగా కుటుంబాల స్త్రీలకు ఎల్పీజీ కనెక్షన్లు పంపిణీ చేయడం ప్రధాన ఉద్దేశం. రాబోయే 3 సంవత్సరాల్లో దీని కోసం రూ. 8000 కోట్లు ఖర్చు చేయదలచారు. 2016-17 ఆర్థిక సంవత్సరంలో దీని కోసం రూ. 2000 కోట్లు కేటాయించారు. నెలసరి వాయిదా సౌకర్యంతోపాటు ఆయా కనెక్షన్లు స్త్రీల పేరిట జారీచేస్తారు. ఒకటి కంటే ఎక్కువ గ్యాస్ కనెక్షన్లు ఉన్న 10 లక్షల ఆదాయం పైబడినవారు స్వచ్ఛందంగా గ్యాస్ కనెక్షన్లు సరెండర్ చేయడానికి ప్రధానమంత్రి 'Give It Up' ప్రచారం కొనసాగిస్తారు.

టూరిస్ట్ ఆధారిత పథకాలు

స్వదేశ్ దర్శన్ యోజన: 2015 మార్చి 9 న దీన్ని ప్రారంభించారు. ప్రపంచ స్థాయి పర్యటక సదుపాయాల కల్పన ప్రధాన ధ్యేయం. దేశవ్యాప్తంగా మత, సాంస్కృతిక, చారిత్రక పరమైన అవస్థాపన సదుపాయాలను అభివృద్ధి చేయడానికి 13 థీమ్ బేస్డ్ పర్యటక సర్క్యూట్లు (TBCT) ను ఏర్పాటు చేస్తారు.

ప్రసాద్ (Prasad) (పిలిగ్రిమేజ్ రెజువనేషన్ అండ్ స్పిరిట్యువల్ అగ్మంటేషన్ డ్రైవ్): రూ. 100 కోట్లతో 13 నగరాలైన అమృత్సర్, అజ్మీర్, అమరావతి, ద్వారక, గయ, కాంచీపురం, కేదార్నాథ్, పట్నా, కామాఖ్య, మధుర, పూరీ, వారణాసి, వెలాంకనీల్లో ప్రపంచస్థాయి అవస్థాపనా సౌకర్యాలు కల్పిస్తారు. దేశంలో ఆధ్యాత్మిక కేంద్రాల ఏర్పాటు ప్రధాన ఉద్దేశం. మత, ధార్మిక, ఆధ్యాత్మిక కోణంలో ప్రపంచస్థాయి పర్యటక అభివృద్ధి దీనిలో వ్యూహం.

కేంద్ర ప్రభుత్వ ఇతర పథకాలు

బేటీ బచావో, బేటీ పడావో యోజన

2015 జనవరి 22 న దీన్ని ప్రారంభించారు. దేశంలో ప్రథమంగా 100 జిల్లాల్లో బాలబాలికల నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాల్లో బాలికల సంక్షేమానికి పాటుపడటం ఒక ఉద్దేశం. బాలికల సంక్షేమానికి చేపడుతున్న విధానాలపై తగిన అవగాహన కల్పించడం ముఖ్య లక్ష్యం. బాలికల లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న (CSR) ప్రాంతాల్లో రూ. 100 కోట్ల నిధితో సంక్షేమ చర్యలు చేపడతారు. సాక్షి మాలిక్ దీనికి బ్రాండ్ అంబాసిడర్గా నియమితులయ్యారు.

పండిట్ దీన్దయాళ్ ఉపాధ్యాయ శ్రమేవ్ జయతే యోజన (PDUSJY)

దీన్ని 2014 అక్టోబరు 16 న ప్రారంభించారు. శ్రమ సువిధ అనే సమైక్య కార్మిక పోర్టల్ ఏర్పాటు ద్వారా పారదర్శక సమాచార, డేటా బేస్ మేనేజ్మెంట్'ను ఏర్పాటు చేయడం, దాదాపు ఆరు లక్షల పారిశ్రామిక యూనిట్లతో శ్రామిక గుర్తింపు సంఖ్య (LIN) ఏర్పాటు యూనిట్లకు అనుమతులు మంజూరు చేసే పర్యవేక్షణాధికారుల విచక్షణను తొలగించి తగిన సాంకేతికతను ఉపయోగించడం, 4.17 కోట్ల ఉద్యోగులకు ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్'లో యూనివర్సల్ అకౌంట్ నంబరు కేటాయింపు, దేశంలో 11,500 ఐటీఐలలో నైపుణ్యం ఉన్నవారిని బ్రాండ్ అంబాసిడర్లుగా గుర్తించడం, అఖిల భారత నైపుణ్య పోటీ ఏర్పాటులాంటివి ఈ పథకంలో భాగం.

వికల్ప్ స్కీమ్

రైళ్లలో ప్రయాణించే నిరీక్షణ జాబితాలోని ప్రయాణికులకు బెర్త్ ఖరారు కానప్పుడు తదుపరి ప్రత్యామ్నాయ రైళ్లలో ఖాళీలు ఉన్నప్పుడు వాటిలో బెర్తులు ఖరారు చేయడం ఈ పథకం ప్రధానోద్దేశం. మెయిల్/ఎక్స్ప్రెస్/సూపర్ ఫాస్ట్ రైళ్లన్నింటిలో దీన్ని అమలు చేయదలచారు. 2016 -17 బడ్జెట్'లో దీన్ని ప్రకటించారు.

నేషనల్ స్పోర్ట్స్ టాలెంట్ సెర్చ్ స్కీమ్ (NSTSS)

దీన్ని 2015 ఫిబ్రవరి 20 న ప్రారంభించారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 8-12 సంవత్సరాల వయసులోపు విద్యార్థుల్లో ఉన్న ప్రతిభ, ఆసక్తిని గుర్తించి వారిని తగిన క్రీడల్లో ప్రోత్సహించడం దీని ఉద్దేశం. తగిన శాస్త్రీయ శిక్షణ ద్వారా పిల్లల్లో క్రీడాశక్తిని పెంపొందించడం ఈ పథక లక్ష్యం. దీని కోసం నేషనల్ టాలెంట్ సెర్చ్ పోర్టల్'ను ఏర్పాటుచేసి ఆన్లైన్ ద్వారా ఎంపిక ప్రక్రియను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా చేపడుతుంది.

పహల్ - డైరెక్ట్ బెనిఫిట్స్ ట్రాన్స్ఫర్ ఫర్ ఎల్పీజీ కన్స్యూమర్స్ స్కీం

దేశంలో ఎల్పీజీ (LPG) గ్యాస్ వినియోగదారులకు సబ్సిడీ మొత్తాన్ని నేరుగా వారి బ్యాంక్ అకౌంట్లలో జమ చేయడం ఈ పథకం ప్రధానోద్దేశం. ఈ పథకం కింద లబ్ధి పొందే లబ్ధిదారులు తమ ఎల్పీజీ కనెక్షన్'ను బ్యాంకు ఖాతాతో అనుసంధానం చేసుకోవాలి. దేశంలోని 622 జిల్లాల్లో 2015 జనవరి 1 నుంచి దీన్ని పునఃప్రారంభించారు. ప్రస్తుతం 640 జిల్లాల్లో అమలవుతోంది.

మెంబర్స్ ఆఫ్ పార్లమెంట్ లోకల్ ఏరియా డెవలప్మెంట్ స్కీమ్

1993 డిసెంబరు 23 న ప్రారంభించారు. ఈ పథకం కింద ప్రతి పార్లమెంట్ సభ్యుడికి తన నియోజకవర్గ అభివృద్ధికి ఏటా ప్రస్తుతం రూ. 5 కోట్లు కేటాయిస్తున్నారు. మినిస్ట్రీ ఆఫ్ స్టాటిస్టిక్స్ అండ్ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ (MOSPI) దీన్ని పర్యవేక్షిస్తుంది. అలాగే MOSPI దీనిలో భాగంగా 'One MP-One Idea' అనే పథకాన్ని ప్రకటించింది. ఈ పథకం కింద స్థానిక ప్రజల నుంచి అభివృద్ధి ప్రాజెక్టులకు సంబంధించి విస్మృతమైన ఆలోచనలను స్వీకరిస్తారు. ప్రతి లోక్సభ నియోజకవర్గం మూడు ఉత్తమ ఇన్నోవేటివ్ ఆలోచనలను ఎంపికచేసి, నగదు అవార్డులను ప్రకటిస్తుంది.

సేతు భారతం ప్రాజెక్టు

ఈ పథకాన్ని 2016 మార్చి 4 న 102 బిలియన్లతో ప్రారంభించారు. 2019 నాటికి దేశవ్యాప్తంగా హైవేల్లో రైల్వే క్రాసింగ్ సమస్య లేకుండా చేయడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. 208 రైల్ ఓవర్, రైల్ అండర్ బ్రిడ్జ్'లు నిర్మించడం ప్రధాన లక్ష్యం. ముఖ్యంగా బ్రిటిష్ కాలం నాటి 1500 బ్రిడ్జ్'లను విస్తరించడం, పునర్నిర్మాణాన్ని దశలవారీగా చేపట్టడం మరో లక్ష్యం.

ఉడాన్ - RCS (UDAN-RCS)

2017 ఏప్రిల్ 27న దీన్ని ప్రారంభించారు. ఉడే దేశ్కా ఆమ్ నాగరిక్ (UDAN) అనే ఈ పథకాన్ని స్థానిక ఎయిర్పోర్ట్'ల అభివృద్ధిలో భాగంగా 'రీజనల్ కనెక్టివిటీ స్కీం'గా (RCS) ప్రారంభించారు. 'Let the common citizen of the country fly' అనే లక్ష్యంతో ప్రారంభించిన ఈ పథకం ద్వారా ప్రస్తుతం ఉన్న 70 ఎయిర్పోర్ట్'లను అభివృద్ధి చేస్తూ, డిసెంబరు 2018 నాటికి 150 ఎయిర్పోర్ట్'లను అభివృద్ధి చేయనున్నారు. ఈ పథకంలో మొదటి విమానాన్ని 2017 మే 27 న ప్రధాని మోదీ దిల్లీ - సిమ్లా, కడప - హైదరాబాద్ - నాందేడ్ మార్గాలకు ప్రారంభించారు. వీటి మధ్య ప్రయాణించే విమానాల్లో 50% సీట్లకు గంట ప్రయాణానికి రూ. 2500 ప్రయాణ ఖర్చుగా నిర్ణయించారు.

ప్రధానమంత్రి ఖనిజ్ క్షేత్ర కల్యాణ్ యోజన

2015 సెప్టెంబరు 17 న దీన్ని ప్రారంభించారు. ఈ పథకం ఖనిజాల కోసం తవ్వకాలు చేపట్టే, గనుల ప్రాంతంలో నివసించే ప్రజలు ముఖ్యంగా ఆదివాసుల సంక్షేమం కోసం ఉద్దేశించింది. దీని కోసం మైనింగ్ కంపెనీలు 10 నుంచి 30% రాయల్టీని ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఆయా ప్రభావిత ప్రాంతాల ప్రజల కోసం చెల్లించాలి. దీని కోసం ప్రభుత్వపరంగా రూ. 6000 కోట్లు ప్రకటించారు. దేశంలో ఇలాంటి గనులు ప్రధానంగా షెడ్యూల్డ్ ఆవాస ప్రాంతాల్లోనే విస్తరించి ఉన్నందు వల్ల షెడ్యూల్డ్ తెగల సంక్షేమంపై ప్రధానంగా దృష్టి సారించారు. గనుల తవ్వకం వల్ల సంభవించే పర్యావరణ, ఆరోగ్య, సాంఘిక, ఆర్థిక ప్రభావాలను కనిష్ఠ స్థాయికి తగ్గించడం ముఖ్య లక్ష్యం.

రాష్ట్రీయ వయోశ్రీ యోజన

2017 ఏప్రిల్ 1 న ప్రారంభించారు. దారిద్ర్య రేఖకు దిగువనున్న వయో వృద్ధులకు భౌతిక ఉపకరణాలు, అసిస్టెడ్ - లివింగ్ డివైసెస్ సరఫరా చేసే ఉద్దేశంతో ఆంధ్ర ప్రదేశ్'లోని నెల్లూరు జిల్లాలో ఈ పథకాన్ని ప్రారంభించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో 10.38 కోట్ల వయో వృద్ధుల్లో 5.2% వృద్ధులు ఏదో ఒక వయసు ఆధారిత వ్యాధితో బాధపడుతున్నారు. వృద్ధుల్లో వయో భారంతో వచ్చే సహజమైన వ్యాధులతోపాటు కొన్ని రకాల ఖైకల్యాలతో బాధపడుతున్నవారున్నారు. అలాంటి వారందరికి తగిన చేయూతనివ్వడం ఈ పథకం లక్ష్యం. 2026 నాటికి మన దేశంలో 173 మిలియన్ల వయో వృద్ధుల జనాభా పెరగనుంది. వయసుతోపాటు వృద్ధుల్లో వచ్చే సహజమైన వినికిడి సమస్య, కంటి చూపు మందగించడం లాంటి సమస్యలకు నాణ్యతతో కూడిన తగిన ఉపకరణాలను అందించడం ద్వారా వారు కుటుంబ సభ్యులపై ఆధారపడకుండా ఈ పథకం ద్వారా చర్యలు చేపడతారు.

రాష్ట్రీయ ఉచ్ఛతర్ శిక్షా అభియాన్ (RUSA)

2013 అక్టోబరులో దీన్ని ప్రారంభించారు. 'జాతీయ ఉన్నత విద్యా మిషన్'గా పిలిచే ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా ఉన్నత విద్యావ్యాప్తికి తగిన వ్యూహాత్మక ఆర్థిక సాయం అందించడం ప్రధానోద్దేశం. దేశంలో 316 రాష్ట్ర స్థాయి యూనివర్సిటీలు, 13,024 కాలేజీలను ఈ పథకం కింద అభివృద్ధి చేయదలచారు. రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలోని యూనివర్సిటీలు, కళాశాలల్లో తగిన సదుపాయాలను కల్పించదలచారు. దీనికి అనుగుణంగా 12 వ ప్రణాళికలో ఉన్నత విద్యలో స్థూల నమోదు నిష్పత్తిని 32% పెంచదలచారు.

ఉన్నత విద్యా సంస్థలకు స్వయం ప్రతిపత్తి హోదా కల్పించడం, ఆకడమిక్, పరీక్షా సంస్కరణలను చేపట్టడం, విశ్వవిద్యాలయాల్లో పరిశోధనా నాణ్యతను పెంపొందించడం, నాణ్యత ఉన్న బోధనా సిబ్బంది నియామకం, విద్యా సంస్థల్లో నవకల్పనలను ప్రోత్సహించడం, గ్రామీణ, పట్టణ విద్యాసంస్థల మధ్య అంతరాన్ని తగ్గించి తగిన విధంగా సమతౌల్యం సాధించడం ఈ పథకం ప్రధాన లక్ష్యాలు. ఈ పథకం కింద 12 వ ప్రణాళికా కాలంలో 228.55 బిలియన్లలో 162.27 మిలియన్ను కేంద్రం అందిస్తే మిగతా మొత్తాన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు భరిస్తాయి. ల్యాబొరేటరీలు, లైబ్రరీల లాంటి అవస్థాపనా సదుపాయాలను కల్పిస్తారు.

ప్రధానమంత్రి గ్రామీణ్ డిజిటల్ సాక్షరతా అభియాన్ (PMGDSA)

2017 ఫిబ్రవరి 8 న గ్రామీణ భారత డిజిటల్ అక్షరాస్యత దిశగా ప్రయాణం ముఖ్యోద్దేశం. 2019 మార్చి నాటికి ఆరు కోట్ల గ్రామీణ కుటుంబాల్లో డిజిటల్ అక్షరాస్యతకు రూ. 2,351 కోట్లు ఖర్చు చేయదలచారు.

కేంద్ర ప్రాయోజిత పథకాల (CSS) కుదింపు: అరవై ఆరు కేంద్ర ప్రాయోజిక పథకాలను 28 పథకాలకు కుదించాలని 2016-17 ఆర్థిక సంవత్సరంలో నిర్ణయించారు.

కీలక పథకాలు (Core schemes): ఆరు పథకాలు దీనిలో ఉంటాయి.

కోర్-ఆఫ్-కోర్ స్కీమ్స్: దీంట్లో ఇరవై పథకాలు ఉంటాయి.

ఐచ్ఛిక పథకాలు: దీంట్లో రెండు పథకాలు ఉంటాయి.

జనరల్ స్టడీస్

భారత ఆర్థిక వ్యవస్థ

కేంద్ర ప్రభుత్వ గృహ, పట్టణాభివృద్ధి పథకాలు

అమృత్ (AMRUT)

ఈ పథకాన్ని 2015 జూన్ 24 న ప్రారంభించారు. అటల్ మిషన్ ఫర్ రెజువనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్ అనే ఈ పథక ప్రధాన ధ్యేయం పట్టణ ప్రాంత కుటుంబాలకు కనీస సదుపాయాలు కల్పించడం. ప్రతి కుటుంబానికి తాగునీరు, మరుగుదొడ్లు, పార్కులు, హరిత ప్రాంతాలను అభివృద్ధి చేయడం. కాలుష్యాన్ని నివారించడానికి సైక్లింగ్‌ను, కాలి నడకను ప్రోత్సహించడం ఈ పథకం ప్రధాన లక్ష్యం.

ప్రధానమంత్రి ఆవాస్ యోజన (PMAY), PMAY గ్రామీణ్ - 2015

Pradhan Mantri Awaas Yojana

ఈ పథకాన్ని 2015 జూన్ 25 న ప్రారంభించారు. 2022 నాటికి పట్టణాల్లో 2 కోట్ల గృహాలు, గ్రామీణ ప్రాంతాల్లో 3 కోట్ల గృహాలు నిర్మించాలనేది ప్రధాన ధ్యేయం. ఈ పథకం కింద గృహాలను కొనుగోలు చేసే వారికి గృహ రుణాల్లో వడ్డీ రాయితీ, గృహ విలువలో ప్రత్యక్ష రాయితీ కల్పిస్తున్నారు. అలాగే గ్రామాల్లో అద నంగా రాబోయే మూడు సంవత్సరాల్లో శాశ్వత గృహాలను నిర్మించాలని సంకల్పించారు. 2016 -17 నుంచి 2018 -19 వరకు రూ. 81,975 కోట్లు ఖర్చు చేయనున్నారు. దీనిలో రూ. 60,000 కోట్లు బడ్జెట్ కేటాయింపుల ద్వారా, మిగిలింది నాబార్డ్ ద్వారా సమీకరిస్తారు. దీనిలో కేంద్ర, రాష్ట్రాల మైదాన ప్రాంతాల్లో 60 : 40 నిష్పత్తిలో, ఈశాన్య రాష్ట్రాల్లో 90 : 10 నిష్పత్తిలో నిధులను కేటాయిస్తాయి. ఇళ్ల నిర్మాణంలో మైదాన ప్రాంతాల వారికి రూ. 1,20,000, కొండ ప్రాంతాల వారికి రూ. 1,30,000 ప్రోత్సాహకంగా అందిస్తారు.

స్మార్ట్ సిటీ మిషన్

ఈ పథకాన్ని 2015 జూన్ 25 న ప్రారంభించారు. ఎంపిక చేసిన 100 నగరాల్లో పౌరుల సాధికారత, అనుకూల విధానాలతో తగిన వాతావరణం ఏర్పాటు చేయడం దీని లక్ష్యం. ఆయా నగరాల్లో ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానంతో తగిన మౌలిక సదుపాయాలు, జీవన నాణ్యతను పెంపొందించడం దీని ప్రధానోద్దేశం. పబ్లిక్ రంగం, తాగునీరు, పారిశుద్ధ్యం, వ్యర్థాల నిర్వహణ, మరుగుదొడ్ల ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అనుసంధానత, ఈ - గవర్నెన్స్, ప్రజా భాగస్వామ్యాన్ని పెంపొందించడం ద్వారా ఆయా నగరాలను అభివృద్ధి చేయదలిచారు.

స్మార్ట్ గంగా నగర పథకం

ఈ పథకాన్ని 2016 ఆగస్టు 13 న ప్రారంభించారు. నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగా (NMCG) మొదటి విడతగా గంగానది పరీవాహక ప్రాంతాల ద్వారా కలుషితమవుతున్న గంగా జలాల శుద్ధి కార్యక్రమాన్ని చేపడుతుంది. హరిద్వార్, రిషికేశ్, మధుర - బృందావన్, వారణాసి, కాన్పూర్, అలహాబాద్, లఖ్‌నవూ, పట్నా, బరక్‌పూర్, షాహిబ్‌గంజ్ లాంటి నగర పరిసరాల్లో గంగానది ప్రవాహ జలాల శుద్ధిని చేపడతారు. పబ్లిక్, ప్రైవేట్ ప్రాతినిధ్య పద్ధతిలో దీన్ని చేపడతారు. గతంలో గంగా కార్యాచరణ ప్రణాళిక అమల్లో జరిగిన లోపాలను అధిగమించడానికి తగిన విధానాన్ని ఎంపిక చేశారు. ప్రస్తుతం ఎంపిక చేసిన పది నగరాలతోపాటు దీన్ని తర్వాతి కాలంలో మరిన్ని నగరాలకు విస్తరిస్తారు.

సాంకేతికత, విద్య, నైపుణ్యాభివృద్ధి ఆధారిత పథకాలు

డిజిటల్ ఇండియా

ఈ పథకాన్ని 2015 జులై 2 న ప్రారంభించారు. పౌర సేవలను, ప్రజలను అంతర్జాలంలో అనుసంధానించడంతో పాటు ఆన్‌లైన్ లావాదేవీలను ప్రజలకు అలవాటు చేయడం ప్రధానోద్దేశం. అంతర్జాలం, స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్ లాంటి గ్యాడ్జెట్లను, ఎలక్ట్రానిక్ ఉపకరణాలను అనుసంధానించి, వాటి ద్వారా ప్రజల్లో డిజిటల్ సాధికారత, ఎలక్ట్రానిక్ గవర్నెన్స్ సేవలను పెంపొందించి, 'డిజిటల్ ఇండియా' కలను సాకారం చేయడం ప్రధాన లక్ష్యం. అలాగే ఇందులో భాగంగా బ్రాడ్‌బ్యాండ్ హైవేల ఏర్పాటు, అందరికీ అందుబాటులో మొబైల్ అనుసంధానత (3G, 4G లాంటివి), e-క్రాంతి సమాచార సాంకేతిక పరిజ్ఞానాలను అభివృద్ధి చేస్తారు. డిజిటల్ లాకర్ విధానం, My gov.in లాంటి ప్లాట్‌ఫాం, స్వచ్ఛ భారత్ యాప్, e-సంతకాలు, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు, స్కాలర్‌షిప్‌ల పోర్టళ్లు, డిజిటల్ ఇండియా ప్లాట్‌ఫాం, భారత్ నెట్ లాంటి ప్రాజెక్టులను అమలు చేస్తారు.

స్కిల్ ఇండియా

ఈ పథకాన్ని 2015 జులై 16 న ప్రారంభించారు. 2022 నాటికి వివిధ నైపుణ్యాల అభివృద్ధి ద్వారా సుమారు 40 కోట్ల ప్రజలను నిపుణులుగా తీర్చిదిద్దడం ప్రధాన ఉద్దేశం. భారతీయ యువతలోని సృజనాత్మకతను, నైపుణ్యాలను వెలికితీయడానికి తగిన అవకాశాలను కల్పించడం, వీటి అభివృద్ధికి తగిన రంగాలను ఎంపిక చేసి వాటిలో యువతను ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యం. ఇందులో భాగంగా వివిధ సంప్రదాయ వృత్తులు చేపట్టే నిపుణులకు తగిన శిక్షణ, సహాయం, తోడ్పాటు అందించడం, ఇటీవల అభివృద్ధి చెందుతున్న నిర్మాణ రియల్ ఎస్టేట్ రంగం, రవాణా, జౌళి, నగల తయారీ, బ్యాంకింగ్, టూరిజం లాంటి ఇతర రంగాల్లో నిపుణతను, వాటిలో ఉన్నవారికి నైపుణ్యాలను పెంపొందించేలా చర్యలు తీసుకుంటారు. అలాగే మన యువత నైపుణ్యాలు దేశీయంగానే కాకుండా అంతర్జాతీయ అవసరాలను తీర్చే విధంగా తీర్చిదిద్దడం, ముఖ్యంగా గ్రామీణ భారత నైపుణ్యం అనే బ్రాండ్ రూపకల్పన, కమ్యూనికేషన్, భాషా నైపుణ్యాలు, పాజిటివ్ థింకింగ్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, యాజమాన్య నైపుణ్యాలు, ప్రవర్తన, ఉద్యోగ నైపుణ్యాల పెంపుదల ధ్యేయంగా పెట్టుకున్నారు. ఈ నైపుణ్యాల సాధనకు తగిన కేస్‌స్టడీస్, బృందచర్చలు, సృజనాత్మకత గుర్తింపు, బ్రెయిన్ స్టార్మింగ్, లాంటివి ప్రోత్సహిస్తున్నారు.

దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ్ కౌసల్య యోజన

దీన్ని 2014 సెప్టెంబరు 25 న ప్రారంభించారు. గ్రామీణ పేద యువత నైపుణ్యాభివృద్ధి, ఉత్పాదక సామర్థ్యం, సమ్మిళిత వృద్ధి సాధించేలా చూడటం ప్రధాన ధ్యేయం. గ్రామీణ యువత నెలవారీ వేతనాలు పొందే విధంగా తగిన ఉపాధి కల్పించడం లక్ష్యం. 'అజీవిక' అనే పేదరిక నిర్మూలన మిషన్ అయిన జాతీయ గ్రామీణ లైవ్లీహుడ్ మిషన్‌లో భాగంగా దీన్ని అమలు చేస్తున్నారు.

ఉడాన్ పథకం

దీన్ని 2014 నవంబరు 14 న ప్రారంభించారు. బాలికల ఉన్నత సాంకేతిక విద్యకు తగిన మార్గాన్ని ఏర్పాటు చేసి, వారి సాధికారతను పెంపొందించే అభ్యసనా అవకాశాలను కల్పించడం ప్రధాన లక్ష్యం. ప్రతిభ కలిగిన బాలికలకు ఉపకార వేతనాలు అందించి, వారిని పాఠశాల విద్య నుంచి ఉన్నత సాంకేతిక విద్య వైపు ప్రోత్సహించడం ప్రధాన ధ్యేయం. పాఠశాల స్థాయిలో సీనియర్ సెకండరీ స్కూళ్లలో బాలికలకు తగిన ఆన్‌లైన్ సదుపాయాలతో గణితం, సైన్స్ సబ్జెక్టుల బోధన ద్వారా తగిన సామర్థ్యాలు కల్పిస్తారు.

ఉన్నత భారత్ అభియాన్

దీన్ని 2014 అక్టోబరు 31 న కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రారంభించింది. స్థానిక కమ్యూనిటీలకు తగిన అభివృద్ధి సాంకేతికతలను అందించడానికి, వాటిని జాతీయ సాంకేతిక సంస్థలు (NITs), భారత సాంకేతిక సంస్థలు (IITs), భారతీయ సైన్స్ విద్య పరిశోధన (IISERs) సంస్థలతో అనుసంధానించాలనేది ప్రధాన ధ్యేయం. గ్రామీణ భారతదేశ అవసరాలను తీర్చే విధంగా పరిశోధన, శిక్షణల ద్వారా ఉన్నత విద్యా సంస్థలను తీర్చిదిద్దడం, గ్రామీణ భారతంలో సైన్స్, ఇంజినీరింగ్, సాంకేతికత, మేనేజ్‌మెంట్ విభాగాల్లో విద్యా సంస్థలను అభివృద్ధి చేయడం ప్రధాన లక్ష్యం.

ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన

దీన్ని 2015 జులై 16 న ప్రారంభించారు. జాతీయ నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్ (NSDC) ద్వారా అమలయ్యే ఈ పథకాన్ని 14 వ ప్రవాసి భారతీయ దివస్ ప్రారంభోత్సవంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. భారతీయ యువతకు జీవనోపాధి పెంపుదలకు పారిశ్రామిక ఆధారిత నైపుణ్యాలను పెంపొందించడం, విదేశీ ఉపాధి పొందగోరే యువతకు తగిన నైపుణ్యాలను అందించడం ఈ పథకం ప్రధాన ధ్యేయం.

జాతీయ అప్రెంటీస్ ప్రమోషన్ పథకం

దీన్ని 2016 ఆగస్టు 19 న ప్రారంభించారు. 50 లక్షలకు పైగా యువతకు రూ. 10,000 కోట్లతో 2019-20 నాటికి అప్రెంటిస్ శిక్షణ కల్పించడం ప్రధాన ధ్యేయం. నిరుద్యోగ యువతకు ఉద్యోగం కల్పించే సంస్థలకు తగిన ప్రోత్సాహకాలు ఇస్తారు. సంస్థలిచ్చే స్టయిపండ్‌లో 25% వరకు (గరిష్ఠంగా రూ. 1500 వరకు) నేరుగా కేంద్రమే అందిస్తుంది.

విద్యాంజలి పథకం

దీన్ని 2016 జూన్‌లో ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సమాజ ప్రాతినిధ్యాన్ని పెంపొందించడం ప్రధాన ధ్యేయం. ఒకటో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు చదివే పిల్లలకు తగిన సహ పాఠ్యాంశ కార్యకలాపాలను అందించేందుకు రిటైర్డ్ ఉద్యోగులు, టీచర్లు, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు, రక్షణ రంగ రిటైర్డ్ ఉద్యోగులు, గృహిణులు, వృత్తి నిపుణులను వాలంటీర్లుగా ఆహ్వానిస్తూ తగిన కార్యకలాపాలను చేపట్టడం ప్రధాన లక్ష్యం. ఈ వాలంటీర్ల ద్వారా పిల్లలకు చదవడం, సృజనాత్మక రాత, పబ్లిక్ ప్రసంగాలు, నటన, కథలు రాయడం లాంటివి నేర్పించడం ప్రధాన ఉద్దేశం. పాఠశాలను యాప్ ద్వారా వాలంటీర్ల సంప్రదించే విధంగా యాప్ (App) రూపొందించడమే గాకుండా కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద (CSR) కార్పొరేట్ సంస్థలకు తగిన భాగస్వామ్యం కల్పించడం మరో విశేషం.

స్వయంప్రభ

దీన్ని 2016 జులై 18 న ప్రారంభించారు. ఉచిత ఆన్‌లైన్ విద్యను అందించే ఉద్దేశంతో దేశంలో ఉపాధ్యాయులు,

హృదయ్

హెరిటేజ్ సిటీ డెవలప్‌మెంట్ అండ్ అగ్మెంటేషన్ (Augmentation) యోజనను (హృదయ్) 2015 జూన్ 21 న ప్రారంభించారు. దీని కింద ప్రథమంగా ఎంపిక చేసిన 12 నగరాల్లో దాదాపు రూ.500 కోట్లతో మార్చి 2017 నాటికి పట్టణ ప్రణాళిక అర్థిక వృద్ధి సాధనతోపాటు ఉత్తమ వారసత్వ నగరాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతి, తెలంగాణలో వరంగల్ పట్టణాలను ఎంపిక చేశారు.

స్వయంప్రభ పథకం ఉద్దేశం ఏమిటి...?



రచయిత

దాడి నారాయణరావు

అసిస్టెంట్ ప్రొఫెసర్

విద్యార్థులు, పౌరులకు 32 డైరెక్ట్ టు హోమ్ (DTH) టెలివిజన్ ఛానల్స్ ద్వారా నాణ్యతతో కూడిన, ఉన్నతస్థాయి విద్యా ప్రమాణాలను అందించడం ప్రధాన ధ్యేయం. విద్యార్థులకు వీలైన సమయంలో నాలుగు గంటల నిడివి ఉన్న బోధనా విషయాలను రోజుకు ఆరుసార్లు ఛానెళ్ల ద్వారా ప్రసారం చేస్తారు. ఆర్ట్స్, సైన్స్, కామర్స్, సామాజిక శాస్త్రాలు, హ్యుమానిటీస్, ఇంజినీరింగ్, సాంకేతిక విద్య, న్యాయ, వైద్య, వ్యవసాయ రంగం లాంటి బహుళ విభాగాలకు సంబంధించిన కరికులమ్ ఆధారిత విషయాలను ఛానెల్స్ ప్రసారంలో పొందుపరుస్తారు. అలాగే పాఠశాల విద్య, అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్, బడిబయట పిల్లలు, ఉపాధ్యాయ విద్య, వృత్తి విద్యలను అభ్యసించే వారందరికీ దీని ద్వారా తగిన బోధన విషయాలను ప్రసారం చేస్తారు. ప్రస్తుతం ఆంగ్లంలో అందిస్తున్న ఈ ప్రసారాలను భవిష్యత్తులో ప్రాంతీయ భాషల్లో ప్రసారం చేసేందుకు కృషి చేస్తున్నారు.

ఆరోగ్యం, పారిశుద్ధ్య ఆధారిత పథకాలు

స్వచ్ఛ భారత్ అభియాన్

ఈ పథకాన్ని 2014 అక్టోబరు 2 న ప్రారంభించారు. మహాత్మాగాంధీ 'క్లీన్ అండ్ హైజీన్' ఆశయానికి అనుగుణంగా ప్రారంభించారు. 'క్లీన్ ఇండియా మిషన్'గా పేర్కొనే ఈ పథకం భారతీయ నగరాలు, పల్లెల్లో అంతటా ఒక ఉద్యమంలా స్వచ్ఛతను ప్రచారం చేయాలని సంకల్పించారు. ముఖ్యంగా మన దేశంలో ప్రధానంగా ఉన్న బహిరుభూమి (ఓపెన్ డెపికేషన్) అలవాటును నిర్మూలించి ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి ఉండేట్లు చేసి 2019 అక్టోబరు 2 నాటికి దేశమంతటా ఆ లక్ష్యాన్ని సాధించాలనేది ప్రధాన ఉద్దేశం. 2019 లో గాంధీ 150 వ జయంతి నాటికి మిలియన్ల 12 టాయిలెట్లను రూ. 1.96 లక్షల కోట్లతో నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

ఉపాధి, ఉద్యోగ, పేదరిక నిర్మూలన ఆధారిత పథకాలు

భారత్‌లో తయారీ (మేకిన్ ఇండియా)

ఈ పథకాన్ని 2014 సెప్టెంబరు 25 న ప్రారంభించారు. 25 రంగాల్లో వివిధ దేశీయ, బహుళ జాతి సంస్థల ద్వారా దేశంలోనే ఆయా ఉత్పత్తి జరిగేట్లు ప్రోత్సహించడం ప్రధాన ధ్యేయం. వీటి ద్వారా తగిన ఉద్యోగావకాశాల కల్పన మరో ప్రధాన లక్ష్యం. పర్యావరణానికి తక్కువ హాని కలిగించే విధంగా తగిన మూలధన, సాంకేతిక పెట్టుబడులను ఆకర్షించడం, నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా రూపొందిన ఉత్పత్తులకు భారతీయ బ్రాండు సృష్టించడం లక్ష్యం.

స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా

ఈ పథకాన్ని 2016 జనవరి 16 న ప్రారంభించారు. సులభతర వ్యాపారానికి తగిన 'అంకుర సంస్థలను' ప్రోత్సహించడం ప్రధాన ధ్యేయం. ఆన్‌లైన్ పోర్టల్, మొబైల్ అప్లికేషన్ సాయంతో స్వయం ధ్రువీకరణ ద్వారా అంకుర సంస్థలను నమోదు చేయొచ్చు వీటి కోసం 19 ప్రణాళికలు (plans) రూపొందించారు. అవి స్వయం ధ్రువీకరణ, స్టార్టప్ హబ్, యాప్ ద్వారా నమోదు, పేటెంట్‌ల రక్షణ రూ. 10,000 కోట్ల నిధి, నేషనల్ క్రెడిట్ గ్యారంటీ ట్రస్ట్ కంపెనీ, మూలధన లాభాల పన్ను లేకుండా చేయడం, 3 సంవత్సరాల వరకు ఆదాయపు పన్ను లేకుండా చేయడం, అధిక విలువ పెట్టుబడులకు పన్ను మినహాయింపు, ఇంక్యుబేటర్ల నిర్మాణాన్ని ప్రోత్సహించడం, అటల్ నవకల్పన మిషన్, 5 లక్షల స్కూళ్లలో తగిన స్టడీ ప్లాన్లు, రిసెర్చ్ పార్క్‌లు, బయోటెక్నాలజీ, స్కూళ్లలో నవకల్పన ఆధారిత పథకాలు, చట్టబద్ధ మద్దతు ప్రధానంగా పేర్కొన్నారు. ఈ ప్రణాళికలను సక్రమంగా అమలు చేయడం ద్వారా అంకుర సంస్థలను మరింత ప్రోత్సహించడం, అభివృద్ధి చేయడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు.

ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన

ఈ పథకాన్ని 2016 డిసెంబరు 16 న ప్రారంభించారు. పేదరిక సంక్షేమ పథకాలు మరింత సమర్థంగా అమలు చేయడానికి తగిన నిధులను సమకూర్చుకోవడానికి దీన్ని ప్రారంభించారు. ఆదాయపు పన్ను ఎగవేతదారులు మరోసారి తమ ఆదాయాన్ని చట్టబద్ధంగా ప్రకటించినప్పుడు 30% పన్ను, 10% పెనాల్టీ, పన్నుపై 33% సర్‌ఛార్జ్, ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ సెస్సు కలిపి విధిస్తారు. ఈ ఆదాయాన్ని నగదు లేదా డిపాజిట్ ద్వారా బ్యాంకు లేదా పోస్టాఫీసుల ద్వారా వెల్లడించవచ్చు వెల్లడించిన ఆదాయంలో 25% శూన్య వడ్డీతో నాలుగు సంవత్సరాల వరకు కచ్చితంగా డిపాజిట్ చేయాలి. దీని ద్వారా ప్రకటించిన ఆదాయాన్ని ఆ ఎసెస్‌మెంట్ ఇయర్‌లో ఆదాయపు పన్ను చట్టం ద్వారా ప్రకటించిన మొత్తం ఆదాయంలో కలపకూడదు. ఈ పథకం కింద ఆదాయం వెల్లడించినప్పుడు తదుపరి ఆదాయం రిటర్నులో 77.25% పన్ను విధిస్తారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు

1. రాష్ట్ర ప్రజలందరికీ ఆరోగ్య బీమా కల్పించే లక్ష్యంతో దారిద్ర్యరేఖకు ఎగువన ఉన్నవారి కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'ఆరోగ్య రక్ష' పథకాన్ని ఎప్పుడు ప్రారంభించింది?
   ఎ) 2014 జూన్ 8 బి) 2015 జనవరి 1
   సి) 2016 జనవరి1 డి) 2017 జనవరి 1

2. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో జాతీయ ఆహార భద్రత చట్టం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
   ఎ) 2013 నవంబరు బి) 2014 నవంబరు
   సి) 2015 నవంబరు డి) 2016 నవంబరు

3. 'స్వాస్థ్య విద్యావాహిని' పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎప్పుడు ప్రారంభించింది? (ఈ కార్యక్రమం ద్వారా పది నెలల పాటు ప్రతిరోజూ 446 వైద్య విద్యార్థుల బృందాలు గ్రామాల్లో పది లక్ష్యాలతో పర్యటించి, స్థానిక లకు పరిసరాల పరిశుభ్రత, అనారోగ్యాలబారిన పడకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తాయి.)
   ఎ) 2016 సెప్టెంబరు 24 బి) 2016 అక్టోబరు 24
   సి) 2016 నవంబరు 14 డి) 2016 డిసెంబరు 24

4. కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ్ సర్వేక్షణ్ కార్యక్రమాన్ని ఏ రోజున ప్రారంభించింది? (పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం, ఆరోగ్యకర జీవనశైలిని ప్రోత్సహించడం ద్వారా మరింత మెరుగైన ఆరోగ్యాన్ని సాధించాలనేది ఈ కార్యక్రమ లక్ష్యం.)
   ఎ) 2014 డిసెంబరు 29 బి) 2015 జనవరి 1
   సి) 2016 డిసెంబరు 29 డి) 2017 జనవరి 1

5. పేద హిందువులను తిరుమలతోపాటు ప్రముఖ ఆలయాలకు ఉచితంగా తీసుకువెళ్లేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం?
   ఎ) దివ్య దర్శనం బి) పుణ్య దర్శనం
   సి) ధర్మ దర్శనం డి) దైవ దర్శనం

6. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాలుగో విడత జన్మభూమి కార్యక్రమాన్ని 2017 లో ఎప్పుడు నిర్వహించింది?
   ఎ) జనవరి 2 - 11 బి) ఫిబ్రవరి 2 - 11
   సి) మార్చి 2 - 11 డి) ఏప్రిల్ 2 - 11

7. డిజిటల్ చెల్లింపుల కోసం కేంద్ర ప్రభుత్వం 'భీమ్' (బీహెచ్ఐఎం - భారత్ ఇంటర్‌ఫేస్ ఫర్ మనీ) మొబైల్ యాప్‌ను ఎప్పుడు ప్రారంభించింది?
   ఎ) 2016 సెప్టెంబరు 30 బి) 2016 అక్టోబరు 30
   సి) 2016 నవంబరు 30 డి) 2016 డిసెంబరు 30

8. స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ఎప్పుడు ప్రారంభించింది?
   ఎ) 2014 మే 26 బి) 2014 అక్టోబరు 2
   సి) 2015 అక్టోబరు 2 డి) 2016 అక్టోబరు 2

9. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అసంఘటిత రంగ కార్మికుల కోసం చంద్రన్న బీమా పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2016 అక్టోబరు 2 న ఎక్కడ ప్రారంభించారు?
   ఎ) విశాఖపట్నం బి) అనంతపురం
   సి) తిరుపతి డి) నెల్లూరు



e- National Agriculture Market (NAM)

10. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 8 రాష్ట్రాల్లోని 22 మార్కెట్లతో ఈ-నామ్ (ఎలక్ట్రానిక్ జాతీయ వ్యవసాయ మార్కెట్) పోర్టల్‌ను దిల్లీలో ప్రయోగాత్మకంగా ఎప్పుడు ప్రారంభించారు?
    ఎ) 2016 జనవరి 1 బి) 2016 ఏప్రిల్ 14
    సి) 2017 జనవరి 1 డి) 2017 ఏప్రిల్ 14

11. 'గ్రామ్ ఉదయ్ సే భారత్ ఉదయ్ అభియాన్' (గ్రామ స్వపరిపాలన కార్యక్రమాన్ని 2016 లో ఎవరి 125 వ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మధ్య ప్రదేశ్‌లోని మౌ గ్రామంలో ప్రారంభించారు?
    ఎ) డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బి) మహాత్మాగాంధీ
    సి) లాల్ బహదూర్ శాస్త్రి డి) వల్లభాయ్ పటేల్

12. దళిత, గిరిజన వర్గాల్లోని పారిశ్రామికవేత్తలకు తోడ్పాటు ఇచ్చేందుకు ఎంత మొత్తం ప్రారంభ పెట్టుబడితో జాతీయ ఎస్సీ/ ఎస్టీ హబ్‌ను ఏర్పాటు చేశారు?
    ఎ) రూ.390 కోట్లు బి) రూ.490 కోట్లు
    సి) రూ.590 కోట్లు డి) రూ.690 కోట్లు

★ జాతీయ వారసత్వ నగర అభివృద్ధి, పెంపుదల యోజన (హృదయ్) పథకం కింద తొలి దశలో దేశవ్యాప్తంగా ఎంపికైన 12 నగరాల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి స్థానం దక్కించుకున్న నగరం - అమరావతి

★ తమ ఉత్పత్తులను భారతదేశంలోనే తయారు చేసేలా బహుళజాతి కంపెనీలతోపాటు భారతీయ కంపెనీలను ప్రోత్సహించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమాన్ని 2014 సెప్టెంబరు 25 న దిల్లీలో ప్రారంభించింది.

★ రాష్ట్ర ప్రజలను డిజిటల్ ఆర్థిక అక్షరాస్యులుగా తీర్చిదిద్ది, వాళ్లను నగదు రహిత లావాదేవీలవైపు మళ్లించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం - మార్పు నేస్తం

★ ఎన్టీఆర్ వైద్య పరీక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 2016 జనవరి 1న ఏలూరులో ప్రారంభించారు.

గ్రూప్స్, సివిల్స్ ఇతర పోటీపరీక్షల ప్రత్యేక జనరల్ నాలెడ్జ్ వర్తమాన అంశాలు

ప్రజాసాధికార సర్వే ఎప్పుడు జరిగింది?

13. భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించే రీతిలో ప్రజల మధ్య మైత్రిని పెంపొందించడానికి ఉద్దేశించిన 'ఏక్ భారత్ - శ్రేష్ఠ భారత్' కార్యక్రమాన్ని 2016 లో ప్రధాని మోదీ ఎవరి జయంతి సందర్భంగా ప్రారంభించారు?
    ఎ) సర్దార్ వల్లభాయ్ పటేల్ బి) మహాత్మా గాంధీ
    సి) డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్
    డి) బాబూ జగ్జీవన్‌రామ్

14. కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.
    ఎ) స్టాండప్ ఇండియా పథకాన్ని ప్రధాని నరేంద్ర మోదీ 2016 ఏప్రిల్ 5 న నోయిడాలో ప్రారంభించారు.
    బి) దళిత నేత, మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఈ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది.
    సి) ఈ పథకం కింద ఎస్సీ, ఎస్టీలు, మహిళా వ్యాపారులకు ప్రతి బ్యాంకు శాఖ రూ.10 లక్షల నుంచి రూ.కోటి వరకు రుణాలు ఇవ్వాల్సి ఉంటుంది.
    డి) పైవన్నీ

15. ప్రజల జీవనోపాధిని మెరుగుపరిచేందుకు, ఆర్థిక, సామాజిక అసమానతలను రూపుమాపే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజాసాధికార సర్వేను ఏ రోజున చేపట్టింది?
    ఎ) 2014 జులై 8 బి) 2015 జులై 8
    సి) 2016 జులై 8 డి) 2017 జనవరి 1

16. ప్రసవ మరణాలను తగ్గించడానికి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పుల సంఖ్య పెంచడానికి ఉద్దేశించిన ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ యోజన (పీఎంఎస్ఎంఏవై) ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎప్పుడు ప్రారంభించింది?
    ఎ) 2016 జూన్ 9 బి) 2016 జులై 9
    సి) 2016 ఆగస్టు 9 డి) 2016 సెప్టెంబరు 9

17. దేశ పరిపాలన, అభివృద్ధిలో ప్రజల చురుకైన భాగస్వామ్యం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మైగవ్ పోర్టల్ (mygov.in) ను ఏ రోజున ప్రారంభించారు?
    ఎ) 2014 మే 26 బి) 2014 జూన్ 26
    సి) 2014 జులై 26 డి) 2014 ఆగస్టు 26

18. ప్రపంచవ్యాప్తంగా 73 దేశాల్లో అమల్లో ఉన్న డీఎన్ఏ సూచిక వ్యవస్థ (డీఎన్ఏ ఇండెక్స్ సిస్టమ్)ను భారత్‌లోనే తొలిసారిగా 2016 ఆగస్టులో ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?
    ఎ) తెలంగాణ బి) కర్ణాటక
    సి) కేరళ డి) ఆంధ్రప్రదేశ్

19. రాష్ట్రంలో తక్కువ ధరలకే మందులు అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏ పేరుతో జనరిక్ దుకాణాలను ప్రారంభించింది?
    ఎ) అన్న సంజీవని బి) చంద్రన్న సంజీవని
    సి) యోగ సంజీవని డి) ఆంధ్ర సంజీవని

20. ప్రజా వైద్యానికి ప్రస్తుతం స్థూల జాతీయ ఉత్పత్తి (జీడీపీ)లో 2 శాతం నిధులు కేటాయిస్తుండగా, జాతీయ ఆరోగ్య విధానం - 2017 ప్రకారం దాన్ని ఎంత శాతానికి పెంచారు?
    ఎ) 2.5% బి) 3% సి) 3.5% డి) 4%

21. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులకు 500 మీటర్ల లోపు మద్యం విక్రయాలపై నిషేధం విధిస్తూ సుప్రీం కోర్టు ఏ రోజున తీర్పు వెలువరించింది?
    ఎ) 2014 డిసెంబరు 15
    బి) 2015 డిసెంబరు 15
    సి) 2016 డిసెంబరు 15
    డి) 2017 జనవరి 1



అటల్ మిషన్ ఫర్ రెజువెనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫార్మేషన్ (అమృత్) పథకాన్ని ప్రధాని నరేంద్ర మోదీ 2015 జూన్ 25 న ప్రారంభించారు

22. వయసు ఆధారంగా వచ్చే వైకల్యాన్ని అధిగమించి వృద్ధులు సాధారణ జీవనం గడిపేలా సహకారం అందించాలనే లక్ష్యంతో కేంద్రం చేపట్టిన 'రాష్ట్రీయ వయోశ్రీ యోజన' పథకాన్ని దేశంలోనే తొలిసారిగా 2017 ఏప్రిల్ 1 న ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?
    ఎ) కర్ణాటక బి) గుజరాత్
    సి) ఆంధ్రప్రదేశ్ డి) ఉత్తర్ ప్రదేశ్

23. రూ.8 వేల కోట్ల వ్యయంతో 5 కోట్ల పేద కుటుంబాలకు ఉచితంగా వంట గ్యాస్‌ను అందించే ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన పథకాన్ని 2016 మే 1 న ప్రధాని నరేంద్ర మోదీ ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?
    ఎ) ఆంధ్రప్రదేశ్ బి) ఉత్తర్ ప్రదేశ్
    సి) మహారాష్ట్ర డి) మధ్యప్రదేశ్

24. పట్టణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యసేవల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 222 ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలను ఎప్పుడు ప్రారంభించింది?
    ఎ) 2017 జనవరి 1 బి) 2017 ఏప్రిల్ 7
    సి) 2017 జూన్ 2 డి) 2017 జూన్ 8

25. 'ప్రభుత్వ పనితీరు' పథకాలు, కార్యక్రమాల అమలుపై ప్రజలు తమ అభిప్రాయాలు, సూచనలు, సలహాలు, ఫిర్యాదులు నేరుగా ముఖ్యమంత్రికి తెలియజేసేందుకు వీలుగా రూపొందించిన 'ఏపీ సీఎం కనెక్ట్' యాప్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏ రోజున ప్రారంభించారు?
    ఎ) 2015 ఏప్రిల్ 14 బి) 2016 ఏప్రిల్ 14
    సి) 2017 ఏప్రిల్ 14 డి) 2016 అక్టోబరు 2

26. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినుల హాజరు శాతాన్ని పెంచేందుకు 2017 ఏప్రిల్ 17 న ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడలో ప్రారంభించిన నూతన పథకం ఏది? (ఈ పథకం అమల్లో భాగంగా తొలుత ప్రభుత్వ, ఎయిడెడ్, జడ్పీ, పురపాలక, ఆదర్శ పాఠశాలల్లోని తొమ్మిదో తరగతి విద్యార్థినులకు ఉచితంగా 1.82 లక్షల సైకిళ్లు పంపిణీ చేయనున్నట్లు సీఎం ప్రకటించారు.)
    ఎ) బడికొస్తా బి) చదువుకుంటా
    సి) పాఠశాల బాట డి) బడి బాట

27. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఎలా అమలవుతున్నాయి? లబ్ధిదారులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు? అనే అంశంపై ప్రజలు నేరుగా ఫిర్యాదు చేసేందుకు వీలుగా ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించిన మెగా కాల్ సెంటర్ పేరేంటి?
    ఎ) సమస్య - సమాధానం బి) పరిష్కార వేదిక
    సి) మీ ప్రభుత్వం - మీ కోసం డి) మీ కోసం

28. సామాన్య ప్రజలకు విమాన ప్రయాణం అందుబాటులోకి తెచ్చేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఉడాన్ పథకం కింద తొలి సర్వీసుగా ఏ విమానానికి 2017 ఏప్రిల్ 27 న ప్రధాని నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభించారు?
    ఎ) లఖ్‌నవూ - దిల్లీ బి) నాగ్‌పుర్ - దిల్లీ
    సి) సిమ్లా - దిల్లీ డి) వారణాసి - దిల్లీ

29. ఆపదలోని మహిళలకు అండగా నిలిచేందుకు ఆంధ్రప్రదేశ్ పోలీసులు రూపొందించిన మొబైల్ యాప్ ఏది?
    ఎ) రక్షణ బి) మేమున్నాం
    సి) మీ తోడుగా డి) అభయం

30. ఎన్టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణ కార్యక్రమంలో భాగంగా పేదలకు 2017 - 18, 2018 - 19 ఆర్థిక సంవత్సరాల్లో ఏడాదికి ఎన్ని లక్షల చొప్పున ఇళ్లను నిర్మించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది?
    ఎ) లక్ష బి) రెండు లక్షలు
    సి) మూడు లక్షలు డి) నాలుగు లక్షలు

31. వస్తు సేవల పన్ను (జీఎస్టీ) బిల్లును ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసనమండలి ఏ రోజున ఆమోదించాయి?
    ఎ) 2017 మార్చి 16 బి) 2017 ఏప్రిల్ 16
    సి) 2017 మే 16 డి) 2017 జూన్ 16

32. మాతా శిశు మరణాలను అరికట్టడమే ధ్యేయంగా ఒక్కొక్కరికీ రూ.6,000 చొప్పున ప్రసూతి సాయం అందించే 'మాతృత్వ లబ్ధి కార్యక్రమం' (ఇందిరాగాంధీ మాతృత్వ సహయోగ్ యోజన) ఏ రోజు నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది?
    ఎ) 2014 జనవరి 1 బి) 2015 జనవరి 1
    సి) 2016 జనవరి 1 డి) 2017 జనవరి 1

33. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించేందుకు, వారికి సత్వర ఉపశమనం కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించిన 'ప్రజలే ముందు' (పీపుల్స్ ఫస్ట్) కార్యక్రమానికి ఏ టోల్ ఫ్రీ నెంబరును కేటాయించారు?
    ఎ) 1000 బి) 1100 సి) 1200 డి) 1300

34. విదేశీ విద్యా దీవెన పథకంలో భాగంగా మొత్తం ఎంత మంది విద్యార్థులను ఈ ఏడాది ప్రభుత్వ ఉపకార వేతనాలతో విదేశాల్లో చదువుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంపిక చేసింది?
    ఎ) 412 బి) 512 సి) 612 డి)712

35. అంకుర భారత్ (స్టార్టప్ ఇండియా) పథకాన్ని 2016 జనవరి 16 న ప్రధాని నరేంద్ర మోదీ ఎక్కడ ప్రారంభించారు?
    ఎ) వారణాసి బి) అహ్మదాబాద్
    సి) దిల్లీ డి) కాన్పూర్

జవాబులు

1-డి	8-బి	15-సి	22-సి	29-డి
2-డి	9-సి	16-బి	23-బి	30-బి
3-డి	10-బి	17-సి	24-బి	31-సి
4-సి	11-ఎ	18-డి	25-సి	32-డి
5-ఎ	12-బి	19-ఎ	26-ఎ	33-బి
6-ఎ	13-ఎ	20-ఎ	27-బి	34-సి
7-డి	14-డి	21-బి	28-సి	35-సి.



రచయిత
- నీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

భారత్‌లో తొలి జలాంతర మెట్రో రైలు ఎక్కడ..?

రవాణా వ్యవస్థను దేశ ఆర్థికాభివృద్ధికి 'వెన్నెముక'గా భావిస్తారు. అలాంటి వ్యవస్థలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చోటు చేసుకుంటున్న ఇంజినీరింగ్ అద్భుతాలు, పర్యావరణహిత సాంకేతిక మార్పుల గురించి అభ్యర్థులు అత్యంత క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి.

రవాణా వ్యవస్థ

గొత్తార్డ్ బేస్ టన్నెల్, స్విట్జర్లాండ్

ప్రపంచంలో అత్యంత పొడవైన (57 కి.మీ.) రైల్వే సొరంగ మార్గం గొత్తార్డ్ బేస్ టన్నెల్. స్విట్జర్లాండ్‌లోని ఆల్ప్స్ పర్వతాల్లో ఉన్న గొత్తార్డ్ అనే కనుమ మీదుగా నిర్మించిన ఈ రైల్వే సొరంగ మార్గాన్ని 2016 డిసెంబరు 11న అధికారికంగా ప్రారంభించారు.

జోజిలా టన్నెల్, జమ్మూ కశ్మీర్

ఆసియాలో అత్యంత పొడవైన (14.2 కి.మీ.) బై డైరెక్షనల్ రోడ్డు సొరంగ మార్గమిది. జమ్మూ, కశ్మీర్ రాష్ట్రంలోని హిమాలయ పర్వతాల్లోని జోజిలా కనుమ మీదుగా నిర్మిస్తున్న ఈ రోడ్డు సొరంగ మార్గానికి 2018 మే 19న భారత ప్రధాని శంకుస్థాపన చేశారు. ఈ సొరంగ మార్గం జమ్మూ కశ్మీర్‌లోని శ్రీనగర్ - కార్గిల్ - లేహ్‌లను అనుసంధానిస్తుంది.



రచయిత

చల్లా నర్సింహారెడ్డి

విషయ నిపుణులు

చీనాబ్ వంతెన, జమ్మూ కశ్మీర్

ఇది ప్రపంచంలో అత్యంత ఎత్తైన (359 మీ.) 'రైల్వే వంతెన'. జమ్మూ కశ్మీర్ రాష్ట్రంలో చీనాబ్ నదిపై నిర్మిస్తున్న ఈ రైల్వే వంతెన ప్రపంచ వింతల్లో ఒకటైన ఈఫిల్ టవర్ కంటే 35 మీ. ఎక్కువ ఎత్తులో ఉండటం విశేషం.

సిగ్నేచర్ వంతెన, దిల్లీ

ఇది భారతదేశ మొట్టమొదటి సమరూపత లేని (అసమాన) 'తీగల ఆధారిత వంతెన'. దిల్లీలోని వజీరాబాద్, తూర్పు దిల్లీని అనుసంధానిస్తూ యమునా నదిపై నిర్మించిన ఈ 675 మీ. పొడవైన వంతెనను 2018 నవంబరు 4 న ప్రారంభించారు. ఈ వంతెన 'పైలాన్' దిల్లీలోనే అత్యంత ఎత్తైన నిర్మాణంగా గుర్తింపు పొందింది. దిల్లీలోని సుప్రసిద్ధ కుతుబ్‌మినార్ కంటే (73 మీ.) రెట్టింపు ఎత్తులో నిర్మించిన సిగ్నేచర్ వంతెన పైలాన్ (154 మీ.) ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది.

హాంకాంగ్ - యుహాయ్ - మకావ్ వంతెన, చైనా

ప్రపంచంలో అత్యంత పొడవైన (55 కి.మీ.) 'సముద్ర వంతెన' పెరల్ రివర్ డెల్టా పరిధిలోని హాంకాంగ్, యుహాయ్, మకావ్ అనే 3 ప్రాంతాలను అనుసంధానిస్తూ చైనా నిర్మించిన ఈ వంతెనను 2018 అక్టోబరు 23న అధికారికంగా ప్రారంభించారు.



హాంకాంగ్ - యుహాయ్ - మకావ్ వంతెన

టీఆర్‌టీ, టెట్ కమ్ టీఆర్‌టీ ప్రత్యేకం

జనరల్ నాలెడ్జ్

చార్‌ధామ్ మహామార్గ్ వికాస్ పరియోజన, ఉత్తరాఖండ్

ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని 4 పవిత్ర పుణ్యక్షేత్రాలైన బద్రీనాథ్, కేదార్‌నాథ్, గంగోత్రి, యమునోత్రిలను అనుసంధానిస్తూ భారత ప్రభుత్వం నిర్మిస్తున్న 'జాతీయ రహదారి మార్గాలను' చార్‌ధామ్ మహామార్గ్‌గా పిలుస్తారు. భారత ప్రధానమంత్రి 2016 డిసెంబరు 27న ఈ మహామార్గ్‌కి శంకుస్థాపన చేశారు.

అద్వైత సిద్ధాంతాన్ని ప్రబోధించిన ఆదిశంకరాచార్యుడి అభిప్రాయం ప్రకారం భారతదేశానికి 4 వైపులా నెలకొన్న 4 పవిత్ర పుణ్యక్షేత్రాలైన బద్రీనాథ్ (ఉత్తరాఖండ్), ద్వారక (గుజరాత్), పూరీ (ఒడిశా), రామేశ్వరం (తమిళనాడు)లను 'చార్‌ధామ్'గా పేర్కొంటారు. అంటే ఉత్తరాఖండ్‌లోని 4 పవిత్ర పుణ్యక్షేత్రాలను 'ఛోటా చార్‌ధామ్'గా భావించాల్సి ఉంటుంది.

దిల్లీ - మీరట్ ఎక్స్‌ప్రెస్ వే ఫేజ్-1

భారతదేశ మొట్టమొదటి 14 లైన్ల జాతీయ రహదారిని 2018 మే 27 న ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ జాతీయ రహదారి దేశ రాజధాని దిల్లీలోని నిజాముద్దీన్ వంతెన, ఉత్తర్ ప్రదేశ్‌లోని మీరట్‌లను అనుసంధానిస్తుంది.

కొచ్చి అంతర్జాతీయ విమానాశ్రయం, కేరళ

ఇది ప్రపంచ మొట్టమొదటి పూర్తిస్థాయి 'సౌరశక్తి' ఆధారిత అంతర్జాతీయ విమానాశ్రయంగా గుర్తింపు పొందింది. ఈ విమానాశ్రయానికి ఐక్యరాజ్యసమితి అత్యున్నత పర్యావరణ పురస్కారం 'చాంపియన్స్ ఆఫ్ ది ఎర్త్' అవార్డును 2018 సెప్టెంబరులో ప్రదానం చేశారు.

పాక్యోంగ్ విమానాశ్రయం, సిక్కిం

ఇది సిక్కిం 'తొలి' విమానాశ్రయం. ఈశాన్య భారతదేశంలో నిర్మించిన తొలి గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం కూడా ఇదే. భారతదేశ 100 వ విమానాశ్రయంగా గుర్తింపు పొందిన ఈ ఎయిర్‌పోర్టును భారత ప్రధాని 2018 సెప్టెంబరు 24 న ప్రారంభించారు. సిక్కిం రాష్ట్ర రాజధాని గాంగ్‌టక్‌కి సమీపంలోని పాక్యోంగ్ అనే ప్రాంతంలో దీన్ని నిర్మించారు.

రూర్కుగూడ విమానాశ్రయం, ఒడిశా

ఒడిశాలోని రూర్కుగూడలో నిర్మించిన ఈ విమానాశ్రయాన్ని భారత ప్రధాని 2018 సెప్టెంబరు 22 న ప్రారంభించారు. ఒడిశా రాష్ట్రానికి చెందిన "వీర్ సురేంద్ర సాయి" అనే గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడి గౌరవార్థం 2018 నవంబరులో భారత ప్రభుత్వం ఈ విమానాశ్రయం పేరును "వీర్ సురేంద్ర సాయి విమానాశ్రయం"గా మార్చింది.

భారతదేశ మొట్టమొదటి జీవ ఇంధన విమానం

స్పైస్‌జెట్ అనే ప్రైవేట్ విమానయాన సంస్థ భారతదేశ మొట్టమొదటి జీవ ఇంధన ఆధారిత విమానమైన "బాంబార్డియర్ Q 400" సర్వీసును 2018 ఆగస్టు 27 న ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్, దేశ రాజధాని దిల్లీ నగరాల మధ్య ప్రారంభించింది.

డెహ్రాడూన్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం (IIP) సంస్థ జీవ ఇంధనం (బయోడీజిల్) తయారీలో ముఖ్య పాత్ర పోషించింది. గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాలను నియంత్రించడం ద్వారా వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడంతోపాటు పర్యావరణాన్ని పరిరక్షించే ఉద్దేశంతో భారత ప్రభుత్వం జీవ ఇంధనం, సౌరశక్తిలాంటి సంప్రదాయేతర, నూతన, పునరుత్పాదక శక్తి ఉన్న ఇంధన వనరుల వినియోగాన్ని ప్రోత్సహిస్తోంది.

ఏవిక్ AG 600 విమానం, చైనా

ఇది ప్రపంచంలో అతిపెద్ద ఉభయచర విమానం. చైనా దీన్ని 2018 అక్టోబరు 20 న నీటిపై విజయవంతంగా పరీక్షించింది.

ఈస్టర్న్ పెరిఫెరల్ ఎక్స్‌ప్రెస్‌వే (EPE), వెస్టర్న్ పెరిఫెరల్ ఎక్స్‌ప్రెస్‌వే (WPE)

ప్రపంచంలోనే అత్యంత కాలుష్యపూరితమైన నగరాల్లో ఒకటైన 'దిల్లీ'లో కాలుష్యస్థాయిని తగ్గించేందుకు భారత ప్రభుత్వం దిల్లీ చుట్టూ రింగ్ రోడ్డు తరహాలో EPE, WPE పేరుతో 2 జాతీయ రహదారి మార్గాలను (270 కి.మీ.) నిర్మించింది. (EPE = 135 కి.మీ., WPE = 135 కి.మీ.)

హరియాణా రాష్ట్రంలోని కుండ్లీ, పల్వల్ అనే ప్రాంతాలను అనుసంధానిస్తూ దిల్లీ చుట్టూ నిర్మించిన ఈ రెండు జాతీయ రహదారి మార్గాల్లో 2018 మే 27 న EPE ని, 2018 నవంబరు 19 న WPE ని భారత ప్రధానమంత్రి ప్రారంభించారు.

ట్రాఫిక్‌ను మళ్లించడం ద్వారా కాలుష్య కోరల నుంచి దిల్లీని రక్షించేందుకు నిర్మించిన ఈ రెండు జాతీయ రహదారి మార్గాల్లో భారతదేశ మొట్టమొదటి పూర్తిస్థాయి "సౌరశక్తి" ఆధారిత జాతీయ రహదారి మార్గంగా 'EPE' గుర్తింపు పొందింది.

స్ట్రాటోలాంచ్ విమానం, అమెరికా

ఇది ప్రపంచంలో అతిపెద్ద 'విమానం'. దీన్ని అమెరికాకు చెందిన స్ట్రాటోలాంచ్ సిస్టమ్స్, స్కేల్డ్ కాంపోజిట్స్ సంస్థలు సంయుక్తంగా అభివృద్ధి చేస్తున్నాయి. గగనతలం నుంచి అంతరిక్ష ప్రయోగాలు నిర్వహించేందుకు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తున్న ఈ విమానాన్ని ఇప్పటికే పలుమార్లు విజయవంతంగా పరీక్షించారు.

హెలిటాక్సీ, బెంగళూరు

సకాలంలో అత్యంత త్వరితగతిన తమ గమ్యస్థానాన్ని చేరుకునేందుకు దేశచరిత్రలో తొలిసారిగా బెంగళూరు నగరంలో హెలిటాక్సీ పేరుతో హెలికాప్టర్ సేవలను 2018 మార్చి 5 న ప్రారంభించారు.

కొరడియా ఐలింట్ రైలు, జర్మనీ

ఇది ప్రపంచ మొట్టమొదటి "హైడ్రోజన్" ఇంధన ఆధారిత రైలు. దీన్ని 2018 సెప్టెంబరు 17 న జర్మనీలో ప్రారంభించారు. ఫ్రాన్స్‌కు చెందిన ఆల్‌స్టమ్ అనే సంస్థ ఈ రైలును తయారుచేసింది.

భారతదేశ మొట్టమొదటి బుల్లెట్ (హైస్పీడ్) రైలు ప్రాజెక్టు

జపాన్ దేశ సహాయంతో ముంబయి (మహారాష్ట్ర) - అహ్మదాబాద్ (గుజరాత్) నగరాల మధ్య నిర్మిస్తున్న ఈ బుల్లెట్ రైలు ప్రాజెక్టుకు భారత ప్రధాని నరేంద్ర మోదీ, జపాన్ ప్రధాని షింజో అబే సంయుక్తంగా 2017 సెప్టెంబరు 14 న అహ్మదాబాద్‌లో శంకుస్థాపన చేశారు.

జపాన్‌కు చెందిన జైకా అనే సంస్థ (JICA - జపాన్ ఇంటర్నేషనల్ కో ఆపరేషన్ ఏజెన్సీ) ఈ ప్రాజెక్టుకు ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది. హైదరాబాద్‌కి చెందిన ఆళ్ల చక్రధర్ 2018 లో ఈ బుల్లెట్ రైలు 'లోగో'ను (రైలింజన్ ఆకారంలో పరిగెడుతున్న చిరుతపులి) రూపొందించారు.

ప్రపంచ మొట్టమొదటి బుల్లెట్ రైలు, జపాన్

1964లో జపాన్‌లోని టోక్యో - ఒసాకా నగరాల మధ్య ప్రపంచ మొట్టమొదటి బుల్లెట్ రైలు 'షింకాన్సెన్'ను ప్రారంభించారు.

భారతదేశ మొట్టమొదటి సెమీ బుల్లెట్ (సెమీ హైస్పీడ్) రైలు

2016 ఏప్రిల్ 5 న దిల్లీ - ఆగ్రా నగరాల మధ్య భారతదేశ మొట్టమొదటి సెమీ బుల్లెట్ రైలు 'గతిమాన్ ఎక్స్‌ప్రెస్'ను ప్రారంభించారు. గంటకి 160 కి.మీ. గరిష్ఠ వేగంతో ప్రయాణించే ఈ రైలు ప్రస్తుతం మన దేశంలో అత్యంత వేగవంతమైన రైలుగా గుర్తింపు పొందింది.

కేలాంగ్ రైల్వే స్టేషన్, హిమాచల్‌ప్రదేశ్

బిలాస్‌పూర్ (హిమాచల్ ప్రదేశ్) - మనాలి - లేహ్ (జమ్మూ, కశ్మీర్) రైల్వే లైన్ మార్గంలో భారతదేశ తొలి 'భూగర్భ రైల్వే స్టేషన్' కేలాంగ్‌ను నిర్మిస్తున్నారు.

భారతదేశ తొలి 'జలాంతర' మెట్రో రైలు (అండర్ వాటర్ మెట్రో), కోల్‌కతా

పశ్చిమ బంగలోని కోల్‌కతా నగరంలో 'హుగ్లీ' నదిలో ఈ రైలు మార్గాన్ని నిర్మిస్తున్నారు.

బోగిబీల్ వంతెన, అసోం

భారతదేశంలో అత్యంత పొడవైన (4.94 కి.మీ.) 'రోడ్డు - కమ్ - రైల్వే - వంతెన' ఇది. వ్యూహాత్మకంగా ఎంతో ప్రాధాన్యం కలిగిన ఈ వంతెనను అసోంలో బ్రహ్మపుత్ర నదిపై నిర్మిస్తున్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయీ జయంతి సందర్భంగా 2018 డిసెంబరు 25న (జాతీయ సుపరిపాలన దినోత్సవం) దీన్ని ప్రారంభించనున్నారు. ఈ వంతెన అసోంలోని ధెమాజి, దిబ్రూగఢ్‌లను అనుసంధానిస్తుంది.



దుబ్రి - ఫుల్బరి వంతెన, అసోం

భారతదేశంలో అత్యంత పొడవైన 'నదీ వంతెన' (19.3 కి.మీ.) దుబ్రి - ఫుల్బరి. బ్రహ్మపుత్ర నదిపై నిర్మాణంలో ఉన్న ఈ వంతెన అసోంలోని దుబ్రి, మేఘాలయాలోని ఫుల్బరి ప్రాంతాలను కలుపుతుంది.

ధోలా - సదియా వంతెన లేదా భూపేన్ హజారికా సేతు, అసోం

ఇది ప్రస్తుతం భారతదేశంలో అత్యంత పొడవైన (9.15 కి.మీ.) 'నదీ వంతెన'. బ్రహ్మపుత్ర ఉపనది లోహిత్ నదిపై నిర్మించిన ఈ వంతెన అసోంలోని ధోలా, సదియా ప్రాంతాలను అనుసంధానిస్తుంది. యుద్ధ ట్యాంక్‌లు ప్రయాణించగలిగే సామర్థ్యం ఉన్న ఈ వంతెనను భారత ప్రధాని నరేంద్ర మోదీ 2017 మే 26 న ప్రారంభించారు. అసోం, అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలను కలిపే ఈ వంతెనకు అసోంకి చెందిన ప్రముఖ సంగీత కారుడు, నేపథ్యగాయకుడు, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, దివంగత 'భూపేన్ హజారికా' గౌరవార్థం ఆయన పేరు పెట్టారు.

భారతదేశంలో తొలి యూనివర్సిటీ ఎక్కడ ఏర్పాటైంది?

జనరల్ నాలెడ్జ్

- 'ఆక్సియోలజీ' అంటే? - విలువలను అధ్యయనం చేసే శాస్త్రం
- భారత్‌లో పొడవైన తీరరేఖ గల రాష్ట్రం? - గుజరాత్
- బీడ్ల పుట్టినపుడు ఇచ్చే వ్యాధి నిరోధక టీకా ఏమిటి? - బి.సి.జి.
- చిత్రావతి దేని ఉపనది? - పెన్నా
- ఏపీ శాసనసభలో షెడ్యూల్డ్ కులాల వారికి కేటాయించిన నియోజకవర్గాలు ఎన్ని? - 29
- పాకిస్థాన్ అనే పేరును రూపొందించినవారు? - చౌదరీ రెహ్మత్ అలీ
- ఇస్రో ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది? - బెంగళూరు
- బౌద్ధుల కాలంలో బోధనా మాధ్యమం? - పాళీ, ప్రాకృతం
- ఆర్టెంటీనా కరెన్సీ? - పెసో
- అతి చిన్న ఖండం? - ఆస్ట్రేలియా
- విద్యుత్ బల్బుల్లో నింపే వాయువు? - నైట్రోజన్
- రజత విప్లవం దేనికి సంబంధించింది? - గుడ్లు, పౌల్ట్రీ ఉత్పత్తులకు
- ప్రస్తుతం అత్యధిక అసెంబ్లీ స్థానాలు ఉన్న రాష్ట్రం? - ఉత్తరప్రదేశ్
- గోవా రాష్ట్రం ఎప్పుడు ఏర్పాటైంది? - 1987
- ఆంధ్రప్రదేశ్‌లో బ్రహ్మసమాజాన్ని ఎవరు స్థాపించారు? - కందుకూరి వీరేశలింగం
- మహాత్మాగాంధీ, గుజరాతీ భాషలో స్థాపించిన పత్రిక ఏది? - నవజీవన్
- కృష్ణా నది, పడమటి కనుమల్లో ఎక్కడ పుట్టింది? - మహాబలేశ్వర్
- మేఘాలయలోని గోరో కొండలు ఏ పంటకు ప్రసిద్ధి? - రబ్బరు
- భారత్‌లో హరిత విప్లవం ప్రవేశ పెట్టిన రాష్ట్రాలు? - పంజాబ్, హర్యానా
- హిరణ్య గర్భ అనే సంస్కార విధిని నిర్వహించింది? - దంతి దుర్గుడు
- 'రామదండు' అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసినవారు? - దుగ్గిరాల గోపాలకృష్ణయ్య
- భారత రాజ్యాంగంలోని షెడ్యూళ్ల సంఖ్య ? - 12
- కైగా న్యూక్లియర్ ప్లాంట్ ఏ రాష్ట్రంలో ఉంది? - కర్ణాటక
- 'దీనబంధు'గా ఎవరిని పిలుస్తారు? - సి.ఎఫ్. ఆండ్రూస్
- భారత్‌లో ప్రాజెక్ట్ టైగర్ ప్రారంభించిన సంవత్సరం? - 1973
- యునెస్కో కేంద్ర కార్యాలయం గల నగరం? - ప్యారిస్
- ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో గల విధాన పరిషత్ సభ్యులు ఎంతమంది? - 58
- గాలి వేగాన్ని కొలిచే పరికరం? - అనిమోమీటర్
- కృత్రిమ వర్షాల కోసం వాడే రసాయనం? - సిల్వర్ అయోడైడ్
- కేరళ రాష్ట్రంలో ఉన్న పుదుచ్చేరి భాగం? - మాహె
- మానవ శరీరంలో విటమిన్ డి ని తయారు చేసేది? - చర్మం
- స్వాభావిక ఉపగ్రహాలు లేని గ్రహం? - బుధుడు
- 'పాలపిట్ట' రాష్ట్రపక్షిగా గల రాష్ట్రాలు? - ఒడిశా, కర్ణాటక, తెలంగాణ
- ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పక్షి? - రామచిలక
- డైనమైట్‌ను కనుగొన్నవారు? - ఆల్‌ఫ్రెడ్ నోబెల్
- ఇండియా పోస్ట్ హెల్ప్ సెంటర్ నంబర్ ఏది? - 1924
- స్వతంత్ర భారత లోక్‌సభ మొదటి స్పీకర్ ఎవరు? - గణేష్ వాసుదేవ మౌలాంకర్
- భారతదేశ ఎన్నికల సంఘం ఏర్పాటైన సంవత్సరం? - 1950
- హాకీ కోసం నిర్మించిన శివాజీ స్టేడియం ఎక్కడ ఉంది? - న్యూఢిల్లీ
- భారత్, పాక్‌ల మధ్య సరిహద్దు రేఖ ఏది? - రాడ్‌క్లిఫ్
- వేదకాలంలో అత్యధిక విద్య పొందిన మహిళలకు ఇచ్చిన పేరు? - బ్రహ్మవాదిని
- ప్రపంచంలో పొడవైన నది? - నైలు
- ఫ్రాన్స్ రాజధాని ఏది? - పారిస్

గ్రూప్స్, సివిల్స్ ఇతర పోటీపరీక్షల ప్రత్యేకం జనరల్ నాలెడ్జ్ వర్తమాన అంశాలు

- కుటుంబ నియంత్రణ అమలుపరచిన తొలి దేశం? - భారత్
- న్యుమోనియా వల్ల ప్రభావితమయ్యే అవయవం? - ఊపిరితిత్తులు
- దేశంలో ఒకే ఒక నదీ ఆధార ఓడరేవు? - కోల్‌కతా
- శరదృతువులో వచ్చే పండుగలు? - దసరా, దీపావళి
- ఆదిమానవులు నివశించిన రాతి గుహ బీం బేడ్కా ఎక్కడ ఉంది? - మధ్యప్రదేశ్
- పరశ్రావ్యం, ధ్వనులను ఉపయోగించి భావ వ్యక్తీకరణ చేసుకొనే జంతువులు ఏవి? - ఖడ్గమృగాలు
- రసాయనిక ఎరువులు, పురుగు మందులు నిషేధించిన తొలి రాష్ట్రం? - సిక్కిం
- భూమిలో ఎంత లోతు వరకు మనకు నల్ల రేగడి కనిపిస్తుంది? - 15 అడుగులు
- భారతదేశ సుగంధ ద్రవ్యాల తోట ఏది? - కేరళ
- సోయాబీన్ ఎక్కువ ఉత్పత్తి చేసే రాష్ట్రం? - మధ్యప్రదేశ్
- 'ది గాడ్ ఆఫ్ స్మాల్ థింగ్స్' పుస్తక రచయిత్రి? - అరుంధతీ రాయ్
- రాగూర్ రచించిన గీతాంజలిలో ఉన్న గేయాలు? -157
- ప్రపంచవ్యాప్తంగా రాత్రి, పగలు సమానంగా ఉండే రోజు ఏది? - సెప్టెంబరు 23
- భారత జాతీయ జలావరణ జంతువు? - డాల్ఫిన్
- భారతదేశంలో తొలి యూనివర్సిటీ ఎక్కడ ఏర్పాటైంది? - కలకత్తా
- కేంద్ర ఆహార సాంకేతిక పరిశోధనా సంస్థ ఎక్కడ ఉంది? - మైసూర్
- ఇండియాలో వన్య మృగ కేంద్రం ఎక్కడ ఉంది? - డెహ్రాడూన్
- 'దూ ఆర్ డై' అనే నినాదాన్ని ఏ ఉద్యమ కాలంలో ఇచ్చారు? - క్విట్ ఇండియా ఉద్యమ కాలం
- ఈశాన్య రుతుపవనాలకు గల మరో పేరు? - శీతాకాల రుతుపవనాలు
- భారత్‌లో స్పీడ్ పోస్ట్ సర్వీస్ ఎప్పుడు ప్రారంభమైంది? - 1986
- పద్మ అవార్డులోని కేటగిరీల సంఖ్య? - 3
- వన్డేల్లో డబుల్ సెంచరీ చేసిన మొదటి ఆటగాడు? - సచిన్ టెండూల్కర్



- ప్రపంచంలో అతిపెద్ద ఉష్ణ ఎడారి ఏది? - సహారా
- బెనారస్ హిందూ వర్సిటీ స్థాపించిన సంవత్సరం? - 1916
- అమెరికా సంయుక్త రాష్ట్రాల రాజధాని నగరం? - వాషింగ్టన్ డీసీ
- ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్‌ను ఎప్పుడు ప్రారంభించారు? - 2018 సెప్టెంబరు 23
- 'నచికేతుని కథ' ఏ పుస్తకంలోనిది? - కఠోపనిషత్
- థార్ ఎడారి అధికంగా విస్తరించి ఉన్న ప్రాంతం? - పశ్చిమ రాజస్థాన్
- వీర శైవ ఉద్యమ నేపథ్యంలో ఏర్పడిన కళ? - బుర్రకథ
- లాల్ బహదూర్ శాస్త్రి దేశ ప్రధానమంత్రిగా పనిచేసిన కాలం? - 1964 - 1966
- సాధారణంగా మహాసముద్రాల ఉష్ణోగ్రత ఎంత? - మైనస్ రెండు డిగ్రీల సెంటీగ్రేడ్ నుంచి 29 డిగ్రీల సెంటీగ్రేడ్
- భారత కమ్యూనిస్ట్ పార్టీ ఎప్పుడు ఏర్పడింది? - 1920
- పోర్చుగల్ రాజధాని? - లిస్బన్
- యుఎస్ఏ అధ్యక్షునిగా దీర్ఘకాలం పనిచేసినవారు? - ఫ్రాంక్లిన్ రూజ్‌వెల్ట్



జంగా వంశీ కృష్ణ
సబ్జెక్టు నిపుణులు

- భారతదేశపు అత్యంత పొడవైన రోడ్ కం రైల్ బ్రిడ్జ్‌ని ఏ నదిపై నిర్మించారు? - బ్రహ్మపుత్ర
- ఎంఎస్‌పి విస్తరణ రూపం ఏది? - మినిమమ్ సపోర్ట్ ప్రైస్
- ఇ-చుష్షి సాఫ్ట్‌వేర్ ఉపయోగిస్తున్న కేంద్రమంత్రిత్వ శాఖ ఏది? - రైల్వే శాఖ
- కడుపులో మంట నుంచి ఉపశమనం పొందే పదార్థాన్ని ఏమంటారు? - మిల్క్ ఆఫ్ మెగ్నీషియా
- 2011 జనాభా లెక్కల ప్రకారం అత్యధిక లింగ నిష్పత్తి గల రాష్ట్రం? - కేరళ
- సత్యార్థ ప్రకాశ్ పుస్తకాన్ని రచించినవారు? - స్వామి దయానంద సరస్వతి
- కంటిలో ప్రతిబింబం ఏర్పడడానికి పట్టే సమయం? - 0.1 సెకన్
- ముక్కు గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని ఏమంటారు? - రైనాలజీ
- వాయునాళ వ్యవస్థ ఉన్న జీవికి ఉదాహరణ? - బొద్దింక
- సువర్ణ రేఖ అనే బహుళార్థ సాధక ప్రాజెక్టు ఉన్న రాష్ట్రం? - జార్ఖండ్
- మొదటి ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్? - కె.సి. నియోగి
- జనపనార ఎగుమతుల్లో మొదటి స్థానంలో ఉన్న దేశం? - బంగ్లాదేశ్
- పశ్చిమ కనుమలు వ్యాపించని రాష్ట్రం? - ఒడిశా
- సంగమ వాఙ్మయం ఏ భాషకు చెందింది? - తమిళం
- క్రీ.శ.1420లో విజయనగర రాజ్యాన్ని సందర్శించిన ఇటలీ యాత్రికుడు? - నికోలోకాంటి
- బెంగాల్ కరవు సంభవించిన కాలం ఏది? - 1943 - 45
- ప్రపంచంలో అతి చిన్న పక్షి? - హమ్మింగ్ బర్డ్
- జన్యుశాస్త్ర పితామహుడు ఎవరు? - గ్రెగర్ జాన్ మెండల్
- లాల్ బహదూర్ శాస్త్రి విమానాశ్రయం ఉన్న నగరం? - వారణాసి
- 1819లో అజంతా గుహలను కనుగొన్నవారు? - జాన్ స్మిత్
- 'పయోలీ ఎక్స్‌ప్రెస్' అని పిలిచే క్రీడాకారిణి? - పి.టి. ఉష
- 'డార్క్ రూం' పుస్తక రచయిత? - ఆర్.కె. నారాయణన్
- భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 17 దేనికి సంబంధించింది? - అంటరానితనం నిర్మూలన
- ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో మొత్తం ఎన్ని బిల్లులకు ఆమోదం లభించింది? - 22
- అంతర్జాతీయ మానవ సంభీభవ దినోత్సవాన్ని ఏ రోజున జరుపుకుంటారు? - డిసెంబరు 20
- సనా మారిన్ ఇటీవల ఏ దేశ మహిళా ప్రధానమంత్రిగా నియమితులయ్యారు? - ఫిన్‌లాండ్

బర్డ్‌మ్యాన్ ఆఫ్ ఇండియా.. ఎవరు?

టెట్ కమ్ టీఆర్‌టీలో జనరల్ నాలెడ్జ్ కామన్‌గా ఉంది. సబ్జెక్ట్, కరెంట్ అఫైర్స్ ఆధారిత జీకే నుంచి ప్రశ్నలు అడుగుతున్నారు. దీని అధ్యయనంలో భాగంగా అభ్యర్థులు జాతీయ పార్కులు, పక్షి సంరక్షణా కేంద్రాలు, వన్య ప్రాణుల అభయారణ్యాలు తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలి.

పర్యావరణం

జనరల్ నాలెడ్జ్‌కి సంబంధించి తెలుసుకోవాల్సిన అంశాలు.

1. జాతీయ పార్కులు
2. జూ పార్కులు
3. పక్షి సంరక్షణా కేంద్రాలు
4. వన్యప్రాణుల అభయారణ్యాలు (వైల్డ్‌లైఫ్ శాంక్చురీస్)
5. టైగర్ రిజర్వ్‌లు

★ 1973లో ప్రారంభించిన 'ప్రాజెక్ట్ టైగర్' అనే కార్యక్రమం కింద దేశవ్యాప్తంగా పులుల సంరక్షణ కోసం టైగర్ రిజర్వ్‌లను ఏర్పాటు చేస్తున్నారు.

★ ప్రస్తుతం మన దేశంలోని మొత్తం టైగర్ రిజర్వ్‌ల సంఖ్య 50. కమ్లాంగ్, అరుణాచల్ ప్రదేశ్ 50వది.

6. ఎలిఫెంట్ రిజర్వ్‌లు

★ 1992లో ప్రారంభించిన 'ప్రాజెక్ట్ ఎలిఫెంట్' అనే కార్యక్రమం కింద దేశవ్యాప్తంగా ఏనుగుల సంరక్షణ కోసం ఎలిఫెంట్ రిజర్వ్‌లను ఏర్పాటు చేస్తున్నారు.

7. బయోస్ఫియర్ రిజర్వ్‌లు (జీవావరణ ప్రాంతాలు)

★ ప్రస్తుతం మన దేశంలోని మొత్తం బయోస్ఫియర్ రిజర్వ్‌ల సంఖ్య 18. 18వది పన్నా (మధ్యప్రదేశ్)లో ఉంది.

8. చిత్తడి నేలలు (వెట్ ల్యాండ్స్)

★ అనేక రకాల జీవ జాతులకు ప్రధానంగా పక్షులకు ఆవాసంగా ఉంటాయి.



రచయిత

చల్లా నరసింహా రెడ్డి
విషయ నిపుణులు

9. కోరల్ రీఫ్స్ (ప్రవాళ భిత్తికలు లేదా పగడపు దిబ్బలు)

★ సముద్ర అంతర్భాగంలో అనేక రకాల జీవ జాతులు ఉంటాయి.

10. బయోడైవర్సిటీ 'హాట్‌స్పాట్స్' (జీవవైవిధ్య హాట్ స్పాట్స్)

★ ఒకప్పుడు అనేక రకాల వృక్ష, జంతు జాతులను కలిగి ఉండి అత్యధిక జీవవైవిధ్యతతో ఉండేవి. మానవ ప్రమేయం వల్ల సహజ ఆవాసాలు గణనీయమైన మార్పులకు లోనవుతూ ప్రస్తుతం అంతరించిపోయే, ప్రాణాపాయ స్థితిలో ఉన్న అనేక జీవ జాతులను కలిగి ఉన్న ప్రాంతాలను 'హాట్‌స్పాట్స్'గా పేర్కొంటారు.

11. మడ అడవులు ('మాంగ్రూవ్ ఫారెస్ట్స్)

★ నదులు సముద్రాల్లో కలిసే చోట అంటే తీర ప్రాంతాల్లో సహజసిద్ధంగా పెరిగే అడవులను మడ అడవులుగా పిలుస్తారు.

★ తుపాను, సునామీ లాంటి ప్రకృతి విపత్తుల నుంచి తీర ప్రాంతాలను కాపాడే 'సహజ రక్షణ వ్యవస్థలు'గా మడ అడవులను పేర్కొంటారు.

ముఖ్యమైన పక్షి సంరక్షణ కేంద్రాలు

1. భరత్‌పూర్	-	రాజస్థాన్
2. నేలపట్టు	-	నెల్లూరు (ఆంధ్రప్రదేశ్)
3. రంగనతిట్టు	-	కర్ణాటక
4. వెట్టంగూడి	-	తమిళనాడు
5. వేదంతగళ్	-	తమిళనాడు
6. ఫ్లెమింగో కాలనీ	-	గుజరాత్
7. సుల్తాన్‌పూర్	-	హరియాణా
8. సలీం అలీ	-	గోవా
9. తట్టేకడ్	-	కేరళ



విశిష్టమైన లక్షణాలు ఉన్న జాతీయ పార్కులు - సంరక్షణా కేంద్రాలు

1. **జిమ్ కార్బెట్ జాతీయ పార్కు – ఉత్తరాఖండ్**

★ భారతదేశ మొదటి జాతీయ పార్కు

★ బ్రిటిష్‌వారి హయాంలో 1936లో ఏర్పాటు చేసిన ఈ జాతీయ పార్కు పాతపేరు 'హైలీ జాతీయ పార్కు'.

★ బ్రిటన్‌కు చెందిన వేటగాడు, సంరక్షకుడు జిమ్ కార్బెట్. ఇతడి పేరుమీదే ఈ పార్కుకు జిమ్ కార్బెట్ జాతీయ పార్కు అని పేరు పెట్టారు.

★ యునైటెడ్ ప్రావిన్సెస్ (UP) గవర్నర్‌గా పనిచేసిన బ్రిటన్ దేశస్థుడు విలియం మాల్కం హైలీ.

★ ఈ జాతీయ పార్కు 'రాయల్ బెంగాల్ టైగర్స్'కి ప్రసిద్ధిగాంచింది.

2. **కీబుల్ లామ్‌జావో జాతీయ పార్కు, మణిపూర్**

★ ప్రపంచంలో 'తేలియాడే' ఏకైక జాతీయ పార్కుగా ప్రసిద్ధిచెందింది.

★ తేలియాడే సరస్సుగా ప్రసిద్ధిగాంచిన మణిపూర్‌లోని లోక్‌తక్ సరస్సులో ఈ పార్కు ఉంది.

3. **కజిరంగా జాతీయ పార్కు, అసోం**

★ ఒంటి కొమ్ము ఖడ్గమృగాలకి (రైనో) ప్రసిద్ధిగాంచింది.

4. **నందన్‌కానన్ జూ పార్కు, ఒడిశా**

★ తెల్ల పులులకు ప్రసిద్ధిగాంచింది.

5. **బీతర్‌కనికా జాతీయ పార్కు, ఒడిశా**

★ మొసళ్ల సంరక్షణా కేంద్రంగా ప్రసిద్ధిగాంచింది.

★ బీతర్‌కనికా మడ అడవులు ఒడిశాలో ఉన్నాయి.

6. **గహిర్‌మాతా మెరైన్ సంరక్షణా కేంద్రం, ఒడిశా**

★ ఆలివ్ రిడ్లే సముద్రపు తాబేళ్ల సంరక్షణా కేంద్రంగా ప్రసిద్ధిగాంచింది.

★ సంతానోత్పత్తి కోసం ఆలివ్ రిడ్లే సముద్రపు తాబేళ్లు ఒడిశాలోని గహిర్‌మాతా బీచ్‌కి వచ్చే సమయంలో ఒడిశా రాష్ట్ర ప్రభుత్వం సముద్రంపై చేపల వేటను నిషేధిస్తుంది.

7. **విక్రమశిల గాంగెటిక్ డాల్ఫిన్ సంరక్షణా కేంద్రం, బిహార్**

★ గంగానది 'డాల్ఫిన్‌ల' సంరక్షణా కేంద్రంగా ప్రసిద్ధిగాంచింది.

★ జాతీయ డాల్ఫిన్ పరిశోధన కేంద్రాన్ని బిహార్‌లోని పట్నా యూనివర్సిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని 2018, అక్టోబరులో నిర్ణయించారు.

★ ఆసియాలోనే మొదటి డాల్ఫిన్ పరిశోధన కేంద్రంగా ఇది గుర్తింపు పొందనుంది.

8. **గిర్ జాతీయ పార్కు, గుజరాత్**

★ ఆసియా సింహాలకు ప్రసిద్ధిచెందింది.

9. **ఘనా జాతీయ పార్కు, రాజస్థాన్**

★ పక్షులకు ప్రసిద్ధిగాంచింది.

★ దీన్నే భరత్‌పూర్ లేదా కియోలడియో లేదా కేవ్‌లాదేవ్ జాతీయ పార్కు అని కూడా అంటారు.

★ ప్రముఖ ఆర్నిథాలజిస్టు, పక్షి శాస్త్రవేత్త డాక్టర్ సలీం అలీ చేసిన కృషి మేరకు ఈ జాతీయ పార్కుని నెలకొల్పారు.

10. **డాక్టర్ సలీం అలీ**

★ ఈయన 'బర్డ్‌మ్యాన్ ఆఫ్ ఇండియా'గా పేరొందారు.

★ ఆత్మకథ The fall of a Sparrow.

★ సలీం అలీ జాతీయ పార్కు జమ్మూ కశ్మీర్‌లో ఉంది.

★ సలీం అలీ పక్షి సంరక్షణా కేంద్రం గోవాలో ఉంది.

టెట్ కమ్ టీఆర్‌టీ ప్రత్యేకం
జనరల్ నాలెడ్జ్

రామ్సులస్ విటేకర్



★ అమెరికా దేశస్థుడు, ప్రముఖ హెర్పటాలజిస్టు, వన్యప్రాణి సంరక్షకుడు.

★ సరీసృపాల పరిశోధన, సంరక్షణకు ఎనలేని కృషిచేసినందుకు భారత రాష్ట్రపతి ఈయనను 2018లో పద్మశ్రీ అవార్డుతో సత్కరించారు.

★ ఈయన 'స్నేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా పేరు పొందారు.

★ ఈయన చేసిన విశేషమైన కృషి వల్ల గిండీ జాతీయ పార్కులో ప్రత్యేకంగా 'చెన్నై స్నేక్ పార్కు'ని, 'మద్రాస్ క్రొకొడైల్ బ్యాంక్ ట్రస్ట్ అండ్ సెంటర్ ఫర్ హెర్పటాలజీ'ని నెలకొల్పారు.

★ సరీసృపాల గురించి అధ్యయనం చేసే శాస్త్రం 'హెర్పటాలజీ'.

★ సర్పాల (పాముల) గురించి అధ్యయనం చేసే శాస్త్రం 'ఓఫియాలజీ'.

★ 'సలీం అలీ సెంటర్ ఫర్ ఆర్నిథాలజీ అండ్ నేచురల్ హిస్టరీ' అనే పక్షి పరిశోధన కేంద్రం తమిళనాడులోని కోయంబత్తూరులో ఉంది.

★ పక్షుల గురించి అధ్యయనం చేసే శాస్త్రం 'ఆర్నిథాలజీ'.

11. **మహావీర్ హరిణ వనస్థలి జాతీయ పార్కు, హైదరాబాద్ (తెలంగాణ)**

★ జింకలకు ప్రసిద్ధి.

12. **రోళ్లపాడు వన్యప్రాణి సంరక్షణా కేంద్రం, కర్నూల్ (ఆంధ్రప్రదేశ్)**

★ అంతరించిపోయే స్థితికి చేరుకున్న అత్యంత అరుదైన పక్షి బట్టమేకల పిట్టకి ఈ కేంద్రం ప్రధాన ఆవాసంగా ఉంది.

13. **శ్రీ లంకమల్లేశ్వర వన్యప్రాణి సంరక్షణా కేంద్రం, వై.ఎస్.ఆర్ కడప (ఆంధ్రప్రదేశ్)**

★ ప్రపంచంలోనే అత్యంత అరుదైన పక్షిగా భావించే అంతరించిపోయే స్థితిలో ఉన్న కలివికోడి అనే పక్షికి ఈ కేంద్రం ప్రధాన ఆవాసంగా ఉంది.

14. **సైలెంట్ వ్యాలీ లేదా నిశ్శబ్ద లోయ జాతీయ పార్కు, కేరళ**

★ సింహ తోక కోతులకు ప్రసిద్ధిచెందింది.

15. **వ్యాలీ ఆఫ్ ఫ్లవర్స్ జాతీయ పార్కు, ఉత్తరాఖండ్**

★ పూలకు ప్రసిద్ధిగాంచింది.

16. **బన్నేర్‌ఘట్టా జాతీయ పార్కు, బెంగళూరు**

★ బెంగళూరు నగరానికి సమీపంలో ఉన్న ఈ పార్కు సీతాకోకచిలుకలకు ప్రసిద్ధిగాంచింది.

★ భారతదేశ మొదటి బటర్‌ఫ్లై పార్కుని ఇక్కడే నెలకొల్పారు.

17. **బందీపూర్ జాతీయ పార్కు, కర్ణాటక**

★ ఏనుగులకు ప్రసిద్ధిచెందింది.

18. **గిండీ జాతీయ పార్కు, చెన్నై (తమిళనాడు)**

★ పాములకు ప్రసిద్ధిగాంచింది.

యునెస్కో - ప్రపంచ వారసత్వ సంపద జాబితాలో చోటు దక్కించుకున్న భారత జాతీయ పార్కులు, అభయారణ్యాలు

★ ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ 'యునెస్కో' (ఐక్యరాజ్యసమితి విద్య, శాస్త్రీయ, సాంస్కృతిక సంస్థ) ఏటా విడుదల చేసే ప్రపంచ వారసత్వ జాబితాలో భారత దేశం నుంచి కింది జాతీయ పార్కులకు, అభయారణ్యాలకు చోటు దక్కింది.

1. 1985 - కజిరంగా జాతీయ పార్కు - అసోం
2. 1985 - మానస్ వన్యప్రాణి అభయారణ్యం - అసోం
3. 1985 - కేవ్‌లాదేవ్ జాతీయ పార్కు - రాజస్థాన్
4. 1988 - నందాదేవి, వ్యాలీ ఆఫ్ ఫ్లవర్స్ జాతీయ పార్కులు - ఉత్తరాఖండ్
5. 1987 - సుందర్‌బన్స్ జాతీయ పార్కు - పశ్చిమ బంగ
6. 2012 - పశ్చిమ కనుమలు

★ తమిళనాడు నుంచి గుజరాత్ వరకు (మొత్తం 6 రాష్ట్రాల్లో) పశ్చిమ కనుమలు విస్తరించి ఉన్నాయి.

7. 2014 - గ్రేట్ హిమాలయన్ జాతీయ పార్కు - హిమాచల్ ప్రదేశ్
8. 2016 - కాంచన్‌జంగా జాతీయ పార్కు - సిక్కిం

ఎంత మంది మహిళలకు నోబెల్ లభించింది?

స్వీడిష్ రసాయన శాస్త్రవేత్త, ఆవిష్కర్త, ఇంజనీర్, వ్యవస్థాపకుడు, వ్యాపారవేత్త, రచయిత, కాంతికాముకుడు అయిన 'ఆల్ఫ్రెడ్ నోబెల్' జ్ఞాపకార్థం నోబెల్ పురస్కారాలను ప్రదానం చేస్తున్నారు. 1901 నుంచి ఈ అవార్డులను భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, శరీర ధర్మ శాస్త్రం/ వైద్య రంగం, సాహిత్యం, శాంతి విభాగాల్లో అత్యున్నత విజయాలు సాధించిన వారికి ఇస్తున్నారు. అర్థ శాస్త్రంలో నోబెల్ బహుమతిని 1969 నుంచి స్వెరిజెస్ రిక్స్ బ్యాంక్ (స్వీడన్ కేంద్ర బ్యాంక్) ఇస్తోంది. పోటీ పరీక్షల కోణంలో నోబెల్ బహుమతుల గురించిన సమగ్ర సమాచారాన్ని తెలుసుకుందాం..



వి. కరుణ

సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ నాలెడ్జ్

నోబెల్ ప్రైజెస్

ఆల్ఫ్రెడ్ బెర్నార్డ్ నోబెల్ జీవిత విశేషాలు

- నోబెల్ 1833 అక్టోబరు 21న స్వీడన్‌లోని స్టాక్‌హోమ్‌లో జన్మించారు.
- పదిహేడేళ్లకే ఐదు భాషల్లో ప్రావీణ్యం సంపాదించుకొన్న ప్రజ్ఞాశాలి నోబెల్.
- ఈయన ప్రపంచవ్యాప్తంగా 355 పేటెంట్లు పొందారు.
- అత్యంత ప్రమాదకరమైన పేలుడు పదార్థం డైనమైట్‌ను ఆవిష్కరించారు.
- నోబెల్ 1896 డిసెంబరు 10న మరణించారు.

నోబెల్ బహుమతుల ఏర్పాటు

- ఆల్ఫ్రెడ్ నోబెల్ పారిస్‌లో 1895 నవంబరు 27న చివరి వీలునామా రాశారు. అందులో తన మరణానంతరం నోబెల్ బహుమతులను ప్రదానం చేయాలని కోరారు. దీనికోసం 31 మిలియన్ల స్వీడిష్ క్రోనార్లను నిధిగా ఏర్పాటు చేశారు. దీని విలువ ప్రస్తుతం 265 మిలియన్ డాలర్లు. దీనిమీద వచ్చే ఆదాయంతోనే ఏటా నోబెల్ పురస్కారాలను అందిస్తున్నారు.
- 2016లో నోబెల్ బహుమతి విలువ 8 మిలియన్ల స్వీడిష్ క్రోనార్లు. 2017లో దీని విలువ 9 మిలియన్ల స్వీడిష్ క్రోనార్లు. అంటే 11 లక్షల డాలర్లు లేదా 7.15 కోట్ల రూపాయలకు సమానం.
- అవార్డు గ్రహీతల ఎంపిక బాధ్యతలను నిర్వర్తించడం కోసం నోబెల్ కొన్ని ప్రత్యేక సంస్థలను ఏర్పాటు చేశారు. ఈ వివరాలన్నీ అతని చివరి వీలునామాలో ఉన్నాయి. భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, అర్థ శాస్త్ర విభాగాల్లో అవార్డు గ్రహీతల ఎంపిక వ్యవహారాలను 'రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్'కు అప్పగించారు. శరీర ధర్మ శాస్త్రం / వైద్య రంగంలో ఎంపిక వ్యవహారాలను 'కరోలిన్ స్కా ఇన్‌స్టిట్యూట్ నోబెల్ అసెంబ్లీ' చూసుకుంటుంది. సాహిత్య విభాగానికి 'స్వీడిష్ అకాడమీ'ని శాంతి బహుమతి కోసం నార్వేజియన్ పార్లమెంటు ఎన్నుకొన్న అయిదుగురు సభ్యులతో కూడిన 'నార్వేజియన్ నోబెల్ కమిటీ'ని నియమించారు.

అవార్డు గ్రహీతల ఎంపిక

- నోబెల్ అవార్డులకు అభ్యర్థుల ఎంపికను ప్రదానానికి ముందు సంవత్సరం సెప్టెంబరులో ప్రారంభిస్తారు. మొదట నోబెల్ కమిటీలు నామినేషన్ పత్రాలను ఆహ్వానిస్తాయి. నామినేషన్ల దాఖలుకు జనవరి 31ని ఆఖరు తేదీగా నిర్ణయించారు.
- నోబెల్ కమిటీలు వివిధ సంప్రదింపులు / వడపోతల అనంతరం అక్టోబరు నెలలో నోబెల్ విజేతలను ప్రకటిస్తాయి.
- డిసెంబరు 10న నోబెల్ వర్ధంతి సందర్భంగా పురస్కారాలను ప్రదానం చేస్తారు.

విజేతల ప్రకటన - ప్రదానోత్సవం

- నోబెల్ అవార్డు విజేతల ప్రకటనను ముందుగా వైద్య రంగంతో ప్రారంభించి అర్థశాస్త్రంతో ముగిస్తారు.
- అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో విజేతలకు నోబెల్ డిప్లమా, నోబెల్ మెడల్, నోబెల్ ప్రైజ్ మనీ ఆమోద పత్రం అందజేస్తారు.
- నోబెల్ మెడల్‌ను 18 కేరట్ల బంగారంతో తయారు చేస్తారు.
- నోబెల్ శాంతి బహుమతి ప్రదానోత్సవం నార్వేలోని 'ఓస్లో'లో జరుగుతుంది.
- మిగిలిన అన్ని రంగాల్లో పురస్కార ప్రదానోత్సవాన్ని స్వీడన్‌లోని 'స్టాక్‌హోమ్'లో నిర్వహిస్తారు.

- 1901 నుంచి 2017 వరకు అన్ని రంగాల్లో కలిపి మొత్తం 585 నోబెల్ పురస్కారాలను ఇచ్చారు. 27 సంస్థలతో కలిపి 923 మంది గ్రహీతలు ఉన్నారు.
- మొత్తం 49 మంది మహిళలు ఈ పురస్కారాన్ని అందుకొన్నారు. అర్థశాస్త్రంలో ఒకరు రసాయనశాస్త్రంలో నలుగురు, భౌతిక శాస్త్రంలో ఇద్దరు, సాహిత్యంలో 14 మంది, శాంతి విభాగంలో 16 మంది, వైద్య రంగంలో 12 మంది మహిళలు ఈ అవార్డును దక్కించుకున్నారు.
- అత్యంత పిన్న వయసులో నోబెల్ అవార్డు పొందిన వ్యక్తిగా మలాలా యూసఫ్‌జాయ్ గుర్తింపు పొందారు. ఈమెకు 2014లో 17 ఏళ్ల వయసులో నోబెల్ శాంతి బహుమతి లభించింది. ఈమె తరవాత అత్యంత తక్కువ వయసులో నోబెల్ అందుకొన్న రెండో వ్యక్తిగా లారెన్స్ బ్రాగ్ (25 ఏళ్ల)పేరు పొందారు. ఈయనకు 1915లో భౌతికశాస్త్రంలో నోబెల్ వచ్చింది. నోబెల్ అందుకొన్న పెద్ద వయస్కునిగా 'లియోనిడ్ హర్విజ్' ఘనత పొందారు. ఈయన 90 ఏళ్ల వయసులో అర్థశాస్త్రంలో నోబెల్ (2007) అందుకొన్నారు.

ఒకటికి మించి నోబెల్ అందుకొన్న వ్యక్తులు / సంస్థలు

- ఇప్పటివరకు అత్యధికంగా నోబెల్ అవార్డులు అందుకొన్న సంస్థ 'ఇంటర్నేషనల్ కమిటీ ఆఫ్ ద రెడ్ క్రాస్ (ఐసీఆర్‌సీ)'. ఈ సంస్థ మొత్తం మూడుసార్లు (1917, 1944, 1963) నోబెల్ శాంతి అవార్డును పొందింది. ఈ సంస్థ వ్యవస్థాపకులు 'హెన్రీ డ్యూనాంట్' 1901లో మొదటి నోబెల్ శాంతి పురస్కారాన్ని అందుకొన్నారు.
- 'యునైటెడ్ నేషన్స్ హై కమీషనర్ ఫర్ రెఫ్యూజీస్' అనే సంస్థ రెండుసార్లు (1954, 1981) నోబెల్ శాంతి బహుమతి అందుకొంది.
- వ్యక్తుల పరంగా చూస్తే పలుమార్లు నోబెల్ అందుకొన్న వారి వివరాలు ఇలా ఉన్నాయి

గ్రహీత	రంగం	సంవత్సరం
జాన్ బర్డీన్	భౌతికశాస్త్రం	1956, 1972
మేరీ క్యూరీ	భౌతికశాస్త్రం	1954
	రసాయనశాస్త్రం	1911
లీనస్ పౌలింగ్	రసాయనశాస్త్రం	1954
	శాంతి	1962
ఫ్రెడరిక్ సాంగర్	రసాయనశాస్త్రం	1958, 1980

- వీరిలో లీనస్ పౌలింగ్ మాత్రమే ఎవరితోనూ పంచుకోకుండా నోబెల్ పురస్కారాన్ని రెండుసార్లు అందుకొన్నారు.

నోబెల్ ప్రైజుల కుటుంబం

- ఒకే కుటుంబానికి చెందిన మేరీ క్యూరీ, ఆమె భర్త ఫియరీ క్యూరీ, కుమార్తె జోలియట్ క్యూరీలు నోబెల్ బహుమతులను అందుకొన్నారు. దీంతో వీరు నోబెల్ ప్రైజుల కుటుంబంగా గుర్తింపు పొందారు.

మరణానంతరం నోబెల్ పురస్కారాలు

- మరణానంతరం నోబెల్ పురస్కారాలను ప్రకటించరాదని 1974లో నోబెల్ ఫౌండేషన్ నిర్ణయించింది.
- అంతకు ముందు ఇద్దరికి మరణానంతరం పురస్కారాలను ప్రదానం చేశారు. డాగ్ హర్ స్కోల్డ్‌కు 1961లో శాంతి బహుమతిని, ఎరిక్ ఆక్సెల్ కార్ల్ పెల్ట్‌కు 1931లో సాహిత్య పురస్కారాన్ని ప్రకటించారు.
- 2011లో వైద్యరంగంలో నోబెల్ పురస్కారాన్ని రాల్ఫ్ స్టెయిన్‌మన్‌కు ప్రకటించారు. అయితే ఈయన ప్రకటనకు మూడు రోజుల ముందే మరణించినప్పటికీ విషయం తెలియని కమిటీ ఈ ప్రకటన చేసింది.

నిర్బంధంలో నోబెల్ గ్రహీతలు

- నోబెల్ అవార్డు పొందే సమయానికి మొత్తం ముగ్గురు అవార్డు గ్రహీతలు నిర్బంధంలో ఉన్నారు. వీరందరికీ శాంతి విభాగంలో నోబెల్ లభించడం గమనార్హం. వీరు
  - కార్ల్ వాన్ ఒసేట్జీకీ (జర్మనీ జర్నలిస్ట్ - 1934)
  - అంగ్‌షాన్ సుకీ (మయన్మార్ మానవ హక్కుల ఉద్యమ నేత - 1991)
  - లియూ జియాబో (చైనా మానవ హక్కుల ఉద్యమ నేత - 2010)

నోబెల్ అందుకొన్న సంస్థలు

- 1901 నుంచి 2017 వరకు మొత్తం 24 సంస్థలకు 27 సార్లు నోబెల్ పురస్కారాలను ప్రదానం చేశారు. అన్నీ శాంతి బహుమతులే కావడం విశేషం.
- 'ఇంటర్నేషనల్ కమిటీ ఆఫ్ ద రెడ్ క్రాస్ (ఐసీఆర్‌సీ)' మూడుసార్లు (1917, 1944, 1963)', 'యునైటెడ్ నేషన్స్ హై కమీషనర్ ఫర్ రెఫ్యూజీస్ కార్యాలయం' రెండు సార్లు (1954, 1981) ఈ పురస్కారాన్ని అందుకొన్నాయి.

నోబెల్ అందుకున్న గ్రహీతలు

- వైద్యరంగంలో మొదటి నోబెల్ బహుమతిని 'ఎమిల్ అడాల్ఫ్ వాన్ బెహరింగ్' అందుకొన్నారు. 1901 నుంచి 2017 వరకు వైద్య రంగంలో మొత్తం 214 మందికి నోబెల్ ప్రదానం చేయగా వారిలో 12 మంది మహిళలు ఉన్నారు.

- భౌతిక శాస్త్ర విభాగంలో మొదటి నోబెల్‌ను 'విల్‌హెల్మ్ కోనార్డ్ రాంటజన్'కు ఇచ్చారు. 2017 వరకు భౌతిక శాస్త్రంలో మొత్తం 207 మందికి నోబెల్ ఇచ్చారు. వీరిలో ఇద్దరు మహిళలు ఉన్నారు.
- రసాయన శాస్త్ర విభాగంలో మొదటి నోబెల్ బహుమతిని 'జాకోబస్ హెన్రికస్ వాంట్‌హాఫ్'కు ప్రదానం చేశారు. ఇప్పటివరకు 178 మందికి రసాయనశాస్త్ర నోబెల్ ఇచ్చారు. వీరిలో నలుగురు మహిళలు ఉన్నారు.
- సాహిత్య విభాగంలో మొదటి నోబెల్‌ను 'సల్లీ పృదోమ్మే'కి ఇచ్చారు. ఇప్పటి వరకు సాహిత్యంలో 114 మంది నోబెల్ అందుకొన్నారు. వీరిలో 14 మంది మహిళలు ఉన్నారు.
- మొదటి శాంతి బహుమతిని 'జీన్ మెన్రీ డ్యూనాంట్', 'ఫ్రెడరిక్ పాసీ'లకు ఉమ్మడిగా అందించారు. ఇప్పటి వరకు 98 శాంతి బహుమతులను 131 మందికి ప్రదానం చేశారు. 24 సంస్థలు, 104 మంది వ్యక్తులు, ఈ పురస్కారాన్ని అందుకొన్నారు.
- మొదటి అర్థశాస్త్ర నోబెల్‌ను 1969లో 'రాగ్నార్ ఫిష్', 'జాన్ టిన్ బర్జెన్'లకు ఉమ్మడిగా ప్రదానం చేశారు. ఇప్పటివరకు 79 మంది అర్థ శాస్త్ర నోబెల్‌ను అందుకున్నారు. ఈ పురస్కారాన్ని పొందిన ఏకైక మహిళగా 'ఎలినార్ ఓస్ట్రామ్'(యుఎస్ - 2009) ఘనత సాధించారు.

2017 నోబెల్ బహుమతుల వివరాలు

రంగం	నోబెల్ గ్రహీత
వైద్య రంగం	జెఫ్రే సీ. హాల్ (అమెరికా) మైఖేల్ రాస్‌బాస్ (అమెరికా) మైఖేల్ డబ్ల్యు. యంగ్ (అమెరికా)
భౌతికశాస్త్రం	రెయినర్ వెయిస్ (జర్మనీ) బ్యారీ సి. బారిస్ (యుఎస్ఏ) కిప్ ఎస్ థార్న్ (యుఎస్ఏ)
రసాయనశాస్త్రం	జాక్వీస్ డుబోచెట్ (స్విట్జర్లాండ్) జోచిమ్ ఫ్రాంక్ (జర్మనీ) రిచర్డ్ హెండర్సన్ (స్కాట్‌లాండ్)
సాహిత్యం	కాజువో ఇషిగురో (బ్రిటన్)
శాంతి	ఇంటర్నేషనల్ క్యాంపైన్ టు ఆబాలిష్ న్యూక్లియర్ వెపన్స్ (ఐసీఏఎన్) సంస్థ
అర్థశాస్త్రం	రిచర్డ్ హెచ్. థాలెర్ (అమెరికా)



లక్ష్యంతోనే మెదడుకు చురుకుదనం

మన మెదడు నిరంతరం ఓ లక్ష్యాన్ని కోరుకుంటుంటుంది. మీరు ఓ లక్ష్యాన్ని నిర్దేశిస్తే, దాన్ని సాధించే మార్గాల కోసం అది రాత్రీపగలూ అన్వేషిస్తూనే ఉంటుంది. అయితే ఆ లక్ష్యసాధన ప్రక్రియ కొలవడానికి వీలయ్యేలా ఉంటేనే మెదడు చురుగ్గా పనిచేస్తుంది. ఎన్ని రోజుల్లో ఎంత పని పూర్తి చేయాలి లాంటి కొలవగలిగే ప్రమాణాలు లేకపోతే అది కేవలం ఓ కోరికలాగే ఉంటుంది తప్ప లక్ష్యం కాబోదు.

– జాక్ కన్‌ఫీల్డ్, లైఫ్ కోచ్



మీకు మీరు ఏం చెప్పుకొంటున్నారు?

మీకు మీరు ఏం చెప్పుకొంటున్నారు.. మిమ్మల్ని మీరు ఎలా ఊహించుకుంటున్నారు.. అనేవి చాలా ముఖ్యం. ఎందుకంటే అవి మీ పనితీరును ప్రభావితం చేస్తాయి. 'ఆ పని చేయగల సమర్థత నాకు లేదు' అని మీరు భావిస్తే.. అది నిజమేనని రుజువు చేసే ఆధారాలను మీ మెదడు ప్రతిచోటా వెతికి చూపుతుంటుంది! 'నేను చేయగలను' అని బలంగా నమ్మితే.. అందుకూ ప్రతిచోటా సాక్ష్యాలను చూపిస్తుంది. కాబట్టి ఎప్పుడూ మీ మెదడులోకి సానుకూలాంశాలనే పంపండి.

– మెకెంజీ స్మిత్, ఫిట్‌నెస్ కోచ్

నోబెల్ అవార్డులు 2021

వైద్యరంగం

1. డేవిడ్ జూలియస్(యూఎస్ఏ)
2. ఆర్డెమ్ పటాపౌటియన్(యూఎస్ఏ)

పరిశోధనాంశం: వేడి, చలి స్పర్శల అనుభూతులపై పరిశోధనలు. నొప్పుల నివారణ, గుండె చికిత్సలలో నూతన విధానాలకు మార్గదర్శనం.

భౌతిక శాస్త్రం



1. సుకురో మనాబె(జపాన్)
2. క్లాస్ హజల్‌మాన్ (జర్మనీ)
3. జార్జియో పార్సి(ఇటలీ)

పరిశోధనాంశం: మనాబె, హల్‌మాన్ శాస్త్రవేత్తలు భూవాతావరణంపై భౌతిక మోడలింగ్, దానికి సంబంధించిన వైరుధ్యాలను, భూతాపాన్ని అత్యంత కచ్చితత్వంతో అంచనా వేయడం. జార్జియో స్పిన్ గ్లాస్‌పై దృష్టి సారించారు. ఇది ఒక మిశ్రమ లోహం.



రసాయన శాస్త్రం

1. డేవిడ్ మెక్‌మిల్ (స్కాట్లాండ్)
2. బెంజమిన్ లిస్ట్(జర్మనీ)

పరిశోధనాంశం: అసిమెట్రిక్ ఆర్గానోకెటాలసిస్

సాహిత్యం

1. అబ్దుల్ రజాక్ గుర్నా(టాంజానియా)

పరిశోధనాంశం: వలసవాద దుష్ప్రభావాలను రాజీలేని విధంగా, కరుణాత్మకంగా స్పృశించారు.

ఈయన రచనలు: పారడైజ్, డిజర్షన్, మెమరీ ఆఫ్ డిపార్చర్, పిలిగ్రిమ్స్ వే, బైదనీ

శాంతి

1. మరియా రెస్సా(ఫిలిప్పీన్స్)
2. దిమిత్రి మురదోవ్(రష్యా)

ఇచ్చిన కారణం: విలేకరులు, నిరంతర దాడులు, వేధింపులు, హత్యలు ఎదుర్కొనే దేశాలలో వీరు వాక్ స్వాతంత్ర్యం కోసం శ్రమించారు.

అర్థశాస్త్రం

1. డేవిడ్ కార్డ్(యూఎస్ఏ)
2. జోషువా ది. ఆంగ్రిస్ట్(యూఎస్ఏ)
3. గైడో డబ్ల్యూ ఇంబెన్స్(యూఎస్ఏ)

పరిశోధనాంశం: డేవిడ్ కార్డ్ లేబర్ ఎకనామిక్స్‌లో; ఆంగ్రిస్ట్, ఇంబెన్స్ ఆర్థిక శాస్త్రానికి సంబంధించిన పరిశోధనలపై సహకారం అందించారు.

ముఖ్యాంశాలు

- నోబెల్ అవార్డు ప్రారంభించిన సంవత్సరం: 1901
- మొదట 5 రంగాలలో మాత్రమే ఈ అవార్డులు ఇచ్చేవారు
- 1969వ సంవత్సరం నుంచి ఆర్థిక శాస్త్రంలో కూడా నోబెల్ అవార్డులు ఇవ్వడం ప్రారంభించారు.
- మొట్ట మొదట అర్థశాస్త్రంలో నోబెల్ అవార్డు పొందిన వారు: రాగ్నర్ ఫ్రిష్ అండ్ జాన్ టిన్‌బర్జెన్(1969)
- మొట్టమొదట భౌతిక శాస్త్రంలో నోబెల్ అవార్డు పొందిన వారు: రాంట్‌జెన్(1901)
- భిన్న రంగాల్లో నోబెల్ అవార్డు పొందిన తొలి మహిళ: మేరీ క్యూరీ(ఫిజిక్స్(1903), కెమిస్ట్రీ(1911)
- ఎవరితో పంచుకోకుండా 2 విభిన్న రంగాలలో 2 నోబెల్ అవార్డులు పొందిన వ్యక్తి: లైనస్ పాలింగ్(కెమిస్ట్రీ(1954), శాంతి(1962)
- నోబెల్ అవార్డు పొందిన అతి చిన్న వయసు కలిగిన వ్యక్తి: మలాలా యూసఫ్ జాయ్(పాకిస్థాన్, 17 ఏళ్ల వయసులో శాంతి బహుమతి)
- ఇప్పటి వరకు అత్యధికంగా 3 సార్లు నోబెల్ అవార్డు పొందింది: ఐసీఆర్‌సీ (ఇంటర్నేషనల్ కమిటీ ఆఫ్ ద రెడ్‌క్రాస్), స్విట్జర్లాండ్ (1917, 1944, 1963)
- నోబెల్ అవార్డు పొందిన అతిపెద్ద వయసు



కలిగిన వ్యక్తి: జాన్ గుడ్ ఎనఫ్(97 ఏళ్ల వయసులో)

- ఇప్పటి వరకు భారతదేశం తరపున నోబెల్ అవార్డులు పొందిన వారి సంఖ్య: 09
- నోబెల్ అవార్డులను ఆల్ఫ్రెడ్ నోబెల్ వర్ధంతి(డిసెంబరు 10)న స్వీడన్‌లోని స్టాక్‌హోం వేదికగా ప్రదానం చేస్తారు.
- కానీ, అర్థశాస్త్రంలోని నోబెల్ అవార్డును మాత్రం డిసెంబరు 10న నార్వేలోని ఓస్లో వేదిక ప్రదానం చేస్తారు.
- ఇప్పటి వరకు అత్యధిక నోబెల్ అవార్డులు పొందిన దేశాలు: యూఎస్ఏ(400), యూకే(138)



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

దిక్సూచి
DIKSUCHI

నోబెల్ బహుమతులు

డైనమైట్ సృష్టికర్త ఆల్‌ఫ్రెడ్ నోబెల్ వీలునామా ప్రకారం ఈ అవార్డులు ఇస్తున్నారు. ఆయన తన ఆస్తిలో 94.1 శాతాన్ని అయిదు రంగాల్లో(భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, వైద్య రంగం, సాహిత్యం, శాంతి రంగాల్లో) మానవాళికి విశేష ప్రయోజనం కలిగించే ఆవిష్కరణలు చేసిన వారికి ఏటా నోబెల్ బహుమతి అందించేందుకు వీలునామా రాశారు.

నోబెల్ బహుమతులను అయిదు రంగాల్లో '1901' నుంచి ప్రదానం చేస్తున్నారు. అయితే 1968 స్వీడన్ సెంట్రల్ బ్యాంకు 'Sveriges Riks Bank' ఏర్పడి 300 సంవత్సరాలైన తరుణంలో ఆల్‌ఫ్రెడ్ నోబెల్ గౌరవార్థం ఆర్థికరంగంలో కూడా నోబెల్ బహుమతిని ఇవ్వదలచి బూరి విరాళాన్ని నోబెల్ ఫౌండేషన్‌కు అందించింది. ఈవిధంగా 1969 నుంచి ఆర్థికరంగంలో కూడా నోబెల్ ప్రైజ్ అందిస్తున్నారు. దీంతో ఆరు రంగాల్లో(భౌతిక, రసాయన, వైద్య, సాహిత్య, శాంతి, ఆర్థిక రంగాల్లో) నోబెల్ బహుమతులను ప్రతి సంవత్సరం అందిస్తున్నారు.

నోబెల్ బహుమతులు - నియమ నిబంధనలు

1. ఆ రంగాల్లో 'గడిచిన ఏడాది'కాలంలో మానవాళికి విశేష ప్రయోజనాలు చేకూర్చే పరిశోధనగా నిరూపణ అయి ఉండాలి.
2. ఏదైనా ఒక పరిశోధనకు, రెండు పరిశోధనలకు కలిపి గానీ ఒక రంగంలో నోబెల్ బహుమతి ఇవ్వవచ్చు. అయితే ముగ్గురికి మించి వ్యక్తులు నోబెల్ ప్రైజ్ పంచుకోరాదు. కానీ నోబెల్ శాంతి బహుమతి అనేకమంది సభ్యులు కలిసి పనిచేసే సంస్థలకు కూడా ఇస్తారు. సంస్థల విషయంలో ముగ్గురు వ్యక్తుల నిబంధన వర్తించదు.
3. మరణానంతరం నోబెల్ బహుమతి ఇవ్వరు. అయితే కమిటీ పరిశీలనలోకి తీసుకున్నది మొదలు బహుమతి ప్రకటన/స్వీకరణ సమయంలోగా మరణిస్తే మాత్రం ఇస్తారు.
4. భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, వైద్య రంగాల్లో ఆవిష్కరణలు సర్వత్రా ఆమోదం లభించిన తరవాతే పరిగణిస్తారు. ఒక్కోసారి దీనికి దశాబ్దాల సమయం పడుతుంది. అప్పటివరకూ ఆ పరిశోధకులు జీవించి ఉండాలి కూడా. ఉదాహరణకు భౌతికశాస్త్రంలో సుబ్రహ్మణ్యం చంద్రశేఖర్ 1930ల్లో ఆవిష్కరించిన 'Stellar Structure and Evolution' కు గాను 1983లో నోబెల్ ప్రైజును పంచుకున్నారు.
5. సాహిత్యం, శాంతి రంగాల్లో సాధారణంగా జీవితకాల కృషికిగాను బహుమతి ఇస్తారు. అయితే కొన్నిసార్లు ఏదో ఒక ప్రత్యేక అంశంపై కూడా ఇవ్వవచ్చు. ఉదాహరణకు అమెరికా ప్రెసిడెంట్‌గా కేవలం ఒక్క ఏడాది పూర్తిచేసుకున్న ఒబామాకు శాంతి బహుమతి లభించడం.
6. నోబెల్ బహుమతులు ప్రకటించే వరకూ విజేతల వివరాలను కమిటీ అత్యంత గోప్యంగా ఉంచుతుంది. ఎంతమంది ఆ సంవత్సరం ఈ బహుమతి కోసం నామినేట్ అయ్యారు, పరిశీలించారో అనే అంశాలను కూడా అత్యంత గోప్యంగా సీల్డ్ కవర్‌లో రాబోయే 50 సంవత్సరాలపాటు దాచి ఉంచుతారు.



నోబెల్ బహుమతితో ఏమి ఉంటాయి?

దీనిలో ఒక మెడల్, డిప్లొమా, నగదు బహుమతి ఉంటాయి. మెడల్‌ను 18 క్యారెట్ల గ్రీన్‌గోల్డ్‌తో తయారుచేసి 24 కారెట్ల బంగారంతో పూత వేస్తారు. డిప్లొమాలో స్వీడన్ భాషలో గ్రహీత పేరు, వారికి ఎంతకు బహుమతి లభించిందో రాసి ఉంటుంది.(అయితే శాంతి బహుమతి డిప్లొమాలో ఎందుకు వచ్చిందనే కారణం రాసి ఉండదు). గతంలో నగదు బహుమతి పది మిలియన్ స్వీడిష్ క్రోనర్లు ఉండగా, 2023 నుంచి 11 మిలియన్ స్వీడిష్ క్రోనర్లకు పెంచారు. స్వీడిష్ కరెన్సీ విలువ పడిపోతున్న నేపథ్యంలో బహుమతి మొత్తాన్ని పెంచడం జరిగిందని నోబెల్ కమిటీ ప్రకటించింది. 2012లో బహుమతిని 8 మిలియన్ క్రోనర్లకు తగ్గించిన సందర్భాలూ ఉన్నాయి. బహుమతిని ఇద్దరూ లేదా ముగ్గురు పంచుకుంటున్నప్పుడు నగదు బహుమతి వారి మధ్య సమానంగా పంచుతారు. లేదా ఆ పరిశోధనలో వారి పాత్రల్లో వ్యత్యాసాలుంటే వాటి ఆధారంగా వారి కృషికి అనుపాతంలో భాగాలుగా చేసి పంచుతారు.

విజేతలను ఎంపిక చేసే సంస్థలు?

ఆరు రకాల నోబెల్ బహుమతులకు నాలుగు ఎంపిక సంస్థలున్నాయి. అవి-

1. రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్- రసాయన, భౌతిక, ఆర్థిక రంగాల్లో ఎంపిక చేస్తుంది.
2. కరోలిన్ స్కా ఇన్‌స్టిట్యూట్‌లోని నోబెల్ అసెంబ్లీ- వైద్యరంగం
3. స్వీడిష్ అకాడమీ- సాహిత్యరంగం
4. నార్వేజియన్ నోబెల్ కమిటీ- శాంతి బహుమతి

నోబెల్ బహుమతుల ప్రకటన, ప్రదానం

నోబెల్ బహుమతులను అక్టోబర్ నెలలోని మొదటి రెండు వారాల్లో ఒక క్రమం ప్రకారం ప్రకటిస్తారు. ముందుగా వైద్య రంగంలో, ఆ తరవాత భౌతిక, రసాయన, సాహిత్య, శాంతి, ఆర్థిక రంగాల్లో వరుసగా ప్రకటిస్తారు. నోబెల్ బహుమతుల ప్రదానం డిసెంబరు 10న(ఆల్‌ఫ్రెడ్ నోబెల్ వర్ధంతి రోజున) రెండు ప్రదేశాల్లో జరుగుతుంది.

ఒక్క శాంతి బహుమతి మినహా మిగతా నోబెల్ బహుమతులన్నీ స్వీడన్‌లోని స్టాన్‌హోం నగరంలో 'స్టాక్ హోం కాన్‌సర్ట్ హాల్'లో 'స్వీడన్ రాజు చేతుల మీదుగా ప్రదానం చేస్తారు. నోబెల్ శాంతి బహుమతిని నార్వే దేశంలోని ఓస్లో నగరంలో గల 'ఓస్లో సిటీ హాల్'లో నార్వే రాజు, రాచ కుటుంబీకుల సమక్షంలో నార్వేజియన్ నోబెల్ కమిటీ చైర్మన్ ప్రదానం చేస్తారు.

2023 విజేతలు

వైద్యరంగంలో 2023 సంవత్సరానికి గాను 'కాటలిన్ కరికో, డ్రూ వెయిస్‌మన్'లకు లభించింది. కోనా మహమ్మారిని ఎదుర్కొనేందుకు కనుగొన్న mRNA వాక్సిన్ల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన 'న్యూక్లియో సైడ్ బేస్ మాడిఫికేషన్ల'కు సంబంధించిన పరిశోధనకుగాను వీరికి నోబెల్ బహుమతి లభించిందని కమిటీ ప్రకటించింది.

● న్యూక్లియో సైడ్ బేస్ మాడిఫికేషన్- mRNA టీకా

'న్యూక్లియో సైడ్ - మాడిఫైడ్ మెసెంజర్ రైబో న్యూక్లిక్ యాసిడ్(mod RNA) అనేది ఒక కృత్రిమ మెసెంజర్ RNA(m RNA). న్యూక్లియోటైడ్ బ్లాక్‌లతో నిర్మించిన డీఎన్ఓ పోగులోని ఒకానొక సూక్ష్మ భాగమే ఆర్ఎన్ఏ. ఇది జన్యువుల్లో(డీఎన్ఏ) దాగిఉన్న సమాచారం ప్రకారం కణాల్లో ప్రోటీన్లు తయారవడానికి సహకరిస్తుంది.

వాంఛిత లక్షణాలు గల ప్రోటీన్లు శరీరంలో తయారుకావడానికి ఆర్ఎన్ఏలోని న్యూక్లియోసైడ్‌లో మార్పులు తీసుకువస్తారు.



ఈవిధంగా మార్పు చేసిన ఆర్ఎన్ఏను న్యూక్లియో సైడ్ మాడిఫైడ్ మెసెంజర్ (mod RNA) లేదా మెసెంజర్ ఆర్ఎన్ఏ (mRNA) అంటారు. ఈ mRNA లను వాక్సిన్ల తయారీకి ప్రముఖంగా వినియోగిస్తున్నారు.

mRNA వ్యాక్సిన్ అంటే వ్యాధికారక జీవుల ఏదో ఒక శరీర భాగపు డమ్మీ రూపాన్ని సృష్టించి(బ్లూ ప్రింట్) దానిని ఆర్ఎన్ఏలోకి చొప్పిస్తారు. అప్పుడు మార్చిన సమాచారం గల మెసెంజర్ ఆర్ఎన్ఏ(mRNA) తయారవుతుంది. ఆ m RNA ను వ్యాక్సిన్ రూపంలో వ్యక్తుల శరీరంలోకి ప్రవేశపెడతారు. m RNA వ్యక్తుల శరీర కణాలను డమ్మీ రూప ప్రోటీన్ తయారీకి కావల్సి సమాచారం అందిస్తుంది. తద్వారా సూక్ష్మజీవి రూపురేఖలు గల ప్రోటీన్లు తయారవుతాయి. ఏమైన కొత్త పదార్థాలు శరీరంలోకి ప్రవేశించినప్పుడు రోగ నిరోధక వ్యవస్థ ప్రతిస్పందించి ప్రతి నిరోధకాలను ఉత్పత్తి చేస్తుంటుంది. సూక్ష్మజీవి డమ్మీ రూపాన్ని కలిగి ఉన్న కొత్త ప్రోటీన్లను గుర్తించి వ్యాధి నిరోధక వ్యవస్థ యాంటీ బాడీస్‌ను ఉత్పత్తి చేస్తుంది. టీ కణాలను ప్రేరేపిస్తుంది. టీ కణాలు డమ్మీ రూపం గల ప్రోటీన్ కణాలపై దాడి చేసి వాటిని నాశనం చేస్తాయి. ఈ విధంగా వ్యాధికారక సూక్ష్మజీవి నిజంగా శరీరంలోకి ప్రవేశించినప్పుడు దానికి వ్యతిరేకంగా పోరాడటానికి, ప్రతి రక్షకాలను వెంటనే విడుదల చేసి వ్యాధి సోకకుండా చేయడానికి రోగనిరోధక వ్యవస్థకు శిక్షణ ఇస్తుంది.



కొవిడ్ వైరస్ బాహ్య శరీరంలోని కొమ్ము వంటి భాగపు డమ్మీ రూపం గల ప్రోటీన్‌ను mRNA టెక్నాలజీ ద్వారా సృష్టించారు. దానినే కొవిడ్‌కు mRNA టీకాల తయారీలో వినియోగించారు. సాధారణ పద్ధతుల్లో టీకా తయారీకి, నియంత్రిత వాతావరణంలో కావల్సినంత పరిమాణంలో సెల్‌కల్చర్(కణాల వృద్ధి) చేయడానికి చాలా సమయం పడుతుంది. కరోనా మహమ్మారి విజృంభించిన సమయంలో త్వరితగతిన టీకాలను పెద్దఎత్తున ఉత్పత్తి చేయడానికి mRNA టెక్నాలజీని ఫైజర్, మోడెర్నా వంటి ఔషధ కంపెనీలు వినియోగించాయి. న్యూక్లియో సైడ్ బేస్ మాడిఫికేషన్ ద్వారా mRNA టెక్నాలజీని మరింత సమర్థంగా తీర్చిదిద్దిన కాటలిన్ కరికో, డ్రూ వెయిస్‌మన్‌ల ప్రయోగాలు mRNA కొవిడ్ టీకాలను రూపొందించడంలో కీలకపాత్ర పోషించాయి. అందుకుగాను వీరిని ఈ ఏడాది నోబెల్ బహుమతి సంయుక్తంగా వరించింది.



ఎం.బాలలత,
సివిల్స్ మెంటార్

నోబెల్ బహుమతులు 2023 విజేతలు



నిన్నటి తరువాయి..

భౌతికశాస్త్రం

• ఈ ఏడాది భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతిని ముగ్గురు శాస్త్రవేత్తలకు ప్రకటించారు. వారు పెర్రీ అగోస్తిని(అమెరికా), ఫెరెన్స్ క్రౌజ్(జర్మనీ), అన్నె ఎల్ హ్యూలియర్(స్వీడన్). కాంతి తరంగాల 'అట్టో సెకండ్ పల్స్'ను ఉత్పత్తి చేసి దానిని స్పష్టంగా చూడగలిగేలా నూతన విధానాన్ని కనుగొన్నారు.

• పరమాణువుల్లోని అత్యంత వేగవంతమైన ఎలక్ట్రాన్ల కదలికలపై పరిశీలన, అధ్యయనం చేయడానికి వీరి పరిశోధనలు మార్గం చూపాయి. 'అట్టో సెకండ్ పల్స్' అంటే అత్యంత తక్కువ సమయం ఉండే కాంతిపుంజంగా చెప్పుకోవచ్చు. ఇది ఒక ఎలక్ట్రాన్ తన ధర్మాలను మార్చుకోవడానికి తీసుకొనే వ్యవధి. పరమాణువుల్లోని ఎలక్ట్రాన్లు అతి తేలికగా ఉండి అత్యంత వేగంగా అట్టో సెకండ్ కాలంలో చర్యలు జరుపుకొంటాయి. ఇప్పటివరకూ వీటి వేగం కారణంగా స్పష్టంగా వీటిని అధ్యయనం చేయడం సాధ్యపడలేదు. వేగంగా వెళుతున్న ట్రైన్‌ను ఫొటో తీస్తే ఎలా బ్లర్ ఇమేజ్ వస్తుందో అలాంటి పరిస్థితే ఉండేది.

• అయితే ఈ ముగ్గురు నోబెల్ గ్రహీతల ప్రయోగాల ఫలితంగా అది సాధ్యపడింది. లేజర్ లైట్‌ను ఒక నోబుల్ గ్యాస్ ద్వారా పంపినప్పుడు 'ఆ గ్యాస్‌లోని అణువుల నుంచి అల్ట్రావయోలెట్ ఓవర్‌టోన్ జనించింది. ఒక నియంత్రిత స్థితిలో వాటి ఆవృతులు(సైకిల్స్) పరస్పరం ఎదురుపడినప్పుడు కాన్‌స్ట్రేటెడ్ అట్టో సెకండ్ పల్సెల్స్ ఉద్భవించాయి. ఈ ప్రయోగం వేగంగా కదులుతున్న ట్రైన్‌ను మోషన్ క్యాప్చర్ కెమెరాతో ఫొటో తీయడం ద్వారా ఎలా స్పష్టంగా చూడగలమో ఆ మాదిరిగా ఎలక్ట్రాన్ల కదలికలను, వాటి చర్యలను, మార్పులను చూడటానికి తోడ్పడింది.

• ఈ ఆవిష్కరణ ఎలక్ట్రోడైనమిక్స్ రంగం, మెటీరియల్ సైన్స్, కెమిస్ట్రీ, వైద్యరంగంలో ఇమేజింగ్, డయాగ్నసిస్ టెక్నిక్‌ల్లో అత్యంత సూక్ష్మమైన మాలిక్యుల్స్ గుర్తించడంలో ఈ పరిశోధన విప్లవాత్మక మార్పులు తీసుకురానుంది. అత్యంత వేగవంతమైన ఎలక్ట్రిక్ డివెజ్‌లు, కంప్యూటర్స్, టెలీ కమ్యూనికేషన్స్ సాధ్యం కానున్నాయి.

రసాయనరంగం

• 2023 రసాయనశాస్త్ర నోబెల్ బహుమతి ముగ్గురు శాస్త్రవేత్తలను వరించింది. వారు మౌంగి వెండి(ఫ్రాన్స్‌లో జన్మించారు, ప్రస్తుతం అమెరికాలో ఉన్నారు), లూయిస్ బ్రస్(అమెరికన్), అలెక్సీ ఎకిమోవ్(రష్యాలో జన్మించారు, అమెరికాలో నివసిస్తున్నారు). 'క్వాంటమ్ డాట్‌ల'పై వీరు చేసిన పరిశోధన వైద్యం, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో విప్లవాత్మక మార్పులకు బాటలు వేసింది.

• క్వాంటమ్ డాట్స్ అనేవి అతి చిన్న నానో కణాలు. కాంతి పడితే వాటి పరిమాణాన్ని బట్టి అవి ఎరుపు, నీలం, ఆకుపచ్చ రంగుల్లో కనిపిస్తాయి. నానో కణాల్లోని ఎలక్ట్రాన్లకు లభించిన స్థలం విస్తీర్ణాన్ని బట్టి వీటి రంగులు, ధర్మాలు మారుతూ ఉంటాయి.

ఆర్థికశాస్త్రం

• ఈ ఏడాది ఆర్థికశాస్త్రంలో అమెరికాకు చెందిన హార్వర్డ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ క్లాడియా గోల్డిన్‌కు నోబెల్ లభించింది. అర్థశాస్త్రంలో నోబెల్ అందుకున్న మూడో మహిళ ఈమె. శ్రామికరంగంలో మహిళల భాగస్వామ్యం, వేతనాల్లో స్త్రీ-పురుష అంతరాలకు కారణాలు, మహిళల విద్య - ఆర్థికపరమైన పరిస్థితుల చారిత్రక, సమకాలీన విశ్లేషణల కోసం క్లాడియా 200 సంవత్సరాల దత్తాంశాన్ని(డేటా) క్రోడీకరించి సిద్ధాంతీకరించారు.

• ఈమె పరిశోధనలు అమెరికాలోని పరిస్థితులను ఆధారంగా చేసుకుని చేసినవే. అయినా వాటి వర్తింపు ప్రపంచవ్యాప్తంగా చేయదగింది. ఈమె పరిశోధన ప్రధానంగా స్త్రీల ఆర్థిక భాగస్వామ్యం, దానిపై సామాజిక, కుటుంబ, వివాహ, ప్రభుత్వ విధాన ప్రభావాలపై కేంద్రీకృతమై సాగింది.

• పారిశ్రామిక విప్లవానికి ముందు వ్యవసాయ, కుటీర పరిశ్రమల్లో విరివిగా పనిచేసిన స్త్రీలు తరవాతి కాలంలో పరిశ్రమల్లో పనిచేయడానికి కుటుంబాన్ని విడిచి వెళ్లలేకపోవడం, తదుపరి వచ్చిన గర్భ నిరోధక మాత్రలు, సేవారంగ అభివృద్ధి వారిని తిరిగి ఎలా విద్య, ఉద్యోగ రంగాల వైపుగా మళ్లించాయనే అంశాలను ఈమె విశ్లేషించారు. స్త్రీలు ఎక్కువ అర్హతలు కలిగినప్పటికీ పురుషులతో సమానంగా అభివృద్ధి చెందిన దేశాల్లో నేటికీ పదవులు, వేతనాలు పొందలేకపోవడం వంటి అంశాలను చాలా లోతుగా చర్చించారీమె.

సాహిత్యరంగం

• 2023 సంవత్సరానికి సాహిత్యంలో నోబెల్ బహుమతి నార్వే దేశీయుడైన 'జాన్ ఫోసె'ను వరించింది. కవి, నాటక రచయిత, నవలా రచయిత, కథా రచయిత అయిన ఈయన అనువాదకుడు కూడా. అనేక వ్యాసాలు, పిల్లల పుస్తకాలు కూడా రచించారు. ఈయన నాటకాలు విరివిగా ప్రదర్శితమవుతుంటాయి.

• నిత్యజీవిత ఘటనలు, మానవ భావోద్వేగాలు, అవ్యక్తమైన(మాటల్లో చెప్పలేని) భావాలను సైతం చాలా సరళంగా, క్లుప్తంగా తన రచనల ద్వారా ప్రభావవంతంగా ఆవిష్కరించే ఈయన శైలికి 'fosse minimalism' అనే పేరు.

• ఈయన కవిత్వంతోపాటు వచనంలో కూడా సిద్ధహస్తులు. ఈయన తొలి నవల 'Ravdt, Svart (Red and Black)' 1983లో ప్రచురితమై ప్రపంచవ్యాప్తంగా 40 భాషల్లోకి అనువదితమైంది.

శాంతి బహుమతి

ఇరాన్‌కు చెందిన మానవ హక్కుల, స్త్రీల హక్కుల ఉద్యమకారిణి నార్గిస్ మొహమ్మదికి ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతి లభించింది. 'స్త్రీల అణచివేతకు వ్యతిరేకంగా, మానవ హక్కుల పరిరక్షణ, అందరి స్వేచ్ఛ' కోసం పోరాడుతున్నందుకు ఈమెకు నోబెల్ శాంతి బహుమతి దక్కింది.

• ఈమె ఇరాన్‌లో మహిళలపై జరుగుతున్న దాష్టీకాలు, అణచివేత నిబంధనలు, ఇరాన్ జైళ్లలో రాజకీయ ఖైదీలపై, మహిళలపై లైంగిక వేధింపులు, ఇరాన్ ప్రభుత్వం విరివిగా అమలుచేస్తున్న ఉరిశిక్ష, మానవ హక్కుల ఉల్లంఘన, మోరల్ పోలీసింగ్ వంటి అనేక అణచివేతలకు వ్యతిరేకంగా రెండున్నర దశాబ్దాలకు పైగా పోరాడుతున్నారు. 13 సార్లు అరెస్ట్ అయ్యారు. అయిదుసార్లు జైలుశిక్షను అనుభవించిన 51 సంవత్సరాల నర్గీస్ 31 సంవత్సరాలు జైలులోనే ఉన్నారు. 154 కొరడా దెబ్బల శిక్ష కూడా అనుభవించారు. ప్రస్తుతం ఈమె ఇంకా జైలులోనే ఉన్నారు.

• 2022 సెప్టెంబరులో హిజాబ్ ధరించకుండా ఉన్నందుకు మహ్సా అమినే అనే యువతిని పోలీసులు మోరల్ పోలీసింగ్‌కు పాల్పడి కొట్టడంతో తీవ్రంగా గాయపడి మరణించింది. ఈ ఘటన ఇరాన్‌లో అనేకమంది మహిళలు హిజాబ్‌కు వ్యతిరేకంగా పెద్ద ఉద్యమాన్నే చేపట్టడానికి కారణమైంది. ఆ సమయంలో నార్గిస్ చాలా ప్రభావవంతంగా ఈ అంశాన్ని అంతర్జాతీయ సమాజానికి తన రచనల ద్వారా చేరవేశారు.

పోటీ పరీక్షల ప్రత్యేకం
కరెంట్ ఆఫైర్స్



ఎం.బాలలత,
సివిల్స్ మెంటార్



జేమ్స్ ఏ రాబిన్సన్



డరేన్ ఎసిమోగ్లూ



సైమన్ జాన్సన్

అర్థశాస్త్రంలో ముగ్గురికి నోబెల్

వ్యవస్థలు, సంస్థల అసమర్థత దేశానికి ఎలా చేటు చేస్తుందన్న అంశంపై పరిశోధనలు చేసిన డరేన్ ఎసిమోగ్లూ, సైమన్ జాన్సన్, జేమ్స్ ఏ రాబిన్సన్

స్టాక్‌హోమ్: దేశంలోని సంస్థలు, వ్యవస్థల అసమర్థత కారణంగా ఆ దేశం ఎలా పేదరికంలోనే మగ్గిపోతుందనే అంశాలపై విస్తృత పరిశోధనలు చేసిన ముగ్గురు ఆర్థికవేత్తలకు అర్థశాస్త్రంలో ఈ ఏడాది నోబెల్ పురస్కారం దక్కింది. ఆయా సమాజాల్లో నిబంధనలను తుంగలో తొక్కడం, సంస్థలు, వ్యవస్థల్లో లోపాలు ఆ దేశాభివృద్ధికి ఎలా పెనుశాపాలుగా మారతాయనే అంశాలను డరేన్ ఎసిమోగ్లూ, సైమన్ జాన్సన్, జేమ్స్ ఏ రాబిన్సన్‌లు చక్కగా విడమర్చి చెప్పారని రాయల్ స్వీడిష్ అకాడమీ సైన్స్ విభాగ నోబెల్ కమిటీ కొనియాడింది. ఈ మేరకు ముగ్గురికీ నోబెల్‌ను ప్రకటిస్తూ సోమవారం కమిటీ ఒక ప్రకటన విడుదలచేసింది. ఎసిమోగ్లూ, జాన్సన్‌లు అమెరికాలోని ప్రతిష్టాత్మక మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో సేవలందిస్తుండగా షికాగో విశ్వవిద్యాలయంలో రాబిన్సన్ పనిచేస్తున్నారు. '' దేశాల మధ్య ఆర్థిక అసమానతలను తగ్గించడం అనేది శతాబ్దాలుగా ప్రపంచం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లలో ఒకటి. ఆదాయ, ఆర్థికాభివృద్ధి అసమానతలను రూపుమాపడంలో అక్కడి వ్యవస్థల కీలకపాత్రను ఆర్థికవేత్తలు స్పష్టంగా పేర్కొన్నారు'' అని ఆర్థికశాస్త్ర కమిటీ చైర్మన్ జాకబ్ సెవెన్‌సన్ వ్యాఖ్యానించారు. తనకు నోబెల్ రావడంపై 57 ఏళ్ల ఎసిమోగ్లూ ఆశ్చర్యం వ్యక్తంచేశారు.

దేశాలు ఎందుకు సక్సెస్ కాలేవు?

అవార్డ్ విషయం తెలిశాక తుర్కియే దేశస్థుడైన ఎసిమోగ్లూ మాట్లాడారు. ''ప్రజాస్వామ్యయుత వ్యవస్థల గొప్పతనాన్ని ఈ అవార్డ్ గుర్తించింది. అభివృద్ధిలో దేశాలు ఎందుకు వెనుకబడతాయని రాబిన్సన్, నేను కలిసి పరిశోధించాం. ప్రజాస్వామ్యం అనేది సర్వరోగ నివారిణి కాదు. ఒక్కోసారి ఎన్నికలు వచ్చినప్పుడే సంక్షోభాలు ముంచుకొస్తాయి'' అని అన్నారు. ఒకే పార్టీ ఏలుబడిలో ఉన్న చైనా ఎలా అభివృద్ధి పథంలో దూసుకుపోగల్గుతోందని విలేఖరులు ప్రశ్నించగా.. '' శక్తివంతమైన అధికారయంత్రాంగం ఉన్న చైనా లాంటి దేశాల్లో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు, వినూత్న ఆవిష్కరణల కోసం ఎన్నో అవరోధాలను దాటుతున్నారు'' అని అన్నారు. 12 ఏళ్ల క్రితం ఎసిమోగ్లూ, రాబిన్సన్ రాసిన ' వై నేషన్స్ ఫెయిల్: ది ఆరిజన్స్ ఆఫ్ పవర్, ప్రాస్పారిటీ, పూర్' పుస్తకం అత్యధిక కాపీలు అమ్ముడుపోయింది. వ్యక్తుల తప్పిదాలే ఆయా దేశాలను పేదదేశాలుగా మిగిలిపోవడానికి కారణమని రచయితలు ఆ పుస్తకంలో వివరించారు. సరిగ్గా అమెరికా–మెక్సికో సరిహద్దులో ఉన్న ఆరిజోనా రాష్ట్ర నోగేల్స్ సిటీ భిన్న పరిస్థితులను ఆర్థికవేత్తలు చక్కటి ఉదాహరణగా తీసుకున్నారు. అమెరికా వైపు ఉన్న నోగేల్స్ సిటీ ఉత్తరప్రాంత వాసులు ప్రశాంతంగా జీవిస్తున్నారు. ఆయుర్దాయం ఎక్కువ. ఎక్కువ మంది విద్యార్థులు హైస్కూల్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేస్తున్నారు. అదే దక్షిణవైపు ప్రాంత ప్రజలు పేదరికంలో మగ్గిపోతున్నారు. అక్కడ వ్యవస్థీకృత నేరాలు ఎక్కువ. ఆ ప్రాంతంలో వ్యాపారాలు చేయడం కూడా రిస్క్‌తో కూడిన వ్యవహారం. అవినీతి రాజకీయనేతలను అధికారం నుంచి కిందకు దింపడం కూడా చాలా కష్టం. అమెరికాలో అయితే పౌరుల ఆస్తిహక్కుల పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుంది. ఇలాంటి విధానాలే ఒకరకంగా దేశం బాగుపడటానికి బాటలువేస్తాయి '' అని ఎసిమోగ్లూ వివరించారు.

వ్యవస్థలకు తగ్గుతున్న ఆదరణ

దురదృష్టవశాత్తు ఇటీవలి కాలంలో అమెరికా, యూరప్‌లలో ప్రజాస్వామ్యయుత వ్యవస్థలకు ఆదరణ తగ్గుతోంది. తమకు అన్యాయం జరిగిందని ప్రజలు భావించిన సందర్భాల్లో ప్రజాస్వామ్యదేశాలు ఓడిపోయినట్లే లెక్క. ఇలాంటి ఉదంతాలు ప్రజాస్వామ్యదేశాలు మేల్కొనాల్సిన తరుణం వచ్చిందని గుర్తుచేస్తాయి. సుపరిపాలన అందించేందుకు దేశాలు మళ్లీ ప్రయత్నించాలి'' అని ఎసిమోగ్లూ అన్నారు.

మహమ్మారి కట్టడిలో ఆపరేషన్ నమస్తే!

ఇటీవల ప్రపంచాన్ని కుదిపేదిన మహా విపత్తు కరోనా. చైనాలో పుట్టిన ఈ వైరస్ మహమ్మారి అత్యంత వేగంగా అన్ని దేశాలను కమ్మేసింది. ఆరోగ్య సంరక్షణ వ్యవస్థల్లోని లోపాలను బట్టబయలు చేసింది. ప్రజలు, ప్రభుత్వాలు స్తంభించిపోయే స్థితిని సృష్టించింది. ఎన్నడూ చూడని లాక్‌డౌన్‌లు, జనతా కర్ఫ్యూలు, సామాజిక దూరం పేరుతో ఇంటా బయటా ఆంక్షలు, నిర్బంధాలను చూపించింది. అంతటా ఆరోగ్య అత్యయిక పరిస్థితిని తెచ్చిన ఈ జైవిక విపత్తు గురించి, దాని పుట్టుక నుంచి కట్టడి వరకు పర్యవసానాలు, పరిణామాలపై పోటీ పరీక్షార్థులు సమగ్ర అవగాహనతో ఉండాలి. కరోనా వైరస్ నిర్మాణం, స్వభావం, సంక్రమణ, వ్యాప్తి, వ్యాధి లక్షణాలు, చికిత్స పద్ధతులు, వినియోగించిన ఔషధాలతో పాటు నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు; వివిధ ప్రభుత్వ విభాగాలు చేపట్టిన చర్యలు, అందించిన సేవలు, వ్యాధి నియంత్రణలో ఉపయోగించిన సాంకేతికత, అందుబాటులోకి వచ్చిన పలు టీకాలు, వాటి ఉత్పత్తి సంస్థల గురించి తెలుసుకోవాలి.


కరోనా వైరస్

మానవ కారక విపత్తు - కొవిడ్-19

1. 2020, ఆగస్టు 11న రష్యా ప్రపంచంలోనే మొదట తయారుచేసిన కరోనా వైరస్ వ్యాక్సిన్ పేరు?
   1) కొవాగ్జిన్ 2) స్పుత్నిక్ వి
   3) రోషియా-1 4) గమలేయా
2. కరోనాకు ఆస్పత్రి బీమా పాలసీ ఇచ్చేందుకు ఫోన్ పే సంస్థ, బజాజ్ అలియాంజ్ జనరల్ ఇన్సూరెన్స్‌తో జత కట్టింది. ఆ బీమా పాలసీ పేరేమిటి?
   1) కరోనా ఐఎన్ఎస్ 2) ప్రొటెక్ట్ కరోనా
   3) కరోనా కేర్ 4) సేఫ్ కేర్
3. ఫ్రంట్‌లైన్ వర్కర్స్ కోసం బయో సూట్‌ను అభివృద్ధి పరచిన సంస్థ పేరు?
   1) ఇస్రో 2) డీఆర్‌డీఓ
   3) ఐసీఎంఆర్ 4) డబ్ల్యూహెచ్ఓ
4. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఇన్నోవేషన్ విభాగం, ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఎఐసీటీఈ)లు కొవిడ్-19పై పోరాటానికి ప్రారంభించిన ఆన్‌లైన్ ఛాలెంజ్ పేరు?
   1) సద్గుణ్ 2) సేన
   3) సమాధాన్ 4) సంభవ్
5. కొవిడ్-19తో పోరాడుతున్న హెల్త్‌వర్కర్ల కోసం కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టిన బీమా పథకం పేరు?
   1) రాష్ట్రీయ స్వస్థ్య బీమా యోజన
   2) ఆయుష్మాన్ భారత్
   3) ఆవాజ్ ఆరోగ్య బీమా పథకం
   4) ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన
6. ప్లేగు వ్యాధిపై పోరాడటానికి బొంబాయిలో 1897లో మొదటిసారిగా అమలు చేసిన ఈ చట్టాన్ని కరోనా వ్యాప్తిని అడ్డుకోవడానికి ప్రస్తుతం అమలు చేస్తున్నారు. ఆ చట్టం ఏది?
   1) పాండమిక్ యాక్ట్, 1897
   2) ఎపిడమిక్ యాక్ట్, 1897
   3) బుబోనిక్ యాక్ట్, 1897
   4) వైరస్ డిసీజ్ యాక్ట్, 1897
7. కరోనా వైరస్ ఏ తరహాకు చెందింది?
   1) ప్రొటీన్ వైరస్ 2) డీఎన్ఏ వైరస్
   3) ఆర్ఎన్ఏ వైరస్ 4) విటమిన్ వైరస్
8. కరోనా వైరస్ దృష్ట్యా భారత దేశంలో మొదటి లాక్‌డౌన్‌ను ఎప్పటి నుంచి ఎప్పటి వరకు అమలు చేశారు?
   1) 12-04-2020 నుంచి 03-05-2020 (21 రోజులు)
   2) 15-04-2020 నుంచి 03-05-2020 (21 రోజులు)
   3) 24-03-2020 నుంచి 13-04-2020 (21 రోజులు)
   4) 25-03-2020 నుంచి 14-04-2020 (21 రోజులు)
9. కరోనా వారియర్స్‌పై భారత వైమానిక దళం ఏ రోజున పూల వర్షం కురిపించింది?
   1) 05-04-2020 2) 03-05-2020
   3) 03-06-2020 4) 22-03-2020
10. భారతదేశ వ్యాప్తంగా జనతా కర్ఫ్యూను ఎప్పుడు పాటించారు?
    1) 2020, మార్చి 21 ఉదయం 7 నుంచి రాత్రి 9 వరకు (14 గంటలు)
    2) 2020, మార్చి 22 ఉదయం 7 నుంచి రాత్రి 9 వరకు (14 గంటలు)
    3) 2020, మార్చి 23 ఉదయం 7 నుంచి రాత్రి 9 వరకు (14 గంటలు)
    4) 2020, మార్చి 24 ఉదయం 7 నుంచి రాత్రి 9 వరకు (14 గంటలు)
11. కొవిడ్-19ను పసిగట్టడానికి భారతదేశంలో 'ఆరోగ్య సేతు' యాప్‌ను ఎప్పుడు ఆవిష్కరించారు?
    1) 02-04-2020 2) 10-04-2020
    3) 25-03-2020 4) 01-04-2020
12. చైనాకు వెలుపల మొదటి కొవిడ్-19 కేసు ఎక్కడ బయటపడింది?
    1) ఇటలీ (13-01-2020)
    2) యూఎస్ఏ (13-01-2020)
    3) స్పెయిన్ (13-01-2020)
    4) థాయిలాండ్ (13-01-2020)
13. కొవిడ్-19 సమస్యను ఎదుర్కోవడానికి టీమ్ 11ను ఏర్పాటు చేసిన రాష్ట్రప్రభుత్వం ఏది?
    1) రాజస్థాన్ 2) ఉత్తరాఖండ్
    3) పంజాబ్ 4) ఉత్తర్‌ప్రదేశ్
14. కొవిడ్-19 కేసులు పెరుగుతుండటంతో భారతదేశంలో కర్ఫ్యూ విధించిన మొదటి రాష్ట్రం ఏది?
    1) పంజాబ్ 2) మహారాష్ట్ర
    3) ఒడిశా 4) ఉత్తర్‌ప్రదేశ్
15. కరోనా వైరస్‌ను ఎపిడమిక్‌గా ప్రకటించిన మొదటి రాష్ట్రం ఏది?
    1) మహారాష్ట్ర 2) ఉత్తర్‌ప్రదేశ్
    3) హరియాణా 4) కేరళ
16. కొవిడ్-19పై అవగాహన పెంచడానికి పంజాబ్ ప్రభుత్వం ప్రారంభించిన యాప్ ఏది?
    1) షాన్ ఎ పంజాబ్ 2) కోవా కరోనా
    3) కోవా పంజాబ్ 4) కరోనా ట్రాకర్ పంజాబ్
17. యాంటీ మైక్రోబియల్ ఐదు లేయర్ల ఫేస్ మాస్క్‌ను తయారుచేసిన ఐఐటీ ఏది?
    1) ఐఐటీ, బీహెచ్‌యూ (వారణాసి)
    2) ఐఐటీ, గువాహటి
    3) ఐఐటీ, ఖరగ్‌పుర్
    4) ఐఐటీ, మండి

విపత్తు నిర్వహణ


విపత్తు వేళ ఆర్మీ సేవలు

(ముందు పేజీ తరువాయి భాగం)

18. పోర్టబుల్ ఆస్పత్రి అయిన 'మెడిక్యాబ్'ను అభివృద్ధి చేసిన ఐఐటీ ఏది?
1) ఐఐటీ, బీహెచ్‌యూ (వారణాసి)
2) ఐఐటీ, గువాహటి
3) ఐఐటీ, ఖరగ్‌పుర్
4) ఐఐటీ, మద్రాస్

19. కొవిడ్–19కు సంబంధించి యూజర్లలో అవగాహన పెంచడం కోసం గూగుల్ ప్రారంభించిన కొత్త వెబ్ సైట్ ఏది?
1) Google.com/corona
2) Google.com/covid-19
3) Google.com/coronavirus
4) Google.com/covidvirus

20. కొవిడ్–19కు సంబంధించి అవగాహన పెంచడం కోసం ఫేస్‌బుక్ ప్రవేశపెట్టిన కొత్త ఫీచర్?
1) Whatsapp news 2) Whatsapp feed
3) Whatsapp chatbot
4) Whatsapp corona news

21. కొవిడ్–19కు సంబంధించి అవగాహన పెంచడం కోసం ఇన్‌స్టాగ్రామ్ ప్రవేశపెట్టిన కొత్త ఫీచర్?
1) Instagram news 2) Instagram feed
3) Instagram corona 4) Instagram covid

22. సామాజిక దూరాన్ని పాటించడంలో సహాయపడటం కోసం **'Sodar'** అనే యాప్‌ను ప్రారంభించిన కంపెనీ ఏది?
1) ఫేస్‌బుక్ 2) ట్విటర్ (**X** వేదిక)
3) టీసీఎస్ 4) గూగుల్

23. కరోనా మహమ్మారి సమయంలో పరిశుభ్రత కోసం డ్రోన్లను ఉపయోగించిన నగరం ఏది?
1) న్యూదిల్లీ 2) పఠాన్‌కోట్
3) ముంబయి 4) ఇందౌర్

24. కొవిడ్–19ను ఎదుర్కొనేందుకు 'ఆపరేషన్ నమస్తే'ను ప్రారంభించిన విభాగం?
1) భారత సైన్యం
2) భారత నావికాదళం
3) భారతీయ తీరప్రాంత భద్రతా దళం
4) భారతీయ వైమానిక దళం

25. కరోనా వైరస్‌కు ఆ పేరు ఎందుకు వచ్చింది?
1) దానికి ఆకుల్లాంటి కొమ్ములు ఉండటం వల్ల
2) దానికి కిరీటం లాంటి కొమ్ములు ఉండటం వల్ల
3) ఇటుకల్లాంటి ఉపరితల నిర్మాణం ఉండటం వల్ల
4) దానికి పూరేకల్లాంటి కొమ్ములు ఉండటం వల్ల

26. కరోనా వైరస్ ఒకరి నుంచి మరొకరికి ఏ విధంగా సోకుతుంది?
1) ఒక వ్యక్తి తుమ్మడం, దగ్గడం చేసిననప్పుడు ఆ తుంపర్లు గాలిలో వ్యాపించడం లేదా నేల మీద, పరిసర ఉపరితలాలపై పడటం వల్ల
2) సమీపంలోని మరొక వ్యక్తి ఈ తుంపర్లను పీల్చడం లేదా ఉపరితలాలను తాకి, ఆ చేతులతో తన ముఖం, కళ్లు, నోటిని తాకడం వల్ల
3) వ్యాధి సోకిన వ్యక్తి నుంచి ఒక మీటరు కంటే తక్కువ దూరంలో ఉండటం వల్ల.
4) పైవన్నీ

27. ప్రపంచ ఆరోగ్య సంస్థ 2020, ఫిబ్రవరి 11న 2019 నోవల్ కరోనా వైరస్ వ్యాప్తికి కారణమవుతున్న వ్యాధికి అధికారిక పేరును ప్రకటించింది. వ్యాధి కొత్త పేరు ఏమిటి?
1) కోవ్ఎన్-19 2) కొవిడ్-19
3) కోన్‌వి-19 4) కోన్‌విడ్-19

28. కొవిడ్–19 కాలంలో 'స్టే హోమ్ విత్ బుక్స్' అనే కార్యక్రమాన్ని ప్రారంభించింది ఎవరు?
1) దిల్లీ ప్రభుత్వం 2) నేషనల్ బుక్ ట్రస్ట్
3) సీబీఎస్ఈ 4) డీఆర్‌డీఓ

29. కింది వాటిలో ప్రొటీన్ ఆధారిత కరోనా వైరస్ వ్యాక్సిన్ ఏది?
1) కొవాగ్జిన్ 2) నొవావ్యాక్స్
3) స్పుత్నిక్ వి 4) కొవిషీల్డ్

30. ఆరోగ్య సంరక్షణ ఏర్పాట్లలో ఏబీహెచ్ఆర్ (ఆల్కహాల్ బేస్డ్ హ్యాండ్ రబ్)లో సెంటర్ ఫర్ డిసీజ్ అండ్ కంట్రోల్ (సీడీసీ) ఎంత శాతం ఇథనాల్ లేదా ఐసో ప్రొపనాల్‌ను సిఫార్సు చేసింది?
1) 70% పైగా ఇథనాల్, 60% పైగా ఐసోప్రొపనాల్
2) 60% పైగా ఇథనాల్, 70% పైగా ఐసోప్రొపనాల్
3) 70% పైగా ఇథనాల్, 80% పైగా ఐసోప్రొపనాల్
4) 80% పైగా ఇథనాల్, 70% పైగా ఐసోప్రొపనాల్

31. హైడ్రోక్లోరోక్విన్, క్లోరోక్విన్‌లు ఎలాంటి ఔషధాలు?
1) యాంటీ వైరల్ 2) యాంటీ మలేరియల్
3) యాంటీ బ్యాక్టీరియల్ 4) ఏదీకాదు

32. కరోనా వైరస్‌ను గుర్తించేందుకు నిర్వహించే **RT-PCR** పరీక్షలో నాసోఫారింక్స్ స్వాబ్‌ను తీసుకుంటారు. అయితే **RT-PCR** పూర్తి పేరేంటి?
1) Real Time Polymerase Chain Test
2) Reverse Transcription Polymerase Chain Test
3) Real Transcription Polymerase Chain Test
4) Reverse Transcription Polymerase Chain Technique

33. స్పుత్నిక్ వి ఎలాంటి తరహా కరోనా వైరస్ వ్యాక్సిన్?
1) ప్రొటీన్ ఆధారిత
2) న్యూక్లియోసైడ్ మోడిఫైడ్ ఎం-ఆర్ఎన్ఏ
3) వైరల్ వెక్టర్
4) ఇన్‌యాక్టివేటెడ్ వైరస్

34. రెమ్‌డెసివిర్‌ను అభివృద్ధి చేసిన బయోఫార్మాస్యూటికల్ కంపెనీ ఏది?
1) ఫైజర్
2) చుగాయి ఫార్మాస్యూటికల్స్
3) ఎలి లిల్లీ అండ్ ఇన్‌సైట్ కార్పొరేషన్
4) గిలిడ్ సైన్సెస్

సమాధానాలు

1-2; 2-3; 3-2; 4-3; 5-4; 6-2; 7-3; 8-4; 9-2; 10-4; 11-1; 12-4; 13-4; 14-1; 15-3; 16-3; 17-1; 18-4; 19-2; 20-3; 21-2; 22-4; 23-4; 24-1; 25-2; 26-4; 27-2; 28-2; 29-2; 30-2; 31-2; 32-2; 33-3; 34-4.

భూపటలంలో ప్రాణవాయువే అధికం!

భూమి అంతర్నిర్మాణం

భూమి పలు పొరలతో కూడిన ఖగోళ పదార్థం. బాహ్యంగా మైదానాలు, సముద్రాలు, కొండలు, పర్వతాలు, ఎడారులు లాంటి భౌతిక స్వరూపాలతో కనిపిస్తుంది. అలాగే అంతర్భాగాన్ని పరిశీలిస్తే భూపటలం, భూప్రావారం, బాహ్య కేంద్ర మండలం, అంతరకేంద్ర మండలం అనే నాలుగు ప్రధాన పొరలుగా ఉంటుంది. అంతర పొరల్లోని వివిధ మూలకాల కారణంగా భూమి పలు భౌతిక, రసాయన లక్షణాలను సంతరించుకుంటుంది. లోపలికి వెళ్లే కొద్దీ సాంద్రత, ఉష్ణోగ్రత, తరంగాల వ్యాప్తిలో మార్పులు జరుగుతాయి. సంక్లిష్టంగా ఉండే భూమి అంతర్నిర్మాణంపై పోటీ పరీక్షార్థులకు తగిన పరిజ్ఞానం ఉండాలి. భూ పటలంలో, మిగతా పొరల్లో ఉండే మూలకాలు, పరిమాణం పరంగా వాటి శాతాలు, భూప్రావారాల తీరు, వాటి మందం, స్వభావాలతోపాటు భూమి లోపలి అమరికను ప్రత్యక్షంగా, వివరించే విధానాలు, అనువర్తనాలను తెలుసుకోవాలి.



1. **కింది వాటిలో సరికాని సమాధానాన్ని గుర్తించండి.**

ఎ) భూమి అంతర్నిర్మాణాన్ని గనుల తవ్వకం, డ్రిల్లింగ్ అనే ప్రత్యక్ష విధానాల ద్వారా తెలుసుకుంటారు.

బి) భూమి అంతర్నిర్మాణాన్ని భూకంప తరంగాలు, ఉల్కలు లాంటి ప్రత్యక్ష విధానాల ద్వారా తెలుసుకుంటారు.

సి) భూమి అంతర్నిర్మాణాన్ని ప్రత్యక్ష ఆధారాలైన అయస్కాంత శక్తి, గురుత్వాకర్షణ శక్తి ద్వారా కూడా తెలుసుకోవచ్చు.

డి) భూమి అంతర్నిర్మాణాన్ని ప్రత్యక్ష ఆధారమైన అగ్నిపర్వత విస్ఫోటంతో వచ్చే పదార్థాల ద్వారా తెలుసుకోవచ్చు.

1) ఎ, బి 2) బి, సి 3) సి, డి 4) డి, ఎ

2. **భూమి కూర్పు రసాయనాల ఆధారంగా కింది వాటిని జతపరచండి.**

ఎ) ఇనుము	1) 30.1%
బి) సిలికాన్	2) 32.1%
సి) ఆక్సిజన్	3) 13.9%
డి) మెగ్నీషియం	4) 15.1%

1) ఎ-2, బి-4, సి-1, డి-3 2) ఎ-2, బి-3, సి-1, డి-4

3) ఎ-2, బి-4, సి-3, డి-1 4) ఎ-1, బి-2, సి-3, డి-4

3. **కింది వాటిని జతపరచండి.**

ఎ) కన్రాడ్ విచ్ఛిన్న పొర	1) భూపటలం, భూప్రావారం
బి) రెపెట్టి విచ్ఛిన్న పొర	2) ఎగువ పటలం, దిగువ పటలం
సి) మెహిరో విసిక్ విచ్ఛిన్న పొర	3) అంతర కేంద్రక, బాహ్య కేంద్రక పొర
డి) లెహ్‌మాన్ విచ్ఛిన్న పొర	4) ఎగువ ప్రావారం, దిగువ ప్రావారం

1) ఎ-2, బి-4, సి-1, డి-3 2) ఎ-1, బి-2, సి-3, డి-4

3) ఎ-4, బి-2, సి-3, డి-1 4) ఎ-4, బి-1, సి-3, డి-2

4. **కింది వాటిలో సరికాని సమాధానాన్ని గుర్తించండి.**

ఎ) భూపటలంపై ఉన్న మూలకాల్లో అత్యధికంగా ఆక్సిజన్ ఉంది.

బి) భూపటలంపై ఉన్న మూలకాల్లో సిలికాన్ 8.1% ఉంది.

సి) భూపటలంపై ఇనుము 46.6% ఉంది.

డి) భూపటలంపై ఉన్న మూలకాల్లో అల్యూమినియం మూడో స్థానంలో ఉంది.

1) ఎ, బి 2) బి, సి 3) సి, డి 4) ఎ, డి

5. **కింది వాక్యాలను సరిచూడండి.**

ప్రతిపాదన-(ఎ): బాహ్య పటలాన్ని సియాల్ పొర అని కూడా అంటారు.

కారణం-(ఆర్): బాహ్య పటలంలో రసాయనికంగా సిలికా, అల్యూమినియంలు లభిస్తాయి.

1) ఎ సరికాదు, ఆర్ సరైంది.

2) ఎ సరైంది, ఆర్ సరికాదు.

3) ఎ, ఆర్ లు రెండూ సరైనవి.

4) ఎ, ఆర్ లు రెండూ సరైనవి కావు.

6. **కింది వాక్యాల్లో సరైంది?**

1) భూమి అంతర్నిర్మాణంలో బాహ్య పటలం సాంద్రత 2.7 గ్రా./సీసీ.

2) బాహ్య పటలం అనేది ఖండాలపై తక్కువ మందంతో, సముద్ర గర్భంలో అధిక మందంతో ఉంటుంది.

3) అగ్నిశిలలు, రూపాంతర శిలలు, అవక్షేప శిలలు బాహ్య పటలంలో భాగంగా కనిపిస్తాయి.

4) పైవన్నీ

7. **కింది వాటిలో సరైన వాక్యాలను గుర్తించండి.**

1) భూకేంద్రం వద్ద సగటు ఉష్ణోగ్రత 6000 °C ఉంటుంది.

2) భూకేంద్రం వద్ద సాంద్రత దాదాపుగా 13 గ్రా./సీసీ. వరకు ఉంటుంది.

3) భూకేంద్రం వద్ద సాధారణంగా లభించే ఖనిజాలు నికెల్, ఫెర్రస్.

4) పైవన్నీ

8. **కింది వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించండి.**

ఎ) బాహ్య ప్రావారానికి, అంతర ప్రావారానికి మధ్య గోలిటోసిన్ పొర ఉంటుంది.

బి) బాహ్య ప్రావారంలో సాంద్రత 3.5 గ్రా./సీసీ. వరకు ఉంటుంది.

సి) అంతర ప్రావారంలో సాంద్రత 4.5 గ్రా./సీసీ. వరకు ఉంటుంది.

డి) బాహ్య ప్రావారాన్ని 'ఎస్థనోస్ఫియర్' అని కూడా అంటారు.

1) ఎ, బి 2) సి, డి

3) ఎ, బి, సి 4) పైవన్నీ

9. **కింది వాటిలో భూకేంద్రం గురించి సరైన సమాధానాన్ని గుర్తించండి.**

1) భూప్రావారానికి, భూకేంద్రానికి మధ్య గుటెన్‌బర్గ్ విచ్ఛిన్న పొర ఉంటుంది.

2) బాహ్య కేంద్రంలో మందం దాదాపుగా 2400 మీ. ఉంటుంది.

3) బాహ్య కేంద్రంలో మాగ్మా ద్రవరూపంలో ఉంటుంది. 4) పైవన్నీ

10. **భూగోళంపై ఉన్న పటలంలో మూలకాలు, వాటి బరువు శాతం ఆధారంగా కింది వాటిని జతపరచండి.**

ఎ) ఆక్సిజన్	1) 5.05%
బి) సిలికాన్	2) 8.07%
సి) అల్యూమినియం	3) 27.69%
డి) ఇనుము	4) 46.71%

1) ఎ-4, బి-3, సి-2, డి-1 2) ఎ-1, బి-2, సి-3, డి-4

3) ఎ-4, బి-1, సి-3, డి-2 4) ఎ-1, బి-4, సి-3, డి-2

11. **కింది వాటిలో సరైన వాక్యాలను గుర్తించండి.**

ఎ) భూమి లోపల మూలకాల్లో నికెల్ దాదాపుగా 1.8% ఉంటుంది.

బి) భూపటలంపై ఉన్న మూలకాల్లో క్యాల్షియం దాదాపుగా 3.6% ఉంటుంది.

డీఎస్సీ 2024 - జాగ్రఫీ

(ముందు పేజీ తరువాయి భాగం)

సి) భూమి లోపల మూలకాల్లో క్యాల్షియం దాదాపుగా 1.5% ఉంటుంది.

డి) భూపటలంపై ఉన్న మూలకాల్లో మెగ్నీషియం 1.5% ఉంది.

1) ఎ, బి, సి, డి 2) ఎ, బి

3) సి, డి 4) ఎ, బి, సి

12. కింది వాటిలో భూప్రావారం గురించి సరైన వాక్యాలను గుర్తించండి.

ఎ) బాహ్య ప్రావారానికి, అంతర ప్రావారానికి మధ్య గోలిటోసిన్ పొర ప్రత్యేకంగా ఏర్పడి ఉంటుంది.

బి) బాహ్య ప్రావారం భూకంప తరంగాల వేగం సెకనుకు 11.3 కి.మీ. వరకు ఉంటుంది.

సి) బాహ్య ప్రావారాన్ని 'ఎస్థనోస్ఫియర్' అంటారు.

డి) అంతర ప్రావారాన్ని 'మెసోస్ఫియర్' అని పిలుస్తారు.

1) ఎ, బి, సి 2) బి, సి

3) సి, డి 4) ఎ, బి, సి, డి

13. భూపటలంలోని మూలకాలకు సంబంధించి సరికాని వాక్యాలను గుర్తించండి.

ఎ) భూపటలంపై ఆక్సిజన్ అధిక ఘనపరిమాణంలో ఉంటుంది.

బి) భూపటలంపై అల్యూమినియం దాదాపుగా 8.07% బరువు ఉంటుంది.

సి) భూపటలంపై ఇనుము దాదాపుగా 27% బరువు ఉంటుంది.

డి) భూపటలంపై సిలికాన్ దాదాపుగా 5% బరువు ఉంటుంది.

1) ఎ, బి 2) బి, సి 3) సి, డి 4) ఎ, డి

14. కింది వాటిని జతపరచండి.

భూపటలంలోని మూలకాలు	వాటి బరువు శాతం
ఎ) సోడియం	1) 2.58
బి) పొటాషియం	2) 2.75
సి) మెగ్నీషియం	3) 3.6
డి) క్యాల్షియం	4) 2.09

1) ఎ-2, బి-1, సి-4, డి-3 2) ఎ-4, బి-1, సి-3, డి-2

3) ఎ-4, బి-3, సి-2, డి-1 4) ఎ-1, బి-4, సి-3, డి-2

15. కింది వాటిలో సరైనవి గుర్తించండి.

ఎ) భూకంప తరంగాలు భూమి అంతర్నిర్మాణం గురించి తెలుసుకోవడానికి పరోక్ష ఆధారాలు.

బి) ఉపరితల శిలలు భూమి అంతర్నిర్మాణం తెలుసుకోవడానికి ప్రత్యక్ష ఆధారాలు.

సి) అయస్కాంత శక్తి అనేది భూమి లోపల ఉన్న పదార్థాల గురించి వివరిస్తుంది.

డి) భూమిలోపల అధికంగాలభించే మూలకంఆక్సిజన్.

1) ఎ, బి, సి, డి 2) ఎ, బి, సి

3) బి, సి 4) సి, డి

16. కింది వాటిని జతపరచండి.

భూమిలోని మూలకాలు	శాతం
ఎ) సల్ఫర్	1) 1.4
బి) నికెల్	2) 1.5
సి) క్యాల్షియం	3) 2.9
డి) అల్యూమినియం	4) 1.8

1) ఎ-4, బి-3, సి-2, డి-1

2) ఎ-1, బి-3, సి-2, డి-4

3) ఎ-4, బి-2, సి-3, డి-1

4) ఎ-3, బి-4, సి-2, డి-1

17. కింది వాటిని జతపరచండి.

ఎ) సిమా పొర	1) బాహ్య పటలం
బి) సియాల్ పొర	2) అంతర పటలం
సి) నిఫె పొర	3) బాహ్య ప్రావారం
డి) ఎస్థనోస్ఫియర్	4) భూకేంద్రం

1) ఎ-2, బి-1, సి-4, డి-3 2) ఎ-4, బి-3, సి-2, డి-1

3) ఎ-1 బి-4, సి-2, డి-3 4) ఎ-2, బి-4, సి-3, డి-1

18. కింది వాక్యాలను సరిచూడండి.

ఎ) భూమి లోపల ఉన్న మూలకాల్లో నికెల్ దాదాపుగా 18% ఉంటుంది.

బి) భూమి లోపల ఉన్న మూలకాల్లో క్యాల్షియం 15 శాతంగా ఉంటుంది.

సి) భూమి లోపల ఉన్న మూలకాల్లో మెగ్నీషియం దాదాపుగా 13.9%.

డి) భూమి లోపల ఉన్న మూలకాల్లో అత్యధికంగా ఉండే మూడో మూలకం సిలికాన్.

1) ఎ, బి లు సరికావు; సి, డి లు సరైనవి.

2) ఎ, బి, సి, డి లు సరైనవి.

3) ఎ, బి, సి లు సరైనవి; డి సరికాదు.

4) ఎ, బి, సి, డి లు సరికావు.

19. కింది వాక్యాలను సరిచూడండి.

ఎ) భూగోళంపై ఉన్న భూపటలంలోని మూలకాల్లో పొటాషియం దాదాపుగా 3% బరువు ఉంటుంది.

బి) భూగోళంపై ఉన్న భూపటలంలోని మూలకాల్లో అల్యూమినియం దాదాపుగా 8% బరువు ఉంటుంది.

సి) భూగోళంపై ఉన్న భూపటలంలోని మూలకాల్లో ఇనుము ఘనపరిమాణం మొత్తం 0.43% ఉంటుంది.

డి) భూగోళంపై ఉన్న భూపటలంలోని మూలకాల్లో సోడియం ఘనపరిమాణం 1.32% ఉంటుంది.

1) ఎ, బి లు సరైనవి; సి, డి లు సరికావు.

2) ఎ, బి, సి, డి లు సరైనవి.

3) ఎ, బి, సి లు సరైనవి; డి సరికాదు.

4) ఎ, బి, డి లు సరైనవి; సి సరికాదు.



రచయిత:
బండ్ల శ్రీధర్

సమాధానాలు

1-2; 2-1; 3-1; 4-2; 5-3; 6-4; 7-4; 8-4; 9-4; 10-1; 11-1; 12-4; 13-3; 14-1; 15-2; 16-4; 17-1; 18-1; 19-2.

కాస్త నిబ్బరంగా... కంగారు పడకుండా!

మాదిరి ప్రశ్నలు

1. విపత్తు నిర్వహణ సిబ్బంది దేనిలో శిక్షణ పొందాలి?
   1) ప్రాథమిక చికిత్స 2) పరిశుభ్రత
   3) భయాందోళనపై సలహా 4) పైవన్నీ
2. కిందివాటిలో ఇండియాలోని ముఖ్యమైన విపత్తు ఏది?
   1) 1977 తుపాను (ఆంధ్రప్రదేశ్)
   2) 2004 సునామీ (తమిళనాడు, కేరళ)
   3) 2005 భూకంపం (కశ్మీర్)
   4) పైవన్నీ
3. ఏ అఖిల భారత సర్వీస్ సభ్యుల ప్రాథమిక శిక్షణలో విపత్తు నిర్వహణను ఒక భాగంగా చేర్చారు?
   1) ఇండియన్ అడ్మినిస్ట్రేషన్ సర్వీస్
   2) ఇండియన్ పోలీస్ సర్వీస్
   3) ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్
   4) పైవన్నీ
4. 2012, జనవరిలో తెహ్రీ హైడ్రో డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులకు విపత్తు నిర్వహణ ప్రాథమిక అంశాల మీద శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించింది ఎవరు?
   1) నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్
   2) నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ
   3) ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్
   4) నేషనల్ సివిల్ డిఫెన్స్ కాలేజ్
5. నేషనల్ ప్లాట్‌ఫామ్ ఫర్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ సెక్రటేరియట్ ఎక్కడుంది?
   1) న్యూదిల్లీ 2) కొచ్చి
   3) అహ్మదాబాద్ 4) విశాఖపట్నం
6. విపత్తు వల్ల నష్టం కలిగిన ప్రాంతాల్లో ఏ రకమైన అవస్థాపన సౌకర్యాలను కల్పించాలి?
   1) రహదారులు, వంతెనల పునర్నిర్మాణం
   2) తాత్కాలిక నివాసాల స్థాయిని పెంచడం
   3) తిరిగి స్థాపించిన ప్రాంతాల్లో సౌకర్యాలు కల్పించడం
   4) పైవన్నీ
7. కిందివారిలో స్టేట్ క్రైసిస్ మేనేజ్‌మెంట్ కమిటీ అధ్యక్షుడు ఎవరు?
   1) ముఖ్య కార్యదర్శి 2) ముఖ్యమంత్రి
   3) ఆర్థిక కార్యదర్శి 4) ఆర్థిక మంత్రి
8. భారతదేశంలో కరవుల వల్ల కలిగే విపత్తులన్నీ పర్యవేక్షించే వ్యవహారాల సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖ?
   1) హోంమంత్రిత్వ శాఖ
   2) వ్యవసాయ మంత్రిత్వ శాఖ
   3) గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ
   4) ఆర్థిక మంత్రిత్వ శాఖ
9. మొదటి విపత్తు నిర్వహణ మహాసభను ఎప్పుడు ప్రారంభించారు?
   1) 2006, నవంబరు 29
   2) 2005, అక్టోబరు 26
   3) 2004, నవంబరు 29
   4) 2007, అక్టోబరు 29
10. దేశంలోని విపత్తు నిర్వహణ కార్యక్రమాలను సమన్వయం చేసే కేంద్ర మంత్రిత్వ శాఖ ఏది?
    1) గ్రామీణాభివృద్ధి శాఖ 2) రక్షణ శాఖ
    3) దేశీయ వ్యవహారాల శాఖ 4) ప్రసారాల శాఖ
11. విపత్తు నిర్వహణ బృందంలో ఉండాల్సింది?
    1) అవగాహనను పెంపొందించే బృందం
    2) ప్రథమ చికిత్స బృందం
    3) అన్వేషణ, రక్షణ బృందం
    4) పైవన్నీ
12. ఐక్యరాజ్యసమితి విపత్తు నిర్వహణ టీమ్ (UNDMT) ఎక్కడి విపత్తుల వల్ల కలిగే సమస్యలను తీర్చడానికి బాధ్యత వహిస్తుంది?
    1) ఆసియా 2) ఆఫ్రికా
    3) ఉత్తర అమెరికా 4) ప్రపంచమంతటా
13. 1990 దశాబ్దాన్ని ఏ సంస్థ 'అంతర్జాతీయ ప్రకృతి విపత్తు తగ్గింపు దశాబ్దం'గా ప్రకటించింది?
    1) ఐక్యరాజ్యసమితి సాధారణ సభ
    2) ఆసియా అభివృద్ధి బ్యాంకు
    3) ప్రపంచ బ్యాంకు 4) UNESCO
14. విపత్తు నిర్వహణ చట్టం కింద ఏర్పడిన యంత్రాంగాలు?
    1) జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ
    2) రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ
    3) జిల్లా విపత్తు నిర్వహణ సంస్థ 4) పైవన్నీ
15. జాతీయ విపత్తు నిర్వహణ చట్టం దేన్ని ఏర్పరచింది?
    1) జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ
    2) విపత్తు నిర్వహణ జాతీయ సంస్థ
    3) జాతీయ విపత్తు ప్రతిస్పందన దళ సంస్థ
    4) పైవన్నీ
16. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ ఎవరు?
    1) ప్రధానమంత్రి 2) హోంమంత్రిత్వశాఖ
    3) రక్షణ శాఖ 4) ముఖ్యమంత్రి
17. కోస్టల్ వల్నరబిలిటీ ఇండెక్స్ (సి.వి.ఐ.)ని హైదరాబాద్‌లో ఇటీవల ఎవరు విడుదల చేశారు?
    1) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ
    2) జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ
    3) భారత వాతావరణ శాఖ
    4) జాతీయ సముద్ర సమాచార సర్వీసుల కేంద్రం
18. భారతదేశంలో విపత్తు నష్ట నివారణకు మొదటి జాతీయ వేదిక ఇతివృత్తం?
    1) అభివృద్ధిలో ప్రధాన విపత్తు నష్ట నివారణ: నష్టం నుంచి త్వరగా కోలుకోవడం
    2) తూర్పు తీరంలో విపత్తుల నివారణ
    3) ఇండియాలో విపత్తుల సంభవం, నివారణ

(ముందు పేజీ తరువాయి భాగం)



భిన్న భౌగోళిక, నైసర్గిక స్వరూపాలతో విభిన్న వాతావరణ పరిస్థితులతో ఉన్న ప్రాంతంలో ప్రకృతి ప్రకోపాలకు, ఆకస్మిక విపత్తులకు అవకాశాలు ఎక్కువ. ఏటా ఏదో ఒక ప్రమాదం ఎక్కడో ఒకచోట దేశంలో సంభవిస్తూనే ఉంటుంది. ఇందుకు అనుగుణంగా కేంద్ర స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పటిష్ఠమైన విపత్తు నిర్వహణ వ్యవస్థలు, ప్రతిస్పందన యంత్రాంగాలు, ప్రత్యేక బృందాలు ఉన్నాయి. విపత్తులను ముందుగానే పసిగట్టి హెచ్చరించే సాంకేతిక పరిజ్ఞానం కూడా అందుబాటులో ఉంది. మొత్తం ఈ వ్యవస్థ నిర్మాణం, పనితీరు గురించి పోటీ పరీక్షార్థులు సమగ్రంగా తెలుసుకోవాలి. విపత్తుల రకాలు, స్వభావాలు, దేశం ఎదుర్కొంటున్న రకరకాల విపత్తులు, జాతీయ విపత్తు నిర్వహణ చట్టం ద్వారా ఏర్పాటైన సంస్థలు, పర్యవేక్షక వ్యవస్థలతో పాటు విపత్తుల సమయాల్లో వ్యవహరించాల్సిన తీరు, తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, పాటించాల్సిన నిబంధనలు, ప్రతిస్పందన సమయంలో వినియోగించే పరికరాలపై అవగాహనతో ఉండాలి.

డీఎస్సీ 2024 - విపత్తు నిర్వహణ



న్యూదిల్లీలోని ఎన్‌పీడీఆర్‌ఆర్ కార్యాలయం

4) అభివృద్ధిలో ప్రధాన విపత్తు నష్ట తీవ్రతను తగ్గించడం: జాతీయ దృష్టికోణ ఆవశ్యకత

19. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్) ఉన్న చోటు?
1) న్యూదిల్లీ 2) హైదరాబాద్
3) విశాఖపట్నం 4) కొచ్చి

20. ఇండియాలో విపత్తు నిర్వహణ చట్టం ఎప్పుడు చేశారు?
1) 2004 2) 2005 3) 2006 4) 2007

21. జాతీయ విపత్తు ప్రతిస్పందన నిధి 2011-12లో ఆంధ్రప్రదేశ్‌కు ఎంత కేటాయించారు?
1) రూ. 508.84 కోట్లు 2) రూ. 538.28 కోట్లు
3) రూ. 560.99 కోట్లు 4) రూ. 589.04 కోట్లు

22. ప్రపంచ విపత్తు నిర్వహణ సమావేశం 2005లో ఎక్కడ జరిగింది?
1) మలేసియా 2) జపాన్
3) ఇండొనేసియా 4) థాయిలాండ్

23. జాతీయ విపత్తు నిర్వహణ విధానానికి మంత్రి వర్గం అనుమతి ఇచ్చిన సంవత్సరం?
1) 2009 2) 2008 3) 2007 4) 2010

24. భౌతిక శైథిల్యం ఏ మార్పుల వల్ల కలుగుతుంది?
1) వర్షాలు 2) ఉష్ణోగ్రత
3) గాలి దిశ 4) తేమ

25. పాఠశాల విపత్తు నిర్వహణ ప్రణాళికలో అంతర్భాగాలు?
1) ప్రపంచ గుర్తింపు, అంచనా
2) అధ్యాపకులు, పాఠశాల యాజమాన్యాన్ని చైతన్యం చేయడం
3) పటాలను తయారుచేయడం
4) పైవన్నీ

26. విపత్తు నిర్వహణలో కిందివాటిలో ఏది శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తుంది?
1) నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ మేనేజ్‌మెంట్
2) నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్
3) నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్
4) నేషనల్ పోలీస్ అకాడమీ

27. కిందివాటిలో ఏది ఒక జిల్లాను తీవ్ర తుపాను తాకినప్పుడు ఎక్కువ ఉపయోగపడుతుంది?
1) ల్యాండ్‌లైన్ 2) మొబైల్ ఫోన్
3) వాకీటాకీ 4) ఉపగ్రహ ఫోన్

28. భూకంపంలో కూలిపోయిన భవన శిథిలాల కింద చిక్కుకుపోయిన వారిని గుర్తించడానికి ఉపయోగించే పరికరం ఏది?
1) అతినీలలోహిత కెమెరాలు
2) సోనార్‌లు
3) పరారుణ కెమెరాలు 4) రాడార్‌లు

29. కిందివాటిలో భారత్‌లో ఏ దుర్ఘటన అవకాశం తక్కువగా ఉంది?
1) తుపాను 2) టోర్నడో
3) భూకంపం 4) వరదలు

30. విపత్తు నిర్వహణకు ఏది అత్యంత అవసరం?
1) చురుకైన ముందస్తు వ్యూహం
2) ప్రతిస్పందన వ్యూహం
3) ఏది అవసరమైతే ఆ వ్యూహం
4) ఏ వ్యూహం అవసరం లేదు

31. ఎన్‌డీఆర్‌ఎఫ్ 10వ బెటాలియన్ ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడ ఉంది?
1) విశాఖపట్నం 2) విజయవాడ
3) నెల్లూరు 4) గుంటూరు

32. జనావాసాలు లేని ప్రదేశంలో వచ్చిన భారీ భూకంపం?
1) ఒక ప్రమాదం 2) ఒక విపత్తు
3) ఒక ఆశించదగిన సంఘటన
4) ఒక ప్రాకృతిక సంఘటన

33. ప్రాథమిక చికిత్సలో ముఖ్యమైన నియమం ఏమిటి?
1) త్వరగా పరిగెత్తాలి - వేచి చూడకూడదు
2) ఉన్నచోట ఉండాలి - కదలకూడదు
3) నిబ్బరంగా ఉండాలి - కంగారు పడకూడదు
4) మంచి చేయి - సహాయం వస్తుంది.

34. విపత్తు జరిగిన తర్వాత కోలుకోవడం, పునర్నిర్మాణంపై ఐక్యరాజ్యసమితి వ్యవస్థ ప్రస్తుత ఆలోచనా విధానం ఏమిటి?
1) కనిష్ఠ పునరుద్ధరణ
2) మునుపటి స్థితి పునరుద్ధరణ
3) మునుపటి కంటే చక్కగా నిర్మించడం
4) సమయ సమయానికి మారుతుంది

35. జోధ్‌పుర్ ప్రాంతంలో, పైన్ను రిజర్వాయర్, సరస్సు నుంచి భూమి కిందగా ప్రవహించే నీటిని సంగ్రహించే దిగుడు మెట్ల బావులను ఏమని పిలుస్తారు?
1) తాలాబ్‌లు 2) బాంధీలు
3) బావ్లీలు 4) ఝులారాలు

సమాధానాలు

1-4; 2-4; 3-4; 4-3; 5-1; 6-4; 7-1; 8-2; 9-1; 10-3; 11-4; 12-4; 13-1; 14-4; 15-4; 16-1; 17-4; 18-1; 19-1; 20-2; 21-2; 22-2; 23-1; 24-2; 25-4; 26-4; 27-4; 28-3; 29-2; 30-1; 31-4; 32-4; 33-3; 34-3; 35-4.

సామాజిక సంస్కరణలు

1. కిందివాటిని జతచేయండి.

1) బి.ఆర్.అంబేడ్కర్	ఎ) ఒకే కులం - ఒకే మతం - ఒకే దేవుడు
2) జ్యోతిరావు పులే	బి) వేదాలకు మరలి పోండి
3) నారాయణ గురు	సి) నేను ఇక్కడ నీవు మళ్లీ అక్కడే
4) దయానంద సరస్వతి	డి) మేము కూడా మనుషులమే

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి 2) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3) 1-డి, 2-సి, 3-ఎ, 4-బి 4) 1-డి, 2-బి, 3-సి, 4-ఎ

2. కింది వాక్యాల్లో తప్పుగా ఉన్నదేది?
1) సింగ్ సభలు 1873 అమృత్‌సర్‌లో, 1879 లాహోర్‌లో స్థాపించారు.
2) వేదసమాజం 1865లో మద్రాసు వద్ద స్థాపన.
3) యంగ్‌బెంగాల్ ఉద్యమం 1820లో ప్రారంభం.
4) ప్రార్థన సమాజం 1867లో స్థాపించారు.

3. గేట్ వే టు మధురై దేవాలయాన్ని థామస్ డేనియల్ గీసిన సంవత్సరం?
1) 1872 2) 1972 3) 1792 4) 1782

4. కింది వాటిలో రాజా రామ్‌మోహన్ రాయ్‌కి సంబంధించనది?
ఎ) పర్షియన్, సంస్కృతం, ఇతర భారతీయ యూరోపియన్ భాషల్లో పండితుడు.
బి) సతీసహగమన ఆచారం ప్రాచీన గ్రంథాల్లో మాత్రమే ఉందని అభిప్రాయపడ్డారు.
సి) 1829లో సతీసహగమనం నిషేధించడానికి ఇతడు ప్రధాన కారకుడు.
డి) రామ్‌మోహన్ రాయ్ (1772-1833) మధ్య జీవించి ఉన్నారు.
1) ఎ, బి 2) డి 3) బి 4) ఎ

5. అరబిక్ భాషలో ఖురాన్ ఆధారంగా విద్యావ్యాప్తిని ప్రోత్సహించినవారు?
1) బేగం రోఖియా షకావత్ 2) ముంతాజ్ అలీ
3) సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్
4) మహ్మద్ అలీ జిన్నా

6. కిందివాటిలో 1840లో బొంబాయిలో స్థాపించిన పరమహంస మండలితో సంబంధం లేనివారు?
ఎ) రామకృష్ణ పరమహంస బి) దాదాబా పాండురంగ
సి) దుర్గారాం మెహతాజీ డి) ఘాస్‌దాస్
1) ఎ, బి 2) సి, డి 3) బి, సి 4) ఎ, డి

7. సైనిక పాఠశాలలో విద్యాబోధన చేసినవారు ఎవరు?
1) జ్యోతిరావు పులే తండ్రి
2) నారాయణగురు తండ్రి
3) అంబేడ్కర్ తండ్రి 4) సావిత్రిబాయి పులే తండ్రి

8. కిందివాటిలో సరైన సమాధానం?
ఎ) సత్నామీ ఉద్యమం - ఘాస్‌దాస్ మధ్యభారత్‌లో ప్రారంభించారు.
బి) హరిదాస్ ఠాగూర్ - తూర్పు బెంగాల్‌లో మత్వా తెగ వారి కోసం ఉద్యమం చేశారు.

నేను ఇక్కడ..

1) ఎ, బి లు సరైనవి. 2) ఎ, బి లు సరికావు.
3) ఎ సరైంది, బి సరికాదు.
4) ఎ సరికాదు, బి సరైంది.

9. కిందివాటిలో అంబేడ్కర్ గురించి సరికాని వాక్యం?
1) 1991లో అమెరికా నుంచి భారత్‌కు వచ్చారు.
2) 1927లో దళితులు ఆలయప్రవేశం మొదలు పెట్టారు.
3) 1927 నుంచి 1935ల మధ్య అంబేడ్కర్ 3 ఉద్యమాలు చేశారు.
4) అగ్రవర్ణాల అధికారం గురించి రచనలు చేయలేదు.

10. "మీ ప్రకటన చూడండి మీ భాష మీకు అర్థం అవుతుందా?"
1) గాంధీజీ 2) దయానంద
3) అబ్రహాం లింకన్ 4) జ్యోతిరావు పులే

11. కిందివాటిలో రాజా రామ్‌మోహన్ రాయ్ గురించి పరిగణించండి.
ఎ) మహిళలకు స్వేచ్ఛా సమానత్వం ఇవ్వాలి.
బి) సతి ఆచారం నిర్మూలించాలి.
సి) సతి ఆచారానికి సంబంధించిన ఆచరణలు ప్రాచీన గ్రంథాల్లో లేవు.
డి) స్త్రీలను ఇంటికి, వంటగదికి పరిమితం చేయరాదు.
1) ఎ, బి, డి 2) ఎ, బి, సి, డి
3) బి, సి, డి 4) ఎ, సి, డి

12. ప్రాచీన గ్రంథాలను ఉపయోగించి వితంతువులకు మళ్లీ పెళ్లి చేయవచ్చు అని సూచించినవారు?
1) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
2) రామ్‌మోహన్ రాయ్
3) కందుకూరి వీరేశలింగం 4) కేశవ చంద్రసేన్

13. బ్రహ్మసమాజం స్థాపించిన సంవత్సరం?
1) 1839 2) 1828 3) 1840 4) 1856

14. కిందివారిలో కలకత్తాలో బాలికల కోసం పాఠశాలను స్థాపించినవారు?
1) రాజా రామ్‌మోహన్ రాయ్
2) ఈశ్వరచంద్ర
3) కేశవ చంద్రసేన్ 4) కందుకూరి

15. కొవ్వొత్తుల వెలుగులో రహస్యంగా విద్యాభ్యాసం చేసిన మహిళ?
1) ముంతాజ్ అలీ 2) కాదంబరి గంగూలీ
3) రాస్‌సుందరీదేవి 4) సావిత్రిబాయి పులే

16. మహిళలు ఏ సంవత్సరం నాటికి విశ్వవిద్యాలయాల్లో ప్రవేశించారు?
1) 1880 2) 1890 3) 1900 4) 1910

17. 'స్త్రీ పురుషతుల్నా' అనే గ్రంథం రచించినవారు?
1) తారాబాయి షిండే 2) పండిత రమాబాయి
3) సావిత్రిబాయి 4) సరోజినీ నాయుడు

(ముందు పేజీ తరువాయి భాగం)

నీవు మళ్లీ అక్కడే !

భారతీయ సమాజంలో అనాదిగా పాతుకుపోయిన అసమాన తలను తొలగించి సమసమాజం, సామాజిక అభివృద్ధి కోసం ఎందరో మేధావులు, సంఘసంస్కర్తలు అలుపెరగని పోరాటాలు చేశారు. మతం ముసుగులో జరుగుతున్న నేరాలు, దుశ్చర్యలు, మౌఢ్యాలను ఎండగడుతూ, అంధవిశ్వాసాలు, నిరక్షరాస్యత లాంటి సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు ఉద్యమాలు నిర్వహించారు. సమాజంలో చైతన్యం తీసుకొచ్చి నాగరిక జీవన విధానాలు నేర్పారు. రామకృష్ణ పరమహంస, దయానంద సరస్వతి, రాజా రామ్‌మోహన్ రాయ్, ఈశ్వర చంద్ర విద్యాసాగర్, జ్యోతిరావు ఫులే, నారాయణగురు, ముంతాజ్ అలీ, సయ్యద్ అహ్మద్‌ఖాన్, కందుకూరి వీరేశ లింగం, రామస్వామి నాయకర్, అంబేడ్కర్ తదితరులు సమాజంలో పరివర్తన కోసం కృషి చేశారు. కులతత్వం, పిడివాదం, ఛాందసవాదాలను వదిలించుకుని ఆధునిక భావాలు అలవరచుకోవాలని ప్రచారం చేశారు. ఆధునిక యుగంలో సమాజ జాగృతికి, మహిళాభ్యున్నతికి దోహదపడిన ఈ సంస్కరణ ఉద్యమాలు, సంబంధిత సంస్థల గురించి పోటీ పరీక్షార్థులకు అవగాహన ఉండాలి. ప్రముఖ సంఘసంస్కర్తల రచనలు, నినాదాలు, పోరాటాలు, తెచ్చిన మార్పులను తెలుసుకోవాలి.



డీఎస్సీ - చరిత్ర


జ్యోతిరావు ఫులే


రాస్‌సుందరీ దేవి

18. రమాబాయి సరస్వతి గురించి సరైన వాక్యాలు గుర్తించండి.
ఎ) ఆమె బిరుదు పండిత.
బి) వితంతు అనాథ శరణాలయం స్థాపించారు.
సి) 'హై క్యాస్ట్ ఉమెన్' అనే గ్రంథం రచించారు.
డి) మహిళలకు వృత్తి పనుల్లో శిక్షణ ఇచ్చారు.
1) ఎ, బి 2) ఎ, బి, సి
3) ఎ, బి, సి, డి 4) ఎ, బి, డి

19. "పశువులతో ప్రవర్తించినట్లు పురుషులు మహిళల పట్ల ప్రవర్తిస్తున్నారు" అని అన్నవారు?
1) రమాబాయి 2) తారాబాయి
3) సావిత్రిబాయి 4) వివేకానంద

20. పరమహంస మండలి గురించి సరైన వాక్యాలు గుర్తించండి.
ఎ) దీన్ని 1840లో స్థాపించారు.
బి) స్థాపకులు దుర్గారాం మోహతాజీ, దాదోబా పాండురంగ.
సి) ఈ సంస్థ సభ్యులు రహస్యంగా సమావేశాలు ఏర్పాటు చేస్తారు.
డి) దళితులను తాకడం, వారి ఆహారం తినడం లాంటివి చేస్తుంది.
1) ఎ, బి, సి, డి 2) బి, సి
3) ఎ, బి, డి 4) ఎ, సి, డి

21. సత్నామీ ఉద్యమం చేసినవారు?
1) ఘాస్‌దాస్ 2) హరిదాస్ ఠాగూర్
3) సదాసింగ్ 4) జ్యోతిరావు ఫులే

22. మత్వా తెగకు చెందిన ప్రముఖుడు?
1) నారాయణ గురు 2) హరిదాస్ ఠాగూర్
3) రామస్వామి నాయకర్ 4) దాదాబా పాండురంగ

23. "మానవాళిది ఒకటే కులం, ఒకటే మతం, ఒక్కడే దేవుడు"
1) రామస్వామి 2) నారాయణ గురు
3) దాదాబా పాండురంగ 4) జ్యోతిరావు ఫులే

24. జ్యోతిరావు ఫులే గురించి సరికానిది ఏది?
ఎ) 1827లో జన్మించారు.
బి) హిందూ విద్యాలయంలో విద్యాభ్యాసం చేశారు.
సి) ఆర్యులు ఇతర దేశస్థులని అన్నారు.
డి) గొప్పవారమనే బ్రాహ్మణ వాదనను ఖండించారు.
1) ఎ, బి 2) బి మాత్రమే
3) సి మాత్రమే 4) సి, డి

25. "నేను ఇక్కడ నీవు మళ్లీ అక్కడే" అని ఎవరన్నారు?
1) డా.బి.ఆర్.అంబేడ్కర్ 2) జ్యోతిరావు ఫులే
3) రామస్వామి నాయకర్ 4) నారాయణ గురు

26. 'గులాంగిరి' అనే నవలను జ్యోతిరావు ఫులే ఏ సంవత్సరంలో రాశారు?
1) 1875 2) 1873 3) 1784 4) 1874

27. ఆర్యసమాజం స్థాపించిన సంవత్సరం?
1) 1875 2) 1865 3) 1870 4) 1880

28. 'మేము కూడా మనుషులమే' అని అన్నది ఎవరు?
1) అంబేడ్కర్ 2) జ్యోతిరావు ఫులే
3) నారాయణ గురు 4) కేశవ చంద్రసేన్

29. దళితుల ఆలయ ప్రవేశం కోసం ఉద్యమం చేసినవారు?
1) బి.ఆర్.అంబేడ్కర్ 2) రామస్వామి నాయకర్
3) నారాయణ గురు 4) జ్యోతిరావు ఫులే

30. 'గేట్ వే టు ది మధురై'ను 1792లో గీసింది?
1) వెరియర్ ఎల్విన్ 2) బల్తాజర్ ఫోల్విన్
3) థామస్ డేనియల్ 4) జేమ్స్ మిల్

31. ఆత్మగౌరవ ఉద్యమం ఎవరు చేశారు?
1) రామస్వామి నాయకర్ 2) నారాయణ గురు
3) గాంధీజీ 4) జ్యోతిరావు ఫులే

32. వేద సమాజం స్థాపించిన సంవత్సరం?
1) 1866 2) 1874 3) 1864 4) 1890

33. అలీగఢ్ ఉద్యమం ఏ సంవత్సరంలో జరిగింది?
1) 1875 2) 1895 3) 1865 4) 1855

34. కిందివాటిలో సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్ గురించి సరైంది ఏది?
1) M.A.O. ని స్థాపించారు.
2) 1864లో విజ్ఞానశాస్త్ర సంఘం స్థాపించారు.
3) ముస్లింలలో సంస్కరణలు చేశారు.
4) పైవన్నీ

35. సింగ్ సభలు ఏర్పడిన సంవత్సరం?
1) 1873 2) 1879
3) 1, 2 4) 1891



రచయిత: గద్దె నరసింహారావు

సమాధానాలు

1-3, 2-2, 3-3, 4-3, 5-2, 6-4, 7-3, 8-1, 9-4, 10-3, 11-2, 12-1, 13-2, 14-2, 15-3, 16-1, 17-1, 18-3, 19-1, 20-1, 21-1, 22-2, 23-2, 24-2, 25-2, 26-2, 27-1, 28-1, 29-1, 30-3, 31-1, 32-3, 33-1, 34-4, 35-3.

అతడే మొగలుల పాలిట సింహస్వప్నం!

శివాజీ - మహారాష్ట్రులు

1. మహారాష్ట్ర విజృంభణకు తోడ్పడిన అంశాలు?
   1) తుకారాం, రామదాసు బోధనలు
   2) మహారాష్ట్ర భౌగోళిక పరిస్థితులు
   3) శివాజీ నాయకత్వం
   4) పైవన్నీ
2. శివాజీ తల్లిదండ్రులు ఎవరు?
   1) దాదాజీ కోండదేవ్ - జిజియాబాయి
   2) సమర్థ రామదాసు - జిజియాబాయి
   3) షాజీ భోంస్లే - జిజియాబాయి
   4) జిజియాబాయి - లఖుచీ
3. శివాజీ యుద్ధ గురువు, సంరక్షకుడు ఎవరు?
   1) సమర్థ రామదాసు 2) దాదాజీ కోండదేవ్
   3) షాజీ భోంస్లే 4) షాజహాన్
4. దశబోధ అనే గ్రంథం రచించింది ఎవరు?
   1) సమర్థ రామదాసు 2) దాదాజీ కోండదేవ్
   3) షాజీ భోంస్లే 4) జిజియాబాయి
5. శివాజీ 1646 మొదటగా ఆక్రమించిన దుర్గం?
   1) పురంధర్ 2) సింహగఢ్
   3) తోరణదుర్గం 4) రాయ్‌గఢ్ దుర్గం
6. మహారాష్ట్ర సామ్రాజ్య పితామహుడైన శివాజీ జన్మించిన సంవత్సరం?
   1) 1267, ఏప్రిల్ 20 2) 1672, ఏప్రిల్ 20
   3) 1627, ఏప్రిల్ 21 4) 1627, ఏప్రిల్ 20
7. శివాజీ నాన్న షాజీ భోంస్లే ఎవరి వద్ద పనిచేశాడు?
   1) అహ్మద్‌నగర్ - బీదర్ సుల్తానులు
   2) బీజాపుర్ - బీరార్ సుల్తానులు
   3) బీజాపుర్ - అహ్మద్‌నగర్ సుల్తానులు
   4) అహ్మద్‌నగర్ - బీజాపుర్ సుల్తానులు
8. శివాజీ సైనిక కార్యకలాపాలు మొదలుపెట్టే సమయానికి అతడికి ఎన్ని సంవత్సరాలు?
   1) 13 2) 14 3) 19 4) 15
9. శివాజీ ఏ ప్రాంతంలో కోటను నిర్మించి తన కార్యకలాపాలకు కేంద్రంగా చేసుకున్నాడు?
   1) తోరణదుర్గం 2) రాయ్‌గఢ్
   3) కోండన్ 4) సింహగఢ్
10. శివాజీ పేరు ప్రతిష్ఠలు పెంచడానికి కారణమైన విజయాలు?
    ఎ) అఫ్జల్‌ఖాన్‌పై విజయం
    బి) ఔరంగజేబు బంధువైన షయిస్థఖాన్‌పై విజయం
    1) ఎ, బి 2) ఎ మాత్రమే
    3) బి మాత్రమే 4) ఏదీకాదు
11. 1665 అంబర్ రాజు రాజా జైసింగ్, శివాజీల మధ్య జరిగిన పురంధర్ సంధిలో లేనిది?
    1) శివాజీ సాలీనా 4,00,000 ఆదాయం వచ్చే 23 కోటలను మొగలులకు స్వాధీనం చేశాడు.
    2) శంభాజీని 5 వేల మంది అశ్వికులతో మొగల్ ఆస్థానానికి పంపేందుకు అంగీకరించాడు.
    3) 13 ఏళ్లపాటు 40 లక్షల రూపాయల పన్నులు చెల్లించేందుకు శివాజీ అంగీకరించాడు.
    4) శివాజీ ఇకపై దండయాత్రలు చేయనని ఒప్పందం చేసుకున్నాడు.
12. శివాజీ వసూలు చేసిన పన్నులు?
    1) బేత్ 2) సర్దేశ్‌ముఖి 3) 1, 2 4) బలి
13. పురంధర్‌లోని ఏ ఆలయాన్ని అఫ్జల్‌ఖాన్ ధ్వంసం చేశాడు?
    1) విఠలాలయం 2) రంగనాథ ఆలయం
    3) దుర్గామాత ఆలయం 4) శ్రీరాముడి ఆలయం
14. రాజా జైసింగ్ – శివాజీ మధ్య యుద్ధం జరిగిన సంవత్సరం?
    1) 1664 2) 1665 3) 1667 4) 1668
15. శివాజీకి పట్టాభిషేకం ఎప్పుడు జరిగింది?
    1) 1674, జూన్ 16 2) 1674, జులై 16
    3) 1764, జనవరి 6 4) 1764, జూన్ 16
16. శివాజీ బిరుదులు?
    1) ఛత్రపతి 2) హిందూ ధర్మోద్ధారక
    3) 1, 2 4) స్వరాజ్యం
17. శివాజీ చివరిగా ఆక్రమించుకున్న ప్రాంతం కానిది?
    1) జింజి 2) బళ్లారి 3) వెల్లూరు 4) నెల్లూరు
18. శివాజీ పట్టాభిషేకానికి హాజరైన ఆంగ్లేయ రాయబారి?
    1) ఆక్సిండన్ 2) పీతాంబర్
    3) షేనాయ్ 4) సర్ థామస్ రో
19. శివాజీ తన సామ్రాజ్యాన్ని ఏ విధంగా విభజించాడు?
    1) స్వరాజ్ 2) మొగలాయ్
    3) 1, 2 4) మహారాష్ట్ర రాజ్యం
20. శివాజీ పరిపాలనలో మంత్రిమండలిని ఏమంటారు?
    1) నవరత్నాలు 2) అష్టప్రధాన్
    3) అష్టదిగ్గజాలు 4) మంత్రి ప్రముఖ్
21. కింది వాటిని జతచేయండి.

1) పీష్వా	ఎ) ఆర్థికమంత్రి
2) అమాత్యుడు	బి) విదేశీ వ్యవహారాల మంత్రి
3) సుమంత్	సి) ప్రధానమంత్రి
4) సచివ్	డి) సమాచార శాఖామంత్రి
	ఇ) విద్యామంత్రి

    1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
    2) 1-ఇ, 2-ఎ, 3-బి, 4-డి
    3) 1-సి, 2-ఎ, 3-బి, 4-డి
    4) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి
22. కిందివారిలో శివాజీ మంత్రిమండలి అధికారి కానివారు?
    1) దివాన్ 2) ఫడ్నిస్ 3) చిట్నీస్ 4) ఫౌజ్‌దార్
23. శివాజీ అశ్విక దళంలో ముఖ్య విభాగాలు?
    1) బర్గీలు 2) సిలాహీదార్
    3) ముస్సుద్దార్ 4) 1, 2
24. శివాజీ తర్వాత రాజ్యానికి వచ్చింది ఎవరు?
    1) శంభాజీ 2) రాజారామ్
    3) దానాజీ జాదవ్ 4) పరశురామ్

భారతదేశ చరిత్రలో హిందువుల ఆత్మాభిమానానికి ప్రతీకగా, విశ్వాసాల పరిరక్షకులుగా నిలిచిన వారిలో మరాఠా పాలకులకు విశిష్ట స్థానం ఉంది. మధ్యయుగంలో శక్తిమంతులైన మొగలుల పాలనను ఎదిరించి, మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన శివాజీ భారతమాత ముద్దుబిడ్డగా, జాతికి ఆరాధ్య యోధుడిగా శాశ్వత కీర్తి పొందారు. హిందూ ధర్మోద్ధారకుడిగా, ఛత్రపతిగా వెలిగిన ఆ వీరుడి చరిత్ర, చేసిన యుద్ధాలు, సాధించిన విజయాలు, పాలనా విధానం, పన్నుల వ్యవస్థ, వారసుల విశేషాలు లాంటివన్నీ పోటీ పరీక్షలకు చదవాల్సిన అంశాలే. శివాజీ ఆశయాలను కొనసాగిస్తూ, హిందూ మతం, ధర్మం, సంస్కృతిని కాపాడి చరిత్రలో గొప్పవారుగా నిలిచిన పీష్వాలు, ఇతర మరాఠా పాలకులు, ప్రతినిధులు, వీరి చేతిలో భంగపడిన సుల్తాన్‌ల గురించి సమగ్రంగా తెలుసుకోవాలి.


శివాజీ

డీఎస్సీ-2024 భారతదేశ చరిత్ర

25. శంభాజీకి సన్నిహితంగా ఉన్న స్నేహితుడు?
1) శంకర్ కవి 2) కవి కనకరాజ్
3) కవి కైలాస్ 4) కవి రాజు

26. శంభాజీ ఆశ్రయం పొందిన మొగల్ రాజకుమారుడు?
1) అక్బర్ కుమారుడు 2) షాజహాన్ కుమారుడు
3) ఔరంగజేబు కుమారుడు
4) రెండో అక్బర్ కుమారుడు

27. శంభాజీ తర్వాత రాజు ఎవరు?
1) రెండో శంభాజీ 2) రాజారామ్
3) సాహూ 4) రామచంద్రదేవ్

28. అష్టప్రధానుల్లో ప్రతినిధి అనే కొత్త పదవి సృష్టించి మంత్రుల సంఖ్య 9కి పెంచింది ఎవరు?
1) శంభాజీ 2) సాహూ
3) రాజారామ్ 4) రామచంద్రదేవ్

29. మహారాష్ట్ర పాలకురాలు తారాబాయిని అణిచివేయడానికి ప్రయత్నించిన మొగల్ చక్రవర్తి ఎవరు?
1) షాజహాన్ 2) ఔరంగజేబు
3) జహంగీర్ 4) రెండో అక్బర్

30. 1707లో సాహూని జైలు నుంచి విడుదల చేసిన మొగల్ చక్రవర్తి?
1) మొదటి బహదూర్‌షా 2) రెండో బహదూర్ షా
3) ఔరంగజేబు 4) రెండో అక్బర్

31. పీష్వాలకు అధిక అధికారం ఇచ్చి తను నామమాత్రంగా మిగిలిన మరాఠా రాజు?
1) తారాబాయి 2) సాహూ
3) రాజారామ్ 4) రామరాజు

32. కింది పీష్వాలను వరుసలో అమర్చండి.
ఎ) బాలాజీ బాజీరావు బి) బాలాజీ విశ్వనాథ్
సి) మాధవరావు డి) మొదటి బాజీరావు
1) ఎ, బి, సి, డి 2) బి, ఎ, డి, సి
3) బి, డి, ఎ, సి 4) సి, డి, ఎ, బి

33. మహారాష్ట్ర సామ్రాజ్య ద్వితీయ స్థాపకుడు?
1) బాలాజీ బాజీరావు 2) బాలాజీ విశ్వనాథ్
3) మాధవరావు 4) నారాయణ రావు

34. పీష్వాలందరిలో అత్యంత సమర్థుడు ఎవరు?
1) మొదటి బాజీరావు 2) బాలాజీ విశ్వనాథ్
3) బాలాజీ బాజీరావు 4) రెండో బాజీరావు

35. 'హిండ్ పడ్‌పడ్ షాహీ' అనే సిద్ధాంతాన్ని ఎవరు ప్రతిపాదించారు?
1) మొదటి బాజీరావు 2) బాలాజీ బాజీరావు
3) రఘునాథరావు 4) రెండో బాజీరావు

36. నిజాం-ఉల్-ముల్క్‌ను ఓడించిన పీష్వా ఎవరు?
1) మొదటి బాజీరావు 2) రెండో బాజీరావు
3) నారాయణ రావు 4) రఘునాథరావు

37. మరాఠా సర్దారులను, వారి ప్రాంతాలను జతచేయండి.
1) గ్వాలియర్ ఎ) భోంస్లేలు
2) నాగ్‌పుర్ బి) సింధియాలు
3) బరోడా సి) హోల్కార్లు
4) ఇందౌర్ డి) గైక్వాడ్‌లు
1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి
3) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
4) 1-ఎ, 2-సి, 3-బి, 4-డి

38. మూడో పానిపట్టు యుద్ధం జరిగిన సంవత్సరం?
1) 1771 2) 1671 3) 1761 4) 1556

39. మూడో పానిపట్టు యుద్ధంలో పాల్గొన్న మరాఠా వీరులు ఎవరు?
1) విశ్వాస్‌రావు 2) సదాశివరావు
3) 1, 2 4) సాహూ

40. మూడో పానిపట్టు యుద్ధంలో పాల్గొన్న పంజాబ్ గవర్నరు ఎవరు?
1) దౌలత్‌ఖాన్ 2) అహ్మద్ షా అబ్దాలీ
3) రాజా జైసింగ్ 4) మహ్మద్ ఘోరీ

41. శివాజీ మంత్రివర్గంలో పండితరావు అంటే ఏ శాఖమంత్రి?
1) బ్రాహ్మణ శాఖ 2) దానధర్మాల శాఖ
3) సాధారణ పరిపాలన 4) న్యాయశాఖ

42. శివాజీ కాలంలో గ్రామపరిపాలన నిర్వహించే అధికారి?
1) పంచాయిత్ 2) పటేల్
3) కులకర్ణి 4) దైవన్నీ

43. 'శివాజీ మహారాష్ట్రులకు వెలుగు.... మొగలుల పాలిట సింహస్వప్నం..' అని అన్న చరిత్రకారుడు ఎవరు?
1) జె.ఎన్.సర్కార్ 2) ఆర్.డి.శర్మ
3) త్రిపాఠి 4) రోమిల్లా థాపర్

44. కింది వాక్యాలను పరిశీలించి సమాధానం గుర్తించండి.
ఎ) శివాజీ చౌత్ అనే 1/4వ వంతు పన్నును యుద్ధాల నుంచి రక్షించినందుకు తన రాజ్య పరిసరాల్లోకి వారి నుంచి వసూలు చేశాడు.
బి) 1/10 సర్దేశ్‌ముఖ్ పన్నును రాజు పట్ల గౌరవంతో చెల్లించేవారు.
సి) శివాజీ జాగిర్దారీ, రైత్వారీ విధానాలను ప్రవేశపెట్టాడు.
1) ఎ, సి లు సరైనవి 2) ఎ మాత్రమే సరైంది
3) ఎ, బి, సి లు సరైనవి 4) బి, సి లు సరైనవి

45. హిందూ రాజ్యం స్థాపించాలన్న ఆశయంతో 'మరాఠా కూటమి' ని ఏర్పాటు చేసిన పీష్వా ఎవరు?
1) విశ్వనాథ్
2) బాజీరావు
3) బాలాజీ బాజీరావు
4) సదాశివరావు



రచయిత: గద్దె నరసింహారావు

సమాధానాలు

1-4, 2-3, 3-2, 4-1, 5-3, 6-4, 7-4, 8-3, 9-2, 10-1, 11-4, 12-3, 13-1, 14-2, 15-1, 16-3, 17-4, 18-1, 19-3, 20-2, 21-2, 22-4, 23-4, 24-1, 25-3, 26-3, 27-2, 28-3, 29-2, 30-2, 31-2, 32-3, 33-2, 34-1, 35-1, 36-1, 37-2, 33-3, 39-3, 40-2, 41-2, 42-4, 43-1, 44-3, 45-2.

మేఘాలయలో హాజాంగ్

దేశంలో ఆదిమ సంస్కృతికి, అసలైన భారతీయతకు గిరిజనులే ప్రతినిధులు. వీరి జీవనం, ఆచార సంప్రదాయాలు, విశ్వాసాలు ప్రత్యేకంగా ఉంటాయి. జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రదేశాలకు దూరంగా అడవుల్లో, కొండ ప్రాంతాల్లో వన్యప్రాణులతో కలిసి జీవించే గిరిజన తెగలు దేశమంతా విస్తరించి ఉన్నాయి. వేట, పోడు వ్యవసాయంతో స్వేచ్ఛాయుత జీవితాన్ని ఆస్వాదించిన వీరు తొలిసారిగా బ్రిటిష్ వలస పాలనలో ఆంక్షలను, అణచివేతను, నిర్బంధాలను ఎదుర్కొన్నారు. నేటికీ ప్రధాన సమాజానికి దూరంగానే వీరి జీవనం సాగుతోంది. దేశంలో గిరిజనుల జీవన స్థితిగతులు, జీవన పోరాట చరిత్ర గురించి పోటీ పరీక్షార్థులకు అవగాహన ఉండాలి. వివిధ రాష్ట్రాల్లోని గిరిజన తెగలు, వ్యవసాయ పద్ధతులు, వారి సాంఘిక జీవనంపై జరిగిన పరిశోధనలు, ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవాలి.



గిరిజనులు, దికూలు ఒక స్వర్ణయుగ వీక్షణ

1. కిందివాటిలో గిరిజనుల జీవితాలకు సంబంధించి సరైంది?
   1) ఒక తెగకు చెందినవారు ఒకే బంధుత్వానికి చెందినవారిగా భావిస్తారు.
   2) కులవ్యవస్థ సమాజాల్లో ఉండే స్పష్టమైన సామాజిక విభజనలు ఈ సమాజాల్లో లేవు.
   3) గిరిజన తెగల్లో సామాజిక, ఆర్థిక అసమానతలు కూడా కొంతవరకు ఉన్నాయి.
   4) పైవన్నీ

2. 'విస్తాపన వ్యవసాయాన్ని' కిందివిధంగా కూడా పిలుస్తారు.
   1) ఝూమ్ సాగు 2) పోడు సాగు
   3) 1, 2 4) ఏదీకాదు

3. విస్తాపన వ్యవసాయాన్ని 'బెవార్' అని ఏ రాష్ట్రంలో పిలుస్తారు?
   1) రాజస్థాన్ 2) తమిళనాడు
   3) ఒడిశా 4) మధ్యప్రదేశ్

4. ఒడిశాలోని 'డొంగ్రియకంధ' మహిళలు ఏ ఆకులతో విస్తరాకులను తయారుచేసేవారు?
   1) సాల్ 2) మహువా
   3) కుసుమ 4) పండానస్

5. వేట, అటవీ ఉత్పత్తుల సేకరణ మీద ఆధారపడి జీవించేవారు?
   1) డోంగ్రియా 2) ఖోండులు
   3) భైగాలు 4) పై అందరూ

6. కిందివాటిలో 'భైగా' గిరిజన తెగకు సంబంధించి సరైంది?
   1) వీరు మధ్యభారతదేశంలో నివసిస్తారు.
   2) కేవలం అటవీ ఉత్పత్తులపై మాత్రమే ఆధారపడి జీవిస్తారు.
   3) శ్రామికులుగా మారి ఇతరుల వద్ద పనిచేయడానికి ఇష్టపడరు.
   4) పైవన్నీ

7. గిరిజనులు వడ్డీ వ్యాపారులను, వర్తకులను ఎలా భావించేవారు?
   1) దుష్ట స్థానికేతరులు 2) గిరిజన దేవుళ్లు
   3) నాగరికులు 4) ఉత్తమ మనుష్యులు

8. కిందివాటిని జతపరచండి.

పశుకాపరులు	ప్రాంతాలు
1) వాన్‌గుజ్జర్లు	ఎ) పంజాబ్
2) లంబాడీలు	బి) ఆంధ్రప్రదేశ్
3) గద్దీలు	సి) కులు (హిమాచల్‌ప్రదేశ్)
4) బకర్వాలాలు	డి) కశ్మీర్

   1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి 2) 1-ఎ, 2-సి, 3-బి, 4-డి
   3) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ 4) 1-డి, 2-బి, 3-సి, 4-ఎ

9. కిందివారిలో స్థిర నివాసం ఉన్న గిరిజన తెగలు?
   1) ముండాలు 2) సంతాల్
   3) గోండులు 4) పైవారంతా

10. కిందివాటిలో స్థిర నివాసం/స్థిర సాగు చేసే గిరిజనులకు సంబంధించి సరైంది?
    1) స్థిరజీవనం ఉన్న గిరిజనులను నాగరికులుగా బ్రిటిషర్లు భావించారు.
    2) ఆంగ్లేయుల కంటే ముందు వీరు భూమి మీద హక్కు పొందారు.
    3) భూమిని తమ మూలవాసులదిగా, దానికి వారు వారసులుగా భావించారు.
    4) పైవన్నీ

11. ముండా గిరిజన తెగ ప్రజలు ఏ ప్రాంతంలో జీవించేవారు?
    1) చోటానాగ్‌పుర్ 2) హజారీబాగ్
    3) సంబల్‌పుర్ 4) అండమాన్ - నికోబార్

12. బ్రిటిషర్లు గిరిజన ప్రాంతాలను తమ నియంత్రణలోకి తీసుకోవడంతో స్థానిక గిరిజన నాయకులు ఏ అధికారాన్ని కోల్పోయారు?
    1) భూమిపై హక్కు 2) కౌలు హక్కు
    3) పరిపాలనా అధికార హక్కు 4) 1, 2

13. 'నైషి' అనే గిరిజన తెగ ఏ రాష్ట్రంలో ఉండేది?
    1) ఆంధ్రప్రదేశ్ 2) అరుణాచల్ ప్రదేశ్
    3) పశ్చిమ బెంగాల్ 4) ఉత్తర్‌ప్రదేశ్

14. గిరిజనులు స్థిర నివాసం, స్థిర సాగు చేయాలని బ్రిటిషర్లు కోరుకోవడానికి ప్రధాన కారణం?
    1) గిరిజనులు అమాయకులని భావించడం వల్ల.
    2) గిరిజనులు కష్టపడే స్వభావం కలిగినవారని భావించడం వల్ల.
    3) స్థిరజీవనం వల్ల ఆంగ్లేయులకు క్రమబద్ధమైన రాబడితోపాటు వారిని నియంత్రించవచ్చు.
    4) స్థిరజీవనం అనేది ప్రయోజనకరమైంది కాబట్టి.

15. 'బిల్లులు' అనే గిరిజన తెగ ఏ ప్రాంతంలో ఉంటుంది?
    1) ఆంధ్రప్రదేశ్ 2) గుజరాత్
    3) జమ్ము-కశ్మీర్ 4) కర్ణాటక

16. ఈశాన్య భారత్‌లోని ఝూమ్ సాగుదారులు స్థిర సాగు చేయలేకపోయారు. దీనికి కారణం?
    1) స్థిరసాగు వల్ల ఎక్కువ దిగుబడి రాలేదు.
    2) బ్రిటిషర్లు కేటాయించిన భూములు నీటికొరత, పొడినేల ఉన్న ప్రాంతాలు.
    3) స్థిరసాగులోని మెలకువలు వారికి తెలియలేదు.
    4) పైవన్నీ

డీఎస్సీ- 2024: చరిత్ర

17. బ్రిటిష్ పాలన వల్ల గిరిజనులు అనేక బాధలకు గురయ్యారు. దీనికి కారణం?
    1) బ్రిటిషర్లు అడవులను ప్రభుత్వ ఆస్తిగా ప్రకటించారు.
    2) అడవులను రిజర్వ్ ఫారెస్ట్‌లుగా ప్రకటించారు.
    3) వేట, ఝూమ్ సాగుకు అనుమతి ఇవ్వలేదు.
    4) పైవన్నీ

18. బ్రిటిషర్లు అటవీ గ్రామాలను ఏర్పాటు చేసి గిరిజనుల్లో కొంతమందిని అడవుల్లో ఉండటానికి అనుమతించారు. దీనికి కారణం?
    1) గిరిజనులు అంటే బ్రిటిషర్లకు అత్యంత ప్రేమ.
    2) గిరిజనుల అభ్యున్నతిని తమ బాధ్యతగా తీసుకోవడం.
    3) రైల్వే స్లీపర్లు అందించడం మొదలైనవాటికి కూలీలు అవసరం కాబట్టి.
    4) గిరిజనులు లేకపోతే అడవులు ఉండవు కాబట్టి.

19. 1906లో సాంగ్రామ్ సంగ్మా తిరుగుబాటు ఏ ప్రాంతంలో జరిగింది?
    1) అస్సాం 2) అరుణాచల్‌ప్రదేశ్
    3) జమ్ము-కశ్మీర్ 4) తెలంగాణ

20. ఝార్ఖండ్‌లోని హజారీభాగ్ ప్రాంతంలో నివసించే గిరిజన తెగ ఏది?
    1) జారవాలు 2) ఇరులార్ 3) గోండు 4) సంతాల్

21. కిందివాటిలో హజారీభాగ్ ప్రాంతంలో పట్టుగూళ్లు పెంపకం చేసే గిరిజన తెగ?
    1) ముండా 2) నాగా 3) హజాంగ్ 4) సంతాల్

22. వినిమయ, వ్యాపారులను తమ ప్రధాన శత్రువులుగా గిరిజనులు భావించారు. దీనికి కారణమేంటి?
    1) గిరిజనులతో వ్యాపారులు ప్రత్యక్ష యుద్ధాలు చేసేవారు.
    2) వ్యాపారులు గిరిజనులను మోసం చేసి తక్కువ ధరలకు వస్తువులను పొందేవారు.
    3) పరిపాలనలో వ్యాపారులు బ్రిటిషర్లకు సహకరించారు.
    4) వ్యాపార వర్గం అడవులను ఆక్రమించాలని

.. రాజస్థాన్‌లో గొడారా!

(ముందు పేజీ తరువాయి భాగం)


ముండా గిరిజన తెగ ప్రజలు

ప్రయత్నించింది.

23. 'హజాంగ్' అనే గిరిజన తెగ ఏ ప్రాంతానికి చెందింది?
1) ఉత్తర్‌ప్రదేశ్ 2) జమ్ము-కశ్మీర్
3) మేఘాలయ 4) గుజరాత్

24. 'గొడారా' గిరిజన తెగ ఏ ప్రాంతంలో ఎక్కువ?
1) రాజస్థాన్ 2) ఆంధ్రప్రదేశ్
3) అరుణాచల్‌ప్రదేశ్ 4) కేరళ

25. కింది ఏ రాష్ట్రం బొగ్గు గనులకు ప్రసిద్ధి?
1) కేరళ 2) ఆంధ్రప్రదేశ్ 3) తెలంగాణ 4) ఝార్ఖండ్

26. కిందివాటిలో బొగ్గు గనులకు ప్రసిద్ధి చెందిన ఝరియా, రాణిగంజ్‌కు సంబంధించి సరైంది?
1) ఇవి ప్రస్తుతం ఝార్ఖండ్ రాష్ట్రంలో ఉన్నాయి.
2) ఈ ప్రాంతాలు ఝార్ఖండ్ రాష్ట్రం ఏర్పడక ముందు బిహార్ కింద ఉండేవి.
3) 1920 నాటికి ఈ గనుల్లో ఎక్కువగా గిరిజనులు పనిచేసేవారు.
4) పైవన్నీ

27. కిందివాటిని జతపరచండి.

తిరుగుబాటు	సంవత్సరం
1) కోల్	ఎ) 1831-32
2) సంతాల్	బి) 1855
3) బస్తర్	సి) 1910
4) వర్లీ	డి) 1940

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి 2) 1-ఎ, 2-బి, 3-డి, 4-సి
3) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ 4) 1-డి, 2-బి, 3-సి, 4-ఎ

28. కిందివారిలో గిరిజనులు ఎవరిమీద తిరుగుబాటు చేశారు?
1) బ్రిటిషర్లు 2) వర్తకులు
3) వడ్డీ వ్యాపారులు 4) పై అందరూ

29. 1920 నాటి లెక్కల ప్రకారం భారతదేశంలోని బొగ్గు గనుల్లో సంవత్సరానికి సుమారుగా ఎంత మంది కార్మికులు మరణించేవారు?
1) 1000 2) 1500 3) 2000 4) 1200

30. బిర్సాముండా తిరుగుబాటు చేసిన సంవత్సరం?
1) 1870 2) 1875 3) 1895 4) 1880

31. ముల్క్ కి లడాయ్ అంటే..?
1) స్వాతంత్ర్యం కోసం పోరాటం
2) భూమి కోసం పోరాటం
3) అడవులు, చెట్లను సంరక్షించేందుకు పోరాటం
4) బ్రిటిషర్లను తరిమికొట్టడానికి పోరాటం

32. ముండా సమూహానికి చెందిన నాయకులను ఏమని పిలుస్తారు?
1) సర్దార్ 2) నాయక్ 3) భోజ 4) సిర్థార్

33. కిందివాటిలో బిర్సాముండాకు సంబంధించి సరైన దాన్ని గుర్తించండి.
1) బిర్సా 1870లో చోటానాగ్‌పుర్ సమీపంలో జన్మించాడు.
2) సంతాల్, ఓరన్స్ బిర్సా అనుచరులు.
3) గిరిజనులు ఇతడిని భగవంతుడిగా భావించారు.
4) పైవన్నీ

34. బిర్సా 'రావణుడిని అంతం చేయాలి' అని గిరిజనులకు పిలుపునిచ్చాడు. అయితే రావణుడు అంటే బిర్సా అభిప్రాయంలో..?
1) బ్రిటిషర్లు 2) గిరిజనులు 3) దికూలు 4) 1, 3

35. బిర్సాముండా తిరుగుబాటు ఎవరికి వ్యతిరేకంగా జరిగింది?
1) మిషనరీలు
2) వర్తకులు, వడ్డీవ్యాపారులు
3) హిందూ భూస్వాములు, బ్రిటిష్‌వారు
4) పై అందరూ

36. ఎ) బిర్సా రాజ్యానికి చిహ్నంగా తెల్లజెండా ప్రకటించారు.
బి) బిర్సా 1900లో కలరా వ్యాధితో మరణించాడు.
పైవాటిలో సరైన దాన్ని గుర్తించండి.
1) ఎ మాత్రమే 2) బి మాత్రమే
3) 1, 2 4) ఏదీకాదు

37. 1930లో మధ్యభారతదేశంలోని 'భైగా'లతో గడిపిన బ్రిటిష్ మానవ శాస్త్రవేత్త ఎవరు?
1) వెరియర్ ఎల్విన్ 2) నిగెల్ వార్డెన్
3) విష్ణుభట్ గాడ్సే 4) విలియం ఆడమ్

38. బిర్సాముండాను 1895లో బ్రిటిషర్లు అరెస్ట్ చేయగా ఏ సంవత్సరం విడుదలయ్యాడు?
1) 1895 2) 1897
3) 1900 4) 1898



రచయిత: కాకులూరు వెంకటేశ్వర్లు

సమాధానాలు

1-4, 2-3, 3-4, 4-4, 5-4, 6-4, 7-1, 8-1, 9-4, 10-4, 11-1, 12-3, 13-2, 14-3, 15-4, 16-4, 17-4, 18-3, 19-1, 20-4, 21-4, 22-2, 23-3, 24-1, 25-4, 26-4, 27-1, 28-4, 29-3, 30-3, 31-2, 32-4, 33-4, 34-4, 35-4, 36-3, 37-1, 38-2.

ఉగ్రవాదుల చొరబాటును కనిపెట్టే నేత్ర

రక్షణ రంగం సాంకేతికతలో పరిశోధన, అభివృద్ధి

భారత రక్షణ రంగంలో పరిశోధన, అభివృద్ధి కోసం డీఆర్‌డీఓ ఆధ్వర్యంలో అనేక ప్రయోగశాలలు ఏర్పాటయ్యాయి. రక్షణ రంగానికి కావాల్సిన ఆయుధాలు, పరికరాలు, వాహనాలను అభివృద్ధి చేయడానికి అవి తోడ్పడుతున్నాయి. డీఆర్‌డీఓ చేపట్టిన వివిధ ప్రాజెక్టులు రక్షణ రంగంలో స్వావలంబన సాధించడానికి, స్వదేశీ తయారీ పెంచడానికి ఉపయోగపడుతున్నాయి. ఈ రంగ అభివృద్ధికి భారతదేశం చేపడుతున్న ప్రాజెక్టులు, ప్రయోగశాలలు రూపొందించిన, అభివృద్ధి చేసిన సాంకేతికతల గురించి అభ్యర్థులు పోటీ పరీక్షల కోణంలో తెలుసుకోవాలి. ఆధునిక యుద్ధతంత్రానికి తగినట్లుగా భారత అమ్ములపొదిలో ఉన్న ఆయుధాలు, క్షిపణులు, యుద్ధనౌకలు, జలాంతర్గాములు, డ్రోన్ వ్యవస్థలతో పాటు విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న రక్షణ పరికరాలు, సాంకేతికతల గురించి అవగాహన కలిగి ఉండాలి.

ఐఎన్ఎస్ అరిహంత్



1. 1958లో డిఫెన్స్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఏ సంస్థల కలయిక వల్ల ఏర్పడింది?
   ఎ) టెక్నికల్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ (టీడీఈ)
   బి) డైరెక్టరేట్ ఆఫ్ టెక్నికల్ డెవలప్‌మెంట్ అండ్ ప్రొడక్షన్ (డీటీడీపీ)
   సి) డిఫెన్స్ సైన్స్ ఆర్గనైజేషన్ (డీఎస్ఓ)
   1) ఎ, బి 2) బి, సి 3) ఎ, సి 4) ఎ, బి, సి

2. రక్షణ రంగ సాంకేతికతకు సంబంధించిన కింది ఏ సంస్థల కార్యాలయం హైదరాబాద్‌లో ఉంది?
   ఎ) అడ్వాన్స్‌డ్ న్యూమరికల్ రిసెర్చ్ అండ్ అనాలిసిస్ గ్రూప్ (ఏఎన్‌యూఆర్ఏజీ)
   బి) అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లాబొరేటరీ (ఏఎస్ఎల్)
   సి) ఏరియల్ డెలివరీ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ (ఏడీఆర్‌డీఈ)
   1) ఎ, బి 2) బి, సి 3) బి 4) ఎ

3. డీఆర్‌డీఓకు సంబంధించిన కిందివాటిని జతపరచండి.

1) సెంటర్ ఫర్ ఫైఎనర్జీ సిస్టమ్స్ అండ్ సైన్సెస్	ఎ) బెంగళూరు
2) ఎయిరోనాటికల్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్	బి) హైదరాబాద్
3) ఏరియల్ డెలివరి రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్	సి) పుణె
4) ఆర్మమెంట్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్	డి) ఆగ్రా

   1) 1-డి, 2-బి, 3-సి, 4-ఎ 2) 1-సి, 2-బి, 3-ఎ, 4-డి
   3) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి 4) 1-బి, 2-సి, 3-డి, 4-ఎ

4. అస్సాంలోని తేజ్‌పుర్‌లో ఉన్న 'డిఫెన్స్ రిసెర్చ్ లాబొరేటరీ (డీఆర్ఎల్)' వేటి గురించి పరిశోధన చేస్తుంది?
   ఎ) సైనికులకు కలిగే వాహక వ్యాధుల నియంత్రణ.
   బి) సురక్షిత తాగునీరు అందించడం.
   సి) రక్షణ పరంగా కీలకంగా ఉండే ఎత్తయిన పర్వత ప్రాంతాల ఉద్యానవన పంటలు.
   డి) వ్యర్థ పదార్థాల నిర్వహణ, విచ్ఛిన్నం
   1) ఎ, బి, సి 2) బి, సి, డి
   3) ఎ, బి, డి 4) ఎ, బి, సి, డి

5. కింది పరిశోధనా సంస్థలు, అవి అభివృద్ధి చేస్తున్న సాంకేతికతలను సరైన క్రమంలో అమర్చండి.

1) రిసెర్చ్ సెంటర్ ఇమరత్ (ఆర్‌సీఐ)	ఎ) క్షిపణులను పరీక్షించడం
2) ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్	బి) క్షిపణులు, వ్యూహాత్మక వ్యవస్థల అభివృద్ధి
3) నావల్ సైన్స్ అండ్ టెక్నలాజికల్ లాబొరేటరీ	సి) యుద్ధ సంబంధ ఎలక్ట్రానిక్స్ సాంకేతికత
4) డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ రిసెర్చ్ లాబొరేటరీ (డీఈఆర్ఎల్)	డి) టార్పిడోలు, నీటిఅడుగున మందుపాతరలు

   1) 1-డి, 2-బి, 3-సి, 4-ఎ 2) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి
   3) 1-సి, 2-బి, 3-డి, 4-ఎ 4) 1-ఎ, 2-బి, 3-డి, 4-సి

6. పరిశోధనాశాలలు, అవి అభివృద్ధి చేస్తున్న సాంకేతికతలకు సంబంధించి కిందివాటిలో తప్పుగా ఉన్నవాటిని గుర్తించండి.
   ఎ) సైంటిఫిక్ అనాలిసిస్ గ్రూప్ - రహస్య లిపి, రహస్య సమాచారాన్ని చేరవేయడం లాంటి వాటిపై పరిశోధన చేస్తుంది.
   బి) స్నో అండ్ అవాలాంచ్ స్టడీ ఎస్టాబ్లిష్‌మెంట్ - మంచుపై పండించే పంటల సాంకేతికత అభివృద్ధి.
   సి) నావల్ ఫిజికల్ అండ్ ఓషియానోగ్రఫిక్ లాబొరేటరీ - సోనార్‌లను అభివృద్ధి చేస్తుంది.
   డి) ఎలక్ట్రానిక్స్ అండ్ రాడార్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ - రాడార్‌లను అభివృద్ధి చేస్తుంది.
   1) ఎ, బి 2) బి 3) సి 4) డి

7. రక్షణరంగ పరిశోధన సంస్థలున్న కింది ప్రదేశాలను సరైన క్రమంలో అమర్చండి.

1) నావల్ ఫిజికల్ అండ్ ఓషియానోగ్రఫిక్ లాబొరేటరీ	ఎ) బెంగళూరు
2) ఎలక్ట్రానిక్స్ అండ్ రాడార్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్	బి) కొచ్చి
3) డిఫెన్స్ రిసెర్చ్ లాబొరేటరీ	సి) గ్వాలియర్
4) డిఫెన్స్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్	డి) తేజ్‌పుర్

   1) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ 2) 1-బి, 2-సి, 3-డి, 4-ఎ
   3) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి 4) 1-డి, 2-ఎ, 3-సి, 4-బి

8. కిందివాటిలో సరైన వాటిని గుర్తించండి.
   1) నావల్ సైన్స్ అండ్ టెక్నాలజీ సంస్థ అభివృద్ధి చేసిన టార్పిడో - గరుడాస్త్ర.
   2) క్షిపణి సాంకేతికత, టార్పిడో సాంకేతికతలను కలిపి ఏర్పరచిన వ్యవస్థ - స్మార్ట్ టార్పిడో వ్యవస్థ
   3) భారతదేశం స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన అవాక్స్ వ్యవస్థ - నేత్ర
   4) ఫాల్కన్ అవాక్స్ వ్యవస్థను భారతదేశం ఇజ్రాయెల్ నుంచి దిగుమతి చేసుకుంది.
   1) ఎ, బి, సి, డి 2) బి, సి, డి
   3) సి, డి 4) ఎ, డి

9. రక్షణ రంగ సాంకేతికతకు సంబంధించిన కింది ప్రాజెక్టులను జతపరచండి.

1) ప్రాజెక్టు - 75	ఎ) విమాన వాహక నౌకలు
2) ప్రాజెక్టు - 71	బి) డీజిల్ జలాంతర్గాములు
3) ప్రాజెక్టు ఆల్ఫా	సి) సాధారణ యుద్ధనౌకలు
4) ప్రాజెక్టు - 28	డి) అణుశక్తితో నడిచే జలాంతర్గాములు

   1) 1-ఎ, 2-సి, 3-డి, 4-బి 2) 1-డి, 2-బి, 3-సి, 4-ఎ
   3) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి 4) 1-సి, 2-బి, 3-ఎ, 4-డి

10. ఐఎన్ఎస్ అరిహంత్ జలాంతర్గామికి సంబంధించి కిందివాటిలో సరైనవి గుర్తించండి.
    ఎ) ఇది ఎస్ఎస్‌బీఎన్ రకానికి చెందిన జలాంతర్గామి.
    బి) దీన్ని అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ వెసెల్ (ఏటీవీ) ప్రోగ్రాంలో భాగంగా అభివృద్ధి చేశారు.
    సి) దీన్ని నిర్మించింది విశాఖపట్నంలోని హిందుస్థాన్

సైన్స్ అండ్ టెక్నాలజీ

(ముందు పేజీ తరువాయి భాగం)

షిప్‌యార్డ్.

డి) దీనిలో కె-15 రకం క్షిపణులను ఉంచారు.

1) ఎ, బి 2) బి, సి 3) సి, డి 4) ఎ, బి, సి, డి

11. కింది వాక్యాలను పరిశీలించి సరైన సమాధానాన్ని గుర్తించండి.

ఎ) మిషన్‌శక్తి అనే పేరుతో యాంటీ శాటిలైట్ క్షిపణిని పరీక్షించారు.

బి) రుద్రం-1 అనే క్షిపణి రాడార్‌లను, నిఘా పరికరాలను ధ్వంసం చేస్తుంది.

1) ఎ, బి లు సరైనవి. ఇవి ఒకదాంతో మరొకటి సంబంధం లేని వాక్యాలు.

2) ఎ, బి లు సరైనవి కావు. ఇవి ఒకదాంతో మరొకటి సంబంధం ఉన్న వాక్యాలు.

3) ఎ సరైంది, బి సరైంది కాదు. ఇవి రెండూ ఒకే అంశానికి సంబంధించినవి.

4) ఎ సరైంది కాదు, బి సరైంది. ఇవి రెండూ వేర్వేరు అంశాలు.

12. కిందివాటిలో సరికాని వాక్యాన్ని గుర్తించండి.



ఎ) బ్లూవాటర్ సామర్థ్యం అంటే సముద్ర జలాలను రక్షించడం.

బి) భారతదేశం వద్ద ప్రస్తుతం నాలుగు అణు జలాంతర్గాములు ఉన్నాయి.

సి) ఐఎన్ఎస్ - చక్ర అణు జలాంతర్గామిని భారత్ రష్యా నుంచి లీజుకు తీసుకుంది.

డి) భారతదేశ స్వదేశీ అణుజలాంతర్గామి - ఐఎన్ఎస్ అరిహంత్

1) ఎ, బి 2) బి, సి 3) సి, డి 4) ఎ, డి

13. విమానవాహక నౌకలకు సంబంధించి కిందివాటిలో సరైనవి గుర్తించండి.

ఎ) భారతదేశం ఐఎన్ఎస్ - విక్రమాదిత్య విమాన వాహకనౌకను రష్యా నుంచి లీజుకు తీసుకుంది.

బి) ఐఎన్ఎస్-విక్రాంత్ స్వదేశీ విమాన వాహక నౌక.

సి) భారతదేశం రూపొందిస్తున్న రెండో స్వదేశీ విమాన వాహక నౌక ఐఎన్ఎస్ - విశాల్.

డి) భారతదేశం ఉపయోగించిన మొదటి విమాన వాహక నౌక ఐఎన్ఎస్ - విక్రాంత్.

1) ఎ, బి, సి 2) బి, సి, డి

3) ఎ, సి, డి 4) ఎ, బి, సి, డి

14. డ్రోనులు లేదా పైలట్ రహిత విమానాలకు సంబంధించి కిందివాటిని సరైన క్రమంలో అమర్చండి.

1) లక్ష్య ఎ) ప్రాజెక్ట్ ఘాతక్

2) రుస్తుం బి) శిక్షణ కోసం ఉపయోగిస్తున్నారు

3) నేత్ర సి) సరిహద్దుల్లో ఉగ్రవాదుల చొరబాటును కనిపెట్టడానికి

4) యుద్ధం చేయగల డ్రోనులు డి) లాపాస్ ప్రాజెక్టులో అభివృద్ధి

1) 1-బి, 2-డి, 3-సి, 4-ఎ 2) 1-సి, 2-బి, 3-డి, 4-ఎ

3) 1-డి, 2-బి, 3-సి, 4-ఎ 4) 1-ఎ, 2-డి, 3-సి, 4-బి

15. యుద్ధట్యాంకులకు సంబంధించి కిందివాటిలో సరైన వాక్యాలను గుర్తించండి.

ఎ) భారతదేశ ప్రధాన యుద్ధట్యాంకు - అర్జున్

బి) అర్జున్ యుద్ధట్యాంకుపై కంచన్ అనే క్షిపణి రక్షణ కవచం ఉంది.

సి) టీ - 90 యుద్ధట్యాంకును భీష్మ అని అంటారు.

డి) టీ - 72 యుద్ధట్యాంకును అజేయ అంటారు.

1) ఎ, బి, సి 2) ఎ, బి, సి, డి

3) బి, డి 4) ఎ, సి, డి

16. భారతదేశం వద్ద ఉన్న హెలికాప్టర్ల గురించి కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.

ఎ) ధ్రువ్ హెలికాప్టర్లను హిందుస్థాన్ ఏరోనాటిక్స్ తయారుచేస్తోంది.

బి) క్షిపణులు, తుపాకులతో కూడిన హెలికాప్టర్ రుద్ర.

సి) హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ తయారుచేస్తున్న తేలిక రకం యుద్ధ హెలికాప్టర్ ప్రచండ్

1) ఎ, బి 2) బి, సి 3) ఎ, బి, సి 4) ఎ, సి

17. యుద్ధనౌకలు, విమాన వాహక నౌకలకు సంబంధించి కిందివాటిని సరైన క్రమంలో అమర్చండి.

1) ఐఎన్ఎస్ - విరాట్ ఎ) డిస్ట్రాయర్ యుద్ధనౌక

2) ఐఎన్ఎస్ - కవరాటి బి) కార్వెట్టి రకం యుద్ధ నౌక

3) ఐఎన్ఎస్ - విశాఖపట్నం సి) సేవల నుంచి ఉపసంహరించిన విమాన వాహక నౌక

4) ఐఎన్ఎస్ - కమోర్త డి) జలాంతర్గామి వినాశక నౌక

1) 1-ఎ, 2-సి, 3-బి, 4-డి 2) 1-బి, 2-సి, 3-డి, 4-ఎ

3) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి 4) 1-బి, 2-సి, 3-ఎ, 4-డి

18. డ్రోన్‌లను ఎదుర్కొనే వ్యవస్థ గురించి కిందివాటిలో సరైన వాక్యాలను గుర్తించండి.

ఎ) 'గ్రీన్ రోబోటిక్' సంస్థ అభివృద్ధి చేసిన యాంటీ డ్రోన్ వ్యవస్థ - ఇంద్రజాల్

బి) ఇజ్రాయెల్ నుంచి భారతదేశం దిగుమతి చేసుకున్న యాంటిడ్రోన్ వ్యవస్థ - స్మాష్ 2000

సి) డీఆర్‌డీఓ అభివృద్ధి చేసిన యాంటీడ్రోన్ వ్యవస్థ - D4

1) ఎ, బి 2) బి, సి

3) ఎ, సి 4) ఎ, బి, సి



రచయిత: డాక్టర్ బి.నరేశ్

సమాధానాలు

1-4; 2-1; 3-3; 4-4; 5-2; 6-2; 7-3; 8-1; 9-3; 10-4; 11-1; 12-1; 13-4; 14-1; 15-2; 16-3; 17-3; 18-4.



సూపర్ కంప్యూటర్ ప్రత్యూష్

ప్రత్యూష్.. భారతదేశపు అత్యంత వేగవంతమైన సూపర్ కంప్యూటర్. కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి హర్షవర్ధన్ 2018, జనవరి 8న దేశంలోని అత్యంత వేగవంతమైన, తొలి "బహుళ-పెటా ఫ్లాప్స్" సూపర్ కంప్యూటర్ ప్రత్యూష్‌ను దేశానికి అంకితం చేశారు. ప్రత్యూష్ అంటే సూర్యుడు. దీన్ని పుణెలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటియోరాలజీ (ఐఐటీఎం)లో ఏర్పాటు చేశారు. వాతావరణ మార్పులను స్పష్టంగా గుర్తించగలిగే సామర్థ్యం ఈ సూపర్ కంప్యూటర్ వల్ల కలుగుతుంది.



ప్రత్యూష్ 6.8 పెటా ఫ్లాప్స్ సామర్థ్యమున్న సూపర్ కంప్యూటర్. కంప్యూటింగ్ సామర్థ్యాన్ని పెటాఫ్లాప్స్‌లో కొలుస్తారు. ఒక పెటా ఫ్లాప్ అనేది మిలియన్ బిలియన్ ఫ్లోటింగ్ పాయింట్ ఆపరేషన్స్/సెకనుకు సమానం. వాతావరణ పరిశోధనలకు వినియోగించే సూపర్ కంప్యూటర్‌లలో ప్రపంచంలోనే నాలుగో అత్యంత వేగవంతమైన సూపర్ కంప్యూటర్‌గా ప్రత్యూష్ గుర్తింపు సాధించింది. భారత్ కంటే ముందు వరుసలో యునైటెడ్ కింగ్‌డమ్, జపాన్, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా ఉన్నాయి.

- ప్రత్యూష్ హై పెర్‌ఫార్మెన్స్ కంప్యూటింగ్ (హెచ్‌పీసీ) ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యచంద్రరావు. ప్రత్యూష్ పై కేంద్రప్రభుత్వం రూ.450 కోట్లు ఖర్చు చేసింది. ఇందులో అత్యాధునిక ఇంటెల్ జియాన్ ప్రాసెసర్లను ఉపయోగించారు.
- ప్రత్యూష్ సూపర్ కంప్యూటర్ సునామీలు, తుపాన్లు, భూకంపాలు, వేడి, అతిశీతల గాలులు, వరదలు, కరువు వంటి ప్రకృతి విపత్తులను ముందే పసిగట్టి, హెచ్చరికలు జారీ చేస్తుంది. అంతేకాక వాతావరణంలో తేమశాతం, సముద్రాల్లో మార్పులు, రుతుపవనాల గమనం తదితర ఎన్నో అంశాలను స్పష్టంగా గుర్తించవచ్చు.
- విపత్తులను ముందే అంచనా వేయడం వల్ల తగిన జాగ్రత్తలు తీసుకోగలిగితే ప్రాణ, ఆస్తినష్టాలను తగ్గించగలిగే అవకాశం ఉంటుంది. కేవలం వరదలు, తుపాను హెచ్చరికలకే పరిమితం కాకుండా రైతులకు మేలుచేసే రుతుపవనాల కదలికలు, వర్షపాతం వివరాలను చెప్పగలుగుతుంది.

- ప్రస్తుతం వాతావరణ పరిశోధనలకు ఉపయోగించే సూపర్ కంప్యూటర్‌లున్న దేశాలు, వాటి కంప్యూటింగ్ (గణన) సామర్థ్యం (పెటా ఫ్లాప్స్‌లో)..

దేశం	సామర్థ్యం
యునైటెడ్ కింగ్‌డమ్	20.4
జపాన్	20.0
యునైటెడ్ స్టేట్స్	10.7
దక్షిణ కొరియా	4.8
ఫ్రాన్స్	4.4
చైనా	2.6
భారత్	6.8

భారత్‌లో సూపర్ కంప్యూటర్లు

భారత్ తొలి సూపర్ కంప్యూటర్‌ను 1991, జూలై 1న ఆవిష్కరించింది. దీనిపేరు పరమ్ 8000. దీన్ని తయారుచేసిన సంస్థ సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సీ-డ్యాక్). ఈ సంస్థ ప్రధాన కార్యాలయం పుణెలో ఉంది. ప్రఖ్యాత కంప్యూటర్ శాస్త్రవేత్త విజయ్ భట్కర్‌ను భారత్‌లో తొలి సూపర్ కంప్యూటర్ ఆవిష్కర్తగా పేర్కొంటున్నారు. ఆయన ప్రస్తుతం బిహార్‌లోని నలందా విశ్వవిద్యాలయానికి ఛాన్సలర్‌గా పనిచేస్తున్నారు.

- పరమ్ శ్రేణిలోని సూపర్ కంప్యూటర్లు: పరమ్ 8000, పరమ్ 8600, పరమ్ 9900/ఎస్ఎస్, పరమ్ 9900/యూఎస్, పరమ్ 9900/ఏఏ, పరమ్ 10,000, పరమ్ పద్మ, పరమ్ యువ, పరమ్ యువ-2, పరమ్ కాంచన్ జంగ, పరమ్ శావక్, పరమ్ ఇషాన్.
- 2016, సెప్టెంబర్ 20న పరమ్ ఇషాన్ ఆవిష్కరణ జరిగింది. దీని గణన సామర్థ్యం 250 టెరాఫ్లాప్స్. దీన్ని సీ-డాక్, ఐఐటీ గువాహటి సంయుక్తంగా రూపొందించాయి.

ప్రపంచంలోని టాప్ 5 సూపర్ కంప్యూటర్లు

1. సన్‌వే తైహూలైట్ - నేషనల్ సూపర్ కంప్యూటింగ్ సెంటర్, ఉక్సి, చైనా.
2. తియాన్హే-2- నేషనల్ సూపర్ కంప్యూటింగ్ సెంటర్, గ్వాంగ్‌జా, చైనా.
3. పిజ్ డెయింట్ - స్విస్ నేషనల్ సూపర్ కంప్యూటింగ్ సెంటర్, స్విట్జర్లాండ్.
4. గైహా - జపాన్ ఏజెన్సీ ఫర్ మెరైన్ ఎర్త్ సైన్స్ అండ్ టెక్నాలజీ, జపాన్.
5. టైటాన్ -ఓక్‌రిడ్జ్ నేషనల్ లేబొరేటరీ, యూఎస్ఏ.

కంప్యూటర్ గణన సామర్థ్యం-యూనిట్లు, విలువలు

ఫ్లాప్స్ (FLOPS): ఫ్లోటింగ్ పాయింట్ ఆపరేషన్స్ పెర్ సెకండ్.

పేరు	యూనిట్	విలువ
కిలో ఫ్లాప్స్	KFLOPS	10^3
మెగా ఫ్లాప్స్	MFLOPS	10^6
గిగా ఫ్లాప్స్	GFLOPS	10^9
టెరా ఫ్లాప్స్	TFLOPS	10^{12}
పెటా ఫ్లాప్స్	PFLOPS	10^{15}
ఎక్సా ఫ్లాప్స్	EFLOPS	10^{18}
జెట్టా ఫ్లాప్స్	ZFLOPS	10^{21}
యొట్టా ఫ్లాప్స్	YFLOPS	10^{24}

మోడల్ ప్రశ్నలు

1. 2018, జనవరి 12 నాటికి భారతదేశ అత్యంత వేగవంతమైన సూపర్ కంప్యూటర్?
   1) పరమ్ యువ 2) ఆదిత్య 15
   3) పరమ్ ఇషాన్ 4) ప్రత్యూష్
2. భారత్‌లో తొలి సూపర్ కంప్యూటర్ ఆవిష్కర్త?
   1) ఎల్.సి.గోయల్ 2) అల్లన్ ప్రసాడ్సింగ్
   3) విజయ్ భట్కర్ 4) వి.కె.దుగ్గల్
3. పరమ్ సూపర్ కంప్యూటర్ శ్రేణిలో అధునాతన సూపర్ కంప్యూటర్?
   1) పరమ్ ఇషాన్ 2) పరమ్ యువ
   3) పరమ్ పద్మ 4) పరమ్ 8600
4. ప్రపంచంలో వేగవంతమైన సూపర్ కంప్యూటర్ ఏది?
   1) సన్‌వే తైహూలైట్ 2) తియాన్హే-2
   3) పిజ్ డెయింట్ 4) గైహా
5. భారతదేశ తొలి సూపర్ కంప్యూటర్?
   1) పరమ్ 1000 2) పరమ్ 8000
   3) అపోలో 4) పరమ్ పద్మ

సమాధానాలు

1) 4; 2) 3; 3) 1; 4) 1; 5) 2.



ఎన్.విజయేందర్‌రెడ్డి
విజయేందర్ అకాడమీ
హైదరాబాద్.

మూడో తరం రోబోల లక్షణాలు?

రోబోటిక్స్

రోబో డిజైనింగ్, నిర్మాణం, పని విధానం, అనువర్తనాల అధ్యయన శాస్త్రాన్ని రోబోటిక్స్ అంటారు.

- తొలిసారిగా 1920లో కారెల్ కాపెక్ అనే శాస్త్రవేత్త రోబో పదాన్ని ఉపయోగించాడు.
- రోబో అనేది ఒక యంత్రం. ఇది మనిషిని ఆశ్చర్యపరిచేలా ఇచ్చిన పనిని చక్కగా నిర్వర్తిస్తుంది. 1990లో జపాన్.. లిల్లిపుట్ అనే రోబోను తయారుచేసింది.
- 1944లో అమెరికాలోని ఐబీఎం సంస్థ మార్క్-1 అనే విద్యుత్‌తో నడిచే రోబోను రూపొందించింది.
- 1950లో డెవోల్, జో ఎంజెల్‌బర్గర్ అనే శాస్త్రవేత్తలు ప్రపంచంలోనే తొలి ప్రోగ్రామబుల్ రోబో ఆర్మ్‌ను రూపొందించారు.
- 1994లో ఎనిమిది కాళ్లతో నడిచే రోబో (డాంట్-2)ను నిర్మించారు.
- వినగల, వినోదాన్ని ఇవ్వగల రోబోటిక్ డాల్‌ను సోనీ కంపెనీ 1999లో రూపొందించింది.
- **రోబో లక్షణాలు..** కదలిక, గ్రాహక శక్తి, శక్తి, మేధస్సు.
- గత కొంతకాలంగా మూడు రకాల (మొదటి, రెండు, మూడు జనరేషన్) రోబోలను అభివృద్ధి చేశారు.

1. మొదటి జనరేషన్/సాధారణ రోబోలు:

- వీటిని చెవిటి, మూగ, గుడ్డి రోబోలు అంటారు.
- ఇవి మామూలు యంత్రాలను కలిగి ఉండి చెప్పిన పనిని చెప్పినట్లు చేయగలిగే సామర్థ్యం కలిగి ఉంటాయి.
- మొదటి జనరేషన్ రోబోలకు గ్రహణశక్తి లేదు. ఏదైనా సమస్య ఉంటే దాన్ని ఎలా పరిష్కరించాలో తెలియదు. ఆటోమొబైల్ పరిశ్రమల్లో వెల్డింగ్, స్ప్రే చేయడంలో ఈ రోబోలను ఉపయోగిస్తున్నారు.

2. రెండో జనరేషన్ రోబోలు:

- మొదటి జనరేషన్ రోబోల కంటే వీటికి తెలివి, జ్ఞాపకశక్తి అధికం. ఇవి సాధారణంగా కంప్యూటరీకరించి ఉంటాయి.
- ఇవి కదలికల్లో నియంత్రణ కలిగి ఉంటాయి. వీటిని సూక్ష్మ యంత్రాల లోడింగ్, అప్‌లోడింగ్‌లో ఉపయోగిస్తారు.

3. మూడో జనరేషన్ రోబోలు:

- ఇవి చాలా సంక్లిష్ట రూపం కలిగి ఉంటాయి. వస్తువును చూడగలవు, స్పర్శించగలవు.
- సెన్సార్లు పంపిన సమాచారం ఆధారంగా నిర్ణయం తీసుకునే శక్తిని కలిగి ఉంటాయి. ఉదాహరణకు 1985లో ఎయిర్ ఇండియా జంబో జెట్ విమానం కనిష్క కూలిపోయినప్పుడు ఈ రోబోల సాయంతో బ్లాక్ బాక్స్‌ను సముద్రం నుంచి బయటకు తీశారు.

రోబోలు-రకాలు

- రోబోలను వాటి అనువర్తనాల ఆధారంగా ఎనిమిది రకాలుగా విభజించవచ్చు. అవి..

1. **గృహోపకర రోబోలు:** ఇళ్లలో పనులు చేయడానికి ఉపయోగించే రోబోలను గృహోపకర రోబోలు అంటారు. ఈ రకమైన రోబోలకు వ్యాక్యూమ్ క్లీనర్స్‌ను ఉదాహరణగా చెప్పొచ్చు.
2. **వ్యవసాయ రోబోలు:** వ్యవసాయ రంగంలో వివిధ పనులు చేయడానికి ఉపయోగించే రోబోలను 'వ్యవసాయ రోబోలు' అంటారు. డ్రైవర్ రహిత ట్రాక్టర్లు, స్ప్రేయర్లు, పండ్లను కోసే యంత్రాలు, వరి పంటను కోసే క్రషర్లు, పంట నూర్చే హార్వెస్టర్లు తదితరాలు ఈ రకమైన రోబోలకు ఉదాహరణ.
3. **పారిశ్రామిక రోబోలు:** వెల్డింగ్, అసెంబ్లింగ్, అన్‌లోడింగ్, ప్యాకేజింగ్, ట్రాన్స్‌ఫరింగ్, డ్రిల్లింగ్, కటింగ్, కోటింగ్ వంటి వివిధ రకాల పారిశ్రామిక అనువర్తనాల్లో ఉపయోగించే ఆటోమేటిక్/ప్రి ప్రోగ్రామింగ్ యంత్రాలను పారిశ్రామిక రోబోలు అంటారు.
4. **మిలటరీ రోబోలు:** బాంబ్ డిస్పోజల్, రవాణా, రెస్క్యూ ఆపరేషన్లలో సైనికులు ఉపయోగించే రోబోలను మిలటరీ రోబోలు అంటారు. గూఢచార సమాచారాన్ని సేకరించే డ్రోన్లు, పైలట్ రహిత హెలికాప్టర్లు తదితరాలు ఈ రకానికి చెందిన రోబోలు.
5. **మెడికల్ రోబోలు:** ఇవి వైద్య రంగంలో ఉపయోగించే రోబోలు. రోగులను పైకి ఎత్తడానికి, సర్జరీల్లో ఉపయోగించే రోబోలు.. మెడికల్ రోబోలకు ఉదాహరణగా చెప్పొచ్చు.
6. **అంతరిక్ష రోబోలు:** స్పేస్ సెంటర్ల నిర్మాణంలో, గ్రహయాత్రల్లో వాడే రోబోలను అంతరిక్ష రోబోలు అంటారు.
7. **వినోదపరమైన రోబోలు:** వినోద పరిశ్రమలో ఉపయోగించే బొమ్మ రోబోలు, రోబోసేపియన్లు తదితరాలను వినోదాత్మక రోబోలు అంటారు.
8. **పరిశోధనాత్మక రోబోలు:** డేటా సేకరణ, క్లిష్టమైన ఆపరేషన్ల నిర్వహణ, పరిశోధనల్లో ఉపయోగించే రోబోలను పరిశోధనాత్మక రోబోలు అంటారు.

రోబోల అనువర్తనాలు

1. పరిశ్రమల్లో రోబోలను..



ఎ. డ్రిల్లింగ్ చేయడంలో
బి. పరికరాలను ఉపయోగించడంలో, విడి భాగాల లోడింగ్‌లో
సి. పెయింట్ స్ప్రే చేయడంలో
డి. వెల్డింగ్‌లో
ఇ. పరికరాలను అసెంబుల్ చేయడంలో
ఎఫ్. వస్తువుల పరిశీలనలో ఉపయోగిస్తున్నారు.

2. **రక్షణ రంగం:** భవిష్యత్‌లో మనుషులు లేని యుద్ధట్యాంకుల నిర్వహణలో రోబోలను ఉపయోగించనున్నారు.
3. **వైద్య రంగం:** శస్త్ర చికిత్సల్లో రోబోలు ఉపయోగపడతాయి. మైక్రో సర్జరీల్లో ఇప్పటికే రోబోలను ఉపయోగిస్తున్నారు.
4. **గనులు:** గనుల్లో 24 గంటలూ నడిచే యంత్రాలతో పాటు రోబోలనూ ఉపయోగించి విలువైన వనరులను సమర్థంగా, త్వరగా వెలికితీస్తున్నారు.
5. **ఇతర ఉపయోగాలు:** సముద్రగర్భ పనుల్లో, అంతరిక్ష పరిశోధన విభాగంలో, అణువిద్యుత్ కేంద్రాల్లో, విస్ఫోటక పదార్థాల వాడకంలో, రసాయన ప్రయోగశాలల్లో, ప్రయోగాత్మక పనుల్లో; ఎయిర్‌పోర్టుల్లో బాంబులను గుర్తించడం, తొలగించడంలో రోబోల ఉపయోగం ఎంతైనా ఉంది.

- ప్రపంచంలో రోబోలను ఎక్కువగా ఉత్పత్తి చేస్తూ, వినియోగించుకోవడంలో మొదటి స్థానంలో ఉన్న దేశం జపాన్. దీన్ని 'రోబోటిక్ క్యాపిటల్ ఆఫ్ ది వరల్డ్' అంటారు. ఈ దేశం రూపొందించిన మానవాకార సాహాయ్యత గల రోబోల్లో ముఖ్యమైంది ఆక్ట్రాయిడ్ (Actroid).
- ప్రపంచంలో రోబోలకు సంబంధించి చట్టం చేసిన తొలి దేశం దక్షిణ కొరియా.
- 2016, ఫిబ్రవరి 24న గూగుల్ సంస్థలోని బోస్టన్ డైనమిక్స్ విభాగం హ్యూమనాయిడ్ 'అట్లాస్'ను రూపొందించింది.
- అంతర్జాతీయ రోబోటిక్స్ ప్రదర్శనను 2015 డిసెంబర్‌లో టోక్యోలో నిర్వహించారు.
- 2014 జూలైలో ఢిల్లీ ఐఐటీలో రోబోటిక్స్‌కు సంబంధించిన అటానమస్ వెహికిల్స్, మొబైల్ రోబోటిక్స్ అనే అంతర్జాతీయ సమావేశం నిర్వహించారు.

దేశంలో రోబోల ప్రగతి

- అనేక సంస్థలు, వర్సిటీలు రోబోటిక్స్, సంబంధిత రంగాల్లో పనిచేస్తున్నాయి. ఐఐటీలు, బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్సీ), జాదవ్‌పూర్ విశ్వవిద్యాలయం మొదలైనవి రోబోటిక్ ల్యాబ్‌లను కలిగి ఉన్నాయి.
- ముంబైలోని హోమీబాబా అణు విద్యుత్ పరిశోధన కేంద్రం (బార్క్) న్యూక్లియర్ వ్యర్థాల తొలగింపులో రోబోలను వినియోగిస్తోంది
- కొన్ని పరిశ్రమలు.. దిగుమతి చేసుకున్న రోబోలను ఉపయోగిస్తున్నాయి. మారుతీ ఉద్యోగ్ లిమిటెడ్.. పెయింట్ స్ప్రే చేయడంలో; కిర్లోస్కర్ లిమిటెడ్‌లో మోటర్లను అసెంబుల్ చేయడంలో; టెల్కోలో స్పాట్ వెల్డింగ్‌కు ఈ రోబోలను ఉపయోగిస్తున్నారు.
- అణు శక్తి, అణు పరీక్షల ప్రక్రియలను చేపట్టే రోబోలను బార్క్ తయారు చేస్తోంది.
- డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీవో), డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ (డీఏఈ), ఐఐటీలు రోబోల తయారీలో నిమగ్నమయ్యాయి.
- బెంగళూరులోని సెంటర్ ఫర్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ రోబోటిక్స్ (CAIR).. రోబోలను తయారు చేస్తోంది.

లాభాలు

- రోబోలు అవిశ్రాంతంగా నిర్దిష్ట పరిధిలో పని చేస్తాయి. మనిషి అలా చేయలేడు. పైగా ప్రమాదకర ప్రదేశాల్లో, లోతైన గనుల్లో, అణు విద్యుత్ కేంద్రాల్లో మనుషులకు బదులు రోబోలు పని చేయగలవు.

కృత్రిమ మేధస్సు-పరిధి-అనువర్తనాలు

1. **పారిశ్రామిక రంగం:** రసాయనిక విశ్లేషణ, యంత్రాల రూపకల్పనలో ఉపకరిస్తాయి.
- రిమోట్లీ ఆపరేటెడ్ సర్వీసెస్ ఆర్మ్ (రోసా) అనే రోబోను న్యూక్లియర్ సర్వీస్ ఆపరేషన్స్‌లో ఉపయోగించేందుకు రూపొందించారు.
- సాధారణ ప్రయోజనాల కోసం రూపొందించిన ఈ అధునాతన రోబో సున్నితమైంది. బాగా చలనం కలది. ఎలాంటి సాయం లేకుండా స్టీమ్ జనరేటర్ ఛానల్ హెడ్‌లోకి చేరగలుగుతుంది.
- మరిన్ని సవరణలు చేస్తే ఈ రోసా రోబోను అంతరిక్ష విభాగంలోనూ ఉపయోగించే అవకాశముంది.

2. **అంతరిక్ష విభాగం:** కృత్రిమ మేధస్సు గల రోబోలను అంతరిక్ష వాహక నౌకల మరమ్మతుల వంటి పనుల్లో ఉపయోగించవచ్చు.
3. **రక్షణ:** ఈ రంగంలో రోబోల ఉపయోగం ఎంతైనా ఉంది. ముఖ్యంగా గంటకు 80 కి.మీ. వేగంతో స్వయంగా నడిచే యుద్ధ ట్యాంకులకు ఎదురయ్యే అడ్డంకుల తొలగింపులో, లక్ష్యాలను గుర్తించడంలో, దాడులకు ఆజ్ఞల జారీలో ఇవి ఉపయోగపడతాయి.

ఆటలు: చెస్, టిక్‌టాక్‌టో మొదలైన ఆటలాడటంలో రోబోలు బాగా ఉపయోగపడతాయి.

5. **అనువర్తనాలు:** సిద్ధాంతాల నిరూపణలో, సాధారణ సమస్యల పరిష్కారంలో, సాంకేతిక గణిత శాస్త్రంలో; వైద్య, రసాయనిక విశ్లేషణల్లో, ఇంజనీరింగ్ రూపకల్పన మొదలైనవాటిలో రోబోలను ఉపయోగించవచ్చు.

ని.హెచ్. మోహన్
సబ్జెక్ట్ నిపుణులు,
ఆర్.ని.రెడ్డి స్టడీ సర్కిల్, హైదరాబాద్



సింహగర్జన కంటే



వేణువు నుంచి వచ్చే గానం ఆహ్లాదాన్ని పంచితే, ఇంట్లోని మిక్సీనో, వేరేదైనా యంత్ర పరికరం చేసే శబ్దం చికాకు తెప్పిస్తుంది. పెద్ద వాళ్ల అరుపు కంటే చిన్నపిల్లల ఏడుపు ఎక్కువ దూరం వినిపిస్తుంది. మనుషులు వినలేని కొన్నిరకాల అతిధ్వనులను కుక్కలు, జిలచ రాలు ఆలకించగలుగుతాయి. ఇవన్నీ ధ్వనికి సంబంధించిన దృగ్విషయాలకు ఉదాహర ణలు. కంపించే వస్తువు నుంచి పుట్టే యాంత్రిక తరంగమైన ధ్వని ప్రాథమిక శక్తి స్వరూపాల్లో ప్రధానమైంది. అన్నిరకాల యాన కాల్లో ప్రయాణించే ఈ భౌతికాంశం గురించి పోటీ పరీక్షార్థులకు శాస్త్రీయ పరిజ్ఞానం ఉండాలి. ధ్వని రకాలు, వాటి తీవ్రతను, స్థాయిని నిర్ణయించే కంపనాలు, పిచ్, పౌనఃపున్యం, వివిధ జీవుల చేసే, వినగలిగే ధ్వని స్థాయిలు, ధ్వని కాలుష్యం రకాలు, వాటి ప్రభావం, నష్టాలు, నియంత్రణ చర్యలపై అవగాహన పెంచుకోవాలి.

ధ్వని

1. ధ్వనిని అధ్యయనం చేసే శాస్త్రాన్ని ఏమంటారు?
   1) ఆప్టిక్స్ 2) కెలోరిమెట్రి
   3) అకౌస్టిక్స్ 4) సోనారిమెట్రి
2. కింది వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.
   ఎ) ధ్వని ఒక యాంత్రిక శక్తి స్వరూపం.
   బి) కంపించే వస్తువులు ధ్వనిని ఉత్పత్తి చేస్తాయి.
   సి) ధ్వని ప్రయాణించడానికి యానకం అవసరం లేదు.
   డి) ధ్వని శూన్యం ద్వారా ప్రయాణిస్తుంది.
   1) బి, సి 2) ఎ, సి
   3) సి, డి 4) ఎ, బి
3. కింది వాటిలో ధ్వనిని ఉత్పత్తి చేసే సందర్భాలకు సంబంధించి సరికానిది?
   1) శృతిదండాన్ని రబ్బరు సుత్తితో కొట్టడం.
   2) పాఠశాల గంటను ఇనుపకడ్డీతో కొట్టడం.
   3) పళ్లెం అంచును చెంచాతో కొట్టడం.
   4) రబ్బరు పట్టీని పొడవుగా సాగదీయడం.
4. కింది వాటిలో ధ్వని ప్రసరణకు సంబంధించి సరికాని అంశాన్ని గుర్తించండి.
   1) యానకంలోని కణాలు ధ్వని శక్తిని మాత్రమే ప్రసరింపజేస్తాయి.
   2) యానకంలోని కణాలు యానకం వెంబడి ముందుకు వెళ్లవు.
   3) యానకంలోని కణాలు సగటు స్థానంతో కంపిస్తాయి.
   4) యానకంలోని కణాలకు స్థితిస్థాపకత, జడత్వం అనే ధర్మాలు ఉండవు.
5. ధ్వని ప్రసరణకు సంబంధించి సరైన వాక్యాన్ని గుర్తించండి.
   వాక్యం-(పి): ధ్వని అనేది ఘన, ద్రవ, వాయు పదార్థాల ద్వారా ప్రయాణిస్తుంది.
   వాక్యం-(ఆర్): ధ్వని శూన్యం ద్వారా ప్రయాణించ దని గంటజాడీ ప్రయోగం ద్వారా రాబర్ట్ బాయిల్ నిరూపించారు.
   1) పి సరైంది, ఆర్ సరికాదు.
   2) పి సరికాదు, ఆర్ సరైంది.
   3) పి, ఆర్ లు రెండూ సరైనవి.
   4) పి, ఆర్ లు రెండూ సరికావు.
6. కింది వాటిలో తీగ వాయిద్యాలకు సంబంధించి సరికానిది?
   1) హార్మోనియం 2) బుల్‌బుల్
   3) మంజీరా 4) వయోలిన్
7. కింది వాటిలో వాయు వాయిద్యాలకు సంబంధించి సరికానిది?
   1) క్లారినేట్ 2) ట్రంపెట్
   3) వయోలిన్ 4) షెహనాయ్
8. కింది వాటిలో డప్పు/డ్రమ్ము వాయిద్యాలకు సంబంధించి సరికానిది?
   1) తబల 2) మృదంగం 3) డోలు 4) గిటార్
9. కింది వాటిలో సంగీత వాయిద్యాలకు సంబంధించి సరైన వాక్యాన్ని గుర్తించండి.
   వాక్యం-(ఎ): సితార తీగలను మీటినప్పుడు వినే ధ్వని కేవలం తీగల వల్లే కాకుండా మొత్తం పరికరం నుంచి ఏర్పడుతుంది.
   వాక్యం-(బి): మృదంగం పొరను కంపింపజేసిన ప్పుడు వినే ధ్వని కేవలం పొర నుంచి మాత్రమే వెలువడుతుంది.
   1) ఎ సరికాదు, బి సరైంది
   2) ఎ, బి లు రెండూ సరికావు
   3) ఎ సరైంది, బి సరికాదు
   4) ఎ, బి లు రెండూ సరైనవి
10. మానవుడి స్వరపేటికకు సంబంధించి సరికాని వాక్యాన్ని గుర్తించండి.
    వాక్యం-(ఎ): మానవుడిలో స్వరపేటిక ద్వారా ధ్వని ఉత్పత్తి జరుగుతుంది.
    వాక్యం-(బి): మానవుడి స్వరపేటికలో నాలుగు స్వరతంత్రులు ఉంటాయి.
    1) ఎ, బి లు రెండూ సరైనవి.
    2) ఎ, బి లు రెండూ సరికావు.
    3) ఎ సరైంది, బి సరికాదు.
    4) ఎ సరికాదు, బి సరైంది.
11. మానవుడి స్వరతంత్రులకు సంబంధించి సరైన వాక్యాన్ని గుర్తించండి.
    వాక్యం-(ఎ): పురుషుల్లో స్వరతంత్రుల పొడవు దాదాపు 20 మి.మీ. ఉంటుంది.
    వాక్యం-(బి): మహిళల్లో స్వరతంత్రుల పొడవు పురుషుల కంటే 5 మి.మీ. ఎక్కువ.
    1) ఎ సరికాదు, బి సరైంది.
    2) ఎ సరైంది, బి సరికాదు.
    3) ఎ, బి లు రెండూ సరైనవి.
    4) ఎ, బి లు రెండూ సరికావు.
12. జలతరంగిణి ద్వారా ఆహ్లాదకరమైన శబ్దాన్ని వినడానికి సంబంధించి సరైంది?
    1) 6 లేదా 8 గ్లాసుల్లో నీటిని నిండుగా నింపి, వాటి అంచులను చెంచాతో వరుసగా కొట్టడం.
    2) 6 లేదా 8 గ్లాసుల్లో నీటిని సగానికి నింపి, వాటి అంచులను చెంచాతో వరుసగా కొట్టడం.
    3) 6 లేదా 8 గ్లాసుల్లో నీటిని ఆరోహణ క్రమంలో నింపి, వాటి అంచులను చెంచాతో వరుసగా కొట్టడం.
    4) 6 లేదా 8 గ్లాసుల్లో నీటిని నింపకుండా వాటిని చెంచాతో వరుసగా కొట్టడం.
13. ద్రవాల ద్వారా ధ్వని ప్రసరణ జరుగుతుందని తెలిపే వాక్యం?
    1) రైలు పట్టాలపై చెవిని పెట్టి శబ్దాలను గ్రహించడం.
    2) టాయ్ టెలిఫోన్ ద్వారా సంభాషణను జరపడం.
    3) ట్రంపెట్ ద్వారా సంగీత వాయిద్యాలను గ్రహించడం.
    4) సముద్రంలోని తిమింగలాలు, డాల్ఫిన్‌లు సంభాషించుకోవడం.
14. కింది వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.
    వాక్యం-(ఎ): కంపించే వస్తువులు ధ్వనిని యాన కంలో ఒకే దిశలో ప్రసరింపజేస్తాయి.
    వాక్యం-(బి): కంపించే వస్తువులు ధ్వనిని యాన కంలో అన్ని దిశల్లో ప్రసారం చేస్తాయి.
    1) ఎ సరైంది, బి సరికాదు.
    2) ఎ సరికాదు, బి సరైంది.
    3) ఎ, బి లు రెండూ సరైనవి.
    4) ఎ, బి లు రెండూ సరికావు.
15. కింది వాటిలో మానవుడి చెవికి సంబంధించి సరైన వాక్యాన్ని గుర్తించండి.
    ఎ) మానవుడి చెవి వెలుపలి భాగం ఒక గరాటును పోలి ఉంటుంది.

(ముందు పేజీ తరువాయి భాగం)

పక్షి కూత ఘనం!

బి) కర్ణభేరి సాగదీసిన ఒక రబ్బరు పొరలా ఉంటుంది.

సి) ధ్వని కంపనాలు కర్ణభేరిని తాకి కంపింపజేస్తాయి.

1) ఎ, బి 2) ఎ, సి 3) ఎ, బి, సి 4) బి, సి

16. కింది వాటిలో పౌనఃపున్యానికి సంబంధించి సరైన వాక్యాలను గుర్తించండి.

ఎ) ఒక సెకనులో వస్తువు చేసే కంపనాల సంఖ్యనే పౌనఃపున్యం అంటారు.

బి) పౌనఃపున్యాన్ని హెర్ట్జ్‌లలో కొలుస్తారు.

సి) పౌనఃపున్యం అంటే సెకనుకు ఒక కంపనం.

1) ఎ 2) సి 3) బి, సి 4) ఎ, బి, సి

17. ధ్వని తీవ్రతను కొలిచే ప్రమాణాన్ని గుర్తించండి.

1) హెర్ట్జ్ 2) పాస్కల్ 3) న్యూటన్ 4) డెసిబెల్

18. డెసిబెల్ అనేది బెల్‌లో ఎన్నో వంతు?

1) 1/15వ 2) 1/10వ 3) 1/20వ 4) 1/5వ

19. కింది వాటిలో సరైన వాక్యం ఎంచుకోండి.

వాక్యం–(ఎ): ధ్వని తీవ్రత కంపన పరిమితి వర్గానికి అనులోమానుపాతంలో ఉంటుంది.

వాక్యం–(బి): కంపన పరిమితిని రెట్టింపు చేస్తే ధ్వని తీవ్రత నాలుగు రెట్లు అవుతుంది.

1) ఎ, బి లు రెండూ సరైనవి.

2) ఎ సరైంది, బి సరికాదు.

3) ఎ సరికాదు, బి సరైంది.

4) ఎ, బి లు రెండూ సరికావు.

20. కింది వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.

వాక్యం–(ఎ): ధ్వని యొక్క పిచ్ అనేది పౌనఃపున్యానికి అనులోమానుపాతంలో ఉంటుంది.

వాక్యం–(బి): పిచ్‌ను రెట్టింపు చేస్తే పౌనఃపున్యం కూడా నాలుగు రెట్లు అవుతుంది.

1) ఎ సరైంది, బి సరికాదు.

2) ఎ, బి లు రెండూ సరికావు.

3) ఎ, బి లు రెండూ సరైనవి.

4) ఎ సరికాదు, బి సరైంది.

21. కింది వాటిలో సరైనదాన్ని ఎంచుకోండి.

వాక్యం–(ఎ): ధ్వని తీవ్రత కంపన పరిమితిపై ఆధారపడుతుంది.

వాక్యం–(బి): పిచ్ అనేది పౌనఃపున్యంపై ఆధారపడుతుంది.

1) ఎ సరైంది. 2) బి సరైంది.

3) ఎ, బి లు రెండూ సరైనవి.

4) ఎ, బి లు రెండూ సరికావు.

22. కింది వాటిలో ధ్వని పిచ్‌కు సంబంధించి సరైన వాక్యాన్ని గుర్తించండి.

వాక్యం–(ఎ): పక్షి, సింహం కంటే తక్కువ పిచ్ ఉండే ధ్వనిని ఉత్పత్తి చేస్తుంది.

వాక్యం–(బి): సింహం, పక్షి కంటే తక్కువ పిచ్ ఉండే ధ్వనిని ఉత్పత్తి చేస్తుంది.

1) ఎ సరైంది, బి సరికాదు.

2) ఎ, బి లు రెండూ సరైనవి.

3) ఎ, బి లు రెండూ సరికావు.

4) ఎ సరికాదు, బి సరైంది.

23. కింది వాటిలో సరికాని వాక్యాన్ని గుర్తించండి.

1) పిల్లల స్వర పౌనఃపున్యం పెద్దవారి కంటే ఎక్కువ.

2) స్త్రీల స్వర పౌనఃపున్యం పురుషుల కంటే ఎక్కువ.

3) పక్షి స్వర పౌనఃపున్యం సింహం కంటే ఎక్కువ.

4) పెద్దవారి స్వర పౌనఃపున్యం పిల్లల కంటే ఎక్కువ.

24. కింది వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.

వాక్యం–(ఎ): వాస్తవానికి **20 Hz** కంటే తక్కువ పౌనఃపున్యం ఉండే ధ్వనులను మానవుడు వినలేడు.

వాక్యం–(బి): **20 K.Hz** కంటే ఎక్కువ పౌనఃపున్య ధ్వనులను కూడా మానవుడు వినలేడు.

1) ఎ సరికాదు, బి సరైంది.

2) బి సరికాదు, ఎ సరైంది.

3) ఎ, బి లు రెండూ సరైనవి.

4) ఎ, బి లు రెండూ సరికావు.

25. కింది వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.

వాక్యం–(ఎ): **10 Hz** పౌనఃపున్యం ఉండే ధ్వనులను పరశ్రవ్య ధ్వనులు అంటారు.

వాక్యం–(బి): **29,000 Hz** పౌనఃపున్యం ఉండే ధ్వనులను అతిధ్వనులు అంటారు.

1) ఎ సరికాదు, బి సరైంది.

2) ఎ, బి లు రెండూ సరైనవి.

3) ఎ సరైంది, బి సరికాదు.

4) ఎ, బి లు రెండూ సరికావు.

26. ధ్వని యొక్క పిచ్ ఆరోహణ క్రమాన్ని గుర్తించండి.

1) పురుషులు < సింహం < స్త్రీలు < పిల్లవాడు

2) సింహం < పురుషుడు < స్త్రీలు < పిల్లవాడు

3) సింహం < పురుషుడు < పిల్లవాడు < స్త్రీలు

4) స్త్రీలు < పిల్లవాడు < పురుషుడు < సింహం

27. కింది వాటిలో సరికాని వాక్యాన్ని గుర్తించండి.

1) కుక్కలు 20 **K.Hz** కంటే ఎక్కువ పౌనఃపున్య ధ్వనులు వినగలవు.

2) పోలీసులు ఉపయోగించే అధిక పౌనఃపున్య ధ్వనులు మనుషులు వినలేరు.

3) అల్ట్రాసౌండ్ పరికరాలు 20 **K.Hz** కంటే ఎక్కువ పౌనఃపున్యం కలిగి ఉంటాయి.

4) తిమింగలాలు 20 **K.Hz** కంటే ఎక్కువ పౌనఃపున్యాన్ని వినగలవు.

సమాధానాలు

1-3, 2-4, 3-4, 4-4, 5-3, 6-1, 7-3, 8-4, 9-3, 10-3, 11-2, 12-3, 13-4, 14-2, 15-3, 16-4, 17-4, 18-2, 19-1, 20-1, 21-3, 22-4, 23-4, 24-3, 25-2, 26-2, 27-4.

ఈనాడు ప్రతిభ
pratibha.eenadu.net/eenadupratibha.net
ప్రభుత్వ ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 14 ధర: ₹ 5.50
భవిత

కరెంట్ అఫైర్స్

డియర్ స్టూడెంట్స్ కరెంట్ అఫైర్స్ గురించి
మీకు సందేహం అక్కరలేదు.
ప్రస్తుతం వాటి గురించి మీ అమూల్యమైన
సమయాన్ని వృధా చేసుకోవద్దు.
1-1-2024 నుండి డి.యస్.సి. నోటిఫికేషన్‌కు
10రోజుల ముందు వరకు, మొత్తం కరెంట్ అఫైర్స్ కొరకు
ఈ పేజీలో చూడండి.

ఈనాడు ప్రతిభ - సాక్షి భవిత సౌజన్యంతో.....

సేకరణ, చేయూత ఫౌండేషన్

మాదిరి ప్రశ్నలు



కరెంట్ అఫైర్స్

✦ కాళ్లతో కారు నడిపి లైసెన్సు తీసుకున్న తొలి ఆసియా మహిళగా ఘనత సాధించిన కేరళకు చెందిన 33 ఏళ్ల మహిళ ఎవరు? (ఈమెకు పుట్టుకతోనే రెండు చేతులు లేవు.)

జ: జిలుమోల్ మారియట్ థామస్

✦ ఆఫ్రికా దేశాల్లో డీడీటీ (డైక్లోరో డైఫినైల్ ట్రైక్లోరోఈథేన్)కు ఉన్న గిరాకీ మూలంగా ఎంత కాలంపాటు దాని ఉత్పత్తిని కొనసాగించాలని ఇండియా ఇటీవల నిర్ణయించింది? (నిజానికి భారత్ 2014లోనే డీడీటీ ఉత్పత్తిని నిలిపి వేయాల్సి ఉన్నా పదేళ్లు పొడిగించింది. ప్రపంచంలోనే డీడీటీని పెద్ద మొత్తంలో ఉత్పత్తి చేస్తున్న దేశం భారత్. హిందుస్థాన్ ఇన్సెక్టిసైడ్స్ లిమిటెడ్ సంస్థ డీడీటీ ఉత్పత్తిని చేపడుతోంది. డెంగీ, మలేరియా తదితర వ్యాధుల వ్యాప్తికి కారణమవుతున్న క్రిమికీటకాలను నివారించడానికి ఎనిమిదిన్నర దశాబ్దాల కిందట డీడీటీని ఆవిష్కరించారు. దీని వినియోగం వల్ల అనేక దుష్పరిణామాలు చోటు చేసుకుంటున్నట్లు తేలింది.) జ: అయిదేళ్లు

✦ భారత్‌లో చనిపోయాక అవయవ దానాలు చేస్తున్న వారి సంఖ్య ప్రతి పది లక్షల జనాభాకు ఎంతగా ఉంది? (స్పెయిన్, అమెరికాలలో ఇది నలభైకి పైగా ఉంటోంది. పోర్చుగల్, ఫ్రాన్స్, స్వీడన్, యూకేలలో ఇది ఇరవైకి పైగానే ఉంది.)

జ: 0.8

మరింత సమాచారం

ఏపీపీఎస్సీ ఇండియన్ ఎకానమీ జాతీయాదాయ వృద్ధిరేటు
టీఆర్‌టీ సోషల్ కంటెంట్

కాంపిటేటివ్ కౌన్సిలింగ్ Q & A

Q) సర్ నేను డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నాను. గ్రూప్స్ – సివిల్స్ పరీక్షలకు ప్రిపేరవ్వాలనుకుంటున్నాను. అకడమిక్ పోటీ పరీక్షలకు తేడా ఏంటి? డిస్క్రిప్టివ్ అప్రోచ్ ప్రాక్టీస్ బిట్స్ ప్రిపేర్ కావడమెలా తెలియచేయండి? భరత్ డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థి, గిద్దలూరు.

A) మీరు ఇంతవరకు, అకడమిక్ పరీక్షలు మాత్రమే రాసి ఉంటారు. అకడమిక్ పరీక్షల్లో మార్కులు సాధనే లక్ష్యం. కాంపిటేటివ్ లేదా, ప్రవేశ ఎంట్రన్స్ ఎగ్జామ్స్‌లో అనుకున్న స్థానంలో నిలవడం ముఖ్యం.

- అకడమిక్ విషయానికి పరిధి ఉంటుంది. పోటీ పరీక్షలో పరిధి అనంతం పోస్టులు తక్కువ పోటీ ఎక్కువగా ఉంటుంది.
- పోటీ పరీక్షల్లో ప్రతి అంశం పట్ల విషయ పరిజ్ఞానం తప్పని సరి. అందుకే టెక్స్ట్ పుస్తకాన్ని ముందుగా రెండు, మూడుసార్లు ఒక నవలలాగా చదవాలి. చదివి సబ్జెక్టుపై పూర్తి స్థాయి అవగాహన ఏర్పడిన తరువాత స్వీయ విశ్లేషణకు డిస్క్రిప్టివ్ అప్రోచ్‌తో బిట్స్ రూపంలో (సినాప్సిస్) తయారు చేసుకోని ప్రాక్టీస్ చెయ్యాలి.
- ఆబ్జెక్టివ్ ప్రశ్నలకు డిస్క్రిప్టివ్ విధానంలో చదవటానికి మించిన పద్ధతి మరొకటి లేదు. డిస్క్రిప్టివ్ పద్ధతిలో ఒక అంశాన్ని అభ్యర్థి చదివినప్పుడే, పేపర్ సెట్టర్ ఎలిమినేషన్ పద్ధతితో ఏ తరహా ప్రశ్న అడిగినా అభ్యర్థి సమాధానం గుర్తించే సామర్థ్యం వస్తుంది.
- నిర్దిష్టమైన అంశాలను ఆబ్జెక్టివ్ పద్ధతిలో అభ్యర్థి చదివి పరీక్షకు హాజరైతే ప్రశ్నను తిప్పి అడిగితే వాటికి సమాధానం గుర్తించే పరిస్థితి ఉండదు. కనుక డిస్క్రిప్టివ్ విధానంలో చదివితేనే సమగ్రమైన అవగాహన అభ్యర్థికి వస్తుంది.

ముందు ఉన్న పేజీలోని ఆర్టికల్ సమాచారాన్నిఉదాహరణగా చూద్దాం!

Q) 2024 వ సం॥లో బ్రిటీష్ రచయిత్రి సమంత హార్వి రచించిన ఏ నవలకు బుకర్ ప్రైజ్ లభించింది.

ఎ) ఆర్బిటల్ బి) ద వైల్డర్‌నెస్
సి) హ్యూమన్ యాక్ట్స్ డి) ద వెజిటేరియన్

జవాబు: (ఎ)

గమనిక: ఇదే ప్రశ్నను పేపర్ సెట్టర్, ఎలిమినేషన్ పద్ధతిలో ఏ తరహా ప్రశ్న అడిగినా అభ్యర్థి సమాధానం ఎలా గుర్తించాలో తెలుసుకుందాం!

Q) 2024 సం॥లో బ్రిటీష్ రచయిత్రి సమంత హార్వి రచించిన ఆర్బిటల్ నవలకు లభించిన అవార్డు.

ఎ) సాహిత్య అకాడమీ అవార్డు బి) నోబెల్ అవార్డు
సి) ఆస్కార్ అవార్డు డి) బుకర్ ప్రైజ్ అవార్డు

జవాబు: (డి)

Q) 2024 సం॥లో సాహిత్య విభాగంలో నోబెల్ పురస్కారం, 2015 లో బుకర్ ప్రైజ్‌ను గెలిచిన రచయిత్రి ఎవరు? ఆమె ఏ దేశానికి చెందిన వారు?

ఎ) బ్రిటీష్ రచయిత్రి, సమంత హార్వి
బి) దక్షిణ కొరియా రచయిత్రి, హ్యన్ కాంగ్
సి) అమెరికా రచయిత్రి, ఇవాంకా
డి) బ్రిటన్ రచయిత్రి, మార్గరేట్‌ధాచర్

జవాబు: (బి)

Q) దక్షిణ కొరియాకు చెందిన రచయిత్రి హ్యన్ కాంగ్ 2024 సం॥లో ఏ విభాగంలో నోబెల్ బహుమతి పొందారు?

ఎ) అర్థశాస్త్రం బి) సాహిత్యం సి) జీవశాస్త్రం డి) భౌతిక శాస్త్రం

జవాబు: (బి)

Q) 2024 లో దక్షిణ కొరియా రచయిత్రి హ్యన్ కాంగ్ రచించిన ఏ పుస్తకానికి నోబెల్ పురస్కారం అందుకున్నారు.

ఎ) హ్యూమన్ యాక్ట్స్ బి) ఆర్బిటల్
సి) ద వెజిటేరియన్ డి) ద వైల్డర్‌నెస్

జవాబు: (బి)





Q) 2024 సం॥లో సాహిత్యంలో దక్షిణ కొరియా రచయిత్రి హ్యన్ కాంగ్ రచించిన 'ది వెజిటేరియన్' పుస్తకానికి ఏ బహుమతి లభించింది?

ఎ) బుకర్ ప్రైజ్ బి) నోబెల్ ప్రైజ్
సి) ఆస్కార్ ప్రైజ్ డి) ద వైల్డర్‌నెస్

జవాబు: (బి)

Q) దక్షిణ కొరియా రచయిత్రి హ్యన్ కాంగ్‌కు అంతర్జాతీయ గుర్తింపు తెచ్చి నోబెల్ బహుమతి పొందిన నవల ఏది?

ఎ) హ్యూమన్ యాక్ట్స్ బి) ఆర్బిటల్
సి) ది వెజిటేరియన్ డి) ద వైల్డర్‌నెస్

జవాబు: (సి)

- **పైవిధంగా కంటెంట్‌ను సమగ్రంగా చదివి పరీక్షకు హాజరైతే పేపర్ సెట్టర్ ఎలిమినేషన్ పద్ధతిలో ప్రశ్నలు అడిగినా సమాధానాలు గుర్తించడం సులభమవుతుంది.**
- **ఈ విధానాన్ని డిస్క్రిప్టివ్ అప్రోచ్ ప్రాక్టీస్ మెథడ్ అంటారు.**

Note: పోటీ పరీక్షలు రాసే అభ్యర్థులకు, ముఖ్యంగా వర్తమాన విషయాలు, కరెంట్ అఫైర్స్ పై పట్టు సాధించాలంటే, దిన పత్రికలు క్రమం తప్పకుండా చదువుతూ, ప్రతిరోజు అందులోని విషయాలను వర్గీకరణ చేసుకుంటూ ప్రిపరేషన్ సాగిస్తే, వర్తమాన విషయాలు, కరెంట్ అఫైర్స్ పై పూర్తిస్థాయి పట్టు సాధించవచ్చు.

- మార్కెట్‌లో దొరికే ఆబ్జెక్టివ్ టైప్ పుస్తకాలలోని ప్రశ్నలను బట్టీ పట్టడం ద్వారా పెద్దగా ప్రయోజనముండదు.

N.R.V. సుబ్బారెడ్డి MA., B.Ed.,
ఫౌండర్: చేయూత ఫౌండేషన్
సెల్: 91777 20100
గిద్దలూరు, ప్రకాశం జిల్లా



సాహిత్య లోకం మెచ్చింది!

సాహిత్య విభాగంలో రెండు అత్యున్నత అవార్డులు... బుకర్, నోబెల్ (లిటరేచర్). ఒకే ఏడాది ఈ రెండూ మహిళలకు రావడం అరుదు. ఈసారి ఆ ఘనతని సాధించారు.

భూభ్రమణాన్ని వివరించి...

సమంత హార్వి... 2024 బుకర్ ప్రైజ్ విజేత. ఈ బ్రిటిష్ రచయిత్రి 'ఆర్బిటల్' నవలకు ఈ ఘనత దక్కించుకున్నారు. నగదు బహుమతిగా రూ.55లక్షలు అందుకున్నారు. 2019 తర్వాత ఓ మహిళ బుకర్ గెలవడం మళ్లీ ఈ ఏడాదే. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న ఆరుగురు వ్యోమగాముల చుట్టూ తిరుగుతుందీ నవల. ప్రపంచం ఎదుర్కొంటున్న క్లిష్టమైన రాజకీయ, భౌగోళిక సమస్యల్ని ఇందులో అంతర్లీనంగా వివరించారు సమంత. అంతరిక్షం నుంచి భూమిని చూసినప్పుడు కనిపించే అద్భుతాన్ని వివరిస్తూనే.. సహజ వనరుల అతి వినియోగంతో భూమిని ఎలా ధ్వంసం చేస్తున్నామో చెబుతుంది. ఈ ఏడాది విజేత మాత్రమే కాదు, బుకర్ తుది జాబితాలోని ఆరుగురిలో అయిదుగురు మహిళలే కావడం మరో ప్రత్యేకత. బాత్ స్పా యూనివర్సిటీలో సృజనాత్మక రచనలో ట్యూటర్‌గా ఉన్న సమంత.. 2009లో తన మొదటి నవల 'ద వైల్డర్‌నెస్'తో బుకర్ లాంగ్ లిస్ట్‌కు ఎంపికయ్యారు. తర్వాత అరడజనుకుపైగా నవలలు రాశారు.



సామాన్యుల గళమై...

దక్షిణ కొరియా రచయిత్రి 53 ఏళ్ల హ్యాన్ కాంగ్ 2024కు సాహిత్య విభాగంలో నోబెల్ పురస్కారం అందుకున్నారు. ఇందుకు దాదాపు రూ.8.5కోట్ల నగదు బహుమతినీ దక్కించుకున్నారు. ఈ ఘనత సాధించిన మొదటి ఆసియా మహిళ హ్యాన్. తన రచనలు ఎక్కువగా దేశభక్తి, యుద్ధం, శాంతి, మానవత్వం చుట్టూ తిరుగుతాయి. చరిత్రలో జరిగిన మారణహోమాలు, ఫలితంగా సామాన్యులు ఎదుర్కొన్న కష్టాలపైన దృష్టి పెడతారు. అణగారిన వర్గాలు, ఒంటరి మహిళలే ఆమె రచనల్లో ప్రధానపాత్రలు. కొరియన్ భాషలోనే రాస్తుంటారు. వాటి అనువాదాలు తరచూ ఆంగ్లంలో వస్తుంటాయి. అలా వచ్చిన 'ది వెజిటేరియన్' 2015లో బుకర్ ప్రైజ్‌నూ గెల్చుకుంది. హ్యాన్‌కు అంతర్జాతీయ గుర్తింపు తెచ్చిన తొలి నవల ఇదే. ఒక మహిళ తన ఇంట్లో ఎదుర్కొనే హింసే దీన్లో కథాంశం. ఈమె రచనా శైలి ప్రధానంగా దక్షిణ కొరియా పురుషాధిక్య సమాజాన్ని ప్రశ్నించినట్లు ఉంటుంది. ఈ కారణంతో 2013-2017 మధ్య ప్రభుత్వం నుంచి అనధికార నిషేధాన్నీ ఎదుర్కొన్నారు. ఈమె మరో నవల 'హ్యూమన్ యాక్ట్స్'... 1980ల్లో జరిగిన గ్వాంగ్జు మారణహోమం గురించి ప్రస్తావిస్తుంది. 'ఈ నవల రాస్తూ ఉండగా తీవ్రమైన మానసిక క్షోభను అనుభవించా. రాస్తున్నంత కాలం ప్రతిరోజూ ఏడ్చా' నంటారు హ్యాన్. 'వి డు నాట్ పార్ట్' కూడా అలాంటి ఓ సంఘటన నేపథ్యంలోనే సాగుతుంది. ప్రజల్లోకి వెళ్లకుండా ప్రభుత్వం దాచిపెట్టాలనుకునే నిజాలను ఈమె తన రచనలద్వారా ఎంతో సృజనాత్మకంగా బయటకు తెస్తారు. 'సామాన్యులు హింసపైన ఎత్తిన గళమే నా రచనలకు స్ఫూర్తి' అంటారామె. నోబెల్ ప్రకటించాక కనీసం విలేకర్ల సమావేశమైనా ఏర్పాటుచేయలేదు. 'ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలతో రోజూ ఎందరో మరణిస్తుండగా సంబరాలు చేసుకోలేను' అని బదులిచ్చారు. ఆర్థిక ప్రగతి, సినిమాలూ, వెబ్‌సిరీస్‌లూ, పాప్ కల్చర్‌తో ఇప్పటికే ప్రపంచందృష్టిని ఆకర్షించిన దక్షిణకొరియాని సాహిత్యపరంగానూ ఉనికి చాటేలా చేశారు హ్యాన్.



కంప్యూటర్ నాలెడ్జ్



Note :

- జనరల్ నాలెడ్జ్ కరెంట్ అఫైర్స్‌తో పాటు కాబోయేఉపాధ్యాయుడుకి కంప్యూటర్ పై పరిజ్ఞానం ఎంత వరకు అవగాహన ఉందో పరీక్షించడానికి కొన్ని ప్రశ్నలు రావచ్చు.
- ఉదా: ఉపాధ్యాయుడిగా భాధ్యతలు స్వీకరించిన తరువాత విద్యార్థులకు పాఠశాల గదిలో డిజిటల్ బోర్డును ఉపయోగించి పాఠ్యాంశాలు భోధించాల్సి ఉంటుంది.
- విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ట్యాబ్ ద్వారా పాఠ్యాంశాలను విశదీకరించి భోదించాల్సి ఉంటుంది. బోధించడం ఎలా?
- కంప్యూటర్‌పై అవగాహనకు విద్యార్థులకు బేసిక్స్ నేర్పించడం ఎలా? అన్న అంశాలపై ప్రశ్నలు వచ్చే అవకాశముంది.
- గత డి.ఎస్.సి. పరీక్షల్లో కొన్ని ప్రశ్నలు వర్తమానాంశాలు, కరెంట్ అఫైర్స్‌తో పాటు కంప్యూటర్ పరిజ్ఞానం పై కూడా ప్రశ్నలు వచ్చాయి, గమనించగలరు.

భారత్‌లో మొదటి సూపర్ కంప్యూటర్ ఏది ?

DSC, గ్రూప్స్ మరియు ఇతర పోటీ పరీక్షలకు ప్రత్యేకం

నేటి ఆధునిక ప్రపంచంలో కంప్యూటర్ లేని జీవనాన్ని ఊహించుకోవడమే కష్టమేమో. కంప్యూటర్ ప్రవేశించని రంగమంటూ లేదు. ఇంతటి అద్భుతమైన సాధనాన్ని కనిపెట్టిన మానవుడే.. నేడు దాని సహాయం లేకుండా రోజు గడవని స్థితికి చేరుకున్నాడు. ఇంతవరకూ మానవుడు ఆవిష్కరించిన మరే యంత్రమూ కంప్యూటర్ చూపినంత ప్రభావాన్ని చూపలేదంటే దీని ప్రాముఖ్యతను మనం అర్థం చేసుకోవచ్చు.

కంప్యూటర్ : ఇది ఒక ఎలక్ట్రానిక్ యంత్రం, కంప్యూటర్ అనే పదం 'Computerac' అనే లాటిన్ పదం నుంచి వచ్చినది. "Computerac' అనగా 'గణన' అని అర్థం. కంప్యూటర్ అనేది హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ అనీ, ప్రోగ్రామ్ సెట్ చేసే పద్ధతిని సాఫ్ట్‌వేర్ అని అంటారు. అంటే, ఇన్‌ఫర్‌మేషన్ డేటాను ఒక క్రమపద్ధతిలో, ఒక సూత్రప్రాయంగా అమర్చి ఉపయోగించేది. ఇది ఇన్‌స్ట్రక్షన్స్ ఆధారంగా పనిచేస్తుంది. ఈ ఇన్‌స్ట్రక్షన్స్ సముహాన్నే ప్రోగ్రామ్ అని అంటారు.

కంప్యూటర్ చరిత్ర : "Abacus" దీనిని చైనా వారు కనుగొన్నారు. ఇది కూడికలు, తీసివేతలు చేసే గణిత ప్రక్రియలకు ఉపయోగిస్తారు. "Pascaline" కూడిక యంత్రం. దీనిలో రెండు సంఖ్యలను కూడిక, తీసివేత చేయడానికి ఉపయోగిస్తారు. "Analytical Engine" దీనిని చార్లెస్ బాబేజి కనుగొన్నారు. దీనిద్వారా బీజగణితం, గణితశాస్త్ర టేబుల్స్‌ను 20 డెసిమల్ వరకూ లెక్కించవచ్చు. ఛార్లెస్ బాబేజిని "Father of Computers" అని పిలుస్తారు. అలెన్ ట్యూరింగ్‌ను "Father of Modern Computer"గా పిలుస్తారు. 1948లో జాన్‌వాన్ న్యూమన్ కంప్యూటర్ నిర్మాణాన్ని రూపొందించారు. నిర్మాణ ప్రోగ్రాంలో బైనరీ (ద్వి) సంఖ్యామానాన్ని ఉపయోగించారు.

కంప్యూటర్స్ ఎక్కువ మెమోరీని నిల్వ చేయగలవు. సిలికాన్ కాకుండా ఇతర మూలకాలతో తయారుచేస్తారు. ఇవి మానవుని ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తాయి. తప్పులు జరిగితే వాటికవే సరిదిద్దుకుంటాయి. కంప్యూటర్లను కంప్యూటేషన్ పద్ధతి ఆధారంగా, పరిమాణం, సామర్థ్యం ఆధారంగా రెండు రకాలుగా వర్గీకరించవచ్చు.

పరిమాణం ఆధారంగా

1. మైక్రో కంప్యూటర్ : ఇది అధునాతనమైనది.

ఉదా: డెస్క్‌టాప్, ల్యాప్‌టాప్, పామ్‌టాప్స్, స్మార్ట్‌ఫోన్స్



2. మెయిన్ ఫ్రేమ్ కంప్యూటర్ : అంతర్గత మెమోరీ చాలా ఎక్కువగా ఉంటుంది. దీనిని ఒకే సమయంలో అనేకమంది ఉపయోగించ గలుగుతారు. ఇది ప్రపంచ బిజినెస్ రంగానికి వెన్నెముక వంటిది.

ఉదా: ఐబిఎం-370

3. మినీ కంప్యూటర్స్ : పరిమాణంలో చిన్నగా, వేగంగా పనిచేసేవి. ఇవి తక్కువ ఖర్చును కలిగి ఉంటాయి.

ఉదా : ఐబిఎం-17

4. సూపర్ కంప్యూటర్స్ : సి.మోర్‌క్రే దీనిని మొదటిసారి కనుగొన్నాడు. ఇవి చాలా వేగంగా పనిచేస్తాయి. ఎక్కువ ఖర్చుతో కూడుకొన్నవి. దీని వేగాన్ని 'FLOPS' (floating- point operations per second) లో కొలుస్తారు. సూపర్ కంప్యూటర్స్ న్యూక్లియర్ పరిశోధనలో చాలా ఉపయోగపడతాయి. అలాగే శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఉపయోగపడతాయి.

పని ఆధారంగా వర్గీకరణ

1. అనలాగ్ కంప్యూటర్స్ : వీటిద్వారా అంకగణిత, లాజికల్ ప్రక్రియలు జరపవచ్చు. ఉదా : సిస్మోగ్రాఫ్, స్పీడోమీటర్.



2. డిజిటల్ కంప్యూటర్ : ఇది బైనరీ డిజిట్స్ '0', '1' ల ఆధారంగా పనిచేస్తాయి. దీనిలో గణిత ప్రక్రియలే కాకుండా గ్రాఫిక్స్, సౌండ్స్‌ను ఉత్పత్తి చేయవచ్చు.

ఉదా : మనం ఉపయోగించే డెస్క్‌టాప్ కంప్యూటర్స్

3. హైబ్రిడ్ కంప్యూటర్ : ఇది అన్‌లాగ్, డిజిటల్ కలయిక వల్ల ఏర్పడతాయి, దీనిని ఆసుపత్రుల్లో ఉపయోగిస్తారు

ఉదా : ఇసిజి, డయాలసిస్ యంత్రాలు.

భారత్‌లో సూపర్ కంప్యూటర్స్ : భారతదేశంలో ఈకార్యక్రమం 1980వ దశకంలో ప్రారంభమైంది.

1. పరమ్-800 : మనదేశంలో మొదటిగా తయారుచేసిన సూపర్ కంప్యూటర్ ఇది. దీనిని 1990లో సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ తయారుచేసింది.

2. పరమ్ పద్మ : మొట్టమొదటి టెరాఫ్లాప్ క్లబ్‌లో చేరిన కంప్యూటర్ ఇది.

3. ఏక : దీనిని టాటా గ్రూప్ వారికోసం హెవిలెట్- ప్లకార్డ్ అనే సంస్థ సాంకేతిక సహకారంతో 'కంప్యూటేషనల్ రీసెర్చ్ లేబొరేటరీస్' అనే సంస్థ తయారుచేసింది.

4. విర్గో : దీనిని చెన్నయ్‌కి చెందిన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వారు తయారుచేశారు.

5. సాగా - 220 : దీనిని రూ. 14 కోట్ల వ్యయంతో ఇస్రో విభాగమైన విక్రమ్‌సారాభాయ్ స్పేస్ సెంటర్, త్రివేండ్రం వారు 2011లో ఏరోనాటికల్ సైన్స్ అభివృద్ధి కోసం తయారుచేశారు.

6. అన్నపూర్ణ : దీనిని చెన్నయ్‌కి చెందిన ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేథమేటికల్ సైన్సెస్ వారు తయారుచేశారు.

కంప్యూటర్లో ఉండే భాగాలు :

1.ఇన్‌పుట్ డివైస్/ అవుట్‌పుట్ డివైస్

2. సెంట్రల్ ప్రాసెసింగ్ యూనిట్

3. మెమోరీ యూనిట్

ఇన్‌పుట్ డివైస్ : కంప్యూటర్‌లోనికి విశ్లేషణ, నిల్వకోసం డేటాను కంప్యూటర్లో ఫీడ్ చేయడానికి ఉపయోగపడే ఎలక్ట్రో మెకానికల్ పరికరాలను ఇన్‌పుట్ డివైస్ అని అంటారు. దీనిని ద్వారా డేటాను కంప్యూటర్లోని మెయిన్ మెమోరీలోకి ఎక్కించవచ్చు. ఆ డేటాను స్వీకరించి మెషీన్ లాంగ్వేజ్‌లోకి మారుస్తుంది. ఇందులో కీబోర్డు, పాయింటింగ్ డివైజ్, బార్‌కోడ్ రీడర్, ఆప్టికల్ మార్క్ రీడర్, మాగ్నటిక్ ఇంక్ కారక్టర్ రికగ్నిషన్స్‌ను ఇన్‌పుట్ డివైజెస్‌గా చెప్పవచ్చు.

కీబోర్డ్ : దీనిని అక్షరాలు లేక సంఖ్యల రూపంలో సమాచారాన్ని ఇన్‌పుట్ ఇవ్వడానికి ఉపయోగిస్తారు.

పాయింటింగ్ డివైజ్ : కంప్యూటర్‌పై ఉన్నటువంటి కొన్ని లొకేషన్స్‌ను నేరుగా చూపిస్తూ.. కంప్యూటర్‌లో సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవడానికి ఈ పాయింటింగ్ డివైజ్‌ను ఉపయోగిస్తారు.

ఉదా : మౌస్, జాయ్‌స్టిక్, టచ్‌స్క్రీన్

బార్‌కోడ్ రీడర్ : సూపర్ మార్కెట్ వంటి చోట్ల అమ్మకానికి ఉన్న వస్తువులపై ఉండే బార్‌కోడ్‌లను చదవడానికి, గుర్తించడానికి దీనిని ఉపయోగిస్తారు. ఈ బార్‌కోడ్ రీడర్ నుంచి ఒక కాంతికిరణం వెలువడి బార్‌కోడ్‌ను గుర్తిస్తుంది.

ఆప్టికల్ మార్క్ రీడర్ (ఓఎంఆర్) : పేపర్స్‌పై ఉండే మార్క్స్‌ని రేఖలను చుక్కలను చదవడానికి ఉపయోగపడుతుంది. ఆబ్జెక్టివ్ టైప్ పరీక్షల్లో బబ్లింగ్ చేసినపుడు, వాటిని గుర్తించడానికి దీనిని ఉపయోగిస్తారు.

మాగ్నటిక్ ఇంక్ క్యారక్టర్ రికగ్నిషన్ (ఎంఐసిఆర్) : ఇందులో సంకేతాలు ఐరన్ పార్టికల్స్ కలిగి ఉన్నటువంటి ఇంక్ చేత అయస్కాంతీకరణం చెంది, ముద్రణకు తోడ్పడతాయి. ఈ ఎంఐసిఆర్ వాటి ఆకారాలను గుర్తిస్తూ ఆ సమాచారాన్ని చదవగలుగుతుంది. బ్యాంక్ చెక్కుల్లో కిందిభాగంలో ఉండే ఈ ఎంఐసిఆర్ కోడ్‌లను తేలికగా చదవగలుగుతాయి.

అవుట్‌పుట్ డివైజ్

స్పీకర్ : ధ్వనిని ఉత్పత్తి చేసేటువంటి ఔట్‌పుట్ పరికరం. సిపియుతో సౌండ్‌కార్డ్ ద్వారా కనెక్ట్ అయ్యి ఉంటుంది.

ప్లాటర్ : వెక్టార్ గ్రాఫిక్స్ తయారుచేయడం కోసం ఉపయోగపడుతుంది. పెన్ను, పెన్సిల్, మార్కర్ లేక ఇతర ఏదైనా రాసే సాధనాన్ని వినియోగించే అవకాశాల్ని కల్పిస్తుంది.

ప్రొజెక్టర్ : ఇవి రెండు రకాలు 1. ఎల్‌సిడి 2. డిఎల్‌పి ప్రొజెక్టర్. అనేకమంది ప్రేక్షకులు ఒకే సమయంలో దృశ్యాన్ని పెద్దగా చూడడం కోసం కంప్యూటర్లో ఉన్న సమాచారాన్ని ప్రొజెక్ట్ చేయడానికి ఉపయోగిస్తారు.తరగతిగది బోధనలో, కాన్ఫెరెన్స్‌లలో వీటిని ఎక్కువగా ఉపయోగిస్తారు.

మానిటర్ : కంప్యూటర్‌లోని సమాచారాన్ని, దృశ్యాల్ని చూడటానికి ఉపయోగపడే అవుట్‌పుట్ పరికరం. మానిటర్‌లలో సిఆర్‌టీ (క్యాథోడ్ రే ట్యూబ్), ఎల్‌సిడి (లిక్విడ్ క్రిస్టల్ డిస్‌ప్లే), ఎల్‌ఇడి (లైట్ ఎమిటింగ్ డయోడ్), త్రిడీ మానిటర్, టిఎఫ్‌టి (ధిన్ ఫల్మ్ ట్రాన్సిస్టర్) అని రకాలు కలవు.

ప్రింటర్లు : కంప్యూటర్‌లోని సమాచారాన్ని పేపర్స్‌పై ప్రింట్ చేయడానికి ఉపయోగిస్తాం. ప్రింటర్ నాణ్యతను అదితీసే స్పష్టతను బట్టి చెప్పవచ్చు. ప్రింటర్ వేగాన్ని సిపిఎస్ (కేరక్టర్ పర్ సెకెండ్), ఎల్ పిఎం (లైన్స్ పర్ మినిట్) పిపిఎం (పేజెస్ పర్ మినిట్) అంశాల ఆధారంగా నిర్ధారిస్తారు.

1. ఫాదర్ ఆఫ్ కంప్యూటర్ ఎవరు?

జ) చార్లెస్ బాబేజి

2. మొబైల్ ఫోన్ కనిపెట్టిందెవరు?

జ) మార్టిన్ కూపర్

3. ప్రపంచ బిజినెస్‌రంగానికి వెన్నెముక వంటి సాధనం?

జ) IBM-370

4. న్యూక్లీయర్ పరిశోధనల్లోను శాస్త్రసాంకేతిక రంగంలోను ఉపయోగించే కంప్యూటర్‌ను ఏమంటారు?

జ) సూపర్ కంప్యూటర్స్

5. కంప్యూటర్‌లో ఏ విభాగం ద్వారా అంకగణిత లాజికల్ ప్రక్రియలను జరపవచ్చు?

జ) సిస్మోగ్రాఫ్, స్పీడోమీటర్ (అన్‌లాగ్ కంప్యూటర్స్)

6. అమెరికా నుంచి 1987లో భారత్ దిగుమతి చేసుకున్న సూపర్ కంప్యూటర్ ఏది? **జ) పరమ్ శివాయ్**

7. భారత్‌లో మొట్టమొదటి తయారుచేసిన సూపర్ కంప్యూటర్ ఏది?

జ) పరమ్-800

8. పరమ్-800 సూపర్ కంప్యూటర్ ఏ సం॥లో, ఏ సంస్థ తయారుచేసింది?

జ) 1990లో, సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్

9. మొట్టమొదటి టెరాఫ్లాప్ క్లబ్‌లో చేరిన కంప్యూటర్ ఏది?

జ) పరమ్ పద్మ

10. ఇస్రో విభాగమైన విక్రమ్‌సారాభాయ్ స్పేస్ సెంటర్ త్రివేండ్రం వారు 2011లో ఏరోనాటికల్ సైన్ అభివృద్ధి కోసం తయారు చసిన కంప్యూటర్ ఏది?

జ) సాగా 220

11. విశ్లేషన నిల్వలకోసం డేటాను కంప్యూటర్‌లో ఫీడ్ చేయడానికి ఉపయోగపడే సాధనం ఏమిటి?

జ) ఇన్‌పుట్ డివైజెస్

12. సూపర్ మార్కెట్ వంటి సంస్థల్లో ఉన్న వస్తులపై బార్‌కోడ్‌ను చదివి గుర్తించడానికి ఉపయోగపడే సాధనం ఏమిటి?

జ) బార్‌కోడ్ రీడర్

13. అబ్జెక్టివ్ టైపు పరీక్షల్లో బంబ్లిగ్ చేసినపుడు వాటిని గుర్తించడానికి ఉపయోగపడే సాధనం?

జ) ఆప్టికల్ మార్క్ రీడర్ (OMR)

14. బ్యాంకుల్లో, చెక్కుల్లో కింద విభాగంలో ఉండే EMICR కోడ్‌ను చదవగలిగే సాధనం ఏది?

జ) మాగ్నెటిక్ ఇంక్ క్యారెక్టర్ రికగ్నిషన్ (MICR)

14. కంప్యూటర్‌లో ధ్వని ఉత్పత్తి చేసే ఔట్‌పుట్ పరికరం ఏది?

జ) స్పీకర్స్

15. అనేక మంది ప్రేక్షకులు ఒకే సమయంలో దృష్యాన్ని పెద్దదిగా చూడడం కోసం కంప్యూటర్‌లో ఉన్న సమాచారాన్ని ప్రొటెక్ట్ చేయడానికి ఉపయోగపడే సాధనం ఏమిటి?

జ) ప్రొజెక్టర్

16. కంప్యూటర్‌లోని సమాచారాన్ని దృష్యాల్ని చూపించడానికి ఉపయోగపడే ఔట్‌పుట్ పరికరం ఏది?

జ) మానిటర్

17. కంప్యూటర్‌లోని సమాచారాన్ని పేపరుపై ప్రింట్ చేయడానికి ఉపయోగపడే సాధనం?

జ) ప్రింటర్

18. ఒకరితో ఒకరు సంభాషణలు జరపటానికి. సమాచారం పంపడానికి ఉపయోగపడే తరంగాలను ఏమంటారు?

జ) స్పెక్ట్రమ్

19. మానవ శరీరంలో, ఒక జీవ గడియారం ఉంటుంది, దీనిని సర్కోడియన్ రిథమ్ అంటారు ఇది నిద్ర, మెలుకువ చక్రం, మన మెదడు, హార్మోన్లు దీన్ని నియంత్రిస్తాయి, ఇది దేని ద్వారా రూపాంతరం చెందింది?

జ) కాంతి ద్వారా

20. కంప్యూటర్‌లో ప్రొగ్రాం పొందుపరిచే విధానాన్ని ఏమంటారు?

జ) సాఫ్ట్‌వేర్

ఈ ఆర్టికల్‌ను 2018 విశాలాంధ్ర పత్రిక ద్వారా అందించిన

రచయిత ఎస్.పి. మనోహర్‌కుమార్, సీనియర్ ప్రొఫెసర్

9490300637.

'స్వాట్' మంత్ర

'నీలో ఈ లోపముందోయ్... పద్ధతి మార్చుకో' అన్నారను కోండి ఎవరన్నా, మనసు టక్కున చిన్నబుచ్చుకుని మొహం కాలిపోయిన మతాబులా మాడిపోతుంది. అలా చెప్పినవాళ్లపై కోపం తన్నుకొస్తుంది. మూడ్ ఖరాబైపోయి ఇక ఆ రోజంతా విచారం అలల మాదిరిగా ఎగసి పడుతూనే ఉంటుంది లోలోన. అలా చెప్పినవాళ్లు ముక్కు సూటి మనుషులైతే ప్రాబ్లం మరీ ఎక్కువ! ఎందుకంటే వారి మాటలు మెత్తగా కాకుండా సుత్తితో కొట్టినట్టు సూటిగా ఉంటాయి కాబట్టి. ఉన్న లోపమే చెప్పినా అంగీకరించడానికి మనసు ఓ పట్టాన ఒప్పదు చాలామందికి.



నిజానికి ఎదుటి వారు మన లోపాలను గుర్తించి, మన బాగు కోరి చెబుతున్నారంటే అదృష్టం అనుకోవాలి. మన బలహీనత లేంటో పసిగట్టడానికి వారు ఎంతో విలువైన సమయాన్ని వెచ్చించి ఉంటారు. దాన్ని మనకు చెప్పాలా, వద్దా అని నిర్ణయించు కోవడానికి తర్జనభర్జన పడి ఉంటారు. చెప్పాలని నిర్ణయించుకున్న తరవాత ఎలా చెప్పాలా అని ఆలోచిస్తారు. అంత కష్టపడి మన బలహీనతల గురించి చెప్పినప్పుడు వారి మీద కోప్పడటం అన్యాయం కాకపోతే మరేంటి? అసలు అలా చెప్పే సన్నిహితులు లేకపోవడంవల్లే చాలామందికి తమ లోపాలేంటో తెలిసిరాక గుడ్డెద్దు చేలో పడ్డట్టు ఇష్టా రాజ్యంగా జీవితాన్ని గడిపేస్తున్నారు. టీచర్లు, డాక్టర్లు, కోచ్‌లు... ఇలాంటివారంతా మనల్ని బలహీనతల నుంచి గట్టెక్కించేవారే కదా?

మరో విషయం... ఏ మనిషి అయినా, సంస్థయినా అభివృద్ధి చెందడానికి మూలం లోపాలు, సమస్యలేనంటారు మేనేజ్‌మెంట్ గురువులు. వాటిని గుర్తించి, అధిగమించేవారికే వృద్ధి విజయం సిద్ధిస్తాయంటారు. అసలు లోపమేంటో తెలుసుకోడానికే ఇష్టపడకపోతే ఇక బాగుపడేదెప్పుడు? ఏ మంచి మార్పు అయినాసరే లోపాల మీదా, అసౌకర్యాల మీదా పుట్టుకొస్తుంద నేవారు ప్రఖ్యాత ఆంగ్ల రచయిత ఆర్నాల్డ్ బెన్నెట్. చెప్పాలంటే మానవ వికాసయాత్ర అంతా ఇలా లోపాలను, సమస్యలను అధిగమిస్తూ వెళ్తున్నదే.

అమెరికాకు చెందిన ప్రఖ్యాత మేనేజ్‌మెంట్ నిపుణుడు ఆల్బర్ట్ హమ్‌ఫ్రే 1960లో 'స్వాట్ అనాలసిస్' అనే వ్యాపారాభివృద్ధి సూత్రాన్ని రూపొందించారు. అది మొదలు ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా మేనేజ్‌మెంట్ విద్యార్థులకు పాఠమై కూర్చుందా సూత్రం. స్వాట్ (ఎస్‌డబ్ల్యూఓటీ) అంటే- బలాలు, బలహీనతలు, అవకాశాలు, సవాళ్లు. వీటిలో బలాలు, బలహీనతలే మన చేతిలో ఉండేవి. మన అదుపులో ఉండని బాహ్య ప్రపంచంలోని సవాళ్లను ఎదుర్కోవడానికి, అవకాశాలను ఒడిసిపట్టడానికి చేయాల్సిందల్లా మనలోని లోపాలను అధిగమించి సామర్థ్యాలను పెంచుకోవడమే. ఉద్యోగానికైనా, వ్యాపారానికైనా, పాలనకైనా... మరి దేనికైనా ఇదే సూత్రం వర్తిస్తుంది. సొమ్ములు ఎన్ని ఉన్నా, సోకులు ఎన్ని చేసినా... లోపమేంటో తెలుసుకున్ననాడే జీవితం మేలిమి మలుపు తిరుగుతుంది. లేదంటే, బతుకు పయనం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఉండిపోతుంది. కాదంటారా?

సేకరణ, చేయూత ఫౌండేషన్

ఫాదర్ ఆఫ్ ఇంటర్నెట్ అని ఎవరిని అంటారు ?

DSC ఇతర పోటీ పరీక్షలకు ప్రత్యేకం

సమాచారాన్ని ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి అత్యంత వేగంగా పంపడానికి ఉపయోగించే సాంకేతిక విధానాన్ని ఇంటర్నెట్ అంటారు. మొట్టమొదటిగా అమెరికాలో 1960 సంవత్సరంలో 'ARPANET' అనే పేరుమీద రక్షణ అవసరాల కోసం ఇంటర్నెట్‌ను ఏర్పాటు చేశారు. వింట్‌సెర్ఫ్ రాబర్ట్ కాన్ అనే శాస్త్రవేత్తలు దీనిని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెచ్చారు. అందువల్ల వీరిద్దరినీ 'ఫాదర్ ఆఫ్ ఇంటర్నెట్' అంటారు. దీనిని ఉపయోగించి సమాచారాన్ని అత్యంత వేగంగా, సులువుగా అక్షరాల రూపంలో, చిత్రాలు, వీడియోలు, ఆడియోల రూపంలో ఇతరులకు చేరవేయవచ్చు.

★ ఇంటర్నెట్ వల్ల ఉపయోగాలు :

సమాచారం ప్రతిఒక్కరికీ అందుబాటులోకి రావడం వల్ల పరిశోదన అనేది చాలా సులభంగా మారింది. ఒకరితో ఒకరు సమాచారాన్ని ఇచ్చి పుచ్చుకోవడం అత్యంత తేలికగా మారింది. మనకు పరిచయం లేని వ్యక్తులనుంచి కూడా సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవడానికి సరైన అవకాశం మనకు లభిస్తుంది. డిజటల్ రూపంలో సమాచారాన్ని ముద్రించి సరఫరా చేయడానికి వీలు కల్పిస్తుంది. కాబట్టి పేపర్‌ను పొదుపు చేయగల వీలు లభించింది. వ్యాపార రంగంలో వివిధ సంస్థల గురించి విస్తృత ప్రచారానికి ఇది ఒక ప్రధాన సాధనంగా ఉంది.

★ ఇంటర్నెట్ వల్ల నష్టాలు :

కంప్యూటర్ల యొక్క వైరస్‌లకు, వాటి వ్యాప్తికి ప్రధాన కారణం ఇంటర్నెట్. సైబర్ నేరాలు పెరిగిపోయి. క్రెడిట్, డెబిట్ కార్డునెంబర్ల చౌర్యం, మోసం వంటి వాటికీ అవకాశం చిక్కింది. ఇంటర్నెట్లో లభించే సమాచారం ఒక్కోసారి సరైనది కాకపోవచ్చు. ఇ-మెయిల్ ద్వారా ఒకచోట నుంచి మరోచోటుకి వెళ్లే మెసేజ్‌లు హ్యాకింగ్‌కు గురయ్యే అవకాశం ఉంది. దీని వల్ల భద్రతకు ముప్పు కలిగే అవకాశం ఏర్పడుతుంది.

కంప్యూటర్ నెట్‌వర్క్ రకాలు

1. LAN (Local Area Network) : **LAN** అనేది ఒక చిన్న సింగిల్ సైట్ నెట్‌వర్క్ తక్కువస్థాయి ఉన్నటువంటి చిన్న భౌగోళిక పరిధిలో ఉపయోగపడుతుంది. అంటే ఇల్లు, ఆఫీసు, బిల్డింగ్, స్కూలు వంటి ఒక కిలోమీటరు కంటే తక్కువ పరిధిలో ఉండే ప్రాంతాల్లో పరికరాలను ఒకదానితో ఒకటి కలిపి ఉపయోగిస్తారు. దీనిలో అన్ని టెర్మినల్లూ ప్రధానమైన కంప్యూటర్‌కు అనుసంధానించి ఉంటాయి. ఈ ప్రధాన కంప్యూటర్‌ను ' సర్వర్' అంటారు. సాధారణంగా **LAN** లో డాటా ట్రాన్స్ఫర్ రేటు 10 నుంచి 100 **MBPS (Mega bits per second)** గా ఉంటుంది.

2. W-Lan (Wireless LAN) : సమాచార సరఫరా కోసం రేడియో తరంగాలను ఉపయోగించే **LAN** వ్యవస్థనే **W-Lan** అంటారు. ఈ వ్యవస్థను నెలకొల్పడానికి **Wi-fi (Wireless fidelity)** సాధనంగా ఉపయోగిస్తారు. ఈ wi- fi ద్వారా ఎటువంటి తీగెల సహాయం లేకుండా వైర్ లెస్ పద్ధతిలో ఇంటర్నెట్ సదుపాయం అందించవచ్చు. ఇది రేడియోతరంగాల ఆధారంగా పనిచేస్తుంది.

3. WAN (Wide Area Network) : ఒక భౌగోళిక పరిధిలో ఉన్నటువంటి అనేక LAN ల మొత్తాన్ని WAN అని అంటారు. LAN లన్నింటినీ WAN తో కలపడానికి 'రూటర్' అనే నెట్‌వర్క్ డివైస్‌ను ఉపయోగిస్తాం. దీనిలోపల టెలిఫోన్ లైన్స్, శాటిలైట్స్ లింకులు, ఇతర కమ్యూనికేషన్ టెక్నాలజీలను ఉపయోగిస్తారు.

4. MAN (Metropolitan Area Network) : ఇది ఒక పట్టణం కోసం లేదా నగరం కోసం తయారుచేసిన డాట్‌నెట్‌వర్క్ ఇది **LAN** కంటే పెద్ద విస్తృత స్థాయిలో ఉన్న భౌగోళిక ప్రదేశాన్ని **WAN** కంటే తక్కువ స్థాయి ప్రాంతాన్ని కలిగి ఉంటుంది. దీనికి **ఉదాహరణగా 'కేబుల్ నెట్‌వర్క్' ను చెప్పవచ్చు.**

6. PAN (Personal Area Network) : తక్కువ పరిధి కలిగిన నెట్వర్క్. ఉదాహరణ బ్లూటూత్.

7. VPN (Virtual Private Network) : సమాచారాన్ని ఎక్కువ సంఖ్యలో ప్రసారం కోసం, దాని భద్రత కోసం ఉపయోగించే అధునిక టెక్నాలజీ.



8. Modem : **Modem** అనేది ఒక పరికరం. ఇది సమాచారాన్ని పంపేవారి దగ్గర డిజిటల్ సిగ్నల్‌ని అన్‌లాగ్‌సిగ్నల్‌గా మారుస్తూ సమాచారాన్ని అందుకునే వారి దగ్గర అనలాగ్ సిగ్నల్స్‌ను డిజటల్ సిగ్నల్‌గా మారుస్తుంది. ఇలా మార్చడం అనేది ప్రత్యేక వైర్‌లైన్ లేదా టెలీఫోన్ లైన్ ద్వారా సమాచారాన్ని పంపే అవకాశం కలుగుతుంది. టెలిఫోన్ లైన్‌కు, కంప్యూటర్‌కు మధ్య ఈ మోడెమ్‌ను అనుసంధానించడం ద్వారా సిగ్నల్‌ను మార్చి డిజటల్ సిగ్నల్‌రూపంలో మనకు కనిపించేట్లు చేస్తుంది.

9. WWW : దీనిని సృష్టించిన వ్యక్తి 'టిమ్ 'బెర్నర్స్' దీని సేవలను మొదటిసారిగా 1991 ఆగస్టు 6న అందుబాటులోకి తెచ్చారు. ఒక కంప్యూటర్ నుంచి మరొక కంప్యూటర్‌కు ఫైల్స్ ఇంటర్నెట్ ద్వారా అనుసంధానించడం. 'వరల్డ్ వైడ్ వెబ్'

కంప్యూటర్ భద్రత : కంప్యూటర్ భద్రతనే సైబర్ సెక్యూరిటీ లేదా ఐ.టి సెక్యూరిటీ అంటారు. కంప్యూటర్‌ల మధ్య జరిగేటటువంటి సమాచార రవాణాలలో భద్రతను కాపాడటమే దీని ప్రధానలక్ష్యం



★ **కంప్యూటర్ వైరస్ :** కంప్యూటర్ పరిభాషలో వైరస్ అనగా 'వైటల్ ఇన్ఫర్మేషన్ రిసోర్సెస్ అండర్ సీజ్'. ఈ కంప్యూటర్ వైరస్ ఒక కంప్యూటర్ నుంచి మరొక కంప్యూటర్‌కు వేగంగా వ్యాప్తి చెందుతూ ఆ కంప్యూటర్ పనితీరులో జోక్యం చేసుకుంటూ ఇబ్బందిపెట్టే ఒక చిన్న సాఫ్ట్‌వేర్ ప్రోగ్రాం. ఇవి కంప్యూటర్ పనితీరును దెబ్బతీస్తాయి. 1986లో సృష్టించిన మొట్టమొదటి పిసిబూట్ సెక్టార్ వైరస్ 'బ్రెయిన్'. **1971లో సృష్టించిన మొట్టమొదటి కంప్యూటర్ వైరస్ పేరు 'క్రీపర్'**

★ **యాంటీవైరస్ :** కంప్యూటర్లోకి చొరబడిన వైరస్‌ను వెతికి, దానిని తొలగించి మళ్ళీరాకుండా నిరోధించే కంప్యూటర్ ప్రోగ్రామ్‌ను 'యాంటీవైరస్ ' అని అంటారు.

★ **ట్రాన్స్‌పాండర్స్:** వివిధ పౌనఃపున్యాల వద్ద తరంగాలను గ్రహించి, వాటిని ద్విగుణీకృతం చేసి, తిరిగి పంపే సాధనాలను ట్రాన్స్‌పాండర్స్ అంటారు. దీని విస్తృత రూపం ట్రాన్స్‌మీటర్ రెస్పాండర్. కమ్యూనికేషన్ శాటిలైట్ ఛానళ్లను ట్రాన్స్‌పాండర్స్ అంటారు. డిజటల్ వీడియో డేటా కంప్రెషన్, మల్టిప్లెక్సింగ్ విధానాలను ఉపయోగించి ఒక ట్రాన్స్‌పాండర్ ద్వారా ఒకే సమయంలో అనేక వీడియో ఆడియోలను ఒకే పౌనఃపున్యం వద్ద పంపించవచ్చు. ఇవి మూడు రకాల పౌనఃపున్య అవధులను కలిగి ఉంటాయి.

1. ఎస్-బాండ్ : దీని పౌనఃపున్య అవధి రెండు నుంచి నాలుగు హెర్జ్ వరకూ ఉంటుంది. స్పేస్ షటిల్, ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌తో కమ్యూనికేట్ కావడానికి ఆ పౌనఃపున్య అవధిని ఉపయోగిస్తారు. వాతావరణ రాడార్లు, ఉపరితల నౌకారాడార్లు, కమ్యూనికేషన్ శాటిలైట్స్ కూడా ఈ పౌనఃపున్య అవధిని ఆధారంగా చేసుకొని పనిచేస్తాయి.

2. సి-బాండ్ : వీటిని సాధారణంగా రేడియో టెలీకమ్యూనికేషన్‌లో ఉపయోగిస్తారు. మైక్రోవేవ్స్, విద్యుదయస్కాంత తరంగాల కలయికను ఉపయోగిస్తారు.

3. కెయు-బ్యాండ్ : వీటి పౌనఃపున్య అవధి 11.2 నుంచి 14.4 గిగాహెర్జ్‌గా ఉంటుంది. ఈ పౌనఃపున్యం విద్యుదయస్కాంత పట్టికలోని ఒక భాగం. దీనిని కమ్యూనికేషన్ ఛానల్‌లో ఉపయోగిస్తారు. డైరక్ట్ టు హోమ్ (డిటిహెచ్) లలోకూడా ఉపయోగిస్తారు. నాసావారు దీనిని ట్రాకింగ్ డాటా రిలే శాటిలైట్‌లలో ఉపయోగిస్తారు. శాటిలైట్ న్యూస్ సేకరణలో ఈ కెయు-బాండ్‌ను ఉపయోగిస్తారు.

మాదిరి ప్రశ్నలు

1. ఫాదర్ ఆఫ్ ఇంటర్నెట్ అని ఏవరిని అంటారు?
జ) వింట్‌సెర్ఫ్ రాబర్ట్ కాన్

2. ఇంటర్నెట్‌ను మొట్టమొదటిసారి ఏ దేశంలో. ఏ సంవత్సరంలో రక్షణ అవసరం కోసం ఉపయోగించారు? జ) **అమెరికాలో, 1960**

3. తక్కువ స్థాయిలో ఉన్నటువంటి చిన్న భౌగోళిక పరిధిలో ఉపయోగపడే సాధనం ఏమిటి? జ) LAN (Local Area Network)

4. ఒక భౌగోళిక పరిధిలో ఉన్నటువంటి అనేక **LAN** ల మొత్తాన్ని ఏమంటారు? జ) **WAN (Wide Area Network)**

5. **LAN** ల అన్నింటిని **WAN** తో కలపటానికి ఏ డివైస్‌ను ఉపయెగిస్తారు? జ) రూటర్

6. తక్కువ పరిధి కలిగి నెట్‌వర్క్ కు ఉదాహరణ? జ) **బ్లూటూత్**

7. సమాచారాన్ని ఎక్కువ సంఖ్యలో ప్రసారం కోసం దాని భద్రత కోసం ఉపయోగించే ఆధునిక టెక్నాలజీ ఏది?
జ) VPN (Virtual Private Network)

8. అన్‌లాగ్ సిగ్నెల్‌ను డిజిటల్ సిగ్నల్ మార్చెసాధనం? జ)**Modem**

9. www. world wide website సృష్టికర్త ఎవరు? జ)**టిమ్ 'బెర్నర్స్'**

10. ఒక కంప్యూటర్ నుంచి మరొక కంప్యూటర్‌కు ఫైల్స్‌ను ఇంటర్నెట్ ద్వారా అనుసంధానించే వ్యవస్థను ఏమంటారు?
జ) www. వరల్డ్ వైడ్ వెబ్‌సైట్

11. కంప్యూటర్‌ల మధ్య జరిగే ఎటువంటి సమాచార రవాణాల భద్రతను కాపాడే వ్యవస్థను ఏమంటారు?
జ) సైబర్ సెక్యూరిటి or ఐ.టి. సెక్యూరిటి

12. కంప్యూటర్ పరిభాషలో వైరస్ అంటే ఏమిటి?
జ) 'వైటల్ ఇన్ఫర్మేషన్ రిసోర్సెస్ అండర్ సీజ్'

13. 1986లో సృష్టించిన మొట్టమొదటి పిసిబూట్ సెక్టార్ వైరస్?
జ) 'బ్రెయిన్'

14. 1971లో సృష్టించిన మొట్టమొదటి కంప్యూటర్ వైరస్ పేరు?
జ) 'క్రీపర్'

15. కంప్యూటర్‌లోనికి చొరబడిన వైరస్‌ను వెతికి దానిని తొలిగించి మళ్లిరాకుండా నిరోధించే ప్రోగ్రామ్‌ను ఏమంటారు?
జ) యాంటీ వైరస్

16. వివిధ పౌనఃపున్యాల వద్ద తంగాలను గ్రహించి వాటిని ద్విగునికృతం చేసి తిరిగి పంపే సాధనాలను ఏమంటారు? జ) **ట్రాన్స్‌పాండర్స్**

17. కమ్యూనికేషన్ శ్యాటిలైట్ చానల్లను ఏమంటారు?
జ) ట్రాన్స్‌పాండర్స్

18. ఏ విధానాలను ఉపయోగించి ఒక ట్రాన్స్‌పాండ్స్ ద్వారా ఒకే సమయంలో అనేక వీడియో, ఆడియోలను ఒక పౌనపున్యం వద్ద పంపొచ్చు?
1) డిజిటల్ విడియో 2) డేటా కంప్రెషన్
3) మల్టీ ప్లెక్సింగ్ 4) ట్రాన్స్‌పాండ్స్ జ) **1,2,3**

19. వాతావరణ రాదర్లు, ఉపరీతల నౌకా రాదర్ల, కమ్యూనికేషన్ శ్యాటిలైట్ ఏ పౌనఃపున్య అవధని ఆధారంగా చేసుకొని పనిచేస్తాయి?
జ) ఎస్-బాండ్

20. రెడియో టెలికమ్యూనికేషన్‌లలో ఉపయోగించే మైక్రోవేవ్స్ విద్యుదయస్కాంతాల తరంగాల కలయికకు ఉపయోగపడే సాధనం? జ) **సి-బాండ్**

21. కమ్యూనికేషన్ చానళ్లతోను, DTH(Direct to Home) ప్రసారాలకు సహకరించే సాధనం?
జ) కెయు-బాండ్

పర్సనల్ ఏరియా నెట్‌వర్క్ అంటే ఏమిటి?

DSC ఇతర పోటీ పరీక్షలకు ప్రత్యేకం



జనరల్ సైన్స్ - అంతర్జాలం (ఇంటర్నెట్)

సమాచారాన్ని ఒక ప్రదేశం నుంచి మరొక ప్రదేశానికి అందించడానికి ఉపయోగించే సాంకేతిక విధానాన్ని అంతర్జాలం అంటారు. మొట్టమొదట ఎఆర్‌పిఎ నెట్ పేరుతో అమెరికా తన రక్షణ అవసరాల నిమిత్తం ఇంటర్నెట్‌ను ఏర్పాటు చేసింది. దీనిని పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చింది మింట్‌సెర్ఫ్, రాబర్ట్‌కాన్. అందువల్లే వీరిని ఫాదర్ ఆఫ్ ఇంటర్నెట్ అని అంటారు.

అంతర్జాలాన్ని ఉపయోగించి సమాచారాన్ని అక్షరాల రూపంలో, చిత్రాల రూపంలో, వీడియోల రూపంలో, ఆడియోల రూపంలో అత్యంత తేలికగా, వేగంగా పంపించవచ్చు. ఇంటర్నెట్‌ను ఉపయోగించడం వల్ల ప్రస్తుతం ఒకరితో ఒకరు సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవడం తేలికయ్యింది. సమాచారం ప్రతిఒక్కరికీ అందుబాటులోకి రావడం వల్ల పరిశోధనలు చాలా సులభతరం అయ్యాయి. డిజిటల్ రూపంలో సమాచారాన్ని ముద్రించి సరఫరా చేయడానికి వీలు కల్పిస్తుంది. తద్వారా కాగితాన్ని పొదుపు చేయగలుగుతున్నాం. ఈ ఇంటర్‌నెట్ పుణ్యామాని ఈ ప్రపంచం ఒక చిన్న కుగ్రామమై మీరు నొక్కితే ప్రపంచమంతా అరచేతిలో ప్రత్యక్షమవుతుంది. ఇది ఒక ప్రచార సాధనంగా మారింది.

ఈ ప్రక్రియ నేడు. ప్రపంచవ్యాప్తంగా పేరుపొందింది.

ఇంటర్నెట్ వల్ల నష్టాలు

సైబర్ నేరాలు పెరిగి క్రెడిట్, డెబిట్‌కార్డు నెంబర్లు చౌర్యం, మోసం వంటివి పెరుగుతున్నాయి. కంప్యూటర్లు వైరశ్‌ల బారినపడి పాడవటానికి కారణం ఇంటర్నెట్. దీనివల్ల వైరస్ అత్యంత వేగంగా ఒకచోట నుంచి మరొక చోటుకు విస్తృతంగా వ్యాపిస్తుంది. సమాచారం హ్యాకింగ్‌కు గురవుతుంది. అనవసరం, మోసపూరిత సమాచారం వల్ల వ్యక్తులు నష్టపోతున్న పరిస్థితి ఏర్పడుతుంది.

ఒక కంప్యూటర్ నుంచి మరొక కంప్యూటర్‌కు ఫైల్స్‌ను ఇంటర్నెట్ ద్వారా అనుసంధానించడానికి వరల్డ్ వైడ్ వెబ్ (డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ) ను మొట్టమొదటిసారి సృష్టించి ఉపయోగించిన వ్యక్తి 'టిమ్ బెర్నర్స్‌లీ'. వరల్డ్ వైడ్ వెబ్ సేవలు 1991 ఆగస్టు 5 నుంచి అందుబాటులోకి వచ్చాయి.

కొన్ని ముఖ్యమైన కంప్యూటర్ పదాలు :

1. ఇంట్రానెట్ : ఒక సంస్థలో ఉన్నటువంటి అంతర్గత ప్రైవేట్ నెట్‌వర్క్‌ను 'ఇంట్రానెట్' అంటారు. దీనివల్ల ఆ సంస్థ ఉద్యోగులందరికీ సమాచారం అందుబాటులో ఉంటుంది.

2. డొమైన్ నేమ్ : ఇంటర్నెట్ ఉపయోగించే వారికి నెట్‌వర్క్ వనరులను అందించడానికి ఏర్పాటు చేయబడిన సమూహం. ఉదా: గూగుల్, యూట్యూబ్

3. బ్లాగ్ : ఒక వ్యక్తికి సంబంధించిన అభిప్రాయాలు లేదా అనుభవాలను తెలపడంతోపాటు ఇతర సైట్లతో లింక్‌లను కలిగి ఉండే వెబ్సైట్.

4. సెర్చ్ ఇంజన్ : కొన్ని నిర్దిష్టమైన టాపిక్‌లపై అవసరమైన సమాచారాన్ని వెతికి పెట్టేటువంటి ఒక సర్వీస్.
ఉదా: గూగుల్, యాహూ

5. ఈ-మెయిల్ : ఎలక్ట్రానిక్ మెయిల్ అని అర్థం. సమాచారాన్ని ఇచ్చిపుచునేటటువంటి ఒక ఎలక్ట్రానిక్ పద్ధతి. 'రే టామ్ లిన్‌సన్'ను ఈ- మెయిల్ పితామహుడు అని అంటారు.

6. సోషల్ నెట్‌వర్కింగ్ : సామాజిక మాధ్యమాలు, ఒకే రకమైన విషయంలో ఆసక్తి కలిగినటువంటి కొంతమంది వ్యక్తులు ఆన్‌లైన్‌లో ఒక సమూహంగా ఏర్పడి తమ యొక్క అభిప్రాయాలను పంచుకునేటువంటి వేదికనే 'సోషల్ నెట్వర్కింగ్' అని అంటారు. దీనిద్వారా వ్యక్తుల మధ్య సంబంధాలను పెంచుతుంది. అత్యధిక ప్రజాదరణ పొందిన సోషల్ నెట్వర్కింగ్ సైట్లు ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ వంటివి.

7. ఈ-కామర్స్ : వ్యాపారానికి సంబంధించిన సమాచారాన్ని పంచుకొని వ్యాపార లావాదేవీలను నిర్వహించడం కోసం టెలికమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లను ఉపయోగించడమే ఈ-కామర్స్. దీని ద్వారా సెండర్, రిసీవర్‌కు మధ్యలో ఎలక్ట్రానిక్ సమాచార రవాణానే ఎలక్ట్రానిక్ డాటా ఇంటర్‌ఛేంజ్ అని అంటాం.

8. కంప్యూటర్ వైరస్ : వైరస్ అనగా 'వైటల్ ఇన్ఫర్మేషన్ రిసోర్సెస్ అండర్ సీజ్'. ఇది ఒక కంప్యూటర్ నుంచి వేరొక కంప్యూటర్‌కు అత్యంత వేగంగా వ్యాప్తి చెందుతూ ఆ కంప్యూటర్ పనితీరులో జోక్యం చేసుకునేటటువంటి ఒక సాఫ్ట్‌వేర్ ప్రోగ్రాం. కంప్యూటర్ పనితనాన్ని దెబ్బతీస్తుంది.

9. యాంటీ వైరస్ : కంప్యూటర్‌లోకి ప్రవేశించిన వైరస్‌ను వెతికి వాటిని తొలగించి, మళ్ళీ రాకుండే చేసే ఒక ప్రోగ్రామ్‌నే యాంటీ వైరస్ సాఫ్ట్‌వేర్ అని అంటారు. ఇది కంప్యూటర్‌కు హానిచేసే వైరస్‌లను తొలగిస్తుంది.

10. మాల్ వేర్ : మాల్‌వేర్ అంటే మెలీషియష్ సాఫ్ట్‌వేర్ అని అర్థం. దురుద్దేశం కలిగిన ఒక సాఫ్ట్‌వేర్. ఇది మన ప్రమేయం లేకుండానే మన కంప్యూటర్‌లోకి ప్రవేశించి మన రహస్యమైన సమాచారాన్ని సేకరిస్తుంది. బ్యాంక్ పాస్‌వార్డ్‌లు, అకౌంట్‌లు, క్రెడిట్ కార్డుల వంటి వాటి సమాచారాన్ని సేకరించి, వేరే వారికి అందజేస్తాయి.

11. బ్యాండ్ విడ్త్ : ఇది ఇంటర్‌నెట్ డాటా ట్రాన్స్‌ఫర్ రేటును నిర్ధారిస్తుంది. దీనిని సైకిల్ పర్ సెకెండ్ లేదా హెర్ట్జ్‌లలో కొలుస్తారు.

12. బ్రాడ్ బ్యాండ్ : ఇది ఒక సమాచారవ్యవస్థ ద్వారా అత్యంత పెద్దస్థాయిలో ఉన్నటువంటి సమాచారాన్ని రవాణా చేస్తుంది. బ్రాడ్‌బ్యాండ్ యొక్క సమాచారాన్ని ఫైబర్ ఆప్టిక్స్‌ను మైక్రోవేవ్ కొయాక్షియల్ కేబుల్‌ను ఉపయోగించడం ద్వారా సమాచారాన్ని చేరవేస్తారు.

13. కంప్యూటర్ నెట్‌వర్క్ : సమాచారాన్ని వనరులను పరస్పరం పంచుకోవడానికి ఒక దాంతో ఒకటి కలుపబడి ఉన్నటువంటి రెండు లేదా అంతకంటే ఎక్కువ కంప్యూటర్‌లను **'కంప్యూటర్ నెట్‌వర్క్'** అని అంటారు. ఈ కంప్యూటర్ వైర్‌లు, కేబుల్స్, బ్లూటూత్, వైఫై రూటర్ వంటి సాధనాల ద్వారా ఒక దానితో ఒకటి కలుపబడి ఉంటాయి.

14. డిజిటల్ సర్టిఫికెట్ : ఇంటర్‌నెట్ ద్వారా వచ్చిన ఒక అటాచ్‌మెంట్ సురక్షితంగా ఉందని నిర్ధారిస్తూ ఇచే పత్రాన్ని డిజిటల్ సర్టిఫికెట్ అంటారు.

15. డిజిటల్ సిగ్నేచర్ : ఒక సమాచారాన్ని లేదా ఒక మెయిల్, కచ్చితంగా ఒక వ్యక్తి నుంచి వచ్చిందని నిర్ధారించేందుకు ఉపయోగించే పద్ధతినే డిజిటల్ సిగ్నేచర్ అని అంటారు.

16. ఐ.పి.సెక్యూరిటీ ప్రోటోకాల్ : ఇంటర్‌నెట్‌లో ఉన్న సమాచారం యొక్క ప్రైవసీ, భద్రతకి అవకాశం కలిగించేటువంటి ప్రోటోకాల్‌ను ఐ.పి. సెక్యూరిటీ ప్రోటోకాల్ అని అంటారు.

17. బ్లూటూత్ : తక్కువ దూరాల్లో సమాచారాన్ని ఒకచోట నుంచి మరొక చోటుకి రవాణా చేయడానికి ఉపయోగిచేటువంటి ఒక వైర్‌లెస్ టెక్నాలజీ. దీనిని 1994లో జాబ్ హర్డ్‌సన్ కనుగొన్నాడు. దీనివల్ల తేలికగా సమాచారాన్ని రవాణా చేయవచ్చు. వ్యక్తిగత సమాచారాన్ని ఎటువంటి నష్టం లేకుండా రవాణా చేయవచ్చు. ఒకటికంటే ఎక్కువ పరికరాల్లో అంటే లాప్‌టాప్‌లు, సెల్‌ఫోన్‌లు, మ్యూజిక్ ప్లేయర్‌లు, ప్రింటర్‌లు వంటి అనేక పరికరాల్లో ఉపయోగించవచ్చు. బ్లూటూత్ ద్వారా రవాణా నెమ్మదిగా జరగడం వల్ల ఎక్కువ సమయం తీసుకుంటుంది.

18. పర్సనల్ ఏరియా నెట్‌వర్క్ : కమ్యూనికేషన్‌లలో ఉన్న ఒక చిన్న నెట్‌వర్క్‌ను ఇది సూచిస్తుంది. ఇది చాలా తక్కువ పరిధిని కలిగి ఉంటుంది. ఉదా: బ్లూటూత్

19. వర్చువల్ ప్రైవేట్ నెట్‌వర్క్ : పెద్దసంఖ్యలో అంతర్గత సమాచారాల ప్రసారం కోసం, దాని సమాచార భద్రత కోసం ఉపయోగించే టెక్నాలజీని వర్చువల్ ప్రైవేట్ నెట్‌వర్క్ అని అంటారు. వాస్తవానికి ఇది ప్రైవేట్ నెట్‌వర్క్ కాదు కాబట్టి వర్చువల్ నెట్‌వర్క్ అని అంటారు.

20. మోడెమ్ : ఇది సమాచారాన్ని పంపే వారి దగ్గర డిజిటల్ సిగ్నల్‌ను అనలాగ్ సిగ్నల్‌గా మార్చే పరికరం. అలాగే సమాచారాన్ని అందుకునేవారి దగ్గర అనలాగ్ సిగ్నల్‌ను డిజిటల్ సిగ్నల్‌గా మారుస్తుంది.



ఈ ఆర్టికల్‌ను 2018 విశాలాంధ్ర పత్రిక ద్వారా అందించిన

రచయిత ఎస్.పి. మనోహర్‌కుమార్, సీనియర్ ప్రొఫెసర్

9490300637.

1. www.world wide website సృష్టికర్త ఎవరు?

జ) **టీమ్ బెర్నర్స్‌లీ**

2. ఈ-మెయిల్ పితామహుడు ఎవరు?

జ) **రే టూమ్ లిన్‌సన్**

3. వరల్డ్ వైడ్ వెబ్‌సైట్‌లు ఏ సంవత్సరం నుండి అందుబాటులోకి వచ్చాయి?

జ) **1991 ఆగష్టు 5**

4. మాల్‌వేర్ అంటే ఏమిటి?

జ) **మెలీషియష్ సాఫ్ట్‌వేర్**

5. ఇంటర్‌నెట్‌లో డేటాట్రాన్స్‌ఫర్‌ను నిర్ధారించే సాధనం ఏది?

జ) **బ్యాండ్ విడ్త్**

6. కంప్యూటర్ అనలాగ్ సిగ్నల్‌కు డిజిటల్ సిగ్నల్స్‌గా మార్చే పరికరం ఏది?

జ) **మోడెమ్**

చేయూత ఫౌండేషన్

నానో టెక్నోలజిలో 'భారతరత్న' పొందిన శాస్త్రవేత్త?

(DSC మరియు ఇతర పోటీ పరీక్షలకు ప్రత్యేకం)

అతిసూక్ష్మమైన పరికరాలను, పదార్థాలను తయారుచేసే టెక్నాలజీని 'నానోటెక్నాలజీ' అంటారు. ఈ టెక్నాలజీని The Next Technological Revoluation పిలుస్తున్నారు. నానో అనే పదం లాటిన్ భాష నుంచి తీసుకొనబడింది. దీని అర్థం మరుగుజ్జు. ఒక నానోమీటర్ అనేది మిల్లీమీటర్‌లో మిలియన్‌వంతు లేదా 10−9m. టెక్నాలజీ పై రిచర్డ్ ఫెనీమన్ 'There is a Plenty of room at the bottom' అనే శాస్త్రీయ పరిశోధనా పత్రం ద్వారా నానోటెక్నాలజీ అనేపదాన్ని ప్రతిపాదించాడు. ఈ పదాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చింది ఎరిక్ డ్రెక్స్‌లర్. మూలకాలలో సూక్ష్మమైన మార్పులు సంభవిస్తే వాటి ధర్మం మారిపోతుంది. బొగ్గు, వజ్రం రెండూ కర్బన పదార్థాలే.అయితే వాటి అణువుల అమరికలో తేడావల్ల అవి ఆ విధంగా ఏర్పడతాయి. ఈ నానోటెక్నాలజీ ద్వారా అణుస్థాయిలో వాటిని మార్చగలిగితే బొగ్గును వజ్రంగా మార్చవచ్చు. అవసరాలకు తగినట్లుగా వివిధ పదార్థాలలోని అణువులను క్రమపద్ధతిలో

మార్చగలగడమే ఈ టెక్నాలజీ ప్రత్యేకత.

నానోపదార్థాలు అత్యంత సూక్ష్మపరిమాణాన్ని కలిగి ఉంటాయి. అత్యంత తేలికగా ఉంటాయి. మంచి స్థితిస్థాపక శక్తిని కలిగి ఉంటాయి. సమర్థవంతంగా పనిచేస్తాయి. విద్యుత్‌హకాలుగా ఉంటాయి. వేగవంతమైన ప్రక్రియలను నిర్వహిస్తాయి. రంగులను కలిగి ఉండటంతోపాటు మంచి నిల్వసామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. ఉదా : కార్బన్‌నానోట్యూబ్ కర్బన పరమాణువులతో నానో పరిమాణంలో ఉండే స్థూపాకారపు నిర్మాణాలు. నానో పదార్థాలు మొక్కలు, శైవలాలు మరియు అగ్నిపర్వత ప్రక్రియ ద్వారా ఉత్పత్తి చేయబడతాయి. అంటే నానోపదార్థాలు సహాజంగా గానీ, మానవ నిర్మితంగా గానీ ఉంటాయి."

నానో పదార్థాల తయారీలో రెండు ప్రక్రియలు ఇమిడి ఉంటాయి

1. టాప్టాన్ అప్రోచ్ : నియంత్రణలేని అణుప్రక్రియలో 6 పెద్దపెద్ద పదార్థాల నుంచి సూక్ష్మమైన నానోపదార్థాలను ఉత్పత్తిచేస్తారు.

2.బొటమ్ ఆఫ్ అప్రోచ్ : వివిధ అణువుల కలయిక వల్ల నానో ఉత్పత్తులను తయారుచేస్తారు. ఈ ప్రక్రియ ద్వారా ప్రస్తుతం ట్రాన్సిస్టర్స్ మరియు నానో వైర్స్ తయారు చేస్తున్నారు.

భారతదేశంలో నానో టెక్నాలజీలో పరిశోధనలు చేసి, తద్వారా 'భారతరత్న' పొందిన ప్రఖ్యాత శాస్త్రవేత్త **సి.ఎన్.ఆర్.రావు.** భారత ప్రభుత్వం యొక్క సమాచార, సాంకేతిక విభాగం నానో మెటీరియల్స్, నానో పరికరాలు, కార్బన్ నానోట్యూబ్స్ అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది.

భారతదేశంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ బెంగళూరు మరియు ఐఐటి ముంబయిలోనూ 'నానో ఎలక్ట్రానిక్స్' ను ఏర్పాటు చేయబడ్డాయి. 2005లో నేషనల్ ఫిజికల్ లాబొరేటరీ అనే సంస్థ నానోటెక్నాలజీ అభివృద్ధికి ఢిల్లీలో ఏర్పాటైంది.

2007లో భారత ప్రభుత్వం నానోటెక్నాలజీ మిషన్ ప్రారంభించింది. దీనియొక్క ముఖ్యోద్దేశం భారత్‌ను నానో టెక్నాలజీ రంగంలో ప్రపంచస్థాయి కేంద్రంగా, గ్లోబల్ లీడర్‌గా ఆవిర్భవించాలి. దీనికి భారతదేశ డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సంస్థ నోడల్ ఏజన్సీగా వ్యవహరిస్తుంది. ఈ మిషన్ ద్వారా కెపాసిటి బిల్డింగ్, నైపుణ్యంగల మానవ వనరుల ఉత్పత్తి, సురక్షిత నీటికి సంబంధించిన ఉత్పత్తులను తయారుచేయడం, విదేశీ భాగస్వామ్యం ద్వారా అభివృద్ధి సాధించడం, విద్యాసంస్థలు మరియు పరిశ్రమలను అనుసంధానించడం వంటివి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. ప్రస్తుతం నానో టెక్నాలజీలో శాస్త్రీయ పబ్లికేషన్ విషయంలో ప్రపంచంలో భారత్ ఐదో స్థానంలో ఉంది.



నానో టెక్నాలజీ అనువర్తనాలు :

నానోరేణువుల తయారీ : నానోటెక్నాలజీలో ప్రస్తుతం టైటానియం డై ఆక్సైడ్, సిల్వర్ రేణువులను మరియు అల్యూమినియం సిలికేట్‌ను ఉపయోగిస్తున్నారు. టైటానియం డై ఆక్సైడ్ రేణువులు ఉపయోగించడం వల్ల, మనం వాడే సన్‌స్క్రీన్ లోషన్స్, కాస్మోటిక్స్‌లో వాడడం వల అతినీలలోహిత కిరణాల హానికర ప్రభావం నుంచి చర్మాన్ని రక్షిస్తుంది. అలాగే నీటిని వడపోయడానికి అత్యంత పలుచనిపొరను తయారు చేస్తున్నారు.



Nanoscales devices are 100-10,000 times smaller than human cells, For reference, the head of a pin is above 1 million nanometers across. A human is a bout 80,000 nanometers in diameter, while a DNA molecules is between 2-12 nanometers wide.

నానో డిఫెన్స్ : నానో టెక్నాలజీని రక్షణరంగంలో కీలకమైన పాత్రకోసం ఉపయోగిస్తున్నారు. బులెట్స్ ప్రూఫింగ్ పరికరాల తయారీలో, సైనికులు మోసే బరువును తగ్గించడంలో మరియు మానవ సామర్థ్యం పెంచడంలో ఉపయోగిస్తున్నారు.

నానో మెడిసిన్ : నానో పదార్థాలు మ్యాగ్నటిక్ రిసాయ్‌సెన్స్ ఇమేజింగ్ (ఎంఆర్ఎ), మరియు ఆల్ట్రాసోనోగ్రఫీ వంటి ప్రక్రియలలో వ్యాధినిర్ధారణ కోసం ఉపయోగిస్తున్నారు. మానవ శరీరంలో క్యాన్సర్ కణాలను గుర్తించడం. అదేవిధంగా సహజంగా పనిచేసే నానో నిర్మాణాలుగా ఉన్న ఇన్సులిన్ (2ఎన్ఎం), హీమోగ్లోబిన్ (4ఎన్ఎం)ను వైద్యరంగంలో విశేషంగా ఉపయోగిస్తున్నారు. భారతదేశంలో 'నానోక్సెల్' అనే నానోడ్రగ్‌ను డాబర్ ఫార్మా లిమిటెడ్ వారు తయారుచేస్తున్నారు. అంతరిక్ష రంగంలో అతి తేలికగా ఉండి, అత్యంత సమర్థ అధిక మెమోరీని ఎక్కువకాలం నిల్వచేయగల ఉపగ్రహాలను తయారీచేయడానికి నానోటెక్నాలజీను ఉపయోగిస్తున్నారు.

నానోటెక్నాలజీలో పరిశోధనలకుగానూ 1959లో రిచెర్డ్ ఫెనీమన్ అనే శాస్త్రవేత్తకు భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి వచ్చింది. 1985లో పుల్లరిన్స్ ఆ తరువాత కార్బన్ నానోట్యూబును కనుగొన్నందుకుగాను హరీ క్రోటో, రిచర్డ్ స్మాల్ మరియు రాబర్ట్ కర్లకు 1996లో రసాయనశాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది.

కొన్ని పేలుడు పదార్థాలు 25 (Tri-Nitro Glycerine) : దీనిని 1846లో కనుగొన్నారు. దీనిని డైనమేట్ తయారీలో ఉపయోగిస్తారు. దీని రసాయననామం ట్రైనైట్రో గ్లిజరిన్. ఇది రంగులేని నూనె వంటి ద్రవం. దీనిని 'ఉత్కృష్ట నూనె' అని అంటారు. గాఢ సల్ఫ్యూరిక్ ఆమ్లం మరియు గాఢ నత్రికామ్లంలతో చర్య జరిపించినపుడు ఏర్పడును.



(Tri-Nitro Toulene) : దీని 1863లో కనుగొన్నారు. దీని రసాయనిక నామం ట్రైనైట్రో టోలిన్. గాఢ నత్రికామ్లంతో చర్య జరిపినపుడు ట్రైనైట్రో టోలిన్ ఏర్పడుతుంది.

టిఎన్‌పి (Tri- Nitro Phenol) :



దీనిని పిక్రిక్ ఆమ్లం అని పిలుస్తారు. దీని రసాయనికి నామం ట్రైనైట్రోఫినాల్. ఇది గాఢ నత్రికామ్లంను గాఢ సల్ఫ్యూరిక్ ఆమ్లంతో కలిపి రసాయన చర్య జరిపినపుడు ట్రైనైట్రో ఫినాల్ ఏర్పడుతుంది. ఇది శక్తివంతమైన పేలుడు పదార్థం.

డైనమైట్ : దీనిని 1863లో ఆల్ఫ్రెడ్ నోబెల్ కనుగొన్నాడు. దీని రసాయననామం గ్లిజరాల్ట్రినైట్రేట్.



ఆర్ఎక్స్ (Research Department Explosive) :

దీనిని 'సైక్లోనేట్' అని కూడా పిలుస్తారు. దీనిని రసాయనిక నామం సైక్లో ట్రైమిథిలిన్ ట్రైనైట్రమైన్. దీనికి మరోపేరు ప్లాస్టిక్ ఎక్స్‌ప్లోడర్ సాధారణ ఆర్డీఎక్స్ పేలినపుడు 1510 కిలో కేలరీల శక్తి విడుదల అవుతుంది.

ఈ ఆర్టికల్‌ను ఆంధ్రజ్యోతి పత్రిక ద్వారా అందించిన
రచయిత ఎస్.పి. మనోహర్‌కుమార్, సీనియర్ ప్రొఫెసర్
9490300637.

1. అతిసూక్ష్మమైన పరికరాలును, పదార్థాలను తయారు చేసే టెక్నాలజీని ఏమంటారు?

జ) నానో టెక్నాలజీ

2. నానో అనే పదం ఏ భాష నుంచి ఉద్భవించింది?

జ) లాటిన్ భాష

3. రిచర్డ్ ఫెనీమన్ అనే శాస్త్రవేత్త ఏ శాస్త్రీయ పరిశోధనా పత్రం ద్వారా నానో టెక్నాలజీ అనే పదాన్ని ప్రతిపాదించారు?

జ) 'There is a Plenty of room at the bottam'

4. 'There is a Plenty of room at the bottam' అనే పదాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చిందెవరు?

జ) ఎరిక్ డ్రెక్స్‌లర్.

5. నానో పదార్థాలు ఏ పరిమాణాన్ని కలిగి ఉంటాయి?

జ) అత్యంత సూక్ష్మ పరిమాణాన్ని

6. నానో పదార్థాలు ఏ ప్రక్రియ ద్వారా ఉత్పత్తి చేయబడతాయి?

జ) మొక్కలు, శైవలాలు, అగ్నిపర్వతాల ప్రక్రియద్వారా

7. నియంత్రణ లేని అనుప్రక్రియ నుంచి సూక్ష్మమైన పదార్థాలు ఉత్పత్తి చేసే వ్యవస్థను ఏమంటారు?

జ) టాప్‌డౌన్ అప్రోచ్

8. అణువుల కలయికతో నానో ఉత్పత్తులను తయారు చేసే విధానాన్ని ఏమంటారు?

జ) బోటప్ ఆఫ్ అప్రోచ్

9. భారత్‌లో నానోటెక్నాలజీ పరిశోధనలు చేసి 'భారతరత్న' అవార్డు సాధిన ప్రఖ్యాత వాస్తవేత్త ఎవరు?

జ) సియన్‌ఆర్ రావు

10. భారత ప్రభుత్వం యొక్క సమాచార సాంకేతిక విభాగం ప్రక్రియ ద్వారా నానో మెటీరియల్స్ నానో పరికారాలు అభివృద్ధిని ప్రోత్సహింస్తుంది?

జ) కార్బన్ నానోట్యూబ్స్

11. ఏ సంవత్సరంలో నేషనల్ ఫిజికల్ ల్యాబ్‌రేటరీ అనే సంస్థ నానో టెక్నాలజీ అభివృద్ధికి ఢిల్లీలో ఏర్పాటైంది?

జ) 2005

12. 1959లో నానో టెక్నాలజీ పరిశోధనలకు గాను ఏ శాస్త్రవేత్తకు భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది?

జ) రిచార్డ్ ఫెనీమన్

13. 1996లో రసాయన శాస్త్రంలో నోబెల్ బహుమతి పొందిన శాస్త్రవేత్త ఎవరు?

జ) హరీ క్రోటో, రిచర్డ్ స్మాల్ మరియు రాబర్ట్ కర్లకు

14. డైనామైట్ తయారీలో ఉపయోగించే రసాయనం ఏది?

జ) ట్రైనైట్రో గ్లిసరిన్

15. గాఢనత్రికామ్లంను రసాయన చర్య జరిపినప్పుడు ఏర్పడే రసాయనం ఏది?

జ) ట్రైనైట్రో టోలిన్

16. గాఢనత్రికామ్లంలో, గాఢ సల్ఫ్యూరిక్ ఆమ్లం కలిపి చర్య జరిపినపుడు ఏర్పడే రసాయనం ఏది?

జ) ట్రైనినైట్రోఫినాల్

17. 1863 ఆల్‌ఫ్రెడ్ నాబెల్ డైనమైట్‌ను కనుగొన్నాడు దీని రసాయన నామమేమిటి?

జ) గ్లిజరాల్డినైట్రేట్ RX



టీమ్ స్పిరిట్... మీకుందా?

ఒకరోజు మెదడుకు శరీరంలో ఏ భాగం ఎక్కువ పనిచేస్తుందనే సందేహం వచ్చిందట. అన్నీ కలిసి ఓ మీటింగ్ పెట్టుకుని మేమంటే మేమని వాదించుకున్నాయి. చివరకు 'పొట్టకే పని లేదు, మహా బద్ధకిస్టు' అని తేల్చాయి. 'దాని తిక్క కుదర్చాలంటే మనం కూడా పనిచేయకూడదు' అని ఏకగ్రీవ తీర్మానం చేసుకున్నాయి. ఇంకేముంది... అన్నీ గప్‌చుప్. కానీ పటికే పొట్టకి ఆకలేసింది. ఏవీ సహకరించలేదు. రెండురోజులకి పొట్ట ఎండిపోయింది. దాంతోపాటు అన్ని అవయవాలూ నీరసించాయి. మెదడు కూడా ఆలోచించ లేకపోయింది... అప్పుడు తెలిసొచ్చింది ఎవరూ ఎక్కువా తక్కువా కాదని.

టీమ్ అయినా అంతేకదా! కొందరు పొట్ట మాదిరిగానే తక్కువ పనిచేస్తున్నట్లు కనిపించవచ్చు. కానీ ఎవరి ప్రాధాన్యం వాళ్లదే. వచ్చిన ఆహారాన్ని అది జీర్ణం చేస్తేనే కదా అన్ని భాగాలకూ శక్తి లభించేది. కాబట్టి అందరూ కలిసి పనిచేస్తేనే ఫలితం బాగుంటుంది.... అదే బృందస్ఫూర్తి అని చెబుతారు వ్యక్తిత్వ వికాస నిపుణులు.

మీరెప్పుడైనా గమనించారో లేదో... పక్షులు గుంపుగా వెళ్లేటప్పుడు 'వి' ఆకారంలోనే ఎగురుతాయి. అలా ఒకదాని వెనుక ఒకటి ఉండటంతో వాటికి గాలి తాకిడి తగ్గుతుంది. దాంతో డెబ్భై శాతం శక్తిని ఆదా చేసుకుంటూ సునాయాసంగా ఎంత దూరమైనా ఎగరగలవు. చిన్నప్పటినుంచీ ఇలాంటివి వింటూనే పెరిగాం. కాలేజీ వరకూ కొంత నయం. తెలియనివి ఒకరికొకరు చెప్పుకుంటూ చదువుకుంటాం. ఉద్యోగాల్లోకి వచ్చేసరికే ఈగోలు రాజ్యమేలతాయి. సహకరించుకోవడం మానేస్తాం. ఫలితం... స్ట్రెస్సూ బర్నవుటూ. ఈమధ్య తరచూ వినిపిస్తున్న మాటలివేగా. అయితే ఎవరికి వాళ్లు ఒంటరిగా పని చేసినప్పుడే ఈ సమస్యలు ఎక్కువని వార్‌విక్ యూనివర్సిటీ అధ్యయనం చెబుతోంది. 'టీమ్‌గా చేసినప్పుడు ఆనందంగా ఉంటున్నారు. భిన్నాభిప్రాయాల వల్ల కొత్త ఆవిష్కరణలు వెలుగుచూస్తున్నాయి' అంటారు 'ద మెడిసీ ఎఫెక్ట్' రచయిత ఫ్రాన్స్ జోహాన్సన్.

టీమ్ అంటేనే 'టుగెదర్ ఎవిరీ వన్ ఎచీవ్స్ మోర్' అని అర్థం. టీమ్‌లో అందరికీ ఒకేలాంటి నైపుణ్యాలు ఉండవు. మన చేతి వేళ్లలాగే వ్యక్తుల్లోనూ ఎవరి ప్రత్యేకతలు వాళ్లవి. వాసన బాగుందని బిర్యానీలో జాపత్రి ఒక్కటే వేయం కదా. లవంగం, చెక్క, జాజికాయ... ఇలా అన్నీ తగుపాళ్లలో కలిస్తేనే ఆ ఘుమఘుమలు. బృందంలో సభ్యులూ అంతే. తెలియనివి అడగడానికి మొహమాటపడకూడదు. తెలిసినవి చెప్పడానికీ వెనకాడకూడదు. ఇచ్చిపుచ్చుకోవాలి. ఒకరినొకరు నమ్మాలి. గాసిప్స్‌కీ అసూయలకీ తావులేకుండా సానుకూల దృక్పథంతో మెలగాలి. అలాంటి టీమ్... ఎంత కష్టమైన టాస్క్‌నైనా సులభంగా పూర్తిచేయగలదు. అది సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్... క్రికెట్, చెస్... అని కాదు. రంగం ఏదైనా బృందస్ఫూర్తి ఉంటేనే ఒత్తిడికి ఆస్కారం ఉండదు. ఆరోగ్యం బాగుంటుంది. సంస్థలూ అభివృద్ధి చెందుతాయి.

డిజిటల్ అక్షరాస్యత... మీకుందా?

అక్షరాస్యులంటే చదువుకున్నవారని మనకు తెలుసు. ఒకప్పుడు మంచి ఉద్యోగాలు సంపాదించడానికీ, మెరుగ్గా జీవించడానికీ ఇది సరిపోయేది. కానీ ఇప్పుడంతా టెక్నాలజీ కాలం. అచ్చంగా పుస్తక జ్ఞానం సరిపోవడం లేదు. అందుకే 'డిజిటల్ అక్షరాస్యత' అవసరం పెరిగింది. మరి మీరు డిజిటల్ లిటరేట్ అవునో కాదో చూసుకోండి!



75 ఏళ్ల స్వతంత్ర భారత దేశంలో వందశాతం అక్షరాస్యత సాధించేందుకు నిరంతరం కృషి చేశాం. ఇప్పుడిక అంతా డిజిటల్ యుగం. మన రోజువారీ జీవితం ఎలా ఉంటుందో, డిజిటల్‌గానూ ప్రత్యేకంగా అవసరాలు, జీవితం ఉంటున్నాయి. అందులో ఎలా నడుచుకోవాలి, ఎలా నేర్చుకోవాలి, ప్రగతికి ఎలా ఉపయోగించుకోవాలనేదే 'డిజిటల్ లిటరసీ'. ఇది విద్యార్థులు, ఉద్యోగార్థులు కచ్చితంగా తెలుసుకోవాల్సిన అంశం.

ఎందుకు నేర్చుకోవాలి?

- ఒక్కసారి ఊహించుకోండి... మీరు పక్క రాష్ట్రంలోని విశ్వవిద్యాలయంలో చేరాలని అనుకుంటే.. ఆ ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లో పూర్తిచేయడానికి ఏం చేయాలో, ఎలా చేయాలో అవగాహన ఉండాలి కదా! అదే విదేశాలకే వెళ్లాల్సి వస్తే ఇంకెంత అవసరం ఉంటుంది?... కాలేజీ దరఖాస్తు, వీసా, పాస్‌పోర్ట్, బ్యాంక్ లోన్, ఇతర అవసరాల కోసం ఎంతో పని ఉంటుంది. అలాగే ఉద్యోగంలో చేరాక కంప్యూటర్‌తో బోలెడు పనులుంటాయి. అవన్నీ చేయడం మనకు కళాశాలలో నేర్పొచ్చు, నేర్పకపోవచ్చు. కానీ కనీస వినియోగం తెలుసుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. ఎందుకంటే వివిధ సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లను సమర్థంగా వినియోగించడం రాకపోతే ఆ పనులన్నీ వేసేందుకు పక్కవాళ్ల మీద ఆధారపడాల్సి వస్తుంది... అందుకే డిజిటల్ పరిజ్ఞానం అవసరం.
- యునిసెఫ్ ఉద్దేశం ప్రకారం పెరుగుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఈతరం విద్యార్థులపై అధిక ప్రభావం చూపనుంది. వారు డిజిటల్ ప్రపంచం గురించి ఎంత బాగా తెలుసుకుని, అర్థం చేసుకుని వినియోగిస్తారో... అంత బాగా చక్కని చదువులు, ఉద్యోగావకాశాలు అందుకోగలుగుతారు. విద్యార్థి వయసును అనుసరించి వారు ఎంతవరకూ దీన్ని తెలుసుకోవాలి అనేది ఆధారపడి ఉంటుంది.

- కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ నిర్వచనం ప్రకారం... డిజిటల్ లిటరసీ అంటే వ్యక్తులు - సమూహాలు తమ అవసరాల కోసం టెక్నాలజీని సమర్థంగా సురక్షితంగా ఉపయోగించుకునే సామర్థ్యం. కరోనా విజృంభణ తర్వాత దీని అవసరం మరింత పెరిగింది. నేషనల్ శాంపిల్ సర్వే (ఎన్ఎస్ఎస్ఓ) లెక్కల ప్రకారం భారత్‌లో పట్టణాల్లో 23.4 శాతం, గ్రామాల్లో 4.4 శాతం మంది ప్రజలకు ఇళ్లలో కంప్యూటర్లు ఉన్నాయి. ఇందులోనూ పట్టణాల్లో 42శాతం, గ్రామాల్లో 14.9 శాతం కంప్యూటర్లకు ఇంటర్నెట్ కనెక్షన్లు ఉన్నాయి. ఇక మొబైల్‌లో ఇంటర్నెట్ వాడేవారి సంగతి అయితే చెప్పనక్కర్లేదు. వీరంతా డిజిటల్ లిటరసీని అలవర్చుకుంటేనే భద్రంగా దీన్ని వినియోగించగలరు.

నిజమా కాదా?

ఇప్పుడు టెక్నాలజీ తాకని రంగమంటూ ఏదీ లేదు. రోజువారీ పనులు కూడా ఈ టూల్స్‌తో ముడిపడి ఉంటున్నాయి. దీనివల్ల ఉద్యోగాలు చేసే విధానం కూడా చాలావరకూ మారింది. అదే సమయంలో అసత్యపు ప్రచారాలు, అబద్ధపు వార్తలు సైతం పెరిగిపోయాయి. ఇవి అందరికీ నేరుగా నష్టం చేయకపోయినా.. తప్పుడు అభిప్రాయాలను కల్పించే విధంగా ఉంటాయి. ఇలాంటి వాటిని గుర్తించేలా అవగాహన పెంచుకోవాలి.

ఏకాగ్రత నిలపాలి

నెట్‌లో ఉన్నప్పుడు మనం చేస్తున్న పనిపై ఏకాగ్రత తప్పించేలా చాలా అక్కర్లేని విషయాలు కనిపిస్తూ ఉంటాయి. వాటిని అనుసరించి వెళ్తే సమయం వృథా అవుతుంది. పరధ్యానానికి కారణమయ్యే వీటిని పక్కన పెట్టడం ఎలాగో నేర్చుకోవడం కూడా అవసరం. ఇంటర్నెట్ ఎంత ఉపయోగకారో అంత ప్రమాదకారి కూడా. అందులో మనం ప్రవర్తించే తీరు, వెతికే అంశాలు, ఉంచే సమాచారం... ప్రతిదీ నమోదవుతుందనే విషయాన్ని గమనించాలి. వ్యక్తిగత వివరాలు, చిత్రాల వినియోగం పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఇవన్నీ తెలుసుకుని 21వ శతాబ్దపు డిజిటల్ లిటరేట్‌గా మారండి!

పెంపొందించుకోవడం ఎలా?

డిజిటల్ లిటరసీని అలవరుచుకునేందుకు ఈ కింది మార్గాలు అవలంబించవచ్చు.

1. విద్యార్థులు, ఉద్యోగార్థులు తమకు పనికొచ్చే సాంకేతికాంశాల వినియోగంపై అవగాహన పెంచుకునేందుకు ప్రయత్నించాలి. తాము ఉద్యోగం ఆశిస్తున్న రంగంలో భవిష్యత్తులో ఎలాంటి డిజిటల్ మార్పులు సంభవించే అవకాశం ఉంది.. దాన్ని ఎలా అందిపుచ్చుకోగలరనే విషయాలపై దృష్టి పెట్టాలి.
2. కనీస నైపుణ్యాలకు పదును పెట్టాలి. డిజిటల్ స్కిల్స్ గురించి నేర్పించేందుకు గంటల నుంచి వారాల వ్యవధి గల కోర్సులను కోర్సెరా, యుడెమీ వంటి ఆన్‌లైన్ సంస్థలు అందిస్తున్నాయి. వాటిని నేర్చుకోవడం ద్వారా దీనిపై పూర్తి అవగాహన ఏర్పడుతుంది.
3. అనంతరం కాస్త పైస్థాయిలో ఏఐ, మెటావర్స్ వంటి వాటి గురించి తెలుసుకోవచ్చు. అలా అని ఇందులో నిష్ణాతులు కావాల్సిన అవసరం లేదు. కానీ కనీస అవగాహన ఉండాలి.
4. వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ అంచనాల ప్రకారం 2025 పూర్తయ్యేనాటికి ప్రపంచ వ్యాప్తంగా 8.5 కోట్ల ఉద్యోగాలు మనుషుల నుంచి యంత్రాల చేతుల్లోకి వెళ్లిపోనున్నాయి. అదే సమయంలో 9.7 కోట్ల కొత్త ఉద్యోగాలు పుట్టుకురానున్నాయి. వీటన్నింటికీ డిజిటల్ నైపుణ్యాలు అవసరం అయ్యే అవకాశం ఉంది.
5. గతంలో ఏదైనా ఒక రంగంలో చెప్పుకోదగ్గ మార్పులు రావాలంటే కనీసం పదేళ్లయినా పట్టేది. కానీ ఇప్పుడది మూడు నాలుగేళ్లలోనే జరిగిపోతోంది. ఈ వేగవంతమైన మార్పును తట్టుకుని మార్కెట్‌లో నిలబడేలా మనమూ మారాలి. అందుకే ఎప్పటికప్పుడు నేర్చుకుంటూనే ఉండటం అవసరం. ఆన్‌లైన్ కోర్సులు, వీడియో ట్యుటోరియల్స్, ఆడియోబుక్స్ లాంటివి ఇందుకు దోహదం చేస్తాయి.

పరిమితం కాదు

డిజిటల్ లిటరసీ అంటే.. ఆన్‌లైన్ వాతావరణంలో ఎలా మసులుకోవాలి, సామాజిక మాధ్యమాల్లో ఎలా ప్రవర్తించాలి, టెక్నాలజీని ఎలా అవసరమైన మేరకు మాత్రమే ఉపయోగించాలి, మన ప్రొఫైల్‌ను ఎలా హుందాగా ఉంచాలనే విషయాలన్నీ ఈ కోవలోకి వస్తాయి. డిజిటల్ ప్రపంచంలో ఎటువంటి నైపుణ్యాలను వృద్ధి చేసుకోవాలి, సురక్షితంగా ఉంటూనే ఈ సేవలను ఎలా సమర్థంగా వినియోగించుకోవాలనే అన్ని అంశాల కలయిక ఇది.

సేకరణ. చేయూత ఫౌండేషన్



కంప్యూటర్ పరిజ్ఞానం ఉంటేనే..!

ప్రైవేటు ఉద్యోగాలకే కాదు.. ప్రభుత్వ ఉద్యోగాలకూ కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరిగా మారుతోంది. ఎందుకంటే.. ప్రస్తుతం దరఖాస్తు ప్రక్రియ నుంచి ఉద్యోగానికి ఎంపికవడం, విధులు నిర్వర్తించడంలోనూ కంప్యూటర్ పాత్ర గణనీయంగా పెరిగింది. అందుకే ప్రభుత్వ నియామక సంస్థలు అభ్యర్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరిగా ఉండాలనే నిబంధనలు తెస్తున్నాయి. అంతేకాకుండా ఏకంగా ఆన్‌లైన్‌లో ఆబ్జెక్టివ్, డిస్క్రిప్టివ్ పరీక్షలు నిర్వహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రైవేటు ఉద్యోగాల తోపాటు సర్కారీ కొలువులకు తప్పనిసరిగా మారుతున్న కంప్యూటర్ నాలెడ్జ్‌పై పట్టు సాధించడమెలాగో తెలుసుకుందాం..

రాష్ట్రప్రభుత్వం నిర్వహిస్తున్న Groups, Teacher, Police, ఇతర పోటీపరీక్షలఉద్యోగ ప్రకటనల్లో కంప్యూటర్ నాలెడ్జ్ తప్పనిసరనే నిబంధనలు కనిపిస్తున్నాయి. తప్పని సరిగా మారిన తాజా నిబంధనలతో ఉద్యోగ ఔత్సాహికులందరూ ప్రాథమిక కంప్యూటర్ ఆపరేషన్స్, పనితీరు గురించి తెలుసుకోవడం పరిపాటిగా మారింది. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు, ఆర్ట్స్ నేపథ్య మున్న విద్యార్థులు, దూరవిద్యలో చదివిన విద్యార్థుల్లో కంప్యూటర్ పరిజ్ఞానం అంతంత మాత్రంగానే ఉంది. కానీ, నేటి డిజిటల్ యుగంలో పనులన్నీ ఆన్‌లైన్‌లో పూర్తిచేయా ల్సి ఉంటుంది. ప్రభుత్వ శాఖల్లోనూ పెన్ను, పేపర్ విధానంలో కంటే కంప్యూటర్ ఆధారిత సేవలు ఎక్కువ య్యాయి. కాబట్టి ప్రభుత్వ నియామక సంస్థలు అభ్యర్థుల్లో కంప్యూటర్ స్కిల్స్‌ను పరీక్షిస్తున్నాయి. కాబట్టి ప్రభుత్వ ఉద్యోగాలు కోరుకునే గ్రామీణ విద్యార్థులు కంప్యూటర్ నాలెడ్జ్ పెంపొందించుకునే ప్రయత్నాలు మొదలుపెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు.



ప్రాథమిక పరిజ్ఞానానికి ఎంఎస్ ఆఫీస్

కంప్యూటర్ వినియోగంలో ప్రాథమికంగా ఉండాల్సిన బేసిక్ స్కిల్స్‌ను సొంతం చేసుకోవడానికి ఎంఎస్ ఆఫీస్ నేర్చుకుంటే సరిపోతుంది. దీనిద్వారా ఎన్నో ముఖ్య నైపుణ్యాలు అందిపుచ్చుకోవచ్చు. ఎంఎస్ ఆఫీస్‌లో భాగంగా ఎంఎస్ వర్డ్‌లో లెటర్ టైపింగ్, పేరా టైపింగ్, ప్యాసేజ్ టైపింగ్ లాంటివి ప్రాక్టీస్ చేయాలి. ఒక ఫైల్‌ను ఎలా క్రియేట్ చేస్తారు? డిలీట్ చేసిన పదాలను వెంటనే తిరిగి పొందడమెలా? కాపీ, పేస్ట్ చేయడం, కంటెంట్‌కు ఫార్మట్ ఇవ్వడం, స్పెల్లింగ్ తప్పులు, గ్రామర్ తప్పులు లేకుండా చూసుకోవడం, ప్రింట్ ఇచ్చే విధానం, టేబుల్ క్రియేట్ చేయడం ఎలా.. మొదలైన ఆపరేషన్స్‌పై అవగాహన ఏర్పరచుకోవాలి.

ఎంఎస్ ఎక్సెల్ ముఖ్యమే

క్యాలికులేషన్స్‌కోసం విరివిగా ఉపయోగించే ఎంఎస్ ఎక్సెల్‌ను ప్రాక్టీస్ పెంపొందించుకోవాలి. ఎంఎస్ ఎక్సెల్‌లో వర్క్‌షీట్‌లో డేటా ఎంట్రీ చేయడం, ఎడిటింగ్, క్యాలికులేషన్స్ కోసం ఫార్ములాలు రాయడం, టేబుల్ డ్రా చేయడం, గ్రాఫ్స్ క్రియేట్ చేయడం తదితరాలకు సంబంధించి ఆప్షన్లు ఉపయోగించడం తెలుసుకోవాలి.

పవర్ పాయింట్

ఎంఎస్ పవర్ పాయింట్‌ను ఉపయోగించి కొత్త ప్రజెంటేషన్‌ను ఎలా చేయాలో నేర్చుకోవాలి. ఎంఎస్ పవర్ పాయింట్‌లో ఉన్న టూల్స్ బార్స్ ఆప్షన్‌ను ఉపయోగించగలగాలి. కొత్త స్లైడ్స్ ప్రవేశపెట్టడం, లేఔట్ ఇవ్వడం, ట్రాన్సిషన్ ఎఫెక్ట్స్, స్లైడ్ షోలు, పిక్చర్లకు, టెక్స్ట్‌కు యానిమేషన్ సెట్ చేయడం లాంటి ఆప్షన్లు వాటికి కస్టమైజ్డ్ సెట్టింగ్స్ ఇవ్వడం తెలుసుకోవాలి.

అన్నీ ఇంటర్నెట్ ఆధారితంగానే

ప్రస్తుతం కంప్యూటర్‌తో కార్యకలాపాలన్నీ ఇంటర్నెట్ ఆధారంగా జరుగుతున్నాయి. అందుకే ఇంటర్నెట్‌ను సరిగ్గా వినియోగించు కోవడం తెలుసుకోవాలి. ఇంటర్నెట్ ఎలా యాక్సెస్ చేస్తున్నారు, యాక్సెస్ చేయడానికి ఎన్ని రకాల బ్రౌజర్స్ ఉన్నాయి.. సెర్చ్ ఇంజిన్స్‌లో కావాల్సిన సమాచారం కోసం వెతకటం ఎలా.. ఈ- మెయిల్ క్రియేట్ చేయడం ఎలా.. మెయిల్స్ ఎలా పంపాలి.. ఇక ముఖ్యంగా ఈ రోజుల్లో పేమెంట్స్ అన్ని ఆన్‌లైన్లోనే జరుగుతున్నాయి. వీటికి సంబంధించి ట్రాన్సాక్షన్స్ ఎలా జరుగుతున్నాయి.. తదితర అంశాల గురించి ప్రాథమిక అవగాహన కలిగి ఉండటం మేలు.

షార్ట్‌కట్ ముఖ్యమే

మొత్తంగా ఎంఎస్ ఆఫీస్ టూల్స్‌పై అవగాహన తోపాటు కీబోర్డ్ షార్ట్‌కట్ మెథడ్స్, ఫైల్స్-డాక్యుమెంట్ ప్రాపర్మాలపై అవగాహన, డాక్యు మెంట్ కన్వర్షన్ మెథడ్స్, టైపింగ్ స్కిల్స్ కెరీర్‌లో ఉద్యోగ సాధనకు ఉపయోగపడతాయి. ఇందుకోసం ఆఫీస్ ఆటోమేషన్ వంటి డిప్లొమా కోర్సులు కూడా అందుబాటులో ఉన్నాయి.

అవకాశాలు మెరుగు

ప్రభుత్వ ఉద్యోగ సాధనకోసం నేర్చుకునే కంప్యూటర్ స్కిల్స్ వ్యక్తిగతంగా ఎదగడానికి కూడా ఎంతో దోహదం చేస్తాయి. ఉదాహరణకు టైపింగ్ స్కిల్ నేర్చుకోవడం వల్ల ఏదో ఒక ప్రైవేటు సంస్థలో డేటాఎంట్రీ ఆపరేటర్‌గా చేరొచ్చు. అలానే, పౌర సేవలు కూడా ఆన్‌లైన్‌లో లభిస్తున్న నేపథ్యంలో సొంతకాళ్లపై నిలబడటానికి కంప్యూటర్ నాలెడ్జ్, ఇంటర్నెట్‌పై అవగాహన ఉపకరిస్తుంది.

పరీక్షలూ ఆన్‌లైన్‌లోనే

ఇటీవల కాలంలో పరీక్షల నిర్వహణ విధానం కూడా మారింది. బ్యాంకు పరీక్షలు, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పరీక్షలు, టీఎస్‌పీఎస్సీ, ఏపీపీఎస్సీ పరీక్షలు ఆన్‌లైన్లోనూ నిర్వహిస్తున్నారు. ఇక బ్యాంకు పరీక్షలైతే లెటర్ రైటింగ్, ఎస్సే రైటింగ్ కూడా కంప్యూటర్ ఆధారంగానే జరుగుతున్నాయి. డిగ్రీ విద్యార్థులు ఈ పరీక్షలు రాయడానికి కనీసం కంప్యూటర్ వినియోగం తెలిసి ఉండాలి. ఇందుకోసం బేసిక్ టెక్నికల్ స్కిల్స్, నావిగేషన్ టూల్స్‌పై ముందుగా అవగాహన అవసరం.

తక్కువ సమయంలోనే నేర్చుకోవచ్చు

"టెక్నాలజీ ప్రభుత్వ శాఖల్లో చేరిపోయింది. కాబట్టి కంప్యూటర్‌కు సంబంధించి ప్రాథమిక నైపుణ్యాలు అవసరం. ఎంఎస్ ఆఫీస్ బేసిక్స్, ఇంటర్నెట్ వినియోగం, హార్డ్‌వేర్ ఫండమెంటల్స్.. ఆపరేటింగ్ సిస్టమ్ అంటే ఏంటి, ఏదైనా చిన్న సాంకేతిక సమస్య తలెత్తినా గుర్తించి పరిష్కరించుకునే నాలెడ్జ్ అవసరం. ఇక ఈ-మెయిల్ ఆకౌంట్ క్రియేట్‌చేసుకోవడం, ఈ - మెయిల్స్ పంపడం వంటి కనీస ఆప్షన్లు తెలిసి ఉండటం తప్పనిసరి. ఇవన్నీ నేర్చుకోవడానికి వారం రోజుల కంటే ఎక్కువ సమయం పట్టదు.

- కోటి, పీర్స్ టెక్నాలజీస్,

నైపుణ్యాలు నేర్చుకునే

నవ మార్గాలివిగో..!



విద్య, ఉద్యోగం... ఎందులోనైనా సరే అభివృద్ధిపథంలో అడుగులు వేయాలంటే నైపుణ్యాలను మెరుగుపరుచుకునేలా నిరంతర సాధన అవసరం. అది ఒక విద్యార్థిగా విషయ పరిజ్ఞానాన్ని పెంచుకునేందుకు... ఒక ఉద్యోగిగా సంస్థలో మరింత ఉన్నతి సాధించేందుకు బాటలు వేస్తుంది. ఈ ఆలోచనతోనే ఇప్పుడు చాలామంది రెగ్యులర్ డిగ్రీలకు అదనంగా వివిధ కోర్సులు చేస్తున్నారు. అయితే ఆన్‌లైన్ కోర్సులు ఈ ప్రక్రియను మరింత సులభతరం చేస్తున్నాయి. అందులోనూ వీటిని ఉచితంగా అందిస్తున్న ప్లాట్‌ఫామ్‌లతో విద్య, ఉద్యోగంలో మరింత ముందుకు వెళ్లగలం. అలాంటి వాటిలో మేలైన ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ల గురించి తెలుసుకుందామా...

స్వయం ఇది కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఆన్‌లైన్ పోర్టల్. ఇక్కడ ఏ అంశం గురించైనా లెక్కకు మించి కోర్సులు చదువుకోవచ్చు. కేంద్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న పోర్టల్ కావడంతో ఇందులో చదివినవారికి విద్య, ఉద్యోగాల్లో ప్రాధాన్యం దక్కుతుంది. ధ్రువపత్రానికి మంచి గుర్తింపు లభిస్తుంది. ప్రాక్టికల్ స్కిల్ ఆధారిత కోర్సులైన అడ్వాన్స్‌డ్ సీ++, ఇన్‌కం ట్యాక్స్, లా అండ్ ప్రాక్టీస్ వంటి ఎన్నో అంశాలు చదువుకోవచ్చు.

వెబ్‌సైట్: swayam.gov.in

ఫ్యూచర్‌లెర్న్.. ఐటీ, సాఫ్ట్‌వేర్.. ఈ రంగాలకే కాకుండా సంప్రదాయ కోర్సులు చేసే వారికి ఉపయోగపడే ప్లాట్‌ఫామ్ ఇది. ప్రముఖ యూనివర్సిటీలతో అనుసంధానమై పనిచేస్తోంది. వాటి అధ్యాపకుల ద్వారా విభిన్న రంగాలకు చెందిన అంశాలను ఇందులో నేర్చుకోవచ్చు. బిజినెస్, మేనేజ్‌మెంట్, హెల్త్‌కేర్, ఆర్ట్స్, మీడియా వంటి రంగాల్లో రాణించాలనుకునే వారికి ఇది చక్కని వేదిక. కొన్ని కోర్సులు ఉచితంగా లభించే ఈ ప్లాట్‌ఫామ్‌ను అపరిమితంగా వినియోగించాలి అనుకుంటే కొంత నెలవారీ రుసుము చెల్లించాలి.

వెబ్‌సైట్: www.futurelearn.com

మైక్రోసాఫ్ట్ లెర్న్.. మైక్రోసాఫ్ట్ అందించే సర్టిఫికెట్ కోర్సులు చేయాలనుకునే వారికి ఇది ఎంతో ఉపయోగపడుతుంది. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఇంజినీర్, డేటా ఇంజినీర్, డేటా అనలిస్ట్, డెవలపర్ వంటి పలు కెరియర్ ప్రాధాన్యం ఉన్న కోర్సులు చేసే అవకాశం ఉంది. కోర్సు స్థాయిని బిగినర్, అడ్వాన్స్‌డ్‌గా విభజించారు. అభ్యర్థి తనకున్న పరిజ్ఞానం బట్టి ఎందులో చేరాలో నిర్ణయించుకోవచ్చు.

వెబ్‌సైట్: learn.microsoft.com

కరోనా మహమ్మారి విజృంభించిన సమయంలో కొన్నయినా ఆన్‌లైన్‌లో నేర్చుకోవడం అనే అంశానికి బాగా ప్రాధాన్యం పెరిగింది. దీంతో ఈ వేదికలకూ మరింత ఆదరణ లభిస్తోంది. అయితే వందలకొద్దీ కోర్సులు లభించే వీటిలో... మన అవసరానికి తగిన వాటిని, ఆసక్తిని ప్రతిబింబించేవాటిని ఎంచుకోవడం చాలాముఖ్యం. ఎక్కడ ఏయే అంశాలు/కోర్సులను ఎలా బోధిస్తున్నారనేది తెలుసుకోవడం కూడా ప్రధానమే. ఈ నేపథ్యంలో ఆన్‌లైన్ కోర్సులు ఎంచుకునే విషయంలో గుర్తింపును పరిగణనలోకి తీసుకోవడం మెరుగైన పద్ధతి. నిర్దేశిత గుర్తింపు ఉన్న సంస్థల కోర్సులు ఎంచుకుని చదువుకుంటే తగిన ప్రయోజనం ఉంటుంది.

ఎన్నో అంశాలు...

ఈ సంస్థల్లో అచ్చంగా కోర్సుల బోధనకే స్థాపించినవి, ప్రభుత్వంతో అనుసంధానమై పనిచేసేవి, దిగ్గజ కంపెనీలకు అనుబంధంగా నడిచేవి... ఇలా అన్నీ ఉన్నాయి. వీటి ద్వారా ప్రపంచంలో ఏ సబ్జెక్టు గురించైనా నేర్చుకునే అవకాశం ఉంది. మ్యాథ్స్, సైన్స్, ఎకనామిక్స్, కంప్యూటింగ్, హెల్త్‌కేర్, ఏఐ, సోషల్ మీడియా మార్కెటింగ్, డేటా సంబంధిత సబ్జెక్టులు... ఇలా అన్నీ అందుబాటులో ఉన్నాయి. ఆయా సంస్థలు కొన్ని కోర్సులను ఉచితంగా నేర్పిస్తుండగా.. మరికొన్నింటికి కొంత రుసుము వసూలు చేస్తున్నాయి. రోజులు - వారాల వ్యవధి నుంచి ఏడాది కాల వ్యవధి వరకూ ఈ కోర్సులున్నాయి.

సెమ్‌రష్ అకాడమీ ప్రస్తుతం సోషల్ మీడియా ఎంతో కీలకంగా మారింది. దీని ఆధారంగా ఉద్యోగాలూ పెద్ద సంఖ్యలో లభిస్తున్నాయి. ఈ కొత్తతరహా ఉద్యోగాలను ఎలా అందుకోవచ్చో సెమ్‌రష్ అకాడమీలో నేర్చుకోవచ్చు. ఇదేకాక చాలా నూతన అంశాలపై కోర్సులు నడిపిస్తున్న దీనిలో చేరేందుకు ఉచితంగా అవకాశం కల్పిస్తున్నారు. చాలావరకూ కోర్సులు ఎలాంటి ఫీజూ లేకుండానే చేసే అవకాశం ఉంది. ఎస్ఈవో, కంటెంట్ మార్కెటింగ్ వంటి అంశాలకు సంబంధించి ప్రత్యేక కోర్సులు నిర్వహిస్తున్నారు.

వెబ్‌సైట్: www.semrush.com

ఉడాసిటీ డిజిటల్ టెక్నాలజీ రంగాలైన డేటా సైన్స్, ఎంఎల్, క్లౌడ్, సైబర్ సెక్యూరిటీ వంటి అనేక అంశాల్లో నైపుణ్యాలేమిని పూరించేందుకు తాము కృషి చేస్తున్నట్లు చెబుతోంది సంస్థ. కోర్సు చేసిన వెంటనే ఉద్యోగం సాధించేలా 'జాబ్ రెడీ డిజిటల్ స్కిల్ కోర్సుల'ను ఈ ప్లాట్‌ఫామ్ అందిస్తోంది. డిజిటల్ ఫ్రీలాన్సింగ్ వంటి కొన్ని కోర్సులు ఇందులో ఇప్పటికే మంచిపేరు సంపాదించాయి.

వెబ్‌సైట్: www.udacity.com

లింక్డిన్ లెర్నింగ్ చాలామందికి లింక్డిన్ ప్రొఫైల్ నెట్‌వర్కింగ్ సంస్థగానే తెలుసు. అయితే ఇందులోనూ వివిధ నైపుణ్యాలపై కోర్సులు నేర్పిస్తున్నారు. దీన్ని ఒక నెల వరకూ ఉచితంగా ఉపయోగించుకుని, ఆపైన వాడుతున్న తీరునుబట్టి కొంత సబ్‌స్క్రిప్షన్ ధర చెల్లించాల్సి ఉంటుంది. బిజినెస్, టెక్నాలజీ, క్రియేటివ్ అనే విభాగాలను ఏర్పాటుచేసి పదుల కొద్దీ కోర్సులను అందుబాటులో ఉంచిందీ సంస్థ. అంశాలను లోతుగా చర్చిస్తూ, ప్రతి చిన్న విషయాన్నీ చర్చించేలా వీటిని రూపొందించింది.

వెబ్‌సైట్: linkedin.com

గ్రో విత్ గూగుల్ గూగుల్ సంస్థ తరపున అందిస్తున్న కోర్సులు ఇందులో అందుబాటులో ఉన్నాయి. డిజైనింగ్ రంగానికి ఇప్పుడు ఎంతో డిమాండ్ ఉంది. దాన్ని ఇక్కడ సులభంగా నేర్చుకునేలా అవకాశం కల్పించారు. వ్యక్తులకే కాక, సొంతంగా మొదలైన చిన్న వ్యాపారాలకూ ఇందులో కోర్సులు ఉన్నాయి. అంటే ఉద్యోగాలు చేయాలి అనుకునేవారే కాకుండా, వ్యాపారాలు చేయాలి అనుకునే వారూ ఎన్నో విలువైన విషయాలు దీని ద్వారా నేర్చుకోవచ్చు.

వెబ్‌సైట్: growwithgoogle.com

సింప్లీలెర్న్ విశ్వవిద్యాలయాలతోనే కాకుండా అమెజాన్ వెబ్ సర్వీసెస్, ఐబీఎం, మైక్రోసాఫ్ట్, ఫేస్‌బుక్ బ్లూప్రింట్ వంటి కంపెనీలతోనూ కలిసి పనిచేస్తోంది సంస్థ. తద్వారా కెరియర్ ఓరియంటెడ్ కోర్సులు అందిస్తోంది. డిజిటల్ మార్కెటింగ్, ఫుల్‌స్టాక్ జావా డెవలప్‌మెంట్ అంశాలతోపాటు బిజినెస్ అనలిటిక్స్, అప్లయిడ్ డేటా సైన్స్ విత్ పైతాన్, పవర్ బీఐ, డేటా అనలిటిక్స్ వంటి వివిధ కోర్సులు నేర్చుకునే అవకాశం ఉంది.

వెబ్‌సైట్: simplilearn.com

ఖాన్ అకాడమీ ఇది లాభార్జన లేకుండా కేవలం విద్యాసమున్నతే ధ్యేయంగా పనిచేస్తున్న సంస్థ. ఇందులో ప్రీ రికార్డెడ్ వీడియో క్లాసులు లభిస్తాయి, లేదా నిర్దేశిత సమయంలో ఒకేసారి పెద్ద సంఖ్యలో అభ్యర్థులకు బోధిస్తుంటారు. ఈ ప్లాట్‌ఫామ్‌లోని కొన్ని కోర్సులు వ్యక్తిగత పర్యవేక్షకుల సాయంతో నేర్చుకునే అవకాశం కూడా ఉంది. గణితం, సైన్స్, ఎకనమిక్స్, ఆర్ట్స్, హిస్టరీ, కంప్యూటింగ్ వంటి పలు కోర్సులు ఇందులో పూర్తిస్థాయిలో నేర్చుకోవచ్చు.

వెబ్‌సైట్: khanacademy.org

– యార్లగడ్డ అమరేంద్ర, హైదరాబాద్



ఆన్‌లైన్ కోర్సులు చేస్తుంటే..

ఇన్నాళ్లూ పుస్తకాలు నేరుగా చదవడం అలవాటైన విద్యార్థులకు ఈ ఆన్‌లైన్ క్లాసులు కొత్త. నేర్చుకునే విధానంలో దానికీ దీనికీ కొంత వ్యత్యాసం ఉంటుంది. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లోనూ ట్యాబ్‌లు పంపిణీ చేసి డిజిటల్ తరగతులు నిర్వహిస్తున్న నేపథ్యంలో... భవిష్యత్తులో మరింతగా ఈ ఆన్‌లైన్ లెర్నింగ్ పెరుగుతుందని అంచనా... ముఖ్యంగా ఉన్నత విద్య, నైపుణ్య శిక్షణలో! ఇది విద్యార్థులకు ఒక సంధి దశ. ఈ నేపథ్యంలో ఎటువంటి విధానాలు పాటిస్తే దీని ద్వారా వంద శాతం ఫలితాలు అందుకోవచ్చు... ఏవిధంగా ఈ తరగతులను సద్వినియోగం చేసుకోవచ్చనే అంశాలను ఒకసారి పరిశీలిస్తే.

ఆన్‌లైన్ లెర్నింగ్... గత రెండేళ్లలో విద్యారంగంలో వచ్చిన అతిపెద్ద మార్పు. గతంలో అడపాదడపా, అదీ ఉన్నత విద్యను అభ్యసించేవారు మాత్రమే ఆన్‌లైన్ తరగతులకు హాజరవ్వడం, కోర్సులు చేయడం వంటివి చేసేవారు.

కానీ కరోనా పుణ్యమాని ప్రాథమిక విద్య నుంచే పాఠాలు ఆన్‌లైన్‌లో చదువుకోవడం ప్రారంభమైంది. దీని ద్వారా ఉన్నత విద్యను అభ్యసించాలి అనుకునేవారికి మరిన్ని కోర్సులు అందుబాటులోకి వచ్చాయి. దేశవిదేశాలకు సంబంధించి సంస్థల డిగ్రీలు చేసేందుకూ, కంటెంట్‌ను వినియోగించుకునేందుకూ అవకాశం దొరికింది. అయితే ఇదంతా నాణేనికి ఒకవైపు...

నేర్చుకునే పద్ధతి...

కొంతమంది విజువల్ లెర్నర్స్ ఉంటారు... వీరికి ఏదైనా కళ్లతో చూస్తే ఎక్కువకాలం గుర్తుంటుంది. మరికొందరు లిజనర్స్ ఉంటారు. వీరికి పాఠాలు పదే పదే వినడం వల్ల ఎక్కువగా గుర్తుంటుంది. మనకు ఏది ఎక్కువ ప్రభావవంతంగా పనిచేస్తుందో గుర్తించాల్సింది మనమే. అలాగే రోజులో ఏ సమయంలో చదివితే ఎక్కువ ఏకాగ్రత చూపగలుగుతున్నాం అనేది కూడా చెక్ చేసుకుని ఆ టైంలో చదవడానికి కూర్చోవడం మంచిది.

ప్రేరణ కోల్పోకుండా...

కంప్యూటర్ ముందు గంటల తరబడి కూర్చుని, అవతలివారు చెప్పేది వినేందుకు ప్రయత్నించడానికి మోటివేషన్ కావాలి. విసుగ్గా అనిపించినప్పుడు, అలసటగా అనిపించినప్పుడు... ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా రిఫ్రెష్డ్ మైండ్‌తో వెనక్కి వచ్చేలా చూడాలి. దీనికి చిన్నపాటి నడక, ఒక మంచి కాఫీ వంటివి ఉపకరిస్తాయి. ఏదేమైనా నేర్చుకోవడానికి నిరంతరం ప్రేరేపితమై ఉండాలి. ఏకాగ్రత చూపడమే అధిక ప్రాధాన్యంగా మారాలి. వేరే విషయాలపైకి ధ్యాస మళ్లకుండా జాగ్రత్తపడాలి.

«క్లాసులకు హాజరుకాక పోవడం, అసైన్‌మెంట్లు వాయిదా వేయడం వంటివి అస్సలు చేయకూడదు. దానివల్ల మనం ఇతరుల కంటే వెనుకబడి క్రమపద్ధతిని కోల్పోయే ప్రమాదం ఉంటుంది.

సమయం.. సద్వినియోగం

ఆన్‌లైన్ తరగతులకు హాజరయ్యేటప్పుడు ఉండే అతిపెద్ద సౌలభ్యం ఏమిటంటే.. మన టైమ్ మన చేతుల్లో ఉంటుంది. అనుకూల సమయంలో పాఠాలు చదివే వీలున్నప్పుడు.. మొదటి నుంచి పక్కా ప్రణాళికతో చదువుకునేందుకు ప్రయత్నించడం ఉపకరిస్తుంది. తరగతులు మొదలైనప్పటి నుంచే ఏం చదవాలి, ఎలా చదవాలి అనేది లెక్క ప్రకారం నిర్ణయించుకుని పాటిస్తే... సమయాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకున్న వాళ్లమవుతాం. తరగతులకు హాజరు కావడం, అసైన్‌మెంట్లు పూర్తిచేయడం, పునశ్చరణ, పరీక్షల సన్నద్ధత, ఇతర పనులకు తగిన విధంగా సమయాన్ని కేటాయించుకోవాలి.

నోట్స్... రికార్డ్

తరగతి జరుగుతున్నప్పుడు నోట్స్ రాసుకోవడం తప్పక చేయాల్సిన సాధన. అప్పుడే వినే అంశాలపై స్పష్టత ఉంటుంది, తర్వాత రివిజన్ చేసేటప్పుడు సులభంగానూ ఉంటుంది. అవసరం అనుకుంటే తరగతులను రికార్డ్ చేసుకుని సేవ్ చేసుకోవడం మంచిది. సందేహాలు ఉన్నా... మళ్లీ చూడాలి అనుకున్నా.. ఇవి బాగా ఉపయోగపడతాయి. ఎగ్జామ్ ప్రిపరేషన్ సమయంలోనూ పనికొస్తాయి.

మామూలు తరగతిలాగానే...

ముఖ్యంగా ఆన్‌లైన్ పాఠాలు, తరగతులను పూర్తిస్థాయిలో మామూలు తరగతి మాదిరిగానే పరిగణించాలి. అందరితో క్లాసులో ఉన్నప్పుడు ఎంత శ్రద్ధగా ఉంటామో... ఇక్కడా అలాగే ఉండేందుకు ప్రయత్నించాలి. నలుగురితో ఉన్నప్పుడు అనిపించిన విధంగా ఒంటరిగా పాఠం వినడం అనిపించకపోవచ్చు. త్వరగా బోర్ కొట్టే అవకాశం కూడా ఉంటుంది. పైగా నేరుగా విన్నదానికీ తెరనుంచి విన్నదానికీ ఉండే తేడా ఉండనే ఉంది. అయితే.. వీటన్నింటినీ దాటుకుని వీలైనంత త్వరగా ఈ పద్ధతిని అలవరుచుకోవడం, చదవడాన్ని అలవాటు చేసుకోవడం ద్వారా కోర్సుపై అధిక శ్రద్ధ చూపగలుగుతాం. దీని కోసం కడుతున్న ఫీజు, కేటాయిస్తున్న సమయం, ఇది మనకు ఎంత ముఖ్యమైన డిగ్రీ... ఇవన్నీ ఎప్పటికప్పుడు గుర్తు చేసుకుంటూ ఉంటే కొంతవరకైనా బోర్, కొత్త అనే భావన నుంచి బయటకు రాగలుగుతాం.

«చదువు ఎలా చదివినా ఏకాగ్రత, సమయం కేటాయించడం, పునశ్చరణ, నమూనా పరీక్షలు ముఖ్యం. అయితే ఆన్‌లైన్‌గా చదివేటప్పుడు కొన్ని చిట్కాలు పాటించడం ద్వారా మరింత సులభంగా, వేగంగా అనుకున్న లక్ష్యాలు సాధించే అవకాశం ఉంటుంది అంటున్నారు నిపుణులు.

ఒకేచోట స్థిరంగా...

ల్యాప్‌టాపే కదా అని ఇంట్లో ఎక్కడ అంటే అక్కడ కూర్చుని చదవడానికి ప్రయత్నిస్తే ఏకాగ్రత కుదరడం కష్టమైపోతుంది. గమనిస్తే.. చాలామందికి కొత్త చోటుకు వెళ్తే నిద్రపట్టదు. ఎందుకంటే మనకు అలవాటైన ప్రదేశంలో నిద్రపోవడానికి మన మెదడు ట్యూన్ అయ్యి ఉంటుంది.. హఠాత్తుగా మార్పు వస్తే ఒకపట్టాన నిద్రపోలేక ఇబ్బందిపడతాం. చదువు విషయంలోనూ అంతే. నిశ్శబ్దంగా, చక్కని గాలి వెలుతురు ఉండే చోట స్థిరంగా కూర్చుని చదువుకోవడం అలవాటు చేసుకోవాలి. ఆ ప్రదేశాన్ని స్టడీ కోసం మాత్రమే వినియోగించాలి. అప్పుడు నెమ్మదిగా మనకు అక్కడ కూర్చోగానే చదవాలి అనే ఆలోచన, ఏకాగ్రత వచ్చేలా అలవాటుపడతాం. అలాగే మధ్యలో ఎటువంటి అంతరాయం కలగకుండా హైస్పీడ్ ఇంటర్నెట్, కావాల్సిన సాఫ్ట్‌వేర్లు, హెడ్ ఫోన్స్, ఇతర వస్తువులు అన్నీ ముందే అమర్చిపెట్టుకోవాలి.

సందేహాల నివృత్తి..

ఆన్‌లైన్ క్లాసులు జరిగేటప్పుడు సందేహాలు నివృత్తి చేసుకోవడం కొంచెం కష్టమైన పనే. అధ్యాపకులు నేరుగా ఉండకపోవడం వల్ల మన సందేహాలను ముఖాముఖి మాట్లాడే సందర్భంలోనూ, ఈ-మెయిల్ రూపంలోనూ అడగాలి... ఒక్కో చోట ఒక్కో పద్ధతి ఉంటుంది. ప్రతిసారీ ఇలా చేయడం కొంచెం కష్టం కాబట్టి.. క్లాసుకు ముందే పాఠం మీద కొంత అవగాహన పొందడం, సొంతంగా అర్థం చేసుకోవడానికి ప్రయత్నించడం మేలు. అప్పటికీ తెలియకపోతే సహాయం చేసేందుకు అధ్యాపకులు ఎటూ ఉన్నారు. కానీ ముందే మనం తెలుసుకోవడం వల్ల అవగాహన పెరగడమే కాదు, సమయమూ ఆదా అవుతుంది.

ఇంటర్నెట్ ఇప్పుడు ఇంటింటి అవసరంగా మారింది. సమాచారం తెలుసుకోవటానికో, వస్తువులు కొనటానికో, నగదు లావాదేవాలకో, సేవలు పొందటానికో.. ఇలా అనుక్షణం ఏదో ఒక పని పడుతూనే ఉంటుంది. అంతర్జాలంలో నిక్షిప్తమైన వెబ్‌సైట్ల భాండాగారంలో ఇవన్నీ గోరంతే. లోతుకు వెళ్లినకొద్దీ వజ్ర వైఢూర్యాల్లాంటివి చాలానే దొరుకుతాయి. మచ్చుకు కొన్ని వెబ్‌సైట్లను ప్రయత్నించి చూడండి.

అంతరాలంలో అద్భుత విహారం!



బెరుకులేని రాత

ఇంగ్లిష్‌లో రాయాలని ఉబలాటం. తప్పులు దొర్లుతాయేమోనని భయం. వీటి నుంచి తప్పించుకోవటానికి తోడ్పడే వెబ్‌సైట్ https://hemingwayapp.com/. ఇంగ్లిష్‌లో ధైర్యంగా, స్పష్టంగా రాయటానికి తోడ్పడే సాధనమిది. గ్రామర్లీ మాదిరిగానే ఉంటుంది గానీ పూర్తిగా ఉచితం. శైలి మీద దృష్టి సారిస్తుంది. పొడవైన, సంక్లిష్టమై వాక్యాలను.. సాధారణ తప్పులను ఎత్తి చూపుతుంది. వాక్యం పసుపు రంగులో కనిపిస్తే విడదీయాలని.. అదే ఎరుపు రంగులో కనిపిస్తే భాష చాలా గాఢంగా, సంక్లిష్టంగా ఉందని అర్థం. ఊదారంగులో ఏదైనా పదం కనిపిస్తే పొట్టి పదం వాడాలనటానికి సంకేతం. క్రియా విశేషణాలు, అసందర్భ పదబంధాలను నీలిరంగులో ఎత్తి చూపుతుంది. మొత్తమ్మీద రాత నైపుణ్యాలను ఉన్నత స్థితికి తీసుకెళ్తుంది.

వెబ్‌లో అగ్ర విషయం

అంతర్జాలంలో ప్రతి క్షణం కొత్త కొత్త అంశాలు ట్రెండ్ అవుతూనే ఉంటాయి. ఒకో రంగంలో ఒకోటి ముందుకు దూసుకొస్తుంటుంది. వీటి గురించి తెలుసుకుంటే అగ్రస్థానంలో నిలవొచ్చు. ఇతంటి విశాల వెబ్ ప్రపంచంలో అన్నింటికన్నా అగ్రస్థానంలో కొనసాగుతున్న అంశాలను తెలుసుకోవటమంటే మాటలా? https://contentideas.io/ వెబ్‌సైట్‌లోకి వెళ్తే ఇదేమంత కష్టమైన పని కాదు. వార్తలు, కళలు, వినోదం, టెక్నాలజీ, రాజకీయం, అందం, ఆరోగ్యం, ఫిట్‌నెస్, ప్రయాణం, ఆర్థికం, సైన్స్.. ఇలా ఆయా విభాగాల వారీగా ట్రెండ్ అవుతున్న అంశాలను ఇట్టే తెలుసుకోవచ్చు. బ్లాగ్ పోస్టులకు అవసరమైన ఐడియాలను పొందొచ్చు. ఆయా రంగాల్లో వస్తున్న అధునాతన మార్పులను దీంతో ఓ కంట కనిపెడుతుండొచ్చు.

చదువుల గని

జిజ్ఞాస ఉండాలే గానీ అంతర్జాలంలో సొంతంగానే బోలెడంత చదువుకోవచ్చు. అదీ ఉచితంగా. ఇందుకు ప్రత్యేకించిన వెబ్‌సైట్లు బోలెడున్నాయి. కాకపోతే ఎందులో ఏ విషయముందో అనేది తెలుసుకోవటమనేది తేలికైన విషయం కాదు. వీటన్నింటినీ ఒకచోటే తెలుసుకునే వీలుంటే? https://freelearninglist.org/ అలాంటి వెబ్‌సైటే. యూట్యూబ్, పాడ్‌కాస్ట్‌లు, కోర్సులు, ఎఫెక్టివ్ థింకింగ్, సబ్‌రెడిట్స్, జనరల్, లాంగ్వేజెస్, ప్రోగ్రామింగ్, బుక్స్, హౌ టూ.. ఇలా విడివిడిగా అన్నింటినీ ఒకేచోట చూసుకోవచ్చు.

శాస్త్ర సందేహ నివృత్తి

మనసులో ఎన్నెన్నో సందేహాలు. వీటిని నివృత్తి చేసుకో వటానికి అంతర్జాలంతో వెతకటం సులభమే. అయితే అవి నిజమేనా? శాస్త్రబద్ధమైనవేనా? అని తరచూ అనుమానం వస్తుంటుంది. మరి ఆయా అంశాలకు సంబంధించి పరిశోధనలు ఏం చెబుతున్నాయని తెలుసుకోవటమెలా? https://consensus.app/ వెబ్‌సైట్‌లో వెతికితే సరి. ఇది కృత్రిమ మేధతో కూడిన సెర్చ్ ఇంజిన్. తెలుసుకోవాల్సిన విషయాన్ని ప్రశ్న రూపంలో టైప్ చేస్తే చాలు. శాస్త్ర పరిశోధనల నుంచి వాటిని వెతికి మన ముందుంచుతుంది.



పుస్తకాలతో ముచ్చట

మొదట్నుంచీ మనకు పుస్తకాలంటేనే గురి. అందుకే ఏ విషయం తెలుసు కోవాలన్నా ముందు వాటికే ప్రాధాన్యం ఇస్తాం. వాటినే ప్రామాణికంగా భావిస్తుంటాం. దేనిగురించైనా ఆయా పుస్తకాల్లో ఏం చెప్పారో తెలుసుకునేదెలా? దీనికి https://books.google.com/talktobooks/ చక్కటి పరిష్కారం చూపుతుంది. గూగుల్‌లో శోధించి కాదు. ప్రయోగాత్మక కృత్రిమ మేధ సాయంతో! తెలుసుకోవాల్సిన అంశాన్ని ప్రశ్న రూపంలో టైప్ చేస్తే చాలు. ఆయా పుస్తకాలను వెతికి, వాటి నుంచి సమాధానాలను చూపిస్తుంది.



డాక్యుమెంట్లపై ఇ-సంతకం

మామూలు పత్రాల మీదే కాదు.. ఇప్పుడు పీడీఎఫ్ వంటి డాక్యుమెంట్ల పైనా సంతకాల అవసరం ఏర్పడుతోంది. నకిలీ పత్రాల బెడద తప్పించుకోవటానికి ఇదొక మార్గంగా తోడ్పడుతోంది. మరి వీటిపై ఇ-సంతకాలు పెట్టటమెలా? అని ఆలోచిస్తున్నారా? ఇందుకు https://signfree.io/ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇది మొట్టమొదటి ఎలక్ట్రానిక్ సిగ్నేచర్ ప్రొవైడర్. దీంతో ఉచితంగా ఎన్ని డాక్యుమెంట్ల మీదైనా ఇ-సంతకాలు చేసేయొచ్చు. పీడీఎఫ్, డాక్స్, పీఎన్‌జీ, జేపీజీ, ఎక్సెల్, ఆర్‌టీఎఫ్, టిఫ్, జేపెగ్ వంటి ఎలాంటి పత్రాలనైనా అప్‌లోడ్ చేసి.. సంతకాన్ని డ్రా చేస్తే చాలు. సంతకంతో కూడిన పత్రాలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.



ప్రశాంత వాతావరణం

కంప్యూటరో, ల్యాప్‌టాపో, స్మార్ట్‌ఫోనో.. పరికరం ఏదైనా ఆన్‌లైన్‌లో గడపటం ఎక్కువై పోయింది. ఆఫీసు పని కావచ్చు, వ్యక్తిగత అవసరాలు కావొచ్చు.. పనులు ఏవైనా కొన్నిసార్లు చికాకు తెచ్చిపెట్టొచ్చు. గందరగోళంలోకి నెట్టేయొచ్చు. ఈ డిజిటల్ వాతావరణంలో ప్రశాంతత కలగటానికి ఏదైనా మార్గముంటే బాగుంటుందనీ అనిపిస్తుంటుంది. దీనికి చక్కటి మార్గం https://lofi.co/home/ వెబ్‌సైట్. ఇది మన పనులకు ఎలాంటి అంతరాయం కలిగించకుండా ఆయా అవసరాలకు అనుగుణంగా సంగీతాన్ని వినిపిస్తుంది. రద్దీగా ఉండే హోటల్‌లోనైనా, బీచ్‌లోనైనా మనసుకు ఉల్లాసం కలిగించేలా చూసుకోవచ్చు. మూడ్‌కు అనుగుణంగా సంగీతాన్ని ఎంచుకోవచ్చు.



కిండిల్ రాయబారి

కంప్యూటర్ తెరను ఎక్కువసేపు చూస్తుంటే చూపు దెబ్బతినే ప్రమాదముంది. విషయగ్రహణ సామర్థ్యమూ తగ్గుతుంది. మరెలా? https://ktool.io/ ద్వారా ఈ ఇబ్బందులను తేలికగా అధిగమించొచ్చు. ఇది దేనినైనా కిండిల్‌లో చదువుకోవటానికి వీలు కల్పిస్తుంది. ఇలా కంటి మీద ఒత్తిడి తగ్గిస్తుంది. మరింత ఏకాగ్రతతో చదివేలా చేస్తుంది. వికీపీడియా కథనాలు, ట్విటర్ థ్రెడ్స్, పీడీఎఫ్, డాక్స్, ప్రామాణిక ఇబుక్స్, న్యూస్‌లెటర్ల వంటి అన్నింటినీ ఇది సపోర్టు చేస్తుంది. దీన్ని ఉపయోగించుకోవటం తేలికే. ఒక్క క్లిక్‌తో కిండిల్‌కు కథనాలను పంపుకోవచ్చు. డెస్క్‌టాప్, మొబైల్.. దేనిలోనైనా వాడుకోవచ్చు.



ఇటీవల కొన్ని ప్రముఖ ఐటీ కంపెనీలు తాము నియమించుకున్న కొత్త ఉద్యోగులను సంస్థలో చేరకముందే ఇంటికి పంపేశాయి. తొలుత వారు చేరాల్సిన తేదీని నెలలపాటు వాయిదా వేస్తూ వచ్చాయి. చివరికి పరిస్థితులు బాగాలేవన్న కారణంతో ఈ నియామకాలను రద్దు చేస్తున్నట్లు అభ్యర్థులకు తెలియజేసి, ప్రక్రియను నిలిపివేశాయి.

మరో సంస్థ తమ ప్రొడక్షన్ ఇంజినీరింగ్ విభాగంలో నియమించుకున్న అభ్యర్థులకు చివరి నిమిషంలో వారి నియామకాన్ని రద్దు చేస్తున్నట్లు సంక్షిప్త సందేశాలు పంపింది. ప్రకటనలు, రెవెన్యూలో తగ్గుదల కారణంగా ఖర్చులను తగ్గించుకునేందుకు ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు పేర్కొంది. ఇంటర్న్‌షిప్‌లనూ తగ్గించింది.

మనమేం చేయొచ్చు?

- పూర్తిగా నచ్చిన, అన్నివిధాలా మేలైన అవకాశం కోసం ఎదురుచూస్తూ కాలం వృథా చేసుకోకూడదు. ఆసక్తి ఉన్న రంగానికి దరిదాపుల్లో ఏ అవకాశం వచ్చినా చేరిపోయేందుకు ప్రయత్నించాలి. ఏదేమైనా మార్కెట్ నుంచి మనం దూరమై పోకుండా జాగ్రత్తపడాలి.
- ప్రస్తుతం చిన్న అవకాశమే అయ్యి, భవిష్యత్తులో మీరు కోరుకున్న మంచి ఉద్యోగానికి బాటలు వేసే లాంటి కొలువులు వస్తే చేరిపోవడం ఉత్తమం. ఉదాహరణకు మీరు ఎంబీఏ పూర్తిచేసి ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్ అవ్వాలని అనుకున్నారే అనుకుందాం... కానీ ఈ సమయంలో అలాంటి ఉద్యోగాలు రావడం కష్టమైతే దానికి అనుబంధంగా ఏ అవకాశం వచ్చినా ముందు చేరి, తదుపరి నచ్చిన కెరియర్ కోసం ప్రయత్నించాలి.
- వెంటనే ఉద్యోగం వచ్చే అవకాశాలు కనిపించకపోతే... ఏదైనా ఇంటర్న్‌షిప్ అయినా చేసేందుకు ప్రయత్నించాలి. స్టైపెండ్ ఉన్నా లేకపోయినా ఇవి పరిచయాలు పెరిగేందుకు, ఇతర అవకాశాలు వచ్చేందుకు దోహదం చేస్తాయి.
- పెద్ద పెద్ద సంస్థలు నిర్వహించే కాన్ఫరెన్స్‌లు, ఓపెన్ సెషన్స్‌కు వెళ్లడం ద్వారా మీకు ఆసక్తి ఉన్న రంగంపై అవగాహన పెరగడమే కాదు, అక్కడి వారి ద్వారా కెరియర్‌కు ఉపయోగపడే సలహాలు, సూచనలు తీసుకోవచ్చు. ఆ నెట్‌వర్క్ సాయంతో ఉద్యోగావకాశాలూ పెరుగుతాయి.
- మీ చదువుకు సంబంధం లేని ఇతర రంగాల్లోనూ అవకాశాల కోసం ప్రయత్నించవచ్చు. కావాల్సినదల్లా ఆ పని చేసే నైపుణ్యం మీకు ఉందా లేదా అన్నది మాత్రమే.
- మాంద్యం వచ్చినప్పటికీ... అన్ని రంగాలూ ఇబ్బందులకు గురికావు. విద్య, ఆరోగ్యం, ఆహార పరిశ్రమల వంటివి చాలావరకూ స్థిరంగా ఉండే అవకాశం ఉంటుంది. అందువల్ల ప్రస్తుతానికి వీటిలో ఉద్యోగాలు వెతుక్కున్నా... భవిష్యత్తులో నచ్చినచోటికి మారవచ్చు.
- పరిచయాలు పెంచుకోవడం ఇటువంటి సమయాల్లో బాగా ఉపయోగపడుతుంది. పోటీ ఎక్కువగా ఉండి, అవకాశాలు తక్కువైపోయినప్పుడు... ఆ కంపెనీలో ఉన్న వ్యక్తులతో మీకున్న పరిచయం, మీపట్ల వారికి ఏర్పడిన సదభిప్రాయం, మిగతా వారి కంటే మీకు అధిక ప్రాధాన్యం ఇవ్వడానికి ఉపయోగపడతాయి.
- ఎక్కువ అవకాశాలు లభించేందుకు చిన్నచిన్న పట్టణాల నుంచి పెద్ద నగరాలకు మారవచ్చు.
- ఇలాంటి సమయంలో కొత్తగా ఉద్యోగం పొందడం కొంత కష్టమనే చెప్పాలి. వైఫల్యాలు ఎదురైనా పట్టు వదలకుండా ప్రయత్నిస్తే మంచి ఫలితాలు ఆశించవచ్చు.



ముందస్తు సన్నద్ధత మేలు!

2023లో ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం రాబోతోందని ఒక అంచనా. కొందరైతే ఇప్పటికే ఆ ప్రభావం మొదలైందని కూడా చెబుతున్నారు. ఇది ఇప్పుడిప్పుడే చదువులు పూర్తి చేసుకుంటున్న వారినీ, ఇప్పటికే ఉద్యోగ ప్రయత్నంలో ఉన్నవారినే కాదు... ఇదివరకే ఉద్యోగాల్లో చేరిన వారినీ ప్రభావితం చేసే అంశం. అలా అని లేనిపోని భయాలతో ఆందోళన చెందాల్సిన పనిలేదు. విద్యార్థులు, ఉద్యోగార్థులు ముందస్తుగా సన్నద్ధమై ఉంటే ఏ పరిస్థితి ఎదురైనా విజయవంతంగా బయటపడొచ్చు.

కరోనాయే ప్రపంచ ఆర్థిక వ్యవస్థను గట్టిగా దెబ్బ కొట్టింది అనుకుంటే... రష్యా-ఉక్రెయిన్ యుద్ధంతో పుండు మీద కారం చల్లినట్లయ్యింది. పైనా జీరో కొవిడ్ పాలసీ, పడ్డీరేట్ల పెరుగుదల, కరెన్సీ విలువ పతనం, ఆహారం - చమురు ధరలు ఆకాశాన్నంటడం వంటివి మార్కెట్లలో అస్థిరతను పెంచాయి. ఇతర కారణాలు కూడా కలిసి మొత్తంగా ప్రపంచం ఆర్థిక మాంద్యం దిశగా నడుస్తోందని నిపుణుల అంచనా. భారత్‌పై కూడా దీని ప్రభావం ఎంతోకొంత ఉంటుందనే అభిప్రాయాలు బలపడుతున్నాయి.

నైపుణ్యాలు పెంచుకోవాలి...

"ఇలాంటి సమయాల్లో కంపెనీలు ఆర్థికభారం తగ్గించుకోవడానికి మొదట కొత్త నియామకాలు నిలిపేస్తాయి. ఆపైన ఉద్యోగులకిచ్చే ప్రోత్సాహకాలు ఆపేయడం, అప్పటికీ పరిస్థితులు మెరుగవ్వకపోతే ఉద్యోగులను తీసేయడం వంటివి జరగొచ్చు. అయితే ఎవరిని తీసేయాలి అనే ప్రశ్న వచ్చినప్పుడు దానికి జవాబు మనం కాకుండా జాగ్రత్తపడాలి. మనం కంపెనీకి ఆస్తి కావాలే కానీ ఖర్చు కాకూడదు. ఉదాహరణ కొవిడ్ తర్వాత చాలా కంపెనీల్లో కొత్తవారిని ఉద్యోగాల్లోకి తీసుకున్నారు. అయితే వారిని ప్రాజెక్టులకు కేటాయించలేదు. శిక్షణ కార్యక్రమాలవీ జరుగుతున్నాయి. ఇప్పుడు మాంద్యం ప్రభావం కనుక పడితే మొదటి దెబ్బ తగిలేది ఇలాంటి వారికే. ఆ ఉద్యోగులు కూడా 'మేం కొత్తవాళ్లం కదా.. అందుకే ఇంకా ప్రాజెక్ట్ రాలేద'ని సమాధానపడిపోకూడదు.

వీలైనంత త్వరగా కంపెనీలోకి చొచ్చుకుపోవడానికి ప్రయత్నించాలి. అప్పుడే వచ్చిన కొలువు భద్రంగా ఉండేది. అలాగే ఇప్పటికే ప్రాజెక్టుల్లో ఉన్నవారు ఎప్పటికప్పుడు నైపుణ్యాలకు మెరుగుపెట్టుకోవడం అవసరం. ఐటీలో ఎప్పుడూ కొత్త మార్పులు వస్తూనే ఉంటాయి. వాటిని అందిపుచ్చుకోకపోతే ఆ స్థానం కొత్తవారితో భర్తీ అయిపోయే ప్రమాదం ఉంటుంది. ఆ కోణంలో జాగ్రత్త పడటం అవసరం. గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి, కొత్తగా వస్తున్న టెక్నాలజీపై ప్రత్యేకంగా కోర్సులు చేసి ఉద్యోగాల్లోకి వెళ్లాలని ప్రయత్నించే వారికి ఇది కొంత ఇబ్బందిపెట్టే సమయమనే చెప్పాలి. ఇలాంటి వారు కాస్త ఓపిగ్గా ఎదురుచూసి, వీలైనంత వరకూ ప్రయత్నాలు చేస్తే ఉద్యోగం పొందే అవకాశం ఉంటుంది."

– ఓ ప్రముఖ ఐటీ సంస్థలో సీనియర్ హెచ్‌ఆర్ మేనేజర్

ఇబ్బంది పడినా విజయం సాధించా..

2009లో బయోటెక్నాలజీలో ఇంజినీరింగ్ పూర్తిచేశాను. 2007-2008 కాలంలో వచ్చిన ఆర్థిక మాంద్యం ప్రభావం అప్పటికీ పూర్తిగా తగ్గకపోవడంతో వెంటనే సరైన ఉద్యోగాలేవీ లభించలేదు. దాంతో కొంతకాలం హైదరాబాద్‌లో ఉంటూ కోడింగ్, టెస్టింగ్‌కు సంబంధించి స్వల్ప కాలవ్యవధి కోర్సులు నేర్చుకున్నాను. కొన్నాళ్లకు హెచ్‌సీఎల్ సంస్థలో నియామకాలు జరుగుతున్నాయని తెలిసి ఇంటర్వ్యూకు హాజరయ్యాను. అప్పటికే సబ్జెక్ట్ మీద పట్టు సాధించడంతో వెంటనే ఎంపికయ్యాను. ఆ ఉద్యోగం చేస్తున్నప్పుడు... ఎందుకో నాకు మార్కెటింగ్ విభాగంపై బాగా ఆసక్తి కలిగింది. దాని గురించి తెలుసుకోవాలన్న ఉత్సాహంతో ఎప్పటికప్పుడు వచ్చిన కొత్త కోర్సులు నేర్చుకుంటూ ఉండేదాన్ని. దాంతో గూగుల్ సంస్థలో మార్కెటింగ్ విభాగంలో మంచి ఉద్యోగం దక్కింది. అక్కడ కొంత కాలం పనిచేసి, అంతకంటే మెరుగైన అవకాశం రావడంతో ప్రస్తుతం లింక్డ్‌ఇన్‌కు మారాను. కొత్త నైపుణ్యాలు ఎంతగా అలవరుచుకుంటే అంతగా అవకాశాలు లభిస్తాయనే విషయాన్ని అభ్యర్థులు గుర్తుంచుకోవాలి.

– హరిక, పోర్ట్‌ఫోలియో బిజినెస్ అనలిస్ట్, లింక్డ్‌ఇన్



కేఎంపీజీ సీఈవో అవుట్‌లుక్-2022 ప్రకారం...

- ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ కంపెనీల సీఈవోల్లో 86 శాతం మంది వచ్చే 12 నెలల్లో ఆర్థిక మాంద్యం రానున్నదని అంచనా వేశారు.
- వచ్చే ఆరు నెలల్లో తమ కంపెనీల్లో లేఆఫ్స్ ప్రకటించనున్నట్లు 46 శాతం మంది తెలియజేశారు.
- 39 శాతం మంది సీఈవోలు ఇప్పటికే తమ కంపెనీల్లో నియామకాలు నిలిపివేశారు.
- కొవిడ్ దెబ్బ వల్ల ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న మార్కెట్లకు ఇది మరింత ఇబ్బంది అని 75 శాతం మంది సీఈవోలు చెప్పారు.

ఏం జరగొచ్చు?

- ఇప్పటికే చదువు పూర్తిచేసి ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తున్నవారు... సరైన అవకాశాలు రాక మరింత పైచదువులు చదివేందుకు మొగ్గుచూపవచ్చు. ఇతర కోర్సులు చేసి నైపుణ్యాలు సంపాదించుకోవడం ద్వారా మెరుగైన అవకాశాలు పొందవచ్చని భావించే అవకాశం ఉంది.
- స్కాలర్‌షిప్, ఫెలోషిప్ వంటి మార్గాల ద్వారా ఆర్థిక సహకారం తగ్గే అవకాశాలు ఉంటాయి. ఇంటర్న్‌షిప్‌లకు పోటీ పెరగొచ్చు.
- పెరుగుతున్న చదువుల ఖర్చులు తగ్గించుకోవడానికి విద్యార్థులు అధికంగా విద్యారుణాలు తీసుకోవచ్చు.
- కుటుంబాల ఆర్థిక స్థితిగతులు దెబ్బతినడం వల్ల ఫీజు భారమయ్యే పరిస్థితులు తలెత్తవచ్చు..
- ఐటీలో ఉద్యోగం ఆశిస్తున్నవారికి కొలువులు లభించటం ఆలస్యం కావచ్చు.

ధోరణి గుర్తిస్తే కెరియర్ అధిరోహణే



ఇంతకు ముందెన్నడూ లేనంతగా 2024 సంవత్సరంలో ఉద్యోగ కల్పనతో పాటు నైపుణ్యాల జోరు, హోరు ఉంటాయని నిపుణుల అంచనా. విద్యార్థులూ, నిరుద్యోగ యువతతో పాటు యువ ఉద్యోగులు వివిధ రంగాల్లో మారుతున్న ధోరణి (ట్రెండ్) గుర్తించాలి. మినహాయింపు లేకుండా సామర్థ్యాలు పెంచుకునేందుకు సంసిద్ధం కావాలి. నేర్చుకోవాలన్న జ్ఞాన తృష్ణను జ్వలింపజేసుకుంటే అవకాశాలను అందిపుచ్చుకునేందుకు నైపుణ్యాలే సోపానాలవుతాయి!

నైపుణ్యాల జోరు.. హోరు!

కొత్త సంవత్సరంలో ఉద్యోగ ప్రపంచంపై గంపెడు ఆశలతో యువత ఉత్కంఠగా నిరీక్షిస్తోంది. ఒక్క ఉద్యోగ అవకాశం సఫలమైతే జీవితం మలుపు తిరుగుతుందని ప్రెషర్లు ఎదురుచూస్తున్నారు. ఈ ఏడాది ఉద్యోగంలో ఒక మెట్టు పైకి ఎక్కిస్తుందని యువ ఉద్యోగులు ఆశిస్తున్నారు.

కలలూ, ఆశలూ అయాచితంగా నెరవేరవు. స్వప్నాల సాకారానికి కొత్త అవకాశాలపై చైతన్యం కలగడం మొదటి మెట్టు. దాని సాధనకు నిరంతర శ్రమ.. తర్వాతి సోపానం. మరి...నూతన సంవత్సరంలో ఉద్యోగ ప్రపంచం ఎటువైపు పయనిస్తోంది? అపార అవకాశాల పుష్పక విమానాన్ని నడిపే చోదక శక్తులేమిటి? అవకాశాల వెనుకున్న నైపుణ్యాల ఇంధనమేంటి? ఇవన్నీ పరిశీలిద్దాం.

ఈ చైతన్యం మనలో ప్రదీప్తమైతే...ఆ దిశగా కదిలి దశ మార్చుకునే సంకల్పం అంతరాంతరాళ్లో అంకురిస్తుంది. ఆపై అది బలంగా మనసులోతుల్లోనుంచి బాహ్య ప్రపంచ అవకాశాలు అందుకునేందుకు విస్ఫోటమైతే విజయ సంకేతాలు ప్రస్ఫుటమవుతాయి.

సాంకేతికతకే అగ్రస్థానం

నాలుగైదు దశాబ్దాలుగా బహుముఖ జీవన రంగాలను ప్రభావితం చేసి... ప్రతిఫలాలనందిస్తున్న సాంకేతికతే 2024 సంవత్సరాన్ని ఏలనున్నది. తొలిదశలో కంప్యూటర్ల వినియోగాన్ని తడబడుతూ ఆమోదించిన పారిశ్రామిక, సేవారంగాలు, కొద్దికాలంలోనే దాని సౌలభ్యానికీ, ప్రయోజనాలకూ ఫిదా అయ్యాయి. ఆపై కంప్యూటరీకరణ అన్ని రంగాలనూ కమ్మేసింది. అత్యాధునిక సాంకేతిక నైపుణ్యాలను అలవర్చుకుంటే ప్రస్తుత ఉద్యోగ ప్రపంచంలో అద్భుతంగా వెలుగొందవచ్చు. ఈ అవసరాన్ని అలస్యంగా గుర్తిస్తే ఎక్కాల్సిన నైపుణ్యాల రైలు ఉద్యోగ జీవితకాలం లేటు అవుతుంది!

అల్గారిదమ్స్ ఆధారంగా సాఫ్ట్‌వేర్ విప్లవం వచ్చాక కంప్యూటర్ల వినియోగం రిటైల్ వ్యాపారం నుంచి అంతరిక్ష యానం వరకూ పాకిపోయింది. సకల రంగాల్లో సాంకేతిక వినియోగం సర్వవ్యాప్తమైంది. దేశవ్యాప్తంగా ఈ నైపుణ్యాలను అలవర్చుకున్న అరకోటి మందికి ఈ రంగం ఉద్యోగాలు కల్పించి శైశవ దశలో ఉన్న సేవారంగానికి అమృతకలశం అందించింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ), ఐటీ ఆధారిత భారత నిపుణులు సాధించిన విజయాలూ ప్రపంచ దేశాలను అబ్బురపరచాయి.

కంపెనీలు ఎప్పుడూ తమ ఆదాయాలను పెంచుకొని, వ్యయాన్ని తగ్గించుకునే పనిలో ఉంటాయి. వంద మంది కంప్యూటర్ ఉద్యోగులు పనిచేసే దగ్గర ఒకరు, వేయిమంది చేయాల్సిన పనులను చక్కబెట్టేందుకు పట్టుమని పదిమంది నడిపేలా కార్పొరేట్ రంగం ఆటోమేషన్ మీట నొక్కింది. దానితో 'కీ' బోర్డు ఆపరేట్ చేస్తే మహద్భాగ్యంగా భావించే రోజులు పోయాయి. అటువంటి సాధారణ పనులన్నింటినీ సాఫ్ట్‌వేర్లతో సరిపెట్టే నైపుణ్యాలున్న నిపుణులు పరమపద సోపానపటంలో పెద్ద నిచ్చెన ద్వారా పైకి ఎగబాకుతున్నారు. ఈ ధోరణి గ్రహించక కొత్త నైపుణ్యాలు అలవర్చుకోవడానికి మొరాయిస్తే పటంలో పామునోట పడక తప్పదు.

శరవేగంగా మార్పులు

జెండా నాటినట్టుగానో... నిటారుగా నిలబడ్డ కొండలాగానో మార్పు స్థిరంగా ఉండదు. మార్పు చైతన్య శీలం. కాలమాన పరిస్థితులకు అనుగుణంగా ఉద్యోగ ప్రపంచంలోనూ శరవేగంగా మార్పులొస్తున్నాయి. ప్రపంచంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు పసిగడుతూ అందుకు అనుగుణంగా స్పందిస్తున్న వాణిజ్యరంగం ఏయేటికా యేడు వికసిస్తోంది. తన ఉద్యోగులనూ ఇందుకు తగ్గట్టు ప్రోత్సహిస్తోంది. అంతర్గతంగా పోటీ వాతావరణం సృష్టిస్తోంది. దీంతో సాంకేతికంగా, వ్యక్తిత్వపరంగా అగ్రగణ్యులుగా ఉన్నవారికే అవకాశాలు లభిస్తున్నాయి.

అవకాశాల వెల్లువ వేటిలో?

ఈ కోణంలో చూసినప్పుడు కొన్ని రంగాలు 2024లో ప్రవర్ధమానంగా వెలుగొందుతాయి. కొత్త సంవత్సరంలో ఉద్యోగాల కల్పవృక్షాలుగా నిలుస్తాయి. అయితే నైపుణ్యాల పోటీకి తట్టుకొని ముందుకు రాగలిగినవారే దీని కింద సేద తీరవచ్చు.

- సృష్టికి ప్రతిసృష్టిగా అభివర్ణించే కృత్రిమ మేధ (ఏఐ) ప్రభంజనం విస్తరిస్తోంది. గత నాలుగేళ్లనుంచి 270 శాతం వృద్ధి సాధించిన ఏఐ...కొత్త నైపుణ్యాలను నేర్చుకుంటారా?.. అందలం ఎక్కిస్తానని యువతకు సవాలు విసురుతోంది. ఏఐ, మెషిన్ లెర్నింగ్ రెండూ కవల పిల్లలే. మాతృక కంప్యూటర్ రంగం. నాస్కామ్ అంచనా ప్రకారం రాబోయే రెండేళ్లలో మన ఐటీ పరిశ్రమ ఆదాయానికి ఏఐ, మెషిన్ లెర్నింగ్ ద్వారా 120 నుంచి 150 బిలియన్ డాలర్లు సమకూరుతాయి. అందుకే ఏఐ-ఎం.ఎల్. నైపుణ్యాలు ఒడిసి పట్టుకున్నవారికి కంపెనీలు వెంటనే పట్టం కడతాయి.
- సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, క్లౌడ్ కంప్యూటింగ్, రోబోటిక్స్- ఆటోమేషన్ రంగాలు ఇప్పటికే నిపుణులతో కుదురుకున్నా, వినూత్నంగా ఆలోచిస్తూ, రెండు మూడు నైపుణ్యాల సంగమంతో ముందుకొచ్చే యువతకు స్వాగతం పలుకుతున్నాయి. ఈ రంగాల్లో కొత్తగా ప్రవేశించిన కంపెనీలు ఉద్యోగ కల్పన విషయంలో దూకుడుగా ఉన్నాయి.
- ఆరోగ్య సేవల రంగం (హెల్త్‌కేర్ పరిశ్రమ) కొవిడ్ తర్వాత బాహుబలిగా నిలిచింది. దేశానికి ఆదాయం, యువతకు ఉద్యోగాలు కల్పిస్తోంది. 2016 నుంచి ఏటా 22 శాతం వృద్ధితో ఎదుగుతున్న ఆరోగ్యసేవల రంగం గత ఏడాది 372 బిలియన్ డాలర్లను ఆర్జించింది. గత కొన్నేళ్ల నుంచి ఏటా 5 లక్షల ఉద్యోగాలు కల్పిస్తోంది. హెల్త్‌కేర్ రంగంలో కృత్రిమ మేధ, రోబోటిక్స్‌ల వినియోగంతో ఈ తరహా నిపుణులను ఈ రంగం స్వాగతిస్తోంది.
- బహుముఖాల్లో విస్తరిస్తున్న ఈ-కామర్స్ రంగం కల్పిస్తున్న ఉద్యోగావకాశాలను తలచుకుంటే ఈ రంగంలో మరెంతగా అవకాశాలున్నాయోనన్న ఆశలు రేకెత్తుతాయి. ఆసోచామ్ లెక్కల ప్రకారం ప్రస్తుతం 3.5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తున్న ఈ-కామర్స్ రంగం.. ఏఐ, రోబోటిక్స్, డ్రోన్ వంటివాటిలో సాంకేతిక వినియోగ నిపుణుల కోసం ఎదురుచూస్తోంది.
- గ్రీన్ ప్లానెట్ దిశగా అడుగులు వేయాల్సిన్నది ప్రపంచదేశాల ఆకాంక్ష. పర్యవసానంగా వాతావరణ మార్పు (క్లైమాటిక్ చేంజ్), పర్యావరణ పరిరక్షణ (ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్) రంగాలు ఉద్యోగాల రీత్యా సుసంపన్నం అవుతున్నాయి. ఈ రంగాల్లో సాంకేతికత వినియోగంతో నూతన నైపుణ్యాల ఉద్యోగాలు పుట్టుకొస్తున్నాయి.
- 2024లో ఇంకా ప్రవర్ధమానమయ్యేవి- సైబర్ సెక్యూరిటీ, ఎడ్యుకేషన్, రెన్యూవబుల్ ఎనర్జీ, డేటా అనాలిసిస్, మేనేజ్‌మెంట్, డిజిటల్ మార్కెటింగ్, మీడియా మేనేజ్‌మెంట్. ఈ రంగాల్లో సాంకేతిక పరిజ్ఞాన వినియోగం ఫలితంగా నైపుణ్యాలున్న యువత కోసం అవకాశాలు సిద్ధంగా ఉన్నాయి.



– యన్.వి.సురేష్
సంపాదకుడు, ఉద్యోగ సోపానం

డిజిటల్ బిజినెస్.. నేర్చుకుందామా!



అర్హతలు:
జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులైతే కనీసం 60 శాతం మార్కులతో ఇంటర్ పాసై ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ విద్యార్థులు కనీసం 55 శాతం మార్కులు తెచ్చుకుని ఉండాలి. ఆన్‌లైన్‌లో నిర్వహించే ప్రవేశ పరీక్ష రాసి ఉత్తీర్ణులైన వారికి సీటు లభిస్తుంది.

~~దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: జూన్ 15, 2024~~

వెబ్‌సైట్: https://dbe.iimb.ac.in/

ఆర్ట్స్, సైన్స్.. గ్రాడ్యుయేషన్ ఏ సబ్జెక్టుల్లో చదివినా సరే, పీజీలో విద్యార్థులు కొందరు ఎంబీఏ చేస్తుంటారు. కానీ వారికి డిగ్రీ చదివే సమయంలోనే బిజినెస్ గురించి నేర్చుకునే అవకాశం వస్తే? ఒకేసారి రెండు ఇన్‌స్టిట్యూట్ల నుంచి పట్టాలు పుచ్చుకుంటే? తక్కువ సమయంలో ఎక్కువ నేర్చుకునే వీలుంటుంది.

నిజానికి నేటి పరిస్థితుల్లో విద్యార్థులు ఏ డిగ్రీ చదివినా.. బిజినెస్ సంబంధిత అంశాలపై అవగాహన ఉండటం వారికి కెరియర్‌లో సహకరిస్తుంది. అందులోనూ దేశంలో పేరున్న విద్యాసంస్థల ద్వారా చేయడం మరింత ఉపకరిస్తుంది. ఇటువంటి అవకాశమే ఐఐఎం బెంగళూరు కల్పిస్తోంది. దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు ఎక్కడి నుంచైనా జీబీఏ డీఈజీ (డిజిటల్ బిజినెస్ అండ్ ఆంత్రప్రెన్యూర్‌షిప్) కోర్సు చేసే వీలు కల్పిస్తోంది. మరి దీని గురించి మరిన్ని వివరాలు తెలుసుకుందామా..

ఐఐఎం బెంగళూరు దేశంలోనే పేరెన్నికగన్న సంస్థ. ఇది అందిస్తున్న బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ ఇన్ డిజిటల్ బిజినెస్ అండ్ ఆంత్రప్రెన్యూర్‌షిప్ కోర్సు విద్యార్థులకు డిజిటల్ టెక్నాలజీ, బిజినెస్ మేనేజ్‌మెంట్, ఆంత్రప్రెన్యూర్‌షిప్ వంటి అంశాల గురించి నేర్పిస్తుంది. దీని కరిక్యులమ్ డిజిటల్ స్ట్రాటజీ, ఆంత్రప్రెన్యూరల్ ప్రాక్టీసెస్ మీద ప్రధానంగా దృష్టి సారిస్తుంది. ఇందుకోసం లైవ్ సెషన్లు, మెంటర్‌షిప్, ప్రాజెక్టుల వంటి వాటి ద్వారా ప్రాక్టికల్ అనుభవం తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తుంది. అన్ని రకాల నేపథ్యాల నుంచి వచ్చిన విద్యార్థులకు.. బిజినెస్, ఆంత్రప్రెన్యూర్‌షిప్‌లపై అవగాహన కలిగించేందుకు ఈ కోర్సు ఉపయోగపడుతుంది. తాము ప్రస్తుతం చదువుతున్న డిగ్రీని కొనసాగిస్తూనే, ఉన్న చోట నుంచే ఆన్‌లైన్‌లో దీన్ని చదివే వీలుంది. దీని ద్వారా విద్యార్థులకు సమయం ఆదా అవుతుంది. తమ కెరియర్ అవకాశాలను మెరుగుపరుచుకునేలా నెట్‌వర్కింగ్ చేసే వీలు దొరుకుతుంది. ఇది డిజిటల్, ఇన్-పర్సన్ ఇంటరాక్షన్స్ కలిగి ఉన్న కోర్సు.

ఈ కోర్సులో తాజా పరిస్థితులకు తగిన విధంగా కరిక్యులమ్ ఉండటమే కాకుండా.. మాడ్యులర్ సర్టిఫికేషన్స్ అవకాశం ఉంది. మొదటి ఏడాది పూర్తి చేస్తే సర్టిఫికేషన్, రెండో ఏడాది పూర్తి చేస్తే డిప్లొమా, మూడేళ్లు పూర్తి చేస్తే గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ లభిస్తుంది. పూర్తిగా ఆన్‌లైన్ కోర్సు కావడం వల్ల విద్యార్థులు ఎప్పుడైనా ఎక్కడి నుంచైనా చదువుకోవచ్చు. పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలు నేర్పిస్తూనే ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసం ఉంటుంది. పరిశ్రమలో అనుభవజ్ఞులైన అధ్యాపకుల ద్వారా విద్యార్థులకు మంచి ఎక్స్‌పోజర్ ఉంటుంది. కొత్త కొత్త విషయాలు తెలుసుకుంటూనే కెరియర్‌కు కావాల్సిన నైపుణ్యాలు నేర్చుకోవచ్చు. నిరంతరం నేర్చుకునే అవకాశం, నెట్‌వర్కింగ్ అవకాశాలు, ఇన్నోవేటివ్ ఆలోచనాధోరణిని అభివృద్ధి చేసుకోవడానికి వీలు కలుగుతుంది.

ఎందుకు?

పరిశ్రమల భవిష్యత్తును మార్చడంలో, వాటిని అభివృద్ధి బాటలో నడిపించడంలో డిజిటల్ బిజినెస్, ఆంత్రప్రెన్యూర్‌షిప్ ముఖ్యపాత్ర పోషిస్తాయి. విద్యార్థులకు వీటి ద్వారా మెరుగైన అవకాశాలు కల్పించవచ్చనే ఉద్దేశంతో ఐఐఎం బెంగళూరు వీటిని నేర్పించేలా కోర్సును రూపొందించింది. మూడేళ్ల ఈ గ్రాడ్యుయేషన్ ప్రోగ్రామ్ ద్వారా ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో వారు బిజినెస్ స్ట్రాటజీలు మెరుగుపరిచేందుకు ప్రయత్నించవచ్చు. తద్వారా ఏ రంగానికి వెళ్లినా సరే వ్యాపారం ఎలా సాగించాలనే అవగాహనతో పని చేయవచ్చు.

మంచి అవకాశం: ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో విద్యార్థులకు పట్టాతోపాటు నైపుణ్యం చాలా ముఖ్యం. ఏ ఇన్‌స్టిట్యూట్ నుంచి పట్టా అందుకున్నాం అనేది కూడా ముఖ్యం. అందుకే విద్యార్థులంతా ఐఐటీలు, ఐఐఎంలు, ఎన్ఐటీల వైపు చూస్తున్నారు. కానీ అందరికీ అక్కడ సీట్లు దొరకవు కదా! ఫీజు కూడా అధికంగా ఉంటుంది. ఇటువంటి వారికి ప్రస్తుతం ఐఐఎంబీ అందిస్తున్నది చాలా మంచి అవకాశం. ఉద్యోగాలకు ప్రయత్నం చేసేటప్పుడు బయోడేటాలో ఐఐఎంబీ పేరు ఉండటం అదనంగా మేలు చేకూరుస్తుంది. విద్యార్థులు రెండు డిగ్రీలు ఒకేసారి చదివేందుకు యూజీసీ వీలు కల్పించడం వల్ల రెగ్యులర్ కోర్సులు చేస్తున్నవారు ఆన్‌లైన్‌లో దీనిలో చేరవచ్చు. ప్రస్తుతం డిజిటల్ బిజినెస్ కోర్సులకు అవకాశాలు మెరుగ్గా ఉన్నాయి. దీనివల్ల ఎంప్లాయిబిలిటీ పెరుగుతుంది. ఎక్కడి నుంచైనా చదువుకోవచ్చు, ఇది దేశంలోనే రెండో స్థానంలో ఉన్న ఐఐఎం. దీని కోర్సు వల్ల విద్యార్థులకు వ్యాపార రంగంపై అవగాహన పెరుగుతుంది. భవిష్యత్తులో ఎంబీఏ చేసే ఆలోచనలు ఉంటే అది మరింత సులభం అవుతుంది. అలాగే కొందరు బీటెక్ చేశాక ఎంబీఏలో చేరుతూ ఉంటారు. ఇలాంటి వారికి బీటెక్‌తోపాటు బీబీఏ చేయడం అనేది మంచి కాంబినేషన్. ఇటీవల ఐఐటీ మద్రాస్‌లో ఇలాగే డేటా సైన్స్ కోర్సు అందిస్తే 20 వేల మంది విద్యార్థులు చేరారు.

- బీబీఏ చేయడం వల్ల ప్రస్తుతం చదువుతున్న డిగ్రీకి కూడా అదనపు సబ్జెక్టు తోడవుతూ, విషయావగాహన పెరిగి చదవడం సులభమవుతుంది. స్పెషలైజేషన్లు బాగుంటాయి. బీకామ్ చదివేవారు బీబీఏ చేయడం వల్ల ఉద్యోగావకాశాలు మెరుగుపడతాయి. భవిష్యత్తులో క్యాట్ రాయాలి అనుకునే విద్యార్థులకు సైతం ఇది ఉపకరిస్తుంది. స్టార్టప్స్ ఏర్పాటు చేయాలి అని ఆశించే వారికి ఇదో మేలిమి అవకాశం. విదేశాలకు వెళ్లినా కానీ.. ఐఐఎంబీ నుంచి బీబీఏ డిగ్రీ ఉందంటే వచ్చే అవకాశాలు చాలా బాగుంటాయి. అక్కడ కేవలం పుస్తక పరిజ్ఞానం కాకుండా పరిశ్రమలో అనుభవజ్ఞులైన నిపుణులు బోధిస్తూ ఉండటం వల్ల విద్యార్థులు నేర్చుకునే విషయాల్లో చాలా వైవిధ్యం ఉంటుంది. రికార్డు చేసుకున్న లెక్చర్లు ఎప్పుడైనా వినొచ్చు. ప్రొఫెసర్ల ద్వారా వచ్చే కాంటాక్టులు, అనుభవం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయి. అన్ని రకాలైన కోర్సులు చదివే వారికీ.. ఇదో చక్కని అవకాశం.



ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్
కెరియర్ కౌన్సెలర్



సాఫ్ట్‌వేర్ రంగంలో రాణించాలంటే ఎన్నో స్పెషలైజేషన్లు, విభాగాలు, కోర్సులు. అయితే ఎక్కువ అవకాశాలను అందించగల విభాగాలు ఏమిటో, వేటికెంత ఉద్యోగాల పర్సంటేజీ ఉంటోందో ఇటీవల ఇండీడ్ సంస్థ చేసిన సర్వేలో తేలింది. ఇందులో ఉద్యోగార్థులకు ఎటువంటి నైపుణ్యాలు కావాలో గుర్తించి ఒక జాబితాగా విడుదల చేశారు. అవేంటో, ఏ పద్ధతిలో నేర్చుకోవాలో తెలుసుకోవడం ద్వారా మెరుగైన అవకాశాలు పొందే వీలుంది!

నేర్చుకుంటే.. నెగ్గుకురాగలం!

మెషిన్ లెర్నింగ్

రోజూ మనం వాడే ఫోన్లో ఇవి చూడండి, అవి చూడండి అంటూ వచ్చే రికమెండేషన్ల దగ్గర్నుంచి.. తమంతట తాముగా రయ్‌రయ్‌మంటూ నడిచే సెల్ఫ్ డ్రైవింగ్ కార్ల వరకూ అన్నీ మెషిన్ లెర్నింగ్ మీదనే ఆధారపడి ఉన్నాయి. దీనిలో అప్లికేషన్లు చాలా విభిన్నంగా ఉంటాయి. డేటా సైంటిస్టులు, ఇంజినీర్లు, టెక్ ఆసక్తి గలవారికి ఇది అత్యంత ముఖ్యమైన అంశం. ఇది నేర్చుకోవడానికి లీనియర్ ఆల్జీబ్రా, కాలిక్యులస్, ప్రోబబిలిటీ, స్టాటిస్టిక్స్ వంటి ప్రాథమిక గణిత అంశాలపై అవగాహన ఉండాలి. పైతాన్ పరిజ్ఞానం తప్పనిసరి. డేటా హ్యాండ్లింగ్, ప్రీప్రాసెసింగ్, ఎక్స్‌ప్లొరేటరీ డేటా ఎనాలిసిస్ వంటి వాటి గురించి తెలుసుకుని ఉండాలి. మెషిన్ లెర్నింగ్ అల్గారిథమ్స్ పూర్తిగా నేర్చుకోవాలి. అనంతరం దీన్ని డేటా సెట్స్ మీద ప్రయోగించడం తెలుసుకోవాలి. తర్వాత పూర్తిస్థాయిలో సాధన చేయాలి.

పైతాన్

పైతాన్ సింటాక్స్ నేర్చుకోవడంపై ప్రాథమికంగా దృష్టి పెట్టాలి. ఆసక్తి ఉన్న కాన్సెప్టుల ద్వారా సాధన చేయడం వల్ల వేగంగా పట్టు సాధించవచ్చు. సింటాక్స్ అర్థమయ్యాక ఆ పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ చిన్న చిన్న ప్రాజెక్టులు చేయడం మొదలుపెట్టాలి. మొబైల్ యాప్స్‌లో కివీ గైడ్, వెబ్‌సైట్స్‌లో బాటిల్ ట్యుటోరియల్ వంటివి పైతాన్ నేర్చుకోవడంలో మనల్ని మరో మెట్టు ఎక్కించగలవు. ఇది ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతూ ఉండే సబ్జెక్ట. అందువల్ల నిరంతర సాధన ఉండాలి. నిజానికి మిగతా నైపుణ్యాలకు సంబంధించి కూడా దీని అవసరం ఉంటూ ఉంటుంది. అందువల్ల కచ్చితంగా నేర్చుకోవడం అవసరం.

డేటా సైన్స్

డేటా ప్రాధాన్యం అర్థం చేసుకున్నాక వివిధ సంస్థలు డేటా సైన్స్ నిపుణులకు ప్రాధాన్యం పెంచాయి. డేటా సైంటిస్ట్, అనలిస్ట్, ఇతర నిపుణులకు ప్రాముఖ్యం పెరిగింది. కొన్ని విదేశీ సంస్థల అంచనా ప్రకారం 2026 పూర్తయ్యే నాటికి ఈ రంగంలో దాదాపు 30 శాతం పెరుగుదల కనిపిస్తుంది. దీని గురించి నేర్చుకోవడం కోసం స్టాటిస్టిక్స్, మ్యాథ్స్‌లో గట్టి పట్టు ఉండాలి. పైతాన్ వంటి ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌లు నేర్చుకోవాలి. డేటా బేస్‌ల గురించి అవగాహన పొందాలి. వివిధ టూల్స్‌ను ఉపయోగించడం, ప్రాజెక్టుల మీద పనిచేయడం తెలియాలి.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్

ఏఐలో నారో ఇంటెలిజెన్స్, ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్, ఆర్టిఫిషియల్ సూపర్ ఇంటెలిజెన్స్ అనే పలు రకాలున్నాయి. ఇది వేగంగా అభివృద్ధి చెందుతున్న విభాగం మాత్రమే కాదు, ఇంటలెక్చువల్లీ చాలెంజింగ్ కూడా. అందువల్ల కొత్త సమస్యలను పరిష్కరించడంపై ఆసక్తి ఉన్న వారికి నచ్చుతుంది. వీరు నిరంతరం నేర్చుకోవడం, అడాప్ట్ చేసుకోవడం, ఇన్నోవేట్ చేయడం తప్పనిసరి. ఇందులో అనుభవం సంపాదించడానికి కొన్ని నెలల నుంచి ఏడాది వరకూ సమయం కేటాయించాలి. ఏఐ కాన్సెప్టులు, పైతాన్, మ్యాథమెటిక్స్, వివిధ అల్గారిథమ్స్‌పై అవగాహన ఉండాలి. ప్రోగ్రామింగ్, డేటా స్ట్రక్చర్స్, డేటా మానిప్యులేషన్, డేటా సైన్స్, మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్ గురించి నేర్చుకుని ఉండాలి. అవసరమైన ఏఐ టూల్స్, ప్యాకేజీల వినియోగం తెలుసుకోవాలి. ప్రాథమిక అంశాల మీద పట్టు సాధించాక ఏఐ, మెషిన్ లెర్నింగ్ కాన్సెప్టుల మీద మరింత లోతుగా అధ్యయనం చేయాలి. అనంతరం మరింత క్లిష్టమైన అంశాల గురించి తెలుసుకునే ప్రయత్నం చేయాలి.

నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్

ఇది కంప్యూటేషనల్ లింగ్విస్టిక్స్‌కి సంబంధించిన అప్లికేషన్. ఎన్ఎల్‌పీ మనుషులు వాడే భాషను కంప్యూటర్లు అర్థం చేసుకునేందుకు పనిచేస్తుంది. దీని కోసం ముందుగా పైతాన్ ప్రోగ్రామింగ్‌లో పట్టు సంపాదించాలి. కేరాస్, నమ్‌పై వంటి పలు అంశాలపై అవగాహన పెంచుకోవాలి. టెక్స్ట్ డేటా, మాన్యువల్ టోకెనైజేషన్, ఎన్ఎల్‌టీకే టోకెనైజేషన్‌లపై నైపుణ్యం సాధించాలి. ఎంబెడింగ్, టెక్స్ట్ క్లాసిఫికేషన్, డేటా సెట్ రివ్యూ వంటివి నేర్చుకోవాలి. తరువాత అంచెలో డీప్ లెర్నింగ్ ప్రాథమిక అంశాలు సాధన చేయాలి.

టెన్సర్‌ఫ్లో

ఏఐ- ఎంఎల్‌లో భాగమైన దీన్ని నేర్చుకోవాలంటే.. మొదట కోడింగ్ స్కిల్స్ మీద పట్టు సాధించాలి. డేటా మేనేజ్‌మెంట్, పారామీటర్ ట్యూనింగ్ వంటి విషయాలు పూర్తిగా నేర్చుకోవాలి. ఎంఎల్ గణితం అధికంగా అవసరమయ్యే విభాగం. అందువల్ల దీనికి సంబంధించి ప్రాథమిక అంశాలపై పట్టు సాధించాలి. ఎంఎల్ థియరీలు నేర్చుకోవడం వల్ల ట్రబుల్ షూటింగ్ సమయంలో ఇబ్బంది లేకుండా ఉంటుంది. అనంతరం సొంతంగా ప్రాజెక్టులు చేసేందుకు ప్రయత్నించవచ్చు. మెషిన్ లెర్నింగ్ మాడ్యూల్స్ చేయడంలో టెన్సర్‌ఫ్లో కీలకపాత్ర పోషిస్తుంది. అందువల్ల దీని సాధన మెరుగైన ఉద్యోగావకాశాలను అందించగలదు.

కమ్యూనికేషన్ స్కిల్స్: ఈ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలంటే.. ఎదుటివారు చెప్పేది పూర్తిగా వినాలి. సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలి. సందర్భాన్ని బట్టి తగిన భాష ఉండాలి. అదే సమయంలో తగిన బాడీ లాంగ్వేజ్ కూడా అవసరం. చెప్పాలనుకున్న విషయాన్ని క్లుప్తంగా, స్పష్టంగా చెప్పడం, మాట్లాడేముందు ఆలోచించడం, అందరితోనూ మర్యాదపూర్వకంగా వ్యవహరించడం, సానుకూల దృక్పథం, చిరునవ్వుతో ఉండటం ముఖ్యం.

ఈ నైపుణ్యాలను నేర్చుకునేందుకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లలో వివిధ వనరులున్నాయి. కోర్సెరా, యుడెమీ, స్కిల్‌షేర్, మైక్రోసాఫ్ట్ లెర్న్, ఇతర సంస్థల లెర్నింగ్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా వీటిని అభ్యాసం చేయవచ్చు. ఈ జాబితాలో ఉన్న మరిన్ని నైపుణ్యాల గురించి మరో కథనంలో తెలుసుకుందాం.

'లెక్క'కు మించిన కొత్త కెరియర్లు!



ఎటుచూసినా ఐటీ పరుగులు. కొత్త కొత్త నైపుణ్యాలతో ఎప్పటికప్పుడు మనల్ని మనం మెరుగుపరుచుకుంటూ ఉండాల్సిన పరిస్థితి. ఇటువంటి సమయాల్లో గణితంతో మిళితమై.. అదే సమయంలో నూతన మార్కెట్ మార్పులతో కొత్త అవకాశాలు తెరుస్తున్నాయి కొన్ని కెరియర్లు. మరి ఆ వివరాలేంటో చూసేద్దామా!

ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్), డేటా సంబంధిత విభాగాలు జాబ్ మార్కెట్‌లో రాజ్యమేలుతున్న తరుణంలో.. గణిత పరిజ్ఞానం ఓ ముఖ్యమైన నైపుణ్యంగా మారింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నుంచి మెషిన్ లెర్నింగ్ వరకూ, ఆర్థిక విపణి నుంచి సొంతంగా నడిచే వాహనాల భాగాల వరకూ, వివిధ రకాలుగా గణితశాస్త్ర థియరీలు చక్కని ఆవిష్కరణలు చేసేందుకు తోడ్పడుతున్నాయి. ఈ విధంగా కొత్తగా కొన్ని కెరియర్లు సైతం రూపొందుతున్నాయి.

అల్గారిథమిక్ ట్రేడర్: సాధారణంగా స్టాక్‌మార్కెట్ ట్రేడింగ్ అందరికీ తెలిసిందే. ఇక్కడ అంచనాలు, నిర్ణయాలు.. వ్యక్తులు, సంస్థల ద్వారా జరుగుతూ ఉంటాయి. ఇటువంటి సందర్భంలో అల్గారిథమిక్ ట్రేడింగ్ ఆర్థిక రంగాన్ని చాలా ప్రభావితం చేసింది. పటిష్ఠమైన గణిత విధానాలు, కంప్యూటర్ అల్గారిథమ్స్‌ను ట్రేడింగ్‌లో వినియోగిస్తున్నారు. ఈ మోడల్స్ మార్కెట్ హెచ్చుతగ్గులను లెక్కప్రకారం, ముందుగానే పసిగట్టగలవు. మిల్లీసెకన్ల వ్యవధిలో వాటిని తెలియజేయగలవు.

- ముందుగా నిర్దేశించిన నియమాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకునేలా ఈ అల్గారిథమిక్ ట్రేడింగ్ ఉంటుంది. ట్రేడర్ లేదా ఇన్వెస్టర్ కలిగి ఉన్న కోడ్.. అనుకూల పరిస్థితులు ఎదురైనప్పుడు ట్రేడ్‌ను ఎగ్జిక్యూట్ చేస్తుంది.
- ఇది మార్కెట్ దుష్ప్రభావాలను తగ్గించగలదు. అలాగే ట్రేడర్ల సాధారణంగా సెంటిమెంట్లు, ఆవేశంతో నిర్ణయాలకు తీసుకోవడం జరుగుతూ ఉంటుంది. కానీ అల్గారిథమిక్ ట్రేడింగ్ ముందుగా నిర్ణయించుకున్న నియమాలకు కట్టుబడి ఉంటుంది. ఎటువంటి భావోద్వేగాలకూ లోనుకాని ట్రేడింగ్ దీని ద్వారా సాధ్యం.
- ఈ కెరియర్‌కు గణితం, ఆర్థిక శాస్త్రాల మీద లోతైన అవగాహన కావాలి. వివిధ పరిస్థితుల్లో మార్కెట్ గురించి అంచనా వేయగలిగేలా అనుభవం సంపాదించాలి. సాధారణంగా అల్గారిథమిక్ ట్రేడర్లు అడ్వాన్స్‌డ్ కాలిక్యులస్, స్టాటిస్టిక్స్ ఉపయోగిస్తారు. ప్రాబబిలిటీ, రిస్క్ అనాలిసిస్ వంటి వివిధ గణిత పద్ధతులను అనుసరించి పనిచేస్తారు. అందువల్ల వీటిపై గట్టి పట్టు అవసరం.
- కనీస గ్రాడ్యుయేషన్ అర్హతతోపాటు ప్రోగ్రామింగ్, ట్రేడింగ్ వ్యూహాలు, మెషిన్ లెర్నింగ్.. వంటి పలు అంశాల మీద ప్రాథమిక స్థాయి అవగాహన కావాలి.

ఈ కొత్త కొత్త కెరియర్లలో గణితం ఉపయోగించడం అంటే కేవలం తెలిసిన సమీకరణాలను వినియోగించడం కాదు.. నూతన ఆవిష్కరణలకు గణితాన్ని ఉపయోగించడం ఇందులో ముఖ్య విషయం. ఇందుకు సబ్జెక్టులో లోతైన పరిజ్ఞానం సంపాదించాలి. మరి ఇంకెందుకు ఆలస్యం.. వేగంగా మారుతున్న వివిధ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా మ్యాథ్స్‌ను వాడుతూ సరికొత్త పంథాలో దూసుకుపోండి!

అటానమస్ వెహికల్ సిస్టమ్ అనలిస్ట్

ఎటువంటి మానవ సహాయం లేకుండా.. తమంతట తాముగా నడిచే వాహనాలను అటానమస్ వెహికల్స్ అంటున్నారు. ఇవి గణితం, కంప్యూటర్ సైన్స్, ఇంజినీరింగ్ వంటి వివిధ సబ్జెక్టుల సంక్లిష్ట కలయిక. చోదకుడి అవసరం లేకుండా వాహనాలే సొంతంగా చూసి, నిర్ణయాలు తీసుకునేలా వీటిని ఇప్పటికే తయారు చేస్తున్నారు. ఇటువంటి వాహనాల సిస్టమ్‌ను విశ్లేషించే వారే ఈ నిపుణులు. వీరు లీనియర్ ఆల్జీబ్రా, డిఫరెన్షియల్ ఈక్వేషన్స్ వంటి వాటితో ఈ మోడల్స్‌ను రూపొందిస్తారు. ఇవి విభిన్న రకాలైన పరిస్థితులను అవగాహన చేసుకుని, అంచనా వేసి నిర్ణయాలు తీసుకోగలిగేలా చేయడంలో గణితం ముఖ్యపాత్ర పోషిస్తుంది. ఇదే సమయంలో ఈ నిపుణులు మెషిన్ లెర్నింగ్ మెలకువలను ఉపయోగిస్తారు. ఇందుకోసం బలమైన గణాంక విశ్లేషణ, ఆప్టిమైజేషన్ నైపుణ్యాలు అవసరం అవుతాయి.

- మెకానికల్ - ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ వంటి సబ్జెక్టులు చదివినవారు అధికంగా ఈ కెరియర్‌లోకి ప్రవేశిస్తున్నారు. అదే సమయంలో రోజువారీ పని సాఫీగా సాగేలా రోబోటిక్స్, కంట్రోల్ సిస్టమ్ గురించి కనీస అవగాహన ఉండాలి. ఈ నిపుణులు ఇవి మాత్రమే కాక.. టెస్టింగ్, డీబగ్గింగ్, డేటా అనాలిసిస్, కొలాబరేషన్.. వంటివి ఇంకా ఎన్నో చేస్తారు.
- చదువు పూర్తయిన అనంతరం ప్రాజెక్టులు లేదా ఇంటర్న్‌షిప్‌లు చేయడం ద్వారా ఈ రంగంలో కనీస అనుభవం సంపాదించుకోవచ్చు. ఏదో ఒక ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ తెలిసి ఉండటం ఉపకరిస్తుంది.

క్రిప్టో కరెన్సీ అనలిస్ట్

ప్రస్తుతం మనకు అనేక డిజిటల్ కరెన్సీలు ఉన్నాయి. వీటి స్థిరత్వం - బలం, మార్కెట్ పరిస్థితులను అంచనా వేయడం, పెట్టుబడి వ్యూహాలపై మదుపరులు, సంస్థలకు సలహాలు ఇవ్వడం ఈ నిపుణుల పని. ఇందుకోసం వీరు ప్రాబబిలిటీ, స్టాటిస్టికల్ సూచనలను వాడతారు. ప్రిడిక్టివ్ మోడలింగ్‌ను ఉపయోగించి విపణి తీరుతెన్నులను అధ్యయనం చేస్తారు. ముందుగా లభించిన సమాచారాన్ని ఆధారంగా చేసుకుని నిర్ణయాలు తీసుకునేలా ఇది ఉంటుంది. వీరికి ఫైనాన్స్, ఎకనమిక్స్ లేదా బిజినెస్‌లలో ఏదైనా డిగ్రీ ఉండాలి. ఆర్థిక రంగంలో అనుభవంతో పాటుగా డేటా అనాలిసిస్ మీద పట్టు ఉండాలి.

ఐటి జాబ్‌కు హాట్ కోర్సులు

కాలేజీ నుంచి బయటకు రాగానే నేరుగా ఉద్యోగంలోకి వెళ్లాలని ఉందా! అయితే కొంచెం తెలివిగా ఆలోచించాల్సిందే. అన్ని సందర్భాల్లో కాలేజీలో చెప్పిన దానితో ఉద్యోగం రాదు. అలా కావాలంటే కొన్ని అదనపు డిప్లామాలు లేదా సర్టిఫికెట్ కోర్సులు చేయాల్సిందే. డిగ్రీ చదువుతున్న సమయంలోనే ఈ కోర్సులు చేస్తే, సమయం, డబ్బు ఆదా అవుతుంది. ఇలాంటి కోర్సులు చేస్తే కాలేజీ నుంచి బయటకు వచ్చేనాటికి ఒక చేతిలో పట్టా, మరో చేతిలో ఉద్యోగంతో సగర్వంగా ముందుకు సాగుతారు. ఉద్యోగాలను ఇప్పించే కొన్ని కోర్సులు ఇక్కడ చూద్దాం...



నెట్‌వర్క్ ఇంజనీర్

ఈ రోజుల్లో కంప్యూటర్లు లేని కార్యాలయం లేదు. ఆయా కంప్యూటర్లన్నీ ఒక నెట్‌వర్క్ పరిధిలో పని చేస్తాయి. దాంతో హార్డ్‌వేర్ లేదంటే నెట్‌వర్కింగ్ ప్రొఫెషనల్స్‌కు పెద్ద ఎత్తున డిమాండ్ ఉందనడం అతిశయోక్తి కాదు. సిస్కో సర్టిఫైడ్ నెట్‌వర్క్ ఆసోసియేట్ (సిసిఎన్ఏ) ట్రైనింగ్ పొంది ఉంటే చాలు నెట్‌వర్క్ ఇంజనీర్‌గా కెరీర్ ఆరంభించవచ్చు. ఎంఎన్‌సీ ముఖ్యంగా ఒడాఫోన్ ఇప్పుడు పెద్దఎత్తున రూటర్ మేనేజ్‌మెంట్ చేపడుతోంది. ఈ నేపథ్యంలో సిసిఎన్ఏ సర్టిఫైడ్ వ్యక్తులకు ఉన్న డిమాండ్ అంతా ఇంతా కాదు. సిసిఎన్ఏ రూటింగ్ అండ్ స్విచ్చింగ్ అనేది ఒక సర్టిఫికెట్ ప్రోగ్రామ్. నెట్‌వర్కింగ్ టెక్నాలజీస్‌కు తోడు రూటింగ్‌ను అందులో వివరిస్తారు. కంప్యూటర్ హార్డ్‌వేర్‌పై ప్రాథమిక పరిజ్ఞానం ఉన్న వ్యక్తులు ఈ కోర్సు చేయగలు గుతారు. అలాగే ఓరియన్ ఎడ్యుటెక్ వైస్ ప్రెసిడెంట్ అభిప్రాయం ప్రకారం ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటి హార్డ్‌వేర్ కూడా వృద్ధి చెందుతున్న రంగమే. ఈ సంస్థ సైతం హార్డ్‌వేర్, నెట్‌వర్కింగ్ కోర్సులు అందిస్తోంది. ఈ కోర్సులను అన్ని నేపథ్యాలు ఉన్న విద్యార్థులూ చేయవచ్చు. ఈ కోర్సులతో మంచి ఉద్యోగాలను పొందుతున్న వ్యక్తులను కోకొల్లలుగా ఉదాహరణకు చెప్పవచ్చు. నెట్‌వర్కింగ్ స్కిల్స్ కూడా ఉన్న హార్డ్‌వేర్ ప్రొఫెషనల్స్ ఎదురే ఉండదని చెప్పవచ్చు.

అర్హత: ఇంటర్ ఉత్తీర్ణతకు తోడు హార్డ్‌వేర్, నెట్‌వర్కింగ్‌పై ప్రాథమిక పరిజ్ఞానం ఉండాలి.

కాలవ్యవధి: 2 - 15 నెలలు

అవకాశాలు: డేటాబేస్ అడ్మినిస్ట్రేటర్, నెట్‌వర్కింగ్ అడ్మినిస్ట్రేటర్, ఎల్ఎన్(లాన్) ఇంజనీర్, సెక్యూరిటీ అడ్మినిస్ట్రేటర్, వెబ్ సెర్వర్ అడ్మినిస్ట్రేటర్

సంస్థలు: ఓరియన్ ఎడ్యుటెక్, ఆప్‌టెక్, ఇండియన్ స్కూల్ ఆఫ్ ఎథికల్ హ్యాకింగ్

ఆరంభ వేతనం: నెలకు రూ.15,000 నుంచి 35,000

డేటా మైనింగ్

ఇరవై ఒకటో శతాబ్దంలో సెక్సీయెస్ట్ జాబ్ ఇదే అన్నది 'ద హార్వర్డ్ బిజినెస్ రెవ్యూ' ఊవాచ. బిగ్ డేటాపై శిక్షణ పొందిన వ్యక్తులు కోట్ల రూపాయల సంపాదనాపరులుగా ఎదుగుతారని బెంగుళూరులోని జిగ్‌సా అకాడమీ వ్యవస్థాపకుడి భావం. డేటా అనలిటిక్స్‌లో కోర్సును ఆ సంస్థ అందిస్తోంది. సంఖ్యలపై అవగాహన, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్‌పై మెరుగైన విధంగా పట్టు ఉంటే డేటా అనలిటిక్స్ లేదంటే డేటా సైన్స్ అధ్యయనం చేయాలని సూచిస్తూ ఉంటామని కూడా ఆయన తెలిపారు. కమ్యూనికేషన్ విద్యార్థికి సోషల్ మీడియా సరిపోతుంది. అదే మాదిరిగా కామర్స్, హ్యూమానిటీస్ విద్యార్థులకు అనలిటిక్స్‌తో ప్రయోజనం ఉంటుంది.

అర్హత: ఇంటర్ ఉత్తీర్ణత

కోర్సు కాలవ్యవధి: రెండు నుంచి పది నెలలు

అవకాశాలు: బిజినెస్ అనలిస్ట్, డేటా సైంటిస్ట్, డేటా అనలిస్ట్

సంస్థలు: జిగ్‌సా అకాడమీ, అప్‌గ్రేడ్, ఎడ్యురేక, ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్

ఆరంభ వేతనం: నెలకు రూ.40,000 - రూ.80,000

డిజిటల్ మార్కెటింగ్

వేలాదిగా వెబ్‌సైట్ల ఆవిర్భావంతో పోటీ పెరిగింది. వాటిని వెతుక్కునేందుకు గూగుల్, బింగ్, యాహూ వంటి సెర్చ్ ఇంజన్ల సహకారంతో వెతుకలాడాల్సి వస్తోంది. దీంతో వెబ్ ప్యాకేజ్ ర్యాంకింగ్ మెరుగుదలకు డిమాండ్ ఏర్పడింది. సరిగ్గా అదే డిజిటల్ మార్కెటింగ్ జాబ్. అయితే ఇప్పటికీ ఈ వృత్తి ఇంకా ఆరంభ దశలోనే ఉంది. మరింతమంది సదరు నైపుణ్యం కలిగిన మానవ వనరుల అవసరం కూడా ఉంది. ఈ దిశగా ప్రాక్టికల్, ప్రొఫెషనల్ కోర్సును తాము అందిస్తున్నామని కోల్‌కతా వెబ్ అకాడమీ ఫౌండర్ వెల్లడించారు. డిజిటల్ మార్కెటింగ్‌పై పలు కోర్సులను ఈ సంస్థ అందిస్తోంది. సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్, సెర్చ్ ఇంజిన్ మార్కెటింగ్, సోషల్ మీడియా ఆప్టిమైజేషన్ సహా ఆన్‌లైన్ మార్కెటింగ్ సంబంధించి అన్ని కోణాలను డిజిటల్ మార్కెటింగ్ కోర్సులు కవర్ చేస్తాయి. ఈ-కామర్స్ ఎదుగుదలతో ఇప్పుడు ఎంట్రప్రెన్యూర్లు తమ ఉత్పత్తులను డిజిటల్ రూపంలో ప్రదర్శించుకునే ప్రయత్నంలో ఉంటున్నారు. అటు థియరీ, ఇటు ప్రాక్టికల్ పరిజ్ఞానాన్ని ఒక్కాగా అందించే విధంగా ఈ కోర్సులకు రూపకల్పన చేసినట్టు కోల్‌కతాకు చెందిన స్మార్ట్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ సిఇఒ వెల్లడించడం విశేషం.

అర్హత: ఇంటర్ ఉత్తీర్ణత/ అండర్ గ్రాడ్యుయేట్

కాలవ్యవధి: 4 - 8 నెలలు

అవకాశాలు: ఎస్ఇఒ ఎగ్జిక్యూటివ్, సోషల్ మీడియా ఎక్స్‌పర్ట్, ఇంటర్నెట్ మార్కెటింగ్, ఆన్‌లైన్ మార్కెటింగ్, సోషల్ మీడియా మార్కెటింగ్, సెర్చ్ ఇండియా మార్కెటింగ్

సంస్థలు: ద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంప్యూటర్ అకౌంటెంట్స్ (ఐసిఎ), కోల్‌కతా వెబ్ అకాడమీ, ఎన్ఐఐటి, ఇండస్ నెట్ అకాడమీ.

వేతనం: నెలకు రూ.20,000 నుంచి రూ.35,000

అకౌంటింగ్ అండ్ ఫైనాన్స్

సర్టిఫైడ్ ఇండస్ట్రియల్ అకౌంటెంట్ కోర్సులో ఎస్ఎపి, టాలీ, అడ్వాన్స్‌డ్ ఎంఎస్ ఎక్సెల్ వంటి సాఫ్ట్‌వేర్స్ ఉంటాయి. ఈ కోర్సులో శిక్షణ పొందిన అభ్యర్థులు ఎవరూ ప్రస్తుతం నిరుద్యోగులుగా లేరని సంస్థ అధినేత ఒకరు సగర్వంగా చెప్పడం గమనార్హం. అలాగే ఈ కోర్సు చేసిన అభ్యర్థుల నైపుణ్యాలపై వారిని తీసుకుంటున్న సంస్థలు సైతం సదభిప్రాయాన్ని వ్యక్తం చేస్తుంటాయి.

అర్హత: ఇంటర్. **కాలవ్యవధి** 8 - 18 నెలలు

అవకాశాలు: ఫైనాన్షియల్ అనలిస్ట్, సీనియర్ అకౌంటెంట్, అకౌంట్స్ అండ్ ఫైనాన్స్ ఎగ్జిక్యూటివ్, కమర్షియల్ మేనేజర్

సంస్థలు: ద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంప్యూటర్ అకౌంట్స్ ఎన్ఐఐటి, ఆప్‌టెక్

ఆరంభ వేతనం:నెలకు రూ.8,000 నుంచి రూ.30,000

వెబ్ డిజైనింగ్

యుఐ/యుఎక్స్ డిజైనింగ్ పరిజ్ఞానం, పిహెచ్‌పి, నెట్ లేదా జెఎస్‌పి వంటి సెర్వర్ సైడ్ లాంగ్వేజ్ తెలిసి ఉన్న కంప్యూటర్ సైన్స్ గ్రాడ్యుయేట్ రెజ్యూమె అంటే 'స్టార్' కింద పరిగణించ వచ్చన్నది ఐటి వర్గాల అభిప్రాయం. వెబ్ పేజీ అందచందాలను యుఐ/ యుఎక్స్ డిజైనింగ్ తెలియజేస్తుంది. ఆపై హెచ్‌టిఎం ఎల్, సిఎస్ఎస్, జావా స్క్రిప్టింగ్ లాంగ్వేజ్ తెలిసి ఉండాలని సంబధిత కార్పొరేట్ ట్రైనర్ ఒకరు నొక్కి వక్కాణిస్తున్నారు. వెబ్ డిజైనింగ్ నిజానికి ఉత్సాహ భరితమైన కెరీర్‌ను అందిస్తుంది. ఇందులో తిరుగులేని టాలెంట్ సాధిస్తే మంచి వేతనం కూడా అందుతుంది.

అర్హత: ఇంటర్ ఉత్తీర్ణత

కాలవ్యవధి 4 నుంచి 24 నెలలు

అవకాశాలు: వెబ్ డిజైనర్, గ్రాఫిక్ డిజైనర్, వెబ్ యానిమేషన్ క్రియేటర్, వెబ్ డెవలపర్, పిహెచ్‌పి అండ్ సిఎస్ఎస్ డెవలపర్, మల్టీమీడియా డిజైనర్, డిజైన్ కన్సల్టెంట్, వెబ్‌సైట్ ప్రోగ్రామర్, డిజిటల్ ఇమేజింగ్ స్పెషలిస్ట్.

సంస్థలు: డిక్యు స్కూల్ ఆఫ్ విజువల్ ఆర్ట్స్, ఎరీనా యానిమేషన్, మాయా అకాడమీ ఆఫ్ అడ్వాన్స్‌డ్ సినిమాటిక్స్(ఎంఎఎసి), మాగ్‌డిసాఫ్ట్

ఆరంభ వేతనం:
నెలకు రూ.10,000 నుంచి రూ.15,000

సైబర్ సెక్యూరిటీ

ఐటి రంగంలో ఎదుగుతున్న వాటిలో ఇది ఒకటి. ఎథికల్ హ్యాకింగ్, సైబర్ ఫోరెన్సిక్స్, ఆండ్రాయిడ్ పెనట్రేషన్ టెస్టింగ్ వంటి కొన్ని ఇందులో అందుబాటులో ఉన్న షార్ట్‌టెర్మ్ కోర్సులు. సైబర్ సెక్యూరిటీపై ఆసక్తి ఉన్న విద్యార్థులు డిగ్రీకి తోడు వీటిలో ఏదైనా షార్ట్ టెర్మ్ కోర్సు చేయవచ్చు. తదుపరి పెనట్రేషన్ టెస్టర్/ ఎథికల్ హ్యాకర్‌గా చేరితే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్/ డెవలపర్ కంటే మూడు నాలుగు రెట్లు ఎక్కువ వేతనం పొందవచ్చు. నిజానికి ఇప్పుడీ రంగంలో ప్రొఫెషనల్స్ కొరత ఎక్కువగా ఉంది. హ్యాకింగ్, కార్పొరేట్ డేటా బ్రీచ్(ఉల్లంఘన) పెచ్చు మీరుతుండటంతో సంబంధిత నైపుణ్యం కలిగిన ప్రొఫెషనల్స్ కోసం ఎదురు చూస్తున్నారు.

అర్హత: ఇంటర్ ఉత్తీర్ణతకు తోడు సాఫ్ట్‌వేర్, డేటాబేస్, నెట్‌వర్కింగ్‌పై పరిజ్ఞానం ఉండాలి.

కాలవ్యవధి: 2 నుంచి 15 నెలలు

అవకాశాలు: పెనట్రేషన్ టెస్టర్, సెక్యూరిటీ అనలిస్ట్, ఫోరెన్సిక్స్ ఎక్స్‌పర్ట్, సెక్యూరిటీ అడ్మినిస్ట్రేటర్, క్రిప్టోగ్రాఫర్, సెక్యూరిటీ స్పెషలిస్ట్, వల్నర్‌బిలిటీ ఎసెస్సర్ తదితరాలు

సంస్థలు: ఇండియన్ స్కూల్ ఆఫ్ ఎథికల్ హ్యాకింగ్, మైక్రోప్రో, మెర్క్యురీ, కోఇంగ్ సొల్యూషన్స్, మెర్క్యురీ సొల్యూషన్స్ లిమిటెడ్.

ఆరంభ వేతనం: నెలకు రూ.25,000 నుంచి రూ.35,000